
శ్రీశివాయగురవేనమః.

శైవప్రచారిణీ, గ్రంథ మాల ౬



సంపాదకులు, కొడిమేలరాజలింగారాధ్యులు

శివ రహస్య ఖండము


లోని

సప్తమ కాండ యగు

ఉపదేశ కాండము







ఇది

బాలసరస్వతి బిరుదాంకితుఁడగు

కోడూరి వెంకటాచల కవిచే రచింపఁబడి,

బ్రః శ్రీః విద్వాన్ - ముదిగొండ వీరేశలింగశాస్త్రిగారిచే సరిచూడఁబడి

బ్రి॥ శ్రీ। కొడిమేల - రాజలింగారాధ్యుల వారిచే

శైవప్రచారిణీ ముద్రాక్షరశాలయందు

ముద్రింపించఁబడియె.

కాపీలు. ౫౦౦

శా. ౧౮౪౮. వెల రు ——— ———౦

పీఠిక.

——:0:——

మహాశయులారా!

ప్రపంచమున జన్మించిన ప్రతిమానవునికి ధర్మాచరణ మవసరము. ధర్మమార్గము నవలంబించిన మహనీయుల కఖిలమనోరథములు కరతలామలకములు. "శరీరమాద్యం ఖలుధర్మసాధనం" అను కవికుల తిలకుడగు కాళిదాసుని వచనము వలన నీ శరీరము ధర్మ మాచరించి తాను తరించుటకై యరుదెంచినటుల స్ఫురించెడిని.

"వేదోఖిలంధర్మ మూలం" మ్మని వేదమునకంతయు ధర్మాచరణమే ప్రయోజనముగ వచింపఁబడినది. "ధర్మఏవహతోహంతి ధర్మోరక్షతి రక్షితః" అను స్మృతికారులపవిత్రవాక్య "మనము ధర్మమును గాపాడినచో మనల ధర్మముగాపాడుననియు, మనము ధర్మము నశింపఁజేసినచో మనల ధర్మము నశింపఁజేయుననియు" నుపదేశించుచున్నది. "ధర్మంచర" అను శృతిమానవులకు ధర్మప్రవర్తనమును విధించుచున్నది. "ధర్మేసర్వం ప్రతిష్ఠితం" ధర్మస్యతత్వం నిహితం గుహాయాం" అను విధివాక్యలు వేవిధముల ధర్మమహిమను ఘోషించుచున్నవి. అందును "స్వధర్మేనిధనం శ్రేయః పరధర్మోభయావహః" అని స్వధర్మానుష్ఠానము శ్రేయస్కరమనియు, పరధర్మానుష్ఠానము భయావహమనియు, నుడువఁ బడినది. కావున ముక్తికిని, సకలమనోరథములకు నుదావలమైన ధర్మాచరణము సర్వజనుల కవశ్య కర్తవ్యమేగదా?

అట్టి ధర్మ పుంజమును కూలంకషముగ బోధించునవి నిగమాగమములు. మఱియు నేతదర్థోపబృంహకములై స్మృతులు- ఇతిహాసములు- పురాణములు- మొదలగునవి వెలయుచున్నవి. అందును బురాణములు సర్వజనానంద దాయకములై యలరారుచున్నవి. పురాణార్థ పరిజ్ఞానములేక వేదార్థము వచింప నెవరును శక్తులుకారు.

అట్టి పురాణ గ్రంథసంఖ్య శతకోటియని వచింపఁబడినది. మహాత్ముఁడగు వేదవ్యాసులవారు సకల జనోపకృతికరణ దీక్షాబద్ధ కంకణుఁడై నూరుకోట్ల శ్లోకములు గల పురాణ సమూహమునుండి సారములగు నాలుగులక్షల శ్లోకములను వెదకితీసి పదునెనిమిది పురాణములుగాఁ గూర్చెను.

అవి యేవియనః- శైవ- భవిష్య- మార్కండేయ - లైంగ్య-వరాహ- స్కాంద- మాత్స్య- కౌర్మ- వామన- బ్రహ్మాండ- భాగవత- నారదీయ, గా

రుడ, వైష్ణవ, బ్రాహ్మ, పాద్మ, ఆగ్నేయ, బ్రహ్మకైవర్త, మహాపురాణముల ను నవి. ఇందులో ప్రథమ దశపురాణములు నీశ్వరమహిమను ప్రతిపాదించున వి. తక్కినవి విష్ణువును, బ్రహ్మను, అగ్నిని సూర్యునిగూర్చి వచించును.

శ్లో॥ అష్టాదశపురాణేషు దశభిః కథ్యతే శివః
తథైవోపపురాణేషు దశభిశ్చ స్మృతిష్వపి
ఉపస్మృతిష్వపి తథా దశభాగైశ్శ్రుతిష్వపి
భారతాదీతిహాసేషు ఖిలేషు సకలేష్వపి॥

కేదారఖండే అ ౧.

అని, పురాణములందేమి? ఉపపురాణములందేమి? స్మృతులయందేమి? ఉపస్మృతులయందేమి? శ్రుతులయందేమి? భారతమాదిగాఁగల యితిహాసము లందేమి? ఖిలసంహితములందేమి? అన్నిటియందును, పదిభాగము లీశ్వరమహిమయే వచింపఁబడినది. నాలుగు లక్షల శ్లోకములలోను బైసనుదహరింపఁబడిన పది శివపురాణములందుమూడులక్షల శ్లోకములుశివమహిమను జెప్పునవియుద క్కినలక్షశ్లోకములువిష్ణుబ్రహ్మసూర్యాగ్నులమహిమనుజెప్పునవియునైయున్నవి.

శివపురాణముల పదింటిలోను స్కాందమహాపురాణమే గొప్పది. అందు లక్షశ్లోకములు గలవు. ఆఱు సంహితలు గలవు. అవి యేవియన-సనత్కుమార సంహిత-సూతసంహిత-శంకర సంహిత-వైష్ణవ సంహిత-బ్రాహ్మసంహిత-సౌర సంహిత-అనునవి. ఇందు మూడవది యగు శంకర సంహిత-పూర్వభాగమని, ఉత్తరభాగమని ద్వివిధము. పూర్వభాగమునకే శివరహస్య ఖండమను నామాంతరము.

ఈశివరహస్య ఖండమునే బాలసరస్వతీబిరుదాంకితుండైన కోదూరి వెంకటాచలకవి తెలిగించెను. ఇందు సంభవకాండ-అసుర కాండ-వీరమహేంద్రకాండ-యుద్ధకాండ-దేవకాండ-దక్షకాండ-ఉపదేశకాండ ములను నేడుకాండములు గలవు. వానిలో నేడవదియు చిరకాలమునుండి దాగియున్నది యునగు నుపదేశకాండ మేయీగ్రంథ రత్నము.

ఇందుఁబదియాశ్వాసములు గలవు. ప్రథమాశ్వాసమున, గైలాసవర్ణనా శూరపద్మాసురవృత్తాంతము భస్మమహిమయు, ద్వితీయాశ్వాసమున, రుద్రాక్షమహిమయు, తృతీయాశ్వాసమున, పంచాక్షరీశివనామ మహిమలును, చతుర్థాశ్వాసమున శైవ వ్రతమహిమయు, పంచమాశ్వాసమున శివపుణ్య మహిమయు, షష్ఠ-సప్తమ-అష్టమ, నవమ-దశమాశ్వాసముల శివద్రోహుల గతులు శివపూజామహిమయు. దాసిచేవిష్ణు బ్రహ్మేంద్రాంది దేవతలు పొందిన ఫలము

లును - పోగొట్టుకొనిన పాపములును, పశుపాశ పతి స్వరూప మును - మొదలగు రమణీయములగు పెక్కువిషయములును డువఁబడినవి.

ఇట్టి సద్గ్రంథ శిరోభూషణమును రచించి,యాంధ్రులకొసంగి యాంధ్ర భాషాదేవిసేవఁ జేసిన యాంధ్ర భాషాభిమాని, కవిశిరోమణి బాలసరస్వతీ బిరుదాంకితుఁడు - నగు వేంకటాచలకవి జీవిత చరిత్రను గూర్చి సంగ్రహముగనైనను దెలిసికొనుట యత్యావసరమని దానినిటఁబొందు పరచుచుంటిని.

జీవిత చరిత్ర.

ఈకవీంద్రుని జన్మస్థానము[1] కోదూరు గ్రామము. ఈకవిశేఖరుని జనకుఁడు - శంకరా మాత్యుఁడు. జనని లక్ష్మాంబిక. పితామహుఁడు - ఎల్లనామాత్యుఁడు — ఈతఁ డాఱువేలని యోగి బ్రాహ్మణుఁడు. కాశ్యపస గోత్రుఁడు - ఆపస్తంబ సూత్రుఁడు - ఈతని పూర్వులకు "కోదూరు" నివాస మగుటచే "కోదూరు" అనుగృహ నామము గలవారైరి. "బాల సరస్వతి" యను బిరుద మీతనికిఁ గలదు. ఈవిషయ మంతయు - నీక్రిందిగద్య వలన విశదమగు చున్నది.

"ఇతిసకలసుకవిజనానుగ్రహపాత్రి కాశ్యపసగోత్రకోదూరి యెల్లనార్యపౌత్రిశంకరా మాత్యపుత్ర లక్ష్మాంబి కాతనయ వినయవిధేయ, బాలసరస్వతీనామాంక వేంకటాచలకవి ప్రణీతంబైన స్కాందంబను మహా పురాణంబున శంకర సంహితను శివరహస్య ఖండంబు నందు.......................................

ఈగద్య మఱి కొన్ని ప్రతులందు మఱొక విధమున గలదు. చూడుడు.

"ఇతిశ్రీమదిందు ధరసుందరపాదారవిందార్పిత హృచ్ఛత పత్ర సకల సుకవిజనా గ్రహపాత్ర ....బైన శ్రీస్కాం దంబను మహాపురాణాంతర్గత శివర హస్య ఖండంబున.

ఈరెండవ గద్యనేయిదివరలో సంభవ కాండను ముద్రింపించిన కీర్తిశేషులగు విష్ణుభట్లసుబ్రహ్మణ్య శర్మగారు వాడియుండిరి. మాకులభించిన నెక్కువ ప్రతులలో,ప్రథమగద్యయే యుండుటచే నదియే ప్రకటించి యుంటిమి. ఇటీవల లభించిన ప్రతులలో - శ్రీమదిందు ధరసుందర ...... పత్రి. అనువచనము కూడగలదు.

---

1 ఈకోదూరుబళ్లారిజిల్లాలో నిదియని కీ॥ శే॥ విష్ణుభట్ల సుబ్రహ్మణ్య శర్మగారు ఇదివరలో ముద్రించిన సంభవ కాండ పీఠికలో వ్రాసియుండిరి. నైజామునందు సిద్దిపేటతాలూకాలోచిన కోదూరు-పెద్దకోదూరుఅనిగలవు. ఏకోదూరి తనికినివాసమైనదియు యుద్ధకాండ పీఠికలో వ్రాయగలము,

అదియునుంగాక ప్రథమమునఁ దనయిష్ట దేవతాస్తుతియు, శ్రీమదితి శ్రీకార కథనమును, గవీంద్రులకుఁ బరంపరాగత సంప్రదాయ మగుటచేతను, శ్రీమదిందుధరసుందర పాదారవిందార్పిత హృచ్ఛతపత్ర" అనువరకు నుండుటయే సమంజసము.

ఈ వెంకటాచలకవి నిరుపమాన శివభక్తి గలిగి, నిరంతర శివపూజ నొనర్చు మహా శివభక్తుఁడు. శివునికిఁ దనయందు గలిగిన నవ్యాజభక్తి చేఁ జక్కని సులభ శైలిలో నిట్టియమూల్యమగు శివరహస్య ఖండమును దెలిగించి తన రసనను బవిత్రముగాఁ జేసికొనిన మహనీయుఁడు.

ఈ కవీంద్రుఁడు శివరహస్యఖండము నేగాక యింకను నితర గ్రంథరత్నముల రచించినటుల నీక్రిందను దహరింపఁ బడుచున్న సంభవ కాండ యందలి వచనము వలన దెలియుచున్నది.

"కావునఁ బార్వతీశ్వర కథాకర్ణనంబు నాకభీష్టమయ్యెడు. భవన్మాతులుండగు మురుటూరి వెంకట కృష్ణసుకవి రాఘవయాదవ పాండవీయాది మహాప్రబంధ నిర్మాతయై శ్లేషకవితాపితామహుండనం బ్రఖ్యాతి వడసె. నీవును తథావిధప్రజ్ఞాశాలివగుటం జేసి బహువిధ ప్రబంధ రచనంబు గావించితి."

అని రాజు తన్నుఁ గూర్చి గ్రంథారంభమునఁ బలికినటుల గలదు. కావున నీకవిశేఖరుఁడును గ్రంథాంతరముల గొన్ని రచించినటుల దోఁచుచున్నది. కాని, యే తద్విరచితములగు గ్రంథములలో శివరహస్య ఖండ మొక్కటి తప్ప నితర గ్రంథములు కానరావు.

ఈ రసికవతంసుని వంశము పండిత వంశమై పేరు గాంచినది. ఇతని మేనమామయగు మురుటూరి వెంకట కృష్ణసుకవి. రాఘవ పాండవీయము మొదలగు కొన్ని గ్రంథముల రచించి నటుల దెలియుచున్నది. మఱియు నతఁడు శ్లేషకవియైనట్లును, అట్లే వెంకటాచలకవియు "తథావిధ ప్రజ్ఞాశాలి" యనుటచే శ్లేషకవిత్వమునందు మిక్కిలి సమర్థుఁడు నయినటుల నిశ్చయము.

గీ. అవనినభిరామ వాసుదేవాది కావ్య। ములనురచియించి ప్రఖ్యాతినలరున
ట్టిఘనుని నెడవల్లి వెంకట కవివరేణ్యు। నస్మదీయ విద్యాగురు నభినుతింతు.॥

అనుటచేని వెంకటాచలకవి విద్యాగురువు యెడవల్లి వెంకటకవి యనియు, నాతఁడును, వాసుదేవాది కావ్యములరచించినదిట్టయైనటులను దెలియుచున్నది.

గ్రంథకర్తృకాల నిర్ణయము.

ఈ కవీంద్రుఁడు క్రీ. 17 వ శతాబ్దమున నుండియుండునని వచింప వచ్చును

వేలయున, కవికాల నిర్ణయమునకు కృతిపతికాల నిర్ణయము, కవిస్తుత పూర్వకవులలో నర్వాచీన కవికాల నిర్ణయ మనునవికారణములు. ఈతఁడు శివరహస్యఖండమును ముళువాగలు ప్రభు ప్రేరణమునరచించి "శివలింగా" యనిశివునికంకితము చేసెను. శివలింగాయని ప్రతియాశ్వాసారంభమునను డువుటచేనరకృతిని యనిష్టము లేనివాడువలెనితఁడుదోచుచున్నాడు.

క॥ ధరణీస్థలినాపరశివ । చరణోద్భవులందుసకల సామ్రాజ్యరమాభరణుఁడు
వీరన్నపాలుఁడు । వరపన్నగ గోత్రుఁడగుచు వర్ధిల్లె నడుగ॥ పం.భ.౧౫.

అనుటచే ములువాగలు ప్రభువు వీరశైవ ప్రభు వంశమునుగా దోచెడిని.

" శ్రీజ్ఞానమూర్తి మహాగురుప్రసాద సమాలబ్ధ షట్స్థల విజ్ఞానదక్షుండును, మహేశ్వరసేవార్చనా రతుండును, శైవనిష్ఠాగరిష్ఠుండును, సకలకలాధురంధరుండును, శ్రీబైరకూరి లింగ భూపాల దేవమాంబా గర్భ పయఃపారావార రాకాసుధాకరుండును," అని యీ ప్రభువునుగూర్చి వ్రాయబడుటచే అతఁడు వీరశైవమతము నవలంబించి తద్ధర్మముల నెఱింగి తదనుష్ఠానమున జీవితమును గడిపిన యొక విజ్ఞానశాలియని చెప్పవచ్చును. ఈతని పితామహుని మాతామహుఁడైన " ములువాగలు" డను పేరుగల చికరాయ భూపాలుఁడు మధురాధిపునోడించి విజయనగరాధీశుఁడై వెంకటపతిరాయలచే సన్మానింపఁబడెను. ఈవిషయ మీక్రిందిపద్యమున వచింపఁబడినది.

మ॥ ప్రకటాగాతివిధార్యనర్గళభుజా ప్రావీణ్యమింపారవా
రక నంతేమధురాపురీవిభుని దర్పంబెల్ల వారించిభూ
రికృపాణోద్ధతి చేతవెంకటపతి, శ్రీరాయసన్మాన్యుఁడై
చికరాయాఖ్య వహించె భాసురజయ, శ్రీధుర్యుఁడై వేడుకన్.

ఈ వెంకటపతి రాయలు 1585 సంవత్సరము మొదలుకొని 1614 వ సంవత్సరము వరకు రాజ్యము చేసెను. అతనికి నాలుగయిదు తరముల పిదప నున్న కృతిప్రేరకుఁడును— కృతికర్తయు దాదాపు 1700 సంవత్సరప్రాంతమున నున్నటుల చెప్పవచ్చును.

గీ॥ భూరిసత్కళావిబుధుఁ బ్రోత్రరాజు । శుభమనోరథు బింగళి సూరవిభుని ॥

యని కవిస్తుతిలోచెప్పుటచేనీతడు పింగళి సూరన తరువాత వాడని చెప్పవలయును పింగళిసూరన 1560 ప్రాంతమునన్న వాడగుటచేనాతనినుతించినమన వెంకటాచలకవిసుమారు 17 వశతాబ్ద ప్రాంతమునన్నటుల నిశ్చయముగాచెప్పవచ్చును.

కవితా కౌశలము.

ఈకవి శ్లేషకవిత్వము చెప్పఁగలవాఁడని యింతకుబూర్వమే చెప్పియుంటిని. శ్లేషకవితానిపుణుఁడగు రామరాజభూషణుని వసుచరిత్రాది గ్రంథముల నీకవీంద్రుఁడు చూచియున్నటుల నీక్రిందిపద్యమువలన దోఁచుచున్నది.

మ॥ నను శ్రీరామపదారవింద భజనానందున్ జగత్ప్రాణనం
దనకారుణ్యకటాక్షలబ్ధకవితా ధారాసుధా రాశి సం
జనితైకైకదినప్రబోధఘటికా సద్యశ్శతగ్రంథక
ల్పను సంగీత కళారహస్యనిధి బిల్వంబంచి పల్కున్ గృపన్.
వసుచరిత్ర.

మ॥ ననుజంద్రార్ధకిరీటసేవనిరతున్ నానాకళాభిజ్ఞు స
ద్వినయుంగాస్యపగోత్రుఁగోడురిపురాధిష్ఠాను సల్లాత్యవం
దనుఁడౌశంకరమంత్రి పుత్రుఁగవితా ధారాగరిష్ఠున్ బ్రియంబు
నరావించిసభాస్థలింబలికె విస్ఫూర్జద్వచోమాధురిన్. సం. ౧౮

అంకితములైన ప్రదేశములందు సాదృశ్యము గన్పట్టుచున్నది. ఈతఁడు ప్రౌఢకవియనుటలో సంశయములేదు. కవిత్వము రసవంతమయి ముద్దులొల్కుచుండును. ప్రాసకొఱకై తెచ్చిపెట్టుకొనిన పదంబులవలె నీతనికవిత్వము గన్పట్టదు. అసాధారణ ధోరణిగలదై గంగాప్రవాహమువలె నీతని కవనము ప్రకాశించుచుండును. కవితాశైలికై కొన్ని పద్యంబులిట నుదహరించెద.

సీ. జారశిఖాగమా, సక్తిచేఁజని చేరు సాకేతతలముల, సంఖ్యలరయ
గోడలున్నవి దాటఁ, గూడనిచో నీవు, శేసిన విచ్చేవల్ వేనవేలు
సౌఖ్యంబు గులుకంగ, నీదండగుంపెనల్, ద్రొక్కు భామినులకు, రెక్కలేక
నెరనీటు గులుకంగ, నిన్నుగూడి రమించు, ప్రాయంపువిటులపా, రంబులలుప
గీ. శహహా! యానాఁడు జారిణీ వగమనీవు, నడచు చర్యలఁ జెప్పంగ నాకుఁ దరమె
సకలజన నింద నీయవైజగతి నిటుల, నఘమెటుసర్చితి తనయ యేమనఁ గవలయు. ఆ.౧. ప.౧౮౪

క. చదివితి మును నేనును హా, కదిరా దయ్యెను పురాకృతాఘవ్రజమె
ట్టిది యోజగదీశ్వరు, హరిపదములనిఁక బూజఁజేసి పడపెద విద్యన్. ఆ. ౧౪ ౨౬౦

శా. భవపాథోనిధి తారకంబు లగునీ, పాదాంబు జాతంబులీ
భువి నేమానవు లేనియు న్విముఖులై, పూజింత రాదుర్జనుల్
వివిధంబౌ నరకాంబుధిన్ మునుగుచున్, గ్లేశంబులం గాంతురో
భవ! నీచేసిన మేరదప్పదుగదా! భావింప, నెంతేనియున్. ఆ౩. ప. ౧౩౦

ఉ. చిత్రపుతూపులన్ సరకుఁ, జేయవిచూపులు గల్గుదానిబల్
చిత్రపుగుబ్బలన్ పసిడి, కుంభములన్ రసించు దానివి
చిత్రముమించు మైత్రులుకుఁ, తోఁగనుపండువుఁ జేయుదానిస

శ్లోకోత్తమరూప యౌవనవతి, లోకోత్తమ గాంచి విరించి యాత్మ లోన్. ఆ. ౧. ప౮
ఈ పద్యరత్నముల చేనితఁడు ప్రసాదగుణంబునను - వైదర్భీ శైలిలోను జ
క్కని కవనము చెప్పఁగల ప్రతిభావంతుడని తెలియుచున్నది. ప్రతిపద్యము రసవం
తముగనుండును. శృంగారాదిరసపోషణంబునను - పాత్రౌచిత్యపరిపోషణంబునను
సంభాషణమును పద్యములందు గూర్చుటయందును నద్వితీయుఁడని వచింపవచ్చును.

క. నన్నుబలాత్కారమునన్, గొన్నవ నిలుకాని కేళిగూడితి గావన్
పున్నాగవేణి యీపుంబన్నగ రాతు నివిగమ్ము మహీవలయమునన్ ఆ౧ ౧౮౬ పద్యం
పకారమునకు మకారమునకు యతిచెల్లదు. లక్షణవేత్తయగు యప్పకవి
(కం॥ తమతమయనునాసిక వర్ణములు విడిచి వెనుకలి పులు నాల్గునుదమలోఁద
మకున రలేక నిలచిన నమూహిత దమనవర్గ యతులనఁబరగున్ ॥ అనుటచే
వర్గయతులలో చేరదు. ఇఁక మవర్ణవిరామములో చేర్పవలయును. ఏలయన
యీపుంబన్నగ - అనుచో "ఈపుమ్బన్నగ" అని పలుకుచున్నది గనుక యీమకా
రమునకు - "మహీవలయమునన్" - అను మకారమునకు యతిసెల్లినది.

రుద్రాక్షమెం
ణునాసంగం ధరణీంద్ర పత్నియతి సంతోషమ్మునో దానికై ౨. ఆ. ప౨౮
పంతిసత్కీర్తి ఘనానిలంబు ధగనెన్న స్వారకాంతాళీ. ౨ఆ. ప౨౯
త్రిభాచక్రమున్
విపుల ధ్యానము గోడవచ్చియదియెంతో భస్మరుద్రాక్ష ౨. ఆ. ప౨౨౧
ఘచిత్వంబునన్
స్నరు దెవ్వంతు జపించు వానిన సుగంధంబంటు దత్కాంత ౩. ఆ, ప౯
స్వర్గ గతుండగు తరిమార్గ మధ్యంబు నతనితండ్రి విధర్మగనియె నపుడు ౬ఆ. ప౧౨౦
భస్మరుద్రాక్ష ధారులు పరమ పావనులతి పరిశుద్ధులగుదు రెందును దలంప ౬. ప౬. ౩౬౦
ఈస్థలములందు అను నాసికయతులు (వికల్ప విరమణములు) కాకుస్వరయతు
లు ప్రాసయతులు బ్రియుక్తములు - ఇఁక ననిట్టివి గలవు.

క. భూచక్రంబను నొక్కటి భూచక్రాఖ్యంబు కనరు బురమచ్చటపా
రాచరుఁడు హరిజన్మత, వాఁచతురా వనములందు నయగుణుఁ డలరున్.

ఇచ్చట "ద్విగ్ప్రకృతికము మీఁది పరుషములకు సరళములగు" (బా
ల. సంధి ౧౬) అను వ్యాకరణసూత్రము నుల్లంఘించి "నిరంకుశాః కవయః" అను మా
టను సార్థకము చేయుచున్నట్లు శ్లో చెడిని ఖండాఖండప్రాసము ప్రయోగింపబడినది.

క. భస్మోద్ధూళన మర్మ్యని, రశ్మిప్రభవోలి మేఘరాజిలు నతేడు
వృషస్మృతి పాపుఁడుకుర, ఘస్మర పాదాబ్జ భక్తి కలితుండై పుడున్. ఆ౧ప.౧౭౦
శసప్రాసము నప్పకవి యంగీకరించలేదు.
శసలయతిని గూర్చియే నిరోధించిన వానిని అగ్రాహ్యవర్ణచతుష్ట యవళులలో జేర్చి
నయప్పకవి ప్రాసమును నంగీకరించునా?

౬॥ అలీలాగతి జోత్ర్కను బాలుఁడు నటించు నటులవలిముఖ మలరక్
కేళీనటుఁడై రుద్రా, శాలీక్యత హారకుండలాంగ గతమగుచుక్
ఇచ్చట అభేదప్రాసము వేయబడినది.

౭. ప్రాయశ్చిత్త ము సర్వపాపములకా పాదింతురు రిప్పుడిక్
ధూమాగ్రప్రాప్తి శ్రుతిస్మృతి ప్రకటి తంబుద్రోహి ముక్కంటికుక్
ప్రాయశ్చిత్తము పల్కరెరి మునులు న్పారాణికుల్ గావునక్
హామొత్తంటికిఁ బాయపుగ్రివరత్రా త్రిక్ శివద్రోహికి. ౧అ౮౪ప
ఇచ్చట లఘుయకారప్రాసము వేయబడినది.

౮. చతురా స్యుండొకవాఁడు. రాష్ట్రగిరి విశ్వేశ్వరు సేవింపబో
యి తదాజ్ఞంగొని గ్రమ్మరం జనుచు రంజిల్లి స్వేచ్ఛాగ్రీడించుచుం
చిత చారిత్రిని మమ్ముఖుం జహుని చూచిచూడ నట్టున్మహా
ద్ధతిగర్వంబున బోవ లంభు మునుఁ దర్శించి తంబు కోతంబునక్ ౭అ. ౨౮
ఇది యొక ప్రయోగవిశేషము. బాలవ్యాకరణమున సాధింపఁ బడదు.
గీ॥ చెప్పెడిది యేమి కులజము కలపతిని, సన్నుగైకోక గణికాజనంబుతోడ ౨౦.అ.౨౮ప
ఇచ్చట గైకోక- యనునది గైకొనక యని యుండవలయును.
గీ॥ మరునారును ప్రాణాంతర, మరుగుచు వెనమార్గమందు మత్యంతప్రభా
కరుడగు గౌతమ తాపస, వరునింగని ప్రణుతిజేసి వారు వలువుగక్ ॥ ౬ అ. ౩౮౮ ప.

సంస్కృత భాషయందు ప్రావడికంటె బూర్వమందున్న యక్షరము గురువుగావలయునను నియమము నుల్లంఘించి లఘుత్వమునే ప్రతిపాదించెను.

వెంకటాచల కవీశ్వరుఁడు చక్కగలక్షణశాస్త్రపరిజ్ఞానము గలలక్షణవేత్త. భారతాది ప్రబంధములనవలోకించినబుద్ధిశాలి. పాఠకులమనంబులరససాగరంబు నముంచగలరసికవతంసుడు. అట్టికవీంద్రునికయితయందుజంద్రుని లోనికళంకము వోలెఁగైకోకయనునట్టియపరాధములొకటిరెండున్ననదిలెక్కించవలసినది కాదు

ఆంధ్రలోకమున కిట్టియమూల్యగ్రంథము నొసంగిన మహాకవియగు కోడూరి వెంకటాచలకవినిగూర్చిగాని సరసమగు నాతనికవిత్వమును గూర్చిగాని యెంత చెప్పినను జెప్పవలసినది మిగిలియేయుండును. కానయింతటవిరమించుచున్నాడ

మాకు నుపదేశకాండముల తాళపత్రగ్రంథమును వ్రాతప్రతులనొసంగిన మహనీయులకు మాకృతజ్ఞతాపూర్వకముగనొక్కొక్క ప్రతినొసంగుచున్నారము.

అనివార్యములగు కారణాంతరముల వలన నిందు మేమెంత జాగరూకత వహించినను దప్పులు పడక మానినవు కావు. కేవలార్థానుస్వారములదప్పులక్క నవాటిని తప్పొప్పుపట్టిలో జేర్చియుంటిమి. ఇంకనునేవియేనిలోపములున్న సుజనులు దెల్పినచో రెండవ కూర్పునందు సవరించికొందుమని విన్నవించుచున్నారము.

ఇట్లు................... విద్వాన్ ముదిగొండ వీరేశలింగశాస్త్రి.

విషయసూచిక.

ఉపదేశ కాండ ప్రథమాశ్వాసము.

విషయము. | పుట.

శౌనకాదులు సూతుని కైలాసము గురించి ప్రశ్నించుట ... ౧
సూతుఁడు శౌనకాదులకుఁ గైలాస వృత్తాంతమును వచించుట. ... ,,
శౌనకాదులు శూరపద్మ సింహవక్త్ర తారకుల వృత్తాంతమును సూతునడుగుట. ... ౫
సూతుఁడు శూరాదుల యుత్పత్తిని శౌనకాదులకు వచించుట. ౭
మునీంద్రులు శూరునిజననీ సోదరుల చరిత్రను గురించి సూతు నడుగుట. ... ౯
సూతుఁడు వారిచరిత్రను మునులకు వినిపించుట. ... ,,
అజవక్త్ర చరిత్ర... .. ౧౦
అజవక్త్ర తనతల్లి వృత్తాంతంబును గూర్చితల్లినడుగుట.... ... ౧౭
మాయ తనకూతురికి దనవృత్తాంతమును వచించుట. .. ౧౯
సూతుఁడు శౌనకాదులకు భస్మ మాహాత్మ్యము చెప్పుట. .. ౨౦
భుజబలునికథ ౨౨
వరుణుని చరిత్ర. ౨౬

ఉపదేశ కాండ- ద్వితీయాశ్వాసము.

రుద్రాక్ష మాహాత్మ్యము. ౩౪
వందియను వేశ్యచరిత్ర. ౩౫
సౌమ్య దత్తునికథ ౩౯
సుప్రతీపుని కథ ౪౨
సుమిత్ర చరిత్ర ౪౭
శాంతికుని కథ. ౫౦
సింధుసేనునికథ. ౫౪

ఉపదేశ కాండ- తృతీయాశ్వాసము.

పంచాక్షరీ మాహాత్మ్యము. ౬౩
కళావతీ చరిత్ర. ౬౪
ధర్మచంద్ర సేనుల చరిత్ర.. .. .. ౬౭
సూర్యశర్మని కథ. ౬౯
వీర్యవంతునికథ. ౭౪
నందీశ్వర యమ సంవాదము. ౭౫

విషయము.	పుట.
కౌశికుని కథ.	౭౬
కామద చరిత్ర.	౭౯
సాందీపుని కథ.	౮౩
పుష్కరుని కథ.	,,
యమ కాల సంవాదము.	౮౪
వ్యాఘ్రపాదుని కథ.	౮౫
శతానందుని మహిమ.	౮౭
ఉపదేశ కాండ— చతుర్థాశ్వాసము.	
సూతుడు శౌనకాదులకు మునులకు శైవ వ్రతములు చెప్పుట.	౮౬
సోమవార వ్రతము.	౯౦
ఆర్ద్రా వ్రతము.	౯౨
ఉమా మహేశ్వర వ్రతము.	౯౩
శివరాత్రి వ్రతము.	౯౯
కేదారవ్రతము.	౯౬
కళ్యాణ వ్రతము.	,,
శూల వ్రతము.	౧౦౧
వృషభ వ్రతము.	౧౧౨
శుక్రవారవ్రతము.	౧౦౪
గౌరీవ్రతము రెండవది.	౧౦౫
మహానవమీ వ్రతము.	,,
విఘ్నేశ్వర వ్రతాలు.	౧౦౬
వినాయక చతుర్థి.	౧౦౭
షష్ఠివ్రతము.	,,
స్కంద వ్రతాలు.	౨౦౮
భైరవ వ్రతము.	,,
వీరభద్ర వ్రతము.	౧౦౬
ఉపదేశ కాండ— పంచమాశ్వాసము.	
సూతుడు శౌనకాదులకు శివ పుణ్య మహిమను వచించుట.	౧౧౧
సూతుడు భక్త లక్షణమును మునీంద్రులకు చెప్పుట.	౧౧౨
అజచరిత్ర	౧౧౪
సాధారణుడను రాజుచరిత్ర.	౧౧౫
ముద్గలునికథ.	౧౧౬
దూర్వాసుడు రాజకుమారులకు బూర్వ వృత్తాంతంబు చెప్పుట.	౧౧౭
దూర్వాసుడు రాజకుమారులకు శివపుణ్య మహిమ వచించుట.	౧౧౮
సుందరి కథ.	౧౧౯
చోరుని కథ.	౧౨౨

విషయము ... పుట

విబుధునికథ ౧౨౪
రాజభోగాంగుని చరిత్ర. ౧౨౫
దురాచార దుర్మార్గుల కథ. ... ... ”
ఇంద్రుడను గజేంద్రుని చరిత్ర. ౧౨౭
గోపాలుని చరిత్ర. ౧౨౮
మృగుని చరిత్ర. ... ౧౨౯
భార్గవ వైణవుల కథ. ... ౧౩౧
కర్ణుని కథ. ౧ ౧
శోభను చరిత్ర. ౧౩
అత్రిసర్వజిత్తను రాజు చరిత్ర చెప్పుట. ౧౩౫
చోరకథ. ౧౩౬
చిలుకరాజునకు చోరునిపూర్వవృత్తాంతంబు చెప్పుట. ... ౧౩౭
కపిలుని చరిత్ర. ౧౩౮
అతిరధుని చరిత్ర. ౧౩౯
సూతుండు శౌనకాదులకుం బాధితకర్తనలకథ వచించుట ... ౧౪౧
ఇంద్రుండు ఋషభ యోగికిం బాధితకర్తనల పూర్వ చరిత్ర చెప్పుట. ౧౪౨
అతిఘంటునికథ. ౧౪౩
శ్రీముఖుని చరిత్ర. ౧౪

ఉపదేశకాండ- షష్ఠాశ్వాసము.

సూతుండు శివద్రోహులను శౌనకాదిమహర్షులకు వినిపించుట... ౧౫౧
కీలకునిచరిత్ర ౧౫౨
విధాత్ర చరిత్ర. ౧౫౬
సవిత్రచరిత్ర. ౧౬౧
యమధర్మరాజు ధర్మరాజునకు కుంజరుని చరిత్ర చెప్పుట. ... ౧౬౪
బ్రహ్మదేవుడు హంసకు సుదత్తుని చరిత్ర చెప్పుట. .. ౧౬౭
శతానందుని చరిత్ర. ౧౬౯
నందికేశ్వరుండు శతానందునకు విశ్వసేను చరిత్ర చెప్పుట. .. ౧౭౨
శతానందునకు నందీశ్వరుండు చంద్రాంగదుని చరిత్రం జెప్పుట. .. ౧౭౩
నందీశ్వరుండు శతానందునకు వజ్రపాలుని చరిత్రం జెప్పుట. .. ౧౭౫
సూతుండు కరుడను మహీపాలుని చరిత్రం జెప్పుట. .. ౧౭౮
సూతుండు శౌనకాదులకు పాశుపత భారతి చరిత్రం జెప్పుట. .. ౧౮౨
శ్రీరాగము కుంతాదుల చరిత్ర. .. ౧౮౬

ఉపదేశ కాండ- సప్తమాశ్వాసము.

సూతుడు శౌనకాదులకు శివపూజా మాహాత్మ్యము వచించుట. .. ౧౯౦

విషయము. — పుట

విష్ణువు శివుని పూజించి తనయాపదలం బోఁగొట్టుకొనుట ౧౯౬
శివుండు దశావతారంబులందు విష్ణుని శాసించుట. ౧౯౮
శివుండు విష్ణ్వవతారంబులతో నైకంటిని ననుగ్రహించుట. ౨౦౩
కణ్వమహాముని విష్ణుని శపించుట. ౨౦౫
విష్ణువు నిషాదుఁడై జన్మించుట. ౨౦౬
దధీచి విష్ణుని శపించుట. ,,
విష్ణుఁడీశ్వరునకు వాహనంబును బాణంబును నగుట. ౨౦౭
శివవరంబున విష్ణువు కృష్ణుఁడయి నరకాసురుని సంహరించుట ,,
విష్ణుఁడు మోహినీ రూపంబు ధరించుట. ౨౦౮
దూర్వాసుఁడు విష్ణుని శపించుట. ౨౦౯
విష్ణుఁడీశ్వరుని సహస్రకమలంబులఁ బూజించి చక్రంబుఁగొనుట. ౨౧౦
పార్వతి విష్ణుని శపించుట. ౨౧౧
శివుండు విష్ణువునకు నాతని కోసంగి వరంబుల నేకంబులిచ్చుట. ,,
విష్ణుఁడీశ్వరునివలన మార్గంగి కత్వము సాయుజ్యంబును బొందుట ౨౧౩

ఉపదేశ కాండ— అష్టమాశ్వాసము.

సూతుఁడు శౌనకాదులకు బ్రహ్మదేవుని శివపూజా ఫలము వచించుట. ౨౧౫
బ్రహ్మ తిలోత్తమను వరించుట. ౨౧౬
బ్రహ్మ శివ పూజచేఁ బుత్రహత్యాదోష విముక్తుఁడగుట ౨౧౭
కుమారస్వామి బ్రహ్మను కారాగృహమున బంధించుట ,,
శివుండు బ్రహ్మకు తన తాండవమందు తాళములు వాయింపనను జ్ఞనొసగుట. ౨౧౮
బ్రహ్మ తన లోకంబున శివునిఁ బూజించి యాతనికి సారథి యగుట. ౨౧౯
బ్రహ్మ శివునివలన విష్ణుమూర్తిని మ్రింగి గుహముఖమునుండి వదలిపెట్టు సామర్థ్యము నొందుట ,,
బ్రహ్మ శంకరునిఁ బూజించి యసత్యదోష విముక్తుఁడై పద్మాసనము హంసవాహనము నొందుట ,,
శివుఁడు బ్రహ్మప్రార్థితుఁడై యాతని యస్థి కపాలంబుల ధరించుట. ౨౨౦
ఇంద్రుఁడు శచీదేవిని స్వర్గాధిపత్యము మొదలగు వానిని శివపూజవలననే పొందుట. ౨౨౧
సూతుఁడు తక్కిన దివిజులు శివపూజ వలన నొందిన ఫలంబుల మునుల తో వచించుట. 222
విద్యున్మాలి తారకాక్ష కమలాక్షులు నిత్యత్వం బిమ్మని బ్రహ్మనడుగుట. 223
బ్రహ్మదేవుఁడు వారలకు నిత్యత్వంబు మీకీయలేనని మఱియొక్క వరంబొసంగుట. 22౪
మయుండు శివుని పూజించిన సర్వబాధలు నశించునని యసురుల తో వచించుట. ౨౨౫
దానవులు లింగములఁ బూజించి యైశ్వర్యంబు లొందుట. ౨౨౬
విష్ణువు, రాక్షసులు శివపూజ వలనను, వారిభార్యల పాతివ్రత్యములవల్లన మనక జేయులని సురలతోఁ జెప్పుట. ౨౨౭
శివుండు భూతముల దానవుల మీదికి బంపుట. ౨౨౮
గణపుంగవులు బృందారకుల గేకల పెట్టుచుండుడని కొట్టుట. ,,
దేవతలే విధముగానైనను రాక్షసుల శివపూజ భగ్నమొనర్చుమని హరిని బ్రార్థించుట. ౨౨౯

విషయము. పుట.

విష్ణువు నారదుని శిష్యుని గాఁ గైకొని బుద్ధరూపధారియై దానవుల లింగవిష్ణుసంహారింపనేగుట. ౨౩౦
దానవులు బుద్ధునిఁ జూచి విస్మితులై యాతనివృత్తాంతము నారదునడుగుట. ,,
నారదుండు దనుజులకు బుద్ధమహిమ వచింప మోహితులై శిష్యులగుట. ౨౩౧
బుద్ధబోధచే నసురలీశ్వరార్చనంబు భూతిరుద్రాక్షులు మానుట. .... ,,
బుద్ధరూపధరుండగు విష్ణుమాయామోహితులు గానివారలెవ్వరని నారదుండు వచించుట. ,,
బుద్ధరూపుండగు విష్ణువు శివపూజాపరుల గని మీరు వ్యర్థులై కలహింపకుఁడని దానవులకు వచించుట. ౨౩౨
విష్ణునారదులు కైలాసంబెక్క శక్యంబు గాక దోషశాంత్యర్థమీశ్వరుని గూర్చి తపంబుఁ జేయుట. ... .. ,,
ఈశ్వరుఁడు ప్రత్యక్షుఁడై మానససరోవరంబున దేవకార్యంబు చేసెదనని వచించుట ,,
విష్ణునారదులు దేవతలకు దానవులు మాయామోహితులగుటకు కారణంబు చెప్పుట. ౨౩౩
విష్ణ్వాదులు మానససరోవరంబున జేయు తపంబున కీశ్వరుండు ప్రత్యక్షుఁడై పాశుపతవ్రతంబు చేయుమనుట. .. .. ,,
పార్వతీపరమేశ్వరులు లీలానటనంబు చేయుచు మారునిం దోడ్కొని యంతిపురంబున కేగుట ,,
విష్ణుబ్రహ్మాది దేవతలు పాశుపతవ్రతంబు చేయుట. ౨౩౪
ఈశ్వరుండు నందికేశ్వరునకు త్రిపురాసుర సంహార సాధనంబుల సమకూర్పుమని వచించుట. ,,
విష్ణ్వాది దేవతలు త్రిపురాసుర సంహారమునకుఁ దగు సాధనంబుల సమకూర్చి నందికేశ్వరునకు దెలుపుట. ,,
ఈశ్వరుండు రథంబున శరచాపంబులుంచి పాదంబు మోపిన మాత్రంబున గ్రుంగుట. ౨౩౫
విష్ణువు వృషభరూపధరుండయి రథంబు మోపుచుఁ బాల్చివరంబు పొందుట. ,,
ఈశ్వరుండు త్రిపుర సంహారంబునకై వెడలుట. ,,
ఈశ్వరుండు గణేంద్రాది దేవతలను వాహనారూఢులరై రమ్మని వచించుట. ,,
ఈశ్వరుండు దానవులయందు దుర్నిమిత్తంబులను త్రిపురంబుల ఫాలాగ్నిచేఁ గాల్చుట. ౨౩౬
ఈశ్వరుఁడు త్రిపురాసురులకు ద్వారపాలకత్వంబు నొసంగుట. ౨౩౭
విష్ణ్వాది దేవతలు లింగార్చనంబు చేయనివారలతోఁ బలుకఁగూడదని శపథంబు చేసికొనుట. ,,

ఉపదేశ కాండ— సప్తమాశ్వాసము.

పరమేశ్వరాజ్ఞచే భైరవుఁడు నంధకాసుర సంహారంబు చేయుట. ... ౨౩౮
పార్వతీపరమేశ్వరులు వనవిహారంబు సలిపి వటవృక్షంబు చెంత విశ్రమించుట. ౨౪౦
పరమేశ్వరుండు పార్వతికి వటవృక్షంబు తెఱంగెఱింగించుట. ... ౨౪౧
ఉద్యానపాలురు సరస్సునందు విహరించు శుకహంసలను పరమేశ్వర సన్నిధానంబునఁ దెచ్చుట. ... ... ,,

విషయము. పుట.

పరమేశ్వరుఁడు శుకహంసలకు విహారవిహార చందంబులు వచింపుమనుట. ... ,,
మండాసురుఁ డీశ్వరుని వలనవరంబుగొని దేవతల వీర్యంబు భక్షించుట. ... ౨౪౨
బ్రహ్మాదిదేవతలు నష్టవీర్యులై లింగంబునందు సర్వేశ్వరునిఁ బూజించుట. ... ౨౪౩
పరమేశ్వరుఁడు దేవతల కభయమొసంగి మండాసురసంహారంబుకై సర్వసంహార యాగం
బు చేయుట. ... ... ,,
అండత్రయంబుతో శక్త్యాపుర్భవించి పరమేశ్వరు కార్యంబు నియోగింపుమనుట. ౨౪౪
పరమేశ్వరుఁడు శక్తిని మండాసుర సంహారంబు చేసిరమ్మనుట. ... ,,
పరమేశ్వరుఁడు శక్తిని అండంబులయందు బ్రహ్మవిష్ణ్వీశ్వరుల శక్తులతోఁబుట్టింపుమనుట ,,
దేవిముప్పురను ముప్పురశక్తులతోనుత్పాదించిసృష్టిసంరక్షణక్షయాధికారంబులొసంగుట. ,,
బ్రహ్మవిష్ణ్వీశ్వరమండాసురశక్తులు యీశ్వరుని బూజించి సౌఖ్యంబులం బొందుట. ౨౪౫
బ్రహ్మవిష్ణువులుమహిషాసురవ్యాఘ్రాసురులచేబాధితులైకేదారంబుననీశ్వరునిపూజించుట. ,,
శ్రీధరుఁడు మహిషాసుర వ్యాఘ్రాసురల నుత్పత్తి కారణంబీశ్వరునకువిన్నవించుట. ౨౪౬
ఈశ్వరుఁడు దుర్గనుత్పాదించి సింహవాహనంబును అసురసంహార సాధనంబులొసంగుట. ,,
పరమేశ్వరుఁడు వ్యాఘ్రాసుర మహిషాసుర సంహారంబునకై దుర్గను నియోగించుట. ,,
ఇంద్రుఁడుసప్తఋషులనయనావతికప్పుడిక్కులయందుకుండంబులగావించియాగంబుశేయుట. ౨౪౭
సప్తఋషులు చేయుయాగ కుండంబుల యందుసప్తాసురులు ద్భవించిదేవతల జయించుట ,,
హరిబ్రహ్మాది దేవతలు రక్తాసురాది రాక్షసుల చేష్టితంబు లీశ్వరునకు విన్నవించుట. ౨౪౮
పరమేశ్వరుఁడు దుర్గకుండోదరులను రాక్షససంహారము చేయుమని పంపుట. ,,
పరమేశ్వరాజ్ఞచేదుర్గరక్తనిశక్త బీజునికుండోదరుఁడుపంచరావణులనుసంహారంబుచేయుట. ,,
హరిబ్రహ్మాది దేవత లీశ్వరాజ్ఞచే తమతమపురంబులకు బోవుట. ... ౨౪౯
సనకసనంద నాదిమునులు పరమేశ్వరునిచేత వేదాగమపుర వాక్యముల గురెరుగుట. ,,
వేదవ్యాసులవారీశ్వరమాయామోహితుడై నారాయణుడు పరతత్వంబని
శిష్యులకువచించుట. ౨౫౦
శివుడుపరతత్వంబని వచించితిరిగదాయని శిష్యులు ప్రశ్నించుట. ... ,,
వ్యాసులవారు విష్ణువుకంటె పరతత్వము లేదనుట. ... ... ,,
శిష్యులు కాశీవిశ్వేశ్వరుసన్నిధానంబుననారాయణుఁడుపర్వోత్తంబనిచెప్పుమనవ్యాసుఁడు ,,
చెప్పుట. ౨౫౧
వ్యాసుని వాగ్భుజ స్తంభనంబు గాంచిశిష్యు లీశ్వరుని స్తుతించుట. ,,
నారాయణుఁడే తెంచివ్యాసుని మందలించి నాకుపర మహేశ్వరుఁడని మునిగణంబులతో
స్తుతించుట. ౨౫౨
వ్యాసుఁడు గతమోహుఁడై మహేశ్వరుని అపరాధంబు క్షమింపుమ నిస్తుతించుట. ,,
ఈశ్వరుఁడు ప్రీతుఁడై వ్యాసుని కటాక్షించి యంతర్ధానంబు నొందుట. ౨౫౩
నారాయణుఁడువ్యాసునికిబుద్ధిచెప్పియంతర్ధానంబునొందబువ్యాదులాశ్రమంబులకరుగుట. ,,
వ్యాసుఁడు కాంచీపురంబున మహేశ్వరుని ప్రతిష్ఠించి దోషనిముక్తుఁ డగుట. ,,

విషయము. ... పుట.

వశిష్ఠుఁడు నీశ్వరుని పూజించి కామధేనువును బడయుట. ... ౨౫౪
పరాశరుఁ డీశ్వరుని పూజించి రాక్షససంహారంబునకై యాగంబుఁ జేయుట. ,,
విశ్వామిత్రుఁ డీశ్వరునివలనఁ బ్రతిసృష్టిఁ జేయుసామర్థ్యంబు నొందుట. ౨౫౫
ఉపమన్యుఁడు పాలకొఱకు బాల్యంబున నీశ్వరుని పూజించి కామితార్థంబులు వడయుట. ,,
గౌతముఁడు యీశ్వరుని పూజించి నిత్యత్వము నొందుట. ౨౫౬
మార్కండేయుఁ డీశ్వరుని పూజించి యాయుర్దాయంబు బడయుట. ౨౫౭
అగస్త్యుఁడు నీశ్వరుని పూజించి ప్రఖ్యాతిఁ బడయుట. ... ౨౫౮
దధీచి బాల్యంబున క్షుపుఁడను రాజుతోఁ గలహించి బ్రాహ్మణుఁడు శ్రేష్ఠుండని స్థాపించుట. ,,
దధీచి క్షుపునిం దన్నిన కోపంబున వజ్రాయుధము ప్రయోగింప నదిముక్కలై పోవుట. ౨౫౯
క్షుపునకై కైటభారి ప్రత్యక్షుఁడై దధీచివద్దకుఁ దోడ్కొని పోవుట. ... ,,
హరి దధీచి మీఁద చక్రము వదలిన నది నాతునకలై పోవుట. ... ౨౬౦
దధీచి విష్ణుని శపించుట. ... ... ,,
క్షుపుఁడు దధీచి మహాత్మ్యము చూచి యాశ్చర్యపడి శరణు వేడుట. ... ,,
దధీచి క్షుపునితో బ్రాహ్మణ ప్రభావంబు చెప్పుట. ... ౨౬౧

ఉపదేశకాండ - దశమాశ్వాసము.

శివపూజా మాహాత్మ్యము. ౨౬౨
ధృతరాష్ట్రుండను బ్రాహ్మణుండు బాణాసురుఁడై జన్మించుట. .. ౨౬౩
బాణాసురుండు శర్వునిఁ జూడ కైలాసగిరికేఁగుట. ౨౬౪
బాణాసురుండు భూతపతి ప్రహారంబుచే చక్రవాళగిరిం బడి మూర్ఛిల్లుట. ,,
బాణాసురుం డీశ్వరుని ప్రార్థించిన ప్రత్యక్షుఁడై వరంబొసంగుట. .. ,,
బాణాసురుఁ డీశ్వరుని తనతో యుద్ధము చేయుమని కోరుట. .. ౨౬౬
శంకరుఁడు మదంబుచే గర్వించుచున్న బాణునకు మధుసూదనుఁడు నిన్ను జయింప
గలఁడని చెప్పుట. ౨౬౭
శివుండు బాణుని తపంబునకు మెచ్చి వరంబులిచ్చుట. ౨౬౮
సూతుఁడు మునులకు చిత్తుని చరిత్రఁ జెప్పుట. .. .. ,,
అచిత్తుఁడు స్తనంబున లింగంబు గాఁ దలంచి పూజించుట. ౨౭౦
స్తనలింగార్చన మహిమచే నచిత్తుఁడు మన్మథుఁడై పుట్టుట. .. ౨౭౧
సూతుఁడు మునులకు శివయోగంబు బోధించుట. ౨౭౨
సూతుఁడు మునులకు శివజ్ఞాన ముపదేశించుట. .. ౨౭౩
మునులు మాయాస్వరూపము నడుగుట. .. ౨౭౪
సూతుఁడు మునులకు బలిస్వరూపము చెప్పుట. ౨౭౫


విషయము. | పుట.

మునులు సూతుని శివసంశయముల నడుగుట.	౨౮౯
శివుండు మునులకుఁ బ్రత్యుత్తర మిచ్చుట.	౨౯౧
మునులీశ్వరుని నుతించుట.	౨౯౩
మునులీశ్వరుని వరంబు కోరుట.	౨౯౪
సూతుండు మునులకు బురాణశ్రవణ సమయమునఁ గర్తవ్యము నుపదేశించుట.	,,



సంపూర్ణము.





శ్రీమేధాదక్షిణామూర్తయేనమః.

శ్రీస్కాందమహాపురాణము.

ఉపదేశకాండప్రారంభము.

ప్రథమాశ్వాసము.





కనకాచల కార్ముక
వైకుంఠ ప్రముఖ దివిజ, వందిత నిజసే
వాకర ముకుళ వాగలు ధా
త్రీకాంత దయాంత రంగ, శ్రీశివ లింగా.

శౌనకాదులు సూతుని కైలాసముగుఱించి ప్రశ్నించుట.

వ. అవధరింపుము. శౌనకాదిమహర్షులుపరమ హర్షంబున రోమహర్షణాతనయుంగనుంగొని మేరుమహీధరంబునకుదగ్భాగమునందు బ్రహ్మాండ భిత్తి సవిధంబునమహాకైలాసపర్వతంబుగలదనియీవుపలికితివి. తద్రూపం బెట్టిది? తత్ప్రమాణం బెవ్విధంబు? తదౌన్నత్యం బేపగిది? సర్వంబిదిమాకుసవిస్తరంబుగానెఱింగింపుమనుడు, మునుల వచనంబులు వినిసకలపురాణ వ్యాఖ్యాన సమేతుండగుసూతుండు హృదయ కమలంబున విశ్వ వంద్యుండును. విమలజ్ఞానబోధకుండునునగు వినాయకునికిం బ్రణమిల్లి మునుల కిట్లనియె.

సూతుఁడు శౌనకాదులకుఁ గైలాసవృత్తాంతమును వచించుట.

సీ. అఖిల తాపసులార యాలకింపుఁడు గుహ్యతరమిది వినిపింతుఁ దనరుమేరు
పర్వతమున కుద గ్భాగమునను మహాకైలాస నగముప్రఖ్యాతమయ్యె
వెడలుపుదానికి వింశతికోటియోజనములు తత్సంఖ్య కినుమడియును
బరఁగునున్నతియును గరిమఁదన్మహిమంబునజునకైన నుతింప నలవియగునె

గీ. దానికినడుమ నభ్యున్న తంబుగాఁగఁ, జెలఁగు నవరత్నమయమైనశిఖర మొకటి
యందు శంకర సదన మింపొందుసకల, రత్నచిత్రితమై యభిరామ మగుచు.

వ. ఆదివ్యభవనంబు వెండియు మణిమయ ప్రాకారగోపురాట్టాలకవలభితంబు నతి మనోహరంబునై యొప్పు.అందు రత్నసింహాసనంబున సదాశివుండు వికచారవిందసుందరపంచవింశతిముఖోజ్వలుండును, ధృతనానాయుధ భాసమాన పంచాశత్కరకమల మండితుండును,ప్రఫుల్లారుణాంబురుహాడంబర విడంబిచరణకమలుండును, నప్రాకృత విగ్రహుండును, లక్ష్యలక్షణవిరహితుండును, నవాఙ్మానసనగోచరుండును, వివిధశక్తిసనమన్వితుండును, బహురుద్రగణపరివృతుండును, సకలర్షిసిద్ధగణసంసేవితుండును, నఖిలపరివారవిరచిత వివిధోపచారుండును, సర్వైశ్వర్యసంపన్నుండును, సర్వవ్యాపియు, సనాతనుండును నగుచు విరాజిల్లుచుండు నెప్పుడు.

తే. గీ. ఆమహారత్నశిఖరంబు నావరించి, సూర్యకాంతమయంబులై సొంపుమీఱ
బదునొకండు శిఖరములు పరఁగునందు, శంభుమూర్తు లేకాదశ సంఖ్యనలరు ౫

వ. మఱియు దీనినావరించి చంద్రకాంతమయంబు లేకోత్తర శతసంఖ్య శిఖరంబులొప్పు. అందునతి మనోహరంబులగు శంభుమూర్తు లిరువదేనును, మాతృకలేఁబదియు వసింపుచుండు. ౬

గీ. ఎలమిదీనిఁ జుట్టి యేకోత్తరసహస్ర, సంఖ్యదనరుచుండు చారుతరము
లగ్నికాంతమయము లైనట్టి శిఖరముల్, దీప్తివితతి యఖిల దిశలునిండ ౭

వ. అందుఁ దాండవేశ్వరుని యష్టోత్తర శతమూర్తులును నీశ్వర స్వరూపంబులైన సప్తకోటిమహామంత్రంబులును మహాదేవుని హృదయ కమలంబు నందలఁచుచుఁదనరుచుండు. ౮

ఆ. వె. వీని నావరించి వెలయు నేకోత్తర, దశసహస్ర సంఖ్య దనరుచున్న
తమ్మునైన శిఖర తతులు విన్నిర్మల, స్ఫటికమయములగుచుఁ బ్రస్ఫుటముగ ౯

వ. అందుశంకరాజ్ఞ నీశ్వరకుమారులు వినాయకశిఖివాహనులు శాస్తయు, భైరవుండును, నందియు భృంగియు మహాకాళప్రముఖులగు గణేంద్రులును, ధర్మమూర్తి వృషభేశ్వరుండును, సకలాభీష్ట ప్రదాయిని కామధేనువును దుర్గాప్రభృతి శక్తులును, శివపరాయణులగు పంచమూర్తులును, జండీశ్వరాదిభక్తులును వసియింతురు. ఎంతయు. ౧౦

ఆ. వె. వీనినావరించి వెలయునే కోత్తరశ లక్షసంఖ్యనతివి లాసమొప్పు
రత్నకాంతిదీప్తి రాజిల్లుశిఖరంబు, లున్నతంబులగుచుఁ జెన్నొసంగ. ౧౧

వ. అందుఁ బ్రత్యగ్భాగ శిఖరంబుల విష్ణ్వధికారిపదంబుల నివృత్తులై మోక్ష కాంక్షఁబరతత్వంబు జ్యోతిర్లింగాకారంబునగు పరమశివునుపాసన సల్పుచుండుదురు. ఉదగ్భాగశిఖరంబుల విధాతలధికారంబులఁ దగలక ముముక్షువులై మహేశ్వరు భజింపుచుందురు. ప్రాక్శిఖరంబుల నింద్రాదిలోకపాలకులును మహాదేవునిఁ దలంపుచుందురు. దక్షిణభాగశిఖరంబుల దక్షిణదిశాభిముఖుండు సవ్యయుండునగు శ్రీదక్షిణామూర్తిని మోక్షాపేక్షమునులు సంశ్రితవ్రతులై యేకాగ్రచిత్తులగుచు సేవింపుచుందురు. ౧౨

క. ఏకోత్తరశతలక్షలు, ప్రాకటముగ వీనిఁజుట్టి, పరఁగును బహుశో
భాకలితంబై శిఖరా,నీకంబుసువర్ణ కాంతి నిర్మితమగుచున్. ౧౩

వ. అందు భూతాధిపతులు దశాయుధంబులు రుద్రులు సిద్ధవిద్యాధర గరుడ గంధర్వులు సురభిచింతామణి కల్పభూజంబులు శంఖపద్మనిధులు సుందరులైన పద్రాశకలు, సామీప్యముక్తింబడయు జనంబులును, నానాశ్చర్యంబులుఁ జూపట్టఁజెలంగుచుందురు. వీనినావరించి మఱియుఁ గోటిసంఖ్యాకంబులు రజితకాంతమయంబులునైన శిఖరంబులు దనరుచుండు. ౧౪

సీ. అందుశంకరునాజ్ఞ నలరుశుభ్రంబులై ప్రణవాత్మకంబులు భద్రకరులు
వేదమయంబులు విలసిల్లునశ్వముల్ రథవిమానంబులు రహిఁజెలంగు
వెలయుదురే కపాదులు ద్విపాదులు త్రిపాదులు మఱి బహులపాదులునపాదు
లును నేకముఖులుద్వ్యాననులుత్ర్యాదిముఖులునునపవదనులనేకహస్తులగుచు

తే. గీ. నరయఁగొందఱుద్విత్ర్యాదికరులకరులు, నేకనయనులుద్వ్యక్షుత్రివీక్షణులు
ననేకనేత్రులు నమనుష్యనేత్రులచట, నొప్పచుందురు కొందఱనూనమహిమ.

వ. మఱియుఁ గొందఱు పక్షివక్త్రులు, గొందఱు గజాశ్వ సింహశార్దూలగోమాయువదనులు, గొందఱు ఋక్షవానర భల్లూక తరక్షువదనులునగుచు నానారూపంబులతోడ నిట్లుభూతగణవరులు శివాజ్ఞ వసింపుచుందురు. మఱియు దివ్యారామ సహస్రంబులు దివ్యతీర్థంబు లనేకదివ్య కాననంబులు నానాశ్చర్యంబులువెలయఁ జెలువొందు. అందుదేవర్షి గణంబులు శంకరపూజఁ

జేసి యైహిక భోగంబు లనుభవించి సాలోక్యముక్తిఁ బడయుజనంబులతో సుఖియింతురు. ఇవ్విధంబున నొకకోటి పదునొకండులక్షల పదునొకండు వేల నూట పదునెనిమిది శిఖరంబులఁ జెలువొంది, సదా శివుని మహాకైలాస పర్వతంబు భాసిల్లుచుండు.

సీ. వినుఁడుభూసురులార వెలయుదీనిక్రిందు స్వర్ణ భూమియుఁగోటిసంఖ్యయోజ
నపరిమాణంబునై నలువొంద నుందుర చ్చట రుద్రులు సహస్రసంఖ్యలందు
ఋషులు తపోధను లెలమివసింతురు బహుభూతగణములు బరఁగుచుండు
నిష్టభోగంబులఁ దుష్టులైశివభక్తు లందునుశివపద ధ్యానసక్తు

తే.గీ. లగుచుముక్తినిబొందుదు రాసువర్ణ, భూమిచుట్టును విలసిల్లుహేమదీప్తమై
నప్రాకారమయుతమదియునుకోటి, యోజనములున్నతిద్వికోటియోజనములు.

వ. ఆప్రాకారంబునకు ద్వారంబులెనిమిది చెలంగు. ఆద్వారంబుల నానారత్నమయంబులైన గోపురంబుల సంఖ్యంబులొప్పు. ప్రాగ్భాగ గోపురద్వారంబున నిజగణసమేతుండై విఘ్నేశ్వరుండువసియించు. ఆగ్నేయగోపురద్వారంబున బలసమేతంబుగామహాసత్వుండు వీరభద్రుండువిరాజిల్లు. దక్షిణగోపురద్వారంబున గణాగ్రణియగు నందికేశ్వరుండు వేత్రహస్తుండై స్వకీయగణంబులతోడనుండు. నైరుతగోపురద్వారంబున స్వగణంబులతోడ శంకరాజ్ఞావిధాయకుండగుచు మహాశౌర్య ధుర్యుండు భైరవుండు భాసిల్లు. ప్రత్యగ్దిశాగోపురద్వారంబున శివాత్మజుండు సుబ్రహ్మణ్యుండు హృదయంబుననంబికం దలంచుచు నిజసైన్యంబులఁ జెలంగు. పవనదిగ్గోపురద్వారంబున శివధ్యానపరాయణయై మహాసత్వసంపన్నదుర్గ నిజబలంబులతోడఁదనరుచుండు. ఉత్తరగోపురద్వారంబున మహాకాలుండు శంభునిస్మరించుచు నాత్మీయగణంబుతోడ వెలయుచుండు. ఈశానదిశా గోపురద్వారంబున నీశాత్మజుండైన మహాశాస్త శివాజ్ఞ శిరసా వహించుచు జగంబులు శాసించుచుండు. ఇట్లనేకరత్నమయగోపురప్రాకార శిఖరసమన్వితంబునగు నమ్మహా కైలాస పర్వతంబు పాపిష్ఠులై నరాక్షస దానవులకు నదృశ్యంబై యుండు. అవాంతర ప్రళయంబులందు బ్రహ్మాండోపరిభాగంబునంటం బెరుఁగు. సర్వానుగ్రహ కారకుండగు నమ్మహాదేవుండక్కైలాసంబున సర్వప్రాణులననుగ్రహించుచుండు. మఱియు, జంబూద్వీ

పస్థకైలాసంబునఁబరమేశ్వరుడఁగు శంభుండు నిగ్రహానుగ్రహంబులరెండును
గావించుచున్నీకైలాసంబుఁజెందు. జ్ఞానస్వరూపులై స్మరణమాత్రంబుననవిస్మర్తల
కుపాపంబులుపరిహరించు. వెండియునగ్గిరివరంబులీశ్వరాజ్ఞావృతంబులై మహా
మహీతత్త్వం బతిక్రమించి ప్రకాశింపుచుండు. ఇవియు జ్యోతిర్మయంబులని పు
రాణార్థవిశారదు లెఱుంగుదురు.మహాదేవుండుసదాశివాఖ్యనమ్మహా కైలా
సపర్వతంబధిరోహించి హరిప్రముఖనిఖిల నిలింపులు, ననేకరుద్రగణంబులు,
తపోనిష్ఠాగరిష్ఠులైనమహాత్ములును, భక్తులునుసకలోపచారంబులఁ బూజింప
సర్వైశ్వర్యసంపన్నుండై వెలయుచుండు. ౧౯

క. అతులిత జంబూద్వీప స్థితమగు కైలాసమందు శ్రీకంఠాఖ్యన్
క్షితిధరధన్వి విరాజిలుఁ గ్రతుభుగ్బృందంబు మౌని గణములు గొలువన్.

మ. అలఘుస్వేచ్ఛ సమస్తజీవులకుఁ బ్రో ద్యన్నిగ్రహానుగ్రహం
బుల నెంతేనియుఁజేయఁగర్తయయి శం భుండు న్మహాదేవుఁడు
న్వెలయ న్మానసవా గగోచరుఁడునై విశ్వేశుఁ డీభూధరం
బుల రెంటన్వసియించి సర్వభువనం బుల్ ప్రోచు నశ్రాంతమున్. ౨౧

గీ. అతనియాజ్ఞచెవిచునునిలుఁ డెపుడునూర్ధ్వముగమండుపావకుండుదయమం
దుభువనచక్షుండుశక్రుండు ప్రోచునఖిలమలరుమర్యాదతోడభూమ్యాదులెల్ల.

వ. మునీంద్రులారా! ఎవ్వరేని యీకైలాసవర్ణనంబు పఠించిన, వినిన, వారలకు
నీశ్వరుండు ప్రసన్నుండై యాయురారోగ్యైశ్వర్యంబుల నొసంగు. కుశలులైన
భక్తజనులకు నిదియెఱింగింపఁదగినది. బహూక్తులేమి; పరమగుహ్యతరంబు.
ఇదిపూర్వంబు వాసుదేవుండుపమన్యునివలనవిని కైలాసంబుఁబొందె. పృ
థాసుతుండు కృష్ణుని వలనవిని సమరంబున సకలశత్రుజయంబొనర్చి
పిమ్మటఁ కైలాసంబుఁ జెందెననిన, విని శౌనకాదులానందభరితులై సూతున
కు నిట్లనిరి. ౨౩

శౌనకాదులు శూరపద్మ సింహవక్త్ర తారకుల వృత్తాంతమును సూతునడుగుట.

సీ. శూరాగ్రగణ్యుఁడా శూరపద్ముఁడు రణ క్షోణిమడసిబర్హి కుక్కుటముల
నాకృతులఁ గైకొనె నంటివేమినిమిత్త మిట్లగుటకుఁదత్స హజులుసింహ
వక్త్రతారకులున వార్యశౌర్యధురీణు లేగతిఁబొందిరో యేమదియును
వివిమొదమిప్పుడు వినిపింపుమోసూత! సర్వపురాణార్థ సమితినీకు

గీ. కరతలామలకంబగుఁ గాదెయనుచు నమ్మునీంద్రులవచనంబు లాలకించి
సూతుఁడిట్లనెమునులారసుముఖులగుచువినుఁడుతత్కథవినిపింతువిశదముగను.

సూతుఁడు శూరాదుల యుత్పత్తిని శౌనకాదులకు వచించుట.

చ. మును నొక కల్పమందతిస ముున్నతవైభవమొప్ప శంభునం
దనుఁడు మయూరమెక్కి ప్రథితంబుగఁగుక్కుటకేతనంబుతోఁ
జని రజతాద్రిచెంగటికిఁ జారుతరంబగు నాత్మవాహనం
బునుదిగి పార్వతీశివుల మోక్రిల వసించెను మోదమొప్పఁగన్. ౨౫

వ. అమ్మయూరవాహనకుక్కుటకేతనంబులు రెండును బర్వతాధోభాగంబున నిలిచి కృత్తివాసు నృత్తవిలాసంబు విలోకింపుచుండె. ఆసమయంబున హరి బ్రహ్మాది నిఖిల నిలింపులు మహాదేవు సందర్శన వాంఛ జనింపఁ జనుదెంచి తాము నిజవాహనంబు లచ్చట నిలిపి శివసన్నిధానంబుఁ జేరిరి. అంత. ౨౬

గీ. అజముకుందాదిదివిజవాహనములెల్లశంభుసంభవ వాహధ్వజంబులైనబర్హి
కుక్కుటములకునుబ్రణుతిసల్ప కచటవిహరించుటయుఁ గనియాగ్రహమున. ౨౭

వ. సర్వభూతాంతరాత్మలగు భూతంబులందు నాల్గు తదీయదర్పంబెఱింగి సహింపక శౌర్యంబుల మిక్కుటంబులగు మయూర కుక్కుటంబులకు బోధించి వానితోడంగూడి కోపోద్దీపితంబులై యతిరయంబున నవ్వాహనంబుల సతమతంబుగఁగొట్టి నేలఁగూల్చి బ్రహ్మాదిలోకంబులు గూల్చి మహాభయంకర హుంకారంబులడరఁ ద్రిదశవర్గంబుల మార్గంబుల ననర్గలబాధలంబరపి క్రమ్మఱందొంటియట్ల నిజస్థానంబులు సేరియుండె. అంత. ౨౮

సీ. పార్వతీ తనయుండు బాలేందుధరునాజ్ఞ గైకొని వెడలి చెంగటవసించు
కేకివాహనమెక్కి కేతురూపంబుకుక్కుటముతోడి ననంత కోటిభూత
సంఘాతవిహరణ స్థలమున కతివేగఁ జనుదెంచితోడనే శార్ఙ్గపాణి
ముఖ్యులాదివిజులు మొక్కి యీశ్వరునకుఁ దదనుజ్ఞచేతస త్వరత వెడలి

తే. గీ. వాహనంబులఁ గానక వంతఁగుంది చింతచేతను విస్మయ స్వాంతులగుచు
సకలలోక నివాసులౌ జనులవలన భూతకృత్యంబులాలించి భీతిఁజెంది. ౨౯

క. తమవాహనములుగూలుట నమితంబుగలోకములకు నాపదలగుటన్
విమనస్కులగుచు నతిదుఃఖముపొడమఁగవారలపుడు కడువేగమునన్. ౩౦

వ. జగత్ప్రభుండగు నగ్రహునిం జేరి వినయాన్వితులై యావృత్తాంతంబంతయు విన్నవించిన నమ్మహానుభావుండువిని దివిజులారా! శోకంబు మానుఁడు. మీకపకారంబులసేసినవారలఁ బేర్కొనుండు. ఆజ్ఞఁగావింతుననుడు. ౩౧

క. వినిమురహర ముఖ్యామరు లనుపమకారుణ్యవార్ధి యగునాగుహునిసాం
త్వనసూక్తులకానందం బునఁదేలుచుఁ బలికిరపుడు భువనహితముగన్. ౩౨

వ. దేవా! శూరాఖ్యంబు పద్మసంజ్ఞికంబు సింహవక్త్రాహ్వయంబు తారకనామం
బుఁగలభూతంబులివినాల్గు భవదీయమయూరతామ్రచూడంబులఁ గూడి
కోపంబు దీపింపఁ దమవాహనంబు లన్నియునిర్మూలంబుఁజేసి తమ పురం
బులఁగాల్చి తమజనంబుల బాధించితొంటియట్లన భూతగణంబులోనికి వచ్చి
యున్నయవి. మీరది విచారించి మమ్ము రక్షించుమనివిన్నవించిన. ౩౩

తే. గీ. వారివచనంబులాలించిభూరికరుణఁదనరషణ్ముఖుఁడపుడుభూతములఁబిలిచి
దివిజవర్గమునిట్లు బాధింపఁదగునె కలుషబుద్ధియు మీకిది కలుగుకతన. ౩౪

వ. మీరలిప్పుడు మదీయాజ్ఞచే దనుజులై జనింపుండని శపించెనంతయు. ౩౫

క. భూతంబులవియు మదిలో భీతింబొందుచుమహార్తిఁ బెనఁగొనఁగరుణా
న్వితుండగు గుహుచరణాబ్జాతంబుల కెఱఁగియధిక సంస్తవము దగన్. ౩౬

వ. దేవా! మాచేసిన యపరాధంబునకుచితంబగునాజ్ఞఁగావింపఁదగినది. దానవ
జన్మంబేముపొంది నిన్నుభజింపంజాలమని వేడిన భక్తవత్సలుండు నవ్వ
యుండునగు నమ్మహాదేవసుతుండు. ౩౭

క. భూతచతుష్టయమునుగని యాతతకృపతోడఁబలికె నవనీస్థలిపై
దైతేయులగుచుఁ బుట్టుఁడు ఖ్యాతిగమీకపుడు నాజ్ఞఁగావింతుగడున్. ౩౮

వ. ఇట్లాజ్ఞ గావించి మీపూర్వరూపంబులు మీకొసంగుదు. ఇందుకు సంది
యంబు లేదని పార్వతీనందనుండు పల్కిన విని శూరపద్మాఖ్య భూతంబులు
రెండు భయంపడి షణ్ముఖునికిఁబ్రణమిల్లియిట్లనియె. ౩౯

సీ. కరుణాపయోనిధి! శరవణోద్భవ! దేవ! నిశ్చలభక్తితో నిన్ను మేము
శిఖి కుక్కుటులమయి సేవింప సలిపితి మతిఘోరతపమును క్షితిభవత్కృ
పకెపుడునగుదుమో పాత్రులమఖిలేశ నీవు ప్రసన్నత నిలిచిమోవిల
దానవజన్మంబు తమకతిభీషణంబుగనక్కటా! యియ్యఁదగునె యనుచు,

తే. గీ. శూరపద్మాఖ్యభూతంబుసూక్తులన్ని,యాదరంబుననాలించిహాసితవదనుఁ
డగుచునవ్యయుఁడిందుచూడాత్మజుండు, పలికెనుమధురగంభీర భణితులలర.

వ. మీరిరువురు జగత్ప్రసిద్ధంబుగ నొకరూపంబగుచు శూరపద్మాఖ్యఁ జెలంగన
ఖిల దేవఘాతకుండతిక్రూరుండునగు మహారాక్షసుండై జన్మించి, దానవిము

క్తదోషులై యనంతరంబా మయూరతామ్రచూడ రూపంబులు పొందిమీ
రలునన్ను సేవింతురుగాని పొండనిపలికి యాభూతంబులఁ బనిచి బాహులేయుండంత. ౪౧

తే. గీ. భీతిఁదన్ను జేరిన దేవబృందమునకు భూతహత వాహనంబులు పూర్వమట్ల
పరమకరుణనుమన్నించి పనిచివారి, ననుపమంబగుబర్హివాహంబు నెక్కె. ౪౨

వ. అమ్మహాసేనుండు నానాలంకార శోభితంబగు నిజపురంబుఁ జేరె. అంతనభ్భూ
తంబులు నాలుఁగు కశ్యపమహామునికిముగ్వురుపుత్రులై జనించిరపుడు, శరజ
న్ముఁడు తారకసింహవక్త్రులఁ బొరిగొనిన వారలుపూర్వంబటుల భూతా
కారంబులఁ దాల్చి కైలాసంబుఁ బొందిరి. శూరపద్ముండు గుహునిచేసంహరిం
పఁబడినమాత్రంబునఁ బరమంబగు బర్హికుక్కుటరూపంబులుపూని, గిరిజానం
దనుని కానందంబుఁ జేసెనెంతయు. ౪౩

క. శూరాదుల యుద్భవమిది యారూఢిగ నిపుడుమీకు నాద్యంతంబుఁ
జారుతరఫణితిఁ జెప్పితి వేరొండువినంగమీకు వేడుకయైనన్. ౪౪

వ. వివరించెద వినుండనిన సూతునకు మునీంద్రులిట్లనిరి. ౪౫

మునీంద్రులు శూరుని జననీ సోదరుల చరిత్రనుగుఱించి సూతునడుగుట.

ఆ. వె. శూరజనని మాయసోదరి యజవక్త్రి యిరువురెచటఁగల్గి రేమిగతిని,
జెందిరవ్విధంబుఁ జెప్పుము దెలియంగ, సూత! కుశలధీస మేత! మాకు. ౪౬

వ. అనినసూతుండిట్లనియె. ౪౭

సూతుఁడు వారి చరిత్రను మునులకు వినిపించుట.

క. శూరజనయిత్రి మాయయుఁ బోరికిఁజనుదెంచి తనదు పుత్రునకుసుధా,
వారిధిని మందరముగొని, తేరనియోగించియాధృతింజనునపుడున్. ౪౮

వ. పుత్రిని నజముఖినింబిలిచికొని వెంబడిదోడ్కొనిపోయిగిరిశ్రేష్ఠంబగు నాశ్రీశై
లంబుఁ జేరె. అంతకాలవశంబున శూరపద్మాదులు సమరంబున హతులగుటం
జేసి యసురేంద్ర హిరణ్యాకులు పలాయనంబుఁ జెందిరి. పర్వతమునకువచ్చిన
వారలవలన సోదరుల మరణంబువిని యజవక్త్రి శోకాకులయయితల్లినిమా
యనుంగని కౌగిలించుకొని బహుప్రకారంబుల విలపించిన. ౪౯

మ. తనయంగన్గొని మాయయిట్లనియెనో తన్వంగి! నీయన్నశూ
రునకింతేల విలాపమొంద నతఁడు న్భోద్యద్గతిన్కేకివా

హానమై కుక్కుట కేతసంబగుచు నయ్యద్రీంద్ర కన్యా తనూ
జుని సేవింపుచునున్న తంపుపదవిం జూపట్టె నెంతేనియున్. ౫౦

క. లోకోన్నత వైభవము ద్రాకలసను సింహవక్త్రి తారకులునుభూ
తాకారంబుల దాలిచి యాకైలాసాద్రియందు నలరుదురుగడున్. ౫౧

వ. అనినఁ దల్లికి నజవక్త్రియిట్లనియె. ౫౨

క. ధారుణి బహు దురితాత్ములు వీరల కెట్లబ్బె సుగతి వినవలయుననం
గూరిమిఁ దనయకుఁదెల్పెను సారగుణాభిజ్ఞమాయ సకలంబిదియున్. ౫౩

వ. తనయా! వినుము. ఒకకల్పంబున శాకద్వీపంబందు ధర్మాత్ముండుసత్యవచ
నుండు అసూయాది విరహితుండు నగు ప్రభాకరాఖ్యుండైన యొక నృపవ
ర్యుండు ధరిత్రి నేలుచుండు. అతనికి సుకుమారి యను ధర్మపత్ని దనరు.
అక్కోమ్మయందుఁ బ్రథమంబునఁబుత్రద్వయంబుంగని యావెనుక మఱియు
నిరువుర కొమారులం బడసి యానలువురకుయథాక్రమంబునమహీపాలుండు
పితృమాతృ పితృవ్యభ్రాతృ నామంబులఁ బేర్లిడియె మోహంబున. ౫౪

తే.గీ. ఆదిపుత్రులు శూరపద్మాఖ్యులొప్పఁజెలఁగిరెంతయు నితరులు సింహతార
కులనుపేరులఁ జెలువొంద వెలసిరపుడుశౌర్యధైర్యవిభాసురైశ్వర్యులగుచు

వ. అంతఁబ్రభాకర మహీపాలుండు తనూజులందురాజ్యభారంబుంచిభార్యాసహి
తుండై తపంబొనర్ప నత్యుత్తమంబగు తపోవనంబున కరిఁగెనంత. ౫౬

క. శూరాదులు ధర్మస్థితి తమ్మారాజ్యం బేలుచుండు సమయమునందున్
భూరితపోనిధి ఘటజుఁడు స్వైరవిహారంబు సలుపఁ జనుదెంచినచోన్. ౫౭

వ. శూరపద్మాఖ్యు లిరువురమ్మునీంద్రునకుఁ బ్రణమిల్లిన నమ్మహానుభావుండు
కటాక్షించి సర్వపాప నికృంతనంబైన గుహుమాహాత్మ్యంబు వారిరువుర
కుపదేశించె. ఇవ్విధంబునఁ దృణబిందుండనుదపోసిద్ధుయు, ఋషభయోగి
యను, యోగివర్యుండును సకలలోకోపకారులై యరుదెంచి సింహతార
కులకుఁ బుణ్యతరంబైన దుర్గాశాస్త్రమాహాత్మ్యంబు వారిరువురునుపదేశిం
చిరి. ఆఋషుల వచనంబులువిని పూర్వపుణ్యపరిపాకంబున. ౫౮

తే. గీ. శూరపద్మాఖ్యులిరువురు సుస్థిరముగ భక్తినిలిపిరిషణ్ముఖు భజనమందు
దుర్గనుభజించెసింహవక్త్రిందుప్రేమ తారకుఁడుగొల్చెశాస్త్రనుదారమహిమ

వ. అంత. ౬౦

క. శూరుఁడు మయూరరూపముఁగోరెనుగుహుని న్వహింపఁ గుక్కుటముగుఱుం
గోరెను బద్మాక్ష్యుండు గుమారునకుం గేతువగుచుమహిమను బొంకన్. ౬౧
గీ. సింహతారక నాములుచెలువొసంగ సింహగజ రూపములనువాంఛించిరాత్మ
సారభక్తిదుర్గామహా శాస్తలకును వాహనంబులుగాగను వసుధయందు. ౬౨
వ. అమ్మహీ పాలకులు తత్తద్వాహన రూపాభిలాషులయి తత్పదంబుల వహింతు
నిరంతరంబు భక్తిసంయుక్తులయి రాజ్యభారంబు పుత్రులకొసంగితపోవనం
బునకరిఁగి చత్వారింశత్సహస్ర వర్షంబులు ఘోరంబుగాఁ దపముఁజేసి రాస
మయంబున. ౬౩
క. పరమేశ్వరు సేవార్థము గరిమన్సురవర్గమెల్ల కైలాసక్ష్మా
ధరమునకరిగిఁ నిలిపి యగ్గిరికిందనువాహనములు గేవలభక్తిన్. ౬౪
మ. హరు సేవింపఁగఁ బోవు నత్తరి నితా స్త్యాదుల్ హరిబ్రహ్మని
ర్జర వాహంబులు స్కందు బర్హిణవిరా జత్త్రామ మూడంబులం
గరిమన్ శౌర్య ధురంధరంబయినదు ర్గావాహనాఢ్యంబుకే
సరివిన్నాస్తకు వాహనంబగు గజ స్వామిన్వి లోకింపుచున్. ౬౫
క. ధరణిఁ ప్రభాకర తనయులు గరిమ భవద్వాహనతను గాంక్షించితప
శ్చరణము సలుపుచు నున్నా రరుమగఁబంచాగ్ని మధ్యమందునిరతమున్. ౬౬
వ. అని గరుడాదుల వచనంబులు విని మయూరాసులు మదిని గోపంబు గదుర
నస్మదీయ పదప్రాప్తి వీరలకు నెట్లగునని తదీయ తపస్థలంబున కరిఁగి మహా
జ్వాలల వెలుంగు నగ్నులు చల్లార్చి మీరిట్లేల తపంబుసేసెతిరని యడిగిననా
రాజతనయులు నలుఁగురు భయంపడి ధైర్యంబులు సడలి తమ వాంఛితంబు
లెఱింగించిరంత. ౬౭
క. అలకేకిప్రభృతులువా రలఁగని యస్మత్పదాప్తి రాజిలమదిలోఁ
దలఁచితిరి గానభూతం బులుగండి పుడస్మదీయ ముఖముల తోడన్. ౬౮
వ. అనియిట్లు శపించినిజాస్థానంబుల కవియఁజనిన. ౬౯
క. చిత్తంబుత్తలమందఁగదత్తద్వదనముల తోడ ధరణీశులుతా,
రత్తరి భూతములైయా పత్తిమిరము తమ్ముగప్ప భయపడుచుఁగడున్. ౭౦
వ. బర్హిప్రముఖంబుల కడకరుదెంచి బహుదుఃఖార్తులై నుతించిన నాభూతంబు
లఁగనియవి, కరుణారసంబు పొడమ ప్రసన్నంబులగుచుమధుర భాషణంబుల
నాదరించి యిట్లనియె. ౭౧

క. కొన్నాళ్ళకు భవదిష్టము లన్నియు ఫలియించు నిలుచుఁడందాక మహో
భ్యున్నతి నిచ్చుటమాపలు కెన్నఁడు సత్యమగు ఖేద మేటికి మదిలోన్. ౭౨

వ. అనిన నమ్మయూరాదుల వచనంబులకు హర్షించి భూతంబులవి నాలుఁగును
బ్రహ్మాండావరణ భూతంబులతోడం గూడి ముదంబునను డెనంత. ౭౩

తే. గీ. హరివిధి ప్రముఖామరులమ్మహేశు పాదపద్మంబులకు మ్రొక్కి భక్తి నెలగ
వెడలి తదనుజ్ఞ వాహన వితతి నెక్కి చనిరి సంతోషమున నిజ స్థానమునకు.

క. వినుతనయా! భూతములవి యనుపమబలమొప్పఁ బ్రహ్మాండావరణ
స్థనిఖిల భూతవ్రాతం బునుగూడి వసింపుచుండ ముదమున నపుడున్. ౭౫

చ. సమరపటిష్ఠతన్ దనుజ సంఘము గర్వ్విసమస్త దేవ వ
ర్గమును సముద్ధతిన్ దరుమఁ గాసిలి వేలుపుగుంపు లెల్ల ఖే
దముఁ జనియింప వేగఁ జని దైన్యముతోడను సర్వభూతధా
మము రజతాద్రిఁ జేరి పలుమారును భూతగణంబు చెంగటన్. ౭౬

క. కరములు శిరములనిడికొని శరణని మొఱలిడిన దివిజ సంహతియార్తిం
బరికించి కరుణపొడమఁగఁ గరమబ్భూతములు నాల్గు ఘనవేగమునన్. ౭౭

క. భూలోక భూతగణములఁ జాలసహాయంబుఁ బొంది సమరస్థలినా
భీలపరాక్రమ మడరఁగఁ దోలిరి దనుజుల బరాజితులుగాఁగఁగడున్. ౭౮

వ. ఇట్లు సురలనెల్ల పరాజయంబు నొందించి సహాయంబులైన భూలోకభూతం
బులఁ గ్రమ్మఱ యథాస్థానంబుల కనిచి భూతంబులు నాల్గు పూర్వప్రకా
రంబున బ్రహ్మాండావరణ భూతంబులఁ గూడికొనియుండె. అంత. ౭౯

క. దేవతలందఱు సంతోషావిర్భావమునఁ జెలగి రసురేంద్రుండు
భావమునఁ గుందె బ్రహ్మాండావరణంబునకు గూఢుఁడై చనియ చటన్. ౮౦

ఆ. వె. అఖిలభూతతతికి నధిపతియగునాని వినయమునను గాంచి వినుతిఁ జేసి
భూతగణముతమ్ముఁ బొందించు నాపద విశదముగను విన్నవించె నపుడు. ౮౧

తే. గీ. ఆగణాగ్రణియాలించి యఖిలమదియుఁ గినుకతో భూతములఁ జూచి యనియె
మీర
లస్మదాజ్ఞనులంఘించి యమరగణము శరణుఁ బొందిన మదిలోనఁ గరుణ
వొడమ. ౮౨

క. వెసఁ జని సమరంబున రాక్షసనివహము దర్పమణచి సమ్మతి దివిష
ద్విసరంబున కపకారం బెసఁగఁగఁ గావింపఁదగునె నీదోషమునన్. ౮౩

వ. వీరురాక్షసభావంబుఁజెంది యిట మీఁదనెల్లసురలకుఁబ్రతికూలురై యుం డుండని యివ్విధంబున భూతగణాధిపుండు కోపంబుతోడ భూతంబుల శపి యించి యసురేంద్రుని సంతోషభరితునిజేసి నిజస్థానంబున కనిచె. ౮౪

క. అదిమొదలుగ భూతములవి హృదయంబుననిలిపి వైరమెంతయుఁగరుణా స్పదముల్ గాకనొకప్పుడు త్రిదశవ్రజమందుఁ గోప దృష్టిని బూనెన్. ౮౫

వ. అంతనబ్భూతంబులొక్కనాఁడు స్కందుని మయూరతామ్రచూడంబులతోడ యథేచ్ఛఁగూడి దివిజులను దద్వాహనంబులను బూర్వ విరోధంబున బాధించిన. ౮౬

క. హరసుతుఁడదివిని కోప స్ఫురణ న్భూతములఁజూచి పుట్టుడు మీరా సురవంశంబుల నని నిష్కారుణన్మపియించెనంత శాపవశమునన్. ౮౭

వ. భూతంబులవి నాలుగు దానవత్వంబుఁ బొందె. శూర పద్మాఖ్య భూతంబు లునవి రెండునేక రూపంబున శూర పద్మాఖ్యుఁడగు మహాసురుండై నాకు జనియించి షణ్ముఖు చేత నిహతుండై పరమాత్ముండైన యతనికిబర్హి కుక్కు ట రూపంబు లగుచు హరి బ్రహ్మాది దివిజ పూజ్యతఁ గాంచి వర్తించు నప్పుడు. ౮౮

సీ. పూర్వంబులైనట్టి పురహరాత్మజుకేకి తామ్రచూడంబులు తాము మున్న గరుడాది వచనముల్ గరమర్థివిని భూతములుతొంటి మేనున నల్పు భూరి తపమున కొగివిఘాతంబులుసేయుట యబ్భూతములఁగూడి యఖిలసురల తద్వాహనంబుఁదరిమి బాధించుట తప్పుగామదిలోన దలఁచియవియు

తే. గీ. రెండుధరకాంచి నగరంబునందుఁజేరిపరమములుబర్హి కీరరూపములుపూని షణ్ముఖుపదాబ్జ సేవనా సక్తిచేత నుండిచిరకాలమచ్చట యోగమహిమ.

వ. అంతఁ బరాత్పరుండగు గుహునాజ్ఞ దేహాంతంబున నవియుసాయుజ్యంబుఁ బొందెనెంతయు. ౯౦

సీ. వినుపుత్త్రిలోకైక విఖ్యాతులగుభవ త్సహజులు సింహాస్య తారకులును గుహునిచే నిహతులై కుధరోత్తమంబగు కైలాసమునుజేరి గరిమమీర భూతరూపంబుల బొందినందీశనం దితులయియున్నారు దివ్యభూతి గాంచియనంతర కల్పంబునందుఁబ్ర శస్తదుర్గామహా శాస్త్రలకును

తే. గీ. సింహసామజరూపముల్ చెందివాహ నంబులై విహరింతుర నంతమహిమ వారిపాత్రిక్తన సింహేభ వాహనములు కల్పమిదిచనిన దుదినఁ నల్పలీల. ౯౧

వ. ఋషభ సారూప్యమొందఁ గలరనినఁ దల్లికి నజవక్త్రియిట్లనియె. ౯౨
క. జననీదుర్గాశాస్త్రుల కనుపమవాహనములైన హరికింగరికె
ట్లను వృషసామ్యంబొదవె నది వినుపింపుము నాకునిపుడు విశదముగాగన్. ౯౩
వ. అనినఁ దనూజకు మాయ యిట్లనియె. ౯౪
క. గారికి దుర్గనుశాస్త్రను శౌరికిఁ బూర్వమునఁగాంచి శంభుఁడు ప్రేమన్
వారికి వాహనములుగొని తేరన్వృషభేంద్రుఁ బనుప దివ్యప్రౌఢిన్. ౯౫
వ. ఆవృషభేంద్రుండు సని కైలాసాచలంబున నున్న మృగంబుల లోన మృగేం
ద్రంబును మహాసత్వంబగు గజేంద్రంబు నొడునుం గొని తెచ్చి మీరు వీరి
కి వాహనంబులై శ్రేష్ఠపదంబులు గాంచుచుండుడని పలికిననవ్వృషభవచనం
బులువిని సింహసామజంబు లిట్లనియె. ౯౬
క. స్వామీ నీసారూప్యా పేమును మదిలోన గోరి యిట్లుండినచో
నేమిటికీ కృత్యంబున నేమించెదు మమ్మునిపుడు నిష్కరుణుఁడవై. ౯౭
వ. అని పలికిన మృగేంద్ర గజేంద్రంబులం గనుంగొని కరుణా సాంద్రుండగు
వృషభేంద్రుం డిట్లనియె. ౯౮
గీ. తనరవీరికి మీరు వాహనులగుచు నస్మదాజ్ఞనువర్తింపుడ నుదినంబునన్ను
దలఁచుచుఁ గొన్ని దినంబులకును గలుగుమామకసారూప్యగరిమమీకు. ౯౯
వ. అని యివ్విధంబున వృషభుండు వ్యవస్థగావించిన నప్పుడొడఁబడి సింహగజం
బులు క్రమంబున దుర్గాశాస్త్రలు వాహనరహితులయినంది కేశ్వరుని నతిసుంద
రంబులగు వాహనంబులఁ దమకుఁ దెమ్మని యభిలషించిన శిలాదనందనుండు
సింహవక్త్రి తారక భూతంబుల రెంటిని వారివాహనంబులుగ శివాజ్ఞనియో
గించెనాదరంబున. ౧౦౦
క. తనయాయింటివిగడ ప్రాక్తన సింహగజంబులకును ఘటియించినత
త్యనుపమ వృషసారూప్యం బనవుడు నజవక్త్రిజననికనియెన్మఱియున్. ౧౦౧
క. తనసహజుల వృత్తాంతం బనయము దెలియంగఁబడియె నఖిలంబిపుడున్
తనవృత్తం బేచందము జననీ! విని యెదను దెల్పు సకలంబిదియున్. ౧౦౨
వ. అనినఁ దనయకు మాయ యిట్లనియె. ౧౦౩

* అజవక్త్రి చరిత్ర. *

క. గోమేధాఖ్యద్వీపము భూమిని జెలువొందునందుఁ బొలుపొందును గోత్రామ
రుఁడు వసిష్ఠాఖ్యుఁడు భామసుమేధాఖ్యఁ జెలఁగు భార్యయతనికిన్. ౧౦౪

గీ. ధర్మమతియగు నవ్విధూత్తంసమందు నిన్ను నతిసుందరాంగినిఁ జెన్నొసంగఁ
గనియెనాతఁడు చిత్రరేఖయనుపేర నవని వెలసితివీవు ప్రఖ్యాతిగాఁగ. ౧౦౫

క. భూచక్రంబున నొక్కటి భూచక్రాఖ్యంబు దనరుఁ బురమచ్చట సాధ్వాచా
రుఁడు హరిజన్ముఁడ నాఁ జతురాననకులుండు నయగుణుండలరున్. ౧౦౬

చ. అతనికిఁ బుండరీకుఁడననంచితసద్గుణశాలి భాసిలున్
సుతుఁడతఁ డింపెసంగ నతి సుందరిని న్విధిపూర్వకంబుగా
క్షితిని వివాహమై గృహము సేసి భవత్సహితంబుగా జగ
న్నుతుఁడగు పుండరీకనయనున్ హరిఁగొల్చెను భక్తియుక్తుఁడై. ౧౦౭

క. కొన్ని దినంబులకు హరిప్రసన్నుండై పుండరీక సంజ్ఞున కొసఁగెం
జెన్నుగ దినమణిశోభలమ హోన్నత దీప్తిం జెలంగు నొకరత్నంబున్. ౧౦౮

వ. అది ప్రతిదినంబు దీనారశతంబు సువర్ణంబొసంగ సంపదలం బొదలి శాస్త్ర
జ్ఞులయిన యనేకశిష్యులు దన్ను బరివేష్టింప వేదపారగుండును సంతతాధ్యా
యియు జితక్రోధుండును నిత్యధర్మపరాయణుండును నన్నదాననిరతుండును
స్వర్ణదానపరుండును నగుచు నమ్మహీసురుండు సెలంగుచుండు. ౧౦౯

క. అతనికి భార్యామణివై యతులితసౌందర్యమునను యౌవనగర్వో
న్నతి మదనాతుర వగుచుం బ్రతిదినము న్బాపకృత్య పరతన్నీవున్. ౧౧౦

క. పరపురుషుల సంభోగము గరిమన్గోరుచును గనియుఁ గానక స్వేచ్ఛం
జరియించి కొన్ని దినములు పురినంతట సిగ్గువిడచి భూవిదితముగన్. ౧౧౧

సీ. కంజాతములమించు కనుఁగవఁ దేలించి మొలకనవ్వులు గుల్క మోముఁజూపి
వలువగుబ్బల జారుపయ్యెద చెలువొందఁ బరిహాసములుమీర సరసమాడి
వింత శృంగారంబు వేమారు మెఱయించి తటితటి విడియంబు దనరఁజేసి
పకపక నవ్వుచుఁ బరగఁ గేకలుగొట్టి చెలులతో గుసగుసల్ సెలఁగఁబలికి
గీ. జిలిబిలి మెఱుంగు సరిగంచు చీరతోడ గీరునామంబుతోడను ఖేలనొసగఁగోడె
కాండ్రనువలపించి కోర్కెమీర గూడితివి చాలరో బాలకులటవగుచు. ౧౧౨

వ. అప్పుడవ్విధంబున గడిదేఱి యందఱిని శిష్యబృందంబుల నభ్యాగత బాధుతాప
స సందోహంబుల దానార్థులైవచ్చిన మహీసురల మోహింపంజేసి వశవర్తు
లం జేసికొనిగాని బలాత్కారంబుననుగాని రమించి బహూక్తులేమి? ఎట్టినరుం
డేనియు నీదృష్టిపథంబునఁ బడినవాని భోగింపక తొలంగ వెంతయు. ౧౧౩

సీ. జార సమాగమా సక్తిఁ చేఁజని చేరు సంకేతతలముల సంఖ్యలరయ
గోడలున్నతి దాటఁగూడసచో నీవు వేసిన నిచ్చెనల్ వేనవేలు,

నెయ్యంబు గులుకంగ నీదండగుం జెనల్ ద్రొక్కు భామినులకు లెక్క లేదు
నెరసీటు గులుకంగ నిన్నుగూడి రమించు ప్రాయంపువిటు లపారంబుదలుప
గీ. సహహా! యానాఁడుజారిణివగుచునీవు నడచుచర్యలఁజెప్పంగనాకుఁదరమె
సకలజననిందనీయవైజగతిఁ గల్గు నఘమొనర్చితివితనయ యేమనఁగవలయు. ౧౧౪
క. నీవిభుఁడు రాగవశతన్ లావణ్యనిమగ్నుఁడై విలాసినివని నిన్
జేవిడువడు గనెనేనియు నావిధమెప్పుడేని గనిన నట్లన నుండున్. ౧౧౫
వ. ఆసమయంబున మహాతాపసుండు దూర్వాసుండు శిష్యసమేతుండై యరు
దెంచిన నమ్మునీంద్రు నెదుర్కొని భవద్భర్త నిజగృహంబునకుఁ దోడ్కొని
వచ్చి ప్రియపూర్వకంబుగాఁ బూజించి రమ్యంబగు నొక్క మంటపంబున మని
చిన నత్తపోధనుండందు వసించె నంత నప్పాండవేకుండం తఃపురంబుననున్న నిన్ను
బిలిచి మునీంద్రునకు మనోహరంబుగ భిక్షనొసంగి రమ్మని పంపిన. ౧౧౬
క. ధ్వని యనుజ్ఞ నీవపుడు తాపసిమహాళికిఁ బళ్లెరంబున
స్నిగ్ధ రసాన్నము న్గొనుచు వేగమె పోయి భుజింపలెమ్మనన్
బ్రవిమలమానసుండు ముని వల్కెనినుం గని భిక్షయయ్యెనో
యునిదరో మాటికిం బిలువ కూరకపొమ్మటు సద్దుసేయకన్. ౧౧౭
వ. అని పలికి యమ్మునీంద్రుండు నీవు దెచ్చిన భిక్షగొనక శయనించిన. ౧౧౮
క. నీవుఁ జనినట్లనే చన యావేళ న్మగుడివచ్చి యణఁగితివందే
పావిన్యంబున నెకిచో భావజ సుమబాణ జాల పరిపీడితవై. ౧౧౯
క. పొంచి నిశీథంబున నిద్రించుముని గౌగిలించి దృఢతరముగ భో
గించితివపుడమ్ముని మేల్కాంచి నినుంజూడ నీవుగడు భయ మడరన్. ౧౨౦
క. పరువిడి పురి నున్న తవట తరుమూల బాదు మేష తతిమధ్యగవై
పరు నెరుఁగకుండఁ దాగితి సరగున నాకార నీదుసాహస మబలా ౧౨౧
వ. అమ్మునీంద్రుండు ధర్మగుప్తుండను శిష్యునిం బిలిచి యవ్వృత్తాంతంబు నుడివి
యప్పాపాత్మను దోడి తెమ్మనిన నతండు. ౧౨౨
క. సదనంబులోన బయట న్వెదపడి వీక్షించి మేషమధ్యమవౌనిన్
సుదతిన్ గానక శిష్యుఁడు మది విస్మయమంది వచ్చి మౌనికిఁ జెప్పన్ ౧౨౩
మ. అలమౌనీంద్రుఁడు జ్ఞానదృష్టి మదిలో ధ్యానించి యొక్కింతయు
త్కలఘు పౌర్ణిమ పట్టణంబు నడుమ న్యగ్రోధమూలంబునం
బలు గూఢంబుగ మేషమధ్యగతవై వర్తించు నిన్నున్మహా
కలుషాత్మంగని కోపవహ్నిశిఖల న్గన్నెఱ్ఱగాఁ జేయుచున్. ౧౨౪

వ. క్రమ్మఱ ధర్మగుప్తునిం బిలిచి పురవీథి వటవృక్షంబు చెంతకుం జని మేషసమా
జ మధ్యగతయగు దానిం గని యేమిటికిట్లు దాగెదవు? దురాత్మురాలా!
వృక్షాగ్రంబున నిలుపుమని యస్మదాజ్ఞ శపియించి రమ్మని పనిచిన. ౧౨౫
క. తదనుజ్ఞ ధర్మగుప్తుఁడు పదపడి చని మేషబృంద పరివృత నిన్ను న్ముదమునఁ
గనుగొని వృక్షము తుద నిలుమని శాపమొసఁగె దుర్వారముగన్. ౧౨౬
వ. అంత నీవు వృక్షాగ్రంబున నిలిచితివి రాత్రియు నతీతంబయ్యె నంత దూర్వా
సుండు ప్రభాతకృత్యంబులు నిర్వర్తించి శీఘ్రంబ చనుదెంచి యవ్వటాగ్రం
బున నున్న నిన్ను గనియె. మఱియు సమస్తజనులు విస్మయోత్ఫుల్ల లోచను
లై నిన్ను జూచి పుండరీకుని భార్య యిది వృక్షాగ్రంబున నుండ నిమిత్తం బే
మొకో యని యన్యోన్యం బాశ్చర్యంబుఁ బొంది రంతయు. ౧౨౭
గీ. అంతఁ బుండరీకుఁ డాత్మ శిష్యులతోడ మునివరేణ్యుఁ జేరి వినయమునను
బ్రణుతి సల్పి యతని పాదాంబుజములకు భవ్యఫలతతి తోడఁ బలికె నిట్లు. ౧౨౮
శా. స్వామీ మీకును మత్కళత్రమిది భిక్షుం దెచ్చి సద్భక్తిమ
ద్ధామంబు న్మఱి జేర కీవటకుజాంతంబందు నానాజన
స్తోమం బన్నతమందనుండుటకు నే దోషంబు గావించెనో
యో మౌనీశ్వర దెల్పుమన్న మునివర్యుం డిట్లను న్విప్రుతో. ౧౨౯
గీ. తరువరాగ్రమున స్తంభింపఁ జేసితి దీని నాగ్రహమున నేను సువ్వె
పాప మిట్లు సేసె బ్రాహ్మణ నీభార్య సిగ్గుగాదె నాకుఁ జెప్ప నిపుడు. ౧౩౦
వ. అనినఁ బుండరీకుండు కోపంబడర మునీంద్రా! మీకిట్లు సేయుట కుచితంబ
గునే కాంత లేమేని దురితంబు లొనర్చిన నది ప్రకటంబుఁ జేసిన వారలకే పాపం
బనంగ వినమే భూతలంబున ననినఁ బుండరీకుని వచనంబులు విని కోపంబడ
రఁ దపసి యిట్లనియె. ౧౩౧
చ. ఇలనిది నీకు భార్య యని యేటికి మూఢ వృథాభిమానముల్
బలుమఱి తాత్మరాలిదియుఁ బ్రాణముల న్గొని కొందఱు న్సర్వాం
బులు చెరిచె న్దపోధనుల పొందిరి పాపము దీనిబొందిసా
ధులు మఱి కొందఱు న్జగతి దగ్గుణ దీనిని గూడ యుక్తమే. ౧౩౨
క. ఈ కలుషాత్మను గూడుట నీకుం గలుషంబు సువ్వె నిజముగ విప్రా!
నీకుసతి భార్య యేని యనోకహ మిది యిపుడు డిగి చను న్బిలు మీవున్. ౧౩౩
వ. అనిన మునీంద్రు వచనంబుల విని పుండరీకుండు నిన్ను బిలిచిన నీవు వృక్షాగ్రం
బు నించుక డిగి మఱియు నావల రాకయుండిన మునీంద్రుండు మఱియు. ౧౩౪

క. నిను గూడి రమించిన యా జనముల నందఱిని జూచి సఖి యని బిలువం
డనవుండు పుండరీకుడు జనులందఱియందుఁ దుదిని సందేహపడెన్. ౧౩౫
వ. అప్పుడు తచ్ఛిష్యజనంబులు నశేషభూసురులును వదనంబు లెత్తుకొని పాపా
త్మయగునిన్నుంబిలిచిననీవు భూరుహమధ్యంబునకు వచ్చియందు నిలుచుటయు
క. అది గాంచి పుండరీకుఁడు మదిఁగోపం బడరఁ బల్కె వాణీశ్వరభూ
మిదివిజులెల్లను బిలిచిన నిది తరువున నుండనేమి హేతువ చెపుమా. ౧౩౬
వ. అనిన నతనింగనుగొని తపోధనుం డిట్లనియె. ౧౩౭
క. కలరు మది నీదుభార్యకుఁ జెలికాండ్రు లనేకులిటకుఁ జేరక నాఘూ
ర్తులు నిలిచి రచట నన వెసఁ బలికినవటోర్వీజమధ్య భాగస్థనినున్. ౧౩౮
వ. మునీంద్రుండు గనుంగొని కోమ్మా! నిన్నుఁగూడి రమించిన వారినెల్లరఁ జే
ర్కొని వటంబు డిగ్గి గృహంబునకుం బొమ్మనిన నత్తపసి వచనంబుల విని నీ
వుగూడిన భూమిసురులనెల్ల నామంబులునుడివిప్రధానస్కందంబున కరుగు
దెంచి. ౧౪౦
క. యతివర మఱచితి మద్రతి యతులు గృహస్థులును వటువు లపరిమితముగ
వ్రతి భంగ మయ్యె ననుచున్ క్షితిబాసిరిప్రాణములను జెప్పెడిదేమీ. ౧౪౧
వ. మఱియుఁ గొందఱు దర్శనమాత్రంబున విగతప్రాణులైరనిన దూర్వాసుండు
విని క్రోధవిహ్వలుండై మగువా! నీభర్త పుండరీకుం డితండునిన్ను దుశ్శీలయ
ని యెఱింగియు విడువడయ్యె. భర్త సుశీలయగు దాని బాణి గ్రహణంబు
జేయండయ్యె నేమనవలయు. ౧౪౨
గీ. ఈవు చేసిన పాపంబు లెల్లయింతి నీదుభర్తను బొందును నిశ్చయముగ
ననుడు మునివరవచనంబు లాలకించి పుండరీకుండు దచ్ఛిష్య పుంజమనియె.
క. శైవుఁడవై వైరంబున నీవు వైష్ణవుల మమ్మునిట్లాటివహో
మావలన లేనిపాపము నీవారోపింప నుచితమే మునివర్యా! ౧౪౪
వ. అనినఁ బుండరీకుం గనిదూర్వాసుడుప్రచండకోపంబున విప్రాధమా! భో
గార్థంబు పాపయుక్తమైన దీనియం దనురక్తిఁజేసితివి గావున శిష్యగణంబుల
తోడ నీవును భగచిహ్నుండవగుచు వైదిక మార్గంబు విడిచి కుశాస్త్రాసక్త
మానసుండవై శివపరాఙ్ముఖుండవు గమ్ము దురాత్ములైన యీద్విజాధముల
పత్నులందఱు దుశ్శీలలై వ్యభిచారికలగుదు రని యిట్లుశపియించి తాపసేం
ద్రుండు వటవృక్షంబున నున్ననిన్నుమఱియుఁ గనుంగొని. ౧౪౫

క. నన్ను బలత్కారంబున గొన్నిన్నన విలుకాని కేళిఁ గూడితిగానన్
పున్నాగవేణి యీవుం బన్నుగ రాక్షసివి గమ్ము మహీవలయమునన్. ౧౪౬

క. అజయూథ మందు దాఁగుట నజముఖి నగుమనుచు నిన్ను నమ్మునికోపం
బు జనింప శపించుచు వట కుజమునుదిగుమనిన మౌని కుంజరునాజ్ఞన్ ౧౪౭

వ. వటవృక్షంబుదిగి మునివరుఁడొసంగిన శాపంబునకుఁ బరితాపంబు నొందుచు తాపసేంద్రుని పాదపద్మముల కెఱఁగి వినయంబున. ౧౪౮

క. తాపసపుంగవ ! నన్ను న్నాపతిఁ దచ్ఛిష్యజనుల నందఱనిపుడుం
గోపంబడర శపించుచుఁ బాపపుకృత్యమున నీవుఁ బాల్పడఁ దగునే. ౧౪౯

వ. అట్లేనియు నీయందు నాకొకింత యుంగోపంబు లేదబ్బినుతంబగునన్ను రక్షింపు మేవిధంబున నైన నీవు శరణాగత వత్సలుండవని యివ్విధంబున బహువారంబు భయంబున మునీంద్రునకుఁ బ్రణమిల్లిన. ౧౫౦

క. మునివరుఁడంత ముదంబున నినుగని కృపతోడ కామినీ ! నిను నీచే
సిన దుష్కర్మను లన్నియుః జనియె బ్రకటంబులగుట జగతీస్థలిని. ౧౫౧

వ. ఏతత్కర్మవిశేషంబున నీవు రాక్షసవంశంబునఁ బుట్టి స్వైరిణివై సమస్తపురుషులతోడ యథేచ్ఛ రమియించి యొకకాలంబునందు నన్నుగూడి సంభోగించి పుత్రులనిరువురం బడసి యుపశాంతిం బొంది పాపరహితవై వైరాగ్యంబున శ్రీపర్వతంబుఁ జేరి కొన్నిదినంబులకుఁ బరమశోభనంబగు కైలాసంబు బొంది గౌరీపూజాపరాయణవై మోక్షంబుబొందెద వనిపలికి శివభక్తిపరుండగు దూర్వాసుండు చనియె. ౧౫౨

క. అదిగాన దైత్యకులమున నుదయంబై స్వేచ్ఛతోడ నురుభోగము లిం
పొదవ భుజియించి నీవిపు డిదిచేరితి శ్రీనగంబునిష్టంబలరన్, ౧౫౩

వ. పుత్రీ ! నీవృత్తాంతం బివియుడివితినింక నీవు కైలాసంబు చెంది గౌరీసపర్యనొనర్చుము. మోక్షంబు నొందగల విందులకు సందియంబు లేదనిన మాయకు నజవక్త్ర మఱియునిట్లనియె. ౧౫౪

* అజవక్త్రి తనతల్లివృత్తాంతంబునుగూర్చి తల్లినడుగుట. *

క. తల్లీ ! నావృత్తాంతము తెల్లముగా వింటి నీవు దెల్పుటచేనా
యుల్లమలర నీచరితం బెల్లను వివరింపు మింక నేను వినియెదన్. ౧౫౫

వ. అనినఁ బుత్రివచనంబులు విని మాయ యిట్లనియె. ౧౫౬

* మాయతన కూతురికి దనవృత్తాంతమును వచించుట. *

క. తనయా! విను కశ్యపునకు మునునే దితినామధేయమున భార్యయునై
తనుజులఁ గంటి న నేకుల దనుజుల ననివార్యశౌర్య ధైర్యులనెమ్మిన్. ౧౫౭

క. వారిని సంగరమందున వారితబలు లగుచు సురలు వారించిన త
ద్భూరివిపత్తిం గనుగొని ధారుణినైపంగ లేక తాను రయమునన్. ౧౫౮

వ. గిరిశ్రేష్ఠంబగు శ్రీశైలముంజేరి యశేష సుపర్వ గర్వ నిర్వాపణ ధూర్వహు
లగు కుమారులం బడయ సంకల్పించి యాపర్వతశృంగంబునందుండి భూమిం
బడి ప్రాణంబులువిడిచి. ౧౫౯

గీ. అసుర వంశంబున జనించి యవని యందు ఘనతపోధనుఁడైనట్టి కశ్యపునకు
శూరపద్మాదులను నిన్నుఁ బొంపెసంగగాంచితి మదాత్మజులుశౌర్యకలననంత

క. సురతతిని గాసి బరపఁగబరికించి కృతార్థ నగుచుఁ బాసి యటమునిన్
గిరివరమీ శ్రీశైలము నిరతము వాసంబుఁజేసి నిరుపమస్థాన్. ౧౬౧

వ. శివకైంకర్యకారిణినై దేహాంతంబునఁ గైలాసంబుం జెందిగౌరీపూజఁగావించి
మోక్షంబు నొందెద నిందుకుసందేహములేదు. ౧౬౨

క. వినుమేను పర్వతాగ్రం బుననుండి గతాసునగుచు భువి పడునపుడున్
మునివరుఁడు కశ్యపుఁడు నీ జనకుఁడు ఖేదంబు నొందె సారెకునాత్మన్. ౧౬౩

వ. అంతఁ బులస్త్యుజను వేరొకదితిని వివాహంబయి వ్యక్తమోహుండై వర్తిం
చె. పుత్రీ! నాకు శుక్రునికృపవలనఁ గాలత్రయ పరిజ్ఞానంబు గలదు. గావున
సకలం బానుపూర్వకంబుగా వచించితిననిన నజవక్త్రమాతృవాక్యంబులువి
ని సంతోషంబున నజ్జననికిఁబ్రణమిల్లి శ్రీపర్వతంబున జనయిత్రితోడం బరమే
శ్వరపూజాపరాయణయై యంతంబునఁ గైలాసంబు నొంది గౌరీసపర్య సలి
పి తల్లియుఁ దానును బునరావృత్తిరహితంబగు మోక్షంబునొందెననిన సూ
తునివచఃకౌశలంబునకు మెచ్చి శౌనకాదులం మఱియునిట్లనిరి. ౧౬౪

మ. ఉపమాతీత మహాచరిత్రుఁడు సుధాంశూత్తంసపుత్రుండు స
త్కృపతోఁ గుంభజమౌని పుంగవున కెంతే జ్ఞాన మింపొందఁగా
నుపదేశం బొనరించెనంటివాగిమున్నోసూత! షడ్వక్త్రు చే
నుపదిష్టం బది యేమి ? మానికి ముదంబొప్ప న్వచింపంగదే. ౧౬౫

వ. అనిన సకల పురాణార్థ విశారదుండగు సూతుఁడిట్లనియె. ఓ మునీంద్రు
లారా ! వినుండు సమస్తాఘ నాశంబగు భస్మ మాహాత్మ్యంబును రుద్రా
క్ష మాహాత్మ్యంబును శివ నామోచ్చరణ మహిమయు శైవ వ్రతాతిశ

యంబును శివపుణ్యప్రభావంబును శివద్రోహకరణంబును శివపూజామహి
మయు శివయోగ వైభవంబును శివజ్ఞానోత్కర్షంబును సకలంబిదియునగస్త్యు
నకు షణ్ముఖుండుపదేశించె నదియఖిలంబును మీకేను వినుపింతు నిప్పుడు.

* సూతుఁడు శౌనకాదులకు భస్మమాహాత్మ్యము చెప్పుట. *

సీ. కల్పానుకల్పోపకల్ప భేదంబుల త్రివిధమై భస్మంబు భువిని జెలఁగు
నాభకారంబున నఘభర్త్సనం బర్థ మాస్మకారంబున కర్థమగును
శంకర స్మరణంబు సంధింప నవిరెండు భస్మ మనంగను బరఁగె సంజ్ఞ
మాత్ర పూర్వకముగా మనుజుఁడు భస్మంబుతనువున భక్తితోఁ దాల్చెనేని
గీ. వానికి ఘటించు శ్రీఘంబ వాంఛితంబు దురితసంఘంబులెల్లను దూరమగును
భర్గునందలిమహిమంబుభస్మమునకు వెలయుశివునాజ్ఞనిదియండ్రు వేదవిదులు.
వ. మెండియుసత్య జ్ఞాన దయా శ్రద్ధలును వహ్ని వాయుజల స్థల వ్యోమాదుల
న్నియు నీభస్మంబయగు బ్రహ్మ విష్ణ్వాది దివిజులు తపోధనులగు ఋషులును
భస్మంబు ధరియింతురుగావున బ్రాహ్మణ క్షత్రియ వైశ్య శూద్రులకు నిత
రజాతులకు స్త్రీ జనంబుల కెల్లఱకు శివప్రియంబైన యీభస్మంబుధరియిం
ప యోగ్యంబగు నెంతయు. ౧౬౮
సీ. అష్ట సిద్ధి ప్రదం బతులితాష్టైశ్వర్య కారణంబగు భస్మ ధారణంబు
సాంబ భక్తినిధాన మత్యంత భవవార్ధి తారనంబగు భస్మధారణంబు
సర్వ వశ్యకరంబు సకలమనోభీష్టపూరణంబగు భస్మధారణంబు
నిఖిల భూత ప్రేత నిచయ పిశాచౌఘ వారణంబగు భస్మధారణంబు
గీ. స్ఫురదపస్మార కుష్ఠాది భూరిగద వి దారణంబగు మఱి భస్మధారణంబు
దుష్ట పన్నగ రాక్షస దుర్జనా వ ధీరణంబగు ధర భస్మధారణంబు. ౧౬౯
క. భస్మోద్ధూళనమరున్ని రశ్మిప్రభ వోలె మేనరాజిలునతఁడు
న్భస్మీకృత పాపుఁడు పుర ఘస్మర పాదాబ్జ భక్తి కలితుం డేపుడున్. ౧౭౦
క. జగమందు భస్మధారణ మొగి ద్వివిధంబగు త్రిపుండ్ర ముద్ధూళనమై
నిగమోక్తం బీరెంటిని తగదేరు నతిక్రమింపఁ దలఁపుననైనన్. ౧౭౧
క. భూతి రహితుండు పతితుఁడు భూతిసముద్ధూళనము త్రిపుండ్రంబులఁ బ్ర
ఖ్యాతములగు తత్కథలను బ్రీతిం జెందనినరుండు వృజినము నొందున్. ౧౭౨
సీ. సలిలయుక్తముగ భస్మమునఁ ద్రిపుండ్రంబు శిరమునను దుటగంఠమునను రము
పొక్కిలినిరుపార్శ్వముల బాహువులయందు భుజమధ్యములహస్తములను వెన్ను

నంమనుమూఁపున నలరంగఁ బదియును తావుల భక్తిని దాల్చునతఁడు
ధర నెవ్వఁ డేనిత ధ్యంబుగానవు శివుడతఁడె విష్ణువు బ్రహ్మ యతఁడె భువన
గీ. మాన్యుఁ డనఘుఁడు వర్ణాశ్రమముల కెల్లమంత్రయుక్తంబుగా నైనమంత్రవర్జ
నంబుగా నైన నుద్ధూళనత్రిపుండ్ర ధారణము సెప్పె జాబాలితాపసుండు.

క. శ్వేతాశ్వతరాధ్వర్యశిఖాతత్వజ్ఞులగు మునులు గడుదలఁతురు ని
ర్ధూతాజ్ఞానులునగుచును భూతి సముద్ధూళన త్రిపుండ్రంబులిలన్. ౧౭౨

క. మున్నొక ప్రళయము చనదే మున్నీట న్వటపలాశమునఁ జెన్నెసగ
న్వెన్నుఁడు కడునిద్రించుచు సన్నుతతటి స్వంభుఁ గాంచటి కుల్లాసమునన్. ౧౭౩

గీ. తాను వచ్చి నిజాంగుష్ఠ దగ్ధమైన నమ్మహాంబుధి నిలువంగ నచ్యుతుండు
హరు మహాపురుషశ్రేష్ఠు నతనిఁజూచి యడిగె నీవెవ్వఁడనుచు మోహాబ్ధిమునిగి.

వ. అప్పుడా పరమేశ్వరుండు గరుడధ్వజునకు భస్మం బొసంగిన నది యతండు ల
లాటంబున ధరించి భక్షణంబుగావించియు. ౧౭౪

సీ. అపుడు లబ్ధజ్ఞానుఁడై హరియాత్మను దెలసి చెంగట మహాదేవు శంభు
చంద్రార్ధశేఖరు సౌందర్యనిధి నీల కంఠుఁ ద్రినేత్రుని గాంచి లేచి
పాదాబ్జములకును భక్తితోఁ బ్రణమిల్లి యాగమనం బేమి ? యనుడు హరుఁడు
పలికె సర్వభువనం బులసృజింపవిధాఁ బడయఁగ వచ్చితి పద్మనాభ

గీ. నాకుభార్యవుగమ్ము నాయాజ్ఞనిపుడు తప్పవలవదు శక్తివితనకునీవు
గాన నీయందు సకలజగద్విధాన చతురుఁ జతురాస్యుగనియెదు సమ్మతింపు.

వ. అని పలికి యాహరిని బత్నిగా నొడంబఱచి యపుడు సర్వాత్ముండు జగద్ర
క్షకుండు నగు సర్వేశ్వరుండు రమించినఁ గాంచనసన్నిభంబగు శివవీర్యంబు
నారాయణు నాభికమలంబునఁబడినెు. అపుడు పంచాస్యుండై బ్రహ్మ జని
యించె. ౧౭౫

క. అతఁడు ప్రజాసృష్టి జగత్పతి యాజ్ఞను జేసికొనుచు ప్రాభవ గర్వో
న్నతిమించి యనంతరము ప్రతిమభుజాశౌర్యుఁడయిన భైరవుచేతన్. ౧౭౬

వ. శిరంబొండు ఖండింపంబడి యప్పద్మగర్భుండు చతుర్ముఖుండయ్యెనిట్లు. ౧౭౭

క. ఆభూతి గొనుట పంకజ నాభునకజ్ఞాన మెల్ల నష్టంబై నా
నాభవనవినిర్మాణ ప్రాభవ చతురాస్యు సుతుని బడయఁగఁ గలెన్. ౧౮౦

క. ధరమున్ను పంచమేంద్రా సురుఁడనునాసురుఁడు సమరశూరుఁడు సర్వా
సురుఁడును నిర్భర గర్వస్ఫురణచ్చురవరుల నాజి బోరిగొన నపుడున్. ౧౮౧

క. కరుణాసముద్రుఁ డురుతర వరరౌద్రుండై నవీర భద్రుండా ని
ర్జరుల గతప్రాణులపైఁ బరఁగ న్భసితంబుబూసి బ్రతికించెగడున్. ౧౮౨

మ. అహికేయూర పదాంబుజార్చనరతుం డత్యంతశుభ్ర ప్రభా
వహదేహుండగువామదేవముని భాస్వత్పాణి సంస్పర్శచే
మహిమున్న న్యవనేశ్వరుండు బుధసన్మాన్యుండు వీడెంగదా
బహుజన్మార్జిత పాపకంచుకము శుంభద్బ్రహ్మ రక్షస్త్వమున్. ౧౮౩
వ. వెండియు. ౧౮౪
క. క్షితి ద్రవిడమండలి న్నృహు పతితుఁడు సర్వాన్నభోజి పరదారరతుం
డతికుత్సితుఁ డొకవిప్రుఁడు గతజీవుండయ్యెఁ గాలగతి నొకనూరన్. ౧౮౫
గీ. త్రాటఁగట్టిగవానిపాదములు గట్టి యూరివెలుపలి కీడ్చిరం దుండువిప్రు
లంత యమదూత లరుదెంచి యతనిఁగొనుచు నరకములయందుద్రోసిరి వర
కములను. ౧౮౬
గీ. భసితమంటిన కాళ్లతో భషక మొకటి యద్దురాత్మను భక్షింపనరుగుదెంచి
వానినుదుటను భుజముల వక్షమందు మెట్టదానను సద్గతిమెట్టెనతఁడు. ౧౮౭
వ. మునీంద్రులారా! సమాహితచిత్తులై వినుండుమఱియు భస్మమాహాత్మ్యంబు
వచియించెద. ౧౮౮

* భు జ బ లు ని క థ. *

క. భుజబలుఁ డనఁగా నద్భుత భుజబలుఁ డలవంగదేశ మునవలరున్ భూ
భుజుఁ డవనీభరణచతుర్భుజుఁడునిరస్తారిభూమి భుజుఁడంశేసి ౧౮౯
మ. సదయుండా నృపమౌళినొక్కతఱి రాజత్సూర్యసంక్రాంతి పు
ణ్యదినంబందున విప్రులం బిలిచి దానంబీయసద్భక్తి భూ
రిదిగంతంబులనుండి వచ్చి రఖిలోర్వీ నిర్జరుల్ వారితో
ముద మింపొంద సుశీలుడన్ ద్విజకులాంభోరాశి చంద్రుఁ డొగిన్ ౧౯౦
వ. విదర్భదేశంబుననుండి వచ్చెనప్పుడు ౧౯౧
క. ఆచారశీలు నిర్జిత వాచస్పతి వచన జాలు వారితదృశ్య
ద్వాచాలు సుశీలుంగని యాచెంత సభాజనంబు లాదరమొప్పన్ ౧౯౨
క. వినుతించి వెంటఁదోడ్కొని జనపతిసన్నిధికిఁ బోయి సకలాగమశా
స్త్రనిధానుండు పవిత్రుఁడు ప్రణుతింప నితండు దాన పాత్రుఁడుదేవా. ౧౯౩
వ. ఇమ్మహాత్మున కొక్కింతయొసంగిన నదియక్షయ ఫలదాయకం బగునని సక
లసభికులు నుడివిన నాభూపాలుండు వారివాక్యంబులు విని యట్లన నంగీక
రించి. ౧౯౪
క. గోభూ హిరణ్య దానము లాభూపతి గొమ్మటంచు నాదరమతితో
నాభూసురునిం బిలిచిన నాభూభుజుమోము చూచి యాద్విజుఁ డనియెన్.

క. భూతి పవిత్రమైయలరెడు భూతిఁ ధరియింప కిపుడుభూపాలమణీ
యాతీరున నొసఁగినచో నీతిపవిత్ర మీపవిత్రదాన మిదినేనుగొనన్. ౯౬
క. భసితము చంద్రచ్ఛవి సువి లసితము ధరియింపక న్లలాటంబున నీ
వొసఁగు మహాదానము లివి వసుధ న్వ్యర్థములుసువ్వె వసుధాధీశా. ౯౭
గీ. సకలసత్కర్మముల కాది జనవరేణ్య భూతి నుదుట ధరింపంగ బోలుసువ్వె
అదిధరింపక బాలిశుఁ డవనికర్మ మెద్దిచేసిన నిష్ఫల మిది నిజంబు. ౯౮
మ. అనినన్ భూసురువాక్యము న్విని ధరా ధ్యక్షుండు కోపంబునన్
ధనగర్వోన్నతిఁ బల్కె నేలనుదుటం దాల్పంగ భస్మంబు దీ
నిని నేఁదాల్పక యున్ననాకుఁ గొదువే నేఁజేయు దానంబులె
ల్లనునిత్యంబు నిరర్థకంబులని పల్కంబోలునే బ్రాహ్మణా!. ౯౯
క. ఈరా దానంబెవ్వరు నీరాదని నియమమేమి ? యీ భస్మంబు
న్ధారణ మొనరఁగ నుదుటను ధారుణి నరనాథులకును దనకుం జెపుమా.
మ. అనుడావిప్రుఁడు శాస్త్రసమ్మతిగ గోత్రాధ్యక్షుతోఁ బల్కెనో
జననాథా ! వినుపావనంబయిన భస్మంబాదు శ్రద్ధావిహీ
నునకు న్సంపదలెల్లఁ బోవు మఱిఁజెందు న్వాని దారిద్ర్యము
న్ఘనరోగంబులుఁ బొందునంగములకు న్గన్పట్టు న్యూనంబొగిన్. ౧౦౧
క. దారసుతాదులు సనుదురు తారసిలుదు రావిరోధిధరణీవరులు
న్బోరనవానికి మఱితుద ఘోరములగు నరకములను గూలున్వాడున్.
క. అదిగాన నుదుట భసితంబిదియు న్ధరియించి దానమిమ్ము నృపాలా!
విదితంబుగాఁగ ద్రవ్యం బదియు న్గొనునట్టివాని కభివృద్ధియగున్. ౧౦౩
వ. అనిన సుశీలునివచనంబులు విని మహీపతియు నవ్వి మఱియునిట్లనియె.
శా. ధర్మాత్ముండను నాకునెవ్విధమున న్దారిద్ర్యముంగల్గు ? స
ద్ధర్మక్షేత్ర సుతాదులక్షయములే భంగి న్జను ? న్దానస
త్కర్మాఢ్యుండను గాంతునెప్పుగిది ? నంగన్యూనత న్రోగముల్
నిర్మూలంబును బొందుచెట్లని ? ననున్నిష్కంటకంబొప్పఁగన్. ౧౦౫
వ. రాజ్యంబేలెడునాకు శత్రు ప్రజంబె ట్లుగల్గు ? అట్లుగల్గెనేని నిశ్శంకంజేరిభ
స్మంబు యాచించి గ్రహించి సంచితదురితంబులెల్ల నిర్వర్తించెద నిప్పుడు.
క. నాచేత దానమిదిగొను మో చతురాననకులేంద్ర ! యుచితముగనన్
లేచి చిరునగవు దసర స దాచారుండగు సుశీలుఁడనియెనృపతితోన్. ౧౦౭
క. నాకువలదు నీదానం బోకువలయనాథ ! యనుచునుర్వీసురుఁడ
వ్యాకులమతియై చనె నంతే కపటంబొప్పఁదుమ్మోనృపతియునపుడున్. ౧౦౮

శా. అంతం గొన్నిదినంబులు జనినచో నమ్మేదినీవల్లభుం
డొంతే రోగసమేతుఁడై కృశతచే నెంతో క్షయంబొందను
ద్భ్రాంతక్రూరత మారిచొచ్చినగతిం దత్సేనలం జంపె న
త్యంతంబున్ రిపుపంక్తి చుట్టుకొనియెం దద్రాజధానిన్ వెసన్. ౨౦౯
క. ప్రతిరోధిబలము లట్లు ప్రతిమబలం బొప్పఁ బురముఁ బరివేష్టింప
న్ధృతిఁ దరఁగి భయగ్రస్తత క్షితిపాలుం డపుడు వనము చేరెన్సతితోన్. ౨౧౦
క. ఆదారుణవనినొక్కని పామం డరుదెంచి నృపతిసతిఁ గొనిపోయె
న్మోదమున మేదినీపతి ఖేదంబునఁ బత్నిఁ బాసి కేవల మొకఁడున్. ౨౧౧
క. అతి దీన మానసుండై యతిశయిత క్షుత్పిపాస లలముటఁ బరప
న్గతిచెడి బికిరం బెత్తిన నతనికి నొకఁడేని యొసఁగఁ డయ్యెఁగ బళమున్. ౨౧౨
క. పదపడి చోరత్వంబున నుదరము పోషించుకొనుచు నూరూరను కొ
న్నిదినంబులు సన నొకతరి నిదురాత్ముం డపుడు పురిని నెరమ్మృచ్ఛిలగన్. ౨౧౩
క. తలవరులు వానిగనుఁగొని బలుత్రాటం గట్టి పురము బయటికి వేగం
బలరఁగఁ గొని చని పాదం బులు హస్తంబులు విలూనములు చేసిరొగిన్.
క. మొండియయి యంత నిచ్చట నుండి మహాక్షుత్పిపాస నొర్వక చేరం
గుండినము విదర్భాఖ్యా మండలిఁ గర్మవశమునను మగుడి యతండున్. ౨౧౫
క. ఆకుండిన పురమునఁ దైన్యాకులుఁడై యన్నమడుగు చఖిలగృహముల
న్నొకమున నుండునత్తఱి నాకలుషాత్మునివధూటి యవ్విధివశతన్. ౨౧౬
క. తనుగొని చనిన కిరాతుని వనమునఁ బులిమ్రింగుటయును వారక నటకుం
జనుదెంచి చౌర్యకృత్యం బున ఖండితనాస యగుచుఁ బొక్కుచుఁ బురిలోన్
క. ఆధి వ్యాధుల చేతను బాధితయై పురుగులొలయుబలు వ్రణములతో
వీధులఁబడి క్రోశింపుచు మాధుకరం బెత్తె నెల్లమందిరములలోన్ ౨౧౮
వ. ఇట్లయ్యిరువురు పరస్పరం బరయక నన్యోన్యరోషంబడర భిక్షార్థులై యొ
కనాఁడు సుశీలునిగృహద్వారంబునకు వచ్చిన. ౨౧౯
క. వారిని గాంచి సుశీలుఁడు మీరెవ్వరు ? హీనదశను మీరిట్లుమహా
ఘోరాపదఁ బొందనువిస్తారముగా దురితమేమి ? సల్పితిరి భువిన్. ౨౨౦
వ. యథార్థంబుగా నుడువుండనిన భుజబలుం డిట్లనియె. ౨౨౧
గీ. వంగ దేశాధిపుడ భుజబలసమాఖ్యఁ దనరువాఁడను నేఁటిదశను గంటి
నిపుడు చేసిన నాపాపమేమనంగ వలయు ననవుడు విని విప్రవరు డతండు.
మ. అనయం బద్భుతమంది తరసినినాసాగ్రంబునం జేర్చి యా
తని నెంతేనియుఁ జూచిన న్నెరుగుదే ? ద్రవ్యాంధత న్నీవుము

న్ననునన్ దానము గొమ్మటన్న నది యేనుంబట్ట కేతెంచితిన్
వనటన్బొందితి విట్లుకష్టదశచే భస్మావమానంబుచే. ౧౨౩

వ. అనిన సుశీలుని వచనంబులువిని యు భుజబలుండు తనపూర్వవృత్తంబు స్వ
ప్నప్రాయంబుగాఁ దలంచి. ౧౨౪

గీ. అద్ధరామరునకునుసాష్టాంగ మెఱగి బద్ధపాణియు నరపతి పల్కెమున్ను
నీవు విప్రేంద్ర చనుదెంచి యేనొసంగుదానముగ్రహింపవైతివితథ్య మిదియు.

వ. ఏనును భస్మంబు ధరింపక భవదాజ్ఞ మీరితి నాదోషంబునగాదె. ఘోరం
బగు దుర్దశంబొందితి. అదిగావునఁ బరమ పావనంబగు భస్మంబొసంగినా
కునిమ్మహాపదవలన నన్నుద్ధరింపంజేయు మని మహీపతి యవ్విప్ర పుంగవు
నకుఁ బ్రణామంబు గావించి వినయంబున. ౧౨౬

క. అంత సుశీలుఁడు పుణ్యస్వాంతుఁడు భూతిగొని దాల్పుజనవరదీని
స్వాంతిం బొందు నఘవర్జి మెంతయుసకలాంగ పుష్టి యొసగుచునీకున్.

క. ఆరోగ్య మొసగు మునువలె భూరితరై శ్వర్య మహిమ పొందునునిన్ను
న్వైరి జయంబును గాంతువు ధారుణి ననిభస్మ మొసఁగె ధరణీపతికిన్. ౧౨౮

వ. ఇట్లు సుశీలుండు పుణ్యాత్మమైన భస్మ మొసంగినఁ గొని భుజబలుండు ని
జశరీరంబునఁ దాల్చె నాక్షణంబ ఛిన్నంబులైన పాణిపాదంబులుమగుడిజనిం
చె. సకలరోగంబులు నష్టంబులయ్యె. పూర్వంబట్ల సుకుమారాంగుండై శో
భిల్లెనంతయు. ౧౨౯

గీ. అట్లు నిజరూపమును గాంచి యవని విభుఁడు విస్మయముఁ బొంది భక్తి
తో విప్రునకును! సలిపె దండప్రణామ మంజలి ఘటించి ప్రోల నిలిచినఁ
గనిరాజు ముదిత యపుడు. ౧౩౦

సీ. ఆశ్చర్య మగ్నమై యమ్మహీపాలుని గట్టిగాఁ దనభర్త గా నెఱింగి
యోభూరమణ యేను నీభార్య నగుదును వ్యాధి శతగ్రస్త నగుచు నిపుడు
నంగహీనత చేత నాపదఁ బొందెద నిర్ధరిత్రిని విబుధేంద్రు చేత
పావనం బైనట్టి భస్మంబు గొని నాకు నొసఁగుము కారుణ్య రసముగులుక

గీ. నేను నత్యంత భక్తిని దీని దాల్చి నిఖిల శోకాంబుధిఁ దరింతు నిశ్చయముగ
ననుడు తద్వాక్య మాలించి యన్నరేంద్రుఁ డవ్వరూధిని గనుగొని యాద
రముగ. ౧౩౧

క. ఏదోష మునను నాసా చ్ఛేదన నీకయ్యెనవినఁ జెలువ వచించె
న్నీదానము వలదనుచు నుభూదేవవరేణ్యుఁ డవలఁ బోవఁగనపుడున్. ౧౩౨

గీ. ద్రవ్య యౌవన దర్పంబు దనరితాను దౌష్ట్యమునదుమ్ము దు ర్నిమిత్తమ్ము
బొడమ ధనము గొని పొమ్ము విప్రేంద్ర ధామమునకు నన్నుచుఁ బలికితి
కడు పరిహాస మొప్ప. ౨౩౩

వ. ఆదోషంబున ఛిన్ననాసనైతి. సత్యంబిది యనినప్పుడంతి వాక్యంబులువి
ని రాజు యథార్థంబని నిశ్చయించి బ్రాహ్మణపుంగవునకుఁ బ్రణామం బా
చరించె. మదీయ భార్య యిది. ఈయపరాధంబుననే నిజంబుగాఛిన్న నాస
యయ్యె. కృపానిధీ! దీనిరక్షింపుమని మహీపాలుండు పల్కిన. ౨౩౪

గీ. వలను భయమని యవ్విప్ర వర్యుఁ డపుడు నృపతి నూరార్చి యత్యంతకృప
దలిర్ప పరమ పావన మారోగ్య భాగ్య కరము భూతి నిమ్మని యిచ్చెనుపా
లతికపుడు. ౨౩౫

క. అది ధరణీపాలుఁడు గొనిముదితకుఁ బావనముగాఁగ ముదమున నొసఁగె
న్నదమల భక్తిని భసితముఁ బది సర్వాంగములయందు బరపెనుసతియు.న్

గీ. అప్పుడా భస్మమహిమచే నతివకలరె నాస తొల్లిటి యట్లను బాసిపోయె
నొడల రోగంబులన్నియు నడఁగి పూర్వ విధమునఁ జెలంగె నిజరూప విభ్ర
మమును. ౨౩౬

వ. అంతఁ బ్రహృష్టాంతరంగులై దంపతు లిరువురు ధరణీసురేంద్రు నకు దం
డప్రణామంబు లాచరించి కృతాంజలులగుచు నమ్మహాత్ముని నుతియింపుచు
నా సమయంబున. ౨౩౭

క. అది విని వేగమున విదర్భదిశానాధుఁడు విచిత్ర రధసంజ్ఞుఁడుదా
ముదమున వచ్చి ద్విజేంద్రుని పదములకుం బ్రణతిఁజేసి భక్తింబలికెన్.

గీ. భూసురోత్తమ మమతుల పుత్రుఁ డితఁడు రక్షితుండయ్యెనీచేతరాజ్యమదియు
విడిచి యటబోయెనో యని కడువిచార మయ్యె నామది యి తని కై యను
దినంబు. ౨౪౦

వ. ఇతఁడు భవత్కృపావశంబున నితనిం గంటినని సంతోషించి భుజబలుంగా
గిలిచి కొని మనోహరంబులగు భూషణాం బరము లొసగి తద్భార్యకుది
వ్యదుకూలాంబరంబులొసంగి గట్టనిచ్చి యుపచారంబులం బలికి గృహంబు
నకుఁ దోడ్కొనిపోయి భక్ష్యభోజ్యాదు లనిరువురకు భోజనంబు లిడిపరస్పర
ము సంభావించి యనంతరం బు పచార పు రస్సరంబుగా భటజనంబులను
ఘోటకంబులను వెంబడి గూర్చి వారిని నిజనగరంబునకుఁవిదర్భ భూపాలుం
డనిచెనంత. ౨౪౧

క. సేనా సహితుండయిభూ జాని సుశీలుగృహమునకుఁజనుదెంచి పదా
జ్జానతుఁడై సతితోడన్ త్వానిర్జరమౌళి కనియె సవినయ ఫణితిన్. ౨౮౨
క. స్వామీ ! ద్విజవర ! నీచే నేము సురక్షితుల మయితిమిప్పుడు సకల
క్షేమంబు లంఁ బోయెద మిక మేముస్వదేశంబునకునుఁదావకకరుణన్. ౨౮౩
క. వైరి జయ మెల్ల మాకగునారీతినొసంగు భూతి యని పల్కి పదాం
భోరుహ నతుఁడగు నృపతిని సారకృపామతిని జూచిజగతీ సురుఁడున్. ౨౮౪
వ. భూపా శత్రు వాప్తితంబు వలన నీకు భయంబు వలదు ; పొమ్మని భస్మంబ
భిమంత్రించి యతని కొసంగి యాదరంబున. ౨౮౫
క. పావన మగునబ్భస్మము భూవరుఁడు గ్రహించి ఫాల మునఁ జేర్చిమహీ
దేవమణికిఁ బ్రణమిల్లి ముదావహచిత్తమున నతని యాజ్ఞనుగొనుచున్. ౨౮౬

* వ రు ణు ని చ రి త్రి . *

వ. అంత సైన్య సహితంబుగా భుజబలుండు నిజపురంబునకుంజనియె. తదాగ
మనంబు విని పాపాత్ముఁ డొక్కరక్కసుండు తదీయ రాష్ట్రంబు తనవశంబుఁ
జేసికొని నిరంతరంబు ప్రజల నెల్లర బాధింపుచు నమ్మహీపాలు సంహారిం
పఁగోరి క్రోధయుతుండై నగరంబు వెడలె నంత. ౨౮౭
గీ. భూతి పరిభూషితుం డగు భూవరేందువదనమీక్షించిరాక్షసవర్యుడతఁడు
రాక్షసాకృతి వీడ్కొని రమ్యమైన దివ్యదేహంబుఁ బొందెను దేజమొసఁగ.
వ. అదియుంగని యాశ్చర్య మగ్నుండై మహీవరుండు నీవెవ్వండవు. భవద్వృ
త్తాంతంబు దెలుపుమువిననిచ్ఛయించెద ననవుడు వల్లెయని నృపాలుని
తోడ్కొని నిషోయి మనోహరంబగు నన్నగరంబున నఖిల రత్న విచిత్రంబగు
నిరుపమ రాజభవనంబునందు మహోన్నతంబైన సింహాసనంబున నునిచి
సుస్వరంబులగు గీతవాదిత్రంబులు మొరయ శుభ ముహూర్తంబున నతని
కిఁ బట్టబద్ధంబువిభూతి విధించి సకలపరిజనంబులు పరివేష్టించియుండరాజేం
ద్రా ! మదీయవృత్తాంతం బానుపూర్వకంబుగా వివరించెదసావధానంబుగా
వినుమని యిట్లనియె. ౨౮౮
గీ. జగతి మున్నేను పశ్చిమా శావిభుండ వరుణుఁ డనఁగనువిఖ్యాతి బరగువాఁడ
అబ్ధి మధ్యగులైనట్టి యసురులతిదు రాత్ము లొగి నన్ను పీడించ నతిభయమున.
క. చనితి పురందరునికటం బున కాతఁడు నన్నుజూచి పొక్కుచు నిట రా
గనిమిత్తమేమి ? యనవుడు ననయం బేనంటినప్పుడా తనితోడన్. ౨౯౦
వ. వినుసురేంద్రా ! యక్షీణబలాఢ్యులగు రాక్షస దైత్యదానవులు సముద్రమ
ధ్యగతులై నన్నావరించి సకల బాధలం బరపిన నందు నాకు వసింప శక్తిం

జాలక చనుదెంచితి. రక్షింపుమని యిట్లుపలుకుచు సంక్రందను సవిధంబు
నున్న సమయంబున. ౫౨

గీ. అల యగస్త్యుండు చనుదేర నతనిచూచి వజ్రిప్రణమిల్లి యర్ఘ్యాది వరసపర్య
లొసఁగి సంప్రీతిగావించి నునిచెయున్న తాసనంబున మునివర్యు నర్హలీల.

క. ఆసమయంబున నచటికి భాసురమతి నారదుండు పర తెంచినచో
వాసవుఁడు పూజలిడి య ర్హాసనమున నునిచె నతని యధికప్రీతిన్. ౫౪

వ. అంత నారదుండు వారలంజూచి కుంభజ పురందరులారా! మద్వాక్యంబు లి
పుడువినుండు భూలోకంబున నొకయద్భుతంబుగని మీరున్నయెడకు వచ్చితి.

గీ. వెలయఁ బ్రఖ్యాతి కాశ్మీర విషయమునను వజ్రదేహుండనంగ భూవల్లభుండు
సకల సామంత నృపకోటి మకుట ఘటిత భరణకములుండు నిస్తుల శౌర్యబ
లుఁడు. ౫౬

క. ఆనరపతి యొకనాడా స్థానంబునను సుధర్మ సంజ్ఞుని విద్యా
హీను పురోహితు గని యవ మానింపుచుఁ బలికె విబుధ మండలి లోనన్.

క. అక్షరమే మహి జనులకు నక్షరమె విభూషణంబు నక్షరమె ధనం
బక్షర హీన ముఖంబిది వీక్షింపఁగరుద్రభూమి విధమో విప్రా! ౫౮

వ. అనిన రాజువచనంబులు విని పురోహితుం డిట్లనియె. ౫౯

క. చదివితి మును నేనును నా కదిరాదయ్యెను పురాకృతాఘవ్రజమో
ట్టిదియో జగదీశ్వరు హరిపదములనిక పూజఁజేసి బడసెద విద్యన్. ౬౦

వ. ఇదిధ్రువంబని పలికి యప్పురోహితుండు విహితప్రకారంబుల వేదమంత్రంబు
ల వేమారు హరి నారాధించిన నంత మాధవుండు ప్రసన్నుండై యమ్మహీ
సురునకు విద్యం గటాక్షించి వరంబొసంగి యంతర్హితుండయ్యెనంత. ౬౧

ఉ. అంత సుధర్ముడా తఁడు మహా మహిమంబున లబ్ధవిద్యుఁడై
సంతస మొప్ప సర్వబుధ సంశ్రితమైన నృపాంతికంబు నత్యం
తముజేరి శౌరికృపతాను వరంబును గాంచి వచ్చువృత్తాం
తము దెల్పె దాన ముదమందినృపాలుఁడు చాలమెచ్చుచున్. ౬౨

వ. అంత మహాబాహుండగు వజ్రదేహుండు నానాభూసురవిసరంబులతోడగూ
డి యాగం బొనర్చి విద్వజ్జనులకు మనోరథం బడర భూరి నొసంగునెడ సుధ
ర్ముండుగర్వంబడరఁ గర్కశ తర్కవాదంబుల వాచాలుండగుచు పండితులనె
ల్లనోడించి ధరాస్థలి తనకన్న మిన్నయగు విద్వాంసుండు లేఁడు.అందఱుమూ
ఢులనిన తద్వచనంబులు విని మనంబునఁ గోపంబు జనింప నొకవృద్ధ భూసు
రుం డిట్లనియె. ౬౩

క. నిలువలు నీపాండిత్యము దెలిసెను బండితులనెల్ల ధిక్కారమునన్
బలికెదు సర్వజ్ఞుఁడవా? యిలనీవు స్వీరతల్ల సేమెఱుఁగరో కో. ౨౬౪

క. గాఢస్మయమున నందఱు మూఢులటంచంటి వృత్తములు వీరెల్లన్
మూఢుఁడ వగుదువు నీవే మూఢుడవు బుధావమానము జేయుటచే. ౨౬౫

వ. అనిన సుధర్ముండు నతని కిట్లనియె. ౨౬౬

క. స్థవిరుఁడ వే మెఱుఁగుదు నీ వృధా అంకారు డవనవుడువినియపుడ
య్యావసీసుర వేషముమా నివిరించి చతుర్ముఖముల నిలచికినుకతోన్. ౨౬౭

క. పండితమానివి కడు భ్రాంతుండవు చెప్పెదను బుద్ధి దోపగనీకున్
నిండార విద్య వచ్చునె కొండొక నేర్చుటనె యింతఁ గ్రొవ్వగ నేలా? ౨౬౮

క. భ్రాంతిని విద్యాంధ మూఢ స్వాంతుడ! మమ్మిట్లు నింద సలుపుట కతనన్
సంతతముస్తంభితమగు నెంతయు భవదీయ జిహ్వ యికనాయాజ్ఞన్. ౨౬౯

వ. అనియిట్లు శపించి యాజుండంతర్ధానంబు నొందె నంత.

ఉ. స్తంభితజిహ్వుఁడై సభ సుధర్ముఁడు మూకవిధంబున వచో
జృంభణ మాని యున్నతనచొంగట రాజవరేణ్యుఁ డాత్మలో
గుంభిత విస్మయుం డగుచుఁగుందె విచారణచేత జంభభి
త్కుంభజులార! యంత నృపకుంజరుడు న్మతి తత్సహోదరున్. ౨౭౦

వ. విశుద్ధుండనువాని బిలిచి విశుద్ధా! నీవుబుద్ధిమంతుడవు. నీస హోదరున కిట్లయ్యెఁగదా! యికమీఁద నేమిసేయ వలయుననిన నన్నరేంద్రు వచనంబు లువిని ద్విజుం డిట్లనియె. ౨౭౧

క. ఆరాధించి రమాధవు సారసదళనేత్రు నతనిసత్కృపచేతన్
ధారుణి నన్యాహత వాగ్ధోరణీ గాంచెదను నేనుతొంటివిధమునన్. ౨౭౨

వ. అనిపలికి విసన్నమనస్కుండై విశుద్ధుండు భక్తిని మాధవునింబూజించె. అంత బుండరీకాక్షుం డతనికిఁ బ్రత్యక్షుం డగుటయు విశుద్ధుండు సంతోష భరితుండై హరి కిట్లనియె. ౨౭౩

క. గోవింద! భక్తవత్సల! దేవ! విపన్నులను బ్రోవ దిక్కెవరు నీవే
తావకభక్తు సుధర్ముని నావిధి శపియించెఁ బ్రోవు మాతనికరుణన్. ౨౭౪

వ. అని విశుద్ధుండు పల్కిన భక్తపాలన పరాయణుండగు నారాయణుం డిట్లనియె. ౨౭౫

ఉ. ఈతఁడు మద్వరంబు గొని యిమ్మహిమండలి లబ్ధవిద్యుఁడై
ఖ్యాతిగ శిష్యులన్ బుధుల గన్గొని క్రొవ్వున నిష్ఠురోక్తులన్

బాతకి నిందఁ జేసె నిది పాడియె సద్వినయైక శాలికిన్
భూతలమందు విద్య యతిపూజ్యత గాంచు సమస్తహృద్యమై ౨౨౬

వ. విద్యావమానంబుఁ జేయుట వలన సిద్ధార్తునకు బరమేష్ఠిశాపంబొసంగె నది పరిహరింప నాకశక్యం బని మాధవుండు పలికిన విని విశుద్ధుండు మఱియు నిట్లనియె. ౨౨౭

క. లోకగురుండవై భాసిలు నీకు న్దాసులము మేము నేరంబిడియున్
వైకుంఠ! సహించి యితని నీకృప నజశాప ముక్తు నిగ జేయఁదగున్. ౨౨౮

వ. అనిన భూసురువాక్యంబులు విని సర్వజగన్మయుండగుహరి తనమనంబున మగుడి వీనికి విద్యాదానంబుఁ జేసిన విద్వద్గణంబులదూషింపక విడువడని యాలోచించి యిట్లనియె. ౨౨౯

క. ఏటికి వృథాప్రయత్నము మాటికిఁ జేసెదవు దుర్గమక్రియనిట్లున్
హాటకగర్భుని శాపము పాటింప నమోఘమదియుఁ బాపగనగునే. ౨౩౦

వ. అని పలుకుగోవిందుని గనుంగొని యమంద రోష భరితుండగుచు విశుద్ధుండి ట్లనియె. ౨౩౧

క. తన్నాశ్రయించి వేడినమున్ను త్రిశంకుక్షితీంద్రు మునికౌశికుఁడ
భ్యున్నత తపోగరిష్ఠతఁ జెన్నుగఁ ద్రిదివంబునందుఁ జేర్చడె కరుణన్. ౨౩౨

వ. నీకు నంత మాత్రంబేని స్వాశ్రితునందు దయ లేదయ్యె. అనిన వానినిష్ఠురోక్తి వచనంబులు విని యచ్యుతుండు కోపాకులుండగుచు మూఢ మోహంబున నన్ను నిందించితివి గావున మాసంబులోన పరిక్షీణాంగుఁడవు గమ్మని పలికి తిరోధానంబు నొందె. ౨౩౩

క. హరి శాపహతు విశుద్ధుని ధరణీశుఁడు గాంచి మదినితద్దయుఁజింతా
పరవశుడయ్యెను గ్రమమునఁ గరచరణమ్ములు నశించె గడువిప్రుకున్. ౨౩౪

క. ఊరు క్షయవేళ నతని కారాజు చమూసమేతుఁడై ముదమునకే
దారేశ్వరునిమహోత్సవ మారయబహుభక్తి యుక్తుఁడై తనవెంటన్. ౨౩౫

వ. ఆసుధర్మ విశుద్ధులఁ దోడ్కొని పోయి మహాదేవుం గని ప్రణమిల్లి యనేకవిధంబుల సంస్తుతులొనరించి గోపుర ద్వారంబుఁ జేరి వారితోడ మహీపతియట నిలిచెనాసమయంబున. ౨౩౬

శా. కేదారేశ్వరు సేవఁ జేసి యతిభక్తి న్మానులుం గొందఱా
మోదం బొప్పఁగద్వారమున్వెడలి యాత్రామోలన్నుకుందాబ్జ జ

వారిదుర్వ్యాతముశాపమా ద్విజులకు వ్వావించి పాపంగలే
కాదంచన్ ధరణీవరేణ్యుఁగని యత్యంతంబు దీపించు చున్. ౭౮

వ. నిజస్థానంబులు చేరిరంత ధరణీకాంతుండు మఱియు నా ప్రాంతంబున వసించు చు శాపమోచకుండొకఁడేని రాఁడొకో యని ఖిన్న మనస్కుండై విలోకిం పుచుండె నయ్యవసరంబున. ౭౯

గీ. ఋషిమణి దధీచి శిష్యసమేతుఁడగుచు భక్తి కేదారవిభుఁడగు భర్గునకును ప్రణుతిగావించిపోవుచోఁ బార్థివేంద్రుఁడమ్మహామునిఁ గనుగొనిహర్షమలర.

క. ప్రణమిల్లి యతనిపదముల నణుపమభక్తి న్వచించెన ప్రతిమతపో ధన శివభక్త శిఖామణి! వినుమీ విప్రులకు విధియువిష్ణుప్రకీనుకన్. ౮౦

వ. క్రమంబున జిహ్వాస్తంభనంబుక్షయంబునగునని శాపంబొసంగిచనిరియమ్మహా పద పరిహరింపవలయు. సత్సందర్శనంబున పాపక్షయంబగు గదా! యనిన వజ్రదేహభూపాలు వాక్యంబులు విని శివయోగివర్యుండైన దధీచి యార్ద్రి హృదయుండగుచు. ౮౧

గీ. పాపభర్జనమగునట్టి భస్మమపుడు కేలఁ గొనియిచ్చె నృపతికా క్షితివరేణ్యుఁ డదియుఁగైకొని విప్రుల కంగమందు సలదె నాశ్రితవాత్సల్యమతిశయిల్ల.

వ. అపుడు సుధర్మునకు జిహ్వాస్తంభనంబును వచోజృంభణంబును జెలంగె. వి శద్ధునిదేహంబు క్షయరహితంబై యభివృద్ధి గాంచె. అదియుఁగనిసకలజనం బు లాశ్చర్యంబు బొందిరంతయు. ౮౩

గీ. భస్మలేపనమునవసుమతీ నిర్జరు లజముకుందు లొసంగి నట్టిశాప మంతబాసిహర్షమందిరి తమలోన ప్రస్తుతింప వశమె భస్మమహిమ. ౮౪

వ. వజ్రదేహభూపాలుండాశ్చర్యసమన్వితుండై తాపసశ్రేష్ఠుండైన దధీచికిఁ బ్ర ణమిల్లె సోదరులగు నవ్విప్రవరులిరువ్రురు చరణంబులకెరగి మునీంద్రా! భస్మ మాహాత్మ్యంబు నీవె యెఱుఁగుదువు. శంకరుండొక్కఁడెఱుంగు. ౮౫

క. అని పలికి భువిని సాగిలి ప్రణతులు గావించి రంత పార్థివమణికిన్ మునివరుఁడాశీర్వాదం బొనరించెఁజని నాశ్రమమునకురు మోదమునన్. ౮౬

క. భసితోద్ధూళితతనులై వసుమతి దత్తృభ లిద్విప్రవరులిరువ్రురు సొం పెసగఁగఁబరమశ్రేయం బసదృశముగఁ జనిరిఘుటజ! యమరాధీశా! ౮౭

గీ. అనిన నారదు వచనంబు లాలకించి కుంభజ సురేంద్రు లాశ్చర్యగుంభనమున జెలఁగిభస్మపుమహిమంబుచిత్రమనుచువడిబరస్పరమిట్టులపల్కుచుండ. ౮౮

వ. ఆసమయంబున నేయచ్చట నిట్టావదలందలంచి చింతింపు చువిమనస్కుండనై తి పురందరా! యిట్టికథామార్గంబట్లుండనిమ్ము. సముద్రమధ్యవాసులైన రాక్షసులు నన్నుంగాసి బరపెదను. తద్వినాశనంబున కెద్దికర్తవ్యంబు పలుకుమని న యగస్త్యుండు కోపాకులితమానసుండై.

గీ. పాపభంజన మగునట్టి భస్మమహిమ యేమునుడువుచో నిక్కథ యింకనిలుపు మనుచు నశ్లాఘ తరముగ నంటివీవు భ్రాంతినిట్లననీకిది బాడియగునె. 300

వ. దురాత్మా! యీదోషంబున నీవు రాక్షసుండవుగమ్మని నన్నుశపియించి కుంభసంభవుండు జంభారింగనుంగొని పాపపరిహారంబగు నీభస్మమాహాత్మ్యశ్రవణంబున సకలరాక్షస సంహారంబొనర్ప నీకింక ప్రయాసలేదు. రమ్మని సముద్రతీరంబునకుంబిలుచుకొనిపోయి భస్మంబభిమంత్రించి లలాటంబునం బ్రశస్తంబుగా హస్తంబుల నలది మునిపుంగవుండు శీఘ్రంబు కరంబుసాచి సాగరమ్మురమ్మని యాకర్షించిన. 300

క. అరుదెంచి జలధియమ్ముని కరమున నీహారబిందు కరణిని నిలువం బరమేశు దలంచి తాపసవరుండా పోశనమొనర్చె వారధి నపుడున్. 30౨

గీ. అమరవల్లభ దుర్జనులైనయట్టి రాక్షసావలిం బరిమార్పనీక్షణంబ యనుచుభస్మంబుసురపతికాదరమున గుంభజుండిచ్చెనభ్యాగ్గో యునతండు

క. సర్వాంగంబులందాల్చిసుపర్వాదుల గర్వమణచె బలసూదనుండున్ యుర్వీశ! జలధి పీడ్చ్యాని సర్వజ్ఞుండగస్తుం డత్య జనగా నపుడున్. 30౬

వ. ఇంద్రుండునన్ను బిలుచుకొని మునిసమీపంబునకరిగి విన యోక్తులనిట్లనియె.

క. ఏమియెఱుంగండుమూఢుండీమహిపాలుండు నీనిక్రుప బ్రోవగదే యోమునివర యని పలికి ప్రణామముగావించె దివిజనాథుండుభక్తిన్. 30౬

వ. అంత ఘటజుండు నన్ను గనుగొని ప్రసన్నుండై భుజబలుండను నొకభూభుజుండుపుడమి జనింప గలవాండ తని నిటలతటంబున భస్మంబుగనుంగొని రాక్షసదేహంబు విడిచి పూర్వంబట్ల పశ్చిమదిశాధిపత్యంబుబొందగలవుపొమ్ము ధ్రువంబని పలికి దయాసముద్రుండగులోపాముద్రావల్లభుండు నిజాశ్రమంబునకుం జనియె. 30౭

గీ. అంత నట్లనియతండు నత్యంతదీర్ఘతంబు ఘోరంబు నగుదైత్య తనువుదాల్చి నిజపురంబుదు నేనుంటి నేడునీదు నుదుటిభస్మంబుగని గొంకుముదముసెలగ.

వ. మదీయరూపంబు బొంది తిననిపలికి యవ్వరుణుండు నిజభటులందరంబంచెనాత లంచిన నాతణంబ సకలపరిజనంబు లరుదెంచియతని మ్రోల నిలచెనంత.

క. వరుణుండు నిజభటయుతుఁడై పరతెంచి రయంబు మీఱ పశ్చిమదిశకున్
బరగ న్స్వకీయపదమున ధరణీపతి నిటలభూతి దర్శనమహిమన్. ౩౦౦

వ. అతిపవిత్రంబగు తచ్చరిత్రంబు విని మహాబలుండగు భుజబలుండాశ్చర్యమగ్నుండై భస్మమందాసక్తి గలిగి భస్మావలిప్తసర్వాంగుండై నిరంతరంబు పుత్రమిత్రకళత్రంబులతోడ నభీష్టభోగంబులనుభవించి దేహాంతంబునఁ గైలాసంబుఁ బొందె. ఎవ్వఁడేని యీభస్మమాహాత్మ్యంబు నేమంబున వినిన బఠించిన నతండు పరమగతిం బొందు. పుత్రార్థి పుత్రులం బడయు. ధనకామి ధనాఢ్యుండగు. విద్యాకామి లబ్ధవిద్యుండగు. మోక్షార్థి మోక్షము బొందు. స్వర్ణస్తేయసురాపానబ్రహ్మహత్యాదిదోషవిముక్తుండగు. బహూక్తులేమి? బ్రహ్మహత్యాదిపాపంబులకిది ప్రాయశ్చిత్తంబు. సర్వోపనిషత్సారంబు సారాత్సారతరాత్మకంబు. వేద వేదాంత పారగులారా! మీరలిది యాకర్ణించి కృతార్థులై తిరని సూతుండు శౌనకాదులకెఱింగించె నంతయు. ౩౦౧

శా. రంగద్గాంగతరంగ సంగతజటా రంగాతురంగీభవ
త్తుంగోక్షోత్తమ! దుర్దమ త్రిపుర దైత్యోత్పాటనాఖేల! సా
రంగభ్రాజిత పాణిపద్మ! విలసద్రౌప్యక్షమాభృన్మహా
శృంగాధిష్ఠిత! యంబికా ప్రియసఖీ శృంగారలోలాశయా. ౩౦౨

క. అంగజహర! భైరవకుల! లింగాత్మజ వాంఛితార్థ లేఖద్రుమహా
రాంగదకటకాభరణ! భుజంగఫణా రత్నదీప్తి సందీప్తాంగా ౩౦౩

పుష్పితాగ్రావృత్తం.

సరసిజ భవ జంభవైరి ముఖ్యామర పరిపాలన మాధవైక సఖ్యా
స్మరహర ఘనసార నిర్మలాంగా గిరివర కార్ముక కిల్బిషౌఘభంగా. ౩౦౪


గద్య.

ఇది శ్రీసకలజనానుగ్రహపాత్ర కాశ్యపసగోత్ర కోడూరియెల్లనా
ర్యపౌత్ర శంకరామాత్యపుత్ర లక్ష్మాంబికాతనయ వినయ
విధేయ బాలసరస్వతీనామాంక వెంకటాచలకవిప్రణీ
తమైన శ్రీస్కాందంబను మహాపురాణంబున శంక
రసంహితను శివరహస్యఖండంబునం దుపదే
శకాండంబునం బ్రథమాశ్వాసము
సంపూర్ణము.

శ్రీ స్కాందమహాపురాణము.

ఉపదేశకాండప్రారంభము.

ద్వితీయాశ్వాసము.





వసుధాధరకన్యా
లావణ్యానిమగ్నహృదయ లసమానజయ
శ్రీవర్ధిత ములువాగళు సే
వాలోలాంతరంగ శ్రీశివలింగా! ౧

రుద్రాక్షమాహాత్మ్యము.

వ. అవధరింపుము. మఱియు సూతుండు శౌనకాది మునుల కిట్లనియె. ౨

క. వినరయ్య మౌనులారా! యనుపమ రుద్రాక్ష మహిమ యభివర్ణింతుఁ గా
ఘనభక్తి బుణ్యాతమమిది వినియెడు వారలకు దురిత వితతులు దొలఁగున్. ౩

ఆ. భక్తిహీనుఁడైన భక్తియుక్తుఁడైన మూర్ఖుఁడైన ధరన దుర్మార్గుఁడైనఁ
దనువునందు భక్తిఁ దాల్చిన రుద్రాక్ష మహిల దురిత రహితుఁడవని నరుఁడు. ౪

వ. మఱియు రుద్రాక్ష ధారణంబు మహావ్రతంబని తత్త్వవేత్తలగు తాపసోత్తము
లుపలుకుదురు. అప్పుణ్యంబున కెద్దియు సమానంబుగాదు. ౫

క. ధరరుద్రాక్ష సహస్రము నరుఁ డెవ్వఁడు దాల్చుఁ దనువునన్ సువ్రతుఁడై
సురజన వంద్యుం డాతఁడు డగుఁ గనగు సాంబశివుని యట్టుల భువిలోన్. ౬

వ. సహస్రంబు దొరకని యెడల బాహువుల వేరువేర పదియాఱును శిరంబుల
నొండు కరంబుల వేరువేరు పదిరెండును గళంబున ముప్పదిరెండును, గర్ణంబు
లం బ్రత్యేకం బాఱును నిట్లు నెవ్వండు రుద్రాక్షల ధరించు నతండు శివుండు
వోలెఁ బూజనీయుండు. ౭

సీ. స్ఫటిక ముక్తామణుల్ పవడంబులును హేమ వైడూర్య రౌప్యముల్ వసు తోడ
సంధించి రుద్రాక్ష సర మెవ్వఁ డేనియు ధరియించు శంభుఁడతండు సువ్వె
నిస్సంశయంబిది నిఖిలపాపవ్రజ మంటదాతని ధ్యాతమర్కునట్లు
మంత్రంబు రుద్రాక్ష మాలికతోడ జప్యంబైనమునవంత ఫలదమగుచు

గీ. జగతి రుద్రాక్ష విరహిత జపము జపుల కల్ప ఫలమిచ్చు గావున నధికపుణ్య
ఫలదమగునొందు రుద్రాక్షములర మేనదాల్పకున్న నవ్యర్థమాతనికి దపము.

సీ. పంచ మహాపాప పటువనోన్మూలన దారుణజ్వాల రుద్రాక్షమాల
పార్వతీవల్లభు పాదపద్మద్వయ ధ్యానానుకూల రుద్రాక్షమాల
వాంఛితఫల దానవై ఖరజితకల్ప వృక్షోరుఖేల రుద్రాక్షమాల
యఖిల ముముక్షుజనావళి ప్రాపిత మోక్షైకలీల రుద్రాక్షమాల

గీ. సత్యశౌచదయాశాంతసకల సుగుణ తతివివర్ధనశీల రుద్రాక్షమాల
షోడశకర్మంబె రాగాది భూరిమోహ దంభదర్పవిఘాల రుద్రాక్షమాల. ౯

క. శిరమున నొక రుద్రాక్షము ధరియించి జలంబులందు దగమజ్జనమే
నరుడొనరించిన నతనికి బరగున్ గంగావగాహఫలము నిజ సుగాన్.

వ. మఱియు నభిషేకంబు దక్క రుద్రాక్షంబెవ్వండేని పూజించు నతనికి బూజాఫ
లంబులభియించు. నిశ్చయంబిది. ఏకాననపంచాననంబు లేకాదశానన చతు
ర్దశాననంబు లగుచు లోకపూజితంబులైన రుద్రాక్షంబుల భక్తి పూజించిన
దరిద్రుండేని సంపదలంబొందు. పుణ్యతమంబులగు తదాఖ్యానంబులులోకం
బుల ననేకంబులు భూసురులారా! వినుండు. ౧౧

శా. నందిగ్రామమునందు నందియనగా నామంబు జెల్వొందుచున్
సౌందర్యాన్విత వారకాంత సెలగున్ సౌదామినీవల్లి మో
కందుంబూనని చంద్రబింబకళయో, కస్తూరికావేణియో!
కందర్పైకనిధానమోయిదియనంగాముస్న భూమండలిన్. ౧౨

సీ. పూర్ణేందుసదృశమై పొలుపొందుగొడుగును స్వర్ణదీప్తంబగు వాహనంబు
చారుదండోజ్జ్వల చటుల చామరములు భర్మమయంబుగా పాదు కలును
చిత్రప్రియంబులౌ చిత్రాంబరంబులు చంద్రప్రభలమించుశయ్యలెలమి
మహిషీశతంబును మఱిధేనుశతమును దాసదాసీ జనోత్తరముగలిగి.

గీ. గంధకుంకుమకస్తూరికాది లేపనంబు లెడబాయ కెప్పుడంగంబునందు
ననుపమామూల్య రత్నభూషాళిదాల్చి యన్నృపకేతుణ చెలగునత్యాగ్యుతముగ.

వ. ఆ చెలువమఱియు నిత్యంబు సత్యధర్మపరాయణయు, శివపూజారతయు, శివ
పూజాసక్తయు, శివకథాసక్తయు, శివనామజపోత్సుకయు, నైశివభక్తులగు
భూసురులంగని ప్రణమిల్లుచు, రుద్రాక్షాలంకృతంబులగు మర్కటకుక్కు
టంబుల రెంటిని నికటంబున హస్తతాళ గీతంబుల నటింపం జేయుచు, న
వ్వుచు, వినోదంబుగా సఖీజన పరివేష్టితయై యుండు. ౧౪

క॥ ఆలీలావతిచే శిశుసు బాలుఁడు నటియించ నట్లునలిముఖపులకె ళ
కేళీ నటనన్ రుద్రాక్షా లీకృత హార కుండ లాంగద మగుచున్. ౧౫
క॥ కపికోడ నరుణ నూడము నిపుణతమీా రంగనలిపె నృత్తమురుద్రా
క్ష పరిష్కృత చూడంబై యపు డాశ్చర్యంబుఁ బొందె రఖిలజనంబుల్.
వ॥ అంతఁ గాలంబరుదెంచిన సమ్మర్కట కుక్కుటంబులు గతప్రాణంబులై మర్క
టుండు కాశ్మీర దేశాధీశుండగు భద్రసేనుండను మహీపతికి ధర్ముండగు త
నయుండై జనియించె కుక్కుటంబతని యమాత్యునకుఁ దారకుండను గు
మారుండై పుట్టె. ౧౭
గీ॥ అక్కుమారు లిరువురతి సుందరాంగులై పరమ మైత్రి దనరఁ బ్రత్యహంబు
గూడివిద్య నేర్చికొనుచు నన్యోన్యంబు బాల్యలీల లొప్పఁ బరగిరెలమి. ౧౮
వ॥ ఇట్లిరువురు ప్రవర్ధమానులై పూర్వాభ్యాసంబున రుద్రాక్షంబు లందు శ్ర
ద్ధాభక్తి సమన్వితులై కాంచన రత్న మయంబు లగు హార కేయూరకుండ
లాద్యాభరణంబులు విడిచి రుద్రాక్షమాలి కాధరులును, రుద్రాక్ష వలకంక
ణులును రుద్రాక్ష కంఠాభరణులును, రుద్రాక్షకుండలులును నై మహాకుల
సంభవులగుచు సకలాభీష్టంబులనుభవించి దేహాంతంబునఁ బరమశోభనం
బునగు శాంభవ పదంబుఁ బొందిరని చెప్పి సూతుండు శౌనకాదులకు మఱి
యునిట్లనియె. ౧౯
మ॥ పరగన్ మున్ను సమస్త భాగ్యవిభవభ్రాజిష్ణుఁడై కాశ్మీ పు
ష్కర దేశేంద్రుఁడు సౌమ్యదత్తుఁడన ప్రఖ్యాతుండు భూపాలుఁడా
ధరణీనాథుఁడు సత్క్రియా నిరతుఁడై దర్పించి వారాంగనా
సురతాసక్తి నిరంతరంబు విహరించు న్నాతఁడై యెంతయున్. ౨౦
క॥ వసుమతియన తద్భార్యయు వసుమతిఁ దేజోరూపవతి వరరూపమునన్
గుసుమ శరు శాశిమించుచు ససద్వృత్త గుణములఁ జెలంగు నారామనగా. ౨౧
వ॥ ఆపురంధ్రీమణి తనవిభునకు వేశ్యాభిగమనంబు నుడనయందును పేక్షయుగని
దుఃఖాక్రాంతయగుచుఁ జింతప్రోడఁ బురోహితుని భార్యయగు సత్యవ్రతాఖ్యాం
జేరినిజదుఃఖ కారణంబగు రాజుదుశ్చేష్టితంబు దెలిపి ౨౨
సీ॥ కామాంధ కారంబు గప్పినజనునకు సన్మార్గ వర్తన క్షమతగలదె
పటుభుజంగప్రౌఢి బాటించువానికి పరగనభ్యోక భయముగలదె
మహిని వేశ్యాధర మధురసాస్వాదికి మానలంఘునచింత మదినిగలదె
స్వైరిణీసౌందర్యవాహినీపాలికి బిగులసంగావ్తికి వగపుగలదె

గీ. చెప్ప నిది యేమి కులజను, శీలవతిని, నన్ను గైకొనక గణికా జనంబుతోడ
నెపుడు క్రీడించు నిత్పతి, కింపెసంగ, నింకనాయందు నభిరతి, యెట్లు గలుగు.
వ. అనిన నవ్వసుమతికి, సత్యవ్రత యిట్లనియె. ౨౪
మ. అతి శుభాన్విన్వయ చంద్రికాది నముఖి, బత్యాంత మానోన్నతి
క్షితిభృద్వ్యాజ్రిము, శీలకోమలలతా, శ్రేణీ లవిత్రంబు, సం
తత సత్కీర్తి ఘనానిలంబు, ధర నెన్న, న్వారకాంతావళీ
రత మార్యాధిపుతంబు గాదు, విలస, ద్రాకేందు బింబాననా!. ౨౫
గీ. చెప్పెద, నుపాయ మొక్కటి, చేయుమిపుడు, సార సేకుణరుద్రాక్ష, ధారణంబు
సర్వ వశ్య కరంబగు, సర్వపాప, పరిహారంబగు జనులకు, ధరణిలోన. ౨౬
క. పరువిడు భూతప్రేతో, త్కరము, పిశాచముల బాధ, దలగును వ్యాధుల్
కర మణుగు, విషము లంటవు, సరు నకు, రుద్రాక్ష, ధారణంబున సుదతీ!.
చ. అని యీరీతి, పురోహితాంగనదయా, ర్ద్రాలోకనం బొప్పంబా
వన రుద్రాక్ష మహాత్మ్యముం దెలిపి, దివ్యంబైన రుద్రాక్షమొం
డు నొసంగన్ ధరణీంద్ర పత్ని యతి సంతోషంబుతో దానిగై
కొని దాల్చె న్నిజ కంఠ భాగమునం జే, కూరె, న్మనో భీష్టముల్. ౨౮
క. ఆరాత్రిని, ధాత్రీపతి, యారమణీ గృహము సేరి, యత్యాసక్తిన్
భూరి, మనోభవ కేళీ, పారీణుండయ్యె బ్రేమ, పరిమిడం బెసగన్. ౨౯
వ. ఇవ్విధంబున మనోరథంబుల లర, నహోరాత్రంబు, భూపా లుండు, నాలికశ
రకేళి లోలుండగుచు, భార్యతోడ గ్రీడించుచుండె, నాసమయంబున. ౩౦
గీ. రాజ్యమునందున కడువిచా, రకుండు లేమి, యునని పతి సైన్య మును యదుధా,
యోధులు గాంచి

జనియె పర నరేంద్రుండొకండు, సైన్యసహితుండ, డగుచు నరుదెంచి తత్పుర,
మావహించె. ౩౧

క. అవనీ వల్లభుం డదివిని, యవశిష్ట బలంబు తోడ, నాశాత్రవుమీ
ద వెడలె గ్రుతకోలాహల, రవుండై తత్సేన సంగ, రంబున నపుడున్. ౩౨
వ. పరిపంథి బలంబుల ముందాల నిలువక, పలాయితం బగుటయు, భూవరుండో
క్కరుండ నిలచి, క్రమ్మఱ నిజపురంబునకుం జని, పత్నికి నదిసకలం బెఱింగించి,
రాజ్యభరణా బంధాస్థ విడిచి, దుఃఖితాంతరంగుండై యుండెనప్పుడు. ౩౩

మ. జననాథేంద్ర సభూటి, సద్గుణగణా, చంద్రప్రభా సందోహాపే
టి, నిజేశర్ణ విపదబ్ధి మగ్నగనథా, టీపాటి తారాలికో
టి నిరాఘాట జయోద్భట స్థితిసనా, టిస్మరగా గాంతువా
జిని రుద్రాక్షము మేనదాల్చి చనుమా, చిత్తేశ! శ్రీస్వాంబునన్. ౩౪

వ. ఈయర్థంబునను, నందియాంబు పలుకు. పురాణజ్ఞుండైన పురోహితు నను
గు మనిన, భార్య వచనంబులు విని. ౩౫

సీ. అధిగతపురాణ సంబోధు, ననునిరోధు, నాపురోధుని రావించి, లోకనిచేన
శ్రవణపర్వంబుగాఁగను, భువనపూజ్య, మైనరుద్రాక్షమాహాత్మ్య, మాలకించి.

క. క్షితి పతి, యతు లిత భక్తిని, నతిశయముగ, వేడికొనియె, నల రుద్రాక్ష
ప్రతతినపుడు సత్యవ్రత, పతి, యనుమతిఁ దెచ్చియిచ్చెఁ,బరమప్రీతిన్. ౩౬

క. రుద్రాక్ష సహస్రం బిది, భద్రంబున మేనఁదాల్చి, పార్థివుఁడు విభా
స్వద్రవి తేజం బలరస, నిద్రంగంబునకుఁ జనియె, మేటి కడిమిచే. ౩౭

వ. ఇట్లనని. ౩౮

క. భూరితర సైన్య మగుగుట, కారణమున నపుడు తనను, కాంతా మణియున్
సారథియై తనతోడను ధీరతరా, నాజి, సారసే రాజసుండై. ౪౦

శా. ఆరాజేంద్రుఁడు, సర్వదిక్తటులున్న, లోల్యల్ గాఁగ ఘూర్ణిల్లనం
భోరాశుల్, గిరులుం జలింప, ధరము, స్ఫూర్జించెఁ జేల్లాస్చ చన్
బోర న్వైరులఁ జెక్కడించి, విజయంబు న్గాంచి యాభ్యున్నతి
జేరె న్గ్రమ్మఱఁబట్టణంబు సతితో, శ్రీస్వాంబు మోదంబునన్. ౪౧

చ. స్వవశము గా నొనర్చికొని, సర్వమహీ వలయంబు నిట్లురు
త్సవ మలరంగ సల్పునతి, చారుగుణాన్విత యైనభార్యసం
స్తవ మొనరించి యొంతయును, నాతసమొప్ప స్వరాష్ట్రవాసులౌ
వివిధ జనంబులం బిలిచి, విశ్రుతలీల వచించె వారికిన్. ౪౨

క. రుద్రాక్ష ధారులగుచును, రుద్రుని భజియింపు డిపుడు, రూఢిగ మీరల్
భద్రముగ ననుడు నడిపిరి, తద్రాజానుమతి నవ్విధంబున జనముల్. ౪౩

క. సకలజ్ఞుఁడు ధరణీపా, లకవర్యుం డంత సర్వ, లక్షణయుతుల
న్సుకుమారులగు కుమారుల న్వకుటుంబిని యందుగనియె, సంతసమలరన్.

వ. అందొకండ ధికరథుండనఁ జేరఁబరఁగె, వేఱొకండ విరతాఖ్యుండయ్యె. మఱి

యు, సర్వ లక్షణ సంపన్న లయిన కన్నియల నిరువురం గనియె. అందుఁ బ్ర
థమపుత్త్రి సకల కళాఢ్యయయ్యె. రెండవ యది చిత్రాంగనయను సౌజ్ఞఁ జె
లంగె నెంతయు. ౬౫

క. ఇరువురు కన్నియలకును, నరపతి, రుద్రాక్షబంధనము గావించె
న్బరమ ప్రేమ, మహేశ్వర, చరణాంబుజ భక్తిఁ గరము, సంపత్కరముగ.

మహాస్రగ్ధర.
అమితౌదార్యప్రతాపా, యుత ధృతిసహితుం, డుష్మహా కాంతుఁ డొంటన్
రమణీయాంగస్ఫురన్న, వ్యకళలను జెలువా, రన్నవాహాంబుఁ జేసెన్
ప్రమదాపిం బిలిచి యక్కా, రశివిభుఁ డగుచున్, బ్రహ్మ నాథాఖ్య పుత్రున్
కమలాక్షు న్వైశ్యుఁ, కఠిన పటుభుజా, కాంత శౌర్యాతి దక్షున్. ౬౭

క. అదిని కేళీ సదనా, బాదంపతు లొంది రప్డు, డక్కమలాక్షుం
డాదయితా మణి కనుగొని, మోదం బెసగంగ కామ, మోహితుఁడగుచున్.

స్రగ్విణి.
రామకు న్విస్ఫురద్రత్నభూషావళుల్, ప్రేమతో నిచ్చి లాలింపుచున్ సొంపుగా
దామె యిన్నాళ్ళ చున్, ద్వర్ణ భూషణ, స్తోమము న్నిచ్చియు, చొచ్చెవధూ పేటికన్.

క. కామాతురుఁడై రతికిం, గామిని పిలువంగ విభుని, గనుగొని విలస
త్తామర సేక్షణ యనియె, న్గామించ దలంచె దీప్త కామ నిభాంగా. ౭౦

క. పవిత్రము రుద్రాక్షా, భరణము నీమేన గానఁ, బడ దేరీతిన్
సురతము నీతోఁ జేసెద? నరవర! నీసంగమంబు, నర్హము నాకున్. ౭౧

వ. అనిన, భార్య వచనంబులు విని, కమలాక్షుం డిట్లనియె. ౭౨

శా. నానా రత్న విభూషణా వళులు మే, నా దాల్తు రుద్రాక్షముల్
నేనుం దాల్పక యుండిన, న్గొడవయే, నీరేజ పత్త్రాక్షి! ర
త్నాళికంబున కంటె నీని మహిమం, బత్యంతము శ్రేష్ఠమే?
యీనిక్కట్లు వచింప పండితవరుం, డెవ్వాడగాక్షో చెల్వమా. ౭౩

వ. అనినఁ బతికిం బ్రాణాంతి యిట్లనియె. ౭౪

క. మును సల్పు మహాపాతక, మును రుద్రాక్షంబు మేన, మోహాన్వితుఁడై
జనుఁ డెవ్వఁడు ధరియించెడు, చన దాతని సంగమంబు సహవాసంబున్. ౭౫

వ. ఈయర్థము నుమీఁ బురాణంబులు ప్రమాణంబులు. నీవు పరీక్షింపఁ దలంచి

తి వేసి, నీతిజ్ఞుండైన సర్వశాస్త్రకోవిదు నాముంగల రావించి, యుష్మన్మా
నంబడంతి వచనంబు లాలకించి మగుడి, మహీపవరుండిట్లనియె. ౫౮

క. సమ్మతముగ నాకీయ, ర్ధమ్ము బుధుండు సెప్పెనేని, తద్దయు నీకుం
గొమ్మా! భార్య నగుదునే, గమ్మా పురుషుండవు నాకు, ఘన మతి నీవుం.

వ. అని యివ్విధంబున భార్య తోడం బలికిన విభుని పలుకులు విని యప్పుణంతి
యాయర్థంబున కీయకొనియె. అంత నారాత్రి చనుటయు, దంపతు లయ్యి
రువురు లేచి కల్యాణ మంటపంబున నుండి, రాసమయంబున. ౫౯

ఉ. అందము మీఱి దివ్యమణి, హాటక భూషణ భూషితాంగులై
పొందుగ భద్రపీఠములం, బూసిన దంపతులంగనుంగొన
నందలి తాంతరంగులయి, గ్రక్కున వచ్చిరి రాజ వర్యులుం
గొందఱు భూసురోత్తములు, గొందఱు సర్వ పురాణ వేత్తలున్. ౫౯

మ. తరుణీ రత్నము భర్తం జూచి, యనియెం, దత్త్వజ్ఞులైనట్టియీ
ధరణీ నిర్జరులందు, నీకభి మతుం ద్ధాత్రీసుతు న్వేదశా
స్త్రరతుం బేర్కొని చక్కగా నడుగుడు, ద్రాక్షుంబు మాహాత్మ్యముం
బరగ న్వారు వచించునట్లు నకుమీ, ప్రాణేశ! నీవిప్పుడున్. ౬౦

వ. అనిన నింతి వచనంబులు విని చిరునగవు చెలంగ, భూవరుం డిట్లనియె. ౬౧

శా. ఈకళ్యాణ మనోజ్ఞ మంటపములో, నీచిత్ర కుడ్యంబునన్
జోకన్ శ్రీహరి చిత్రరూపమునం బొల్పొంగాదె చెన్నొందల
క్ష్మీకాంతుం డహిరాజశాయి యితండున్ శ్రీఘ్రంబ యీయర్థమ
స్తోక ప్రౌఢిమం జెప్పె నేనియపుడెం, తున్నేను సత్యంబుగన్. ౬౨

వ. అనిన నాపతి వాక్యంబు లాలకించి, యప్పురంధ్రి యట్లనయగుం గాక యని
లేచి బద్ధాంజలి యై చిత్ర రూపంబున, భ్రాజిష్ణుండగువిష్ణు ప్రనకిట్లనియె. ౬౩

శా. ఈరుద్రాక్ష మహత్త్వ మిజ్జగతిలో, నింపొంద సర్వాఘసం
హారం బేని, సమస్త పావనము, రుద్రాక్షంబు మైదాల్చిన
ధీరుల్ సేసిన పాపము స్సుకృతమై, దీపించెనే, నిప్పుడున్
సార ప్రౌఢి వచింపు లేచి ఫణిరా, ట్శయ్యా! రమావల్లభా. ౬౪

క. ముమ్మాటికి సకలాగమ, సమ్మతముగ పల్కు మఖిల, సభిక మనోహా
ర్దమ్ముగ నని యాసతివిన, యమ్ముగ వచియించు మాత్ర, నద్భుతమవనన్.

ఆ. చిత్రరూపిణియైన, శ్రీహరి శేషత, ల్పమున నుండి లేచి, పంకజాక్షి
నీవు పల్కినదియె, నిక్కమీ యర్థంబు సకల వేదశాస్త్ర, సమ్మతంబు. ౬౬

వ. ఈరుద్రాక్ష మాహాత్మ్యంబు రుద్రుండొక్కరుండే యెఱుంగు. ౬౭

క. పావన మగు రుద్రాక్షం, బేవాఁడెజుఁ డైనఁ దాల్చె, నేని తనువునన్
భావన యొంబున నాతఁడు, సేవార్హుఁడు ధన్యుఁడతఁడె, సిద్ధసుగసతీ. ౬౮

వ. బహూక్తులేమి? రుద్రాక్షం బవశ్యము సకలజనులకు ధార్యంబై యనరు. దాన సర్వ పాపక్షయంబును, సమస్త సంపత్ప్రాప్తియు నగుమోక్షంబు కరతలామలకంబై యుండు. ఇదిధ్రువంబనిపలికి, వాసుదేవుండు, క్రమ్మఱఁజిత్రరూపంబు గైకొని తొంటి విధంబున శయనించె. ఆయద్భుతంబుగని యందలి జనంబులాశ్చర్యంబు బొందిరి. ఆకమలాక్షుండును విలక్షుండై, భార్య వచనంబులు విశ్వసించి, దాన సినయుది మనంబునఁ దలంచుకొని, విచారగ్రస్తుండయ్యె నంతయు. ౬౯

గీ. భార్య పరిజనం బప్పుడు, పతినిఁ జేరి, భూప! యికవేగ విమ్రుసీ; పురుషచిహ్న
మంగనవుగమ్ము వస్త్రభూ, షాదులవియు, గొనుము నీచేయు ప్రతినకుఁ గొం
కుగలదె. ౭౦

వ. అని యిట్లు పరిహాసంబు లాడు భార్యాపరి జనంబుల వచనంబులు విని కమలాక్షుండు వ్రీడానమ్రవదనుండై వారికిట్లనియె. ౭౧

క. పురుషాకృతి నకొక్కమరి, పరగ స్థిరయించె నేని, భామిని నగుదున్
ధరనేను నసుడు నడివిని, తరుణీ మరి పురుషుఁడయ్యెఁ, దక్షణమందున్. ౭౨

వ. కమలాక్షుండు శివాజ్ఞ నపుడు స్త్రీరూపంబుఁ బొంది తదాది కమలాక్షియని ప్రఖ్యాతివడసె. సర్వకళయును సర్వకళుండను పున్నామంబుగాంచెనంతయు.

క. కమలాక్షి పతిని గనుగొని, ప్రముదంబునఁ బ్రణతి జేసి, పాదంబులకున్
రమణీయ భక్తి నిట్లనె, సుమహిత గుణ ప్రాణనాథ! సురచిర కరుణా. ౭౪

వ. సర్వానుభావణ దక్షంబగు రుద్రాక్షంబు నాకుఁబ్రసాదింపు మనుడు, నతండు సతిం జూచి సర్వ వేదాంత సంసిద్ధంబు. సాక్షాదీశ్వరాత్మకంబు. దీనిమాహాత్మ్యం బెవ్వనికిఁ దెలియ నశక్యంబని పావన తరంబగు రుద్రాక్షం బొసంగిన కమలాక్షి భక్తిం గొని స్వాంగంబున ధరియించె. అంతదంపతులిద్దరు పురుష కల భోగంబు లనుభవించి రంత. ౭౫

సీ. రాజవర్యుండు కే, రళ దేశనాథుండు, బ్రహ్మ నాథాఖ్యుండు, భటులతోడ
చనుదెంచి గుణవంతు, సౌమ్యవంతుని గాంచి, యవనిశ వాజ్ఞయు,త్యాదృతంబు
నాకు బుత్రుండైన, యీకమలాక్షుండు, కామినియై యిపుడు, గానఁబడియె
సర్వేశ నీసుత, సర్వకళాభిఖ్య, పురుషుండై మాపట్టు పొలుపుమీర
గీ. నీ చర్య లాశ్చర్యము, వినుతి సేయ, వినుమహీపాల నాకును, విబుధుఁడనఁగ
వేరొక కొమారుఁడు లేరు, వేడ్క నొక్కతె, తనయ చిత్రాంగనాభిఖ్య తనరు నాకు.

వ. సర్వలక్షణ సంపన్ను లయిన యీయిరువురకు, విధిపూర్వకంబుగా నుద్వాహంబైన శోభితంబగు నని, సౌమ్యవంతుడు నట్లనంగీకరించి, విబుధాఖ్యునకుం జిత్రాంగన నొసంగె. విబుధుండును రుద్రాక్ష కృత భూషణుండగుచు నక్కన్నికను వివాహంబై కల్యాణవేషంబుతోడ స్వదేశంబునకుం దోడ్కొనిచని భార్యతోడ నభీష్ట భోగంబు లనుభవించె. సౌమ్యవంతుండు బ్రహ్మనాథుండు నిరువురు ధృతరుద్రాక్ష భూషణులై పురాణ ప్రసిద్ధంబగు రుద్రాక్ష మాహాత్మ్యంబుగొని యుండుము నైహికభోగంబుల నుభవించి, దేహాంతంబునం బుత్రమిత్ర కళత్రాదులతోడ ననుపమంబైన కైలాసంబు బొందిరెంతయు.

* సుప్రతీపుని కథ. *

సీ. మఱియు రుద్రాక్ష మహిమంబు, మానులార, వినుడివర్ణింతు వీనుల, విందుగాఁగ
సింధు దేశంబునందున, సిరులఁ జెలఁగు, సురుచిరంబైన భూచక్ర, పురవరంబు.

వ. అందొక్క విప్రవర్యుండు సుప్రతీపుండను పేరఁ జెలంగుచు, రుద్రాక్షమాలికాభరణుండును రుద్ర విన్యస్త విమలాంతఃకరణుండునై యుండు. తదీయ కళత్రపుత్ర పౌత్రులట్లన రుద్రాక్షభూషిత గాత్రులగుచు రుద్రపూజా పరాయణులై యుండిరెంతయు. ౭౯

ఆ. సుప్రతీపుఁ డవని, సుజనుఁడా రుద్రాక్ష, ధారణులకుఁ దక్క, దానొసంగ
నన్యమితరులైన, యట్టి పాపాత్ముల, కనుచుఁ జేసె నియమ, మనుదినంబు. ౮౦

క. విని యావిప్రుని నియమం, బనుపమ యోగ ప్రవీణుఁ, డఖిలాగమ శా
స్త్రనిరూఢుఁడు గంగాఖ్యుఁడు, చనుదెంచె యతీంద్రుఁ డొకఁడు, సయ్యాననట
కుఁడై. ౮౧

వ. అప్పుడప్పురమున నుండు, సర్వజనంబు లాతని సంభావించి సకలోపచారంబుల బహుమతి గావించి రెంతయు. ౮౨

క. అతిపావన మగురుద్రా,క్ష. తతిని మెడ బాల్యమునను, నీశంకర యుక్తికిన్
వ్రతశాలి సుప్రతీపుఁడు, సరిసేయుఁడు భిక్షుఁడడరి నయముగ, నెపుడున్. ౮౩

వ. అంత గొన్ని దినంబులరిగిన, నయ్యతి యగ్రహ ప్రక్రోధంబున భిక్షా వ్యాజంబున నరుదెంచి, సుప్రతీపుని గృహద్వారంబు సేరిన నయ్యతివరునిబహుమానింపక తద్గృహ వాసు లందఱెఱిఁగి యెఱుంగని విధంబున నున్నకుండి యంత సుప్రతీపుని గృహంబు వెలువడి పలుకుల నమ్మౌనిగని నిట్లనియె. ౮౪

క. ఈవేళ వచ్చితిచ్చో, గావల జను భిక్షుఁడయిక, సస్తగ్రహాము
దోషిత్వ! యితర గృహములఁ, గావలసిన యట్లభిక్ష, గైకొని పోవున్నా. ౮౫

గీ. ఇలను మేము రుద్రాక్షధా, రులమె గాక, యితరులకుభిక్షనొసంగము, పేరుపడవ
నఖిలగురితానపహారముచు, ద్రాక్షమునుగ, ముదముదాల్పనికతననెని, కన్నవిడుమా.

వ. అసిన సుప్రతీపుని వచనంబులు విని యమ్మౌనిగ్రహము, రోషంబునఁ బొరపు భీషణంబు లాడిన. ౮౭

గీ. అతని నిష్ఠురోక్తు, లాలించి యాసుప్రతీపు తనయు లధిక, కోపమునను
నాటకతని దూర, మట్టుగ్రోసి తితడీయ దండమునను జేర, కూడనతని. ౮౮

వ. అంతఁ దపసి, బహు క్రోధంబునఁ జని, తత్పురాధిపతిని, సాలంకాఖ్య నృపాలునిఁగని, తద్వృత్తాంతంబు సర్వంబు నెఱింగించిన, నాయుర్వీశ్వరుండా నుపూర్వకంబుగా నడివిని, భటులం బనిచి సుప్రతీపుని రావించి యిట్లనియె. ౮౯

క. నీయింటికి భిక్షార్థం బీయతి సనుదేర, భిక్షనిడక చనుమనన్
న్యాయంబం బగునే యీతని, కీనరాన్నములాడ దగునె, నిష్ఠుర భాషల్. ౯౦

వ. అనిన రాజు వచనంబులు విని సుప్రతీపుం డిట్లనియె. ౯౧

క. ధరనీతఁడు యతివరుఁడే, కరణిన్ రుద్రాక్షధారి, గాకుండుటచేఁ
బరగ సకలాశ్రమములకు, నరవర రుద్రాక్ష ధార, ణంబర్హ మగున్. ౯౨

గీ. ముక్తి రుద్రాక్ష ధారణ, మునను గాక, కలుగ నేరదు కేవల, జ్ఞానమునన
టంచుచతురాగమములువ, చించుసువ్వె, యాదరంబున వింటివే, మేదినీంద్ర.

వ. అదియునుం గాక. ౯౩

క. పూనితి నేనొక నియమము, భూనాయక! ధరణి దేవ, మునరుద్రాక్షం
బేనరుఁడు దాల్చు నాతని, కేనన్నంబిడుమ నొసఁగ, నితరుల కనుచున్. ౯౪

గీ. పుణ్యశీలుండు రుద్రాక్ష, భూషితుండు, వందనీయుండు నాకుభూ, వర్యయెపుడు
శంభు నట్లన పూజింతు, జగతి నతని, నితరదంభులఁ బూజింప, నేను నిజము.

వ. ఆశ్రమంబుల చేతవరిష్ఠుండైన, రుద్రాక్ష ధారణంబు లేని కతన, మహాపా
పియగుటంజేసి నాకితండు పూజ్యుండు గాడనియుపప్రశ్నించు, రాజసముఖంబు
నం బలికిన,విని, అయ్యతివరుండు కోపంబున, నిట్లనియె. ౯౭
శా. ఈరుద్రాక్షముచేత నాకుం గలదే, యేమైనసాధ్యం బిలన్
ధీరత్వంబున నీవుదాల్చితి వహో, నీకేది సిద్ధించెనో
భూరిప్రౌఢిమఁ జూడునాక మునకుం, బ్రోద్య ద్గతింబోయి
దివ్యారామంబునం దెత్తుఁగల్ప కుసుమం, బత్యంత యోగంబునన్. ౯౮
గీ. ధరణి నీకును రుద్రాక్ష, ధారణమున, శక్తి గలదేని చనివేగ, స్వర్గ మునకుఁ
గల్పసూనంబు గొనితెమ్ము, గరిమమెఱయ, నట్లదెచ్చిననీవాక్య, మదినిజంబు.
వ. అని యిట్లు పలికిన, నయ్యతీంద్రు పలుకులువిని, మహీసురుం డిట్లనియె. ౯౯
శా. యోగాభ్యాస నిరూఢిఁగే వలమనీ, పుష్పించుచు న్స్వర్గము
ప్రాగల్భ్యంబునఁ జేరి, కల్పతరుపు, ష్పం బిప్డుమం దెచ్చెదో
నా గేహంబునఁ బిల్లికూన మఱిమే, నందాల్చి రుద్రాక్షము
న్వేగంబున్ దివికేగి కల్పతరుప్రం, దెచ్చెన్మరుత్పూజ్యమై. ౧౦౦
వ. సత్యంబిది రుద్రాక్ష ధారణ మహిమంబీ వేమెరుంగుము వసిన, సుప్ర తీపుని
వచనంబులు వినియతీంద్రుండు కోప విహ్వలుండై, విప్రా! నీవాక్యంబట్లు య
థార్థంబయ్యె నేని, తదాదినీవు వందనీయుండ వగుదు, వింకను సందియంబు
లేదు. రుద్రాక్ష ధారణంబు సకలకర్మంబుల యందు శ్రేష్ఠంబని, యప్పుడు
దలంతునని పలికి. ౧౦౧
గీ. యోగమార్గంబు తోడన, యోగివర్యుఁ డఖిల జనములు చూడంగ,ఁ బ్రాణ
ములను
బట్టి విధ్యుక్త మొప్పన, భమున కేగిరె, నాకమునను్న కల్పసూనంబుగొనుచు.
వ. మగుడి, శీఘ్రంబున ధరాతలంబునకుడిగి, సభామధ్యంబున నారాజ హస్తంబు
నం బ్రశస్తంబగు కల్పసూనం బిడియె. అయ్యద్భుతంబు గని, సకలజనులత్యం
తాశ్చర్యంబు బొందిరి. రాజు సకలసభా జనులు నానదించి రెంతయు. ౧౦౩
క. ఈగతి సురతరు సూనము, యోగీంద్రుఁడు తేగఁజూచి, యుర్వీసురుఁడున్
వేగమున సుతునిబనిచెని, జాగారమునకు బిడాల, ముటుగొని తేరన్. ౧౦౪
వ. అంత నక్కుమారుండు శీఘ్రంబున నిజగృహంబున కరిఁగి, రుద్రాక్ష భూషణ

సమేతంబగు బిడాల పోతంబును సభాంతర మధ్యంబునకుం దెచ్చిన,మహాప్ర
భావుండగు సుప్రతీపుండును, దానిం గైకొని. ౧౦౫

ఉ. శిక్షిత వైరి జాల ! నృప, శేఖర ! యద్భుతమున్ జెలంగ ను
ద్రాక్షము, మేన దాల్చి కడు, తన్మహిమంబున, నిద్బిడాల మ
ధ్యక్షతఁ బొందు, యద్దివికిఁ దద్దయుఁ గల్గిరు,హంబు దెచ్చుని
వీక్షణ ముందుఁ జూడు మని,యెన్నుచు వైచెను, వ్యోమమంటగన్. ౧౦౬

వ. అప్పు డద్దివంబున నుండి,పరమ శోభనంబగు దివ్యవిమానం బరుదేర, సకల
జనంబులు చూచుచుండ, మ్రోల, నవ్విమానం బధిరోహించి, యమ్మార్జా
లంబు, స్వర్గలోకంబున కరిగె శీఘ్రంబున. ౧౦౭

మ. అది యేతేర నెఱింగి, యాక్షణము స్వర్గాధ్యక్షుండు దేవేంద్రుండు
న్నన దంతావళ రాజమెక్కి నిజసే, నాయుక్తుండై భక్తితో
నెదు రేతెంచి, గజంబు డిగ్గివినయం బింపొందఁ దత్సన్నిధి
న్గదియ న్వచ్చి విమాన సంస్థమగుచు, న్గన్పట్టు మార్జాలమున్. ౧౦౮

క. ఉనిచి,గజస్కంధముపై,మనమున నెఱుఁగుచుండదాఁగ, మనమును బ్రియమున్
దనరంగ శిరంబుమూర్కొని, కనుగవ ముద్దిడి, స్వకీయమున భూషణ ముల్.

క. దానికి నలంకరింపుము, నానా పూజలు, ఘటించి నగరిపుఁ డపుడా
తేనియు, సంతసమున, సంతాన ద్రుమజమును బిలిచి, తానిట్లనియెన్. ౧౧౦

క. ఈవు సని,సుప్రతీపుని, భావము, రంజిల్ల యతని, పజ్జనిలువ్రమా
నీవెంట దేవసింహుం, డీవిబుధుండు వచ్చువరుగు, మీక్షణ మందున్. ౧౧౧

క. అని పలికి,దివిజ భూజము,ననిచి బిడాలమును మగుడి, యట్ల విమానం
బునను నిచి,పూర్వమట్లన, వినుతింగావించి,యనిచె విబుధేంద్రుండొగిన్. ౧౧౨

గీ. అట్లు దేవేంద్రుఁ డనిపిన, యబ్బిడాల,ముభ్ర యాన విమానంబు, నధివసించి
యలసభాస్థలి కరుదెంచె నాకుజంబు, కల్పభూరుహ దేవకుం, కరుణతోడ. ౧౧౩

వ. అట్లరుదెంచి, మార్జాలము, విప్ర కుల ప్రదీపుండగు సుప్రతీపునకుఁ బ్రదక్షి
ణాత్రయపూర్వకంబుగాఁ బ్రణమిల్లి, యనయంబు, వినయంబున, సభామధ్యం
బున, నతని దండ నిలిచె నప్పుడు. ౧౧౪

చ. అమరుండు దేవసింహుండు మహావినయంబున మ్రొక్కి భూసురో
త్తముండగు సుప్రతీపునకుఁ, దద్దయు లేచి వచించె,విన్నవిం

పుసునిచెమె వాసవుగాడు, బుధపుంగవ! నీకు, భవత్కృపా కటా
క్షముచన [illegible] తేయుఁగా. ౧౧౫

వ. అనియిట్లు సంక్రందన [illegible] ధర [illegible] డైన, వసుంధరా బృందా
రకున, కెఱింగించి, యతని చేతఁ బూజితుండై, తదనుమతిదే వసింహుండు, క్ర
మ్మర స్వర్గంబున కరిగె. ౧౧౬

క. సుర భూజ మపుడు ధాత్రీ, సురవరుఁ బ్రబణ మిల్లి, నిలిచె, సొంపుగఁ జెంతన్
వరసునుదామ, ఘుమఘుమ, పరిమళరుచుర, లమ్మహాస, భాస్థలిఁ గ్రొమ్మన్.

చ. అది యఖిలంబు గాంచి, యపు, డమ్మహి వల్లభుఁ డాత్మ విస్మయం
బొదవగ లేచి, భూసుర కులోత్తము పాదము లుత్తమాంగముల్
గదియఁగఁ జేర్చి పిల్లి నట, గన్గొని గౌరవ మొప్ప దువ్విజా
త్రిదివము నీవు చేరితివె? దేవవిభుం గనుగొంటివే? దివిన్. ౧౧౮

క. నీతోనతఁ డేమనియెను? చేతో మోదమున నేడి, చేసెను నీకున్?
నాతోడ విన్నకుండకు, నాతోడం జెప్ప మిపుడు, నాకు హితముగాన్. ౧౧౯

మ. అను డభ్భూపతి వాక్యము ల్విని శివ, ధ్యానైక నిష్ఠుండు, స
జ్జన చూడామణి, సుప్రతీపుఁ డనెమా, జ్ఞాలంబు వీక్షించి, చ
య్యన స్వర్గంబున కేగితే? యచట జంభారాతి గన్గొంటె? పూ
జను గావించెనె? నీకు నాతఁడుసను, స్తంబీవు వాక్రువ్వుమా. ౧౨౦

వ. నీకు, వచింప సామర్థ్యంబు గలిగెడుననిపల్కిన, నవ్విప్రవర్యుం గని, యమ్మా
ర్జాలం బార్జవము మీర, నిట్లనియె. ౧౨౧

క. సుందరమైన విమానం, బందున వసియించి, దివికి నరిగితి, నాసం
క్రందన నుఁడు నన్నె దురొన్గొని, కందలి తానాగఁ డగుచు, గౌరవ మొప్పన్.

వ. నన్ను గనుంగొని గజంబు డిగి, కరంబుల నన్నాలింగనం బొనర్చి శిరంబు మూ
ర్కొని, నయనంబులు ముద్దిడి, పరమానందంబు న, సింధుర స్కంధంబున
నునిచి, నిజ భూష ణంబులు దొడివి, మదాగ మనం బెఱింగి, కల్ప తరువున్నిర్జ
రునొకనినా వెంబడిగూర్చి, సకలోపచారంబు లొప్పబుద్ధి కౌశల్య సాంద్రుం
డగు సురేంద్రుండు, నన్నిటకుం గ్రమ్మఱఁ బనిచె. ౧౨౩

మ. అపు డచ్చో, శచి చూచి పిల్లి యిది పూజార్హంబె? చిత్తేశ్వరా!
చెపుమా మెచ్చుటి నుండి వచ్చె నిదిబల్, శ్రేష్ఠంబుగా దీనికి

ట్లుపచారంబు లొనర్పనేల ? యనిన బ్రోత్సాహంతుఁ గ్రాల్గొంటివో,
గృహం బర్వంగ సుపర్వ వల్లభుండు, పల్కెన్ జాను వాఙ్మాధురిన్. ౧౨౪

మ. వినుమో కోకిలవాణి ! పుణ్యతరము న్విశ్వేశు భూమంత్రము
బునుమేనన్నిది దాల్చెం గాన, నిపుడు, న్పూజార్హత న్నొంతయుం
గనె లోకంబున, నేజమం డైన,నం, గంబుగా రుద్రాక్షమిం
పానరం దాల్చిన,వాండు దేవ నర,పూజ్యుండై కృతార్థుం డగున్. ౧౨౫

గీ. అంబుజేక్షణ!నీకును,రుద్రాక్షమహిమ, తెలియదింతయునిపుడేను, దేటపఱతు, భు
వనవిశ్రుతమైనని,పుణ్యకథయు,సావధానంబుగాంగను, సఖియవినుము. ౧౨౬

క. పూర్వ దినంబున మందర, పర్వతమందు న్నకేతభర్త,భటులతో
శర్వాని జేరి ప్రమోదిము, పర్వగ సాష్టాంగ మెఱఁగి,భక్తి దలిర్పన్. ౧౨౭

వ. విరచితాంజలి పుటుండై నికటంబున నిలిచిన, చంద్ర మకుటుండు భవదాగమ
నం బేమని యనప్రుడు,నతం డిట్లనియె. ౧౨౮

గీ. జయమహాదేవ ! భక్తవత్సల మహేశ ! యీనాంటిప్రీతి యున్నానా, కీపదంబు
పావనంబైన తావక, భక్తిపూజ, సలుప లేనైతి నంబు, సైపుమీశ. ౧౨౯

శా. భవ పాథోనిధి తారకంబు లగుని, పాదాంబు జాతంబులే
భువి నేమానవు లేనియు న్విముఖులై, పూజింప రామర్త్యుల్
వివిధంబౌ నరకాంబుధి న్మునుగుచుం, గ్లేశంబులం గాంతురో
భవ నీచేసిన మేర దప్పదు గదా ! భావింప, నంజేనియున్. ౧౩౦

వ. దేవా ! నీవు ధర్మాధర్మ మార్గంబుల రెండు సృజియించి, ధర్మఫలంబు, సుఖం
బును నధర్మ ఫలంబు దుఃఖంబును, గావించి, తద్ధేతువులగు స్వర్గనరకంబులను
గల్పించితి. గావున, జెప్పెదేమి ? మదీయ కింకర బాధితుండై నరకంబాదుం
బడిన, మహాపాపిని, భవదీయ గణంబు లరుదెంచి, నానా రత్నవిచిత్ర తంబగు
దివ్యవిమానంబున, నుంచి, మద్భటుల నంతాడితులం జేసి, కైలాసంబు జేర్చి
రని శమనుండు వనంబున భయంబడరం బల్కిన, శంభు సవిధంబున నున్న భైర
వుండు, గంభీర ఘనోక్తి నతనికి ట్లనియె. ౧౩౧

గీ. శోభనంబయి చూపట్టు సుకృతి కీర్తి ? సలిపె నంతగ నితండీ, జన్మమందు
శంభుసన్నిధి నుండగ సత్యముగను, ననిన భైరవు వచనంబు,లాలకించి. ౧౩౨

వ. దండధరుండు తనమ దండనుండు చిత్రగుప్తుని కిట్లనిన. ౧౩౩

గీ. అంత నాతఁడు నద్దేవు నంఘ్రులకును బ్రణతి గావించి యంజలి పాణియగుచు
భైరవుని జూచి వినయంబు, భాసిలంగ, బల్కె నోదేవ! కారుణ్య జలధి, వినుము.

జామిత్రచరిత్ర.

మ. అలరుస్థాత్రి కళింగ దేశమునవ్యా, ఘ్రాఖ్యంబు ప్రోలొప్పు భా
సిలుజామిత్రుఁడ నంగ, నందితఁడు దు, శ్శీలుండు జారోద్భవుం
డలఘు క్రౌర్యుఁడు, వీనితల్లి యిది మ, ద్వ్యాఘంబు నిండింప, పుం
శ్చలియై పాపమొనర్చి కూలె ధరణిన్, జారౌషధోపేతయై. ౧౩౬

క. జనని చన, నిద్దురాత్ముఁడు జనకుండగు జారుచేత, సంరక్షితుఁడై
దినదినముఁ బెరిగి, కడుంయౌవనమగుటయు గామబాణ, వశగతుఁడగుచున్.

క. తా సంగడీల కూడక, దాసీ సంగాలి రతిని దవిలి, ధనముపై
యాస, నొకనాఁడు జనకుని, మోసము గావించి చంపె, మూఢుండగుచున్

క. హింసాపరుఁడు, నృశంసుఁడు మాంసాశియు, మద్యపాయి, మాఱిపాచకుఁడున్
పాంసులుఁడై యాతఁడు స, ర్వాంసహా వర్తించుఁజౌర్య, వర్తనమడరన్. ౧౩౭

క. వేరొక దినమున నొకచో, జోరత వర్తింప, నితని, జూచి, తలవరుల్
దారుణబాధం బరపుచువారక పొడిగొనిరి రుద్ర, వసుమతి నితనిన్. ౧౩౮

వ. నిహతుండై యితండు నాలుగు దినంబులయ్యె. ఇతండీ జన్మంబున నించుకేని
యుఁ బుణ్యం బొనర్పండయ్యె. అదిగావున. ౧౪౦

గీ. వీని గొని తెచ్చి తమభటు, ల్వేగమునను, నరకమునఁ ద్రోయ, మీభటుల్
యమగు దెచ్చి, గొట్టి మాదూతల దురాత్ము, గొనుచు వచ్చి చేర్చి రితఁ
యుగ్రైలాస, శిఖరిదేవ!. ౧౪౧

వ. ఇమ్మహాపాపి సలిపిన పుణ్యంబించుకేని యెఱుంగ ననిపలికి, చిత్రగుప్తుఁడు,
బద్ధాంజలిపుటుండై నికటంబున, నిలిచిన, వానింగని భైరవుండు, నర్వ్యచున్నట్లనియె.

మ. పరగన్ధారుణి చక్రవాకుఁడన భూ, పాలేంద్రుఁడత్యంత సుం
దరి తత్పత్ని యొకప్డు డాత్మవిలస, ద్ధామంబు నందు న్మహా
త్తరరుద్రాక్ష నిబద్ధ మధ్యవరము, క్తాహార ము న్మాదిరా
తర వల్లీలతికాళి చేర్చి చెలువొం, దన్మజ్జనం బాడుచోన్. ౧౪౩

శా. కాకం బొక్కటి వచ్చి దానిగొని, పోగా, నింగి, తత్త్రోటికా
వ్యాకీర్ణం బయి హారవల్లి, దెగిమ, ధ్వస్తంబు రుద్రాక్షమ

స్తోక ప్రాక్తన పుణ్య పాకమున, నీదుర్మార్గ మూర్ధస్థలిన్
దాకన్ వ్రాలుచు, రక్త సిక్తమయి లగ్నంబయ్యె, నాపే కమున్. ౧౪౫

వ. అమ్మహా పుణ్య వశంబున నేయితండు కైలాసంబుం జెందె. రుద్రాక్ష మాహాత్మ్యం బద్భుతంబు. వర్ణింప, నాకశక్యంబగు. తన్మహిమ భగవంతుండగురుద్రుం డెరుంగుననిన, సకలంబిదియాలకించి శైలాది ప్రమోదితాంతరంగుండై యిట్లనియె.

మ. వినుమో యంతక ! శంకరప్రియ జగద్విఖ్యాతిమై మించు
పావన రుద్రాక్షము,మేన యెవ్వనికిఁ జెల్వంబొందు గైలాస మా
యనకుం గల్గుట చిత్రమే ! మృతజనుం డాత్మాస్థి కేశాంగ,గం
గను జేర్పంగ ననేక కాలమునకుం గైలాసము న్గాంచెగన్. ౧౪౬

వ. అది గావున, నతనికి కైలాససంప్రాప్తం బద్భుతంబు గాదనిన, నందివచనంబులు, విని, చిత్రగుప్త వైవస్వతులు భయకంపితులై, దేవదేవుం డగు త్ర్యంబకు నకుఁ గృత ప్రణాములై యమునాశనంబగు, రుద్రాక్ష మాహాత్మ్యంబు దలంచుచు, మహేశ్వరాజ్ఞ నిజస్థానంబులకరిగి, రమ్యోపన్యాతకునిబురాంతకుండు మగుడిం బలిచి, నేడాదిగా రుద్రాక్షధారుల దెస్సఁ జూచి భయంపడి నమ్ముండవుగమ్ము. మఱియు, నప్రమత్తుండవై సిదూతలకు శిక్షనిడిమె గావింపుము. భస్మ రుద్రాక్ష భూషణులు నాకుఁ బ్రాణప్రియులైన భక్తులు వారియందు నీయధికారంబు సాగదు. సత్యంబు సత్యంబనిన శంభుని వచనంబులు మనంబున నంగీకరించి పరమభక్తిఁ గృతాంతుండు నిజ పదంబు జేరె.

క. సర్వంబిది శివసన్నిధి, పూర్వదినంబునఁ జూచి, పొడమెను భయముల్
బర్వెందువదన! నామది, నుర్విన్ రుద్రాక్ష భూషణోజ్జ్వలుల యెడన్. ౧౪౭

వ. అనిన సింద్రుని వచనంబులువిని, పులోమజ, కరాంబుజంబుల నన్నుంగొని, మూర్ధంబు మూర్కొని, నయనంబులు ముద్దిడి పరమభక్తి నన్ను బనిచెనని మార్జాలంబు స్వర్గంబునవిన్న వృత్తాంతంబుఁ జెప్పిన, మహీపాలకుం డది విని యాశ్చర్య భరితుండై, యబ్బిడాలంబు నధికభక్తిం జేసి విప్రపుంగవుం డగుసుమతీపురకుం, బ్రణమిల్లి మహాత్మా! పుణ్యతరంబగు రుద్రాక్షంబొండు నాకు ధరింప నొసంగుము. భవదీయాలాపంబుల నేను గృతార్థుండ నైతి. మాన్యుడవు నన్ను రక్షింపు మని యిట్లు రాజేంద్రుండు పలికె. అంతయతీంద్రుండును వేగ లేచి భూసురేంద్రునకుం బరమప్రేమం బ్రణమిల్లి యిట్లనియె.

గీ. ధరణిసురవర్య రుద్రాక్ష, ధారణమున, రుద్రుఁడవు నీవు పరమ కారుణ్యమూర్తి
మత్కృతమఖిలము సహింపు, మహిమమహాత్ము, లలఘుకృతాపరాధులయందు నేఁడు.

వ. అని యివ్విధంబున, సంస్తుతించి బద్ధాంజలి పుటులై యయ్యిరువురు మ్రోల
నిలచిన, సుప్రతీపుండు, వారల గరుణించి నిజసవిధంబున నునిచికొని యిట్లనియె.

శాంతికుని కథ.

క. కరకాహ్వయ దేశమునన్, బరగు న్మకరాభిధంబు, పట్టణ మచటన్.
ధరణీసుర వరుఁ డొక్కఁడు, గరిమ సుమేధుం డనంగఁగ నుభాసిల్లున్. ౧౫౧

క. అతనికిఁ దనూజు లేవురు మతిమంతులు, పొడమి రక్కు, మారుల లోనన్.
నుతగుణుఁ డవరజుఁ డొక్కఁడు చతురమతిం బొలిచె, బేరు శాంతికుఁడనఁగన్.

క. ఆతఁడు ధూళిక్రీడా, కౌతుకమునఁ జెలఁగు తరినిఁ గనపడె నొకచో
భూతలమున రుద్రాక్షము, ప్రీతింగొని యదియు వేగఁబృథుకుం డతఁడున్.

క. తన కంఠంబునఁ దాలిచి, యను దినమును జెలఁగుచుండు నాతఁడు భ్రాంతుం
డనఁ దన్ను వినం డెట్టియు జనని జనకోక్తి భ్రాతృ,జన వాక్యంబున్. ౧౫౪

చ. సతతము తండ్రివెంట, సహజన్ములు నల్వురు పోయియాచనా
స్థితి నుదరంబుఁ బ్రోచుకొని, తేరువనుందురు శాంతిసంజ్ఞకుం
డతఁడు దరిద్రుఁడయ్యు మఱి,యాచన సేయఁడు పోయి యెవ్వరి
ప్రతిదినమాత్మమందిరముఁ బాయఁడు డాయఁడు మర్త్యసంఘమున్. ౧౫౫

గీ. వీఁడు వెంగలి తనమాట, వినఁడొకింత, యనుచు నైరంబుఁ జేయుచు, నలిగి మదిని
దల్లిదండ్రులు భ్రాతలు, దండబిలున, కన్న మిడక నుపేక్షించి, రతని మిగుల.

వ. ఇట్లుపేక్షించిన, నంత శాంతికుండు, యవాగు మాత్రంబున జీవింపుచు, ధృత
రుద్రాక్ష భూషణుండై చిరకాలం బిట్లుండె. ఆసమయంబునఁ గేరలదేశాధిపతి
భద్రకాళికిఁ బ్రత్యబ్దంబు బలిచేయుచున్న వాఁడై నిజభటులరావించి తనదేశం
బున నెందేనియు బహుద్రవ్యంబుఁ గోసంగి, నరుని నొకనిఁగొని రమ్మని, నియో
గించిన, వారు నని యొందొందు విచారింపుచుఁ గ్రమంబున శాంతికుండున్న గృ
హంబుఁ జేరి, యవ్వృత్తాంతంబు సర్వంబును, దజ్జననీజనకాదుల కెఱింగించిన.

గీ. అదియు నాలకించి, యాతల్లిదండ్రులు, సహజులెల్ల ధనము, చాలఁగొనుచు
శాంతవిత్తుఁడైన శాంతికు నొసఁగిరి, కుటిలబుద్ధి రాజభటుల కప్పుడు. ౧౫౭

వ. అంతఁ బితృ భ్రాతృ జనాబు ననుమతిఁ శాంతికుండు సంతుష్ట మానసుండై, రా
జకేరళ నగరంబునఁ బురోహితు గృహం బునేఁ యుండి, యంత బలిదివసంబు
నాఁడు పురోహితుండు సెప్పిన విని, కృతస్నానుండై భూషణంబులు నొడలందా
ల్చి గంధానులిప్త సర్వాంగుండగుచు, నప్పురోహితు వెంబడి రాజసదనంబుఁ
బొందె. నప్పుడు. ౧౭౯

క. నరపాలకుఁడాతని గని, నరబలియిడఁ గలిగెనని మనంబునఁ జొదెఁ
బరమకుతూహలమును సత్వరమప్పురోహితుండు ధరణిపాలకునాజ్ఞన్. ౧౮౧

వ. శాంతికునిం దోడ్కొని పోయి భద్రకాళి సన్నిధానంబునకుం జను సమ్మహా దేవిని
గంధపుష్పాది ధూపదీపాదులం బూజించి, నానావిధ భక్ష్యభోజ్యాదు లొసంగి,
మాంస శోణితంబు లర్పించి, శాంతికుని బ్రనామాలవిలిపిన. ౧౮౨

క. ధృత రుద్రాక్షా భరణుని నతనిం గని, భద్రకాళి, యత్యంత భయా
న్వితయై మ్రొక్కి, మనంబున, నతివేగము లేచికోపమడరగ నపుడున్. ౧౮౩

వ. పురో భాగంబున నున్న యప్పురోహితుఁ బట్టిగెడపి, యద్దురాత్ము రక్తంబు
గ్రోలె, నంత. ౧౮౪

క. శాంతికు నతనిం, గనుగొని, సంతసమునఁ, గాళియనియె, జగతి న్బుణ్య
స్వాంతుండవు, రుద్రాక్షం, బెంతయుఁ గళమందుఁ, దాల్చి, తీవు సతతమున్.

వ.- అదిగావున నీకు సముండు, భూమండలమున లేఁడు. దృఢ వ్రతుండవు సకల
బృందారక వందితుండవు. గుప్తుండవేసిప్పు, వరంబు వేడు మొసంగెద ననిన.

ఆ. కాళివచనమపుడు, కర్ణామృతంబయిన, శాంతికుండు పలికె, జనని! నాకు
వరమొసంగితేని, కరముప్రత్యక్షంబు, మానుమికనరబలి, మహీతలమున. ౧౮౫

వ. మఱియు, సంతుష్ట మానసివై, యిమ్మహీపాలుండు గోరిన వాంఛితంబు, లొ
సంగు మనిన నతని వచనంబులు విని, భద్రకాళి యవ్విధంబుననే వరంబొసం
గి, రాజుంగని యిట్లనియె. ౧౮౬

మ. ధృత రుద్రాక్ష విభూషునీతని ధరిత్రీనాథ! పూజింపుమీ
సతతంబు న్థిరభక్తి రుద్రుపగిది, న్సాధువ్రతుండైన యీ
క్షితి దేవోత్తముఁడాన తిచ్చు కరణి న్జేయంగ నర్హుండ వీ
వతిహర్షంబున నీదుకన్యకను సమ్యగ్రూప లావణ్యగన్. ౧౮౭

వ. ఇతని గొసంగి, పాణిగ్రహణం బొనర్చు మట్లచేసితివేని నీకు సర్వాభీష్టంబు ల
య్యెడు నిజం బిదియు. ౧౭౦

ఆ. ఎఱుక మాలి మగని, నిచటికి బల్లర్థ, మిమ్మహాత్ము దెచ్చి గద్ది కతన
నవనిపాల! యిమ్మహా పాపమున సుశ్వాసిపురోహితుండు, నిహతుం డయ్యె.

వ. మఱియు నితని భార్య దుహితలు నిధనంబుఁ జెందిరి. తద్గృహం బగ్ని దగ్ధం
బయ్యె. ౧౭౧

క. ఇతని ద్వేషించినకుర్మతులా తలిదండ్రులల్ల, భ్రాతలు దోషా
న్వితులై చోరుల, గొసంగిరి సతతం బార్జించి నట్టి, సకలధనంబుల్. ౧౭౩

వ. మఱియుఁ గుష్ఠ్వాది సకల రోగ పీడితులై క్షుత్పిపాసలం గాసిల్లి నిరాహారుల
గుచు గృహంబులు విడిచి, దేశాటనంబుఁ జేయుచు దుఃఖ సాగర నిమగ్నులై
రింతయు. ౧౭౪

క. ధృత రుద్రాక్ష విభూషణు, నితని మహేశ్వరుని యట్లు, యేధన్యులు స
మ్మతిబూజితురో వారలు హత కిల్బిషులై ప్రమోద మందుదు రలమిక.

వ. అనిన భద్రకాళి వచనంబులు విని మహీకాంతుండు సంతోష యుక్తుండై, వి
ధ్యుక్తంబుగా శాంతికునకు, దుహిత నొసంగి వివాహంబుఁ జేసి, నానారత్న
విచిత్రితంబగు మందిరంబున, నునిచి సకలోపచారంబుల మహాదేవునట్ల న
మ్మహాత్ముని బూజించె వినయంబున. ౧౭౬

గీ. తనకు నిపుడేక రుద్రాక్ష, ధారణమున, నీదృశ ఫలంబు సమకూరె, నిట్టి మ
హిమ, నెందు గంటిమె యని మది, నెంచి యెంచి శాంతికుం డంత నత్యంత,
శాంతుఁ డగుచు. ౧౭౭

క. శిరమున గళమున బాహుల గరిమె న్మణి బంధములను, గడు నన్య ములన్
ధరియించె సహస్రాధిక, వరరుద్రాక్ష ప్రజంబు, వాంఛిత మొప్పన్. ౧౭౮

వ. ఇట్లు ధరియించి శాంతికుండు కాంతాసహితుండై నిశాంతంబున, సంతోష
బున నుండె నాసమయంబున. ౧౭౯

గీ. అతనివృత్తాంత మంతయు, నాలకించి, తల్లి దండ్రులు భ్రాతలుం, దఱుమదీయుఁ
డనుచు మదినిశ్చయింపుచు, నతిరయమునఁ, జేరి రాదేశము విపత్తి, జెందిమిగుల.

వ. అట్లు చేరిన, ద్విజాచార రహితులు వ్రణ క్లిన్న శరీరులు, నగువారలం గనుగొ
ని, శాంతికుం డాదరంబునఁ, నతిసుందరంబైన నిజమందిరంబునకుం దోడ్కొ

ని చని యభ్యంజన స్నానంబు సేయించి, వారికి దివ్య వస్త్రంబుల నొసంగి,
యందఱు రుద్రాక్ష మాలాలంకృతులం జేసిన, వారును రుద్రాక్ష మాహాత్మ్యం
బునం, బరిత్యక్త కుష్ఠ్వాది రోగులై, నిత్యంబు దివ్యాంబర ధరులును, దివ్యా
భరణభూషితులునగుచు, సకలాభీష్టభోగంబుల ననుభవించి, శాంతికునితోడ దే
హాంతంబున, ననుపమంబగు కైలాసంబుం జెంది, పరమానందభరితులై రంతయు.

గీ॥ మహిమ దెలియక సరసయొక, మణి యటంచు, భ్రాంతి రుద్రాక్షమును, ధరించు
పామరునకు
నీదృశఫలంబు ప్రాపించె, నిదియు తెన్న, వింటిరే! యోయతీంద్ర! సుకృతీంద్ర!

మ. జను లజ్ఞానము చేతనేని యుగము, స్వర్గాపవర్గప్రదం
బును, భూపోత్తమము పవిత్రము జగ, త్పూజ్యంబు రుద్రాక్షముం
తనువందు న్ధరియించి రేని, యపుడుం, ధ్వస్తాఘ సందోహులై
యనవద్యంబుగ వారు గాంతురుగదా! యభ్యున్నత శ్రేయముం. ౧౮౩

వ. తద్బలం బెన్న శంభుండంబికయు గణపతియుం దక్క, నెవ్వారికిం దరంబుగాదు.
సత్యంబు నుడివితి నని సుప్రతీపుని యద్భుత తరంబులగు వచనంబులు వి
నియతీంద్రుండు, తదాది రుద్రాక్షంబుధరియించి, దగ్ధాఖిలపాపుండై, స్వకీ
యంబగు కర్మయోగంబు విడిచి, శివయోగిత్వంబుం బొంది, శివప్రసాదంబు
న, శివజ్ఞాన సమన్వితుండై, పునరావృత్తి రహితంబగు ముక్తిం గాంచె నంతయు.

క. నరనాథుండు సుతుండాదిగ, సురుచిర రుద్రాక్ష భరణ, శోభిత తనులై
చిరకాల మఖిల రాజ్యం, బరివర్ధితుం డగుచు నేలె, నానందమునన్. ౧౮౪

వ. అమ్మహీపాలుండు మఱియు, సకలభోగంబుల ననుభవించి మానుషానందసం
యుతులై, యనేకాబ్దంబులు బహువిధభోగంబు లనుభవించి, పుత్రపౌత్రశి
ష్య ప్రశిష్య బాంధు సహితంబుగా భార్యతోడ రత్న చిత్రితంబగు దివ్యవి
మానం బధిరోహించి, దేవ దుందుభి నిర్ఘోషంబులు సెలంగ, బుష్ప వృష్టి
గురియ, దేవర్షి గణంబులు పురోభాగంబునం జనుదేర, నింద్ర ప్రేష్యంబగు
కల్పవృక్షంబు నాభరణంబుగ నుజ్జయినీ పురంబున మహాకాలుండగు మహే
శ్వరుని కల్పించి, మార్గాలంబుతోడ శివలోకంబును జేరి, ముదంబునం గొ
న్ని దినంబు లందుండి పరమేశ్వర సాయుజ్యంబు బొందె ననిన, శౌనకాదిమహా
మునులు సంతోష భరితాంతరంగులై, సూతునకు వెండియు నిట్లనిరి. ౧౮౫

సీ. ప్రకటితంబగు మున్ను, భస్మ మాహాత్మ్యంబు, వర్ణించి తీరుపా,వనము గాఁగ
రూఢిగా నిప్పుడు రుద్రాక్ష మహిమంబు, సంస్తుతించెదు సర్వ, సమ్మతముగ
భస్మధారణమాత్ర,ఫలియించు సకలవాం, ఛితములుజనులకీ, క్షితిమునీంద్ర!
ఇకనేల రుద్రాక్ష' యిది, ధరింపగఁ బురాణార్థకోవిద! సంశయంబు నిదియు
గీ. మాకుఁబరిహరింపు,మునీవ కాకనిఖిల,సంశయచ్ఛేది యన్యుండుజగతిఁగలఁడె?
యార్యులవుశ్రోతల కొఱకు,నైభవాద్యు, శులకుఁజెప్పరాని రహస్యములు
నుగలవె. ౧౬౭

వ. అనిన, ముని జనంబుల పల్కులకుఁ జిరునగవు మొలకలు గులుక, పౌరాణిక
తిల కుండగు సూతుండు, గంభీర వచోగుంభనమున, నిట్లనియె. ౧౬౮

మ. మునులారా! మెయి కేవలంబు భసితం, బుద్దాల్ప వర్షంబునన్
జనసమ్మర్దముచేత గాని, చెమటన్ స్నానంబుచే, నొదునై
నను, మాయు న్మది,దాన దేహికగుసం, త్రాసంబు రంధ్రంబులన్
గని వేధించుగదా పిశాచ గణర, క్షఃప్రేత భూతాదులున్. ౧౬౯

క. కావున రుద్రాక్షమ్మును,బావనముగ, దాల్పవలయు, భస్మముతోడన్
భావమునకాత్మరక్షణ, కావలసిన మనుజుఁడీజ,గంబునభక్తిన్. ౧౭౦

వ. రుద్రాక్షంబు కంఠ కర్ణ కరాదులఁ దాల్చిన భస్మంబు కరణి, జలాదుల వల
న నపాయంబు నొందదు. భస్మరుద్రాక్షధారిని భూత ప్రేత పిశాచ రాక్షస
గణంబులు హింసింపఁ భయంపడు. సర్పాదులు గఱవ వెఱచు. స్వర్ణసూత్రం
బున రుద్రాక్షంబులు గూర్చి, గళానధరియించునది యుత్తమంబు. తదభావం
బునందు రజత తామ్ర సూత్రంబుల యజ్ఞోప వీతంబునేని యు, ధరింప వల
యు. సత్యంబిది. సర్వప్రయత్నంబున భస్మరుద్రాక్ష ధరణుండు నిర్భయుండ
గు. నీయర్థంబునందుఁబరమంబైన నొకయితిహాసంబుగలదువచించెద వినుండు.

* సింధుసేనునికథ. *

గీ. సవితృసాంజ్ఞకమైనదే, శంబుదనరు,నందుసూర్య పురం బొప్పు, నతులమహిమ
దాని పాలింపుచుండు, నుదారలీల సింధు సేనాఖ్యుఁడొక రాజ, శేఖరుండు.
చ. అతఁడలఘుప్రతాపమహి, మాఢ్యతమించుచు వింధ్యదేశభూ
పతియగు కాశికాఖ్య ఘన, పట్టణధాముని, సింహనాము స్వ

ప్రతిభటుని, సంగరంబునను, భంగమొనర్చిన, వాండు సైన్యసం
యుతముగం బారిపోయి, విపి,నోర్విని జేరి, జయాభిలాషియై. ౧౯౩

క. చిరకాలంబు తపంబున, హరినారాధించి, నిర్జి, తాఖిలదృప్య
త్పరనాట్చక్రము, చక్రము, కరమర్థిం బేసె, హరిని, కరుణాశరధిన్. ౧౯౪

వ. అంత నయ్యనాథుం డమ్మహీకాంతుం గని యిట్లనియె. ౧౯౫

క. మానుక చక్రంబీమహి నేమహిపాలున, కొసంగ, నిచ్చెద నీకున్.
నీమహిత తపస్స్ఫూర్తికి, నేమెచ్చితి గొనుము దీని, నీకు జయమగున్. ౧౯౬

వ. అని యొసంగి హరి యంతర్ధానంబు నొందె నంత. ౧౯౭

క. అమ్మహీపతి యాచక్రము, సమ్మదమునం బూని వనివ, సతిని విడిచి శౌ
ర్యమ్మొసంగ సింధుసేనుబ, లమ్మును వెసం జుట్టుకొని చ,లమ్మొదలిర్పన్. ౧౯౮

వ. నిటలతట ఘటితోర్ధ్వపుండ్రుండై యతండు చక్రంబు ప్రయోగించిన, నది స
మరంబున సింధుసేను నొక్కనిదక్క, తక్కిన తదీయ సేనల నెల్లను జక్కాడిం
చి, గ్రక్కున మరలి, సింహమహీపతి కరంబుం జేరె నంత. ౧౯౯

గీ. సింధుసేనుం డేకాకియై, చెడి వనంబుం, జేరి యట వసిష్ఠాశ్రమ, సీమ సంచ
రింపుచు గరిమె నచట న, సింపుమిన్న, గౌతమ వసిష్ఠ నారద, కౌశికులను.

వ. మఱియు ననేకులగు మహర్షిజనంబులం గనుంగొని, ప్రణమిల్లి, "విజ్ఞానసంప
న్నులైన మునీంద్రులారా! ఏను, భూపాలకుండ. నన్నున శేష జనంబు నెఱు
గు. సంగరంబున నిజభుజా గర్వ ఘూర్ణమానుండగు పగరచేతం బరాజితుండనై
తి. ఏను, పురాతన పుణ్య వశంబున నిప్పుడు మిమ్ములం గని శరణుం బొందితి.
నాకు శత్రుజయంబు జేయుపాయంబున నగునో; యది, యానతీయుండని" వే ౨౦౧
డికొనిన

ఉ. ఆనరనాథు వాక్యముల, నమ్ముని పుంగవులెల్ల, సత్కృపన్
వీనులం జేర్చి యిట్లనిరి, వేగ జయంబున కొందుపాయముల్
మానవనాథ! చెప్పెదము, మానసచుంబులు విశ్వసించి,నీ
సేనలు నీవు, నెన్ని శశి, శేఖరుం జిత్తమునం దలంచుచున్. ౨౦౨

వ. పరమభక్తి, విజయప్రదాన దక్షంబులగు విభూతిరుద్రాక్షంబులు, ధరియించి
సమరంబున కరుగుము. జయంబయ్యెడు. సంశయంబు వలదు. భవత్సైనికులె
ల్లభస్మరుద్రాక్ష వర్జితులు గావున, శత్రువునిచేత భర్జితులై కూలిరి. నీవొకం
డవవశిష్టుండవై తివనిన, మునీంద్రుల వచనంబులు విని, సందేహ కలితచిత్తుం ౨౦౩
డై నరేంద్రుండు వారి కిట్లనియె.

శా. శత్రు ప్రేషితమైన చక్రమది మ, త్సైన్యంబు నెల్ల న్సమి
ద్ధాత్రి న్గూల్చి పోయె నన్ను నొకనిన్, దక్కంగ నన్నాయది
చిత్రం బయ్యెను హేతువేమి? నను వర్జింపంగ రుద్రాక్షము
న్గాత్రం బాదునఁ దాల్ప, భూతిమఱి మేనంబూయ, నెంతేనియున్. ౨౦౪

వ. భస్మ రుద్రాక్ష వర్జితంబుగుటం జేసి సకలసైన్యంబులు హతంబయ్యె, ననిమీరు పలికితిరి. దీననాడెందంబున సందియంబయ్యెడు ననిన, నరేంద్రువచనంబులు విని మునీంద్రులిట్లనిరి. ౨౦౫

క. జగతీవర! విజయప్రద, మగు రుద్రాక్షము విభూతి, సంగమున ధృవం
బుగఁ దాల్చితివది గావున, జగడమున నినుబొందఁగొనక, చక్రము జనియెన్. ౨౦౬

వ. అనిన వారికి రాజిట్లనియె.

గీ. ఏను, రుద్రాక్షము విభూతి, యేమిదాల్ప, కొండలఁ కస్తూరిచందనం, బొప్పనలంది
విమలమౌక్తిక రత్నహా, రములఁదాల్చి, సంగరంబున కరిగితి, సత్యమిదియు. ౨౦౭

వ. అట్లయ్యును నన్నువిడిచి, మత్సైన్యంబులఁ బరిమార్చి, చక్రంబు చనియె నని న, నృపాలుని వచనంబులు విని, మునీంద్రులు సంశయంబుఁ జెంది, యప్పుడు మౌక్తిక హార రత్నదామంబులు పరిశోధింపుడని పలికి, ముక్తా హారంబు పరిశోధించిన.

గీ. ఆపుడు మౌక్తిక మణిహార, మందు నొండు, గాంచి, రుద్రాక్ష మవనీంద్ర! గంటె ! యిదియు
ననిన, నరపతియదిచూచి విస్మయంబు, నద్భుతోపేతుఁడగుచు, భయంబుచెందె. ౨౦౮

వ. అంతఁ తాపసు లిట్లనిరి.

గీ. ఎన్నఁడొ సంగెను నీకిది, యెద్ది దినము, మొదల కొని, నీవు దాల్చితి విదినిజముగ
తెలియఁ బలుకు మస్మత్ప్రశ్న, కవని నృపాల! యనుచు మహిపాలుఁ డనియె నమ్మునుల జూడ. ౨౧౧

మ. రణ సన్నద్ధుఁడనై రయంబడర దాఁ ద్రి ప్రస్థానముం జేయుచో
వణిజుండొక్కఁడొసంగె హారమిది ప్రీతిన్, గాన్కగా నాకు, త
త్క్షణ మందుల్ ధరియించి యేదియు భా, స్వత్ర్పేక్షిమున్నాగరాం
గణము జ్జేత్రి దీని నప్పు గ పరీక్షజ్ఞేయునై తి స్ఫుటిన్. ౨౧౨ ౨౧౩

వ. అనిన, నృప పుంగవు వచనంబులు విని, మునిపుంగవులు విస్మితాంతరంగులైన రేంద్రా ! యేతన్మహిమంబునకు నువ్వె యహిత నిహంతుండవు గావైతివి. ౨౧౪

క. జన్యంబున నిహతంబై, సైన్యము వారిత్రమ్ము నిత్ర, చక్రము చేతన్
సైన్యమున పరాజయమి, ట్లన్యాదృశముగను గాంచి, తననీనాథా ! ౨౧౫

గీ. అనుగుమిక భస్మరుద్రాక్ష, ధరుండవగుచు, భస్మరుద్రాక్షధారులై, భటులతోడ
భస్మ రుద్రాక్ష ధృతి కంటెం, బర జయ మున, కొండు సాయంబు గలదె
భూమినాథ యనుచున. ౨౧౬

వ. అనిన, వారి వాక్యంబులు విని, యట్టి నిశ్చయించి, భూపాలుండు భూతి రు
ద్రాక్ష భూషితుండై, యుద్ధరంగంబునకుం గృత నిశ్చయుండగుచు. ౨౧౭

క. వెడలె నటువిడచితాన్, క్రూరకె వేగధనుర్ధరంబు, లైం దాలిచియు
ప్పొంగుచూడెరి, నరపతి వెంబడిని భటుల్ గొందరిస్త్రీభరితోద్భటులై. ౨౧౮

క. వారలకు సింధుసేన, క్రూర మణుంగు భూతియిచ్చి, మణిరుద్రాక్షం
బాయూషి నొసంగుచు ఘో, రారావములడరం జరలియతిశౌర్యమునన్. ౨౧౯

వ. నిజకులంబులతోడ, సింహుని నగరంబుని రోధించె నంతయు. ౨౨౦

మ. అపుడా సింహుండును, శీఘ్రముగ న్వెడలెనే, నాస్త్రాన్వితుండై సింధుసే
నుపయింబంపెను, చక్రము న్విజిత భా, స్వద్వృత్తి భావక్రమున్
విపులధ్యానముతోడ వచ్చి, యది యం, తే భస్మ రుద్రాక్ష యు
క్త పరాసికముగాంచి, భీతిం బ్రణుతిం, గావించి, యత్యంతమున్. ౨౨౧

వ. మరలని జకరంబుం జేరిన సింహుండదిగని, భయాక్రాంతుండగుచు పలాయి
తుండై వనాంతరంబున కరిగి వెండియు, వరుణునింగూర్చి తపం బొనర్చె నం
తయు. ౨౨౨

ఉ. అంతం బ్రసన్నుండై వరుణుం, డాన్నృపు మ్రోలను నిల్వ, ధారుణీ
కాంతుడును, దేవ ! నాకిపుడు, కాంక్షిత మప్పాశ వృష్టిం జేయుమ
త్యంతకృపార్ద్రదృష్టి నన, దద్దయు వేగ జలేంద్రుండట్లు త
త్కాంతిను రాజిల న్వరమొసంగి నిజాలయమొందె శీఘ్రమున్. ౨౨౩

వ. ఇట్లులబ్ధవరుండై సింహనృపాలుండపుడు వరుణుం దలంచె అప్పాశ వర దివ్యం
బునం గృతకోలాహలరవుండగుచు, వెడలి సింధుసేనుని రణంబునకుం బిలిచిన,
నతండు, యుద్ధసన్నద్ధుండై యరుదెంచి నిజబలంబులతోడ సింహునిపైం దా
ర్కొనిన సింహుండపుడు వరుణుం దలంచె మనంబున. ౨౨౪

క. వరుణుం డరుదెంచి భోరున, శరధారల నించె నుభయ, సైన్యంబులపైన్
నునుతరముగ నపుడుదకము, పురమునం గనుదక్షిసి, వొప్పరోగిరి వరుసన్

వ. అప్పుడు సింధుసేనుసేనలందుఁ గేవల భస్మ ధారులగు భటులు దేహంబున భ
సితంబు దాల్చి రా సమయంబున. ౧౨౨

క. విక్రమ మొప్పఁగ సింహుండు, చక్రము గొని సింధుసేన, సైన్యముపైపఁ
ర్వక్రతఁ బరపిన, నదియుఁబ, రాక్రమమున నావరించె, నాబలమెల్లన్. ౧౨౩

వ. రుద్రాక్షధారులందక్క, నిర్ధూతభసితులగు భటులంబొదిగొని, క్రమ్మఱ నార
థాంగంబు మహాశౌర్య సింహుండగు సింహుని కరంబు సేరెనంత. ౧౨౪

గీ. సింధు సేనోర్వి విభుఁడల్ప, సేనతోడ, దుఃఖితుండయి వనిఁ జేరి, తొంటియట్ల
నవ్వసిష్ఠాది తాపసా, ధ్యక్షు సమితిఁ, గాంచి ప్రణమిల్లి యిట్లనె, గళిత ధృతిని.

సీ. మానివరులార! మీపల్కు, మదినినమ్మి, భస్మరుద్రాక్షములు మేనఁ, బరగఁ దాల్చి
భస్మరుద్రాక్ష ధరులగు, భటులతోడ, సమర మండలి కరిగితి, సాహసమున

క. ఆసింహవిభుండు క్రమ్మఱ, నా సైన్యముపై రథాంగ, నాబునఁ జక్రం
జేసె నదియు మద్భటులన్, భాసుర శౌర్యోద్భటులను, బరిమార్చెఁ గడున్.

వ. అప్పుడేను, స్వల్పజనంబులతోడ నిలిచితి నని భయాన్వితుండై మునుల క్రమో
లఁ బలికిన, ధరణీంద్రు వచనంబులు విని, మునీంద్రులు నిమిషంబు హృదయం
బునఁ జింతించి, భస్మరుద్రాక్ష లంగంబున నిరంతరంబు నెవ్వండు ధరియిం
చుచుండు-వానికి హాని లేదు. నిజం బిదియనిన, ఋషులతో మఱియు సింధుసే
నుం డిట్లనియె. ౧౨౮

గీ. భస్మరుద్రాక్షములు రెండు, పరగ దాల్చి భటులు కొందఱు వెడలిరి, భస్మమాత్ర
ధారులై మఱికొందఱు, తారసిల్లి రంత బహువృష్టి వర్షించె, నాజియందు.

వ. ఆవర్షంబున నుభయసైనికులు తడిసిరి ఆసమయంబున సింహుండు సకలశత్రు
నిబర్హణ నిర్వక్రంబగు చక్రంబు ప్రయోగించె, దాన మదీయంబగు సైన్యం
బు హతంబయ్యె సమరంబున. ౧౩౦

ఆ. అనుచు నృపతివచన, మాలించి మౌనులు తన్నిమిత్త మాత్మఁ, దలఁచి పలికి
రోనృపాల! యేరి, కొడలఁ దొలగె, భస్మ, మమితవృష్టి చేత, సమరమునను.

వ. వారలు, రుద్రాక్షవర్జితులగుటం జేసి యుద్ధంబున మడిసిరి. భస్మరుద్రాక్షధా
రులగు వారలు నీతోడ జీవించిరిప్పుడు. ౧౩౨

గీ. త్రిపురదనుజులు, పూర్వంబు, దేహమునను, భస్మ రుద్రాక్షములు దాల్చి భ

వ్యమహిమ

వేలుపులవల్ల భయమును, విడిచియు దహ్రబ్రహ్మ విష్ణ్వాదిసకల గీర్వాణులన్.

వ. అభిచార కృత్యంబులఁ బ్రభూతంబులరు తాపించి, యుద్ధాంగుల వధియించి
చిన, సబ్భ్యాతంబులు కోలాహలంబడర, దైవతవర్గమొదలు భస్మరుద్రాక్ష
బులుగనిభయంపడి శీఘ్రంబునమరలె. అంతహా బ్రహ్మదులుదప్ప వలలాగుల
భస్మరుద్రాక్ష విముఖులంజేసి శంకరుచేతనిహతులంగాఁజేసిరి. అనఘాప్రస,
వును భస్మ రుద్రాక్షధారణ భటులతోడఁ జని సమరంబున నిశ్చయుండవై
రిపుల జయింపుము. భస్మంబుతోడ రుద్రాక్షంబవశ్యముధరియింపుము. ౧౩౪

క. కేవలము భూతిఁ దాల్చినఁ, బోవు న్వెలిస్ప్రాదిచేత, భూజనులకుఛా
త్రీవర! మఱి రుద్రాక్షం, బావిధమున బోవవలదు, నాగమునందున్. ౧౩౫

క. కేవలము భస్మధారులె, భూవర! హతులైరి సత్య, ముగతానకిసై
న్యావలిలో వర్షంబునఁ, బావనమగు భూతిఁనుడలఁబాసిరణమునన్. ౧౩౬

వ. భస్మ రుద్రాక్ష మాహాత్మ్యంబు సత్యంబనిన, నమ్ముని వచనంబులువిని సింధు
సేననరపాలుం డట్లననిశ్చయించి, యమ్మహాత్ములకుఁ బ్రణమిల్లి భసితసహితంబు
గా రుద్రాక్షంబులు ధరియించి, భూతిరుద్రాక్ష భూషితులైన పరాక్రమో
ద్భటులగు భటులతోడఁజని యాహ్వానంబు వెఱయ సింహంబును శరభంబు
నుం బోలెసరభసంబునసింహుని బోరికిం జేరిన. ౧౩౭

గీ. అపుడుసింహుండు కేలఁజ, క్రాయుధంబుఁ,బూనియెత్తెంచిసంగ్రామ,భూమికేఁత
నయ్యెరువుర కునయ్యెగ,ద్యంబుమిగుల,కిలకిలార్భటిఁ గావించి, కినుకగదుర.

వ. అప్పుడుసింహుం డాయోధనంబునఁ జక్రాయుధంబుఁ బరపిన,నదియరుదెంచి
భసితరుద్రాక్ష విలసితులగు సింధుసేనుని సైనికులంగని ప్రదక్షిణత్రయపూ
ర్వకంబుగాఁ బ్రణమిల్లి, క్రమ్మఱన్నరియె, అంతఁగోపంబునసింహుండు, నిజసం
తాపహరణుండగు వరుణుం దలంచినజగత్త్రైలోకహరుండైన పాశధరుండపు డు
భయుసైన్యములపై బహువృష్టిగురిసె నయ్యెడ. ౧౩౮

క. ఆసింధుసేను భటులకు, మానసె వనువున విభూతి, మఱియదిగనితా
నేసెను సింహుఁడు చక్రము, భాసుర శౌర్యంబు మీరఁ, బ్రధనం బందున్.

వ. ఆరథాంగంబు సంగరాంగణంబున నంగంబుల నవసిత భసితంబుల వసితంబ
య్యును రుద్రాక్ష ధారులగుటం జేసి సింధుసేనుసైనికులని కటంబును జేరక
మారంబునఁ బ్రణమిల్లి భయంబడరమగుడఁజని సింహునికరంబుచేరిన. ౧౪౧

క. అది గనిసింహాంకుఁడు ధృతిచెడి, కదనమునఁ బలాయనమ్ము, గాంచిభయమ్మున్
గదురఁగ వనంబుఁ జేరెను, పదపడి నిజ సేనతోడ, బహుఖేదమునన్. ౧౪౨

వ. అంతసింధుసేనుఁడు, కోలాహల బాంధవుండగుచుం దన్నగరంబు తన కరగతంబుఁ జేసికొని, నిజరాజ్యంబున సకలజనంబుల కతిపూజ్యంబులైన భస్మరుద్రాక్షలు ధరింప విధించి, తన్మహిమంబు గొనియాడుచుఁ జిరకాలం బైహిక భోగంబులనుభవించి దేహాంతంబున స్వరాష్ట్రంబుననున్న జనంబులతోడ బంధుమిత్రసహితంబుగా దివ్యవిమానారూఢుండగుచు, సముల్లాసంబునఁ గైలాసంబుఁ జెంది క్రమంబున మోక్షంబుగాంచె. సింహభూపాలుండును, వైరాగ్యంబున రాగద్వేషంబులువిడిచి భస్మరుద్రాక్షధరుండై జీవన్ముక్తుండగుచుఁ జిరకాలంబుండి, దేహావసానంబున దుర్లభంబగుముక్తిం బొందె. అదిగావున భస్మరుద్రాక్షంబు లవశ్యంబు ధార్యంబులు. రుద్రునికి నక్షంబగుట రుద్రాక్షంబని కథితంబయ్యె. రుద్రాక్షధారి శంభుని పరిపూర్ణ కటాక్షంబున కర్హుండు రుద్రాక్షధారులు రుద్రాకారులండ్రు. మునీంద్రులారా! రుద్రాక్ష మాహాత్మ్యంబిది వినినఁ బఠించిన జనులు, భూలోకంబునఁ బుత్ర పౌత్రా యురారోగ్య భాగ్యంబు లనుభవించి దేహాంతంబున సాక్షాద్రుద్ర స్వరూపులగుదు రని యిట్లుసూతుండు శౌనకాది మహామునీంద్రులకెఱిగించె నంతయు. ౧౪౩

ఆశ్వాసాంతము.

మ. కరుణా వీక్షణ వర్ధితాఖిల జగత్కల్యాణ కళ్యాణభూ
ధర భాస్వద్భుజదండ! దండధర దుర్దాంత స్మయ ధ్వాంతభీ
కర దోర్విక్రమ సూర్య! సూర్యకుల హృత్కంజాత సంవాస! వా
సరకృచ్చంద్రకృశాను లోచనవిరాజద్దివ్యదివ్యాకృతీ. ౧౪౪

క. అలఘు వితీర్ణ పరాక్రమ, విలసితభైరకులి లింగ, విభుతనుజశ్రీ
ములువాగలు భూపేప్సిత ఫలదాయక! గగనకేశ! భర్గ మహేశా. ౧౪౫

మాలిని.

నిటలదహనకీలా! నిర్జితానంగలీలా! కుటిలజనసరోషా! కుండలిప్రోతభూషా!
పటదఖిలదిశాంతా! భక్తచేతోనిశాంతా! స్ఫటికవిమలదేహా! భాసమానో
క్షవాహా. ౧౪౬

గద్య.

ఇది శ్రీసకల సుకవిజనానుగ్రహపాత్ర, కాశ్యపసగోత్ర, కోడూరి

యెల్లనార్యపౌత్ర, శంకరామాత్యపుత్ర, లక్ష్మాంబికా

తనయ, వినయవిధేయ, బాలసర


స్వతీ నామాంక, వేంకటాచలకవి ప్రణీతంబైన శ్రీస్కాందంబను

మహాపురాణంబునందు శంకరసంహితను శివరహస్యఖండం

బునం దుప దేశకాండంబున

ద్వితీయాశ్వాసము

సమాప్తము.



శ్రీమద్దక్షిణామూర్తయే నమః.

శ్రీ స్కాందమహాపురాణము.

ఉపదేశకాండప్రారంభము.



తృతీయాశ్వాసము.

విశ్వేశ్వర ! శంకర !
పావన చరిత్రాభి రామ ! శైలకులీ లిం
గా పరిపాలక సుత సం
సేవిత పద ! కలుష భంగ ! శ్రీ శివలింగా !

పంచాక్షరీమాహాత్మ్యము.

వ. అవధరింపుము. అధిగత సకల పురాణార్థ జాతుండగు సూతుండు, శివ కథా
శ్రవణ సమ్మోదులగు శౌనకాదులకు మఱియు నిట్లనియె. ౧
గీ. భస్మరుద్రాక్ష మహిమంబు, ప్రథితముగను, వర్ణితంబయ్యెఁదాపస,వర్యులార!
వినుఁడుశివనామమహిమంబు, వీనులలర, సావధానంబుగవచింతుఁ,జారుఫణితి.
వ. అదెట్టులనన శివ, పశుపతి, శంభు, శంకర, చంద్రశేఖర, మృత్యుంజయ, విరూపాక్ష,
నీలకంఠ, మహేశ్వర, భవ, భర్గ, మహాదేవ, హర, రుద్ర, ఉమాపతీ, యను
నివి మొదలయిన యీశ్వరుని దివ్యనామంబులందు నేకంబేని, ననేకంబేని,
యెవ్వాఁడు నిరంతరంబు జపియించునో; అతండు ధన్యుండు- పుణ్యాత్ముండు-
సకల సుర వంద్యుండు - నగు. అతండీ లోకంబున సకల భోగంబు లనుభ
వించి, యంతంబునఁ గైలాసంబుఁ జేరి, యందుఁ, జిరకాలంబువసించి పరం
బగు బ్రహ్మసాయుజ్యంబుఁ బొందు సత్యంబిదియు. ౪
మ. పరతత్త్వ ప్రతిపాదకంబయిన శ్రీ, పంచాక్షరీ మంత్రముం
గురు కారుణ్యము చేతఁబొంది కడుభక్తుండై శుచిత్వంబున
న్నరుఁ డెవ్వాఁడు జపించు వానినను గం,ధం బంట దైన్యంత భా
సుర పుణ్యాత్ముఁడతండు వానికి లభిం,చు న్భుక్తిముక్తుల్ భువిన్. ౫
సీ. దారిద్ర్య దుస్సహ, ధ్వాంత మహారవి, తేజంబు పంచాక్ష,రీ జపంబు
పంచ మహాపాప, పటుభుజంగ విహంగ, రాజంబు పంచాక్ష,రీ జపంబు

సకలేప్సిత వ్రాత సంధాన కల్పక, భూజంబు పంచాక్షరీ జపంబు
శశిమౌళి దివ్య ప్రసాద సంపాదన, బీజంబు పంచాక్షరీ జపంబు.

గీ. శాకినీ డాకినీ భూత, చము పిశాచ, రాజ భయదంబు పంచాక్షరీ జపంబు
కీర్తనీయంబు బహుజన్మ, కృతసుకృతస, మాజలభ్యంబు పంచాక్షరీ జపంబు.

వ. ఇందుకొక యితిహాసంబు గలదది వచించెద వినుండు. ౭

* కళావతీచరిత్ర. *

శా. కాశీనాథుండు వజ్రబాహుండను భూకాంతుండు చెల్వొందు బా
హా శౌర్యోజ్జ్వలుఁ డన్నరేంద్రునకుఁ గన్యారత్నమొప్పారఁ గళా
కౌశల్య స్ఫురణం గళావతి యనం, గానప్పరోజాస్య, తా
సౌశీల్యోన్నతియై జపించు నెపుడున్, సద్భక్తి పంచాక్షరిన్. ౮

క. ఆశీలవతిని మహితేశుఁ, గాశీశ నరేంద్రుఁ డడిగె, కౌశల్యమునన్
దాశార్హ పుణ్యదేశా, ధీశు బ్రాపించి యతనికిచ్చె బ్రేమన్. ౯

వ. అంత నాదాశార్హుండు కళావతిని విధిపూర్వకంబుగా వివాహంబయి పంచా
క్షరీ జప పరాయణయుఁ బరతత్త్వ నిశ్చయయు నైన యబ్భార్యతోడ నిజ
పురంబున కేఁగి విలాసంబున. ౧౦

క. అంతఃపురమున రాత్రిం, గాంతు నిశాంతాస్త్రవిద్ధ, గాత్రుండై భూ
కాంతుండు కళావతిన, క్కాంతను గదియంగఁ గౌఁగిలింపఁగఁ గోరిమదిన్. ౧౧

వ. హంసతూలికా తల్పంబునఁ బ్రియసతితోడ నర్మాలాపంబులు పలికిన. ౧౨

సీ. పతియింగిత మెఱింగి, పడఁతి నాథునిగని, గంభీర మృదుసూక్తి గరిమఁ బలికెఁ
బంచాక్షరీ సహస్ర, పాపవిధ్వంసిని, యమ్మంత్ర రాజ, మత్యంత మీవు
జపియింపఁ గానైతి, సతతంబు మధుమాంస, భోజివి పరవధూ, భోగరతుఁడ
వదిగాన నిస్పృహో, యవనీంద్ర! దొలఁగుమ, న్నంటకు, నిస్పృహ నగుదునేను

గీ. ననుచుసతివాక్యమాలించి, యవ్విభుండు, కాముసాయకపీడిత, గాత్రుఁడగుచుఁ
బలికెనో మృగేక్షణ! మూఢు, పలుకకపుడు, నీదుకౌఁగిలి దయసేయు, నెయ్యమలర.

క. భవదాలింగన మిప్పుడు, యువతీ! లేకున్న దేహ, మోర్వదు నాకున్
ధ్రువముగఁ గాఁపురఁ గౌఁగిలి, యువిదా! దయచేసి ప్రాణ, మొసఁగుము ప్రేమన్.

వ. అని యిబ్బంగిని బలికినఁ, బ్రియుని పలుకులఁ గొడంబడక, పడంతి పరా
ఙ్ముఖయై యున్న, మహీవరుండు మదనాతురుండై మగువను బలాత్కారం బు

నఁ గౌఁగిలించుకొనఁ బూనె నపుడు తద్దేహం బగ్ని జ్వాలవోలె దహించినఁ
బుడమిఱేఁ డులికి పడి యా చిలుకలకొలికి నట విడచి దూరంబుగ నె
డలి యెడలి బఱలక లడర, హాహా యని దుఃఖి తుండగుచు, ఇదియేమి య
ని య తండడిగినఁ గళావతి యిలాపతి కిట్లనియె. ౧౫

సీ. పాప భంజనిమైన, పంచాక్షరీ విద్య,జపియింప వైతివో, జనవరేణ్య !
సద్గురువకుఁ జేరి, సద్భక్తి నదిపొంది, పిదపఁ గౌఁగిటఁ జేర్చు, ప్రేమ నన్ను
నట్లుకాదేని పం,చాక్షరీ జప రా,యణ నన్ను సోఁకిన, ననలమట్లు
తాపంబుఁ గావించుఁ, దనమేను నిజమిది, యనపుడు సతివాక్య, మాలకించి
గీ. నృపతి యట్లన మన మున నిచ్చ యించి, పరదినంబున దాపన, వరుని గర్గు
బహుతపోనిధిఁ గాంచి,తత్పాదములకు, బ్రణతిఁగావించియంజలిబంధములర.
వ. అమ్మాత్ర రాజంబు వేడిన,నమ్మునీంద్రుండు దయాసాంద్రుం డగుచు నా నృప
తి కుపదేశించె నెంతయు. ౧౭

క. భూపాలుఁ డిట్లు మునిచే, శ్రీపంచాక్షరినిఁ బొంది, చెలు వలరంగా
దీపంబు వలన దీపము, దీపించినయట్లు వెలిగె, దివ్యతరముగా. ౧౮
క. అత్తరి నబ్భూపాల కు,లోత్తము దేహంబులోన, నుండి వెడలి ప్రో
ద్యత్తరపాతక కోటులు, మొత్తంబుగఁ గాక రూపములతోఁ జనియెన్. ౧౯
వ. అంత. ౨౦
క. పరిశుద్ధ దేహుఁ డగుచును, ధరణీశుఁడు చిత్తశుద్ధిఁ, దనరుచు నాస
ద్గురునను మతిగొని నిజము,దిరమున సుందరినిఁ గూడె, నెయ్యంబలరన్. ౨౧
క. అదిమొదలు ప్రతిదినంబును, సుదతీమణి గూడి నృపతి, సురుచిర తరమా
సదనంబున నమ్మునమునఁ బొదలె నెన్నంపుగ నభీష్ట, భోగాన్వితుఁడై. ౨౨
వ. ఇట్లు యథేచ్ఛను సకలభోగంబు లనుభవింపుచు, సుచరిత్రులైన పుత్రులం
బడసి చిరకాలంబు భూలోకంబున సుఖించి దేహాంతంబున నమ్మహీకాంతుం
డక్కాంతా సహితుండై నిరతిశయ సుఖ నివాసంబగు కైలాసంబుఁ బొంది
యందు బహుకాలంబు నసియించి, సాయుజ్య ముక్తిం బొందెనని సుడివి
సూతుండు వెండియు శౌనకాదుల కిట్లనియె. ౨౩

* ధర్మచంద్రనృపులచరిత్ర. *

మ. అనఘ ద్రావిడ సౌరాష్ట్ర దేశ మున మా,హాత్మ్యంబు ప్రోల్లాస ర
త్న విచిత్రోజ్జ్వల మందిరంబులు మహా,ద్ధామంబుతోఁ జాలిగా
నవని విద్యుకుండను నొక్కఁడు సుబు,ద్ధ్యాఖ్యుండు చెల్వొందు శా
స్త్రవిదుం డాతనికి న్దనూజుఁ డలరు, న్ధర్మాఖ్యుఁ డెంతేనియున్. ౨౪

వ. అతండు దశరథశర్మ యను పేర విరాజిల్లు. తత్పురంబున విపులాఖ్యుండను వేదాంత విప్రుండు వెలసిల్లుచుండు. ౨౫

క. అతనికి సుతులిరువురు ధీ, మతిమహితు లగ్రజుండు చంద్రసేనాఖ్యుండు ధ
ర్మానుచరితుండు నృపుఁ డనఁగా, ద్వితీయుఁ డలరారు జాబాలి తెరువు సన్యాసదై.

వ. ఆధర్ముఁడును, జాబాలియును. ౨౭

క. ఇరువురు వారలు పిత్రా, జ్ఞ పరిపాలన మొప్పఁ, జోడుఁ బాయక విద్యా
సర్వ్రాయణము నెలువారఁగఁ బెరుఁగుచు నుపనీతులగుచుఁ, బెంపుదలిర్పన్.

వ. బ్రహ్మచర్య వ్రతంబుఁ బూని నిరంతరంబు విద్యాభ్యాస రతులు నై, వినీతులును, బుద్ధి కౌశల్యాన్వితులును నై విద్యానందాఖ్యుండను యతీంద్రుఁ జేరి శుశ్రూషలు గావించుచు భక్తి సంయుక్తులై సదాచార నిష్ఠాగరిష్ఠత నుండి రక్షకు. ౨౯

క. యతివరుఁడు వారి భక్తికి, నతి హృష్టుం డగుచుఁ బలికె. నాచిత కరుణా
మతిమీరు బ్రహ్మచర్య, వ్రతమిది చాలింపుఁ డింక, వటు సహలారా! ౩౦

క. హరి చరణ నిధి ధ్యానము, పరిచిత సచ్చిత్సుఖైక, పరమోల్లాసం
బరి షడ్వర్గ నివాసము, సరిగాఁ జేకొనుఁడు మీరు, సన్యాసంబున్. ౩౧

వ. అనినఁ బరివ్రాజకు వచనంబులు విని వినయంబున నయ్యిరువురు జనకుల కవ్వి
ధంబున నెరిఁగి యావృత్తాంతంబుఁ దెలిపిన, ౩౨

సీ. విని యదియుక్తమౌ, విమలుండు మనమున, నంగీకరింపుచుఁ దనతనయుకు,
బ్రాణమిల్లి తనయున, కనుమతి యొసఁగెను, సన్యాసమున కటుఁ జాబాలి సేయఁ
దత్తరతఁ బ్రీపే, న్యాక్షిపితుండయి, బహు వివేకంబొప్ప, భక్తి సద్రమఁ
దగు మఖవిద్యానంద, యతివర్యు వలనను, జతురాశ్రమంబును, గరిమఁ గాంచి

గీ. స్వాశ్రమానుగుణాచార, మతిశయిల్లఁ, గామరోషాదులు వొలంగి, కందమూల
ఫలములు భుజించి యుపవాసముల, సల్పె, నిర్జితేంద్రియుఁ డగుచును, వార్యమహిమ.

వ. ధర్ముండను దనతండ్రిం జేరి సర్వశాస్త్ర తత్త్వజ్ఞుండగు విద్యానంద యతీంద్రుని వలన నేను సన్యాసాశ్రమంబుఁ బొందెద ననుజ్ఞ యొసంగుమనపుడు, నతని జనకుండగు సుబుద్ధి దుఃఖాకులిత మానసుండై ధర్మున కిట్లనియె. ౩౪

క. నావంశమునకుఁ బుత్రుండవు, నీవొకఁడవె గాక, వేర యొకరుఁ గలండో
గావున వివేకశాలివి, నీవెంతయు సన్యసింప, నీకిది తగునే. ౩౫

వ. పుత్రా! బ్రాహ్మణుండు గృహస్థుఁడై తనయులం బడసి, వలీపలిత విగ్రహుండై సన్యసింప వలయును. కాదేని పతితుండగు నిందకు నాదియును లేదు. అదిగా

ఘన నీవిప్పుడు సన్న్యాసాశ్రమంబున కర్హుండవు గావనినఁ, బితృవాక్యంబు విని ధర్ముండు దుఃఖితుండై కేవలంబుఁ జింతాక్రాంత స్వాంతుండగుచు నుండె నా సమయంబున. ౩౬

గీ. సకల శిష్యజనంబుతో, సాయమింద్రుఁడైనవారుణి భృగునటఁ గరుగుదెంచి
యమ్మునీంద్రుఁ గని సుబుద్ధి, యనియెబుద్ధి, మంతుఁడీతఁడు, ధర్ముండు మత్సుతుండు

వ. తానిపుడు బ్రహ్మచర్యాశ్రమంబున వసింపుచుఁ దుర్యాశ్రమంబుఁ బొందెదనని ప్రయత్నంబుఁ జేసెను. నద్దానిని వినుఁడు. వీఁడు, దక్క మత్కులంబునంబుట్టు డన్యుండు లేఁడు. బహుకాలంబునకు వీఁడొకండు నాకుం గలిగె. ఇక్కుమారుని కుచితబుద్ధి మీర లుత్పాదింప వలయు ననిన, సుబుద్ధి వచనంబులు విని తపోనిధియైన భృగు వుచిజన విధంబున నంతు ధర్ముని గని యిట్లనియె. ౩౮

గీ. ఆశ్రమంబులలో గృహస్థాశ్రమంబు, శ్రేష్ఠముగుగాన నో ధర్మ! స్వీకరింపు
మిది, గృహస్థుని కెన్నఁగ నీడు గారు, తడను జీవులు గారె యితరులు ధరణి. ౩౯

చ. సుర పితృ పూజ లింపెసగు, శోభిలు నగ్ని సపర్య లెంతయుఁ
గురు పరిచర్య సల్పనగుఁ, గోవిద బాంధు జనాళిఁ బ్రజా
దర కృతి సంఘటించు, సుత, దార గృహాది సమస్త భాగ్యముల్
పరగు గృహస్థ ధర్మమిది బాగు, చరింపఁగ నిజ్జగంబునన్. ౪౦

క. సన్నుత చరిత్ర! కులజను, గన్నియ నుద్వాహమగుచు, గార్హస్థ్యమునన్
వెన్నొందుము పితృ వాక్యా, చెన్నగు శ్రేయో విధాయి యిది మీఁదు మఱే.

వ. అనిన, భృగువచనంబులు విని ధర్ముం డిట్లనియె ౪౧

గీ. చంద్రసేనుఁడు మత్రాప్తిఁ, సఖుఁడు పొందె, నఖిలపూజితమైనతు, ర్యాశ్రమంబు
గానఁ దుర్యాశ్రమంబును, బూనవాఁడు, నభిరతి జనించు, సర్వప్రయత్నములను.

వ. అనిన ధర్ముని వాక్యంబులు, విని, భృగుండు తర్జనంబుఁ జేసి, ధర్మా! యుత్తమంబగు గృహస్థాశ్రమంబుఁ బొంది, స్వధర్మానుపాలనం బొనరింపుము ననుదినంబు పంచాక్షరీ విద్య జపింపుము. చంద్రసేనుని కంటె, నీకధిక ఫలంబయ్యెడు నని, వలికి పంచాక్షరీ మహావిద్య ధర్మునికుపదేశించి, విధ్యుక్తంబుగా వివాహంబుఁ జేయించి, మునీంద్రుండు క్రమ్మఱ నిజాశ్రమంబు నకుఁ జనియె. ౪౪

మ. మతిమంతుండగు ధర్ముఁ డవ్విధమునన్, మహానీంద్రు సద్వాక్యప
ద్ధతిఁ గార్హస్థ్యముఁ బొంది దివ్యముగ సత్పంచాక్షరీ విద్యనుం

తేతముక్తిఁ జపించుచున్నను వయు. ద్వారకా పురా స్థితుఁడై
సుకులంగాంచి, గృహస్థ ధర్మమునందు, నిర్వర్తించి తానేయనుక. ౮౫
వ. అంత నొకకాలంబునఁ దద్గ్రామంబునకుఁ జంద్రసేన యతీంద్రుండరుదెంచి, ధ
ర్మునిఁగని బాల్య స్నేహ వశంబున నిట్లనియె. ౮౬
సీ. సర్వ దుఃఖహరంబు, సన్యాస మొందక, యేలకో గృహస్థువైతి, వింటువలన
నీకేమి ఫలమబ్బె, నిజన్మ మిదివ్యర్థ, మమోఘ గృహస్థుండ, వగుటఁజేసి
సన్యాసమునకును, సనుమెట్టి సర్వమ, ధనివర్తినొంటని, ధర్మమహిమ
నీయాశ్రమంబేమ, నెంతేని నైకొను, మస్తర శోకవా, ర్ధోధి దాటి
గీ. దాన ధర్మ్యాడనై తిని, గాన శ్రేష్ఠ, మనసుఁ సన్యాసి మంబిక, యవని ధర్మ!
ఘనతపోబలమునమస్ప్రంగనవాని, సురలు వశవర్తులగుదురు, సువ్వనాను ౮౭
క. ఆకర్షింతురుగాదే ? పాకారి ప్రముఖ దివిజ, పంక్తిని నిటకుఁ
లోకమున యతి మహత్వము, నీకుం దెలియంగ వచ్చు, నేనూవిబుధా!. ౮౮
వ. అనుడయ్యతీంద్రుని వాక్యంబులు విని, ధర్ముం డిట్లనియె. ౮౯
క. ఏను గృహస్థుడ నయ్యును, గానను శోకం బొకింతఁ, గాంతును సుఖమెం
తేనియు నాకున్నకర్మము, ఖానేకను పర్వవర్మ్య, లాదటు వకగుల్. ౯౦
వ. అని పలికిన ధర్మునిఁగని చంద్రసేన యతీంద్రుం డిట్లనియె. ౯౧
శా. జోకన్నాదుత పోమహాత్మ్యమున నిచ్చోచ్చిష్టజ రాధ్యక్షుం
న్నాకర్షించెదఁ జూడుమంచు మదిలో, ధ్యానించె నయ్యింద్రు స్వ
ర్లోకాసుని నాతివచ్చెనట శక్రుండుఁ దయాంబొప్పన
ప్పాకారిఁగని యయ్యతీంద్రుఁడు మహా, భక్తిన్నుతిం జేయుచుఁ. ౯౨
వ. ఆతనిం బూజించి, క్రమ్మఱనాకంబున కనిచె. అంతస్వ ధర్మనిష్ఠుండగు ధర్ముం
డును బంచాక్షరిని జపించి సురాధ్యక్షు నిందలఁచె. అపుడప్పం చాక్షరీ మం
త్రబలంబున బలసూదనుండు శీఘ్రంబునవచ్చి, ప్రదక్షిణ పూర్వకంబుగా ధ
ర్మునికిం బ్రణమిల్లిన సద్ధర్ముండు సంభాషించి బంభారింబనిచె. ౯౩
చ. అదిగని చంద్రసేనుఁడుమ, హా యతివర్యుడు విస్మయంబునం
బొదలుచుఁ బోయిధర్మసుర పూజ్యుని, బన్మ భవన్ని తామహుఁ
విదితముగాఁ గనిచ్చటికి, వేగమ బిల్వను వచ్చెనేనిమె
చ్చెదను భవన్మ హామహిమ సిద్ధికి నావిని ధర్ముఁ డెంతయుఁ. ౯౪

వ. మగుడి భయభ్రాంతుండై, యట్లని సకలలోక నిర్మాతను ధాతనుం దలంచె.
తలంచిన మాత్రంబున నత్తమ్మిచూలియరుదెంచి భూసురోత్తమునకుం బ్ర
సన్నుండై సంభాషించి బ్రహ్మ తన నిజనివాసంబుఁ జేరెనంత. ౫౫

ఉ. ధర్ముఁడు చంద్రసేనుఁగని, తావకయోగ బలంబునన్విధిన్
జేర్చిని బిల్వఁబుచ్చితి? కి, మెచ్చెద నీమహిమంబు నాపుడున్
ధర్ముని వాక్యముల్వినియు, దారత పోసిధి చంద్రసేనుఁడున్
నిర్మలహేళా విభుఁడలంచెఁ, గేవలమద్భుత మానసంబునన్. ౫౬

వ. ఇట్లనవతలంచు దలంచినఁ బద్మగర్భుండు ప్రసన్నతఁ జనుదేర కుంఠితసకలజ
నంబు లద్భుతధర్ముని మహిమంబునకు మెచ్చి సాక్షాత్తుత్తించుచుఁ గొని
యాడి రంతయు. ౫౭

గీ. చంద్రసేనుండు దడిగని, సాధ్వసంబు, మదిని బొడమగధర్ముని, పదయుగమున
నెఱఁగి యద్భుతమహిమ గని, కేల్మొగిచి, కడియు దెలుపును బాల్యసౌహార్ద్ర మొప్ప.
వ. అనిన నయ్యతి వచనంబులు విని ధర్ముండిట్లనియె. ౫౮

సీ. పంచాక్షరీ మంత్ర, బలమున నాకిట్టి, మహిమ వాటిల్లెనే, మంత్రమేని
యమ్మంత్రమును నీకు, నిపుడుపదేశింతు, మాహాత్మ్యంబు శోభుండు హరుండుదక్క
నన్య కెఱుంగఁ జేర, నిదె దబ్బ వాక్యంబు వినియతి, వర్యుండు విన యమునను
ధర్ముని వేడి సద్భక్తి నెంచ వాక్షరీ, మంత్రమును గ్రహించి, మానసమున
గీ. సంతతముఁ జపియించుకొనుచు శాంతిదనర, ధర్మమోడఁడీనమ్మక్తి, దశను జెంది
భువిని జరకాలము సుఖించి, భూరిమహిమ నంతశివలోకమును జెంది, హర్షమెసంగ.
వ. అంతనఖిలభోగంబు లనుభవించియు నింకఁగొన్ని దినంబులకు ధర్మునితోడ
నా చంద్రసేన యతీంద్రుండు శివసాయుజ్యంబుఁ బొందెనని చెప్పి సూతుండు
మఱియు మౌని పుంగవుల కిట్లనియె. ౬౦

* సూర్యశర్మనికథ. *

గీ. వినుఁడు పంచాక్షరీకథ, వీనులలర మౌని వరులార వేడ్కఁ బొండు, మహిఁ జెలంగు
కాశికాఖ్యంబు పట్టణంబు, కమనంబు విక్రమాహ్వయనగరంబు, వెలయుచుండు.
ఉ. అప్పురి సూర్యశర్మ యన, నంచిత సద్గుణ శాలిభూసురుం
డొప్పు, మహాత్ముఁ డావ్విజుడు, లోత్తముఁడుత్తమోడ విరోధి యాచునె
ల్లప్పుడు మానసుండన ధరామర వంశుఁడు వేడుకం దుదా
నప్పుట భేదనంబున మహాకపటంబు దలిర్ప వర్తిలున్. ౬౩

వ. అర్ధరాత్రంబున, సూర్యశర్మని వంచనఁ దక్క, సులభంబుగ జయింపఁ గూ
డదని యాలోచించి యొక్క నాడతనిం జేరి. ౬౪

క. మీకొకశత్రుఁడున్నాఁడు, మీకిపుడే శుశ్రూషను ఘటింతు, నెంతయుమీ యా
దేశంబును [illegible], [illegible]పుము నన్ను, పలయు, కృత్యము లాదుర్. ౬౫

వ. అనిన, నతని వాక్యంబులు విని, సూర్యశర్మం డట్లన యంగీకరించి, తదా
ది మౌనము [illegible] విశ్వాసంబుఁ జేయుచుండె నెంతయు. ౬౬

క. వంచకుఁడై [illegible]బీ క్షించుచు సనమ్మాన ముండు, కిల్బిష మతితోఁ
[illegible] యొకతఱి,సంచిత ధర్ముండను సూర్య, శర్మునికనియెన్.

ఆ. గిడనపలయు రా[illegible], గను హెచ్చరికతోడ, నిద్రవిడిచిమనము, నీవుగృహము
[illegible] నుండి, [illegible]బెబ్బులి, గ్రామమునకునవచ్చెఁ గాననుండి. ౬౮

వ. అని [illegible] కృత్యాస్పదుండగు మౌనముండు, మందిరంబు వె
లుపట, నొక [illegible] వ్యాఘ్ర చర్మంబుఁ గప్పి వ్యాఘ్రుంబిదె యరుదెం
చెనని [illegible] సంహారింపు మని ధను వొసంగిన, నతండ
[illegible] చానింగని, వ్యాఘ్రుంబ యని నిశ్చయించి, నిశి
[illegible]ముపు తచ్ఛర విదళిత గాత్రుండై నెత్తురోలు
[illegible]ప్రాణంబులు విడిచె. ౬౯

గీ. మఱియు [illegible], మ్మాన దుండు, వ్యాజ మున సూర్యశర్మని యతివ యున్న
యా[illegible],మాపురోట్లు, ననివొవంచనాప్రౌఢిమ, యతిశయిల్ల.

క. చోర [illegible], భూరి తరంబగును నీవు, పుత్రుని శయనా
గారం [illegible], సారెను హెచ్చరిక దనర, సాధ్వి! శుభాంగీ!. ౭౦

వ. మఱియు [illegible] నీనంద నుండు భార్యాసహి తుండై వసి
యించుచుండ, [illegible] పుత్రుని గృహంబు నకుఁ దజ్జననిం బనిచె అంత
సూర్యశర్మని [illegible] భార్యా సహి తంబుగాఁ బుత్రుని నుం
డఁ బనిచి, [illegible] మౌన దుండతని తోడ. ౭౧

గీ. హితుఁడుమపోలె నొకుపదేశ, మిట్లుచేసె, నెవ్వఁడేనిటఁ బిలిచిన, నీవు పలుక
వలదు, మౌనంబుదాల్చి, వనితతోడ సావధానంబుగవసింపు, సదనమునను.

వ. అంత నక్కపటాత్ముండుసూర్యశర్ముడున్న యచ్చటికి వచ్చి "నీగృహంబు
నదురాత్రుండొక జారుండరు దెంచిన, వానితోడ నీభార్య, నర్మాలాపంబు

లు నెలంగ నున్న యది; యే నిప్పుడుగంటి; నీవును నిస్సందేహంబు గాఁగనిత
గిన శిక్షఁ జేయ వలయు" నని పలికి నిశితంబగు ఖడ్గం బొసఁగి, యమ్మందిరం
బున కతనిం దోడ్కొని దెచ్చె నప్పుడు. ౭౪

ఉ. మానదు మాట సత్య మని, మానస మందును విశ్వసించి, సు
జ్ఞానుఁడు సూర్యశర్ముఁడుని, జప్రమ దప్పలి చెం దదుక్తిఁద
త్సానుఁడు వీనులన్నియుఁ, దొయ్యలి తోడను మంటి రంబునన్
మానముఁ బూనె బోధ మహి, మంబునఁ గాలము దగ్గ రించుటన్. ౭౫

వ. అప్పుడు సూర్యశర్ముండు, గృహంబు కప్పు భేదించి చొచ్చి ఖడ్గంబు గొని
జారుండే యనినిశ్చయించి, కుమారుని గోడలిని బరిమార్చెఁ గ్రోధంబున. ౭౬

గీ. అంత నారాత్రి చనిన, గృహంబు వెడలి, సూర్యశర్ముండు సను దెంచి, సు
తు గృహ మున
వెడలునిజసతిని ప్రభాత, వేళఁ జూచి, బహువిచారంబుఁ జెంది ప్రాణంబునందు.

వ. అతిరయంబున నాత్మ సదనంబున కరిఁగి, యందు ఖడ్గ హతంబున వధూ స
హితంబుగా హతుండైన సుతునింగని, యధిక మోహ శోకా విష్టుం డగుచు
భూవలయంబునఁ బడి, దుఃఖంబున నత్యుత్త మంబగు పంచాక్షరంబు పెద్ద
యు నుచ్చరించి, ధైర్యమ వలంబించి, చని, యవ్వల శస్త్రనిహతయై రుధి
రంబు దొరుఁగ నేలంబడి యున్న ధేనువుంగని, యత్యంత దుఃఖా కులితమా
నసుండై మఱియు బంచాక్షరీ పరమ మంత్రంబుఁ జపియించె నెంతయు. ౭౭

శా. అంత న్మానదుఁ డప్పుడు న్ద్విజసమూ, హంబున్న యచ్చోటిక
త్యంతంబుంజని, "సూర్యశర్ముఁడు ప్రభా, తంబుదుఁ గ్రోధోజ్వల
స్వాంతుండై సుతుకోడ లింగెడపె గో, సంహారముం జేసెహా
యెంతేనిన్ బహుపాపి, వీనినికమీ, కెట్లు న్సహింప న్దగున్. ౭౮

వ. శీఘ్రంబున నిద్దురాత్ముని బహిష్కరించి, యీగ్రామంబు వెడల నుచ్చాటనం
బు సేయింపుఁ డ"న, మానదుని వచనంబులు విని, తద్గ్రామ వాసు లందఱు
తదీయ కృత్యంబు లంగని, కోప సంయుక్తులై మహా పాప భయంబున సూ
ర్య శర్మునిం బిలిచి యిట్లనిరి. ౮౦

క. ఘోరమగు దురిత మిదిని, ష్కారణముగ సూర్యశర్మ, సలుపగ నగునే
యూరువిడిచి, చనుమవ్వల, నూరక కాదేని, నాజ్ఞ నొందెద వీవున్. ౮౧

వ. అనిన వారివచనంబులు విని సూర్య శర్ముం డిట్లనియె. ౮౨

క. జ్ఞానముచేఁ జేయలేదిది, యేనజ్ఞత చేతరాత్రి, నిద్దురి తంబుల్
గానక చేసితి సువ్వే, భూసిర్జరులార! యనృత, మున్నలు కుమనే. ౫౩

క. ప్రాతః కాలంబున ని, శ్చేతను లగు వీరిఁజూచి, శివశివ యనినా
చేతోంబుజ మునఁ దలఁచితి,పాతక మెక్కడిది నాకు, బ్రాహ్మణులారా! ౫౪

వ. అనిన భూసురు లిట్లనిరి. ౫౫

గీ. నీకుదురితంబు లేనిది, నిక్కమేని, ధర్మమూర్తి యీావృషభుఁడు, దానువచ్చి
మెసవు గాకను నీచేతి, కసవు గొనుచు, ననుడువారల వచనంబు లాలకించి.

ఆ. వె. సూర్య శర్మఁడనియె నార్యులతోడను, జేతనుండు వృషభుఁడీతఁ డిపుడు
చేతికసవు గొనుచు, శ్రీఘంబు మెసవుట, కలుష శోధ నంబు గాదు సువ్వె.

వ. ఇఁక నవ్విధం బెట్లంటేని. ౫౬

క. శ్రీమత్కేదా రేశ్వరు, హేమప్రాకార సంస్థ, కృత్రిమ వృషభ
స్తోమ మరుదెంచి యచ్చటఁ, గామితముగ మెసవె నేని, ఘూసంబెలమిన్. ౫౭

వ. అపుడు నాకుం బాప శోధ నంబగు ననిన, నతని వాక్యంబులు విని, బ్రాహ్మ
ణు లట్లన యంగీక రించిరంత సూర్య శర్ముండు తృణంబు తేరంబనిచి, కేదా
రేశ్వరు సన్నిధానంబున నునిచి,బద్ధాంజలి పుటుండై శివమంత్రంబు దలంచుచు.

సీ. ప్రాకార సంస్థిత, బహుమ హోక్షములార, చిత్రలిఖిత వృషభ, శ్రేష్ఠు లార!
గోపురకీలిత, గోస మూహములార! శంభు పదధ్యాన, సక్తులార!
పంచాక్షరీజప, పరమ పావనులార! పరతత్త్వ భావనా, నిరతులార!
యిపుడు పంచాక్షరీ, జపి తనునన్ను హ,త్యాసముద్భవ దోష, మంట దేని

గీ. ఘూస మిది మీరు, మెస వుడు, గరిమ వచ్చి, యనుచుఁ బ్రార్థించి యమ్మంత్ర
మును జపింప
నదియు విని యంద నుండెడి, నఖిల వృషభ, సము దయము లేచిచను దెంచె
సత్వ రముగ. ౬౧

క. ఘూసంబు లచట మెసవివి, భాసిల నిడిగోమ, యములు పరువిడి రంకెల్
వేసికొనుచునట నబ్బా, మీసురులఁ జూచికొనుచు, మేనులు వొదలన్. ౬౨

క. వచ్చి ప్రదక్షిణ మొప్పఁగ, మచ్చికతో సూర్యశర్మ, మైమూర్కొనితా
మచ్చటి సకల జనంబుల, కచ్చెరువుగమగుడి చేరె, నాత్మ పదంబున్. ౬౩

క. కనుగొని సకలంబది యును, మనమున భయ మందివిప్ర, మాడలి యపుడున్
ప్రణమిల్లి సూర్యశర్మున, కనఘుండవు, సైపుమన్న దప రాధంబుల్. ౯౮

ఆ. వె. ఓమహీసురేంద్ర, నీమహామహిమంబు, నెవ్వడెరుగ నోపు నిద్ధరిత్రి
పరమ పావనంబు పంచాక్షరీ మంత్ర, జపము నీకునిపుడ, సఫలమయ్యె. ౯౯

వ. అని యమ్మహాత్ముని సంస్తవం బొనర్చి యాయుర్వీ గీర్వాణులు బద్ధాంజలి
పాణులగుచు, నిలచి రంతయు. ౯౬

ఆ. వె. అప్పుడతని భార్య, యనుప మగుణశీల, విభున కనియె దేవ, నృషభ సమితి
యిదియు వచ్చెమొస నె, తృణముసీ పంచాక్ష, రీ జపంబు వలనఁ దేజ మెసగ. ౯౭

వ. అజ్ఞాన వశంబున పాతకులగు నమ్మహా సుతులును, మృతియగు ధేనువును, శీఘ్రం
బునఁ బంచాక్షరీ మహిమంబునఁ బ్రదికింపుమనుండు, తద్వచనములు విని, మతి
యు నబ్భూసురుండు పంచమహా పాపవిధ్వంసిని యగు పంచాక్షరి జపించిన,
జనులకు పునర్జన్మంబు లేకుండుట ధృవం బేని, శీఘ్రంబ నిద్రమేల్కొనిన యట్ల
లేచి, రండనియాజ్ఞకిం పాస్యుండగుచు నప్పరమమంత్రంబు జపించెనప్పుడు, సంజా
తచేతస్కులై కొడుకులు కొడుకును ధేనువును, తోడనే లేచియువచ్చి రంతయు. ౯౮

మ. కనియా యద్భుత మెల్ల భూసురులు హృత్కంజాబులన్ రంజిలన్
ప్రణుతుల్ చేసిరి వృద్ధు నీతఁడనుచున్, భావంబునన్నిశ్చయిం
చిని తాంతంబు తదాజ్ఞచే స్వగృహముల్, శీఘ్రంబునం జేరిరం
తను, ధీరుండల సూర్యశర్ముఁడు సముద్యద్భక్తి నెంతేనియున్. ౯౯

వ. పరమంబీ పంచాక్షర మంత్రంబు జపించినఁ జిరకాలంబు పరమానందంబు
న యభీప్సిత భోగంబు లనుభవించి, యనంతరంబ, యతండు పుత్ర మిత్ర
కళత్రాదిస్వ జన సమేతంబుగా, దేవర్షిగణ జుష్టంబు నతి శోభనంబు నగు
విమానంబు లధిరోహించి, దేవదుందుభి నిస్వనంబులు మెరయ, బుష్పవర్షం
బులు గురియ, శివలోకంబుఁ జెంది, యందు బహుకాలంబు రుద్రగణంబు
లతోడ నుండి శంభు సాయుజ్యంబుఁ జెంది రంతయు. ౧౦౦

చ. అతనికి శాస్త్ర వుండవుడు, రాత్ముఁడు మానముఁ డంత గుందుచున్
వితతభయాప్తి దేశమిది వీడ్కొని, వేరొక దేశ మందిసం
తత మశనంబులేక నతి, తాపము బొందుచు లోక బాధల
న్నతుఁ డయి క్రాలు చెంగటికి, నేగి మునింగెను శౌర వంబునన్. ౧౦౧

వ. అది గావున మత్స్యాంశేష్ఠులారా, పంచాక్షరీ జపపారాయణముద్వేషించిన,వారలు మహాపాతకి సంయుక్తులై ధృవంబుగ నరకంబులు గాంతురు. పంచాక్షరీ జప పరునకు సుహృజ్జను లగు వారు, పుణ్యా కార వంబునఁ, బరమానంద భరితులై యనుప మంబగు శివలోకంబుఁ బొందుదురు; గాన, పంచమహాపాప విధ్వంస కంబగు పంచాక్షరీ మంత్రంబతి ప్రయత్నంబున సకల జనంబులు నిత్యంబు జపింప వలయు. ౧౦౨

క. అని పంచాక్షరి మహిమం, బన యము వర్ణించి సూతుఁ, డని యెన్మఱియున్ మునులకుశ్రవణా నందము,దొనుకగ,రమణీయ తరసు,థారస ఫణితిన్.౧౦3

వ. మునీంద్రులారా! పవిత్ర తరంబులగు శివ నామంబు లెఱింగి, జ్ఞానంబున నేని, నజ్ఞానంబున నెవ్వరేని యుచ్చరించిన నప్పుణ్యాత్ములు శివ లోకంబుఁ జెంది శివ సాయుజ్యంబుఁ బొందు దురది యాశ్చర్యంబు గాదు. అజ్ఞానంబున నుచ్చరించి, యనేకజనంబులుశివలోకంబుఁజెందిరి. వారిలోఁగొందఱనుడివెదవినుండు.

* వీర్యవంతునికథ. *

మ. జగతి స్నాతమ సాంజ్ఞికంబైన దే, శంబందు సంశోభిలు
న్నగరంబొక్కటి కంతుకాఖ్యఁ దనదు,న్వ్యాళుండ నానప్పుడిన్
జగతీ నిర్జరుఁ డొప్పు పాపరహిత, స్వాంతుండు దుష్టాశయుం
డగు పుత్రుండు జనించె నాతనికి నాఖ్యన్వీర్య వంతుండనన్. ౧౦౪

వ. అతండు మహాపాప వర్తనంబున మద్యపాయియు, మాంస భోజియునై ద్రవ్యలోభంబున మద్య మాంసాది విక్రయి యగుచు నివ్విధంబున నద్దురాత్ముండు ద్విజాచారంబువిడిచి హీనాచార రతుండై చిరకాలంబు జీవించె. అంత నతనికి నంత్య కాలంబరు దెంచిన నప్పు డతని తనూజులు శయన సవిధంబు జేరి యడిగి రెంతయు. ౧౦౫

క. మన కెవ్వఁ డొసగ వలయును, మన కెవ్వనికియ్య వలయు, మఱిఋణమిపుడున్ వినియెదము దెలుపు మనవుడు,జనకుఁడు తనయులకుఁజెప్పె, సర్వంబదియున్.

వ. పుత్రు లారా! వినుండు, మాంస విక్ర యంబు వలనను, మఱియు మద్య విక్రయంబు వలనను, దన కొసంగ వలసిన ఋణ మందఱు దీర్చిరి. తా నొక్కనికి నొసంగ వలయు. మద్యంబు పూర్ణంబుగ శివంబని పలుకుచుఁ బ్రాణంబులువిడిచె నప్పుడు. ౧౦౭

గీ. అతిభయంకరాకారులై,యరుగుదెంచి,యతనిగొనిపోవయముదూత లాతుఱంబ శివభటులు వచ్చియాయుధ శ్రేణివారి,నందఱనుదాడనమొనర్చి రలఘుపటిమ.

వ. అంత నయ్యమ దూతలు భయంపడిశీఘ్రంబునఁ గాలుని జేరి యవ్వృత్తాంతం బుఁ దెలిపిన. ౧౧౦

గీ. వెడలికాలుండునిజభటావృతుండగుచు, భయదముగఁదద్గణాధీశు, పరిసరమున కరుగుదేశంకరభటాళి,యతనిగాంచి,గొట్టితత్సైన్యములనుది,క్కులకుఁ దరిమె.

వ. ఇట్లువైవస్వత సైన్యంబుల దరమియాశివకింకరు లంతఁ గాలుండు లయంబున కుఁ బ్రధానపురుషుఁడని యెఱిఁగి యక్కాలుని తదీయ పాశంబుననే బలాత్కారంబున బాధించి తెచ్చి కైలాస శైలంబున కధోభాగంబున నొక గుహాంతరంబు జేర్చిరి. మునీంద్రులారా! యముండు గనంబడఁ డేని, వారల చేత నిహతుండగు. ఇందుకు సందియంబులేదు. కాలుండు ప్రధాన పురుషుం డగుటంజేసి యతనికిఁ బ్రాణంబులు మన్నించి రంతయు. ౧౧౨

చ. భవభటు లంతవాని కుజ, బద్ధుని జేసి విధించు పాతకీ
జవమున, వీర్యవంతు, ద్విజ, సత్తము, దోడ్కొని దెచ్చి దివ్యమై
భవమగు శంభులోకమున, భర్గుని సన్నిధియందుఁ జేర్చియా
శివుని యనుజ్ఞఁ గ్రమ్మఱను జేరిరి వారుని జాలయంబులన్. ౧౧౩

క. శివసారూప్యము గాంచుచు, నవనీసుర వర్యుఁ, డాతఁ, డఖిలేశు సదా
శివు, శంభు, మహాదేవుని, నవిరతము భజింపుచుండె, నంచితభక్తిన్. ౧౧౪

వ. అప్పు డజాపతి యను పేర ప్రసిద్ధంబైన మేరు పర్వత శిఖరంబు నందు, సుఖాసీనుండగు మహాదేవుని సేవింపఁ, జనుదెంచి, దండ ధరుం డచ్చట, దూత ముఖంబునఁ, గాలుని, వృత్తాంతంబెఱింగి, మహా దుఃఖంబున, విచారాక్రాంత మానసుండై శీఘ్రంబునం గైలాసంబుఁ జేరి, యందు నంది కేశ్వరునకు, విజ్ఞాపనం బొనర్చె నెంతయు. ౧౧౫

* నందీశ్వర యమ సంవాదము. *

ఉ. అంతట నంది కేశుఁడుభ, యాన్వితు నాతనుఁ జూచి పల్కెఁబ్రా
ణాంతమునందుఁ బుణ్యతర, మాశివనామ మితండు జహ్వాన
త్యంతము నుచ్చరించెఁ, బ్రథితంబుగ నాసుకృతోన్న తిన్నిశా
కాంతవతంస రూపమును, గాంచి, భజించెనుమోక్ష సంపదన్. ౧౧౬

వ. దండధరా! యీయర్థంబు నందు నీవు సందేహింప వలదు. జ్ఞానంబున నేని, నజ్ఞానంబుననేని, పాపవిధ్వంసకంబగు శివనామంబు ప్రాణోత్క్రమణ సమయం

బున మహాత్మ్ము లెవ్వరేని(బలికిన నప్పుణ్యా శీలుల దండింప నీకధికారంబు లే దు. ఈశ్వరాజ్ఞ యీవిధంబున నున్నది. లోకంబున ననుభవంబుగాని యర్థం బందు గదా? ప్రాణులకు సందేహింప వలయు నెంతయు. ౧౧౭

క. అనుభవ మయ్యెను నీకు, న్ననుమరచితె యిపుడు, నీవు మోహంబున శం భునినా మోచ్చారణమహి,మను, మగుడీనచింపుమడియు,మనమున శమనా!

వ. మున్నొక మహా పాపాత్ముండు వ్యాధుండు మృతుం డగుటయు, నాసమయం బునఁ జిత్రగుప్తుని బిలిచి ధర్మ మార్గ నిరతుండ వగు నీవు ధర్మాధర్మ విచార ణంబుఁజేయు నయ్యెడ. ౧౧౯

గీ. ఆత్మ లెన్న విచారించి, యనియెనీకుఁ, జిత్ర గుప్తుం డితం డేమి, సేయ లేదు ధర్మలేశంబుమజ్జిప భా,తసమయమున లేచిప్రతి దినము వనస్థ,లిం(జరించి.

వ. దుర్మార్గ వర్తనుండై యక్కిరాతుండు ద్రవ్య లోభంబునఁ బథికులఁ గొందఱ వధించి, కొందఱ బాధించి తెచ్చికొందఱఁ బ్రహరించి, మఱియుఁ గోపంబునఁ బరుల ననేకులం గూడి " పథికాన్ప్రహర ఖడ్గేన సంహార, ధనాన్యాహార"య ని నిష్ఠుర భాషణంబులు పలుకుచు మద్యపాయియు, మాంస భక్షకుండునై గర్వంబున నుండు. పెక్కుమాట లింకేమి? యిద్దురాత్మునకుఁ బుణ్యా బొకిం తయు లేదు. కావున, వైవస్వతా! నీవు కింకరుల చేత వీనికి శిక్షఁ జేయింప వ లయు.ప్రాణోత్క్రమణ కాలంబునఁ దన పుత్రులు జీవనోపాయంబడిగినఁ "ప్ర హరాహార సంహర " యని సర్వఘాత కుండిప్పాపి ప్రాణంబులు విడిచె ననిన.

క. వినినీవు మదివిచారం, బెన యగనో చిత్రగుప్త!, యీతని యందుక్ తనకుఁబ్రభుతసాగదుశం,భునిసారూప్యంబుఁబొందు, పుణ్యుఁడితఁడనాం. ౧౨౧

గీ. దూతలార! మీరు, దుర్బుద్ధిఁబోవక యిమ్మ హాత్ము విడిచి, యిపుడు వేగ మునను రండునాకుఁ,బూజనీయుఁ డితండు,పుణ్యా తముఁడు శంభుఁ బూజ జేసి.

వ. ప్రాణోత్క్రమణ కాలంబునఁ బ్రహరా హార సంహర యని మహేశ్వరు నా మోచ్చార ణంబుఁ జేయుచు మృతిఁ జెందెనని పలికి నీవుమహా భయంబునన తనికిఁ బ్రణమిల్లితి గాదే? నాడుతాదృశ శంభు నామస్మరణ వైభవంబు సావ ధానంబుగాఁదలఁచికొని యప్రమత్తుండవై యుండ వలదే? విను. దండ ధర! శంకర కింకరులారా! పుళిందుని దివ్య విమానంబునఁ శ్రీమత్కైలా సాచ లంబునకుఁ దోడ్కొని పోయి, శివసన్నిధి నుంచవారలంత యథాస్థానంబు

లకరిగిరి సుమ్మీ. పూర్వంబున నని యిట్లు నుడివిన శైలాది వచనంబులువి
ని శమనుం డిట్లనియె. ౧౨౪

గీ. ఏనునీశ్వర సేవకుఁ, హేను గిరికిఁ, జనితి నేనుండ లేను స్వస్థాన మునను
నతని యెడనాకు నధికార, మెటులజెల్లు, మఱతు నే,శంభు నామంబు, మహి
మ మదిసి. ౧౨౫

వ. కాలుండిట్లు తండు పరాత్పరుండగు శంకరుని నామోచ్చారణ మాహాత్మ్యంబె
రుంగఁడు. కావున శివగణంబులచేత బాధితుం డయ్యె, వీనికటాక్షించిరక్షించు
మనవుండు, వై వస్వతు వచనంబులు వినినవ్వి మఱియు నతని కిట్లనియె. ౧౨౬

గీ. అమ్మహా కాలభటులు, క్రోధమునఁగాలుఁ, బట్టిబాధించి తెచ్చిరి, పటుబలమున
నతని యొద్దకు వెసఁబోయి యాగ్రహులకును, బ్రణుతిఁ గావించి మదనుజ్ఞఁ,
బరగఁ దెల్పి. ౧౨౭

వ. శీఘ్రంబతనిచేత కాలుని విడిపించి కొని పొమ్మనిన విని సమువర్తి, యవ్విధం
బునఁ జనిమహా కాళునకు, నందికేశ్వరు వచనంబులు విన్నవించిన. ౧౨౮

గీ. అమ్మహా కాలుఁ డాలించి, యముని కోప, మునఁ గనుంగొని, మరచితే పూ
ర్వవృత్త
మిప్పుడోరిపరాశయమున నెదభయంబు, దోషవిహీయది భానుసు, తుండు వలికె.

గీ. మరవలేనుమహాకాళ మనమునందు, పూర్వవృత్తము నాతత, మును దలంతు
ననియెనాపుడుసూతుని, గనిమునీంద్రు, లధికవినయంబుతోఁ బలికి, రనఘచరిత.

వ. అమ్మహా కాళుండు పురావృత్తంబేమి యనియడిగిన, యముండు తామనం
బున మరువలె దయ్యెననిపలికి నవ్వృత్తంబు మాకుఁదెలియఁజెప్పుమనవుండు
మునీంద్రులకు సూతుండిట్లనియె. ౧౩౧

* కౌశికునికథ. *

క. సౌరాష్ట్రి దేశమందునఁ, బారుఁడు తీవ్రదుఁడనంగ, భాసిలు నొకడుః
భూరి ధనుండాతనికిఁగు, మారుఁడు కౌశికుఁడనంగ, మహిఁదనరారుః. ౧౩౨

వ. అతండు మహాఖలుండును, తస్కరుండును, దురాలయుండును, నిరంతరం
బు మద్యమాంసాది భోజనుండగుచు, దాదృశులగు సమాన వయస్కుల
గు శూద్రులం గూడుకొని, నిత్యంబు విహరింపు చుండు. అద్దురాత్ముండు
పాలకారియగు నొక్క యంత్యజునితోడ స్నేహంబును గావించి, లజ్జావివ
ర్జితుండగుచు చండాలోచితంబులగునాహారంబులు భుజింపుచుండు. ౧౩౩

క. ఒకనాఁడు వాఁడు, చండాలకు లాంగనం(...), తదీయలావణ్యము మె
చ్చి కపట మార్గంబున సా,రెనునడి చెన్దానితోడఁ బ్రియము మెస గంగన.

వ. ఇట్లు దుర్మార్గంబున నడువఁ, దత్పతి చండాలుం(...) నిన్నని క్రోధ
విహ్వాలుండగుచు నిజభార్య తోడ నద్దురా చారుఁ బాధి(...) తాడనం బొన
ర్చి, నిశి తంబగు ఖడ్గంబున దానివిశేషంబులు ఛేదింప దానం ఖలుండు దుః
ఖాకులుండై కొన్ని దినంబులు జీవించి, యంత మృతుం డగుటయు, యమ
దూత లపడెంచి, వాని బాధించి గొనిపోవు సమయంబున. ౧౩౬

సీ. శివ కింకరులు వచ్చి, శీఘ్రంబు బాధంబు, విడిపించి యమ భటు,వి తతిగొట్టి
తరి మిదిక్తులకు, గరిమె నక్కౌశికుం, నతుల దివ్య విమాన, మందు నునిచి
గొనిపోయి కైలాస,మున శంభుసన్నిధి, నిలిపిరంత యమదూ,తలు నితాంత
రుధిరాప్లుతాంగులై యధికఖేదంబున, దండిని జేరి గ, ద్గదని వాద

గీ. మెడరఁగౌశికు వృత్తాంత,మాత్మతా డ,నసునుసకలంబునుడివినయముతువారి
వచనమాలించియతివేగ, వచ్చెనదియు,శంభునకుదెల్పఁ గైలాస శైలమునకు.

వ. అట్లు శమనుండు వచ్చి యప్పర్వతంబున కధోభాగంబున సుఖాసీనుండై యు
న్న మహాకాళుని గణాగ్రణిం గనుంగొని కౌశికు వృత్తాంతంబు నుడివి, మఱి
యు స్వకీయ దూతల కొనర్చిన బాధయు విన్నవించిన. ౧౩౭

క. వినియదియు మహాకాళుఁడు, మనమునఁ గోపంబుఁ బొడమ, మహనీయచరి
త్రునకీ కౌశికునకుఁ గల్గును కోపురితంబా కింత,లోకంబాదుఁక ౧౩౮

వ. పుణ్యశ్లోకుండి తండు బాల్యంబున శంభునా మధేయుండగు నొక్కభూసురు
నితోడవినోదంబుండిఁ గ్రీడింపుచున్న మహాత్ముండా శంభుం డుకౌశికునకుం
బ్రియంబకే నామ ధేయంబిడియె; ఒక్కయు మంచితండా నామంబుధరించె,
కావున పాపలేశంబు లేదతనికనిన,మ హాకాళుని వచనంబుల నిట్లు వినియుఁ
మూఘుండగువై వస్వతుండు మఱియు. ౧౩౯

గీ. ఇంతమాత్రనె పాపాత్ము,డితని కెట్లు, సంఘవించును, గైలాస, శైలమందు
నిఖిలవిభుఁడగుశివునిస,న్నిధినివాస,మనిపలికిమహాకాళు వా,క్యంబువిని. ౧౪౦

వ. ఆధర్మండుమహాదేవునిసన్నిధికిఁబోవుచుండనప్పుడుమహాకాలుండుకోపంబునన
తనిం బిలిచి. ౧౪౧

క. నా వాక్యోల్లంఘనమును, గావించెడి యో దురాత్మ! గర్వితి మతివై

నీవిపుడు శంభు గనుగొనఁ బోవలదనియుడఁచె దండమున యముఁడురముఁ.

వ. ఇట్లు తదీయదండ తాడితుండై, నేలపడి,రుధిరాప్లుత సర్వాంగుండై,మహాపర్వతంబు బోలె మూర్ఛాగతుండై పడి, కొండొకసేపునకులబ్ధసంజ్ఞుండయ్యె.

క. పరమేశ్వర సేవార్థం,బరుదెంచి సరోజగర్భుఁ, డావృత్తాంబుఁ
పరగ విని మహాకాళుని, చరణంబున కెఱగి, భక్తి సంయుతుఁ డగు చుఁ.

వ. దేవా! యితని నేరంబిపుడు సహింప వలయు నని, బహువారంబు ప్రార్థించి, విరించి, యంత నంతకుం గనికాశికుం డిపుడు శంభు సన్నిధి వర్తించు. దేవదేవుండగు శివుని యత్యుత్తమంబగు నామమహాత్మ్యం బెవ్వఁ డెఱుఁగ నోపఁడ్దేవుండు డక్క నది గావున నీవిది మొదలు ప్రమాదంబున నుండవ లదని పలికి, యతని విడిపించి, యప్పితామహుండు ననియె. వైవస్వతుండు మఱి మహాకాళునకుఁ బ్రణమిల్లి శీఘ్రంబున నిజపదంబుఁబొందె నంతయు. ౧౪౫

గీ. వృత్తమిదియె పోశమనుండు, హృదయమందు మరవలేదయ్యె నని, పల్కె మహాసులార!
యంతనయ్యంతకుం డిట్టులనియె మొక్కి,యలమహా కాళునకుఁగొ, ధ్యక్షునకును. ౧౪౬

వ. దేవా! యిక్కాలుండు నూతనాధికారి గావున నేమియు నెఱుంగఁడు. భవద్గణంబు చేత బద్ధుండయ్యె. ఇతని నిపుడు బంధవిముక్తుని గావించి రక్షింపుము; పూర్వంబున నన్ను దయాశాలివైన నీవు విడిపించితివి గాదె యనిన. ౧౪౭

క. విని యంతకు వచనము దయ, దనర మహాకాలుఁడతఁడు, తత్క్షణ మందుఁ
దనభటులఁ బనిచి విడిపించెను గాలుని నమిత, దైన్యచింతా శీలుఁ. ౧౪౮

వ. ఇట్లు మహాకాళ గణంబులచేత విముక్తుండై కాలుఁడు దండిదండఁ జేరి యయ్యిరువురు మగుడి గణాధ్యక్షుండగు మహాకాళునకుం బ్రణమిల్లి, భయకంపితులగుచు, నిజస్థానంబుల కరిఁగి రయ్యెడ మార్గమధ్యంబున నప్పరేత భర్తగని భటాధిపుకు కాలుండిట్లనియె. ౧౪౯

క. నాకధి కారము వలవదు, నీకడ యిక చూడు మిపుడు, నెత్తురు చేతఁ
నాకాయ మెల్లదోఁగెను, నీకష్టం బెన్నఁడేని నేనెఱుఁగ సుమీ. ౧౫౦

వ. ఇపుడు బంధ మోచనంబులు గలుగుట వలన నా కొడల ప్రాణంబులు నిలచె ననవుండు కాలు వచనంబులు విని శమ నుండిట్లనియె. ౧౫౧

సీ. ఓకాలమూర్తిభాత్మ! యుద్ధతిజనుఁ డెంచి, శంకరకింకర, సమితిగాంచి
ధర్మిష్ఠుఁ జేసియు, ధారుణి పాపిష్ఠుఁ, జేసియుఁ గానిమ్ము, వానినేల
విడవనైతివిభట, విలతికి, శివహితు నాథన్యువిడిచివ్వ, త్ర్యాంతి, మరియుఁ
దన కెత్తింగించినఁ దాఁ జేయ నేరము, చిరకృత్య మీరీతిఁ, జెప్పకునికి
గీ. తత్ఫలంబు ఘటించెను, దనరసిను, శోభితంబగు శివనామ, వైభవంబు
పూర్వులకుఁ గాకయిప్పుడునీవెట్టి ప్రౌఢుఁగనఁగనె? నూతనవుణ్యకార్యమునుఁ జేసె.

* కామదచరిత్ర. *

క. కంతుక మనుదేశంబున, వింతగఁ గదళీపురంబు, వెలయును విమల
స్వాంతుఁడు నందకుఁ డనభూ కాంతుఁడుఁతన్న గర మేలు, కనుపథ మమునకా.
క. ఆమనుజేంద్రుని భార్యయుఁ "గామద" యనఁ జెలఁగుసకల, కామదయగుచుం
గాముక బృందంబులకుం, గాముని పట్టంపు వంతికరణిన్దరణిన్. ౧౫౮
క. ఆరమణి కళావిభ్రమ, ధోరణి గర్వంబుఁ బొంది, దుశ్శీలముగన్
స్వైరిణియై విహరించును, ధారుణిజన పురుషభోగ, తత్పరయగుచున్. ౧౫౯
క. సుందరియది కనువిందుగ, సుందరు లెవ్వారలైనఁ, జూచియుమందా
నందమునన వారితోడను, గందర్పుని కేళిగూడు, కామ వశయై. ౧౬౦
వ. ఇట్లు నప్పాపాత్మురాలు లజ్జావివర్జితయై చండాలుర తోడ నేనియు రమిం
పఁ దొడంగునది. ఒకనాఁడు దుర్బుద్ధియగు శూద్రునితోడ రమించి గర్భంబు
ధరియించి యంతవాని వీడ్కొని వసువేదియను నొక భూసురునిం గూడి, త
ద్గృహంబునఁ బూర్ణగర్భయగుచుఁ, బుత్త్రునింగని. ౧౬౧
గీ. అంతవసువేదిమృతుఁడైన, నచటనిలువ, కామదాచారి యాబాలునందయునిచి
వెడలిక్రమ్మఱ దుర్బుద్ధి, కడకుఁ జేరి, తొంటియట్లనత్యంత,నష్టమతిని. ౧౬౨
వ. చిరకాలం బిట్లు వానితోడఁ గ్రీడింపుచు, నిద్దురాత్మురాలు బహుళంబుగఁ
బాపం బొనర్చియుఁ, గాలవశంబున దుర్బుద్ధి యగు నాశూద్రుని తోడ నోడ
నెక్కి ద్వీపాంతరంబునకు సముద్ర మధ్యంబునం జనియె. అపుడు ప్రచండ
వాయువుచేత తాడితంబై యోడ ప్రవాహ్యలగుచు నబ్ధిమధ్యంబునం గూలిన
నాదుశ్శీల శూద్రునితోడ మృతిం జెందిన. ౧౬౩
గీ. అపుడు యమదూత లరుదెంచి, యఁతిర యఘువ, దాని ప్రాణిగ్రహించి,
దారుణముగఁ

దోడ్కొనిపోయినరకాబ్ధిఁద్రోసివారిఁ, గ్రకచముస బాధపరపిరా, తుణముఁగోన.

వ. ఆసమయంబున మహాబలులగు శంకర కింకరులు నన్నుంగదిసి ఘోరంబులగు నిజాయుధంబుల సంతాడనంబొనర్చి యమ్మ్యరుఁ విడిపించి, దివ్య విమానంబున నునిచికొని స్వపదంబునకు దోడ్కొనిపోవ నయ్యెడ.

శా. ఏనుం గోపయుతుండనై శివగణం, బీక్షించి, మీరిప్పుడెం, తేనిందివ్య విమాన మందుని చిత్రప్రీతిం గ్రూరపాపిష్ఠును స్వేనిస్దుష్టచరిత్ర దీనిగొనిపో, నెయ్యంబె యంచుం గడు న్నానానిష్ఠుర భాషలాడితి వడీ, నస్వాధికారంబునన్. ౧౬౧

వ. అప్పుడు మదీయ వచనంబులు విని వారందఱు క్రోధ విహ్వాలులగుచు నుద్భటులై నన్ను దృఢపాశంబుల బంధించి నన్నుదాడనంబొనర్చి చక్రవాళాచలంబు క్రింద నొక్క చీఁకటి గృహంబున, నధోముఖంబుగం బడఁద్రోసి యొక్క దుర్బలంబగు భూతంబునుం బిలిచి దానికి మదధికారం బొసంగి యప్పాపాత్ముని శూద్రుని, నప్పాపిష్ఠిని శివసన్నిధిం జేర్చి, అంతవారిరువురును శ్రీమత్కైలాసంబున సుఖంబున నుండిరెంతయు. ౧౬౨

శా. ఈవృత్తాంతము చిత్రగుప్తుఁడల లక్ష్మీశున్వాసం జేరినై న్యావిర్భావము దోపఁ జెప్పినయతం, డాలించి దుఃఖార్తిరా జీవత్రోద్భవు తోడ గూడిచనియె శ్రీకంఠుతోఁ జెప్పఁగా గ్రావాభ్యంబగు రాజతాద్రికినివే, గంబొప్ప నత్యంతమున్. ౧౬౩

వ. ఇట్లుచని హరి బ్రహ్మలిరువురు కైలాసంబున విఘ్న నాయకు నింగని శీఘ్రంబునఁ బ్రణమిల్లి యావృత్తాంతం బంతయు విన్నవించిన, ౧౬౪

శా. ఆవిఘ్నేశ్వరుఁ డాలకించి, యనవ వృత్తాంతంబు సర్వంబుఁగో పావేశంబున హారికిట్లనియెఁ, బ్రాభవ్యత్వ మున్మీఱఁగా నీవై వస్వాతుఁ డీశకింకరులభ్రోనే లావి వాదింనే? హా హా! వారున్యాసఁ జేసిరాకుమతి కర్మం బైన శిక్షం గనన్. ౧౬౫

వ. అని విఘ్నేశ్వరుని వచనంబులు విని హరికమల జులిరువురు, భయాన్వితులై దేవా! కోపంబు సహింపుము. పరాశియుండును మహాధనుండునగు నీశము నొండు నూతనుండగుటం జేసి యేమి నెఱుంగ డీపుడు. ౧౬౬

క. అనిపలికి యగ్గణాధ్యక్షుని కున్నాసాష్టాంగ వెఱఁగి, స్ఫురుచిత ఫణితిన్

విహరింతు రంత ద్వారదా,నమునకు ప్రసన్నాత్ముఁ డగుచు, నలువను బాసిరి.

క. అలచక్రవాళ పురమున బలశాలులు వీరభద్రభటులీ యమునిఁ
నిలిపిరి నీవిప్పుడచని యలఘుగ తిన్నాని నెమ్మి నతనికుఁ జూపుము. ౧౬౭

వ. అని యిట్లు పలికి దయార్ద్రహృదయుండై నను బంచి నన్ను నచట నున్న యచలాఖ్య భూతంబు నకు నొప్పించిన. ౧౬౮

గీ. అతని యాజ్ఞ వెడలి యచలాఖ్య భూతంబు నన్నుఁ దోడి తెచ్చి వెనుకఁ గొని
విఘ్నవిభుని యొద్ద వేగంబ యునిచెను విందు! కాలనిర్ణ యత్రమిదియు. ౧౬౯

వ. అంత నేను వినాయకునికిం బ్రణమిల్లి బద్ధాంజలిపుటుండనై, తదంతికంబున నిలచిన నపుడతండు నన్నుఁ జూచి యుపహసించు తెరంగున నిట్లనియె. ౧౭౦

క. దురితాత్ము లనుచు, బాధలఁ బరపితే? వీరినిగ్రహతాంతే! బహు పుణ్యాలువీ
రిరువురు నీవెఱుఁగుదువే, హరనామోచ్చరణ మహిమ యద్భుత మరయఁగ.

వ. వినుఁడు. దుర్బుద్ధియగు నీశూద్రుని బీజంబు గర్భంబున నదిధరించియు, వెండి యు వసువేది యనుమహావిటుండగు విప్రుని జేరి తన్మందిరంబునఁ బుత్రుని గని యందే యాశిశువును విడిచి క్రమ్మఱ దుర్బుద్ధిని గూడి కాలపరిపాకంబునని ధనంబుఁ జెంది రయ్యిరువురు. ౧౭౨

క. ఆశిశువు విప్రగృహమునఁ గౌశలమునఁ బెరిఁగి కృషిని, గావింపుమనెం
తేశూద్రుని బలెనుండెను గ్లేశం బెఱుఁగక నునిత్య, కృత్యవ్యూలుం దుడుకఁ. ౧౭౩

సీ. వసు ధాముఁ డుండగు, వసువేది భార్యయు, మాసిని యనునది మదిని దెలిసి
సంకరుం డగుటను,శతృపుత్రుం డౌట, శూద్రజుండగు వీని సూనుఁ డనుచు
సంకరుం డనుచును,సౌజ్ఞయుం గావించె, నన్వర్థ నామధేయంబు దనర
నాసంకరునిఁ జూచి, యనవిజోత్పన్నులు,శంకరుఁడని బిల్వ సాగి రెలమి

గీ. దానవీరిత నామంబు, దాల్చె శంకరాఖ్య, నప్పూర్వ్యనశమున కబ్బెనిది
కిపుడు కైలాసపదమెవ్వఁ,డెఱుఁగనోపు ననఘ మగు శంభు నామ మహాత్మ్య
మహిమ. ౧౭౪

మ. ఇలనెవ్వారలు శంభునామ మహిమం, బెంతే విచారించి, పు
త్రులకానామ మొసర్తు రెంతయును వి, ఖ్యాతంబు గాఁ భక్తితో
నలపుణ్యాత్ములకున్ఘటించు ఫలమెంత, బ్రహ్మెవ్వని బహులోకకల్పక!

క్షులకైన సద్ద నకున్వచింప నదియెట్లున్నశక్య మహానంతకా. ౧౭౫

వ. అనియిట్లు పలికి యయ్యమిత తేజస్కుండగు విఘ్ననాథుని వచనంబులు విని భ యకంపిత సర్వాంగుండనై నిజాపరాధంబు మనంబు నందలంచి, భక్తిపూర్వకంబుగాఁ బ్రణామంబొనర్చి, మదపరాధంబు సహింప వలయు నని న దయాళుండును, భక్తవత్సలుండును, నైన యగ్గణేశ్వరుని బ్రహ్మ విష్ణు సహితుండనై ప్రార్థించి యనాథునివోలె భయంపడి యున్న నతండు దయార్ద్రహృదయంబున గని యుండ విశారద బుద్ధిమంతుండవై జగత్పతి యగు మహేశ్వరు నామవైభవం బెట్టిదంగి వర్తించుచుని యవ్విధంబునఁ బలికె. ౧౭౬

చ. కరివదనుండు మత్పద మక్రమ్మలఁ దొంటి విధంబు నన్నమా
దరణనొసంగి సన్నుతించి తద్దయు నాత్మ పదస్థ భూతముల్
గరిమను బిల్చినంత హరికంజజులేను నుమొక్కి యగ్గణే
శ్వరునకు నాత్మధామ ములఁ జయ్యనఁ జేరితి ముత్సహింపుచున్. ౧౭౭

వ. నాటనుండి యెను ప్రమాదంబునొందక నిరంతరంబు వర్తింతుగాక ప్రమత్తుండనైతినేని నాకు, నాచూతలకును శంకరాజ్ఞ గలుగు. ౧౭౮

గీ. బ్రహ్మవిష్ణులతోఁ గూడి ప్రతిదినంబు, సమయమిట్లు వీక్షించి శంకర చరణఁ సేవ
జేయవలయును నాకును సిద్ధముగను, నందువలనను లేదిప్పు డవసరంబు.

క. నాయధికారము నీవుం, జేయుము తడు నప్రమత్త, చేతస్కుండవై
యేయెడ నావచనంబిది, తోయకు వర్తింపు మిందు, దూత యుతుండవై.

వ. వినుము. సర్వాఘ నాశనంబగు మహాదేవుని నామం బెవ్వండు ధరించుచుండు, నాతని జనసజనకు లంగనిన, నీవు దూరంబు దొలంగుము. సర్వప్రయత్నంబుల నప్రమత్తుండవై యుండ వలయుననిన నిగీనాశు వచనంబులు విని కాలుండు, భయాన్వితుండగుచు. ౧౮౧

గీ. ఈవు పూనెడి యధికార, మేను జేయ, శక్తుండను గాను బహుతర సాధ్వసంబు బొడము మది లోన నాకు నెప్పుడు ననుచు, కాలు వచనంబులు యముండు నాలకించి. ౧౮౨

గీ. అతని కనియెను నీకేల, నాత్మభయము, నాకు వశవర్తులందఱు, లోకమునను
గనినమాత్రన నన్నుఁ నుగడు భయంబుఁ, జెందుదురు సువ్వె, ప్రాణులు సిద్ధముగను

సాందీపునికథ.

వ. తొల్లి మహాశీలుండును మహామతియునగు సాందీపుని పుత్రుండు అచ్యుత - గో
వింద - ముకుందాది విష్ణునామంబులు కీర్తింపుచు, ప్రాదఃబులో పలసముద్రోద
కంబులు గ్రుంకునెడ నొండు నక్రంబుత్పీడితంబై పయోమధ్యగతుండ
గునతనింబట్టి దూరంబుగాఁగొనిపోయిక బళిం పనప్పుడతండు, మృతుండగుడు, హరి
ప్రియుండైన నబ్బాలుని మదీయ దూతలు చని నిశ్శంకంబుగా మద్భవనంబు
నకుం గొనితెచ్చి, రాసమయంబును. ౧౮౪

క. నందనుఁడు మృతుండగుటయు, సాందీపుఁడు యాలకించి, సారెకుశోకం
బొందుచు మనమున మూర్ఛుని, చందమున విలాపమొంది, చయ్యాననంతర.

వ. నిజశిష్యులగు మహాబలవర్ధిష్ణుల రామకృష్ణులంగని ప్రజ్ఞాఢ్యుండగు నయ్యా
చార్యుండిట్లనియె. ౧౮౫

గీ. నక్రక బళితు మత్సుతు, నాకు మగుడి, తెచ్చి యొసగంగ వలయునో, ధీరులార
యదియ గురుదక్షిణయు మాకు, నతిశయముగ, ననుడు తద్వాక్యమాలించి,
యాదరమున. ౧౮౬

క. వరబల శాలులు వారలు, సరగున నమ్మడుగు సొచ్చి, చంపి మకరముఁ
గురుపుత్రు నచటగానక, యురుచింతగృతాంతు నగరినుండునటంచుఁ. ౧౮౭

వ. మనంబున నిశ్చయించి శీఘ్రంబున నమ్మల్లోకంబున కరుగుదెంచి, వినయా
న్వితులై నన్ను సంస్తుతించి, యగ్గురుసుతుని విడిపించుకొని క్రమ్మఱ సాందీ
పుని సవిధంబునకుఁదెచ్చి యునిచి రెంతయు. ౧౮౮

క. మతిమంతుఁడు సాందీపుని, సుతుఁడుభయంబడర, మనిని సృక్కు-చుఁ గీర్తిం,
చితిశ్రీహరి నామంబులు, సతతంబిట్లయ్యు యముని సదనంబునకుఁ. ౧౮౯

వ. తదీయ దూతలు నన్నుం గొని పోయిరి గదాయని మనంబున నాలోచించి
పరబ్రహ్మంబు పరమాత్మయు మహాదేవుండును, భీముండును కాలకాలుండు
నగు శూలిదివ్య నామంబులు జగద్విశ్రుతంబులగు నవి యన్నియుఁ గీర్తిం
చి, పుణ్యాత్ముండ తండు కైలాసంబుఁ జేరి శివకింకర పరివృతుండై చిరకా
లంబు వసించి యతిదుర్లభంబగు మోక్షంబు జెందెనంత. ౧౯౦

పుష్కరునికథ.

గీ. పూర్వమున నొక్క ద్విజవరుఁ, బుష్కరాఖ్యు, విష్ణుభక్తులుమద్భటులు ల్వేగదెచ్చి

యాస్మ దాలయమునఁ జేర్పనప్పుడేను బండితునతనిగనుగొనిభటులతోడ.౯౯౨

వ. పుష్కరాఖ్యుండు వేరొకండా గ్రామంబున మహాపాపి దురాశయుండు గలండు. వానిఁ దోడితే వలయు విగత కిల్బిషుని వీనివిడువుండని పలికిన, మద్వచనంబులు విని యు స్మదీయులగుభటులు బ్రాహ్మణోత్తముండగుపుష్కరునివిడిచి పుష్కరాఖ్యుండగు భూసురు నన్య నిందురాత్ముని మత్స విధంబునను దోడి తెచ్చిరి. తదాని పుణ్యాత్ముండు పుష్కరుండు బుద్ధి శాలిగావున, తనమనంబున హరినామంబులు జపించితి నని జపించియు, దండిధూతలు స్వపురంబున దన్ను గొని పోయిరని యాలోచించి, యంత సమస్తాఘ హరంబులగు శివనామంబులు భక్తి యుక్తుండై ప్రతిదినంబు జపియించి శివనామ ప్రభావంబున జీవన్ముక్తుండగుచు నప్రతిహత మనోరథుండై స్వచ్ఛందంబుగ మహీమండలి సంచరించి, సర్వైశ్వర్య సంపన్నుండై శివ లోకంబు జెంది యందుసకల భోగంబు లను భవించి ముక్తిం బొంది, బహూక్తు లింకేమి? పూర్వంబున దుష్ట నిగ్రహ పరుండును శిష్ట పరిపాలన తత్పరుండును సాక్షా ద్విష్ణ్వవతారంబగు దశర థాత్మజుండైన రాముని నే నేగడా తోడి తెచ్చితి;నది గావున కాల!నీ కేల వృథాభయము కళాతీతుండును, గపాలియు, నీల గ్రీవుండును, మృత్యుంజయుండును, త్రియంబకుండునుశంభుండును పార్వతీ విభుండును, నగుమహాదేవుండును, సకల శాస్త్రజ్ఞులును, సదాచార పరాయణులును నగు శంభు భక్తులును నక్క దక్కిన దేవతల వలన నొక్కింతయు మనకు భయంబు లేదు. సర్వేశ్వరుండగు శివుండు తద్భక్తులు దక్క సకల జనులు మదాజ్ఞ వశ వర్తు లగుదురు. సత్యంబు సత్యంబిది యను భూతం బేను నుడివితి. ౯౯౩

క. అదిగావున భయ లేశము, హృదయంబున మానిబూను, మెంతయుఁ ద్రిజగద్విదితముగ మదధికారం, బిదినీవు న్సార్వమట్ల యేక మన మునన్. ౯౯౪

* యమకాల సంవాదము. *

సీ. వినునాదు వచనంబు, జను లెవ్వ రేనిమ, హాదేవు దివ్యనామావళియును
గజవక్త్రినామముల్, స్కందునామంబులునయ మొప్ప భైరవు, నామములును
బ్రణుతింపఁ దగు వీర,భద్రుని నామముల్ ప్రేమమహాశాస్త్రి నామములును
నందీశు పాఘన,నామముల్ వర్య, మహాకాళుని నామముల్ గరిమ వృషభ

గీ. నామములు తదస్త్రియుక్త నామములునుశంభుభక్తుల నామముల్ సంతసంబు
మదిజపించిన వారల యెదుటమునకు, సాగదధికార మింతయు సత్యమిదియు.
గీ. శంభువల్లభులగుభక్త,జనులగాంచి, దూరతరముగ భయమునఁదొలఁగుదేను
గాననీవునుబుణ్యులఁ గనినమాత్ర, దవ్వులదొలఁగు ప్రమోక్ష యత్నంబుతోడ.
వ. మగుడి ప్రమాదంబు నొందకు. పరమంబగు నితిహాసంబు వచింతు. సా
వధానంబుగ వినుము. ౧౯౭

* వ్యాఘ్రపాదుని కథ. *

క. మును మాగధదేశమున, న్ఘనరుస్ద్వారవి యనంగ, ధరణీవిబుధుం
డిన నిభతేజుండాతం,డనయము విద్యావిహీనుఁడయ్యె, నఘవశతఁగకుఁన్. ౧౯౮
క. స్తేయియు మదిరాపాయియు, నయవేశ్యల యందు నెప్పుడు, నత్యాసక్తిన్
జేయుచు దురాశ యుండై, పాయక పగ లెల్ల నుండు బహుళసపి నమునన్.
వ. రాత్రి యగుటయుఁ బురంబు ప్రవేశించి, గ్రామపాలురు గానకుండఁ, ద
స్కరకృత్యంబును జేయుచుండు నంత నొక్కనాఁడు నగర రక్షకులు ప్రము
చ్చలించు నతనిం గని పట్టుకొనవచ్చిన భయమావహిల్లం దనుచుఁ బ్రాణ
సంరక్షణోద్యమంబునఁ బరువిడి మహారణ్యంబున దూరంబుఁ జేరె నతి
వేగంబున. ౨౦౦
క. పురపాలకుఁ డొకఁ డత్తఱి, నురు జవమున వెంబడించి యుద్ధతిఁజనిత
స్కరుఁ డతనింబోనీకుఁడు, పరితాడనఁ జేయుఁడతనిఁ, బటిమారున్ డాగెన్.
వ. అని యిట్లతి ఘోరంబుగాఁ బలికిన నమ్మహాధ్వని విని, గుహాంతరంబున నుం
డి యత్యంత ఘోరంబగు వ్యాఘ్రం బొకండు వెడలి యుగ్రకోపంబున గ్రా
మపాలకుం బొరిఁగొనియె. ఇట్లతండు వ్యాఘ్రహతుండగుటయుఁ, దక్కత్తభ
యుండై చోరుం డతండు కేరళదేశంబునం జేరివ్యాఘ్రుండు బిదియు వధోద్య
తుండైన పురరక్షకునిం గెడపి నన్ను రక్షించెఁ గావున దాని ఋణంబుఁబో
వ వ్యాఘ్రనామంబు నాకగునని యప్పేరు దనకు నిడుకొని యద్దేశంబు
న వసించి, తానువ్యాఘ్రపాదుండను కొనిన, నందిలి జనంబు లట్లన నతనిం
బిలిచి రెంతయు. ౨౦౨

గీ. అంతఁ గాలవశంబున, నతఁడు నిధన,మొందె మద్భూతలు ద్వ్యక్తు,లగు మనపుర
నతనిఁగొనిపోవనటు దేర,హరభటాళి,యాతనంబునఁజనుదెంచి,యాగ్రహమున.

వ. మద్భటుల నిజాయుధంబుల సంతాడితులం జేసి, వ్యాఘ్ర పాద నామునచ్చో
గున, దివ్యవిమానంబున నునిచి కొని దేవ దుందుభి నిర్ఘోషంబుల తోడఁ బు
ష్ప వర్షంబులుఁ గురియ నిట్లు నానోప చారంబులఁ గొనివచ్చి శంభు సవిధం
బునఁ జేర్చి రంత. ౨౦౪

గీ. భక్తవత్సలుఁ డీశుఁడు,పరమ కరుణ, నతని వీక్షించి పలికెనో, వ్యాఘ్రపాద
యస్మదీయ భక్తుఁడుగలఁ,డతని పేరు, దాల్చి తజ్ఞానమున నేని, ధరణివిప్ర. ౨౦౫

వ. అమ్మహా పుణ్యంబునఁ జిర కాలంబు కైలాసంబు నందు వసించి యనంతరం
బమలాన్న యుక్తంబు నొందెను. నిశ్చయంబుగ నని పలికి యమ్మహా దేవుం
డంత నిజాంతికంబున నునిచి కొనియె. అపుడేను సేనాసముదాయంబు వీక్షిం
చుచు నందీశ్వ రాజ్ఞ శివ సన్నిధిఁ జెంది ప్రణమిల్లి, బద్ధాంజలి పుటుండనై
కొంత సేపు స్తోత్రాలసలిపి, జయా భుండగుశంభుం డడిగిన తద్వృత్తాంతంబు
విన్నవించితి నంత. ౨౦౬

క. ననుగనుఁగొని పరమేశ్వరుఁ, డనియె న్నానామమునుఁబుని, నంతవము జపిం
చినఁ దాల్చిన సజ్జనుల,మన వీడధికార మనుచుఁ, దొల్లి పల్కితిన్. ౨౦౭

వ. అట్లు పలికి యుడియు భవద్భూతలితని బాధింపఁ నుద్యుక్తులైరి. ఇట్లు దెలి
సిన వారలకు శీఘ్రుం బాజ్ఞ యగు ననిన సదా శివు వచనంబులు విని భ
యాకులిత మానసుండనై యపు డమ్మహా దేవునకుఁ బ్రణమిల్లి భయం
బున నేను వచ్చితి. ౨౦౮

క. హర శంకర నేరంబిది, యరయక యజ్ఞాన వశత, నస్మద్భూతల్
గర మొనరించిరి నైపుణ, కరుణామతి క్షాంతమట్లఁ గావుము నన్నున్. ౨౦౯

వ. అని పలికి భక్తి ప్రణామంబొనర్చి సమ్ముఖంబున నుంగట నున్న శంకరాత్మ
జుండగు షణ్ముఖుం డిట్లనియె. ౨౧౦

* శతానందుని మహిమ. *

గీ. మునిశతానందుఁడను యోగిముఖ్యుఁ డీశ,వల్లభుఁడు సంచరింపుచు,నైరయముగను
యమభటులచేత, బాధితులగుచు నరక,మందు దుఃఖించువారల, నరసి పలికె.

వ. ఉచ్చైస్స్వరంబున హర హర హరాయని పలికిన నపుడా నరకవాసులు హర శబ్దంబు విని యుగ్రములు దుఃఖంబులు మాని నానారత్న విచిత్రితంబు లగు విమానంబు లెక్కి రోహించి పరముఖంబు కైలాసంబుం జెందిరంత. ౨౧౨

సీ. నరకంబు లెల్ల శూన్యంబు లగుటయును, శ్రీశ్వరు సన్నిధి కేగుట వచ్చి భవునకుం బ్రణమిల్లి భయకంపితుండనై, హరశబ్దజనితమ్ము, హాంతమపుడు వివరింప శంభుండు, వీక్షించి నిన్నును, నున్నతి సత్కృప, చెన్నుగను జ్ఞానంబు వలనన, జ్ఞానంబు వలననే, నియమ ప్రసంగ వశత నేని ముక్తియు

గీ. లోభమున నేని యోజనల్, లోకమందు, నామధేయ్యాన్నామంబులుగను, శ్రీనమృతంబు నుచ్చరించిన యాతన, లొందకుండ, వారు నరకంబు లందును, ఘోరముగను.

వ. మఱియు నెవ్వరేని దేవ నామంబులు గణేశ్వర సుబ్రహ్మణ్య నామంబులు గాని వరుల నామంబులు మద్భక్త నామంబులు విని, కృపంబుగా నుచ్చరించిన వారలకు నరకంబులందు ఘోర యాతన లేదు. తత్పిత్రు జన బంధువులకు నరకంబు వలన భయంబు లేదు. ధృవంబిది యని చంద్రశేఖరుండగు శంకరుండిట్లు పలికె నంతయు. ౨౧౩

క. కావునమో మహాత్మక! వైవస్వత! యేమి సేవ, నచ్చిన విపులా దేవా! పున్నిధిక! వేదేశ్వరు మ్మోదమ్ము, నిలునక నిచటకా. ౨౧౪

వ. అని స్వామి వచనంబులు విని యేను భయ విహ్వలుండనై దండ ప్రణామంబొనర్చి శంభునకు సంతోషంబు గావించి, తదాజ్ఞ మఱియు లోకంబున కేగితిని. ఇప్పటి పుణ్య కథయంతయు నీకు స్రుతంబు బహ్మయ సదా యంతయు నట మీదట నీవు మహేశ్వర నామ మాహాత్మ్యంబు తద్భక్తులైన వారి నామ మాహాత్మ్యంబు వేమారు దలంచుచు నిద్ది నూవిచారా శివుని నామము మహిమంబు భక్తుల నామ మహిమంబు దలచి యాగి యూక తమ్ముఁ శంభు హేతులగని దప్ప నమము చేగ. ౨౧౫

గీ. నుతివి భయ భక్తి చేతను, నెపుడు పుణ్యులైన వారలు వారల చెనక రాను భవ్యముగ భవుభక్తుల పాలసుంభి, యట్టి శివనాముమహిమము మూరెఁ గదగునే.

వ. అది గావున శివనామ మాహాత్మ్యంబు సత్యంబు చెప్ప వెఱుంగ లేదు. నేనె క్షేమసతి యుండుక మోకదు డెలిపితి. శంభు నామంబున క్రొందఱుం భూత ప్రేతపిశాచంబుల వలనం దుష్ట వ్యాధుల వలనను భయావిముక్తులైరి. కొం

దఱు శంభు నామ ప్రభావంబున జితాత్ములైరి. కొందఱు వాక్సిద్ధి గాంచిరి.
కొందఱు ధర్మిష్ఠులు మహేశ్వరు నామోచ్చారణంబుచేసి సర్వ కాంక్షి తం
బులం జెంది రంతయు. ౨౧౮

గీ. భస్మరుద్రాక్షములఁదాల్చి భగవమేశ, శంభునామంబుజపియించు, సాధుజనులు
సత్యముగశంభు రూపులు, జగతివారిమహిమదెలియంగ నోపనో మానులార!

వ. వినుండు; శంభు నామ మహిమంబే మహాత్ములు పఠించిన, వినిన, వినుపించిన
వార లాయురారోగ్యైశ్వర్యంబులు పుత్రపౌత్రాభివృద్ధియుం గలిగి యంతం
బున శివ సాయుజ్యంబుం బొందుదు రని సూతుండు శౌనకాదుల కెఱింగిం
చె నప్పుడు. ౨౨౧

* ఆశ్వాసాంతము. *

శా. గాంగేయాచల భస్మశోభిత భుజా, గ్రీష్మ మగ్రావాధిరా
ట్పుత్రాంగాగ్ర ప్రవి రాజ మాన గిరిజా శృంగార లోలాశయా
రంగత్తుంగ మహోక్ష వాహన విహా, రా భైరవ కూరీ పు
లింగద్వ్యపర భూమానః కమల క్షేత్రీ వాస గంగా ధరా. ౨౨౧

క. సంతత నిజచరణార్చా, స్వాంతాభీప్సిత విధాయి, శాశ్వత కరుణా
దంతావళ దానవహర, కంతు మదధ్వాంత తపన గౌరీరమణా. ౨౨౨

తోటకవృత్తం.

మౌళిభుజస్ఫటలీ నతపూతశివనుత సఖిపాద నఖావళి చారుమృతే
సుఖచుంబిత షణ్ముఖ సూరమణీ ముఖపంకజ సంభృతమూర్ధమునే. ౨౨౩

గద్య.

ఇతి శ్రీసకల సుకవి జనానుగ్రహపాత్ర కౌశిక సగోత్ర కోటమాంబ యల్లా
నార్య పౌత్ర శంకరామాత్యపుత్ర లక్ష్మాంబికాతనయ వినయ విధే
య బాల సరస్వతీ నామాంక వెంకటాచల కవి ప్రణీతంబైన శ్రీ
స్కాందంబను మహాపురాణంబున శంకర సంహితను శివ
రహస్యఖండంబునందు ఉపదేశకాండంబునఁ ద్వితీయాశ్వాసము
సమాప్తము.

దఱు శంభు నామ ప్రభావంబున జితారులైరి. కొందఱు వాక్సిద్ధి గాంచిరి.
కొందఱు ధర్మిష్ఠులు మహేశ్వర నామోచ్చారణంబుచేసి సర్వ కాంక్షితం
బులఁ జెంది రెంతయు. ౨౧౮

గీ. భస్మరుద్రాక్షములఁ దాల్చి పరగమేన, శంభునామంబు జపియించు, సాధుజనులు
సత్యముగ శంభు రూపులు, జగతి వారి మహిమ దెలియంగ నోపరో మానవులార!

వ. వినుండు; శంభు నామ మహిమంబే మహాత్ములు పఠించిన, వినిన, వినుపించిన
వారలాయురారోగ్యైశ్వర్యంబులు పుత్రపౌత్రాభివృద్ధియుం గలిగి యంతం
బున శివ సాయుజ్యంబుఁ బొందుదురని సూతుండు శౌనకాదుల కెఱిఁగిం
చె నప్పుడు. ౨౨౦

* ఆశ్వాసాంతము. *

శా. గాంగేయాచల ధన్వశోభిత భుజా, గ్రస్తైన గ్రావాధిరా
ట్పుత్రీనాగ్ర ప్రవి రాజమాన గిరిజా శృంగార లోలాశయా
రంగత్తుంగ మనోజ్ఞ వాహన విహా, రా జైర కూటీ పు
లింగస్వామ్న వర భామానః కమల క్షేత్రీ వాస గంగాధరా. ౨౨౧

క. సంతత నిజచరణార్చా, స్వాంతాభీప్సిత విధాయి, శాశ్వత కరుణా
దంతావళ దానవహర, కంతు మదధ్వాంత తపన గౌరీరమణా. ౨౨౨

తోటకవృత్తం.

ముఖభుక్పటలీ నతపాద శిఖామణి! నఖపాద నఖావళి చారుధృతే
సుఖచుంబిత షణ్ముఖ సూరమణీ! ముఖపంకజ సంభృత మూర్ధమునీ. ౨౨౩

గద్య.

ఇతి శ్రీ సకల సుకవి జనానుగ్రహ పాత్ర కౌండిన్య సగోత్ర కోదండరామ యజ్వ
నార్య పౌత్ర శంకరామాత్యపుత్ర లక్ష్మాంబికా తనయ వినయ విధే
య బాల సరస్వతీ నామాంక వెంకటాచల కవి ప్రణీతంబైన శ్రీ
స్కాందంబను మహా పురాణంబున శంకర సంహితను శివ
రహస్యఖండంబునందుపదేశ కాండంబున తృతీయాశ్వాసము
సమాప్తము.

శ్రీస్కాందమహాపురాణము

ఉ[illegible]ప్ర[illegible]థనము.

చతుర్థాశ్వాసము.



గాంభీర్యాత్త [illegible],
వాగ్విభు భూపాలకన్యకాదయా, [illegible]!
[illegible]!
శ్రీనగ! కరుణాకర దేవ! శివ! శంకరా!

* సూతుండు మునులకు శైవ వ్రతములఁ జెప్పుట. *

వ. అవధరింపుము. శౌనకాది మహా మునులకు సూతుం డిట్లనియె. ౧

గీ. వినుడు భూసురవరులార, మునులులార, జగన నిమించెద శైవవ్రతంబులింక,
భక్తి నివియాచరించిన, పావనులకు, గలుగు నిష్టార్థములు శోభనములవల్ల.

వ. ప్రథమం బుత్తమంబగు సోమవార వ్రతంబును, [illegible] వ్రతంబును, నుమా మహేశ్వర వ్రతంబును, శివరాత్రి వ్రతంబును, కేదార వ్రతంబును, కల్యాణ వ్రతంబును, మహా పుణ్యంబగు సోమాల వ్రతంబును, ప్రథితంబగు వృషభ వ్రతంబును, నివి యెనిమిది మహాదేవ ప్రియంబులు. శుక్రవారంబు, నాశ్వయుజ పూర్వఫల్గుణీ వ్రతంబు నాశ్వయుజ శుద్ధ నవమీ వ్రతంబును, నివిమూడును గౌరీప్రియంబులై యొప్పు. మఱియు శుక్రవార వ్రతంబు, భాద్రపద శుద్ధ చతుర్థీ వ్రతంబును, మార్గశిర శుక్ల షష్ఠీ వ్రతంబు, నివి మూడును విఘ్నేశ్వర వ్రతంబులై, సకల జనంబుల కభీష్ట ప్రదంబులగు, శుక్రవార వ్రతంబును, కృత్తికా వ్రతంబును, స్కంద షష్ఠీ వ్రతంబు, నివి మూడును షణ్ముఖ ప్రియంబులై యుండు. భానువార వ్రతంబును, సూర్యాదులలోన తరుణైన యపుడును, (నేమితమైన యపుడును,) భరణీ వ్రతంబును, నివిమూడును భైరవునకు ప్రియంబులై యుండు. మంగళ వార వ్రతంబు వీరభద్ర ప్రియంబు. ఈ వ్రతంబు లన్నియు నియమ పూర్వకంబుగా నాచరించి

న యమ్మహాత్మ్యులు భూలోకంబునఁ జిర కాలంబు సకల భోగంబు లనుభవించి దేహాంతంబునఁ గైలాసంబుఁ జేరి ముక్తిం బొందుదు రెంతయు. ౪

సీ. కడుభక్తిఁ గోడప, కార్తిక సోమ వా, రమున నుపవసనము, యనుచు నేచి,
కర మేర్పడఁ బిలిచి, పానక భోజ్యంబు, లాదు గృహిస్నాన లను మహిమ త
సంధ్యాది కృత్యములఁ జేకొనఁగా, గావించి, శ్రీమహాదేవుని శివుని సర్వ,
కళ్యాణ కారణు గౌరీ సమేతంబుఁ గాఁగ నారాధించి, కలితనిష్ఠ,
గీ. భోజనంబిడి యుత్తమ, భూసురులకు, నేక భుక్తంబొనర్చ, రింపవలయు
సద్వ్రతంబిది శివభక్త, జనులుధరణి, సాధ్వులగు నంగనలకిది చనుఁజరింప. ౫

వ. శివార్చనా రహితుండైన జనుండు శుద్ధోదకంబుల స్నానం బొనరించి నిత్య కర్మంబులు సలిపి, యనంత రంబు శివాలయంబునకుఁ జని, మహాదేవునకు బంచామృతంబుల నభిషేకంబుగావించి బిల్వ దళంబుల నర్పించి, నైవేద్యం బొసంగి, విత్త శాఠ్యంబు విడనాడి, జితేంద్రియులును, శివ భక్తులును నగు బ్రాహ్మణుల భుజింపఁ జేసి వ్రతవిఘ్నంబుగా కుండ, భుజించియేని, యుపవాసం బొనర్చి యేనియు, నివ్విధంబున నాగ మోక్షంబుగా, సోమ వార వ్రతం బాచరించిన నతండు సర్వపాప విముక్తుండై, యైహిక భోగంబు లనుభవించి యంతంబున గైలాసంబుఁ బొందు నెంతయు. ౬

* సోమ వార వ్రతము *

క. మును సీమంతిని, యనునృప, తనయ, పతివ్రత గుణాఢ్య, దంపతి వేషం
బున, జనుదెంచిన వటువుల, మనమున భావించి, యయ్యుమాశంభులుగాన్.

వ. సోమ వాసరంబునఁ బూజించెనపుడు, వారలు, తద్భావనా భావితులై, యథార్థంబుగా దంపతులైరి సోమ వార వ్రత మహత్త్వంబున. ౭

సీ. మఱియు నీ వ్రతమును, మహనీయమున్న వ, శిష్టుండనుధంతిఁ జెందె ప్రేమ
ననపత్యుఁడై బుభుండను రాజు, పడసెను, తనయు పవిష్ణు నేత్రద్వ తమున
సోమశర్ముఁ డొనర్చి సుస్థి రైశ్వర్యంబుఁ, బొందెను శంభుని, భూరి కరుణ
యజ్ఞబాహు నరేంద్రుఁ, డరిబాధ నొందుచు, నిదిచేసి శత్రుల మద మణాచె
గీ. కీచకాఖ్యుండు వ్రతమిది, కేవలంబు, సలిపి మృత్యువునుజయించె, సత్వరముగ
గంధశైలుండు గావించి, గరిమనిదియు, నైహికాముష్మిక సుఖంబు, లనుభవించె.

వ. మున్ను సత్య సధాఖ్యాత నాముండు, విరాటుండను వాడు, పాపిష్ఠుండై, స్నే

హం బొనరించి వేశ్యాంగ నాసక్తిఁ దత్పురంబుఁ బ్రవేశించె నప్పురి ప్రాను
పాలకు లాతనిం గని బాధింప నుద్యుక్తు లగుటయు నతం డేతెంచి, భయంబున వ
నంబునకుం బోయెను. వృష్టియయ్యె నా దినంబు నందు. ౯
క. దినమదియు సోమవారం, బగుటను నద్దై యన్నరాధముఁ, డట వనభూ
మినిఁ గందమూలఫలములు, గనఁగని దుష్టమగుచుఁ బరిదినము నన్యాసెను. ౧౦
వ. అతనిం బాధించి గొని పోవుటకు యమ భటులరుదెంచి రాతఁడు మహా
బలులగు శివ దూతలు నరుదెంచి, వారల తాడనంబు గావించి దివ్య విమా
నంబున నతని నిడికొని శివలోకంబున కరిగిరి. ౧౧
క. హరకింకర పీడితులై, పరువిడి యమదూత లప్పుడు, పతికిని సుంకరుం
గరమా వృత్తాంతము దెలి, పిరియముడది యాలకించి, వేగంబడరన్. ౧౨
వ. చని మార్గంబున శివ కింకరులం జేరి ప్రణమిల్లి యిద్దురాచారుండేమి పు
ణ్యంబుఁ జేసె. దివ్య విమానంబున నిడుకొని పోయెదరు. పాపాచరణము పు
ణ్యంబాకించుక, నేనెరుంగ, ననేక పుణ్యంబులు సేయు మహాత్ములకు గదా
శివ లోకంబు లభించు ననవ్వుడు. ౧౩
సీ. శమనుని వచనంబు, శంకర కింకరుల్, విని నిరాహారుఁడై, వృష్టిచేత
స్నానంబు గావించి, పగానిద్రమై నిద్రింప, సింధు వారమునందు, గందమూల
ఫలములు భుజియించి, యలవసంబునదైన, గతినొక్క పుణ్యపా, కంబు వలన
నెఱుఁగని వాఁడయ్యు, నీసోమవారవ్ర, తోత్తమంబును నవధి నురగదష్టుఁ
గీ. డగుచుఁ బరదినంబు, నమృతుఁడయ్యెఁ నదియుఁ, గానన పుణ్యావశమున, ఘనుఁడితండు
కలుష రహితుఁడై శంభులో, కంబుఁ జేరి శాశ్వతంబైన మోక్షంబుఁ జెందె నేఁడె.
వ. ఏ మునిప్పుడీశ్వరాజ్ఞ నిట కరుదెంచితిమి. గావున నీవృథా క్లేశంబులు విడి
చి వచ్చిన మార్గంబునఁ జనుమనిన, వారి వచనంబులు విని యముండు భ
యకంపితుఁడై వారలకుఁ బ్రణమిల్లి యప్పుణ్యాత్మునకు మ్రొక్కి నిజస్థాన
మునకుఁ జనియె. ౧౪
గీ. అవ్విరాటుఁడు శివలోక, మందుఁ జేరి, యొక్కయష్టంబు భగణాని, యొద్ద నుండి
యధిక సంతోష భరితుఁడై యంతమునను, ముక్తిఁ బడసెను భూసుర, ముఖ్యులార.
వ. చంద్రుండును వ్రతంబిది యాచరించి శంకరుని వలన సోమత్వంబుఁ బొంది మ
హా దేవుండు ప్రసన్నుండైనఁ బ్రణమిల్లి సోమవార వ్రతంబని నా పేరం బరగ

వేయు. ఈ వ్రత మాచరించిన సత్పుణ్యులకు, భవత్ప్రసాదంబున సకలవాం
ఛితంబులు లభించి యంతంబున, నీసాన్నిధ్యంబు గలుగ వలయునని శంభునివ
రంబువేడిన, నమ్మహాదేవుండు చంద్రున కట్లన యొసంగి, యంతర్ధానంబు
నొందెనది గావున శివప్రియంబగు నీసోమవార వ్రతం బెవ్వ రాచరించిన వా
రికి నుమా సఖుండును సోముండును బ్రసన్నుండై, సర్వాభీష్టంబు లొసంగు
నక్యంబిదియు, సోమవార వ్రత మాహాత్మ్యంబిది పఠించిన, వినిన సత్పుణ్యా
త్ములు సకల శుభంబులు గాంతు రెంతయు. ౧౭

* ఆర్ద్రా వ్రతం. *

గీ. తాపసోత్తములార! ఆర్ద్రా వ్రతంబు, సకలకళ్యాణ కరమిది, సంతసమున
వినుఁడు చెప్పెద నార్ద్రానక్షత్రమునుఁ జేర, సద్దినంబున సూర్యోదయమున లేచి.

వ. శుచియై సమాహిత చిత్తంబున సమస్త పరివార యుతుండగు, మహేశ్వరుం ద
లంచి గృహంబు వెలువడి జని శుద్ధోదకంబుల గ్రుంకి, నిత్య కర్మంబుల
నిర్వర్తించి, శివాలయంబున కరిగి విధ్యుక్తంబుగాఁ, బరమేశ్వరు నభిషిక్తుం
జేసి బిల్వ పత్రంబు లర్పించి, నానా విధ నైవేద్యంబు లిడి, యాజ్యంబున దీ
పంబులు సన్నిధి నిలిపి, దేవదేవునకుఁ బ్రణమిల్లి, పరమానందంబున, సత్యేశ్వరున
కు విధి పూర్వకంబుగా నభిషేకం బొనర్చి, సకలోపచారంబులం బూ
జించి, జితేంద్రియులు, శివ భక్తులు నైన, బ్రాహ్మణులకు భోజనంబిడి య
నంతరంబ తానును, భుజియించి నిర్విఘ్నంబున నీశ్వర ప్రీతిగా, నార్ద్రానక్ష
త్రంబున నాచరింప వలయు. ఇట్లాచరించిన యమ్మహాత్ములకు, భుక్తిము
క్తులు కరస్థంబై యుండు, నిందుకు సందియంబు లేదు. ౧౮

సీ. ముంజకేశుండను మహా, ముని వర్యుఁడీ వ్రతం, బును జేసి సంతతం, బును నటేశు
నృత్త వినోదంబు వీక్షించి, వీతాఘుఁ డగుచు, జీవన్ముక్తి, నలరఁ గాంచె
కర్కోటక మహోరగ, పతంజలులును వ్ర, తం బిది సల్పి విధాన మొప్ప
విశ్వేశు నటనంబు వీక్షించి, నిత్యత్వ మొందిరి జన్మ మృత్యువులఁ బాసి

గీ. వ్యాఘ్రపాద మహాయోగి, యతులనిష్ఠ, దనర నీవ్రతమును జేసి తనయు మాని
పరుని నుపమన్యుఁ గాంచి విశ్వవిభు నృత్త మరసి, ధరణి జీవన్ముక్తుఁ, డయ్యె నతఁడు.

వ. మఱియు, విప్రులాఖ్యాపగు విశ్రవమున్యాదీ యమావ్రాత వ్రతంబు నాచరించి, దివ్య విమానంబధిరోహించి, శరీరంబుతోడ శివ నివాసంబైన, కైలాసంబున, కరిగి, మహేశ్వరుం గని పరమ భక్తిం బ్రణమిల్లి, క్రమ్మర భూలోకంబునకరుదెంచి, నిజ గృహంబున, సకల భోగంబు లనుభవించి, యంత భార్యా సహితుండై దేవర్షి గణపతి వృతుండై దివ్య విమానంబధిరోహించి సర్వైశ్వర్య సమంచితంబగు శివలోకంబుఁ జేరి, యందు బహుకాలంబు భోగంబు లనుభవించి యంత సాయుజ్యంబుఁ బొందె. మఱియుఁ గొందఱు భూసురు లీవ్రతంబు సల్పి, వారి వారి ఫలంబులు నపరి దేహాంతంబున మోక్షంబుఁ గాంచి రంతియు. ౨౨

గీ. శంభుఁడా మాస వ్రత దినమున, సర్వజనులఁ, బావనానంద తాండవంబునఁ, దెలంగు నంమతనను వ్రతమిది, యధికపుణ్య, మగు మ వ్రతములలోపల, నతిశయిల్లు.

*ఉమా మహేశ్వర వ్రతము. *

వ. సూతుఁడు ఋషులారా! వినుండిఁక, నుమా మహేశ్వర వ్రతంబు నుడివెద. భానుండు వృశ్చిక రాశి గతుండైనతరి, పౌర్ణమాసి యందీవ్రతంబు చేయవలయుగు, నెంతయు. ౨౩

సీ. ఆపౌర్ణమాసిని, నరుఁడోప యంబునఁ, దగలేచి యాశ్వాసఁ, [illegible] సలిలంబులనుస్మృత, స్నానుఁడై నిత్య, కర్మములు దీర్చి సువ, ర్ణ [illegible] రాజి, తాఁబుగ సేని, ద్రవ్యాలోచము మాని, మహాసిరు [illegible] ప్రతిమాంబు స్థాపించి, వివిధపుష్ప ప్రసన్న, ములభక్తి నర్చించి, [illegible]

గీ. వ్రతాల నైవేద్య మర్పించి, మ్రొక్కి చాల, ప్రార్థన మొనర్చి యంత దే, [illegible] కేగి పంచామృతంబుల, నీశ్వరునకుఁ, బరఁగ నభిషేక మొనరించి, భక్తి మెరయ.

వ. ధూపదీప నైవేద్యంబుల దాంబూల [illegible] బ్రాహ్మణ భోజనంబుఁ బెట్టి, యనంతరంబు నిజ సదనంబుఁ జేరి, శివభక్తులతోడఁ దద్వ్రత మాహాత్మ్యంబు విని, శివభక్తుండై, [illegible] దానంబుఁ జేసి భూసురులకు యథాశక్తి దానంబు లొసంగి, [illegible] తానును, [illegible] స్వర్గసు ఫలంబు [illegible] కిష్టంబగు [illegible] సద్భావంబు చేసియు, బ్రహ్మస్వంబు [illegible], [illegible]

క. ఇప్పగిది వేదమార్గము, జొప్పడ వ్రత మాచరించు, సుకృతాత్ములకె
ల్లప్పుడు సిరిసులభంబగు, దప్పంగ మోక్షంబుగల్గుఁ, దన్వంతమునన్. ౨౯
వ. మున్ను నృణ బిందుండను మహాయోగి లోచన హీనుండై, యీవ్రతం బా
చరించి, వికచాంబుజ సన్నిభంబులగు, లోచనంబు లం బొందె. విధవయో
ర్తిదిచేసి క్రమ్మర ధవు నింబొందె. అపుత్రవతి యోతీఁ వ్రతంబు సలిపి, పు
త్రుని బడసి, దేహాంతంబున మోక్షంబుఁ గాంచె నీవ్రత ప్రభావంబున.
సీ. విష్ణుఁడీ వ్రతమునఁ, గృష్ణావతారుఁడై, బహుపుత్రులనుగాంచె, భార్యలందు
నలువయీ వ్రతమును, సలిపిగాయత్రిని, సావిత్రి నొందె, నుత్సాహ మెసగ
బలవైరి యీవ్రత ప్రభావంబున జయంతుఁ, దన యుఁ బడసెను దారలీల
నీవ్రతంబు వసిష్ఠుఁ డీలఁజేసి యగ్నిహోత్రో, త్రోవిధికి కామధే, నువను బొందె
గీ. గౌతముఁడు శతానందుని, గనియెనుతుని, మౌని వర్యు నీవ్రత, మహిమచేత
జనకుఁడును గాంచెనీవ్రతా, చరణమునను, లోకమాతనుసీతన, స్తోకమహిమ.
వ. మఱియుఁ జిత్రాంగుండను, మహీపతి యీవ్రతం బాచరించి, స్వర్గలోకంబు
ను బొంది యింద్రుని చేతఁ బూజితుండై సర్వాన యనసుందరి యగు, నూ
ర్వశితోడఁ గ్రీడించి, కల్ప ద్రుమంబునుఁ గొని, మగుడి భూలోకంబున కరు
దెంచి, నిజ గృహంబునఁ జిర కాలంబు నివసించి పండితులగు పుత్రులం గని,
వారలకు రాజ్య పదంబుఁ గట్టి, దేహాంతంబున మణి శోభాఢ్యంబగు కాంచ
న విమానం బధిరోహించి శ్రీమత్కై లాసా చలంబున కరిగి, యందు బహు
కాలంబుసుఖియించి, యనంతరంబపరబ్రహ్మసాయుజ్యంబుఁ బొందె నెంతయు.
గీ పూర్వము సుభగుఁ డనువొక్క, భూసు రుండు, పరగ శాస్త్ర పరిజ్ఞాన వి
రహి తుండు.
చదివినసురాక యుండు నుశాస్త్రమునెని, కిఖిలజనములుమాగఁడ,టంచుననగ
వ. అపుడు దివ్యంబయిన యీయుమా మహేశ్వర వ్రతంబు భక్తి యుక్తుండై,
విధ్యుక్తంబుగా నాచరించిన, సర్వ విద్యా స్వరూపిణి యగు సరస్వతి మ
హాదేవి కృప వలన, నా సుభగుని జిహ్వాను నటించె, ఆక్షణంబ సర్వ శా
స్త్రార్థంబు లతనికిఁ గరతలామల కంబులై యొప్పె. అపు డప్రతి మానుండై
యుండె నతండు. ౩౦
ఉ. అత్తరి రాజుఁ డొచ్చెన, లాభిజ విభుండగు నమ్మ హీసురుం

జిత్తమునం బెట్టి దయఁ, జేసి యుపాధ్య, నం బొసఁగావి
ప్రోత్తము విద్యఁ జూచి, నతు, డొప్పంగఁ జేసి రశేష మన్త్రములన్
సత్తుగ నేర్పె శిష్యులకు, సంతత మాతఁడు సర్వ విద్యలన్. ౩౨

వ. మఱియు నతఁడు సర్వ శాస్త్ర కోవిదు లగు పుత్రులం బడసి, దేహాంతంబు
న దివ్య విమానా రూఢుండై, శివ లోకంబుఁ జేరియుండు గాఢా పత్యంబుఁ
బొందె మోదంబున. ౩౩

గీ. మఱియు సింధు సేతుపడు, మహీపతుండు, శత్రుపు దేశాధిపాళి బాధనొంది
విడిచి పురమును భయపడి, యడవిఁ జేరి, యశివ లోకముఁ జెందమా,
లాశి యగుచు. ౩౪

వ. అంత దపోధనుండగు నగస్త్యుండట కరుదెంచిన, నమ్మహా మునికి, విన
యంబున మ్రొక్కి యన్నరేంద్రుండు నిజ వృత్తాంతంబుఁ దెల్పిన నప్పుడు,
ముని పుంగవుండు నీ వ్రతంబు నీతని కుపదేశించె నెంతయు. ౩౫

గీ. భార్యతోడను వ్రతమిది, పార్థివేంద్రుఁ, డాచరించెనునంత వ్రతాంతమందు
కుంజరాకృతి శివునాజ్ఞ, గుహ్యకేశుఁ, డతని సవిధంబునకు వేగ,నరుగుదెంచి.

మ. ధరణీపాలక! నిన్ను గ్రమ్మర భవ, ద్రాజ్యంబు నన్నిల్పెడి
స్వరభూగోన్నతి పట్టబద్ధమిది, తద్వైరి వ్రజంబుల హాని
చిరహీనల్ రమ్మని నన్ను నీకిడఁ బ్రొ,చెం దేవ దేవుండు స
త్వరతన్ మత్స్యప మేనుజేర వలభా, స్వర్లీల రమ్యంబుగన్. ౩౬

వ. అని యతనిం బిలుచుకొని చతురంగ బలంబుల తోడ, గజస్కంధారూఢుం
జేసి భార్యా సహితంబుగాఁ దోడి తెచ్చి శాత్రవుల బరాయితులం జేసి,
యమ్మహీపాలునకుఁ బట్టంబుఁ గట్టి యమితంబగు ధనం బొసంగి, పరస్ప
ర సల్లాపం బొనర్చి, గుహ్యకేశ్వరుండు, తదను మఱి నిజ పురంబుఁ జేరె
నంతన, భూవరుండు చిర కాలంబు సకలేప్సిత భోగంబు లనుభవించి, కై
లాస నగరంబుఁ జేరి మోక్షంబుఁ జెందె నెంతయు. ౩౭

గీ. మఱి యనేకులు, మానవుల్ మాన లార, యీ వ్రతంబును గావించి, యీప్సితముల
బొంది తుదముక్తిఁ జెందిరి, భూతలమున, స్కన్దపోత్తమ మహిమంబు లె
న్న దరమె. ౩౮

వ. మఱియు నీచరిత్రంబు విన్న పఠించిన సకల జనంబులు వాంఛిత భోగంబు ల
నుభవించి పరమ గతి నొందుదు రెంతయు. ౪౦

* శివరాత్రి వ్రతము. *

క. అతిశయముగ శివరాత్రి, వ్రతము సకలశుభ పరంప, రాపహపాలము వి,
శ్రుతముగ మీకు వచించెద, క్షితి నిర్జర వర్యులార, చెన్నుగవినుడి. ౪౧

వ. నిత్యసమాధి భేదంబుల వలన నీవ్రతంబు చతుర్విధంబులై యుండు, మా
స మాసంబున ద్వితీయ యగు కృష్ణ చతుర్దశి శివాఖ్యాన్మోక్ష ప్రదాయిని
యగుచు మాస శివరాత్రి యని కథితంబగు, అదియ నిత్యానిత్య భేదంబు
న బరగు. సోమవారయుక్త యయిన యమావాస్య, యోగజ యైన శివరా
త్రి యనంబడు, మాఘ మాసంబున శుక్ల పక్షగ యైన ప్రతి పద్దినంబు తు
రీయ చతుర్దశి శివరాత్రి యనికీర్తితంబగు, నాదినంబు ప్రక్రమించి చతు
ర్దశి పర్యంతంబు నేక భుక్తంబుగా, నియమంబున సంకల్పించి నిత్యంబు
సమాహిత చిత్తుండై యుండ వలయు. ౪౨

సీ. అరుదేర శివరాత్రి, యరుణోద యమ్మున, దగ లేచి, సత్యాచి,తఘ్నను మహేశు
జ్వాలి కామాలి కా,సాహస్ర నిలయు మ,హా లింగ మూర్తిక,ళ్యాణ గుణగ
రిష్ఠుని శివుని ప,రిచ్ఛిన్న వైభవు, హృత్పద్మ మధ్యగు, నెలమి దలఁచి
స్వాచ్ఛోదకంబుల, స్నానంబుఁ గావించి,యా రాత్రి నాలుఁగు, యామములను
గీ. శంభు లింగంబు సకలోప, చారములను, బూజఁ గావింపనగు మాఘము నను, బూర్వ
పక్షమాదును, పక్షతి ప్రభృతిఁ జేసి, యిదియెయగు, తుర్యశివరాత్రి యిద్ధరిత్రి.

వ. ఇవ్విధంబున శివప్రియంబులగు చతుర్విధ శివరాత్రుల యందు, శుద్ధాత్ముం
డగుచు జాగరూకుండై శివుని బూజించి పరదినంబున స్నాన సంధ్యాది ని
త్య కృత్యంబులు దీర్చి, శివభక్త సహితుండై భుజింప వలయును. ౪౪

క. ఈనాలుఁగు శివరాత్రుల, మానుగ వ్రతమొప్పఁ జేసి, మహిని సలిపినన్
వానిసుకృతంబు లెన్నం, గానోపన నేక కోటి, కల్పము లైనన్. ౪౫

వ. కావున నీవ్రతం బాచరించిన పుణ్యాత్ముం డైహికభోగంబులను భవించి యం
తంబున మోక్షంబుఁ గందునేమి యాశ్చర్యంబు. మాధవుండే తద్వ్రతంబుని

ధ్యుక్తంబుగా నాచరించి, మహాదేవ ప్రసాదంబు వలన దిక్పతిత్వంబు బడయ గాంచె. చతుర్ముఖుండే తత్ప్రభావంబున సర్వ సృజనాధికారంబులం బూనె, ఇంద్రుండును నిది యాచరించి యింద్రత్వంబు గాంచె. మఱియుఁ గొందఱు బృందారకులు నీ తద మహాత్మ్యంబున గణాధి పత్యంబు గాంచిరి. అనేక ఋషులు తొల్లి యీ వ్రతోత్తమంబు సలిపి పునరావృత్తి రహితంబగు వైరాజ్యంబు బొందిరంతయు ౮౮

సీ. ధనదుండు పొందెను, ద్రవిణాధి పత్యంబు నీవ్రతోత్తము మాచరించి యున్న సర్వాతి శాయిని శక్తిని బడసిరి, వాయు వరుణులు నీ వ్రతము వలన ప్రఖ్యాతిఁ గల్మష పాదుఁడన్నర పతి, గౌతమ మునివలన గరిమ నిదియు విని విధానంబున, నొనరించి బ్రహ్మహత్యను వీడి శాపవిముక్తిఁ గాంచె

గీ. స్త్రీవత మహిమ క్రమ్మర నిష్టమొసగ, రాజ్య పట్టాభి షిక్తుఁడై, రమణమీఱ పరమ దుర్లభ భోగంబుఁ బడయఁ గాంచి యంత మున ముక్తిఁ జెందెను మహాదేవ కృపను. ౮౯

వ. ఇండియు వ్యాధుం డొకండజ్ఞానంబున, నొకానొక శివరాత్రిని, మహారణ్యంబున వ్యాఘ్రంబు గనుంగొని భయంబున, నొక బిల్వ వృక్షం బెక్కి రోదించి నిరాహారుండై బిల్వపత్రంబుల, నశ్రుకణ బిందువుల నుండి పూజితంబు పై వైచిన దళంబు లందొక లింగాకారంబగు శిలపైఁ బడియె. అట్లు వృక్షంబు మీదను నారాత్రి జాగరణంబొనరించి, క్షుత్పీడితుండై పరదినంబున దైవయోగంబున మృతిం జెంది, శివరాత్రి ప్రభావంబున శివలోకంబుఁ జెందెననఁ దంతు.

క. మును నొక నీచ కులాంగన, తనువున జరనెనసి, రోగతతి పీడితయై యనశన యగుచున్ శివరాత్రిని నుపవాసంబుఁ జేసి తెలతెల వారన్.

వ. మఱునాఁడు ప్రాణంబులు వీడి, దివ్యదేహంబుఁ బొంది, దివ్య విమానారూఢయై శివలోకంబుఁ జేరె శివ ప్రసాదంబున. ౯౦

క. అవధానంబున వినుఁడీ, శివరాత్ర్యాగమము మీకుఁ జెప్పెద, మునిపుంగవులార! తొల్లి రాత్రియుఁ, బవలుంగను పడక సర్వభావ రహితమై. ౯౧

వ. గాఢాంధ కారంబు నగుటయు, నపుడు మహేశ్వరుం డొక్కరుండె కేవలంబు నుండె. అతనికి సాక్షిణియై, చతుష్షష్టి గణాన్విత యగు పార్వతి

యొనర్చు, హృత్పద్మాలయంబునం బూజించుచుం దెక్రమ్మరయథాపూర్వా బుగా సృష్టి కాలంబును నెంచ, కరుణాకరుండగు నమ్మహాదేవునకు, మహాదేవి ప్రణమిల్లి, దేవా! యిమ్మహావిధ తమసంబున మదీయ హృదయాంబుజంబున నీవు పూజితుండ వైతివి గావున యీచతుర్విధ శివరాత్రుల యందు, నాలుగు యామంబుల, జగద్గురుండ వైన భగవంతుని నిన్ను, బూజించినయా జనులందఱు భవత్కృప వలన భూలోకంబున సకల వాంఛితంబులు బొంది పరంబున ముక్తిం బడయ వలయు. నాకు శివరాత్రి వ్రతంబిది భవత్ప్రియంబగు గాక యని పలికి ప్రసన్నుండైన మహేశ్వరు వలన వరంబుం బొంది, భవాని ప్రథమంబున యీవ్రతం బాచరించి, పరమానంద నిర్భరయగుచు మహేశ్వరు సన్నిధి వసించె, హేరంబ స్కంద ప్రముఖులగు శివ కుమారులను గణేశ్వరులును, నంది భృంగి, మహాకాళ ప్రముఖులును, నట్లనమహా వ్రతంబిది యాచరించి రెంతయు.

గీ. బ్రహ్మవిష్ణులుమును పరస్పరము, భయమె, సాగజ్యోతిర్మయంబగు, లింగమూర్తి
శంభుగనలేక మదినిస్వా, శ్చర్యమంది, యిరువురీశ్వరుఁ బూజించి, రెలమిరాత్రి.

వ. అంత భగవంతుండు ప్రసన్నుండగుటయు, వారలు మహాదేవునిం గని ప్రణమిల్లి సంస్తవం బొనర్చి పరమభక్తి వినయాన్వితులై నిలచిన. ౫౮

గీ. తదప రాధంబు సహియించి, దయ దలిర్ప, వాంఛిత వరంబుల నొసంగి, వారి కపుడు
విశ్వవిభుఁడ ఖండానంద, విగ్రహుండు, శంభుడంత హితుండయ్యె, సంతసమున. ౫౯

వ. అదిగావున నేతద్వ్రత మాహాత్మ్యంబు వర్ణింప నాకశక్యంబగు. మఱియు బృహస్పతికి వ్యాసులకు నైన నిట్టిదని పేర్కొన నలవి కాదు. సనత్కుమార యోగీంద్రుఁడు వచింప నెఱుఁగునో నెఱుంగఁడో జగంబున. ౬౦

గీ. ఇందుధరుని వలన, నందియేతద్వ్రత, మహిమనాలకించి, మానసమున
హర్షజలధిఁ దేలి, హరుమహిమంబిప్పి, ధంబువాగ గోచరంబు జగతి. ౬౧

వ. అవ్విధంబుననే యీవ్రత మాహాత్మ్యంబు మనోవాగగోచరంబగు శివాభీష్టంబైన యిది పఠించిన వినిన జనుండు సకల భోగంబు లనుభవించి యాస్తికులగు పుత్రులం బడసి యంతంబునఁ గైలాసంబుఁ జేరి ముక్తిం బొందుదు రెంతయు. ౬౨

* కేదారవ్రతము. *

క. కేదారవ్రత మహిమం, బాదరమున నాలకింపు, మనహిత మత్తై
మేదిని సకలక్లేశు, ప్రోత్సాహన హేతు, వినియు పాపము లారా! ౫౯
వ. భాద్రపద మాసంబున శుక్లపక్షాష్టమి యందు వ్రతంబిది యారంభించి యే
కవింశతి దిన పర్యంతంబు విధ్యుక్తంబుగా ననుష్ఠేయంబగు, గాక తత్ప్ర
మాణాధికంబున నేని యీవ్రతంబు నియమ మానస్థితుండై విధానంబున నా
చరించి భుజింప వలయు. సర్వాభీష్టప్రదంబగు నీవ్రతంబు నాచరించి సమ
స్తభోగంబులను భవించి యంతంబున మోక్షంబు బొందు నెంతయు. ౬౦
గీ. నగజ, చేసి పతికి నర్ధ దేహంబయ్యె, నజుఁడుచేసి హంస, యాన మొందె
శేషశాయి చేసి చెందె వైకుంఠంబు, వజ్రిచేసి దైత్య, వరులఁ గెల్చె ౬౧
గీ. సలిపి యీవ్రతంబు, సప్తర్షి వర్యులు, బ్రహ్మ శాపముక్తిఁ, బడసిరెలమి
వసుధ మున్ను భాగ్యవతి పుణ్యవతియన, నిరవు దిదియుఁ జేసి, సిరులు గనిరి.
క. శివహితమగు నీవ్రతమును, భువిశుద్ధుఁ డొకండు చేసి పుత్రులఁ బడసెన్
సువినయ వరులను మాన్యుర, ననసూయుఁ డతఁడు మఱియు నాత్మజ తతికిన్.
వ. వ్రతంబిది యుపదేశించి, నానావిధ సనంత భోగంబులను భవించి యం
తంబునఁ గైలాసంబుఁ బొందె, మఱియు నీవ్రతం బాచరించి యనేకులు ప
రమపదంబుఁ బొందిరి కావున, నీవ్రతమాహాత్మ్యంబు పఠించిన వినిన శివాజ్ఞ
సకల శ్రేయంబులం బొంది ముక్తిం బొందుదురు. ౬౪

కళ్యాణవ్రతము.

క. కళ్యాణ వ్రతమిక, కళ్యాణ విధాయకంబు, గానుడి వెనకొ
శల్యంబున నాలింపుము, కళ్యాణ నగేంద్ర ధన్వి, కామిత మొసగున్. ౬౫
సీ. మీనరాశినిఁ జేర, మిహిరుండు శుక్లపక్షమున నుత్తరనక్షత్ర, స్నానమునను
జాగరూకుండయి, సకల కళ్యాణ మూర్తులఁ బార్వతీ శంకరులఁ దలంచి
వేకువ చనిసని, ద్వాదశోదకంబుల, నవగాహన మొనరించి, యధికనిష్ఠ
నిత్య కర్మంబులు, నియమంబుతోఁ దీర్చి, శివసపర్యా లోల, చిత్తుఁ డగుచు
గీ. స్నానమునఁ జేసి పార్వతీ,శంకరులను, బూర్ణకుంభాభిషేచన, పూర్వకముగ

షడాననుం బుదయగావించి, బ్రాహ్మణులకు, దానములొసంగి శక్తికిఁ, దగినయట్లు.

వ. మఱియు మనోహర భక్ష్య భోజ్యాదుల సంతుష్టిం జేసి శివపూజా పరుండై
న శివ పూజా రహితుండైనను శివాలయంబున కరిగి దేవదేవునికి మహా
దేవునకుఁ బ్రణమిల్లి, యథాశక్తి నుప హారంబు సమర్పించి, ప్రదక్షి
ణత్రయంబొనరించి, మనంబున శివునకుం బ్రణమిల్లి, వేగంబున నిజ గృ
హంబునకుఁ జేరి శివ భక్తులగు ద్విజోత్తముల తోడ నారాత్రి శివధ్యానప
రుండై గానంబు సేసి, పాయసం బేని, భుజియించి దర్భ శయనంబున ప
వళించి నిద్రించును. ౬౮

సీ. అపరోదయంబున, హవనంబు తోలేచి నిత్యాహ్నిక క్రియల్, నిర్వర్తించి
గౌరీ మహేశ్వర, ప్రతిమలు రెండును, భక్తి తోడ
శివభక్తులను మహా, శిష్టులునగు విప్రో, త్తములకు నిరువురకు ముద మొసఁగి
యద్దినంబునను, హరభక్తి సహితుండై, యేకవారము భుజిం, పంగ వలయు

గీ. ఇట్లొనరుచు నాశివమీ వ్రతం, బెవ్వఁడేని, సల్పు నమ్మహాత్ముఁడు స్వేచ్ఛ, సకల భోగ
ముల ననుభవించి భూతలం, బునను బిదప, సుచిరంబగు కైలాస, గిరినిఁ జేరి.

వ. అందుఁ జిర కాలంబు భోగంబు లనుభవించి యంత శివాజ్ఞ మోక్షం బొందు
ను కౌంతేయ. ౬౯

ఉ. మున్ను జగన్మయుండగు హరి, మోదము తోడ వరించి లక్ష్మిని
జెన్నుగ నిప్పి వ్రతముఁ జెందె సరస్వతి నబ్జభూవుఁడ
త్యున్నతి వృత్రవైరి చెలువొందఁగ గోమజ నేలె భానుఁడున్
సన్నుత శీలయై యుషను ఛత్ర నిభాస్యను బొందె నంతయున్. ౭౦

సీ. చంద్రుఁ డుపోషితమును, సప్తతారలనశ్వి, నీప్రభృతులఁ బొందె నెయ్యమలర
నీవ్రతం బొనరించి, యిలనగస్త్యుండును బ్రేమలోపాముద్రఁ బెండ్లియయ్యె
రాక్షసుతలమృత చంద్రవల్యాఖ్యలు, పూర్వమీ వ్రతమును, బొసఁగఁ జేసి
తత్ప్రభావమున స్కందప్రసాదము నొంది మగనిఁ జేర్చు జన్మములు గాంచి

గీ. దేవ సేనాల వల్యాఖ్యలై, వరించి, దేవ సేనా ధురంధరు దేవదేవు
బాహులేయుని సంతోష, భరితులగుచు, నతనితోడను గ్రీడించి, రనుదినంబు.

వ. మఱియు దేవాంగుండను మహా మునికిఁ బుత్రియైన లావణ్యవతి సుకేశి యీ
వ్రతం బాచరించి శంభు గణాగ్రణి కైలాస వాసియునగు నందికేశ్వరుని భర్తగాఁ

భాద్ర శ్రావణ శుక్లల మహాగనా సేవిత మహేశ్వ. సర్వ పూర్ణ స్వామి
సుహాసిని [illegible] ప్రమృత్యైవ కిస్వ వినుపురి పు
[illegible] బివరకాస్త్రులైరి. కంఠిస్వడి ప్రశ్న ప్ర
[illegible] ప్రతంబునా జేసి
భావముల [illegible] జల [illegible] యు [illegible]
ము [illegible] బట్టి [illegible] యీ ప్రతా చరణంబున
శుభ [illegible] సంయుతలగు [illegible] గాడె, మఱియు బహుజనులు సర్వ
పాపస్య [illegible] ప్రతంబు [illegible] లోకంబున, యథేప్సిత భోగంబు
[illegible], సుప్రతులు బడసి దేహాంతంబున కైలాసంబు జొచ్చి రెంతయు

సీ. [illegible] ప్రతమిది, భక్తి [illegible] నొనరించి సర్వేశుడయ్యెను. సతిరింబాను
[illegible] మరాళ [illegible]
[illegible] పుత్రుల్, [illegible] యులగాంతురు, [illegible]
[illegible] జనములు, మనిశాంక్తి లంబుగ, [illegible] వ్రతము, [illegible]

గీ. యీ ప్రతోత్తమ మాహాత్మ్య, [illegible] సర్వంబు, [illegible]
విననసిడియుపశించిన, విమలమతులు, పొందుదురభీష్ట భోగముల్ భూతలమున.

* శూల వ్రతము *

క. శూల వ్రతమును మిదివెన, నాంగెపు మహామునులార! యాఖిలాభీష్ట
బులకు [illegible], [illegible] వాచరించి [illegible] ౨౪

[illegible] తు [illegible], [illegible] ది [illegible]
[illegible] యుమూంభు. [illegible], చంద్ర [illegible] ౨౫

వ. హృదగు [illegible] బుగ దల చి గృహంబు [illegible] స్మరణా పూర్వ
కంబుగా [illegible] బులు [illegible], [illegible]
[illegible] బును, [illegible] బును, మహాసహాత్ంబునగు, శుభప్రదంబుని [illegible]
[illegible] బుగా నభిషేకింపవలెను, [illegible] పూజనము [illegible]
[illegible] ధాన్యంబులు. [illegible] మహోన్న [illegible], [illegible]
[illegible] బున [illegible] నారమున రుద్రాక్ష [illegible]
[illegible] తదనంతరంబు
[illegible] బున [illegible] ప్రదక్షిణ పూర్వకంబుగా [illegible]
[illegible] బ్రాహ్మణుల తోడను, [illegible]
[illegible] మహానవ [illegible] మరునాడు ప్ర
[illegible] భుజించి. [illegible] [illegible] మరుగురున [illegible]
[illegible] బున [illegible] బులోన [illegible]

యంత శివభక్తి సహితంబుగా భుజియింపవలయు, ఇవ్విధంబున నీవ్రతం బె
వ్వరాచరించిన వారలు సకలశత్రుకుల జయింతురు మహావ్యాధి దొలంగి,
పూర్ణాయుష్మంతు లగుచు వంశవర్ధనులగు పుత్రులం బడసి యఖిల భో
గంబు లనుభవించి యంతంబున శివసాయుజ్యంబు గాంతురు. సత్యంబిదియు.

గీ. అంబుజాక్షుండు మున్నివ్వ్రతంబు సలిపి, కాలనేమి నిదనిమేష, గ్రామమునను
బూన్వయమున జాము దగ్నియు, భూరిబలుడు, కార్తవీర్యార్జును నిశ్రితు గ
ల్గ మణాచె ౭౭

వ. మఱియు నీవ్రత ప్రభావంబున బూర్వంబు హరి శిరోవ్యాధ యణంగె, సుధ
ర్ముండనువ్రత మాహాత్మ్యంబున వృత్తాసురు జయించె, నీవ్రతం బొనరించి మే
ఘూంకుండను మహీంద్రుడు పుత్రులను, సహస్రసంఖ్యలగు పుత్రుల
ల భోగంబు లనుభవించి కైలాసంబు బొందె, మఱియు, ననేకులీవ్రత మా
చరించి, నిజాభీష్టంబు బొంది రదిగావున. ౭౮

క. ధారుణినీ వ్రతమెవ, వ్వారలు సలుపుదురు నధిక వాంఛిత సఫలల్
దూరంతరంబుగ దొరకును, సారెకు రోగంబులుండ వభయ సిద్ధిన్. ౭౯

వ. మహాబలుండగు శివభక్తుండగు బ్రహ్మ మాహాత్మ్యంబు నావ్రతాంగమై యగు,
భానుసంపుటకి జెప్పినది నాచేత వ్యాసమునకు దెలిపె. సర్వకార్య
శనంబగు నీవ్రత మాహాత్మ్యంబు వినియుండెడు వినువారు జనులకు మృత్యుభ
యంబు లేదు నిజంబు. ౮౦

* వృషభ వ్రతము. *

క. ఋషులార వినుడు నుడివెద, వృషభవ్రత మొత్తమంబు నినుడగు దేవ
వృషభమునకు శుద్ధాష్టమి, న పస్సున లేక యుగాదిన్ భక్తిన్. ౮౧

వ. చిద్రూపిమైన దేవి తోడ వృషారూఢుండగు మహాదేవుని హృదయంబు
జంబునం దలంచి శుద్ధజలంబుల స్నానము చేసి నిత్యమాన్యతులై, సంధ్యావందనా
దినిత్యకృత్యంబులు నిర్వర్తించి, కాంచనంబున నైన, రౌప్యంబున నైన, పా
ర్వతీ సహితంబుగ, వృషభారూఢుడగు శంభుని ప్రతిమ బొనరించి దివ
వ్య బులగు పంచామృతంబుల నభిషేకం బొనరించి, శుద్ధాన్న పాయస నాకు
లను నైవేద్యం బొసంగి, సకలోపచారంబుల బూజించి యవ్విధంబున స
ద్వాచారుండును శివభక్తుండు నగు విప్రునకు దానం బొసంగి ౮౨

క. అంతశివాలయమునకున్, సంతసమునం జనిశివున కొసంగి యుపహారం
బెంతయు ప్రదక్షిణవిధిన, నంతర్తే వేయు నమనునతిం జేసి పదుక్. ౮౩

వ. అనంతరంబ నిజగృహంబుఁ జేరి, మతిమంతుండు శివభక్తులైన భూసురోత్త
ములకు దక్షిణాపూర్వకంబులేని, ఫలంబులేని భుజించి యీవ్రతం బాచరింపవ
లయును. లేక శుద్ధాన్నంబు, పాయసంబే సి వ్రతఘ్నంబు గాకుండ భుజించియా
చరింపఁ దగు నంతియు ౮౪

గీ. ఇంతి యాయాహ్నికక్రియ, లాచరించి, యీ మహర్యంతము పురాణ మాలకించు
పిదప సిద్ధతల్పంబున, నిద్రఁ జెంది, వేగుటయు లేచి కమునిత్య, విధులు దీర్ప.

వ. ఇవ్విధంబున శంభు భక్తుండును నగు విప్రునకు భక్తితోడ శంభు విగ్ర
హంబు దానం బొసఁగి పుణ్యవ్రతంబిది మనుజోత్తము లెవ్వరాచరించిన
వారలకు నాయుర్ధనంబు విద్యయు పుత్రులు సౌఖ్యైశ్వర్యంబులును గల్గు
నాశ్చర్యంబే పూర్వంబు విష్ణుం డాచరించి విధ్యుక్తంబుగా నీ వ్రత ప్రభా
వంబు వలన పరమైశ్వర్యంబుం బొంది పక్షిరాజగు గరుడుని వాహనంబు
గాఁ గైకొనియె. ఇంద్రుండు నీ వ్రతంబును జేసి నుత్తమంబగు నైరావతం
బధిరోహించె, వహ్నియుం దీని నాచరించి, మేషవాహనంబు గాంచె. శమ
నుండీవ్రత మొనర్చి, మహాకాయంబగు మహిషంబునుం జెందె. నైరుతియు నీ
వ్రతంబు సలిపి యత్యుజ్జ్వలంబగు నరవాహనంబు బొందె. వరుణుండీవ్రతా
చరణ మకర వాహనం బెక్కి చెలంగె. వాయువు నీ వ్రతంబునఁ గృష్ణసా
రంబును వాహనంబు గాంచె. కుబేరుండును నిది చేసి ధన్యుండైన పుష్పక
విమానంబు నధిష్ఠించె, ఈశానుండు నీ వ్రతాచరణంబున, ధర్మరూపయగు
వృషభంబును జెందె. మఱియు. ౮౫

మ. రవి యీ వ్రత్తము నేసి చక్రమును నై, రాజిల్లు తేజస్సమ
గ్రవిలాసస్థితి గాంచె నీ వ్రతమునన్ రత్నోజ్జ్వలంబైనది
వ్యవిమానంబును జెందెఁ జంద్రుఁడును నీవ్రత మ్మెట్లు గావించియుం
గవి నుడో మునివర్యులార యిదియున్ గణ్యోన్నతి మాహాత్మ్యగన్. ౮౬

వ. మున్ను మహారాష్ట్రజనేశ్వరుండగు, విశ్వసేనాహ్వయ రాజు, తాపస శ్రే
ష్ఠుండగు వసిష్ఠుని జేరి వినయంబునఁ బ్రణమిల్లి స్వామీ యతీతానాగత ప్రవృ
త్తాంత బిభ్వర్య చేత నివు నుతివెద నాకు వచింపుము జగద్గురుండవగు న
కు బ్రణామంబుఁ జేసెదనని పవ్వచనంబులు విని మునిపుంగవుం డతని కి
ట్లనియె. ౮౭

క. అతిపుణ్యంబగు వృషభ, వ్రతమున్ గావించితిక్ ధరాపతి నేతి

వ్రతమహిమమునఁ ద్రికాలస్థితిసూచకము గనుదెలుతు సతతసుకా. ౮౯

వ. మఱియు నీవ్రతమువలన నకోరిన యిష్టంబులు సమకూరుటయే కాక యనన్యగర్భిణీ వచనంబులు విని మహిమాన్విత యూర్వశి యుక్తయై తానువ్రతం బాచరించి తన్మహిమంబున, సత్ఫలంబులు త్రికాలజ్ఞానంబుఁ బొంది యష్టసిద్ధుల గాంచి సద్గతిం బడసెనని తెలియు. ౯౦

క. జననాథుఁడు వివృతాఖ్యుఁడు, ఘనుఁడే తద్వ్రతము సలిపి ముదమునఁ జాలం జెనుసహాధోభువనము, లనుపమసిద్ధశ్రీ పదముల నేహాముత్రడు. ౯౧

వ. ఇట్లు చరియించి యనేక సకలాభీష్టఫలంబులఁ గనుంగొని రాజసమాజులకును వ్రతంబుఁ జెప్పి తన్మహిమంబున బహుకాలంబు రాజ్యంబు జేసి యంతంబున శివసాయుజ్యంబుఁ బొందె, కావున నీవ్రతం బాచరించి, పుణ్యాంగనలు సకలకాంక్షితంబులు పొంది, దేహాంతంబున మోక్షంబుం బొందుదు రంతియు.

క. క్షోణీశ సర్వసిద్ధిప్రద వ్రతమౌ, మాహాత్మ్యంబు సేయు వచియించెదనిపు డ్రతియుగ వినవయ్య ఇల, నతులంబగు మోక్షమబ్బ నమ్మనందు ఁ. ౯౨

* శుక్రవార వ్రతము. *

మునీంద్రకులావతంసుఁడవా కి సర్వాఘనాశనంబును గౌరీప్రియకరంబగు శుక్రవార వ్రతంబు వచియించెద, భానుఁడు మేషగతుఁడైన యప్పుడు, శుక్లపక్షంబున శుక్రవారంబునఁ బ్రభాతంబున లేచి, గౌరీమనోహరుండగు హరుని డెందమునఁ దలంచి శుద్ధజలంబులఁ గ్రుంకి, మడుగుగట్టి, నిత్యకర్మంబు సమాప్తంబు జేసి మనోహరంబగు కలశంబును శుద్ధోదకంబులఁ బూరించి, యామహాదేవి నావాహనంబుఁ జేసి, గంధపుష్పంబుల నర్చించి, పాయసాపూపంబు లాదిగా నన్నంబు నైవేద్యంబిడి భస్మరుద్రాక్షాభరణభూషితులగు సుమంగళీజనంబుల నెనమండ్ర, సర్వాంగసుందరులగు కన్యకల నేడ్గురను, గంధపుష్పంబులం బూజించి, పరిశుద్ధాంతరంగుఁడగుచు, నారికేళ, శర్కరా సారంబుగా, దానిం బొసంగి, యాంతశివాలయంబుఁ జేరి, ప్రదక్షిణంబు సేయుచుండఁగు, దేవదేవునికిఁ బ్రదక్షిణపూర్వకంబుగా నమస్కరించి భక్తియుక్తుండగుచు, పాయసం బొసంగి ప్రణామంబుఁ జేయుచు వంతుండగుచు మధ్యాహ్నంబేగ, రాత్రికాని, పరిశుద్ధుండగు భక్తులతో నన్నంబు, భుజియింపనగు, ఘనంబు సేసి యపూపంబు లేవ్రతస్థులకు గా కుండఁ దినవలయు సిద్ధిరంబున మర్త్యుండెవ్వఁడేని శుక్రవార వ్రతంబు చేయు నతనికి గౌరిదేవి ప్రసన్న యగుచు సర్వాభీష్టంబులొసంగును ధృ

వంబు. శుభప్రదంబు నగు నేతద్వ్రతం బాచరించి ప్రక్రాంత తనకేర్ప నీ
వ్రతంబు వెలయునట్లు గావరబు వెడన నతిసత్కీర్తివరం బొసంగి యు
యంతి ధ్యానంబు నుండె. ౯౦

సీ. లక్ష్మియీ వ్రతమును లో మీర గావించి లక్ష్మీస్వరూపమొందె కైలాస వాస
శారదయీ వ్రతమహా వైభవంబున సర్వ విద్యాధిపత్యంబు వెలయ గాంచె
సద్భక్తి నివ్వ్రతాచరణంబు నసమాన పుణ్యల్ గొందినా సామ్రాజ్య మొందిరెలమి
ఋషులు సుఖముల్ గొందిరి, వ్రతమును సల్పిరి, ధ్యాన పదలఘు సంతతులు గాంచి
గీ. రంబ ప్రియ మగు నవ్వ్రతాచరణను, గొందరూరు ముల్ శుభాప్తులు
గొంది రెలమి

యఖిల వాంఛిత ములు గాంచి, రద్భుతంబు, యీ వ్రత మహిమ మున్ను
నిరుపములు. ౯౧

వ. మఱియు నేతద్వ్రతా చరణ పారీణులగు, కొందఱు ఖండిత భోగంబు లనుభ
వించి, యంతంబున, సాలోక్య. సామీప్య, సారూప్య, సాయుజ్యంబులు,
పునరావృత్తి దుర్లభంబులు పొందుదు రె తియు. ౯౨

* గౌరీవ్రతము రెండవది. *

క. ఇంతికిని మనోభీష్టత, మంత్రైరెండవ వ్రతంబు మహి వెలుగునను
గ్రఖిల శుభప్రద మిది, యింబరిమ ప్రమిపినుడు యోగీంద్రులారా. ౯౩

వ. ఆశ్వయుజ మాసంబున శుక్ల పక్షంబు నహస్తా నక్షత్రంబు తృతీయ బాచరించు
ఉగనరి, యాదిన బున బ్రహ్మముహూర్తంబున లేచి, కాల్యకృత్యంబులు నిర్వర్తించి శి
వాగమ ప్రకారంబున మహాదేవి బూజించి, భక్తులకు, యథాశక్తి దానం
బొసంగి, దేవాలయంబున కరిగి, యచ్చను మాశీకిరులకుం బ్రణమిల్లి య
థాశక్తిను సారంబుగా, ధనంబు పాయసం బొసంగి, నిజగృహంబుచే,
శిరస్నాతంబున ముద్గఖండ భక్షణంబు చేసి, యీ మరునాడు శుద్ధయై
శివభక్త సహితంబుగా భుజియింపవలయు, ఏతద్వ్రతం బాచరించి పూ
ర్వంబున, నింద్రాణి సురేశ్వరుడు పతిగా వరించె, యుమా దేవియు శాంభవప్రి
యంబగు నివ్రతం బొనర్చె, సూర్యునకు భార్యయై ఛాయాదేవి బడసె తిష్ఠా రి
రక్ష, కీర్తి నివారణంబుచేసి మఱియు ననరు వ్రతిం బాచరించి సద్గ
తిం బొందిరి. ౯౪

* మహానవమీ వ్రతము. *

గీ. వినుడు నవమీ వ్రతంబింక వీనులలర, నఖిలవాంఛితార్థంబిదె, నేవచింతు

ప్రతిశబాదిగ నత్యంత భక్తి శుక్ర, వారవిధమున గౌరీ సపర్యఁ జేసి. ౧౦౧
వ. నవమీ దినంబున, ప్రభాతంబున లేచి, శుచియై, సమాహితచిత్తుండగు
చుఁ, బుణ్యజలంబులఁ గ్రుంకి, విధానంబుగా నిత్యకర్మంబు లాచరించి భ
క్తవాంఛార్థదాయిని యగు మహాదేవి నర్చించి, సర్వాభరణభూషిత
లయిన సువాసినుల నలంకరించి తాంబూలంబు గంధపుష్ప ఫలంబు
లొసంగి, పాయసాపూపవ్యంజనసమన్వితంబగు మృష్టాన్నంబుల సంతు
ష్టులం జేసియనంతరం బాప్తబంధుసమన్వితుండగు భుజియింప వలయు.
సీ. మరునాఁడు దశమిని, మహిమ మీరఁగ లేచి నిత్యకర్మమొనర్చి నిర్వ్యాజ ఫలర
దక్షిణ ఇచ్చి వరశివాస్త్రంబులు శివభక్త సంఘముల కిడవలెఁ, జనము చేయ
వలయును వ్రతమిది, వైకుంఠుఁడొనరించి శాత్రవుల జయించెనసురవమునను
మాఱుకొందఱిది చేసి మహిని విజయశక్తి, విపుల విద్యాశక్తి విరక్తి
గీ. భాగ్యశక్తి విభూతిఁ బడసిరెలమి, కొందఱొనరించి భోగముల్ బొందిరెలమి
విడువక వ్రతంబుఁ జేసి, ముదమొసంగ, శంభుసాయుజ్యమొందిరి శాశ్వతముగ.
వ. అదిగావున నీ పుణ్యవ్రతంబిది, యాచరించిన మను జోత్తములు సర్వకోరికలు
ను బొందితుద పరమపదంబుఁ బొందుదురీ వ్రతమాహాత్మ్యంబు వినిన వ
రించిన యోజనులందఱు సద్గతిం బొందుదు రెంతయు. ౧౦౨

* విఘ్నేశ్వర వ్రతాలు. *

సీ. వినుఁడు తాపసులార, విఘ్నేశ్వరవ్రతం బత్యంత పావనం, బాదరమున
వృషభస్థుఁడైనచో, వినుఁడు ధవళపక్షమున భృగువాసరంబున, నా ప్రభాత
మున లేచి శుభజలం, బుల గ్రుంకి యుచితమైన, మహితనుతిద క్షణయమాహ్నికములు
కనకింబుననురా, వ్యముననైనను, మననైన, గణపతి ప్రతిమను, గరిమఁ జేసి
గీ. పుష్పముల బహువిధపత్ర, ములను పూజ, సలిపి మోదకాదులు ప్రోలచాలు
తరిమను
గాఁగ నైవేద్యమర్పించి, గ్రక్కననుశి, వాలయమునకుఁ జని యంత,
సద్భక్తి భక్తి. ౧౦౩
వ. మాహేశ్వరునకు గణపతికిఁ ప్రదక్షిణం బొనర్చి ప్రణమిల్లి యుపహారం
బొసంగి నిజగృహంబున కరుదెంచి బ్రాహ్మణులకు దక్షిణ దానంబు
లిచ్చి, ఫలంబులు పూపంబులు శుద్ధాన్నంబేకభుక్తంబు నెగడనాఁడు కృ
తస్నానుండై, నిత్యకర్మంబులు దీర్చి, విధిపూర్వకంబుగా విఘ్నేశ్వరపూజ
గృహంబున శివభక్తులుం దాను విప్రుల కొసంగి యుపవాసంబున సుస్నాతుం జని

సహితంబుగా ప్రీతి నన్నంబు భుజియింపవలయు. ౧౦౪

సీ. పుణ్యవ్రతంబిది, పూర్వంబు భక్తితో నత్రిమహాముని, యాచరించి
సూర్యశశాంకుల, సుతులను బడసెను, బ్రహ్మయునేతద్వ్రత ప్రభావమునను
బ్రహ్మత్వమొందెను ద్రవిణేశుఁడిదిచేత, శంఖపద్మాదులు, జగతిఁ బొందె
సురలుమునీంద్రులు నరులునెంతయు నిది వ్రతమిది గావించి యతులసౌఖ్య
గీ. సహిత తేజస్కులగువార, ధన్యజనులు, ప్రియులగుచు శివలోకంబుఁ బ్రేమఁ జెంది
మోక్షమొందిరి తాపసముఖ్యులార, వినుఁడు చెప్పెద వేరొండు, వీనులలర.

* వినాయక చతుర్థి. *

వ. వినాయక చతుర్థి, నెవ్వరేని, భక్తియుక్తంబుగా వ్రతంబాచరించిన, వారు వినాయక ప్రియులై, ముక్తాఘుండగు, నేతద్వ్రతంబున విష్ణుఁడు గౌరీశాపవిముక్తుండై, పుండరీకాక్షుండగుచు, విష్ణుత్వంబు నొందెనంతయు,
సీ. పూర్వంబు బ్రహ్మని, ర్వాణు లేతద్వ్రత, ప్రభావంబున, దాతవ్యశక్తి,
విఘ్ననాథుని భక్తి, విఘ్నప్రణవిల్లి, రవ్వగా మదిలోన హర్షమెసఁగ
నిమునియా వైఖరి గణనాథుఁడు నటించె, నదిగని శశిపరిహాసమొప్ప
తానునుసరిచెన్న, తచ్ఛక్తియనతడు కోపించి, యాగజాస్యు
గీ. డొసఁగె శాపంబు వానికి, నుగ్రమగను, గాన వినాయక చతుర్థిని కైరవాప్తు
నెవ్వఁడుగనుఁగొనఁడు, గనెనేనిపాపి, యగుచుధృవబుధ నపనిందఁ దనని యందు
వ. తొల్లి కృష్ణుండు చంద్రునిఁ గని యాత్యంత జననిందితుండై, నభిశాపంబు నొందె. గాన సర్వపాపప్రణాశనంబగు, నీపుణ్యవ్రతంబెవ్వరాచరించు నతఁడు, గణేశ ప్రియుఁడై యుండి యఖండ భోగంబు లనుభవించి యంతంబున శివసాయుజ్యంబు నొందు సత్యంబిదియు. ౧౦౫

* షష్ఠివ్రతము. *

సీ. విఘ్ననాయకునకు వేరొండు షష్ఠివ్రతము ప్రియమగు నద్భుతంబు గాఁగ
జనులు నేయుంబ నెప్పు సద్భక్తి నివ్రతంబును, ముక్తిఁ జెందిరి పూర్వమందు
కృతవీర్యుఁడవ్వనాలి విఘ్ననాయకషష్ఠి, వ్రతమును చరియించి, వ్యాధిదొలఁగి
వజ్రదేహముఁ బొందె, నరలోకస్తుత్యుఁడయి, భార్యగావరియించి ప్రమదమెసఁగ
గీ. దానియోగను సుతులనంతములఁబడసి, యఖిలధాత్రి భోగంబు లనుభవించి
తుదిని కైలాసమును మేనితోడఁ జేరి, గజముఖప్రియుఁడగుచు మోక్షంబుఁ
బొందె. ౧౦౬

వ. ఇట్టి ధర్మంబున నిందఱు జనంబులీ వ్రతం బాచరించి, సద్గతిం బడసిరి. విష్ణు వ్రత ప్రభావంబు లిట్టి విధంబులయె, ఈవ్రత మాహాత్మ్యంబు లెన్నఁగ శక్యంబె, విన్నవారు, నానావిధ భోగంబులనుభవించి, తుదను మోక్షంబు బొందుదురు తెలియు

* స్కాంద వ్రతాలు. *

గీ. తాపసోత్తములార, స్కాందవ్రతంబు, వినుఁడు చెప్పెద తుదియు మునివరులార
శుక్లపక్షంబు నందును, శుక్రవార, మునను షష్ఠికాలమున లేచి, ముఖ్యముగను.

వ. పుణ్యజలంబులఁ బ్రాతఃస్నానంబు చేసి శుద్ధుడై షణ్ముఖుని హృదయ కమలంబునఁ దలంచి నిత్యకర్మంబులు నిర్వర్తించి, సర్వపాప హరంబగు నీవ్రతంబు విధ్యుక్తంబుగా మనుజు లాచరింపవలయును, నిర్విఘ్నంబున కృత్తికా వ్రతంబు స్కాందషష్ఠీ వ్రతంబు వేదోక్తంబుగా నాచరించిన జనులు సకలభోగంబు లిహలోకంబున ననుభవించి సాయుజ్య మోక్షంబు బొందుదురు తెలియు. ౧౧౨

గీ. బ్రహ్మనిష్ఠాపరులు నిల్చి, స్వామి వ్రతంబులను జేసి మోక్షసామ్రాజ్య వరుల
యోగులౌదురు మున్నాజనక యోగులు, నిత్యోత్సవంబు గాంచిరి దివ్యముగను. ౧౧౩

వ. మఱియు మునికుమారులు మహీపాలురును మును వ్రతంబు లాచరించి, గాదె సకల శత్రుల రణంబునం జయించి యంతంబునఁ గైలాసంబు జేరి గాణాపత్యంబుఁ జెందిరి, పూర్వంబు నీవ్రతంబు నారదాదు లాచరించి, పుత్రపౌత్రాభివృద్ధియు నిర్వాణంబును బొందిరి. కొందఱు పుత్రులు పుత్రుల బడసిరి. కొందఱు త్రైలోక్యైశ్వర్య జ్ఞాన యోగంబులు మోక్షంబును గాంచిరి, వ్రతత్రయంబునను దోషరహితయై గుహునకు బ్రియంబుగా నాచరించిన నతండు భూలోకంబున సకలవాంఛిత ఫలంబును బొందినయంతంబున నత్యుత్తమంబగు కైలాసమున శ్రీశివ ప్రసాదంబున ముక్తిం జెందుదురు తెలియు. ౧౧౪

గీ. తారకారి ప్రియము వీ వ్రతత్రయంబు, సంపదల మించి లను మించి నెన్ని,
సత్యముగ మహాత్ముఁ డుండంగ, నని ముని, చెప్పెదే వింటిచిన విధియు విమన.

* భైరవ వ్రతము. *

వ. అనంతరము సకల భోగంబు లనుభవించి, దేహాంతంబున ముక్తిం బొందఁగ, విను శ్రీభైరవ వ్రత కల్పంబు ప్రత్యయముగ వచియించెద, సూర్యుండు మకర గతుండైన తరి ప్రథమంబగు, భానువార వ్రతంబు నందు, చైత్రాశ్వయుజమాసంబుల భానువారంబున నైనను బ్రాహ్మీ ముహూర్తంబున లేచి భైరవుని మనంబున దలంచి నిత్యకర్మంబులు దీర్చి, శివభక్తులైన భూసురులను, సువర్ణంబు చే, రజితంబు చే, తామ్రంబు చే నైన భైరవ విగ్రహంబు గావించి నానావిధ పుష్పంబులఁ బూజించి పాయసాదుల నైవేద్యంబిడి మాత్ర

పురస్సరంబుగఁ, బ్రదక్షిణ నమస్కారంబు లొనర్చి శివ భక్తు లయిన బ్రా హ్మణులకు యథాశక్తి దానంబు లొసంగి శివాల యంబున కరిఁగి యందుఁ బ్రియంబుకు నకు, భైరవునకుఁ బ్రదక్షిణ పూర్వకంబుగాఁ బ్రణమిల్లి, యుప హారంబొసంగి, మధ్యాహ్న సమయంబైన, నిజగృహంబు జేరి. ౧౧౪

గీ ఫలము లేనియుఁ గడునపూపంబులేని, యశనమేనియు భుజియింపనగును విప్ర సహితముగనేక వారంబు సాధునియత, పరదినంబున లేచి ప్రభాత మునను.

వ. నిత్యకృత్యంబులు దీర్చి, శివభక్తుఁడగు బ్రాహ్మణునకు, భైరవ విగ్రహంబు దానంబుఁ జేయ వలయు, నివ్విధంబున భైరవ వ్రతంబు లెవ్వ డాచరించు, న తండు, సకల భోగంబు లనుభవించి, తుదను శివ లోకంబుఁ జేరి భైరవ ప్ర సాదంబున మోక్షంబు బొందు నెంతయు. ౧౧౫

* వీరభద్ర వ్రతము. *

సీ మున్నీవ్రతంబులు,ముద మొప్పగావించి, భానుండుబహుదీప్తి, భాసి యగుచు కోటిసూర్య నిభంబు, గురుతరకవచంబు, బొందెనుగావున భూరినిష్ఠ నెవ్వఁడేనియొనర్చు, నీవ్రతంబులు నాతఁడఖిల భోగంబుల, ననుభవించి యంతమందున ముక్తి నత్యంతమునుగాంచు, సత్యంబు తాపస, చంద్రులార!

గీ. వీరభద్ర వ్రతంబును వినుమభౌమ, వారమున వేకువను లేచి వరజ లముల గృహికి నిత్యకర్మములు నిశ్శంకదీర్చి, కనకమున రౌప్యమున నేని కలితముగను.

వ. వీరభద్ర విగ్రహంబొనర్చి, యభిషేకాదుల బూజించి నానావిధ భక్ష్యభో జ్యసమంచి తంబగు నైవేద్యం బొసంగి, శివభక్తుండైన విద్వాంసు నకుయ థాశక్తి దానంబుఁ జేసి శివాల యంబున కరిగి పరమేశ్వరునకు వీరభద్రుని నకుఁ బ్రదక్షిణ విధానంబుగాఁ బ్రణమిల్లియు పహారంబు సమర్పించి క్రమ్మరని జగృహంబుఁ జేరి, శివ భక్తులగు భూసురుల తోడ, నన్నంబు భుజియించి, యమ్మరునాడు శివ భక్తుఁడగు విప్రునకు, బ్రతిమాదానంబు చేయువలయు, నివ్విధ బున పావనంబగు వీరభద్ర వ్రతంబిది; యెవ్వ డాచరించు నమ్మహాత్మునకు సంపదైశ్వర్య తేజోబలంబు గలుగు నెంతయు. ౧౧౬

ఉ. సారస గర్భుఁడీ వ్రతము, సల్పి వితాంతము మేరుధన్వికిఁ సారథియయ్యె నత్రియును, సంతత మీవ్రత నిష్ఠకల్పక

మ్నొసహ కామ ధేనువుల, సంతస మొప్పఁగఁ గాంచెఁబూర్వముల్
భూరి వివేక శీలురగు భూసురులెల్ల బహూనుంది ధారుణిన్. ౧౧౯

వ. ఈవ్రతం బాచరించి శివాజ్ఞ కైలాసంబు జేరిరి. భూపాలకులు మున్ని వ్ర తంబుఁజేసి జయైశ్వర్యంబులు గాంచిరి. క్షత్రివైశ్యులు శూద్రులు నీవ్రతంబా చరించి పుత్రాది సకల భోగంబులఁ బొంది రది గావున, నీవ్రతం బాచరిం చుజనులువీరభద్ర ప్రసాద బు[illegible] కులై పుత్రులంబడసి, దేహాంతంబు నఁగైలాసంబుఁ బొందుదు [illegible] పఠించినవినిన వారఖిల భోగంబుల ననుభవించి, యుత్తమ [illegible], [illegible] బొందుదు రెంతయు. ౧౨౦


శా. వాతాశీవ్రజ కల్పితా భ[illegible] హా! యతుఁరా
శ్కేతుస్ఫూర్జిత [illegible] కావిహారతుపూ!
శీతత్మాధర [illegible] స్తనతి [illegible] ప్రియా! యోగిరా
శ్చేతఃపంక జకర్ణిక [illegible] సదన యక్షేంద్ర [illegible] దయా. ౧౨౧

క. సరసిజ భవముఖ్యామర, సురచిర నవరత్నమకుట, శోభిత చరణాం
భోరుహద్వయ కరుణారస, పరిపాలిత [illegible] ఖిల భువన పాలిత సదనా. ౧౨౨

మాలిని. మనసి జమదభంగా, మాసివ్యాప్తదృగ్భృంగా
వనధి వరనిషంగా దారితాఘాఘ సంగా
కనద వనిశతాంగా, గాంగ రంగోత్తమాంగా
త్రినయనవిమ లాంగా, దీన రక్షాంత రంగా. ౧౨౩

గద్య.

ఇది శ్రీసకల సుకవిజా నానుగ్రహ పాత్ర, కాస్యపసగోత్ర, కోడూరి యల్ల నార్య పౌత్ర, శంకరామాత్య, పుత్ర లక్ష్మాంబికా తనయ, వినయ విధే య బాల సరస్వతి నామాంక, వెంకటాచల కవి ప్రణీతంబైన శ్రీ స్కాందంబను మహా పురాణంబున, శంకర సంహితను శివ రహ స్యఖండంబున, నుపదేశకాండంబునందు చతుర్థాశ్వాసము సమాప్తము.



శ్రీస్కాంద మహాపురాణము

ఉపదేశ కాండము పంచమాశ్వాసము



శ్రీకంఠ! చంద్ర శేఖర,
వైకుంఠ ప్రముఖ దివిజ, వందిత నిజసే
వాకృత్యమ్ములు వాగలుధా,
శ్రీకాంత! దయాంత రంగ! శ్రీశివలింగా!

సూతుండు శౌనకాదులకు శివపుణ్య మహిమను వచించుట.

వ. అవధరింపుము. సూతుండు శౌనకాది మహామునుల కిట్లనియె. ౧

క. అవనిగ్రాహ్యైన ప్రశ్నములు, సువిశదముగఁ దెలుపఁ బూనెద సువ్రతులారా!
శివపుణ్య కరణ మహిమయు, వివరించెద. మీకు పుణ్యవినుతముదమునన్.

సీ. శివలింగ ములకును శివ విగ్రహంబుల, [illegible] స్కంద హేరంబవిగ్ర
హంబులకును భక్తి, లగుగిణోత్తముల వి[illegible]హములకు శంకరు, నాజ్ఞవలన
సాలోక్య ముఖ్యమౌ, తత్పదంబులొందిన ఘనభక్తజనుల విగ్రహములకును
పరగ ప్రాకారగో, పురమంట పంబుల [illegible] ప్రాసాద వలభిక, ల్భాసిలంగ

గీ. స్వర్ణ తామ్ర శిలామల, సదనములను, భక్తి నొప్పంగ వలయును బహుతరముగ
విగతలోభుండై యాత్మీయ, విభవ ములకుఁ, దగిన యట్లైన గావింపఁ దగుఁ

ప్రక్షిప్త ౨

వ. మఱియు వీరికి విధానంబుగ నభిషేకంబును, వస్త్రాలంకరణంబును గంధపు
ష్పాదులు నైవేద్యంబులు సమర్పించుటయు, యథాశక్తి నమ్మహేశ్వరునకు
బాడి మొదవులు- కన్యకలును- క్షేత్రారామంబులును- వాపీకూప తటా
కంబులును నిర్మించుటయు, వాహనంబులు నతి రమ్యంబులు నగు రథోత్స
వంబులును, విభవంబులఁ గావించుటయును, జీర్ణంబులైన దేవాలయంబు
లు నుద్ధరించుటయును, బ్రహ్మహంబ [illegible] ప్రదక్షిణ నమ
స్కారంబు [illegible]యు, నివి యాదిగాఁగల శివపుణ్యంబులు శ్రేయంబుగో

రువాడు ప్రయత్నంబున నిరంతరంబు సలుప వలయు. ౫

క. పురహరు పూజాపరుఁడగు, గురునకుఁ గావింప వలయుఁ గుతుకంబున మం
దిరము గృహోపకరణములు, నిరతముధన ధాన్యవస్తు నిచయముతోడన్.

క. గురువనుగని నాక్షణమున, వరభక్తి దద్రఘులకును వలగొని ప్రణతుల్
కరమర్థిఁ జేయువలయును, హరునికి సంప్రీతిగాను నత్యంతంబున్. ౭

వ. మఱియు శివభక్తులను గృహోపకరణంబులతోడ మందిరంబు లొసంగియు
న్న వస్త్రంబులిచ్చి యాభరణంబులు భస్మరుద్రాక్షంబులును, శివపురా
ణంబులును శివలింగంబు లాదిగ సమర్పింప వలయు. శివభక్తుల కార్యంబు
లకు విఘ్నంబు సలుపక, మనోవాక్కాయ కర్మంబుల వారలకు సహా
యంబుఁ జేయ వలయు. ౮

క. శివునకు నాచార్యునకు, శ్శివభక్తులకును హితంబు జేయుట యొకఁడున్
శివ పుణ్యంబుల నంబడు, నవిమానవు లెవ్వరేని యిలఁ జేసినచోన్. ౯

వ. అప్పుణ్యాత్ములు మహీతలంబునఁ బుత్రపౌత్ర సమృద్ధిం బొంది, యఖండిత
భోగంబు లనుభవించి, దేహాంతంబునఁ గాంచనవిమానంబధిరోహించి శి
వలోకంబుఁ జేరి యందుఁ గల్పకోటి సహస్రంబులు పరమానందంబున వ
సించి, యనంతరంబున శివసాయుజ్యంబుఁ బొందు రిందుకు సందియంబు లే
దనిన సూతుని వచనంబులు విని, మునిపుంగవు లందఱు సందేహాక్రాంత మా
నసులయి భక్తుల లక్షణంబును శివ లక్షణంబును, గురు లక్షణంబును, దెలు
పుమని యడిగిన వారలకుఁ బౌరాణికాగ్రగణ్యుండగు సూతుం డిట్లనియె.

* సూతుఁడు భక్తలక్షణమును మునీంద్రులకుఁ జెప్పుట. *

సీ. ప్రథమంబు నుడివెద, భక్తులలక్షణం, బవహితచేతస్కు లగుచు వినుఁడు
దివిజ గణంబందు దేవాసురులందును, యాతుధానుల యందు యక్షులందు
గంధర్వ తతియందు గవాంతమందును, ఘోని సంఘములందు మనుజులందు
బ్రాహ్మణులందును బార్థివావళియందు, వైశ్యులందును శూద్రవర్గమందు

గీ. సంకరంబుల యందును సర్వమందు, గలరుశివభక్తులగు మహాత్ములు ధరిత్రి
మఱియువారికి వర్ణాశ్రమవ్యవస్థ లరయ లేవెందు తాపసాధ్యక్షులార ౧౧

సీ. అలరారు భక్తులకాంతర చిహ్నముల్, మూడు భాసిలుబాహ్యములను బడియు
నాద్యంబు భస్మరుద్రాక్ష ధారణము రెండవయదిగురు సేవశివవినుతిత్రి
తీయకమీశ్వర దివ్యనామోచ్చారణము చతుర్థము పూజ నంబుపంచ
మముశివాలయదర్శనముషష్ఠ మమును, శివపురాణశ్రవణముసప్తమంబు

గీ. సప్తమము భక్తులకు నమస్కార మష్టమము స్వాశ్రమమున శివభక్త మండలికిఁ
భోజనము నవమంబు శంభుగురు భక్తతతిని సమత వీక్షించుట దశమ మెన్న.

వ. ఇవియు బాహ్య చిహ్నంబులు పదియుఁ గథితంబు లయ్యె నాంతర చిహ్నత్రయంబు వినుండు. ౧౩

గీ. మానసమునఁ బంచాక్షరీ మనుజపంబు, ప్రథమము ద్వితీయ మానసార్చ, నతృతీయ
మీశ సాక్షాత్కరణము మునీంద్రులార! వింటి రేయాంతరముల విశదముగను. ౧౪

వ. ఇవ్విధంబున బాహ్యాంతర చిహ్నంబులు గలిగిన మహాత్ములు కేవలంబు శివరూపు లగుచు నతిసన్నాశ్రములై యుందురు. మఱియు భక్త చిహ్నంబులు పదియుఁ బ్రథమంబుగా ద్రవ్యంబు ద్వితీయంబు జిహ్వాస్పందంబు తృతీయ మోష్ఠస్ఫురణంబు చతుర్థంబు శరీరకంపనంబు. పంచమంబు రోమాంచనంబు షష్ఠమంబు స్వేదంబు. సప్తమంబు స్ఖలనంబు. అష్టమంబు బాష్పనిర్గమనంబు. నవమంబు రోదనంబు దశమంబు పారవశ్యకంబు. ఇవియు దశవిధంబులునై మహాత్ములకుం గలిగి యుండు. వారలు సకల లోకైక పావనులగు శాంకర భక్తులని తెలియ వలయు. ౧౫

క. సువిశదముగ నెవ్వరియం, దవిరతమీ చిహ్నలెల్ల నలరక రుద్రా
క్షవిభూతు లొప్పువారల భువినాగిల మ్రొక్కి భక్తిఁ బూజింపనగున్. ౧౬

వ. ఇవ్విధంబున శివుని గురువును భక్తులను, బ్రణామ మన్నన పూర్వకంబుగా భజియించు వారలు సకల కాంక్షితంబులం బొందియరోగ ధృతిగాత్రులగుచుం బుత్రపౌత్ర సమన్వితులై బహుకాలంబు సకలభోగంబు లనుభవించి దేహాంతంబున నానారత్న విచిత్రితంబగు విమానంబధిరోహించి సౌరలోకస్థులు, చంద్రలోకస్థులు నితరదివిజులును, సకల దిక్పాలకులుజగదీశ్వరులగు బ్రహ్మవిష్ణువులును, ఋషి పుంగవులును యోగి బృందంబులు, పరివేష్టింపదేవ దుందుభినిర్ఘోషంబులు మొరయఁ బుష్ప వర్షంబులు గురియ నప్సరోజనంబులు నటింప కిన్నరులు పాడదివ్య శరీరంబు తోడ శివలోకంబుఁ జేరి శివ సన్నిధి సామీప్యంబు వడసి యనంతరంబ శివ సాయుజ్యంబు గాంతురది గావున. ౧౭

క. శివమహిమ యట్లనట్లన, శివపూజ్యము మహిమ వినుతిఁ జేయఁగ దరమే
భువి మాదృశులగు నీశ్వరి శివపుణ్యోత్కర్ష తొల్లి చిత్తం బలరన్. ౧౮

వ. మహేశ్వరుని వలన విని పరమభక్తి నత్యాశ్చర్య సంయుక్త లగుచుఁ బీఠంబు
ననుండి లేచి ప్రదక్షిణ్యాదియం బొనరించి ప్రణమిల్లి సుస్మితంబు చెలఁగఁ బ్రసన్నం

డగు శంకరుఁ గని దేవా శివపుణ్య మహిమంబునఁ బ్రాణులకు భవత్సాయుజ్య రూపిణియైన సద్గతి గలుగుఁగాక యని కరుణా రూపిణియగు నద్దేవి పలికినఁ బరమేశ్వరుం డిట్లనియె. ౧౯

క. వినుమీశ్వరి మత్పుణ్యము, జనులందఱు తెలియఁగ లేరు. జగతిని సకలం
బును పసుపుణ్య కౌతుకొబ్బెఁ, ఘనసత్కర్మల పక్వమతులకె గాక నిజముగాఁ. ౨౦

వ. కావున నితరులైన జనంబులకు శివపుణ్యం బెట్లు ఘటించు? సర్వ ప్రయత్నంబునఁ బుణ్యంబు లనేకంబు లాచరించిన పిదప, శివ పుణ్యంబు నాకు మనంబునొదవ మనిదేవ దేవుండు మహాదేవికి వచించె నెతియు. ౨౧

* రాజ చరిత్ర. *

గీ. హాసవకులారి? శివపుణ్య మహిమయనుక్తియు, వినుఁ [illegible] తు, గినలవి దగాంగ
గరిమ కోసల దేశాధి కర్తయగుచు, నజుఁడనంగ [illegible]

క. అతనికి నలువురు కన్యక, లతిసుకుమారాంగ [illegible]
చితలావణ్యము గలిగిరి, క్షితిపతి వారలకుఁ బెండ్లి, [illegible]

వ. మనోహరంబగు కళ్యాణ మండపంబు గావి [illegible]
రాజకుమారుల రావించి స్వయంవరంబుఁ

సీ. ప్రథమకన్యక పొందె, భర్తగా [illegible] పతిమ [illegible]
ఘనత రెండవ కన్యకాంబు దేశ ప్రభు, సానందు [illegible]
ధవుఁ జేసి కొనియెమూఁ, డవకన్యకాం భోజ [illegible]
నాలవ కన్యక నాథుగా గొంకణే, శ్వరుని [illegible]

గీ. ఇట్లు పరియించి మాలికల్ నృపతనయులకు [illegible]
నంతకళ్యాణ మొనరించె నవని విభుఁడు, [illegible]

వ. ఇట్లు వివాహంబులు జేసి యమ్మహీకాంతుండు [illegible] నన్మాన తత్పరుండై, యవ్వధూవరులకు ద్రవ్యంబును భూషాంబరంబు [illegible] పుత్రికలకు నట్లనే బహుమానంబు లిచ్చి చతురంగ బల సమేతముగా దివ్యాభరణ భూషితులం జేసి కన్యకల వెంబడిం గూర్చి సంతోషంబున స్వదేశంబుల కనిచె నెంతయు. ౨౭

శా. అంత న్రాజ కుమారులు న్గదలి భా, ర్యాయుక్తులై పట్టి [illegible]
ప్రాంతంబందు పరస్పరంబు నిజ యా, తా [illegible]
సంతోషంబున నున్న యట్టితఱి వి, శ్వామిత్రు [illegible]
త్యంతంబు న్నృప సూనులం బిలువ వా, ద్యారావ సుభాషితులై. ౨౮

క. అన్య పరాఙ్ముఖులైరా. జన్యసుతుల్ వినకయున్న, సంజాత మహా
మన్యుండై వారలనా, కన్యల తద్భ్రాతల నిక్, కరుణా రసుఁడై. ౨౮

వ. కనుగొని మదాంధులగు మీరు నాలోకింపక సన్న్యపేక్షించి తిరిగాన ఘో
రంబగు వనంబున బధిరత్వంబు నంధభావంబు బొందుఁడు. మీ భ్రాతలు భస్మీ
భూతు లగుదురు. పాపిష్ఠంగు మీరు గ్రామంబునఁ బట్టణంబున నేని నివా
సంబు లేకుండుదురని యిట్లు శపియించి యమ్ముని స్వాశ్రయంబునకుం జనియె.

ఆ. ఇట్లు శాపవ శతనారాజ తనయులు, బధిరులగుచు నంధ భావమునను
క్రోధవంజూగ సతులు గనకా జితులైకంద, మూలఫలములు నశనములుగ,గొనుచు.

వ. ఇట్లు విపినంబుల సంచరింప నప్పుడు తపోగరిష్ఠుండగు నగస్త్యుం డచ్చటికి క
రుదెంచినతని గనుంగొని, యారాజ కన్యకలు భక్తులతోడఁ బ్రణమిల్లి దుఃఖా
క్రాంత లగుచు జన్మాంతంబు లెరుంగింపుము నింకేయే యుపాయము
న మా శాపాంతంబుగాఁ గలదు. తథ్యంబుగా వచింపు. కరుణాసము
ద్రుండవగు నిను శరణుఁ జొచ్చితిమి. మమ్ము రక్షింపు మనిన నక్కుంభ
సంభవుండు వారి వచనంబుల విని యిట్లనియె. ౩౧

క శివపుణ్యంబును సంగ్రహము, వివిధపవిత్ర శమనంబు విభ వప్రదమున్
భువిదాన శాపమోక్షం, బనురాజ్యము మీకునన్య వశ, నాగు శీఘ్రమునున్.

వ. ఈమార్గంబు నందు సందేహంబు వలదు. ఇహ్లైహిక సుఖం బనుభవించి
యంతంబున శివ సాయుజ్యంబు బొందెదరు. శివ పుణ్యంబు సేయక దేహ
ధారులకు సద్గతి గలుగదు. ఈయర్థంబు నందొక యితిహాసంబు గలదు. వ
చించెద వినుండు. ౩౩

* సాధారణుఁ డను రాజు చరిత్ర. *

క. ఎంతయుకీచక మనప్రోలెంతయు, సాధారణుండను నృపుఁ డందుఁగలం
డంతః పురమునభూ, కాంతుఁడు కాంతాభి రతిని కడునున్న తతిన్. ౩౪

వ. తపోగరిష్ఠుండగు వసిష్ఠుం డరుదెంచి గృహాంగణంబున కొండొక సేపు వ
సించెనంత నమ్మహీ కాంతుండు కాంతతోడ నంతః పురంబున నుండి వెడ
లి తాపసేంద్రునిం గని ప్రణమిల్లి వినయ నమ్రుఁ డగుచు, బద్ధాంజలి పు
టుండై మ్రోల నిలచిన. ౩౫

గీ. తపసికోపంబు తోడ నద్ధరణి విభుని, జూచి యిట్లుపేక్షించ వచ్చునె నరవర
ద్వారమునగాచి యుంటివై దారుగడెలు, రాకమసలితవింత,గర్వంబుతగునె.

వ. మూఢా! యిట్లు గర్వించుట వలన, నీవు భార్యా సహితంబుగా వన చరుండ

వృగమ్ము. ఈపురంబున నున్న జనంబులు మృగపక్షి గణంబు లయ్యెను. పట్టణంబిది భయంకరం బయ్యెను నని యివ్విధంబున శపియించి మునివరుండు రయంబున స్వాశ్రమంబునకుఁజనియె ఇవ్విధంబున సకలంబయ్యె వశిష్ఠు తపో బలంబున. ౩౭

గీ. వ్యాఘ్రరూపంబుధరియించి, వనమునందుఁ, బత్నితోడను భామిణీ, పతిచరించె
నప్పుడచటికిఁదృణబిందుఁ డనుమహర్షి, యరుగుదెంచిననరవరుఁ, డతనిఁగాంచి.

వ. ప్రతి ప్రణామంబుఁడై నిజవృత్తాంతంబు సర్వంబు వచించి స్వసంరక్షణంబు వేఁడిన దయార్ద్రమనస్కుండై మునీంద్రుండు వారిని సర్వ దుఃఖ మోచకంబగు శివపుణ్యంబు విచారించి యిక్కానంబుశివ ప్రియంబగు శివస్థానంబొండు గలదా? యని వ్యాఘ్ర నడిగిన నతండనతి దూరంబున బ్రహ్మేశ్వరాలయంబు గలదని పలికె నప్పుడు. ౩౯

క. వినియది తాపసవర్యం, డనియె వ్యాఘ్రునకు మగుడి యతివయు నీవుఁ
జనవేగ శివస్థానం, బునఁ దృణపర్ణాది దూరముగ, దొరయు డాగిఁ. ౪౦

వ. ప్రతి దినంబును శంభునకుఁ బ్రణమిల్లి ప్రదక్షిణంబు సేయుచు శివాలయంబున నివసింపుడు. ఆభగవంతుండీశ్వరుండు మిమ్ముల శీఘ్రంబు రక్షించు నని పలికి ముని వరుండు స్వాశ్రమంబునకుం జనియె. తద్వచనంబులు విని వారట్లనఁ జేసిరి. ఇట్లొక మాసంబు పదునకొండు దినంబులు సలిపితద నంతరంబు. ౪౧

క. వనమిదియు మగుడిపురమై, గనుపట్టె మృగాఘ పక్షిగణములు చూడఁ
జనులైరి వ్యాఘ్రుఁడాతఁడు, మనుజేంద్రత్వంబుఁ గాంచెమానినితోడఁ. ౪౨

వ. అంతనారాజు పూర్వ ప్రకారంబున రాజ్యంబుఁ బొందె ట్లు పూర్వప్రకారంబగుటయుఁ జింతించి మహీ వరుండు శివ పుణ్యంబు లనేకంబు లొనర్చి దేహాంతంబున భార్య తోడ సద్గతిం బొందె గాపున. ౪౩

క. మీరును శివపుణ్యంబులు, నారాధిగఁ జేయుఁడీశ్వ, రాజ్ఞను గలుగుఁ
మీరూపము మీధనములు, మీరాజ్యము మీకుపచ్చు మేలుచెలంగుఁ.

వ. అని పలికిన నిక్కుంభ సంభవునకుఁ బత్నీ సమేతులై యా రాజ కుమారులు ప్రణమిల్లి మునీంద్రా! యిప్పరము పుణ్యం బెట్లు చేయఁ దగినది. మాకు నానతిండని పలికి తత్పదంబులకుఁ బ్రణామం బొనర్చి రాసమయంబున శివ ప్రియుండగు శివద్విజుఁ డమ్మృదేశ్వరా రాధకుం డరుదెంచిన వత్సనింగని మునివరుం డిట్లనియె. ౪౫

గీ. ఈవులోక గురుండవై యెన్నఁదగిన, పుష్పగిరివంశ భవుడవు, భూరిదీక్ష

తులనువిరికైకొనుముశీ, ష్యలునుగాంగ, ఘనకృపాదృష్టి వీక్షించి యనఘ
చరిత. ౮౭

వ. సకలదురిత నివారకుండగు భగవానారాధితుండయ్యెడేని సేవింపఁజేసితత్సన్నిధింబ
రిచర్యఁ గల్పింపుము. దుఃఖితాగరంబులైయుండువారలు సుఖంబెట్లు పొందుదురు
రవ్విధంబుఁ గృపఁ జేయుము. లోకగురు డవ్వాడా లోకనాధకీ యాతనిలోడవా
రిని గూర్చి ఋషిపుంగవుండు కైలాసంబునకుం జనియె అంత రాజకుమా
రులు శివవిజ్ఞానమునఁ బ్రణమిల్లి నమస్కరించి పుడు నిట్లు ప్రార్థించిన. ౮౮

క. వారలవాక్యంబులువిని, భూరిదయామానుండినిశంభుపూజకుండుఁ డౌర
మీరేలనఁఖు మొందఁగ, సిరితిని యథార్థగతుం, డీక్షింపుచుండెర్. ౮౯

వ. దీనికొక్క యితిహాసంబు గలదు వినిపెద వినుండు. ౯౦

* ముద్గలునికథ. *

క. ధరణిన్ ముద్గలుఁడనునొక, ధరణీసురుఁ, డలరునతఁడు, తాపసకులశే
ఖరుఁడగు కిణ్వదమునికి, న్వరశిష్యుఁడగుచు నొప్పి, నైదూషణమున్ ౯౧

వ. తన్నికటంబున గృహధర్మపరుండై మెలంగుచుండెను యతండొకనాఁడు స్వప్రతిష్ఠ
బులమ్మున నైపుణిన యమము, దాని గోపింపుమీ ఘా! నాపయిన్ భవత్పాద
సలిల పతనంబయ్యె నదిగావున మదాంధుండను మహిషంబవు గమ్మని శపించిన
తదీయ శాపంబు ననతంతు. ౯౨

క. మహిషంబగుచు నతడప్పుడు, బహిరంగణభూమినిశ్చరాస, భక్షణబహుళ
స్పృహనచ్చట శక్రోవ్వగు, గృహమున్ బ్రదక్షిణముగానీగ, స్వేచ్ఛఁ దిరుగుచన్.

క. ముమ్మారిట్లు ప్రదక్షిణ, మున్నొకదిక్కులంబడి పూని పరిమేపుడిలంగ
మ్మును నాతండు మునసదియు, మ్మహిషాకృతిఁ దొలంగి యభిరామముగన్.

వ. నిజస్వరూపంబుఁ జెందియ ద్దేవునకు ప్రదక్షిణపూర్వకంబుగాఁ బునః ప్ర
ణామంబు లొనర్చిన నదియు నర్థంబు నాదున్న జనంబులుం గనుగొని, య
ద్భుతంబంది జ్ఞానహీనుండగు నమ్మహిషంబు చక్కు ప్రదక్షిణంబు సేయు
చుండఁ జరింపుచుండి యీదృశంబగు రూపంబుఁ జెందినది గావున శివపుణ్యము
హత్త్వం బెవ్వరి కెఱుంగ నోపుదు రని యన్యోన్యంబు సంభాషించిరి. ఇట్లు
మీరలు శివపుణ్యంబు లాచరింపుఁడనిన, మహాత్మా! యెట్లొనర్పఁడగు శివపు
ణ్యంబులెవ్వి? పాపాత్ములమగు మాకుడయాసింధుండవై వచింపుమనిన వార
లకు మహేశారాధకుం డిట్లనియె.

క. పురుషులు నలువురుమీరలు, వాయనమ్మ దేవ్వరుఁ బ్రదక్షిణాదులచేతం,

పరమ ప్రీతునిఁ జేయుఁడు, నిరతము మీ భార్యలెల్ల నియమము లొప్పన్. ౫౭

వ. ఒకతర్ణ శంభుగృహ సమ్మార్జన విలేపనంబులు, నొకతర్ణ శివునకభిషేక జలాపహారణంబును, వేరొకర్తు వనపుష్పాపచయనంబును, నొకతర్ణ నైవేద్యార్థంబు కందమూలఫల సంగ్రహంబును, జేయుచురుగాక యని నియోగించు శివద్విజుండా రాజ నందనులకుఁ బూజా ద్రవ్యంబు లొసంగి వారలక్తోడ షోడశోప చారంబు లనేకవింశతి దినంబుల మ్మృడేశునుం బూజించె నంత యిరువది రెండవ దినంబున వారలకు నీశ్వరాజ్ఞ నేత్రంబులు ప్రకాశిల్లె బధిరత్వంబును బోలంగె, నంతవిస్మయాక్రాంతులగుచు నయ్యుమా కాంతు నకు మఱియు భక్తియుక్తంబుగఁ బ్రదక్షిణంబు లష్టదినంబు లొనరిచి నశివాజ్ఞ నెప్పటి యట్లచతురంగ బలంబులు సకలపదార్థంబులు సంభవించె. స్త్రీ పురుషులందఱు పూర్వ ప్రకారంబున యౌవనంబు నొంది రెంతయు. ౫౮

గీ. అప్పుడా శివద్విజునకునధికభక్తిఁ, బ్రణుతిఁగావించి వారలు పలికిరిట్లు స్వామి! విప్రేంద్ర! మాకును శాపమోక్ష, మయ్యె నేఁడికిభవదీయమైనకరుణ.

వ అనినవారి యుపచార వచనంబులు విని శివద్విజుం [illegible]. ౫౯

క. శివపుణ్యంబులు సలిపితి, రవనిం దన్మహిమనిమా [illegible]
ప్రవణంబులు శీఘ్రనమజి, [illegible]

వ. శివపుణ్య మహిమంబున నే మీకు [illegible]
తంబుమీరు నిర్భయులై స్వకీయ రాజ్యంబుఁ జేయు [illegible]
ణ్యంబు లందు నప్రమాదంబున నుండుఁడనిన. ౬౦

క. ధరణీశత నూభవులా, గురువచనము లాలకించి కుతుకంబునఁ
దచ్చరణముల కెరఁగిపిమ్మట, హరునిచిదానంద మూర్తి నమ్మృడేశు శిష్యుల. ౬౧

వ. అభిషేక విధానంబున సంప్రీతుంజేసి యమ్మహాదేవునకు భక్ష్యభోజ్యాదినైవేద్యంబు లొసంగిరంత. ౬౨

గీ. వారుశివమంది రముచుట్టు, వనములెల్ల, గోట్టిపుర మొండు సృజియించి గురునిపేర
మహినినిర్మించి గోపురమంటపంబు, లొనరఁగావించితచట రథోత్సవంబు

వ. ఇట్లుగావించి రాజకుమారులు బహుళంబుగ ధనంబులు గురునకొసంగి తదాజ్ఞవడసి శంభుకృపా బలంబు నమహాసత్వాఢ్యు లగుచు, స్వకీయరాజ్యాధిపత్యంబు నొందియుం దనేక శివపుణ్యంబులు చేసి వినీతులు శాస్త్ర పారంగతులగు తనయులఁగాంచి భార్యా సహితులై రాజ నందనులు సుఖగోష్ఠి నుండె నొక్కనాడు. ౬౪

గీ. వరతపోనిధి దూర్వాసుఁడనఁగ దేర, నప్పుడాతనిఁగనుఁగొని యధికభక్తిఁ
బ్రణుతుల ఘటించియు, మ్మహీపాలతనయు, లతివినయ మొప్ప వానితో
ననిరి చాల ౬౫

వ. తాపసేంద్రా! మాకంధత్వ బధిరత్వంబు లగుటకు మేముచేసిన పాపం బేమి, సర్వజ్ఞుండవు నీవు వచింప సమర్థుండవు నవుడు, వారి వచనంబులు విని తదాత్మంబు ధ్యానించి, ఋషిపుంగవుండు వినమ్రులగు వారిని వీక్షించి యిట్లనియె. ౬౬

* దూర్వాసుండు రాజకుమారులకు బూర్వవృత్తాంతంబు చెప్పుట. *

గీ. యవనదేశమందు నాదిత్యసంజ్ఞకం, బగు నగర మొకటి యందు నొకఁడు
నెలయు వైశ్యకులుండు విశ్వాసుండన, భూరిధనుండు సుగుణభూషణుండు. ౬౭
[illegible] త్రిసుతులై మీరలు, మూఁడుగ బూర్వంబు నందు, మహిమండలి నీ
[illegible] బూరికీర్తి ధనార్జనైక భూరి [illegible]. ౬౮
[illegible], [illegible] నస్థాన మొకటియందుఁ జెంగట
[illegible] హరదేవ ప్రతిష్ఠఁ జేయ నాత్మఁ దలఁచిరి. ౬౯

వ. [illegible] పురుషుండొకండు మిమ్ము ధనం బడిగిన, నిచ్చెదమని చెప్పి యప్పనయాశలు గొలుపుచు వ్యాపార గర్వంబున మీరతని దయ దలంచి నగను గొనక పిలిచినం బలుకక యున్న యబ్బ్రాహ్మణుండు నిరాశుండై స్వస్థుండగుచు శంకరాలయంబుననే యుండె. అంత మీరు ద్వీపాంతరంబునకు వాడ బేరంబు వోయి ప్రచండవాయు వశంబున వాడ మునుంగుటయు మీరందఱు మృతిఁ జెందితిరి. శివ పుణ్యంబు కొంచకు ధనం బొసంగెదమని నంతున రాజ్యత్వంబు నొంది గర్వంబున యద్ధనంబీయక వినక పలుకకున్న కారణంబున నంధత్వ బధిరత్వంబులు గాంచి శివపూజా ప్రభావంబున మఱియు నేత్రంబులు శ్రోత్రంబులు ధనంబు రాజ్యంబు సర్వంబును పూర్వంబట్ల బొందితిరని యిదబోధ నుండగు దూర్వాసు వచనంబు లాలకించి పరమభక్తి సమ్మోహితి బ్రాహ్మణిల్లి యాశ్రమంబున కనిచి నీతిమార్గంబున రాజ్యంబు పరిపాలనంబు సేయుచు నందనేక శివ పుణ్యంబులు చేసి యిట్లు భోగంబుల నైహిక భోగంబు లనుభవించి యంతంబున విమానారూఢు లగుచు దివ్యంబగు కైలాసంబు నొందిరి. ౭౦

* దూర్వాసుండు రాజకుమారులకు శివపుణ్యమహిమ వచించుట. *

గీ. మఱియు వర్ణింతు శివపుణ్య, మహిమ వినుండు, జగతి బొందొందు శంభుదే

శాంబు కంబు

కలరుపూయాఖ్య పురమొందు నందు నందు, జనవరేణ్యుండు సద్బుద్ధి యన
గినోకుడు. ౨౧

వ. ఆతనికి మహాతేజస్వులు శ్రీమంతులైన మువ్వురు కుమారులును, సర్వలక్షణ
సంయుతయైన యొక్కకన్యకయును గలిగె. ఆ భూసురోత్తముండు స్వదేశంబు తో
ఱ్ఱది భాగంబు లోనం దన సుతులకు దుహితకు నొసగి దాను వనంబున కరి
గియుండు సుకర్చ్చరంబుగ దపంబు సలిపి మహాదేవు ప్రసాదంబున మో
క్షంబుం బొందె. ౨౨

క. ఆరాజసుతులుకన్యయు, నారూఢిం గేలిరవనినా సమయమున౯
భూరిగుణాఢ్యులు రాజకు, మారికిఁ బూజగ గోతమాది సప్త ఋషుల్. ౨౩

వ. పరమశోభనంబైన తద్గృహంబు న కరుదెంచి యుంగా నిరంతరంబు సకలధ
ర్మ పరాయణ యగు రాజకుమారిని గని ప్రియభాషణంబుల సంతుష్టం
జేసి కుశల బడిగి సన్మాన పురస్సరంబుగా నిట్లనిరి. ౨౪

క. శివపుణ్యార్జనశీలవు, భువినడిపితి సకలధర్మ, పుణ్యంబులు నే
యువిదలు నీకుం సరిగా, రవినితివు జగంబునందు నంబుజనయనా. ౨౫

వ. అనిన నమ్మహా పురుషుల వచనంబులు విని నృపకుమారి వారలకిట్లనియె. ౨౬

క. నేనొకపుణ్యంబెఱుగను, పూర్ణిస్వగులార! మీరు మఱిబల్కితిరే
తేనియు ప్రబలి పుణ్య బద్ధి, నంతు గ్రశేయంబటంచు మహిమ దలిర్చ౯. ౨౭

వ. ఆ ప్రవిత్రపుణ్యంబు బొనంగ నవ యుత్తమ గుణాఢ్యులెవ్వరు సద్గుణం గాంచి రదియూక్క
ర్ణింపనాకు మహావాంఛ యయ్యెనన నా రాజపుత్రి వచనంబులు వి
ని మహర్షులలోన తపోధనోత్తముండు గౌతముండు పరమపావనంబగు క
థయొక్కటి వినుమని యిట్లనియె. ౨౮

* సుందరికథ. *

క. పాంచాలదేశమందున, గాంచనమణి సనవదీప్తి కదంబై రా
జించును నగరంబొక్కటి, యుంచితవిభవమున శోభనాఖ్యంబగుచు౯. ౨౯

వ. అప్పురంబున మాధవాహ్వయుండను నొకద్విజుండు గలండతనికి సుందరియ
ను తనయ నవ్యాత రూపలావణ్యంబున దనరుచు గిరిపుర నివాసుండగు పు
ష్కరాఖ్యుం డొక్క భూసురునకు నభీష్టంబుగ బ్రాహ్మవివాహంబు బొనరించ యతని
తోడ సంతోష భరితయై యుండి కర్మవశంబున స్వగృహంబు వెడలి పర గృ
హంబున నొక బ్రాహ్మణ భామునిని గూర్చి రమించి వ్యభిచారిణి యై
య్యెనది యెత్తిరి యొకనాడు [illegible]

క్రికచంబులచే పారించి సంతాపితంబైన సంతప్త తైలమున ముంచి కాలాంతకునకుఁ
ఒంటరిగ చెడు బుద్ధి పుట్టక యుండెను. ౫౦

గీ. విధ్వవయగుచును ధారుణీ విభుఁ డౌగ, ఋషుల స్త్రీల నతఁ డనుభవింపఁగా
వారిసెల్లరఁ బోగొట్ట వసుధకొడవ, జనవినాశ్యుఁ డవిమానబిసౌచిందవెయివిదప. ౫౧

వ. ఇట్లువియు మహాపాప కారిణియై మఱియు సకలంబుధరించియున్న సకలజ
నంకెరంగి దాని త్ర్యక్ష్యకుండి పునరపిపు డేశాంతరంబున గిరిగి యొక్క
సోట వసీమాసంబున తనయునికి సురాకిసన్నది సంధర్శనము త్వాబుసనిమా
బిడి చంపి మీరొక జారుకుంగూడి రిమించి వాసినిచిమబున బంచిత్వంబున్నీ
తించిశద్వత్తంబుగోక పూర్వ జైనర్ధనవతు కనిపించిభారణంబునకు కంబొదిమెదు
దేహ్వ భోగించి యుంటికి విమానమిడిన యాశ్వము బంసియుండు వ్యక్తియగు
టయు, నంతియాద్రునాత్మునాశువేరొక విప్రుని విలిచివనాంతరంబున వాని తో
దుర్గ్రసించి మప్పు డగు నతిపైపానాణ బున్నైచన హరించి తిడయుంబైనధ
నంబు సర్వంబు హరించె నాసమయంబున. ౫౨

గీ. గూఢచారులచేతను గువలయేశుఁ, డాకులటసేయుపాప కృత్యంబెఱింగి
నాసి కాకర్ణచవిచ్ఛేదనము గాసవర్ణ,నాజ్ఞ, నొసఁగెను భటులకు నపుడువేగ. ౫౩

వ. అంతవారట్లుగా పిలిచి దానిని దూరంబున విడిపించునది మఱియు విచ్ఛిన్న నాసా
పాదులగు పురుషులు గూడి యాతనాహాసంబున నిషిద్ధకర్మ శతంబులుఁ జేయు
చుండి యొక్క నాడు విచ్ఛిన్నహస్తుం చేతసంతాడితయైతు గాంచదియుఁ బ్రా
ణంబులు విడిచెనంత. ౫౪

క. యమదూతల తీరయాంబున, యమసవిధంబునకుఁ దెచ్చి యప్పాపాత్మన్
యమునాజ్ఞ ఘోరమును, నరకమునకుఁ బడవేసిబాధ, గావించంగన్. ౫౫

వ. అప్పుడుమహా సత్వసంపన్నులగు శివదూతలు శివాజ్ఞ జని దానినత్యుందరంబ
గు విమానంబున నునిచ క్రూరులగు యమకింకరులం దుమికైలాసాచలంబు
నకుఁ దోడి తెచ్చిరి. అదియు మహాదేవు సన్నిధి సభాజన పరివృత యగు నీశ్వరి
చేత సన్మానితయై సుఖంబందెనంత. ౫౬

గీ. శివగణంబులచేత ధర్షితులు నగుచు, శమనదూతలు సమవర్తి సన్నిధికిని
సత్వరంబుగఁ జనుదెంచి సర్వవృత్త, మదియు విన్నవించి యాతఁ డపుడు.

వ. చిత్రగుప్తునిం బిలిచి తత్కృత్యమైన పుణ్య విద్ధి విచారించి చెప్పుమనినఁ దద్వ
చనంబులు విని యతఁ డిట్లనియె. ౫౭

గీ. పుణ్యలేశము మిథువిఁ జేయలేదిది, యంతపాపకృత్య మనుదినంబులుక
వంతలో నవచ్చి నచటికినారదు, డెత్తిగాంచి పలికె యముఁడు భక్తిం. ౫౮

శా. యేదేశంబున నుండివచ్చితిరిమా, నీర్ద్రావిచిత్రంబులే
యేదేశంబున నెవ్వరట్టిరి? కృతంబేమయ్యె నందందుఁజె
ప్పేదంబొప్పఁగ నాకుసర్వమది సొంపుగుల్క వాక్ప్రౌఢిమా
నాదట దస్తున్ జేతినాపృచ్ఛించెయోర్ మన్నించి దేవర్షియున్. ౯౯
వ. పర్వత శ్రేష్ఠంబైన శంభు వాసంబగు కైలాసంబున నుండియే నిపుడన
రుదెంచి భవదీయ దూతల చేతపీడిత యగు నొక్క వనితను శివ దూతలు
విడిపించుకొని తెచ్చి శివసన్నిధి నిలిపి వారలు పరస్పరంబు సంభాషించి
రిట్లు. ౧౦౦
ఉ. ఈ దురితాత్మురాలు మును నెద్ది యొనర్చెను భూరిపుణ్యముల్?
మేదినిఁజారుమస్తకము మీదనువైచిన ప్రస్తరంబున
న్మోదముతోడఁ దెచ్చి జనముల్ శివమందిరము న్ఘటించిరే
తాదృశపుణ్యయోగమున తన్వి సమస్త నిజాఘదూరయై. ౧౦౧
వ. విరాజమానంబగు శివసన్నిధిం బొందెనని పరస్పరంబనవుడు శంభు దూతల
వచనంబులు విని భవత్సన్నిధి కరుదెంచితి నని నారదుండు దండధరునితోడం
దెల్పిన, నతండు చిత్రగుప్తుం గనుంగొని వినుమిటు ఘురాచారి యయ్యు న
జ్ఞానంబున పుణ్యంబొనరిచి యీదృశగతిం బొందెనింక శివ ప్రియంబగు శివ
పుణ్య ప్రభావంబుఁ దెలిసి యాచరించిన మానవులకు సుకృతంబు పరమక్షా
రుణ్యుండగు శంభుం డొకడుం దక్కనన్యం డెవ్వండెఱుంగు. ౧౦౨

* చోరుని కథ. *

గీ. అంతనారాజపుత్రికి నాంగిరసుఁడు, తాపసాగ్రేసరుండిట్లను ధరఁ జెలంగు
వంగదేశంబు భూపాలపుంగవుండు, నలరునందుమహాశుద్ధుఁడను నొకండు. ౧౦౩
చ. అతఁడొకనాడు దారుణమహాటవి వేటఁజనన్మహోన్నము
ద్ధతమగు వ్యాఘ్రమొండు వసుధా వరునాత నిఁజ పెనంగర
క్షితిహతుఁడయ్యె చోరతతిచే తదమాత్యుఁడురా జపత్ని సం
స్తుతమతిఁ బూర్ణగర్భయగు చన్గనియెన్ సుతుఁ గుణాన్వితున్. ౧౦౪
వ. అంత నక్కుమారుం దోడ్కొని పితృగృహంబునకుం జని శోకాక్రాంతయై
కొన్ని దినంబులుం డిక్రమ్మర నిజ నగరంబుఁ జేరియందు శివాలయంబు ని
ర్మించి తనకేర శివుం బ్రతిష్ఠించిన సకలోపచారంబులఁ బూజింపుచు సంతో
షంబున నిత్యంబిట్లు పరమేశ్వర చరణసేవాపారాయణ యయ్యుండె నంత
నొకనాడు.

క. తనయుఁడు తల్లిని గనుఁగొని, జనకుం డెందరిఁగొ ననుచు సమయంబున
తజ్జనకుని దోడ్కొని శక్రుఁడు, చనుదెంచె సమస్త సైన్య సహితుండగుచున్.

వ. ఇట్లు చనుదెంచి యమ్మహీపతిని పత్నీతనయుల తోడం గూడఁ బ్రేష్ఠ రాజ్యంబు గలుగంజేసి వారి స్వగృహంబున నునిచి సురేంద్రుండు శివాజ్ఞ నిజస్థానంబునకుం జనియెనంత నమ్మహీవల్లభుండు రాజ్య పరిపాలనంబు సేయుచు చోరుల ననేకులని హతులంగావించి ఘోరాహ్వయుండను చోరాగ్రణిం గారాగృహ బద్ధునిం జేసి మహాక్రోధంబున వాని గృహంబున సర్వమ్ముం గొని భయంకరులగు కింకరుల చేత బాధితులను జేసిన, నందలి జనంబులు ఘోరుం డితండు వధార్హుండనిన వారల వచనంబులు విని యట్లు హతుం గావించె నట్లు హతుండైన యా ఘోరుని శివదూతలరుదెంచి దివ్యవిమానారూఢునిం జేయుచుఁ గైలాస పర్వతంబుం జేర్చిరి యది యుగనుంగొని చింతావిష్టుండగుచు నూర్ధ్వముఖుండై యుండె నప్పుడు. ౯౬

ఉ. సంతతపుణ్యశాలి ముని, చంద్రుఁడు గర్గుఁడు తాఁగనం దుభూ
తుఁడు తత్పదాంబుజయు, గమ్మున నెన్నక వ్రాలి చోరవృ
త్తము సర్వమున్నుడివెఁ, దత్కుణమొందును నాలకించి త్రి
కాల వేదియగు నమ్ముని దెల్పెఁ దదీయపుణ్యముల్. ౯౭
...థ! యీతఁడున్నత భుజా దండస్థ దండాబును
...కొని శంభుమందిర సముద్ద్వారము మధ్యంబునన్
...జేర్చెను గాన నా సుకృత సంప్రాప్తి న్విధూతాఘుఁడై
గిరిజేశ దివ్య విమానమెక్కి యితఁడుం గైలాసముం జేరెనున్. ౯౮

వ. మఱియు నందు శివ సాయుజ్యంబు బొందునని సంతోష భరితుండై తపా దిన మ్మాది నీవరుండు శివప్రియ కరంబులగు ననేక పుణ్యంబు లొనర్చి శివప్రసాదంబున సద్గతిం గాంచె నెంతయు. ౯౯

సీ. విను నెద్ది కారణమునఁ, జేసినరపతి పరపుణ్యమును దత్ప్ర, భావమునను
జంభారి చనుదెంచి, చతురంగబలముతో దర్పితాఖిలజగ, ధ్వంసకంబు
కౌక్షేయకమున నే, కంబైన బలమును, సంగియతనికిని, జరులతోడ
మగుడినాకముఁ జేరె, మహీపాలుఁడును రాజ్యమును స్వవశంబు గాననువుపరచి

గీ. శౌర్యధారేయత చెలంగ సకలమైన, శంభుపుణ్యంబులును జేసి జగతి యందు
నంతమున మోక్షసంపద నలరెఁ జాల, పొగడశక్యంబె శంకర పుణ్యమహిమ.

వ. అద్దికారణంబున పాపాత్ముండగు ఘోరునిపృథు దండంబు శివాలయంబున చాలో పితసాధనంబయ్యెఁ గావున నా పుణ్యమహిమంబున నతండు శివపదంబు నొందె

నని యశ్వాత్మకథ రాజశేఖరునకుఁ దపోధన పుంగవుండాంగీరసుండు వచించె
నంత తపోగరిష్ఠుండగు వసిష్ఠుం డిట్లనియె ౧౦౧

* విబుధునికథ. *

క. ఈ గుర్జర నగరంబున నేఁ డారయ చిత్రరథుండనఁగ విప్రుం డొకఁడున్
గలఁడు మహాభక్తుఁ డతఁడు [illegible] విబుధుఁ [illegible] ౧౦౨

క. వరకలిగని కోశంబున, పురము [illegible]
[illegible] వనమున, [illegible] జనులన్. ౧౦౩

వ. ప్రతి దినంబును ప్రాతఃకాలంబున [illegible] జరింపు
చు [illegible] దినంబులు [illegible] నిజ భటులం బ
నిచి వానిం బట్టి బంధించి [illegible] మొగలఁ ద్రోయ [illegible]
గుండా దండంబుచేత వాని [illegible]
స్కంధంబున [illegible] నప్పుడు. ౧౦౪

గీ. అది విలోకించి [illegible] హస్తి [illegible]
[illegible] స్కంధంబు [illegible] ముక్తి?

వ. అని యుత్కంఠ నుండగుచు [illegible] నప్పుడు. ౧౦౫

క. దంతావలమది ధరణీ, కాంతునకని [illegible]
చెంతసఖులతో గౌరీ, కాంతుని [illegible]. ౧౦౬

వ. అమ్మహా పుణ్యంబున [illegible] బ్రహ్మాది సకల
బృందారక పూజ్యుండైతండు. శివపుణ్య ప్రభావంబున. ౧౦౭

ఆ. అనుచుఁ గజము వాక్యమారాజు విని [illegible]
నంత వాఁడు దేశమది [illegible] దేశమున [illegible]

మ. చిరకాలంబున కాత్మదేశమది [illegible]
ధరణీపాలుఁడు మార్గమందు గనియెఁ [illegible]
బరఁగన్ [illegible] శంభుపూజ [illegible]
[illegible] ౧౦౮

వ. అప్పుడా ఫలంబు చేత [illegible] సకల భోగంబులనుభవించి [illegible] బున
దివ్య విమానం బధిరోహించి శివలోకంబుఁ జేరె [illegible]

ఆ. అని వశిష్ఠుండు పలికి [illegible] హర్షవార్ధి [illegible]
యంతక స్వరూపముని యఖిల మహాపాప భంజన యగు కథయుఁ [illegible] నప్పుడు.

* రాజభోగాంగుని చరిత్ర. *

క. ధరదే నారణ్యాంబను, పురమున నొకవిప్రుండు, రాజభోగాంగుం డనఁగా
దురితాత్ముం డతండు మడసెను, బరహింసకుం డగుచు కాల, వశ పాకమునన్.

వ. అపు డయ్యమదూత లరుదెంచి వానికాల పాశంబున బంధించి, ఘోర నర
కంబునం దాని సంతాడనంబుఁ జేసిరి క్రోధంబున. ౧౧౩

ఆ. వె. అట్లు ఘోర నరకమందు బాధితుండగు, పాపచిత్తు నతని, భర్గునాజ్ఞ
వచ్చి శంభుభటులు, వరవిమానముమీఁద నునిచికొని, శివపదమునకుఁ జనిరి.

వ. అంత యమభటులును తోడనేచని భయకంపితాంగులగుచు శివదూతలం గాం
చి తదీయ పుణ్యంబు లడిగిన వార లిట్లనిరి. ౧౧౪

క. నరకాఖ్యుఁ డితనితనయుఁడు, పరగన్ బాల్యమునను నిసుక, బాగుగ లింగం
బురచించి పూజసల్పెన్, స్థిరమతి నప్పుణ్యమహిమ, చేతను సువ్వే. ౧౧౫

వ. తజ్జనకుం డితండును, దనయుండు పోలెఁబుణ్యాత్ముండై ఘోర నరకంబు త
రించి శివలోకంబుఁ బొందెననిన వారి వచనంబు విని యమదూతలు భయా
న్వితులై నిజంబనుచు కృతనిశ్చయు లగుచుఁ గ్రమ్మర నిజస్థానంబును జేరి.

గీ. అజ్ఞుఁడయ్యును నందనుఁ డిట్టుల దురిత, హరము శివపుణ్యమును నోసర్చి, నట్టి తన
జనకుఁ డితఁడు బహుపుణ్య, శాలియగుచు, నిబిడతరమైన నరకంబు, నధితరించె.

వ. మఱియు. శివపుణ్యమాహాత్మ్యం బెఱింగి సల్పిన యప్పుణ్యవంతుల పెంపును
గతులెవ్వ రెఱుఁగ నోపుదురని యిట్లు పల్కి యారాకుండై నప్పుడు జమదగ్ని
యును పాపనాశనియగు కథ నొకండు వినుమని యారాజ తనయు కిట్లనియె.

* దురాచార దుర్మార్గుల కథ. *

ఆ. వె. చంద్రపురమునేలు జనపతి చెంగటఁ, దనరుదగ విశుద్ధుఁ, డనఁగ మంత్రి
యతిబలాఢ్యులైన, యాత్మజులతనికి, ముగురుగలిగి రధిక, మూఢమతులు.

వ. అందొకండు సాపరహితుండు. తక్కిన వారిరువురు దురాచార దుర్మార్గా
ఖ్యులం జెలంగుదురు. వారిని నీతిమంతుఁ డమ్మంత్రి తనగృహంబు వెలుపట
గృహంబు నిర్మించి యందునిలిపిన యక్కుమారు లతిఖిన్న మనస్కు లగుచు
నప్పురంబు వెడలి చౌర్యంబునకుం జొచ్చి దుర్మార్గంబున వర్తింపుచు నొ

క్కయెడ నుద్భవించిన మార్తాండ మండలచండ కిరణసంతప్తు లగుచు మా
ర్గాంబున వారిరువురు, దృఢబద్ధాంగులై వచ్చుచున్న ద్విజనొక్కనింగని సం
తాడనంబు చేసి దుర్మార్గులుగ దోచుకొని పోయి. ౧౨౧

కం. బాధించి యాతని చేతను, పాథేయము సంగ్రహించి, భక్షింపు మత్తు
ద్బాధయణంగంగఁ గనియు పాథేయములోనఁ జూర్ణపాషాణంబుల్. ౧౨౨

వ. ఆవలం బారవైచి భోజనాంతరంబున నొక్క భూరుహంబున నొక్క భూసుర
నిం బంధించి యథేచ్ఛ నద్దురితాత్ములు చనిరి. ౧౨౩

కం. అంతట నొకతరి ధరణీ, కాంతుండా తస్కరులను, గనుఁగొని కోప
స్వాంత మున శిరఃఖండన మొనయుఁ జేయించె వారి నిరువుర నప్పుడ్. ౧౨౪

వ. అతిభయంకరు లగుచు యమదూత లరుదెంచి వారి నిరువురం బాధించి నిజప్ర
భుని కడకుం జేర్చిన, నయ్యముండు చిత్రగుప్తుని దత్పుణ్యంబు విచారించి చె
ప్పు మనుండు. ౧౨౫

గీ. దండధరుతోడఁ జిత్రగుప్తుండు పలికె, లేశమేని యుఁ బుణ్యంబు లేమి వీరి
కరయ విషముతఁ ప్రక్షిప్తమైన యట్టి, చూర్ణపాషాణమది యొండు సుస్థిరముగ.

వ. విశ్వనాథేశ్వరు మందిరంబునకు బ్రయుక్తంబయ్యె నప్పుణ్య మహిమంబున
వీరిరువురు విగతప్రాణులైరని చిత్రగుప్తుండు పలుకుచుండు నాసమయంబున.

మ. ఉరువేగంబున శంభుదూతలటకున్, బ్రోద్యచ్ఛతస్తంభ భా
సురమై హేమ విమానము గొనుచు వి, స్ఫూర్జ ప్రభావంబుతో
నరుదేరన్ శమనుండు వారిఁ గనియ, త్యంతంబు భీతాత్ముఁడై
కరయుగ్మంబును మోడ్చి నెపుఁ డవివేకప్రాప్త మీ నేరమున్. ౧౨౮

వ. మదీయ దూతలే తత్కృత పుణ్యంబు లెఱుంగక యిట్లు చేసిరని పలికి దండ
ప్రణామంబు లొనర్చినన్, దండధరునపరాధంబులు సహించి శివకింకరులు మం
త్రిపుత్రుల నద్దివ్య విమానంబుల నునిచి శివాంతికంబునకుం దోడి తెచ్చి రం
తట నా శివసన్నిధికిఁ బరమానందభరితులై వచ్చిరి. శివపుణ్యమాహాత్మ్యంబు శి
వుండు దక్క నన్యుం డెఱుంగ లేడు. ౧౨౯

కం. అని జమదగ్ని వచించిన, విని విశ్వామిత్రమౌని, వెనుకటి కథయు
నీ నుమని రాజకుమారికి, వినుపించెను సకలకలుష, విధ్వంసముగన్. ౧౩౦

* ఇందుండను గణేంద్రుని చరిత్ర. *

మ. తనరన్ మున్నొకనాఁడు నేను త్రిజగ, త్ప్రఖ్యాత మాహేమకూ
టనగంబందు సుఖాసనంబునను వే, డ్కన్ నిల్చి త్రైలోక్యధా
తనుపద్మాసను సేనఁ జేయఁ జనియు, త్యంతంబు తత్సన్నిధిన్
మునిబృందంబుల తోడనుండన పురుహూతాగ్ర ప్రతాపంబునన్. ౧౩౧

వ. అనేక గణ సమేతుండై భక్తియుక్తుండగు నిందుండను గణేంద్రుండు పరమాత్మ ధ్యాన పరాయణుండగుచు నరుదెంచిన, నతనిం గని చతురానను డంత తిరయంబున లేచి బద్ధాంజలిపుటుండై భక్తియుక్తుండగుచు దేవర్షి, గణంబులతోడ నిలిచె నప్పద్మసంభవుఁ గణింపక శంభువరాలయంబునగు హేమనగంబున కరిగె నాతండు. ౧౩౨

క. ఏసంతతి విధిఁ గనుగొని, యీనిన్నుఁ గణింప కేగెయితఁ డెవ్వఁడొకో
యూనలిన జగద్విష్ణుఁడ, నాననుగని యిట్టులనియె, నలినభవుండున్. ౧౩౩

వ. ఇతండు సానంద నగరంబున సదా ఓంపు సంజ్ఞుండగు కృషీవలుండు. దారిద్ర్యంబునఁ జిక్కి యతి ఖిన్న మనస్కుండై స్వీయ మహిషంబును విక్రయింప వెడలిన నెవ్వండును దాని గొనఁడయ్యె నంత. ౧౩౪

చ. అతఁ డతిఖిన్నుఁ డై మరలి, నమ్మహిషంబును దోడి తెచ్చి బం
ధిత మొనరించి యొక్కెటను దెల్లెను వృశ్చిక దష్టుఁడై దిన
త్రితయము పోవ నంతనను, రేయి నియా మహిషంబు దాసము
ద్ధతగతి త్రాఁడు దెంచుకొని దవ్వుచనెన్ నగరంబు దాటుచున్. ౧౩౫

వ. ఇట్లు చని యా మహిషంబు చక్రేశ్వరు సన్నిధి చకరీవర్షంబు లగు మహిషంబులతోడం గూడి యప్పూర్వరాత్రి యున్నంతి నమ్మహిషంబుల బాడికిఁ గట్టి మనుజులు శిలాకర్షణంబునం దోలు నెడ దీనినిం గట్టుకొని పోయి దూరంబున నుండి బండిమీఁద పాషాణంబులు శివాలయంబునకుం దెచ్చి యునిచి దాని కరకీయంబని తెలిసి శకట బంధనంబు విడిచి దవ్వులం దోలిరి. ౧౩౬

గీ. ఇతని మహిషంబు లజ్ఞాన, మతి విశకట, మునను బంధించి గొనిపోయి, మనుజులుర్వి
శంభుమందిరమునకు ప్రస్థ, రము దెచ్చి, రెద్ది కారణమున దాన, నీజనుండు.

వ. దురితాత్ముండయ్యు విగత కల్మషుండై నాకసభ్యుండగు నిరంతరంబు వాక్యానికే కాదు. శివపుణ్యవంతుఁడి మ్మహాత్ముండు విష్ణువు నకు సంతతంబు ఘా

జనియుండగ నీశ్వరు కరుణ నెంతయు. ౧౩౮

క. అనిపలికి విధాతయునను, గనిశివ పూజా ప్రభావగరిమ, నాదనా
కు నశక్యంబని యచ్చుత, మ్మునివరు లెదురనుబలికె నిలదిముదమును చెలంగన్.

* గోపాలుని చరిత్ర. *

వ. అంత ఘోరదార్యాజుండా నాజ్ఞకుపూరికనుంగనితానును సకలశిలాసువిధ్వంసినియు
ను కథవచించెదనని యిట్లనియె. ౧౪౦

సీ. ఉర్విని గోపాలుడొక్కడు పూర్వంబు, బాలుడై యుండుచు,భక్తినోడ
గరిమలింగా కృతి, గనువటశిలయందు, శివభావనంబును, జేసిమదిని
నానావిధంబుల,సూనములర్చించి,పంకంబుచందన పంకముగను
గావించి ఫలములు గాజేసి మృత్తిక, ననిశంబుపూజించె సతతభక్తి

గీ. కిచ్చమెచ్చి మహేశ్వరు డిష్టమలర, దనదు ధనమిచ్చె వానికి, దయదలిర్ప
నశ్మలింగంబురత్నమయంబుజేసి, మణిమయంబుగజేసితన్మందిరంబు. ౧౪౧

వ॥ ఈవిధంబున నమ్మహాదేవుండు ప్రాదుర్భవించిన నప్పరమేశ్వరుం గని
గోపాలుండు విరచిత బహుప్రణామాంజలుండై సంతోష భరితుండయ్యె నెం
తయు. ౧౪౨

క॥ అదిసకలము గనిరాజులు, మదివిస్మయ మంది మ్రొక్కి, మదనరి పునకు
న్ముదమున బద్ధాంజలులై, యెదుటను సన్నుతులుచేసి రిష్టంబలరన్. ౧౪౩

వ, మఱియును సకలబృందారక బృందంబు లరుదెంచి యీశ్వర కరుణాల
బ్ధ మహిమాపాల వాలున గ్గోపాలునిం గనుంగొని యాలింగనంబుజేసిసంతో
ష భరితాంతరంగులై రెంతయు. ౧౪౪

మ. హరుడా గోపక డింభకుం గనిసముద్యత్ప్రేమ నే డాదిగా
ధరణీరాజ్యము నిచ్చితిప్రియము నమ, స్తంబైన భోగంబులన్
చిరకాలంబును బొందుమిక్ను సుమతిన్ జెన్నొందవిమానశమం
దురుపుణ్యంబున నాద గోపుండు దయం, బొందున్ జగత్ఖ్యాతిగన్. ౧౪౫

వ. అనంత గోపునకు ముకుందుండునందనుండై జనింపంగలండు సందియం
బు లేదీయర్థంబు సందు నని పలికి పరమేశ్వరుండ తర్ధానంబు నొందెనం
త గోపాలుండు సంతోషంబున సకల భోగంబు లనుభవించి యంతంబున శ్రీ
మత్కైలాసంబుజేరెనవి,గాకున సర్వపాప హరంబున గు శివపూజామాహా

త్యాం బెరింగి విప్రాసు లెవరేసిగా వింతురో, వారిపుణ్య వైభవంబు లేవ్వఁ డె
రుంగు నని భారద్వాజుండును నుడివె నివ్విధంబున సప్తర్షులు సుహాత్త్ర
రంబగు శివపుణ్యంబుఁ జెప్పిన, రాజకన్యక వినయపూర్వకంబుగ మునివరులకుఁ
బ్రణమిల్లి బద్ధాంజలియై వారిముందర నిలచెనప్పుడు. ౧౨౬

క. మునివరులాశీర్వాదము, లొనరంగాఁ గావించి సలుపు, లొంగ నతిశయా
యనిశము శివపుణ్యంబులు, ఘనమతి నీయందు భర్గుఁ డుఁ గాఁ ఘటించుఁ గాక్

వ. అనిపలికి యమ్మునీశ్వరులు శీఘ్రంబున నిజాశ్రమంబునకుఁ జనిరంత. ౧౨౮

సీ. ఆరాజ కన్యకయుంచితభక్తి మై, శంభుపూజార్థంబు, శాశ్వతముగ
నిజదేశమందున, నిర్మించెరుబహుశివా, లయములు చిత్రిత, లాసనొంప్పు
ప్రాకార గోపురర, మ్యమంటపములు, రచియించి యందునం బమరముగను
దనరవాపీకూప, వనతటాకములు కల్పించిపన్నగాకల్పుఁడైన

గీ. (శ్రీ) మహాశివునకు మనః ప్రియముగాఁగ, నుర్వి సకలోత్సవంబులు నుజ్వ
లముగ
సంతతంబును నడిపిసంసార తారకము శివజ్ఞానమహిమనుగరిమఁ జెంది. ౧౨౯

గీ. అవనిసఖిలోపభోగంబు, లనుభవించి, యంతపుష్పవర్షంబులు, సలరఁగురియ
వాద్యరవములువిలసిల్లి నరుసఁ జెలఁగ, సురనందిగణంబు కైలాసగిరికిఁ జేరి.

వ. పరమానందబున సంయుకళాధరు సన్నిధిఁ జిరకాలంబు వసియించి మోక్షంబుఁ
జెందె. ౧౩౧

గీ. మఱియు వర్ణింతు శివపుణ్య, మహిమ వినుఁడు, తాపసోత్తములార! మోదం
బుఁ దనరఁ
భక్తినిదివిన్న మానవప్ర కరమునకుఁ బాయుశీఘ్రంబు నిఖిలపాపవ్రజంబు

మృగునిచరిత్ర.

క. విరటాన్వయ దేశమునం, బరగున్ శమంతమనెడుపట్టణ మందున్
గురుఁడన నొకధరణీ సురు, డుతర శాస్త్రార్థ వేదియుండునిరతమున్. ౧౩౩

క. అతనికిని మృగాఖ్యుండగు సుతుఁడున్ జెలువొందు వాఁడు, సొంపుగ వేశ్యా
పతిలోలుండై ప్రీతిదినసు, మతిశయముగ పాపకృత్యమందు రఁజెంచున్. ౧౩౪

చ. కిదళివనావలుల్ రుచుల, గల్గిన పుష్కర దేశమాతఁడున్

న్మానము సొచ్చి యచ్చటను మ్రుచ్చిలి యక్కదళీఫలంబులన్
నృపపురి గొంచు పోవఁ బురపాలకులుం గని పట్టి యాగ్రహం
బొప్ప నగధారిణీ విభుని నొద్దకు దెచ్చిరి వానినప్పుడున్. ౧౫౫

క. ఆనరపాలుఁడు గనుగొని, వానిన్ దద్దుష్కృతంబు వారకవిని రోషం
బోపసహింపక హస్త విలూనము చేయించె చోరు,లు భయంబడగన్. ౧౫౬

వ. మఱియు సంతాపనంబుఁ జేసియుప్పాపాత్ముని దూరంబుగను ద్యాపనంబుఁ జే
యించిన,మఱు దినమ్మ కర్మవశంబున వాఁడు మాంస శంబు చౌర్యబుద్ధి విడువక రా
జమందిరంబు వెలుపటక్రాగారవనంబుఁ జొచ్చి కదళీ ఫలంబులు ముచ్చిలిం
చి ప్రతిదినంబు నుంగొని పోవ నొక్క దినంబు నవ్వనపాలకు లతనిం బాధిం
చి నృపసన్నిధికిఁ దోడి తెచ్చిన. ౧౫౭

గీ. రాజుకోపించి జానుపర్యంతముగను, దత్పదంబులు దునియించె దనుజ నాముని
దత్కరంబులఁ బురవీధి దళితములును,గాఁగఁ జేయించె దండన క్రమము దనర.

వ. అంతవాఁడు తద్వ్యథాసంక్షితుండై మఱునాడు గతాసుండయ్యె నపుడు య
మదూతలరుదెంచి వాని యమసదనంబుఁ జేర్చిరా సమయంబున. ౧౫౯

క. కరుణానిధి యాశమనుఁడు, దురిత విచారంబుఁ జేసి దూతలకనియెన్
నిరతంబు సకలపాపము, లురుతరముగఁ జేయుచున్న నొకవాఁడితఁడున్. ౧౬౦

వ. రాజమందిరంబు వెలుపట కదళీవనంబుఁ జొచ్చి చౌర్యంబున కదళీఫలంబు
లుఁగొని వెడలు నెడపుర పాలకులు దరిమిరప్పుడు భయంబున నాఫలంబులు
హాటకేశ్వరు సన్నిధి పూర్వ జన్మార్జిత పుణ్యవశంబున నితం డర్పించిన.

క. పురపాలకులు కేపకడ, న్నరికించి ఫలంబులవియు,భవునిల యమునన్
నరపతికి విన్నవించిన, ధరణీశుఁడు శంభునకును దద్దయు నొసఁగెన్. [illegible]

వ. అంత దత్ఫలంబుల చేత శివున కభిషేకంబు గావించి రదగావున సకలపాపంబు
లీతనికిఁ దొలంగె ననుప మంబగు శివపదంబున నితఁడునను గాకయని పలికిన
నాశమనుని వాక్యంబులవిని శిరసావహించి వాని విడిపించిరపుడు. ౧౬౩

గీ. స్వప్నమునఁగాంచి లేచినచందమునను, ప్రాప్తచైతన్యుఁడై లేచి ప్రణతుఁడగు
చువివిధ వృత్తాంతమంతయు, వేగఁబలికె, నరపతి ప్రభృతిజనుల చ్చెరువునొంద.

వ. ఆసమయంబున శివాజ్ఞ శివదూత లరుదెంచి సకల జనంబులు గనుగొను
చుండ దివ్యవిమానంబున నతని నునుచు కొని శివలోకంబునకు [illegible]

చని రహస్యమగు నప్పురమ పదంబున దేవదేవు సన్నిధి బహుకాలంబు నిరంతరం
బధివసించె. పిదప బునరావృత్తిరహితం భంబగు సాయుజ్యంబుఁ బొందె.

గీ. వినుఁడు వేరొక్క కథ మీరు విప్రులార! తెలియ నుడువుదు పూర్వంబు ధీరమతులు
మునులు కొందరు గంధమాదన, నగంబునందు నుఱుల స్థితి నుండు, నవసరమున. ౧౬౮

వ. అచ్చోటికి గణ్వ మహాముని చనుదెంచిన యమ్మహాత్మునిం గని తాపస శ్రేష్ఠు
లంద రానందంబున నభివందనం బిడి పీఠం బిడి యథావిధి పూజించి యిట్లనిరి.

క. ఎచ్చోట నుండి మునివర! యిచ్చోటికి మీ రిట వచ్చు, టిప్పుడు చెప్పుడీ
యచ్చట నేమి వినోదము లచ్చెరువుగఁ గంటి రవియు నఖిలము మాకున్. ౧౬౯

వ. అనిన వారి వచనంబులు విని కణ్వమహాముని యిట్లనియె.

గీ. గరిమ నేనిప్డు బ్రహ్మలోకంబునుండి, యిటకు వచ్చితి నో తాపసేంద్రులార!
అచట గనుఁగొంటి నొక్క మహాద్భుతంబు, వినుఁ డుపదియింతు, వీనుల విందులలర. ౧౭౦

భార్గవ వైశ్యుల కథ

మ. అవనిన్మాళవ దేశమందు లరు కళ్యాణాఖ్యనన్ బ్రోలు భా
ర్గవపుత్రుల్ వైశ్య పుండుచు నిద్దరతి దుర్మార్గుల్ వణిగ్గ్రామణు
ల్భవలుర్ స్వైరులఁ గూడి వంచ కత వ్యాపారంబులుం జేసి రా
త్రివి దేశస్థుల నాథ్యులం బిలిచి యొంటేని, స్వధామంబునన్ ౧౭౧

వ. శయన స్థలంబు లిచ్చి వంచన బుద్ధి వారి సమయంబుఁ జూచి తదీయ ధనం
బులు గొని ప్రమోదంబు నొందుచు మఱియు రాత్రుల వనప్రదేశంబులం బొం
ది పథికుల వధించి వారి విత్తంబులు గ్రహించి ప్రభాతంబున మగుడి వణిజు
లం గూడి నగరంబున వర్తింపుచుందురు. ౧౭౨

క. ఏ కొక్కరి పాపములకు, భూతలమున లెక్కలేదు భూసురులారా!
ఆ తెరగున వైశ్యులు, పాతకపుంజంబు లకును ఖాల్పడి మిగులన్. ౧౭౩

వ. ఒక సమయంబున నయ్యిరువురు సంకేతంబొనర్చుకొని నిశీథంబునఁ జనియొ
క్క గోపాలుని గృహంబున ధనికులగు వణిజులు శయనించి యున్న వారింగ
ని ద్రవ్య లోభంబున మోహంబగు నౌషధంబు ప్రయోగించి వారి నిద్రా

పర వశులం జేసి గోపమాదిగ స్థితంబులగు ద్రవ్యంబు లపహరించి దూర
బు నాదు శూన్యంబులైన శివాలయంబుం జేరియందుం జౌర్య లబ్ధంబైన వత్తి
ఘృతంబునఁ గూడిన వాత్తి దీపంబు నముట్టించి యుభాభోగంబు గంద
ద్విత్రంబు విభజించుకొనిమార్గంబువిలోకించి ముగుడిపురంబుం జేరి రాత సూ
ర్యోదయంబగుటయు గోపాలకులు మేల్కాంచి కూకలిడిన. ౧౭౪

క. విని గ్రామపాలులార వ్యనుమవిని యాయుధ చయంబుం బూని రయమునన్
చనిచనిమార్గంబులు గను,గొని రవ్వాశిగాత్రజులనుగుచ్ఛితమతులన్. ౧౭౫

వ ఇట్లు రజ్జువుల బంధించి నృపాంతికంబునకుం దెచ్చి యుబ్బాయులుతద్వృత్తాంతం
బెల్ల విన్నవించిననరపాలుండునువినియవ్వాపాత్ములశిరశ్ఛేదనంబుం జేయించెనప్పు
డు శివదూతలరుదెంచి దివ్యవిమానంబున వారిని గొని శివలోకంబున కుంజ
ని యందు సుఖంబున దేవదేవుని సవిధంబున వసించి రంతయు. ౧౭౬

క. చౌర్యప్రాప్త ఘృతంబున, నార్యావిభునికటమందున ఘృపట లభిదా
ధుర్యము దీపంబిడియు య్యార్యులు తత్పుణ్య మహిమ నితకెప్పిషులై. ౧౭౭

వ. అతిదుర్లభంబగు మహాదేవు సన్నిధిం జేరిరని విని మహాత్ములమ్మునీంద్రులం
దఱు శివపుణ్య మహిమంబునకు నాశ్చర్యంబు నొంది రంతయు. ౧౭౮

* కర్ణకునికథ. *

గీ. ఋషులకీకథ కర్ణాను నీశ్వరుండు, పలుకవిని, వామదేవుండు పలికె నిట్లు
నవనికుండలదేశంబునందుఁ దనరు, భవ్యతరమగు సిద్ధాఖ్య,పట్టణంబు. ౧౭౯

వ అప్పురంబున నొక్క చతుర్థుండు కర్ణకుండనుమహాబలుండు గలండతండు
గ్రామంబునందు నగరంబులందుఁ జౌర్యరతుండై యొక్కనాడుచౌర్య లబ్ధం
బగు బహుధనంబు మత్స్యోత్స్వారు సమీపంబున నిర్గత జలంబగు తటా
కంబునందరత్నిమాత్రంబు పంకమధ్యంబునం దాచివిక్షేపించి యథేచ్ఛంజ
నిన్నిమ్మత మరునాడచ్చటికరుదెంచి యాస్థలంబు గానక నతిఖేదంబు నొంది
యందుమ కడగమంబు పరిశోధించి మాటిమాటికి నప్పంకంబు గొని పోయి
దూరంబునవైచియుందొక చోటధనంబుగనియాధనంబునం జిరకాలంబుభోగం
బులను భవించి కాలపరిపాకంబున దేహంబు విడిచెనప్పుడు మహాత్ములగు
శివదూతలు చనుదెంచి యతని దివ్యవిమానంబున నిడుకొని శివ లోకంబున

కుఁ దోడితెచ్చి రా సమయంబున.　౧౧౦

గీ. ఏనుశివదూత లనుజూచియో మహాత్ము, లెవ్వఁడనవుడు వారునా,కిట్టు లనరి శివతటాక స్థపంకంబుః జేర్చెనవల,దూరమునసమ్మహాపుణ్య, గౌరవమున.

వ. ఇతండు శివలోకంబుఁ జొచ్చె.తదర్థంబు లోకంబిది కేతినాదులనలంకృతంబ య్యెననిన, వారల వచనంబులువిని శివపుణ్య మహిమంబు మనంబున సంస్తుతించి యిచ్చటికి కరుదెంచితి నని యిట్లువామ దేవమిణ నుడివిన, నక్క థ విని యనంతరంబ సదాశివుండు సకలపాప ప్రణాశని యగు నొక్కకథ వచించె నెంతయు.　౧౧౨

* శోభను చరిత్ర. *

మ. అవనింగాంచిల దేశమందు సుముకుం,దాఖ్యంబు ప్రోలొప్పనం దువసించుచ్గను శోభనాఖ్యుఁడు ద్విజ, న్మాంజాతఁడొకేనరి
ద్రవిహాదింబున డస్సిసంతతి ముపా,దానంబు గావించుచో
నవిజీవించుఁ బురాంగణంబు నబ్రవా సంరక్షణ స్వామియుదణ.　౧౧౩

వ. అచ్చటికి మార్గవశంబున ముకుందేశ్వ రాచర్యులు మదర్గొని పుష్పగిరి సంతానజు లరుదెంచి రా సమయంబున జలధరంబులు మహా రవంబుల డ ర,ఘోరు నవర్షించె నయ్యెడ వారలంగని శోభనుండు శీఘ్రంబు లేచియుపచారంబు లొనర్చి మహాత్ములారా! దరిద్ర పీడితుండనై యిట్లువసియించు నా కింక నైశ్వర్యంబు గలదెయనినఁ, దద్వచనంబులు వినియందొక్క శివద్విజుం డిట్లనియె.　౧౧౪

ఉ. ఏనుశివార్చ కుండనగు, దెల్లరనంగుచుఁ దన్ను సిద్ధికై
దానువహింతు పేరుశివ, ధర్మియటందురు నన్నునందరు
న్నానుగనాదు వాక్యమున,మంజసబుద్ధిని నాలకింపుమా
దానసిరుల్లు టించుకము, ధన్యుఁడవౌదువు నీవుభూసురా!　౧౧౫

వ. అనిన్యదద్వాక్యంబులువిని శోభనుండు సంతోషించి కృతాంజలుండై భూసు రేంద్రా! భవత్కృప నేను కృతార్థుఁ డనైతి నిశ్చయంబుగ నద్వివచనంబులు వినిన, నిహాముత్ర సుఖంబు గలుగునది వచింపుమని సాదెకుఁ బ్రణమిల్లిన న తనికి శివద్విజుం డిట్లనియె.　౧౧౬

గీ. ఏనుబూజించు శంభునకిష్టములర్కఁ బుష్పవనములు నిర్మించి పూజసేయ విరులుగొని తెమ్మునిరతమ్ము విగులమతిని, విప్ర! నేడాదినావమాట,విశ్వసించు.

వ. ఒక్కదినంబున శివకటాక్షంబు వలన భవదీయ మనోరథంబు ఫలించు ననిన

నభ్యర్థంబున నంగీకరించి శోభనుండు పురబాహ్య ప్రదేశంబున నొకపుష్పా
రామంబు నిర్మించెనంత. ౧౮౯

క. వని నెల్లెడ కుసుమంబులు, ఘనముగ జనియించెనపుడు, గ్రక్కున నటకున్
జనుదెంచి సురాధీశుఁడు, మనమున సంతోషమంది, మహీదేవునకున్.

వ. మనోహరంబగు సుధారసంబొసంగి సుధామధు రోక్తి నతని కిట్లనియె. ౧౯౦

క. చిరకాలముచట భోగము, సురుతరముగ ననుభవించి, యొప్పగ నంత
న్సురవరమగు మత్పురమున, కరుదెమ్మని యతని బిలిచె, నాదర మొప్పన్.

వ. అపుడా ద్విజుండు సురేంద్రు వచనంబుల కియ్యకొని సంప్రాప్త మనోరథుండై పరమానందంబున సురపతిం బూజించె నయ్యగ్రగుఁడు గమ్మరస్వర్గంబునఁ జేరెనంత. ౧౯౧

క. ధరణీసురుండు శుచియై, సురుహస్తమునందు నిడియె, కుసుమావళుల
న్వరపూతాత్ముండతఁడు, వ్వేడుకతోనిపూజఁ జేసి, విశ్వేశు శివున్. ౧౯౨

వ. మఱియు భావఫలితంబులగు ప్రసూనంబులు గొనిద్విజుండాతండు పావనంబగు శివమూర్ధంబున నునిచిన నపుడా భగవంతుండు ప్రసన్నుండగుచు భూసురునిగని యిట్లనియె. ౧౯౩

మ. ధరణీసురవర! నీవు పుష్పవన మత్యంతంబు నిర్మించిను
స్థిరభక్తిన్ గొని తెచ్చి యక్కుసుమము, ల్పెన్పొందె నర్పించుట
న్వరమ ప్రేమ ధరించితి న్నిరమునన్ భవ్యంబుగాఁగానత
ద్వర పుణ్యంబున నీవు ధారుణి సమస్తంబైన భోగంబులన్. ౧౯౪

వ. అనుభవించి యంతంబున స్వర్లోకంబున కరిగియింద్రత్వంబుఁబొందియందు సకలదివిజుల చేతఁ బ్రత్యహంబు పూజితుండవై సర్వైశ్వర్య సమన్వితంబగు కైలాసంబుఁ జేరి విపుల భోగంబులు గాంచెదవు రాక యనిపలికి, నికట పరివర్తిని ధనదునింగని యేతద్వచన ప్రకారంబున నితనికి ధనంబొసంగి తదాస్థమారిక నివసింపుమని యక్కుబేరునకు నియోగించి మహేశ్వరుండు సర్వగణేశులతోడ శీఘ్రంబ యంతర్ధానంబు నొందెనంత. ౧౯౫

క. సువిమల మతిశోభనుఁడా, శివధర్మిని జేరి మ్రొక్కి, చెన్నగభక్తి
న్భువనమున లోకవమాత్రన, శివకరుణను సుస్తుతిదియుఁ, జేసెరె నాకున్. ౧౯౬

వ. నిస్సంశయంబుగా నీవు గురుండవు. భవత్కృపచేనను కృతార్థుండనైతి పుష్పారామ ప్రభావంబున మహేశ్వరుండు ప్రసన్నుండయ్యెనని పలికి తదను మతిం దత్తఖండిత భోగంబులనుభవించియంతంబున నింద్రత్వంబు నొందిచిరకాలం బచ్చట సుఖించి తదనంతరంబ శివ సాలోక్యంబు వడసి శివప్రసాదం

జ్ఞాంబు గాంచె సంలియు. ౧౯౮

క. [illegible] సమాన [illegible], సారతరంబైన [illegible]
స్మారమిని యాంక్షిస్కోబ, [illegible], మునివరు [illegible]. ౧౯౯

* అత్రి సర్వతత్త్వము రాజు పరిత్రి చెప్పుట. *

సీ. ఉర్వీప్రాప్యమునఁ బ్రాప్తంబైన జేశాధిపతి సర్వతత్త్వ, ముపాఖ్యానమును
దనరాజునటనిభ్యనయు నేకోత్రియు, [illegible], సర్వజన్మ
విముఁడు పుణ్యాత్ములగు వాలయుఁ డక్కినను [illegible], [illegible] పాపాత్ములై [illegible]
బ్రహ్మ హత్యాదులు, [illegible] దులును, [illegible] మద్య పానరతులు వరాంగ, [illegible]
లును

గీ నగుచుఁ బరబాగగిమానంబు, లలరఁ జేసికొనుపుణ్య జనసంఘములనగు మహాత్మునకు,
రాజగిని యాసుతులమహా, [illegible] రాడుగుని శ్రీపతిముఁ [illegible] లవి, మహా
త్ములు. ౨౦౦

వ. ఇట్లు రాచారుల భక్తిం బుణ్యుని పలికిన, సప్తపాత్ముల గ్రహించు నుత్తమ హిం
చి [illegible] మస్తకంబు లోకిపట్టి దక్షిణ సముద్రంబునఁ బడవైచిన వారపుణ్య
కాశీ క్షేత్రంబు నారఁ బరమపావనంబగు కేదారంబును శివలోక ప్రదంబగు
దక్షిణ కైలాస బగు శ్రీశైల పర్వతంబును రమ్యంబు నేకామ్రేశ్వర ని
వాసంబునగు కాంచీపురంబునను, స్మరణ మాత్రంబున మోక్ష ప్రదంబ
గు నరుణాచలంబునను దర్శన మాత్రముక్తి ప్రదంబగు శ్రీశైలంబు
నందుఁ బుణ్యతరంబైన శ్రీవృద్ధాచలంబునందును, స్వాత్మైకశ్రత వ్యతాస్వాదప
రమానంద నిర్భరుండై శంకరుండు నటియించు చిదంబర సభను మహాపుణ్యంబ
గు మధ్యార్జునంబునను, శివప్రియంబగు కుంభకోణంబునందు మఱియు దక్షి
ణపుణ్యనగరంబు లెల్లెడలఁ బడిపతన మాత్రంబున నందరు ముక్తులైరి. ౨౦౧

ఆ. ఎద్ది కారణమున, నిపుణ్యదేశంబు, లంపుపాపచరితు, లయ్యునపగ
తాసులైరి వీరలపుణ్యమహిమను, దివ్యరథము లెక్కి, భవ్యమహిమ. ౨౦౨

వ. ఈశ్వరాజ్ఞ పరమానంద భరితులై గగనంబున మనోహర లీలలం జను చు
న్న వారని మహా బలపరాక్రములును మహాత్ములునగు శంకరకింకరులు ఋ
షులతోడ సత్యలోకస్థితు డనగు నాతోడఁ బలికిరని యత్రియనియె. ౨౦౩

వ. తత్రత్య మునిపుంగవులును శివపుణ్య వార్తల పుణ్యకథలు పరస్పరంబు వచిం
చిరని చెప్పి పౌరాణికోత్తముండు సూతుండు శౌనకాదుల గనుంగొని వెండి
యు [illegible] ౨౦౪

* చోరకథ. *

క. సౌరాష్ట్ర దేశమందును, చారుతరంబగుచు కరక, స్వాష్ఠపురముచె
నొప్పగునచట దురాత్ముండు, చోరుండొక్కండు వసించు, సువ్యసనరతముల్.
వ. అప్పాపాత్ముం డొక్కనాడు రాజపురోహిత భవనంబుం జొచ్చి బహుధనంబు
వ్యాపహరించుకొని పోవు సమయంబున నొక్క బ్రాహ్మణుండు వానిం గనికొని
కలిసిన దురాత్ముండు బ్రాహ్మణుని శస్త్రంబున వధించె నప్పుడు తదీయ ఘో
షంబు విని గ్రామపాలురు సత్వరంబుగ జనియచ్చోరుని బంధించి రాజుమో
లం దెచ్చియు నిలిపిన. ౨౦౬
క. నరపతి చోరునిగనుగొని, పురపాలురతోడ ననియె, బురమువెలుపటన్
సరసిస్థితమై మకరము, నరులను గబళించుచుండు, నాంబుగనెపుడున్. ౨౦౭
వ. వీనిం గొనిపోయి దానికి నాహారంబు చేసి రండు పొండని యాజ్ఞాపించిన నృప
తివచనంబులు విని పురపాలకులు గొనిపోయి గ్రాహంబు ముందర నిలిపిర
ప్పుడు. ౨౦౮
క. మకరము వానిశిరంబున్ బ్రకటముగ వహించి తటము ప్రజ్ఞకుం జేర్చెన్
సకలజనంబులు గని, సాక్షి కనది నాశ్చర్యపడిరి, పృథ్వీపతియున్. ౨౦౯
వ. మఱియుం గోపంబున భటులం బిలిచి ఖడ్గాయుధంబుల దాని సంహరింపుండని
పనాచు దానను మృథాశ్రమంబుం బొందుటయు ~~మహీధవుండు~~ విస్మిత మా
నసుండై. ౨౧౦
క. కలదేమొ వీనికె వథ, బలమించుక యెడల లెస్స పరిశోధింప
న్వలెననిన సుభటులట్లన, పలుమరు శోధించి రపుడు, పార్థివునాజ్ఞన్ ౨౧౧
వ. ఇట్లు శోధించి యేమాపథం బెద్దియు లేకుండుట విచారమనస్కుండై ధర్మాత్ముండ
మ్మహీవల్లభుం డిట్లనియె. ౨౧౨
మ. తనభార్యామణి శీలముంగనిపరిమో, దంబాదుచున్ శక్రుగా
జివిరిం పార్థివవల్లభుంబునిను నెంతేవిచ్చె నాసాధ్వికిన్
జనరంగా వుస నొండు నెసడిగెదన్ తథ్యంబు గాకీరమా
చనుసీవు వ్యచియింప సత్యమిదియు స్సర్వంబు చిత్తంబునన్. ౨౧౩
వ. విను పాపిష్ఠుండగు నిచ్చోరుండు బహువిధంబుల నాచేత శాసితుండయ్యె నట్లు
యుయ్యను మచ్చాసనంబు సర్వంబు వీనియందు వ్యర్థంబయ్యెగదా గ్రాహం
బు మోలన్ గ్రహింప నోపగిన నదియు వీనిభక్షింపక విడిచెనంత శస్త్రధరులు
శోధించినసితండు భయంబుడయ్యె నిందుకు కారణం బేమి యథార్థంబుగ్
గనుమ నృపమునినన్నృపతి యనుమతి శుకుం డిట్లనియె. ౨౧౪

*. చిలుక రాజునకు చోరుని పూర్వవృత్తాంతంబు చెప్పుట. *

సీ. వినుమహీపాలక కిష్కింధపురమున వైశ్యు, తనయుండు కుశపురంబున వసించు
చిత్రభాను సమాఖ్యఁ జెలఁగునితం డవే, శ్యారతిప్రియుఁడై తనవారసంబు
చరియించ సంగూఢ సంచితధనమెల్ల, నాశంబునొందె నంతట దరిద్రుఁ
డగుచు చౌర్యంబు నందు నాసక్తుఁడై, యుండెను సకలద్విజ గృహములను
గీ. జొచ్చి గృహములయందును జిచ్చుఁ బెట్టి, యపుడు వ్యవధాన మైన వస్తుసకల
ములను
మ్రుచ్చిలి గ్రహించి వేశ్యలకిచ్చి యిచ్చి, పచ్చవిలుకాని తూపుల బాధ బడలి.
వ. ఇట్లు పాపాత్ముండు గృహదగ్ధంబులు గావించుట వలన పశువులు బాలకు లంగనలు బ్రాహ్మణులనేకులు నగ్నిమడసి రద్దురాత్ముం డొక్క దివసంబున భుజంగాఖ్యంబగు నొక్క మహాపురంబు దహించి బహుధేనువుల నుచ్చలించుకొని మార్గంబునఁ జనుచుండ నందొక్క ధేనువు చిచ్చు దగిలి తద్వ్రణరోగపీడితయై యచలేశాఖ్య శంభుసదన సమీపంబునఁ బడిసం దాని లేప శక్తుండుగాక యతండు దేవునకిది యర్పితంబు నయ్యెనని దానివిడచి తక్కిన ధేనువులం గొనిపోయి విక్రయించి నగరంబున వసింపుచు దైవవశంబున నిపుడు భవత్పురోహితుని భవనంబునఁ జౌర్యంబొనర్చి పురపాలకుల చేత బాధితుండై నీ చేతం జిక్కె నంతయు. ౨౧౩
గీ. పుణ్యశీలుఁ డితండు శం, భునకటంచు, విడుచు ధేనువు నచ్చటి, భృత్యజనులు
ప్రోచి శూలము ద్రయిడిరి పురహరునకుఁ, బృషగితక్షీరమభిషేకమునకు నయ్యె.
వ. తత్పుణ్యప్రభావంబున నితనియందుఁ ద్వదీయ శాసనంబు సర్వంబు వ్యర్థంబయ్యె. శివపుణ్యమహిమంబత్యాశ్చర్యకరంబితండిట మీఁద భవత్ప్రాజ్యుండగు నితని రక్షః పిశాచ చోరగణంబులు బాధింపవు. సకలభోగంబు లనుభవించి యంతంబున నితండు నిరామయంబగు శివలోకంబుఁ జేరి గోరోమంబులలో నన్నొక్కొక్క కోటి బ్రహ్మకల్ప సహస్రంబు లచట వసించి మఱియు పరమాత్మ సాయుజ్యంబుఁ బొందునని శుకవచనంబులు విని ధరణీశ్వరుండు విస్మిత మానసుండై యచ్చోరుని నిజాసనంబున నునుచికొని ధనంబొసంగి గృహకళత్రాది సకలభోగంబు లతనికి నొసఁగూర్చెఁ బరమాహ్లాదంబున. ౨౧౪
క. ధరణీనాథుఁడు పలుమరు, పరమాదర మొప్పనన్ను బ్రార్థించినఁ గ
ణారసాయ సముగుప్తశరీ, స్మరనాశకత్ప్రాణ మునియొ, జనసమితో నత్ •
చ. వినుము నృపాల! నేమ పరుము, వేంకటవిహార విష్ణులోకము

ధనయుగ్మములోకపూతయగు, నద్భితనూభవ హస్తమందునుం
డినసురరాజ పత్నిరమ, ణీయ సపర్యల లక్ష్మికిన్ మును పం
బునుఘటియించి చాలనను బొందెనుఘోరకళంకుల్ సైలంగనన్. ౨౨౦

వ. ఆసమయంబున నరేంద్రా! వినుము విష్ణుండు నికటంబున నిజభక్తులంగని మ
దీయ పురంబిది యాత్రానిబలైక సంపుడయన విని యుండిరనిజవల్లభుం జూచి
విశేషం బేమి యిప్పుడు నగరాలంకారంబు జేయుండని చెప్ప రనిన, హరియి
ట్లనియె. ౨౨౧

* కపిలునిచరిత్ర. *

మ. వసితాముష్మ సుపార్శ్వదేశ మునకా, ర్యార్యాఖ్య మాహాస్థలిం
బునుండు న్కపిలుండనాగ నొకడు, స్వామిద్రోహభావకుం
డనిశంబాతడు చౌర్యకృత్యమునన, త్యంతంబు జీవింపన
ట్లురుజీవించుచు నొక్కభూసురుని యింటం బాడి యాధేనువన్ ౨౨౨

వ. మ్రుచ్చిలించుకొని పోయియద్దురాత్ముండా ధేనువుం బిదికి క్షీరంబులు గ్రోలి
తనగృహంబున నుండెనంత తద్వృత్తాంతంబు విని ధేనుప్రాపక యజమానుండ
చ్చటికి రుదేర, తదాగమనం బాకర్ణించి యప్పాపాత్ముండుపుర గ్రామంబు
ననొకగృహస్థు మందిరంబున ధేనువుండాగ గట్టి తానును బ్రచ్ఛన్న వేషుండై
యుండునారాత్రియుండి ప్రభాతంబున నమ్మొదవుం దోలుకొని మార్గంబు
నం జనుచుండ నాసమయంబున. ౨౨౩

క. యజమానుడు వానింగని, నిజధేనువు దోలుకొనుచు, నిభరంకోపం
బుజనింప జెప్పెధాత్రీభుజునకు తద్వృత్తమెల్ల, భూనుపుడంతన్. ౨౨౪

వ. అచ్చోరుని నేత్రోత్పాటనంబు సేయించె. తద్దుఃఖంబున వాడు మృతుండగు
టయు శంభుగణంబు లరుదెంచి మనోహరంబగు విమానంబున నతని నును
చుకొని శివలోకంబునకుం దోడ్కొని పోయెద రిపు డతని మానిసిం బనుట
యుల్లోకంబిది యలంకరింపం బడియె నిరంతరంబత్యంత పాపరహితుండు నగు
నతనిపుణ్యంబు వినుము వచించెద. ౨౨౫

గీ. పణతియాతడు యజమాన, భయమువలన, రాత్రిధేనువుగొనిపరగ్రామమందు
నొకగృహంబులోపలదాగియుండ, నప్డు, తద్గృహస్థుండు శివభక్తి, తత్పరుండు.

వ. తదనుమతి తద్ధేనువుం బిదికి తదీయక్షీరంబులు గ్రోలెగావున దత్పుణ్యానల
దగ్ధసకలకలుషుండై యితండు శివలోకంబుం జెందుననిన నారదునివచనంబు
లువిని యయ్యింద్రుడు శివపుణ్యంబు సర్వోత్కృష్టంబని మనంబున సంతసించె నం
తయు. ౨౨౬

ఆ. అనుచు శుకమునివాక్య, మాలించినసతి, నంభుపుణ్యమహిమ, నాసుతించి
ధీరరాజమునిని ధారుణీవిభుఁడంత, భక్తియుక్తుఁడగుచు బ్రహ్మసభను. ౨౨౮
వ. శివపుణ్యంబు లనేకంబు లొనరిచి శివలోకంబుఁజెందె బ్రహ్మవేత్తలారా! వి
నుండు వేరొండు కథ వచించెద. ౨౨౯

అతిరథునిచరిత్ర.

క. సుమతియనుమత్స్యవసుధా, రమణునకుఁదనూభవుండు రాజిలుపంచా ౨౩౦
స్యములందుఁ బ్రఖ్యాతముగాన తిరథుఁడనంగ, దనరుచుసిరులన్
వ. అతండు కైకయవిభునిరాజను వేఁట యనుదాని వినోదక్రమంబుగా విహా
రంబై జనకునననుమతి నపుడు హాటకశాలయందు కరిగి యందు పరమశోభ
నూనైనయీశ్వరుంగనిభక్తియుక్తుండగుచుఁ బ్రణమిల్లి దేవాలయంబున నిధి
పతియగువేదవిద్యావ్యాపారుడైన వేదశర్మయనువిప్రుని జేరి ప్రణామం బొనరించియు
నవ్వాలయ, మహాత్మా! నీవునన్నెఱుంగవకో యనినఁ దద్వచనంబులువినియభూభ ౨౩౧
సురుం డిట్లనియె.
క. రాజకుమారునినిన్నును, గాజితసౌందర్యశాలి, రమణీయగుణున్
భూజనులెరుగుదురందరు, రాజాని న్నెఱుగుటరుదె, ప్రఖ్యాతమునన్. ౨౩౨
౨౩౩
వ. అనిన విప్రపుంగవునకు రాజకుమారుండిట్లనియె.
క. నను నిపుడీ జన్మంబున, జను లెరుగుట వింతగాదు సర్వజ్ఞతని ౨౩౪
కునుగల్గె నని ప్రాగ్భవ, మునఁ నెవ్వఁడనొ సెపుము, భూసురవర్యా
మ. అనఁ దారాజకుమారు వాక్యవచనం, బాలించి భూమీసురుం
డా యోగ ప్రాగ్భవ వృత్తముందెలియ శక్యంబానెమెవ్వానికై
నను సర్వేశుఁడు దక్క నావుఁడు మహీనాథుండు ధాత్రీసురుం ౨౩౫
గని ప్రార్థింపని సావధాన మతినాకర్ణింతు నే, జెప్పెదన్.
చ. వెలయుదు గౌడదేశమున, విక్రమసాహ్వయ పురంబుతా
నలరుచునందు బ్రాహ్మణుఁడనై మును బాల్యమునందుఁదల్లిదం
డ్రులు మృతిఁబొందిరప్పుడొక, రుఁడును బోషణసేయమిన్ గుల
స్థులు పరికించి చిన్ననొకశూద్రుఁడి దయామతి బెంచెనెంతయున్. ౨౩౬
వ. అంతనదియు సుమత్పాప లేశంబున మృతియయ్యె నపుడేను జాలంబుల విహా
నజాలంబులంబట్టి మృగయాంతర మృగంబులఁ బొరిగొని చండాలులఁగూడి మధు
మాంసంబుల విక్రయించి జీవించుచు నప్పురంబున హీనవృత్తి నిట్లుండఁగ నా
సమయంబున నీపురివదరే నాథుంబు తాంబూలంబుగొనుటకా పణంబునకరు

దోచి తదీయావసరంబున. ౨౩౭

క. విచలిత శృంఖలమగుచును, మదగజమరుదేర, సకలమానవు లచటన్
మది బెదరి బాఱిరం, దొందరెగినఁ బరచితివినీవు, భయమున నపుడున్. ౨౩౮

వ. తత్సంభ్రమంబున భవదీయకరంబుననుండి కాచంబొంతు జారిపడిన బహు
విధంబుల వెదకినం గను పడదయ్యె నంత నీవుదేవున కర్పింపఁ దాంబూలం
బు లేమికి విచారగ్రస్తుండవై యున్న సమయంబున. ౨౩౯

గీ. మధువు విక్రయించి మఱియొకనివ్వన్న, చోటి కరుగఁ దేర, జూచి నన్ను
కాచమడిగితీవు కడునిదియొసగిన, నృపతివగుదువనుచు నిట్లుపలికి. ౨౪౦

వ. అప్పుడేను నిన్నుగని ధారుణీశ్వరుండనైతి నేనియత్తరి నీకపళ్లంబుగా కాచం
బొసంగెదనని పరిహాసంబునఁ బలికిన. ౨౪౧

గీ. నృపతియగుటయు నీకిది యెంతయెక్కు, డనుచుఁ బల్కితి నీవప్పు, డంతికమున
నున్న నిత్కుటుంబిని యదినిన్నుజూచి, యట్లమద్వల్లభుడు నృపుఁడయ్యెనేని.

వ. అపుడతని కేనుమహిషినగుదు నన్నప్రకారంబున రాజపత్నీత్వంబు నాకు దు
ర్లభంబగు నదిగావున నీకవశ్యంబు కాచంబియ్య వలయుననియె నివ్విధంబు
నమేమిద్దఱమువినోదంబుగఁబల్కనీకోరినయట్లకాచంబొసంగి కాలవశంబున
చండాలవాటికిం బోయి యందొక్క గోమాయువు చేత సందష్టుల మగుచు.

గీ. తన్మహాబాధతాళక, తత్ప్రతాను, ప్రాణములుగోలుపోయితి, మచటనీకు
శంభుపూజ్యంబుసలుపకాచం బొసంగు, మహిమ రాజువై పుట్టితి, మత్స్యపతికి.

—* నందికేశ్వరుండు శతానందునకు విశ్వసేను చరిత్రఁజెప్పుట. *—

క. భూపుం డుధ్ధ ధర్మ్యద్యా, పారగుఁడఖిలార్థభూపిఁడుండు, పరగవిదర్భ-
క్ష్మారమణుండు విమలయశ, శ్రీరాజిత యనుండువిశ్వ, సేనుం డనంగన్. ౧౯౪

వ. ఆతండొక్కనాండు మృగయాత్రాసక్తుండై వనంబున కరిగి వేటాడి మడలిస
త్వరంబుగన్నదేశ్వర స్థానంబుఁజేరి యందుశివసన్నిధి శయనించినమృగయా
క్రాంతుండునగు నబ్భూపాలుఁగని దక్షుండనుపరిచారకుండు నృపునకంగ
మర్దనంబుఁగావింపఁదైలంబుఁగొని తేరఁబనంబుగొనిపోయిపురంబెల్ల దిమ్మరి
యాదుగానకజంబీరఫలంబు లేనియు నెందుఁదొరకక క్రమ్మర శివాలయంబున
కరుదెంచి శివునకు దీపార్థంబుఁ దెచ్చిన తైలంబును నభిషేకార్థంబు నుం
దెచ్చిన జంబీర ఫలంబులుగని పస్థద్వయంబు తైలంబు లికుచ ఫలంబులునా
లుగును బలాత్కారంబునఁ గైకొని రాజన కంగమర్దనం బొనరించె. మజ్జ
నంబును దాన ధర్మంబులుఁ జేయుంచె నానమయంబున. ౧౯౫

క. దేవాలయాధికారులు, భావంబున భయముబొందనుఁ బాధ్యవ మతిత్రో
నావృత్తాంతముఁ జెప్పిన, భూవరుఁడదివినియుఁవినక, పుడిం జనియెన్. ౧౯౬

వ. అంతశివాల యాధికారులు నతని నిందించి నిజగృహంబున కరిగి, రావిశ్వసేన
భూపాలుండు కాలవశంబున మృతిఁజెందిన. ౧౯౭

శా. ఆకాలంబున నున్నదండ ధరుఁడ, త్యంతంబు, పాపాత్మున
బ్బూభకాంతుంగొని తేర భృత్యనివహంబున్ బంచి రావించి బల్
శోకాంభోనిధిముంచె ఘోరనరక స్తోమంబులో వైచెనే
డీకాలుండును దద్విధంబునను హాయెంతెదయాహీనుండై. ౧౯౮

వ. వహ్నితప్తంబగు తైలకుంభంబున నుడికించి బాధలం బరపెను, మఱియు నే
తాదృశులగు శివతైల ద్రోహులనేకు లట్లన బాధలం బొందెదరు. కంటివే
యబ్భూపాలునిపరిచారకుండు దక్షుండుతప్తతైలకటాహంబుననుడికెనుసీలో
ననేకచతుర్ముఖులనేక మాధవులుం జనించినచోఁజనిన యింద్రసమూహం
బునెన్నఁనేలఁ? తద్వంశసంభవులనునీవిధంబునయాతనలు గలిగిప దునాలుగుబ్ర
హ్మకల్పంబు లయ్యెనిట మీఁదట బహుకాలంబు యిట్లనుండ వలయు ననిన
నందీశ్వరు వచనంబులు విని శతానందుం డాశ్చర్య భరితుండై భయంప

డిమఱియు నిట్లనియె. ౨౦౦

క. హరియించి శివస్వర్ణమ్ము, నరులేగతి గాంతు రదియు, నవ్యనఘోన్నై
ఖరివివరింపు వినఁగను, జరమును తూహాలను మాకుఁ, బనువడి సూతా!

క. వివరించితి నీవిప్పుడు, శివశైల ద్రోహకథయు చెప్పుమాయింక
న్వివిధంబులైన నిరయముల విరతము బొందు నిట్టి యాత్ములచర్యల్. ౨౦౨

క. వీరమునుకర్మ భూమిని వారక నర్పినవి, యేమి స్వర్ణ ద్రవముఁ
బూరింపఁగఁ బసుచు నవద్వారంబుల, నరకబాధఁ బడి యొదరుకడున్. ౨౦౩

వ. అనిన శతానందునకు నంది యిట్లనియె. ౨౦౪

—* శతానందునకు నందీశ్వరుండు చంద్రాంగదుని చరిత్రఁ జెప్పుట. *—

క. తనరుం గళింగ దేశంబున చంద్రాంగదుఁ డనంగ, భూపాలుం డా
తనికిన్స్వర్గప్రాప్తకుఁ డన పుత్రుండు, తులవిక్రమ మాన్యాత్ముఁ డలరున్. ౨౦౫

వ. ఆ కుమారునందు చంద్రాంగదుండు, తన రాజ్యభారంబు నిచి తపంబునఁ బ
రమేష్ఠిని సంతుష్టుం జేసి పునరావృత్తి రహితంబగు, బ్రహ్మలోకంబు నొందె
నంత. ౨౦౬

గీ. దానధర్మపరుండును, తత్తనూజుఁ, డుర్వి, నేలుచు నుండంగ నొక్కనాఁడు
ద్విజుఁడు యజ్ఞేశ్వ రాఖ్యుఁడు వేదవిదుఁ, డొకండు, దానార్థియై రాజుగను
గొనంగ. ౨౦౭

వ. ఉపాయ నార్థంబు సోమేశ్వరు నిలయంబున నిర్మాల్యకుసుమ దామంబొం
డు గొని తెచ్చి రాజున కాశీర్వదించి కంఠంబున నునిచి యతనిచేత దానంబు
ను బ్రతిగ్రహించి యమ్మహీసురుండు చనియె, అంతట శివాలయంబున శివా
చకులు సోమేశ్వర స్వర్ణ యజ్ఞోపవీతంబు గానక. ౨౦౮

క. భర్మమ యంబు పవీతము, నిర్మాల్యము తోడఁ గొనియె నిజముగ ననిన
ధర్మునియజ్ఞేశ్వరు గని, పేర్మిం ద్విజ వర్యునీవు, పృథివీపతికిన్. ౨౦౯

వ. ఉపాయ నార్థంబు శివాలయంబునఁ దెచ్చిన నిర్మాల్యంబు తోడ సోమేశ్వ
రుని స్వర్ణయజ్ఞోపవీతంబు దవిలివచ్చె. నీవదియె యుంగ వేయనిన, నావిప్రుం
డు కంటినది నిజంబెయా దానంబు రాజుకంఠంబున నునిచితినటియు భూపా
లుని నడుగు కొని పొండనిన. ౨౧౦

గీ. వారు నను వెంచి గనుగొని వసుమతీంద్రు, భూప! సోమేశు స్వర్ణ యజ్ఞోపవీత

మఱియు దామమ్ముతోఁ దెచ్చెనవని సుమనసు, హరున కిడియు మనోహర మది
యొసఁగు. ౨౧౧

వ. అని యిట్లు శివార్చకుల డిగిన మహీపతి వ్యాఖ్యానంబుతోఁ డగర్వంబు మిం
చి యూరకుండె నపుడు. ౨౧౨

గీ. గురుకులు గోపదర్శనగిరి, గురువంశము కారణుండు కువలయ పతిక్కో,
హరుని పవిత్రము గొనబహు, దురితంబగు నొసగుమనియు తోడనెమూర్కుఁ.

వ. శివద్రవ్యాప హరణంబు మహాదోషమూలంబగు. మున్ను కామరూపదేశా
ధిపతిసుతుండుపవసువనువాఁడు, బాల్యంబున గ్రీడించుచు శివాలయంబున
కరిగి యందొక ఫలంబు గజియుండినఁగని తెచ్చి తండ్రి చేతికిచ్చి శివాలయం
బున నాడు చూడ నాకీవడ లాభంబయ్యె మదార్జితంబని రక్షింపుమని వ
లుకు చూడ నెంబసీన శివార్చకులరు దెంచి శివాలయంబున నున్న వస్తువు
శివునిది భూపాలకా! యొసఁగు మనిన. ౨౧౪

క. నరపతి సుతార్జితంబిది, పరిపాలన జేయవలది, భగుణాన కడియుఁ
దొరుకని వస్తువె? చనుమని, హరద్విజులంబరిపి నుని చె,నదికోశమునఁ. ౨౧౫

క. ఆరాత్రి యంద శీఘ్రుం, బారాజ గృహంబు, దగ్ధమయ్యెధనంబుఁ
చోరులు గొని చనిరాధా, త్రీరమణుండు నిధనము చె, దిగులొందిమదిఁ.

క. శత్రులు వచ్చియు నాన్నృప, పుత్రుని పేసంహరించి పోయిరి కడునా
ధాత్రీవల్లభుఁ డాతని, పుత్రుండిరువురును నరకములనిప్పటికిఁ ౨౧౬

వ. మహాఘోర బాధలఁబడి యెదరని పుర్హాణ శ్రవణ కాలంబున పురాణజ్ఞుల
చేత జెప్పంబడినది గాన్పన సోమేశ్వరుసువర్ణ యజ్ఞో పవీతంబొసంగుమని
గురుకు లుండిట్లు పలికినఁ బుడమి ఱేఁడు శంకింపక నూరకుండె నతని మం
త్రిని పురోహితుని గని శివార్చకుల డిగిన వార లూర కుండిరప్పుడ వ్యాధి
బలంబున, నవ్విధంబున వారిచేత నుపేక్షితులై ఖిన్నులగుచు శివద్విజులుచ
నిపర మేశ్వరునకు పేరొందు స్వర్ణ యజ్ఞో పవీతంబుతోఁ టి విధంబునఁ గా
వించి సోమేశ్వరు బూజించి రంతయు. ౨౧౭

గీ. అల్ల యజ్ఞేశ్వరాహ్వాయుండ వనిసుమఁదు, కడుదరిద్రత చేడస్సి, కాలవశత
మృతినిబొందె మంత్రియు బురోహితుఁడు తత్తు, ణంబని ధనంబు బొందెనా
నరపతియును. ౨౧౮

వ. పెద్ద రోగంబు బొందిదేహంబున బురుపులు పడి హతుఁడయ్యె. ఆవలుపు

దిని గాలపాశంబున నడికించి బాధలం బఱచి వెదరు, నేటి నరకము కంటె తక్కొ
శ సాధవు లెల్లను నిరయమని పాటింతురె మహాత్ములను. ౨౨౦

గీ. పుణ్యమున బ్రహ్మలోకంబు బొందు నట్టి, యమ్మహీపాలుత్రి చంద్రాంగ
దుండు
సుతుఁ డొనర్చిన యమిత దుష్కృతము వలన, నరకముఁ గూలెనని శతానందుఁ
డపుడు. ౨౨౧

వ. ఆవృత్తాంతంబులంబు విని యత్యంత భీతుండై సాంబు నిదలంచుచు
నరకంబుల గనుంగొనుచుండె. ౨౨౨

క. నందీశుఁడ మఱియు శతా, నందాది క్షోణి దయనెను, నరకప్రాతం
బందుచుబడి గ్రాగెడు వీరందఱి చర్యలు వచింతువ నఘా! వినుమా! ౨౨౩

వ. అనిన విని శతానందుం డిట్లనియె. ౨౨౪

క. గురువిత్తము గ్రహించిన, నరునకు నేగతి ఘటించు నందీశ మహా!
దరమున దత్కథ దెలుపుము, వరగ నీ వాడెదము దురిత పరిహార ముగన్.

వ. అనిన శతానందునకు నందీశ్వరుండు విని ముకుందులు వినుచుండ మఱియు ని
ట్లనియె. ౨౨౬

—* నందీశ్వరుండు శతానందునకు వజ్రపాలుని చరిత్రఁ జెప్పుట. *—

గీ. గౌడదేశంబు నందుఁ గాఁచియనఁగ, పురి యొకటి గలదు ప్రఖ్యాతి బరఁగునచట
వజ్రపాలాహ్వయుండు వైశ్యవరుండు వెలయు భూరి భాగ్యధురీణుండు
పుణ్యశాలి. ౨౨౭

వ. అతండు ప్రత్యహంబు సూర్యపూజా పరాయణుండగుచు మృద్వేదిక యొ
నర్చి గంధ పుష్పాక్షతాంబుల నాదిత్యు నర్చించి నమస్కారంబు సేయు
చుండ, నావైశ్యుం డొక్కనాఁడు పూర్వస్థితంబైన మృద్వేదిక పెకలించియి
ష్టికల చేత నిర్మింపఁ బూని, యప్పురంబున నెల్లెడ వెదకినవి యాఁదను దొర
కక బహుదినంబులు చింతసేయుచుండెనంత. ౨౨౮

క. పురి, గాడీశ్వర పూజకుఁ, దురుపుణ్యుఁడు గౌళగిరికులోద్భవుఁడగు త
త్పురుషాఖ్యుఁడు పూజామం, దిరమునకై యిష్టికాతతిం గూర్చెనటయున్.

వ. అదిప్రసంగవశంబున వైశ్యుండు విని యాగురుకులుని నడుగఁ బనిచిన, నవి
యొసంగ ననియె, మఱియు పణంబులను వినని సంగ నంగీకరింపండయ్యె నం

తపణిగ్వాయుండు తానె చని గురుకులుని నడిగి ప్రత్యాఖ్యాతుండై శోకంబున
నిజగృహంబుం జేరి చింతింపుచుండె నాసమయంబున. ౨౩౦

క. జనపతి వైద్యుండు సౌబలిఁ, యనునతఁడవ్వణిజకడకు నరుదేరగనా
తనితో వైద్యుఁడు చెప్పెను, వినుమని యత్యంతశోకవిహ్వలుఁడగుచున్. ౨౩౧

క. ఇష్టికలఁ గొనుటకుఁ బలుమరు పృష్టుండై, గురుకులుండు, పేక్షామతినా
కిష్టముఁగూర్పండయ్యెను, కష్టుని యాచించితోలగ, గంటిన్నిగ్రన్. ౨౩౨

వ. దీననాకును మానంబున ఖేదంబయ్యెడు ననిన వైద్యుండతని నూరడించి తా
నును గురుకులు కడకరిగి యయ్యిష్టిక లడిగి ప్రత్యాఖ్యాతుండగుచు. ౨౩౩

చ. మనమున మచ్చరంబునిచి, మంచిది కాని యటంచుఁ దక్షణా
బునఁ జనుదెంచి యవ్వణిజు, ముంగలఁబన్ని, ప్రతిజ్ఞ నెంతయున్
గనుతన శక్తి రేఁపకడ గట్టిననాశివనిష్ఠ, మందిరం
బునగలయిష్టికానివహముల్, విఫలంబుగఁ బోవఁ, జేసెదన్. ౨౩౪

వ. అనియిట్లు ప్రతిజ్ఞంబన్ని వైద్యుండంత (బ్రిభాతంబగుటయు రాజమందిరంబు
నకరిగి యేనుఁగకు మహత్తరంబైన రోగంబుఁ బుట్టెనని వేగంబున నాధోర
ణుని రావించి వారణంబుఁ జూపి. ౨౩౫

క. మదవారణమునకిప్పుడు, గదవారణముగ చికిత్సఁ గావింపనితో
నదినిధన మొందునిశ్చయ, మిది దెమ్మిష్టికలు పోయి, యాతిణముందున్.

వ. అదియును జూర్ణంబుఁ జేసి యౌషధాంతరంబులతోడ లేపనంబుఁ జేసినగజం
బుదేహంబున రోగంబు విముక్తంబగు వేరొండు ప్రకారంబునఁబరిహృతం
బుగా నేరదని నిశ్చయించి తత్పురవాఖ్య గురుకులు మందిరంబున నిష్టిక
లున్నవి శీఘ్రంబుగఁగొని తెమ్ము. యీరాత్రి కేస్వస్థంబయ్యెడు ననిన. ౨౩౭

క. హస్తిపుఁడు వైద్యుమాట, ప్రశస్తంబుగ నాలకించి, చయ్యనఁ జనిమ
త్యుగ్రస్తోమము తోనగ్గురు, వాసస్థిత మిష్టికాని, సహాముందెచ్చెన్. ౨౩౮

క. తెచ్చినఁ దక్షణమందును, దచ్చూర్ణముఁ జేతఁ జేసె, దంతికిఁ గపటం
బచ్చుపడ చికిత్సావిధి, సచ్చరితుఁడు, వైద్యుఁడఖిల, జనములుఁ జూడన్.

వ. అట్లుచేసిన నారాత్రియందే సింధురంబు నిధనంబు నొందెనంత. ౨౪౦

క. భూతలపతి చింతకుఁ జని, ప్రాతఃకాలమున హస్తి, పనుఁడనెరోగో
పేతమయి హస్తి వైద్యుని, చేతచికిత్సయును బడసి చెందెని, ధనమున్. ౨౪౧

వ. అసనవిని భూపాలుండు విషాదంబున ఖిన్నుండై యుండె నవుడు తత్పురవాసు

డా గురుకులుండు భటులిటు కలపహరించుటకుం గ్రోశించుచు వచ్చి ధరణీం
ద్రుం గనుంగొని. ౨౮౨

గీ. అధిపవిను వైశ్యుఁడిష్టి కెలడిగె నన్ను, సౌబలియువచ్చి గొన్నని చాలవేఁడె
యియ్యనైతినిమద్దేవగృహముకొరకు, నవియుసంపాదితంబగుట,నృపవరేణ్య!

వ. ఆమత్సరంబున నయ్యిరువురు నాయిష్టికలు నష్టంబుఁజేసి తమయిష్టంబులుదీ
ర్చుకొనిరనిన విని యా వృత్తాంతంబు భూకాంతుం డంతయు విచారించి
శివద్రోహ కారణంబున నవ్వారణంబు హతంబయ్యెనని కోపంబు దీపింపఁద
త్క్షణంబున నాధోరణుని తదీయులగు సమస్త జనంబుల నుస్తకచ్ఛేదంబుఁజే
యించి. ౨౮౪

క. ఉర్వీపతి యలవైశ్యుని, సర్వస్వము గొనుచునాని, జనులన్వారిన్
నిర్వాపణమొనరించెను, దుర్వార మహోగ్రకోప, ధూర్వహుఁ డగుచున్.

గీ. అంతవైద్యుని రావించి యన్న కేయుని, ఉల్లాసంజేయునదిలెస్స, యయ్యాగాదె
యనినవాతఁడు నృపసర్వ, యత్నములను, జేసితిచికిత్సకంతికిం, జెప్పనేమి.

వ. రోగంబు దుస్తరంబగుటను గజంబు నష్టంబయ్యెననిన. ౨౮౭

శా. నృపశార్దూలుఁడు వైద్యుఁగోడనవియెన్, నీవున్ గురుద్రోహివై
కపటత్వంబున నిష్టికాప హృతినిం, గావింపఁగాంగాందేద్రే
మపదంబైన గజంబుగూలెనిక, నీమస్తంబుఁ జెండింపఁగా
నిపుడుం జేసెద నన్నమంత్రి నృపతిన్, వీక్షించి పల్కెన్ దగన్. ౨౮౮

వ. దేవా! పూర్వంబుననీవు రోగపీడితుఁడవై యుండ నాసమయంబున దేవవైద్యు
ల శ్వినులువచ్చి నీకుఁజికిత్సఁజేసి క్రమ్మర స్వర్గంబునకుఁబోవునెడ యీసౌ
బలినింగని మన రాష్ట్రంబు నందు రోగంబులుగల జనంబులకు నితఁడు చికి
త్సాధికారి యగునని నితని నస్మదీయుగాఁ జూచి రక్షించుం డని పలికి దివం
బునకరిగి రదిగావున. ౨౮౯

క. ఇతనిన్ శాసింపఁగవల, దితఁడొనరించిన చికిత్స, నెల్లరుకడుని
గతరోగు లగుచునొక్కఁడు, మృతుఁడై నది లేదుసువ్వె, యిభమిందిదకన్.

గీ. నీవుకినుకనునీతని నిగ్రహింపఁ, దలఁచితేసచికిత్సకుఁ, డిలనుగలఁడె
నింకనెపుడేనియును ధారుణీంద్రయనుడు, మంత్రిపలుకులు వినిరాజు, మగుడి
యనియె. ౨౯౧

క. భావివీనినిగ్రహించిన, శివుఁడొంగి చికిత్సకుఁడు మనకుఁ, జెన్నుగవినమే

భవరోగవైద్యునీశ్వరు, భవునింభిషగాది యనుచుఁ బలుకఁగ శ్రుతులన్. ౨౪౨

వ. ఇద్దురాత్ముని నిష్ప్రశ్నంబుగ శిక్షింపుమనిన రాజు వచనంబులు విని మంత్రిశి
వరోత్తముఁడగు నావైశ్యుని శిక్షించె నంత. ౨౪౩

క. భూవరుఁడా గురుకులునిన్, సాహసోత్కృష్టికలచేత, సంభావితునిం
గావించి తనకు నేరము, బోవుమని పదాంబులందు, మ్రొక్కి ప్రియమునన్.

వ. అప్పుడు సుప్రీతుండై గురుకులుండు రాజా! లెమ్ము లెమ్మని పలుకుచుండ న
ప్పుడు దివినుండి పుష్పవర్షంబు గురిసె దేవదుందుభులు మొరసె నాసమయం
బునఁ జతుర్ముఖ చతుర్భుజు లరుదెంచి యాభూభుజునిం గని వరం బొసఁగె
దము వేఁడుమనిన నాతఁ డిట్లనియె ౨౪౫

క. నాకితర వరములవలదు, మీకృపగలదేని, నావు మేదినిగదమూలా
లేకుండఁ జేయుఁ డనఘ, గాక్లిష్ట యానివరంబు, కరుణించి కడున్. ౨౪౬

వ. హర లంత ఘోరవర్షంబుఁ బొంచిరంత భూకాంతుండు గురు ననుమతిం బడసి బ
హుకాలంబు ధర్మమార్గంబున రాజ్యంబు నేలె నంతయు ౨౪౭

క. ఇష్టికలున్ హరియించిన, దుష్టులు నిష్కృతియు లేక, దుస్సహమగునీ
కష్టపునరకంబులఁబడి, క్లిష్టతనున్నారు నేటికి, న్మునివర్యా!. ౨౪౮

వ. వీరలరవంబే మును సెప్పిన నిరయంబుల చోంత వినంబడుచున్న దియు నినందీశ్వ
రుండు చెప్పిన శతానందుండు భయాకులుండై యెల్లపుడు శంభుఁ దలంపు
చు నూరకుండెనని చెప్పి మఱియు సూతుం డిట్లనియె. ౨౪౯

క. శివభక్తుల ధనములుగొని, శివభక్తుల నిందఁ జేసి, చిరతరముగ రౌ
రవనరకంబులఁ బడుమా, నవులకథ వచింతు వినుఁడు, నయము మింపొందన్.

—* సూతుండు కరుఁడను మహీపాలుని చరిత్రఁ జెప్పుట. *—

క. శ్రీలలరసింధుదేశ నృపాలుఁడు కరుఁ డనగ నేలు, బహుహేమమణీ
జాలవిభా చిత్రితమగు, సాలానందాఖ్య పురము, జయశీలుండై. ౨౫౧

వ. అమ్మహీపాలుండు వృత్రాసురహరణ నిర్వక్రపరాక్రముండగు శక్రును పాస
నఁ జేసి సకలశత్రుని బహూణాంబైన వజ్రంబుగొని సకలశత్రువులం జయించి
నిర్భయంబుగ రాజ్యంబు సేయుచుండె నాసమయంబున. ౨౫౨

మ. విమతుల్ వానికి నోడిపార నదియున్, వీక్షించియత్యంతకో

షమంతోడర్వ ధునామ భూమిభుజుడు పుత్రజాపీతుని జేసి, ప్రా
ఢిమనెంతేనసు రేందుని దత్కరుణ ధాత్రిస్మిర హై తేయసై
న్యములం గూచర్ణక వచ్చి తత్పురి నితాంతంబుగ నిరోధించినన్. ౧౬౩

క. ఆకరనరపతి యనుద్రై, వ్యాకులుండై చింతసేయ, నాతని భటుండున్
భీకరశౌర్యుడు విజయుండు, భూకాంతువిజూ చిచేలం బొంపెసంభీతన్. ౧౬౪

వ. నీభటుం డవిజయుండయే నుండనీకు విచారంబు నలవడు. సనర్క క్షేత్రుని బ
హార్ణుండగు నృసింహుండు నిత్యంబు నాకును సాన్యుండు తత్ప్రసాదంబున
నాముందర నేమనుజుండు నిలువశక్తుండు గాండనిరీక్షుంబుగ మధుని తోడ యు
ద్ధంబు సేయ వెడలి యఖండిత పరాక్రముండగు నృకంఠీరవుం దలంచినం
తభగవంతుండు ఘనాఘన నిర్ఘోష భీషణుండగుచు నావిర్భవించి, క్షణ
మాత్రంబున నయ్యసురవి సరంబులగ బళించి మహాసత్వుండగు నమ్మధుని
ధనంబు నొదించి యంతర్ధానంబు నొందెనంత. ౧౬౫

క. కరుండా యద్భుత ముంగని. పరమాదరణమునఁ బిలచి, బహుసత్కృతులం
బరితృప్తిఁ జేసి విజయుని, పరదేవత యితఁడటంచు భావించిమదిన్. ౧౬౬

వ. అదిమొదలు సరిభయంకరునకింకరుం బాయక నిశ్శంకంబుగా రాజ్యపరిపాల
నాధురంధరుండై యుండె. ౧౬౭

క. శూరాహ్వయుఁడా విజయకు, మారుండత్యంత దుష్టమానసుఁడగుచున్
వారవధూలోలుండై వారక నిశ్శంకుఁడగుచు వర్తించెకడున్. ౧౬౮

క. అప్పరిధర్మ్యుండనుపే, రొప్పుచుఁ దనరారుశూద్రుఁ, డొక్కఁడు మైనె
ల్లపుడు భూతిపరాగము, చొప్పడ రుద్రాక్షదామ శోభితుఁడగుచున్.

గీ. వేశ్యనొకతెనుగూడుక వేడ్కఁజెలగ దానిభోగింపమదిలోనఁ దలఁచిశూరు
డవ్వెలంది గృహంబున కరుగుదెంచి యులరుపిల్తుని కేళిని నలరిచాల. ౧౭౦

వ. దానిగృహంబున నుండు ధర్మ్యుని వస్త్రంబు శూరుండపహరించియు వచ్ఛాంఖ
లుండగుచుఁ జనియె. ౧౭౧

గీ. ఎంతవేడిన ధర్మ్యుని కియ్యఁడయ్యె, వస్త్ర మాశూరుఁ డంతట వానితండ్రి
కెరుగఁ జెప్పిన నాతఁడు పేక్షఁ జేసె మూఢ చేత నుండకుచును గాఢముగను.

వ. దాన కోపాకుల మానసుండగుచు భూతిరుద్రాక్ష భూషితుండగుచు నద్ధర్మ్యుం
డు కరక నరపతిం జేరి యిట్లనియె. ౧౭౩

గీ. పాపభంజన మగునట్టి భస్మమేను, నొడలను ధూళముం జేతు మెడను దాల్తు
దాన భవ్యంబు రుద్రాక్షదామ మెపుడు శంభు భక్తుండనయే నిట్లు జనవరేణ్య!
వ. మదీయంబగు నంబరంబు శివారాధనార్థంబయ్యె నదియిప్పుడు నీవు శివభక్తుం
డవు పుణ్యాత్ముండవు శివ భక్తి ధనంబున మహారంపనెవండు శక్తుండగు ననిన
నతని వచనంబు విని. ౨౬౫
క. విజయుని వారించి మహీ, భుజుండని యెకటోక్తులలర మూఢా! భవదా
త్మజుఁడీవు శీశ్వర పాదాంబుజ భక్తుని ధర్మ చేలముంగొనదగునే. ౨౬౬
క. ఆవస్త్రంబును ధర్మునకీ విప్పుడు పేక్షఁ జేయ కిప్పించు మనన్,
భూవల్లభు వచనము విని, యావిజయుండనియె నాత్మనాగ్రహ మొప్పన్. ౨౬౭
క. సతతముదా సీగమనుం,డితఁడెట్లా భక్తుఁడగును నీశ్వరునకును
ష్కృతియగు వీనికి గౌరీ,పతి యందలి భక్తి యెట్లు ప్రభవించు మదిన్. ౨౬౮
వ. భస్మ రుద్రాక్ష ధారణంబు ననితం డెవ్విధి శివప్రియుండగు
నని నవిజయు వాక్యంబులు విని మగుడి భూవరుం డిట్లనియె. ౨౬౯
క. ధరణిన్ లింగాకృతిగా, ఁబరికల్పితమైన శిలను, బాగుగఁ బూజిం
పరకో? మనుజులు సురలు, బరగఁ బ్రణామములుం జేసి భజియింపరొకో. ౨౭౦
వ. అవ్విధంబుననే భూతి రుద్రాక్ష ధారణ మాత్రంబున నెవ్వం డేనియు మనో
వాక్కాయ కర్మంబులఁ బూజనీయుండగుఁ గావున వృథా జల్పంబులు మాని. ౨౭౧
క. నీపుత్రుఁడు కొనిపోయిన, యాపటము దెచ్చి యిమ్ము, హరభక్తునకున్
జూపకుమరి నాముందర, నీపటువాక్ప్రౌఢిపొమ్ము, నిలయంబునకున్. ౨౭౨
వ. అని పలికి కోపంబునఁ గటువచనంబుల నిట్లనియె. ౨౭౩
క. దుర్జనుఁడగు నీకొడుకును, భర్జింపుము నీవశంభు, భక్తుని చేలం
బార్జవమున నిప్పింపుము, భర్జింపగ వెరచితేవి, పాపాత్మసుతున్. ౨౭౪
వ. నీవును నాసమ్ముఖమున నుండ వలదు చనుమని విజయునిం బనిచి తత్సుతు
నిన్ రావించి కోపంబున నిట్లనియె. ౨౭౫
ఉ. ఓరి దురాత్మ! శోకమున, నుత్తముఁడౌ శివ, భక్తు వస్త్రమున్
వారకగొంటివె వ్వగిది, వధ్యుఁడ వీవు, శివాపరాధివౌ
టారయ నేమినింక బుధులం బ్రవిచార, వధార్హులంచు గౌ
రీరమణాపరాధ మొనరించిన యట్టి, దురాత్ములన్ భువిన్. ౨౭౬

వ. అనిపలికి మహీపతి నామముగల శాంపక పోయిన నాటివ ద్రోహంబు తన్నుఁబొందునని విచారింపు చుండె. ౨౮౭

క. అదిగని విజయుఁడు కోపము, గదుర న్నృపవరుని మొత్తుచు, నినుగాని ధన్యుల్ బెదరించి శ్రుతికటుహాస్యుల, పదరుము వెస జరిమె, నిజ ! నాసంబునకున్. ౨౮౮

వ. అంతనభ్యూకాంతుండగు విజయుఁడు కోపాక్రాంత స్వాంతుండై శివద్రోహ నిరతుండను తు నెఱింగియు మహాపాపియగు నీకు నాద్రోహంబులు విఘటియించుగ శివభక్తుండు దూషించె నిర్దురాత్ముఁ డవశ్యంబు వధ్యుండగుననుచు క్రమంబు వచానిందోక్తి రభటం లంబనిచి తద్గృహంబు నిరోధించి సర్వస్వంబును గొనియె నంత. ౨౮౯

మ. విజయుండా గ్రహకీలలు న్నిగుడగా, వేగంబున న్నాని నీ భుజశౌర న్నరసింహుని న్దలముచున్ భూమిన్ఫు రత్తోపవ హ్నిజసింప న్నరసింహుఁడప్పుడు మహానిర్ఘోష పజాలంబుది గ్వ్రజము న్వ్యోమతలంబు నిండనతివే, గన్వచ్చి భటీపుముల్. ౨౯౦

క. అవివేకి వోవిజయా, శివభక్తుని నీవునిందఁ జేసితిగాన న్ భువినిను దునుమాడెదనను, చువచించి నృపాలుఁడెనుట, జూమచునుండెన్.

వ ఆవిజయుని నృసింహుఁడు కరనఖరంబుల విదళించి వైచి మహీపాలుం గనుంగొని యిట్లనియె. ౨౯౨

క. ఏయెడను శివద్రోహము, చేయక బాయుము శివాంఘ్రి, సేవ, ధరిత్రీ నాయక! నిష్కంటకముగ, న్యాయపథంబునను బ్రోవు, మవనీతలమున్. ౨౯౩

క. ఎపుడేని నన్నుఁ దలఁచిన, నపుడే వచ్చి ముకడవు నరుదెంచి విభవ ద్రిపులం గెడపెద నొసగెద కృపతోడ సమస్త మైన యిష్టార్థంబున్. ౨౯౪

గీ. జగతి మద్భక్తుఁడైనను సత్యముగను, శంకరద్రోహినా చేత, జంపఁ బడును. గాన శివభక్త జనముల గరిమఁ బ్రోవు, మనుచు భూపాలునకుబుద్ధి యొసఁగతిచ్చి.

వ. నృసింహుఁ డంతర్ధానంబు నొంద. నతిశీఘ్రంబున భూకాంతుండు నిశాంతంబున కరిగి సంతోషయుతుండై యాధర్మునిబహువస్త్రదానాస్తుల సంప్రీతుం జేసి తదీయ వస్త్రంబొసంగి పనిచెనంతయు. ౨౯౬

క. వృజినంబట్లు నొనర్చుట, విజయుం దత్సుతుని శూరు, వేమరు నరక వ్రజములఁ ద్రోయుచు నేటికి, నిజముగ బాధింతురిట్లు, నిఖిలయమ భటుల్.

వ. అనినవిని శతానందుండు మతియు ఘోరనరకంబులందడుచు పాపకర్ములఁ జే

రోమహర్షణుని సర్వజ్ఞుండును దయాసింధుండునైన నందినడిగెనని చెప్పిసూతుండు శౌనకాదులకు మఱియు నిట్లనియె. ౨౯౯

—* సూతుండు శౌనకాదులకు పాశుపతభారతిచరిత్రఁ జెప్పుట. *—

సీ. సతతంబు శివనింద, సలుపు దురాత్ములు, భస్మనిందను జేయు పాతకులును
గురునిందనొనరించు, దుష్టమానసులును, రుద్రాక్ష నిందకుల్ రుద్రభక్త
నిందారతాత్ములుఁ, బొందెడు ఘోరాంతరంబగు నారకవ్రాతములను
వినుపింతునింకను వినరయ్య మునులార! సావధానంబుగ జగతియందు
గీ. జానకాఖ్యంబు దేశంబు సొంపు సంగ, ధనరునచ్చట నొకపురి దాని పేర
జానకంబన నొకరాజ, ధాని వెలయు, చుండు నొక నృపతి కళాధరుండు, దనంగ.
వ. అతండు పరకళాధరుండుబోలె నిరంతరంబు విద్వజ్జన గోష్ఠీగోలంబు గడుపు
చు ధర్మమార్గంబునఁ బృథివీపాలనంబుఁ జేయుచుండు. ౩౦౦
క. కవిగురు బుధశోభితమగు, దివిజేంద్ర సభాస్థలంబు, తెఱగున జెలగున్
కవిగురుబుధ శోభితమై యనవిపునాస్థానకూట, మనవరతంబున్. ౩౦౧
వ. మఱియు యతీంద్రులును యోగీంద్రులును సిద్ధులును నాథరాత తేంద్ర గోష్ఠి
పరివేష్టించి యిష్టాలాపంబుల నుండ రమ్మహాసభ యొక్క నాఁడు విప్రవరుల
తోఁ బరస్పరంబుగఁ బ్రసంగంబు నడుచు నయ్యెడ. ౩౦౨
క. నుతచర్యుండు పశుపతి భా, రతియనగ యతీంద్రుఁ డొకఁడు రాజును గనియో
క్షితివర! విను మోక్షేచ్ఛ, స్థితిమూలము శివుఁడె సకల, జీవుల కెల్లన్. ౩౦౩
వ. శివుండు మోక్షంబు కొఱకును ఉపాస్యుండు. జ్ఞేయుండును ధ్యేయుండును, శివుండె
పరబ్రహ్మ పరతత్త్వంబును పరమంబైన తపంబును పరంజ్యోతియు పరంధా
మంబు పరాయణంబు కారణంబులకుఁ గారణంబు దైవతంబులకు దైవతంబు
నగు నెంతయు. ౩౦౪
సీ. ఇజ్జగంబున శంభు, నీశ్వరు నెవ్వారు, భజియింతు రెప్పుడు ప్రణుతులొప్ప
వారె కృతార్థులు, సారలకగు, ముక్తి నమ్మహాత్ముల కెపో, గమ్ములరయ
సమకూరు వారికి శాశ్వతాష్టైశ్వర్య సంసిద్ధి వారికి సార్వభౌమ, మ
తంజెలంగు మఱియు గ్రాకంబగు స్వర్గాపవర్గంబు, బ్రహ్మాద్య వైష్ణవములు
గీ. దానికిమటించుమనిన చోవాసుదేవ, భారతియనంగ యతిపతి వేఁకొండ
చటిశివోత్కర్షణకోర్వక చిడిముడిపడి, భూవరుని గాంచి కోపంబుఁ, బొడముఁ
బలికె. ౩౦౫

వ. భూపాలకా! విను శివుండతండు తామసుండు, రుద్రాంశుండు వర్ణాశ్రమధర్మ బహిష్కృ
తుండును శ్మశాన నిలయుండును భూతప్రేతసమూహ పరివృతుండును మఱియు ని
రంతర భోగరతుండునగు నతండు లోకంబున బ్రహ్మం బెట్లగు? భుజంగాభర
ణుండు, మోక్షప్రదుండగు నేయని వాసుదేవ భారతి శివుని నిందించిన, ప
శుపతి భారతి కర్ణంబులు మూసి శివమాహాత్మ్యంబు దెలుపంగ నభిముఖుండై
తండ్రిట్లు పలికె. ౩౦౬

చ. ప్రకటవిశిష్టులై ననహర్, పంకజగర్భుల దూష్ఠిభస్మరా
సులును కపాలమాలికలు, సొంపుగ దాల్చి, యున్నయట్టి, రా
గలిగినయట్టి వారలకు, గాంధసవిశ్వత వారి నాకమున్
దెలుపునుగాదె యమ్మహిమ, తేటపడన్ శశిఖండమౌళియున్. ౩౦౭

క. శవముల శయనంబిదియుబ్బ, విని శ్మశానంబటంచు బుధులనిగానన్
భువనంబు సంహరించుట, వివిధంబు శ్మశానమగును, విశేషమునకున్. ౩౦౮

వ. అందు రుద్రుండొకండె నంబికా సహితుండయి నటించునది కారణంబు
న సంహార కారకుండయిన యవ్విభుండు శ్మశాన నిలయుండని కీర్తింపబ
డు. శివమాహాత్మ్యం బెఱుంగక లోకంబు పరాభవంబుఁ బొందునని పలికి శివభ
క్తుండగు పశుపతి భారతి మఱియు వాసుదేవ భారతికి నిట్లనియె. ౩౦౯

మ. అవనిన్ శాప హతుండవీవు మునుసత్యం బెట్టిదంటన్ త్రిదం
డవిశిష్టుల్ హరిభక్తులందఱును నిందన్ జేసి, శంభున్ సదా
శివపాషండత బొందిరాజనులలో, శ్రేష్ఠుండ వీవెంతయున్
భువిరుద్రాక్ష విభూతివర్జితు ముఖంబున్, జూడపాపంబగున్. ౩౧౦

వ. కావున నీతోడ సంభాషింపరాదు. మున్ను దక్షునితోడ సంభాషించి దేవబు
షి వర్యులందఱు శివద్రోహులగుచు దండింపం బడిరపుడు. ౩౧౧

క. అళికమున భూతిదాల్పని యట్టివారు, మేన రుద్రాక్షమాలిక లేనివాఁడు
బ్రాహ్మణుండైన శ్వపచుండై పరగుగాన, వానివర్జింపవలయును బ్రాజ్ఞుఁడవని.

వ. అదిగావున భవదీయదర్శన సంభాషణంబుల దోషంబగునని పల్కినయ్యెడ.

గీ. బ్రహ్మకేసరియనునొక్క బ్రాహ్మణుండు, పాశుపతభారతినిఁ జూచి పల్కె సభను
మోహితుండయి యెయ్యభస్మ, మును ధరింప, దానఫలమేమి? రుద్రాక్ష తరు
ఫలంబు. ౩౧౩

వ. ఆరుద్రాక్ష బీజమ్ముల ధరించిన ముక్తుఁ డగుట యెట్లు? ఈ దృశ వాక్యంబు లు రాజాస్థానంబునఁ బలుకఁదగునె? యనిన బ్రహ్మకేసరితోడఁ బాశుపతభారతి యతీంద్రుఁ డిట్లనియె. ౩౧౪

గీ. ఆగమపురాణసందోహ మరయునట్టి, బ్రహ్మబోధుండు పలుకునిబ్భంగి ధరణి జ్ఞానియేనియు నజ్ఞానియేని వాఁడు, యేసరుద్రాక్ష భస్మముల్ పూను జనుఁడు.

వ. సత్యంబుగ ముక్తుఁ డగు నఖిల వేద పురాణాగంబులు వచించునట్లన మహాత్ము లగు తాపసులును భస్మరుద్రాక్ష ధరులగుదురు గావున భస్మరుద్రాక్ష ధారులు లోకంబున శివసదృశులనుటయు నితరులు పాపాత్ములని పలికిన విని భూసురాధముండు బ్రహ్మకేసరి మగుడి కుతర్కోక్తులు సభాస్థలి వచించిన. ౩౧౬

క. సై పక పశుపతి భారతి, భూపతితో ననియె వీఁడు భూరివితర్కా లాపంబులు నీమ్రోలను, కోపచనునె నేయు శాస్త్రమే చు వచింపన్. ౩౧౭

వ. అనిన నప్పశుపతి భారతిశిష్యుండు వసువనువాఁడు గురువున కిట్లనియె. ౩౧౮

క. కలహంబున మనకిప్పుడు, ఫలమేమిక్కడను చాలు, పద, మనయతియున్ బలికెను శిష్యునితోడను, జలమున వీరిరువు పుపుడు జనపతిమ్రోలన్. ౩౧౯

వ. ఇవ్విధంబున వాదింపు చూడ నుత్తరా దుత్తరం బొసఁగక చనుట మనకుచితంబు గాదు బాలుండ వీవెఱుంగవనిన, దురాత్ముండా శిష్యుండతి కోపనుండగుచు, స్వామీ! నీవునిలువు మిచట నేనుంజని యెద ననిలేచి వెడలిన పశుపతి భారతితోడ బ్రహ్మకేసరి యిట్లనియె. ౩౨౦

గీ. ఉత్తరమునకు శిష్యుఁడే యొసగిపోయెఁ, జనియెదీరెల్ల మార్గదర్శకుఁడు లేమి నేత్రములు రెండుపోయియు నీకుమతియు, నపగతగునో కో! యనుఁడునయ్యవసరమున. ౩౨౧

వ. పరమ శాంతాఖ్యుండు బ్రాహ్మణోత్తముండు లేచి యేన శిష్యుండనగుదు యతీంద్రునకు మార్గంబు జూపెద; శివద్రోహ దురాత్ముండా శిష్యుండు సను గాకయని పశుపతి భారతి కిట్లనియె. ౩౨౩

క. ఏనున్నికును శిష్యుఁడ, నైనీశ్రూష జేతు ననవరతంబున్ మానసమున సాక్షాచ్ఛివుఁ, గా నిన్ను దలంతు నేను ఘనతరభక్తిన్. ౩౨౪

వ. ఏను భస్మరుద్రాక్ష ధరుండ నధిక వేదశాస్త్రుండ నీశిష్యత్వంబునకు యోగ్యుండ. ప్రజ్ఞాచక్షుండవగు నీవు నన్ను పరిగ్రహింపు మనుఁడు. ౩౨౫

క. పాశుపత భారతీయతి, యాశిష్యుని దేహమంటి హస్తమ్మునన్
శాంప్రతికమలపూజాకౌశలుఁడవు శంభుభక్తి, ఘనసుతుఁ డవిలన్. ౩౨౭

వ. అనియిట్లు శపించి జేపట్టి యతీంద్రుండు ప్రశంసించుచుండ భద్రాఖ్యుండా భూ
సురుం డిట్లనియె ౩౨౮

గీ. పరమశాంతాఖ్యుఁడీవిప్ర బాలకుండు జారుఁడైపుడు వేశ్యాజనాగారవాసి
యతివరుండవు నీవునికర్హమెుకో యితఁడుగావించు శివపూజ ప్రతిదినంబు.

వ. అనిన యతీంద్రుండు మఱియు నిట్లనియె. ౩౨౯

గీ. భస్మరుద్రాక్షధారులు పరమపావను లతివిశుద్ధులగుదు రెవ్వాను దలంప
గలదె వారికిదోషంబు గర్వమునను, నీవుచేసితి శివభక్త నిందయిట్లు. ౩౩౦

వ. అనిపలికి పాశుపతభారతి భూపాలునిగని యిట్లనియె ౩౩౧

క. నరనాయక శివనిందా, పరుఁడగు నవ్వాసుదేవ, భారతియతినిన్
దురితాత్ము బ్రహ్మకేసరి, నిరసిత రుద్రాక్షభసితు, నిందారతునిన్. ౩౩౨

వ. నాకుశిష్యుండైన గురుద్రోహిని వసుసంజ్ఞుని శివభక్తనిందకుండగు భద్రా
ఖ్యుని నీనలువురిని శిక్షింపుము. నీచేతకాదేని యేనుశిక్షించెద నని యతీం
ద్రుండు పలికిన, మహీపాలుండు ప్రజ్ఞాచక్షుండగుటచేనతనికిఁ బ్రణమిల్లి యిట్ల
నియె. ౩౩౩

క. నీమహిమచేత నిష్పాపు, స్వామీ క్షేత్రములు బొందె, క్షణమాత్రమునన్
దీమనుజుల శిక్షింపుము, మేముంజూచెదము గాక, మిక్కిలి ప్రేమన్. ౩౩౪

వ. అనియిట్లు నృపతిపలికిన, శివప్రియుండగు పశుపతి భారతి నిజ మహిమంబున
లబ్ధచక్షుండై మహాక్రోధంబున నానలువురు మూర్ధంబునందు శనిపాతంబుల
గుగాకయని రాజుమ్రోల శపించినం దత్క్షణంబే యానలువురు పిడుగులు త
లలంబడి హతులైరి. అంత యతీంద్రుండు భూకాంతునకిట్లనియె. ౩౩౫

క. నావాక్యము లంఘింపుము, నీవుశివద్రోహి పరుల, నేమనకనుపే
క్షావశత మిన్నకుండితి, గావునధర గార్దభంబు, గమ్ముమహీపా! ౩౩౬

వ. తచ్ఛాపంబున నతిభీతుండైన నృపతింగనుంగొని క్రోధతామ్రాక్షుండై య
తీంద్రుం డిట్లనియె. ౩౩౭

క. ప్రాయశ్చిత్తము సకలా, న్యాయములం జెప్పఁబడియె, మహాదఘచయముల్
పాయ శివద్రోహంబునకే, యడఁ జెప్పంగఁ బడదొ, కింతయు శ్రుతులన్.

క. ఈరీతి భవదదృష్టం, బారయమన్నపుడు నేమి, యనఁదగు నింకన్
భూరమణ నీకుశాపని, వారణముల్ గాదుభవ, భయంబులకైనన్. ౩౩౮

వ. ఇట్లుబలికి పాశుపతయతీంద్రుండు చనియెనంత. నారాజు తదీయ శాపంబున
రాసభయోనిం బొంది యంత యమలోకంబున భయంకరులగు యమభటు
లచేత బాధితుండగుచు కల్పకోటి శతంబులకు కడతేరం డయ్యె నెంతయు.
గీ. మఱియు మీకును రుషులార! మహిమ మీఱగ దెలిసుపింతు వేఱొండు, కథవినుండు

వీరాంగ సుమంతాదుల చరిత్ర

దిశలమేలయు కళింగాఖ్య, దేశమందు కటకమను నొప్పు నగరంబు ఘనతమెరయు.
సీ. అందు వీరాంగుండు నలరు రాజసుతుండు, మంత్రిసుతుండు సుమంతుడనగ
ద్వారపాల కసముద్భవుండు ముకుందు డనపురోహితసుతుసునందుడనగ
యీనలువురు పరస్పరానురాగంబున సర్వవిద్యావిచక్షణత దనరి
తరుణవు దర్పమ్ముల్ తప్పకనడచుచును దానక్రియానుషా దారులగుచు
గీ. నలరి యొకనాడు తీర్థయాత్రాభిలాష, జనకుల ననుజ్ఞ నతిశయ ధనముగొనుచు
కటకమునకును నాతిక గ్రామములగుచు, దనరుసుపురాఖ్యమచటికి జనిరి వేగ.
వ. అందునారాత్రి రాజకుమారాదులు నలువురు విప్రగృహంబుల భుజియించి సు
రేశ్వరాలయంబున రాజకుమార మంత్రికుమారులును దీక్షాగిరి యను శివ
యోగి మఠంబున పురోహిత సుతుండును విబుదాఖ్యుండగు శివభక్తగృహం
బున ద్వారపాలక సుతుండును నివసించి. ౩౮౩
క. మఱునాడు సుగ్రామాంతర, మరుగుచు వెసమార్గమందు మత్యంతప్రభా
కరుడగు గౌతమతాపస, వరునింగని ప్రణుతిజేసి వారునలువురున్. ౩౮౪
వ. తమతీర్థయాత్రాగమనంబు దెలిపిన యమ్మునీంద్రుండు వారలజూచి క్షీ
ణాయుష్యులగు మీకు తీర్థయాత్ర ఘటింపనేరదు. గర్వితులైన మీచేత శి
వద్రోహంబు చేయంబడియె. మీనలువురికి సాయంకాలంబున పంచత్వంబు
సిద్ధంబనిన, మునీంద్రా ఆయుక్షయంబగుటకు మాచేత శివద్రోహంబు లేమి
జేయంబడియె, ననియడిగిన గౌతముండిట్లనియె. ౩౮౫
సీ. నృపకుమార మహేశనిలయమందును కరుల్ చిక్కంగ దీపంబు నింజె దేవశమము
మంత్రిపుత్రుడు మహోన్మత్తుడై తాంబూలపయుమియుచో ద్రోహంబు నొందె చాల
శివయోగి ద్రొక్కంగ చంగటగండూష లిడపురోహితసుతు వృజినమందె
ద్వారస్థపుత్రుడు శివధ్యానంబు నందలంకృతుడౌట జెందెను కిల్బిషంబు
గీ. ననిమునిచంద్రు పలుకులు వినుచు తాము, తొలిదినంబున జేసిన దురితములను
దలచి యొక్కింత మదినొందలక నపుడు, వందనము జేసి మునికిని వారు చనిరి.

గీ. ఆక్షణంబున నమ్మహీశాత్మజునకు, నంతర ప్రాణ త్రోస్య ప్రపన్న
కపుడు జన్మించె గళరోగ మద్భుతముగ, తత్తఱయునకుడు నాలుక దళితమయ్యె.
గీ. ద్వారపాలక సుతునకు నక్షణంబు, రక్తములుగ్రక్కి నాసికా రంధ్రములను
యిట్లునలువురు రోగంబు లెనసిచనిరి, యంతకాలమున మహాశ్చర్యముగాగ.
వ. అంతయమభటులు ఆనలువుర శిరంబుల మీసప్రదేశంబు నిండుచు క్షణంబు
తునకలుగా ఖండింపుచు సర్ప్కులం ద్రోచుచు తామ్రప్రదేశంబుగా చించుచు వ్రేల
నెరపుచు దంతంబులుత్పాటితంబులు జేయుచు నాశికనారాచంబుల గ్రుచ్చు
చు నివ్విధంబు యమయాతనా బాధలం బెట్టిరి. నరకంబున వారు కష్టంబులం
బడి యిప్పటికిం గడతేరలేదింకెన్నఁడేనియుం జేసిన నట్టి నరకంబులనుభవింతు
రిందులకు సందియంబు లేదు. ప్రసంగవశంబున యిప్పాపాత్ముల చరితంబు
దెలిపెనని నందీశ్వరుండు జెప్పిన శతానందుం డతనికిఁ బ్రణమిల్లి యిట్లనియె.
క. ఓనంది యీచరిత్రము వీనులకింపగు నటంచె, నీనామమున
మానసము గలిగెనకట్టా నానాహానులు జగంబు నరకాంతకున్. ౩౫౧
వ. అనంత నందీశ్వరుండు వారలకిట్లనియె. ఇవ్విధంబున సవ్వపంబు వినుటకేమ
ను దుఃఖించెద వినుండు. ౩౫౨
క. ఈపలికినట్టి బహుతర, పాపంబులుపో ప్రాయశ్చిత్తం
బాపరమేశునిదర్శన మేనట్లు నడుచు నందికేశ్వరునితోన్. ౩౫౩
వ. వారలక్కోడ శివసన్నిధింజేరి ఆనందభవాని నీకేమలుకు బ్రణమిల్లి పరమ సం
తోషంబున స్తుతించె. నట్లు బ్రహ్మర్షిస్వాములు శతానందముని పుత్రకుం
డు శివునకుం బ్రణమిల్లిన నతనిం గనుంగొని కైలాసనాథుండు శివుం
డు యెద్దెన్నడి చేతనివదగు నయ్యర్థంబు నందికేశ్వరుని నాజ్ఞాపించె. నతఁ
నతండు అప్పరమేశ్వరుని యాజ్ఞావచనంబులట్లు శైలాదియు నర్థంబు వదించె
ననిపలికి శతానందుం డనుజ్ఞగొని శివాలయంబు నెడలె. బ్రహ్మర్షిస్వాముల
నుజ్ఞాతులయిరి. నందీశ్వరుండు శివానుజ్ఞ ద్వారంబున నిలచెను. తదనుమాలిన
లం శతానందుండు బ్రహ్మర్షిస్వాములు నిజాలయంబునకుం జనిరని సూతుండు
పలికిన శౌనకాదు లవ్వల కథాశ్రవణంబున సంతసించి బ్రశంసించిరి. మఱియు
సూతుం డిట్లనియె. ౩౫౪
క. తెలియక రాజకుమారా, దులు కనుగర్వాంధులగుచు, దుస్తరచరితం
బులు జేసి తత్ఫలంబున, బలునరకంబులను బడిరి బహుకాలంబున్. ౩౫౫

వ. మఱియు మహాత్ములగు పండితులైన శివభక్తులకపచారంబు చేసి తత్ఫలంబులనుభవించుట విూచాతవినంబు శియెపశుకర్ములగునితరులకింక నేమి జప్పవలయు. ౩౫౮

గీ. సోమశర్మాఖ్య వెలయు భూసురు డొకండు, యువని సుకుమారవ్య శివశర్మయు
నగ మఱియు
వారలిరువురు శిఖాధృత వ్రతులు సర్వ, విదులును మహాత్ములధిక వివేకులరయు.

క. ఆక్షితీశు లోక తరిసిట, లాక్షుని మందిరము జేరియందు సురేశుఁ
వీక్షించి లింగమూర్తి ప్రదక్షిణముగ జేసి రెలమి తద్దయు భక్తిఁ. ౩౫౯

గీ. అపుడు నొక్కసి దేహజంబైవయట్టి, శ్వసనములచాత దీపంబు శాంతమయ్యె
చూచి దాతఁడు నన్యుండు చూచి తెలుప, దతనితోవృద్ధి బొందింప డయ్యె న
దియు. ౩౬౦

వ. అంతవారు కాలవశంబున నిధనంబు నొంది యమలోకంబున యాతనలు బొందిరి అది చెప్పనశక్యంబై యుండు. ౩౬౧

గీ. అంతపుణ్యాశర్ముండనగ భక్తుడొకండు శివునిసవిధమునను జేచుఁ నట్టి
దీపమారు మండ తేజరిల్లఁగ జేయు, గోటతైలమంబు కొంచముగను. ౩౬౨

వ. ఆదోషంబున ఘోరంబయిన నరకంబులు యాతనలనుభవించి యనంతరంబ సారమేయ జన్మంబుఁబొందె నట్లన సుమతిసంజ్ఞుడైన శివయోగి జితేంద్రియుండై శివార్థంబుగ భిక్షాచరణంబున బహుధనంబులు సంపాదించి తద్ధనంబులు సర్వంబు శివార్పణంబు జేసినారికేళ ఫలోదకంబుల పరమేశ్వరు నభిషిక్తునింజేసి యాఫలసారంబు భుజించె నప్పాపంబున నరకంబునంబడియె. స్కందాలయంబున వైశ్యుండొకండు భక్తి సమేతుండై ఘటంబున శిఖరదీపంబిడి యనేకదినంబులు యీశ్వర ప్రదక్షిణంబు సేయుచు ప్రత్యహంబా యీశ్వరు వనంబునం దామ్లశాకంబునుపజీవింపుచుండె యట్టిపాపంబున నరకంబు లనుభవించె వివేకియయ్యు నతండు శివద్రోహంబెఱుంగడయ్యె. మఱియు శివద్రోహ పరులచె తవసించిన వారలకు పాపంబు ఘటించుట యాశ్చర్యంబు గాదని చెప్పిన సూతపౌరాణికువలన ఋషులాకర్ణించి యద్భుత బంది భయంబున కంపితాంగులై రంతయు. ౩౬౩

గీ. వజ్రదంష్ట్రుఁడనా యోగివరుఁడొకండు, బధిరుఁడై శివాలయంబున నధివసించు
శంభుపుణ్యాభినిందక జనసమాజి, వాసియై వాఁడు యమలోక వాసుఁడయ్యె.

వ. మఱియు భారతాఖ్యుండైన యతీంద్రుండు శివసన్నిధానంబున నిద్రాపరవశుండై దోషంబు జెందె వేఱొకండు శివాలయంబున పరనింద యొనర్చి తత్ఫలం బనుభవించి యంతంబున ముక్తిం బొందె. కావున విజితేంద్రియులైన యోగీంద్రులచేత నొకప్పుడు శివద్రోహం బాచరింప తగదని సూతుండు జెప్పిన శౌనకాదులు పరమాశ్చర్యభయసమేతులై శివద్రోహంబులు పరిహరించి మాతపంబులు యిప్పుడు సఫలంబయ్యెనని నుడువుచు యప్పాపాత్ముల చరిత్రంబు వినుటకు ప్రాయశ్చిత్తంబు శివ పంచాక్షరీ శ్రవణంబని దలంచుచు హృదయకమలంబున దేవీ సమేతంబుగా శివుని ధ్యానింపుచుండిరి. యప్పాపంబుల నేర్పడ వచించు సూతుండు యాపాప హరంబు కొఱకుయు మాకాంతుండగు శివుని భజింపుచు పంచాక్షరంబు పఠిచి సంతుష్ట హృదయుండయ్యె నంతపౌరాణికాగ్రగణ్యుండగు సూతుంగని వెండియు శౌనకాదులు పూజామహత్మ్యంబు జెప్పుమని యడుగుటయు. ౩౬౬

శా. నాగేంద్రాభరణా మహాఘ పటలీ నాశీకపాశీభదా
నాగేంద్రద్యుతి నిర్జితేంద్రబలిభి న్నాగేంద్రచంద్రాంబుజా
నాగేంద్రాజిన చేలభాసురలసన్నాగేంద్రహస్తోపమా
నాగేంద్రాత్మభవాయుసంభవ విలాసాలోక నాలాలసా. ౩౬౭

తోటకవృత్తం. సురరాజమణీ పరిశోభితకం, ధరమేరు మహీధర ధర్మమహేశ్వ
రవిశ్వపతీ భవశాంత ఘనీశరహీర పటీరతుషారఘృణే ౩౬౮

క. శరధీకృత శరదా, శరధి ప్రణుతాంఘ్రి కమలశాజ్ఞధరస
చ్ఛరధీకరటీ పటదా, శరధీశ్వరసుమతీ ప్రశస్తతరమతీ ౩౬౯


ఇతి శ్రీ సకలసుకవిజనానుగ్రహ పాత్ర, కాశ్యపసగోత్ర, కోడూరియల్లనార్య
పౌత్ర, శంకరామాత్యపుత్ర, లక్ష్మాంబికాతనయ వినయవిధేయ బాలసరస్వ
తినామాంక వెంకటాచలకవి ప్రణీతంబైన శ్రీస్కాందంబను మహాపు
రాణంబునందు శంకరసంహితను శివరహస్యఖండంబునం దుప
దేశ కాండంబున శివద్రోహ కథనంబన్నది షష్ఠమాశ్వాసము
సంపూర్ణము.

శ్రీ మేధాదక్షిణామూర్తయే నమః.

॥ శ్రీ స్కాందమహాపురాణము ॥

ఉ ప దే శ కాం డ ము.

సప్తమాశ్వాసము.





మునివాగలు పార్థివ!
కామిత సంపత్ప్రదాన! కరుణాపాంగా!
సోమ కళైక వతంస!
శ్రీమహనీయోత్తమాంగ! శ్రీశివలింగా! ౧

వ. అవధరింపుము. ౨

గీ. అంబికానాథపూజామహాత్మ్యమహిమ, శౌనకాదిమహాముని, సంఘమునకు
ఘనపురాణార్థకథనైక, కౌశలుండు, సూతుఁడిట్లనెమాధుర్య, సూక్తులలర. ౩

—* సూతుఁడు శౌనకాదులకు శివపూజా మాహాత్మ్యము వచించుట. *—

కం. శివపూజామాహాత్మ్యము, వివరించెదమౌనులార! వినుఁడీయపుడున్
శ్రవణానంద కరంబును, భవకోటి విపాటనైక, భవ్యంబిదియున్. ౪

సీ. పూర్వకల్పంబునఁ, బురహరుఁడీశుండు, సకలజగంబులు, సంహరించి
నిలిచెనొక్కఁడె రాత్రి, నృత్తంబు సలిపెను, శక్తితోఁ గూడిని, శావిరామ
మైనచోఁ గ్రమ్మర, నఖిలజగంబులు, పాటింపనాత్మలోఁ బ్రజ్ఞవాఁడని
హరుఁడపుడు సద్భావ, లండముల్ లీలచే, నేకకాలంబున, నెసకమెసఁగ
గీ. మహిమగల్పించెనొకకల్ప, మాతమునకే, సృష్టిపాలనవిలయస, స్థితికొఱకు
బ్రహ్మవిష్ణుమహేశ్వర, భవ్యమూర్తు, లగుచు భాసిల్లితానె యత్యద్భుతముగ,

వ. మఱియు రుద్రులను మాతృగణంబుల ప్రమథులఁ బ్రమథాధిపతులను, సుస్న తోన్నత భూతంబులను, భూతాధిపులను, సురలను, నసురులను, మహోరగంబులను, ఋషులను, దేవగణంబులను, సకలభువనంబులను, జగత్త్రితయగు మహాదేవుండు సృజించి బ్రహ్మమునులకుఁ దనయందలి నిఖిలవేదపురాణంబులు పదేశించి మీరలు పరమభక్తి భావపురస్సరంబుగా నన్ను బూజింపుఁడు. ఏను భావానురూపఫలదుండ నాకు ఇదిమదీయ ప్రతిజ్ఞ యో మహాప్రమథులారా! వినుండదిగావున మీకుఁ బూర్వశాస్త్ర బోధనాధికారంబులు కల్పించితి ననిన వారలు ప్రణమిల్లి కృతాంజలులై యిట్లనిరి. ౬

క. పరిపూర్ణుండ వీజగమునఁ, బురుహూతపురుషుతావి, భువ్విఁనుశ్రుతులుఁ
నిరతమువచించువిశ్వ, స్వరూపమున నెట్లుపూజ సలుపఁగ వలయుఁ. ౭

క. ఏవిగ్రహమందుననిను, భావించి సపర్యసలపి భక్తియుతులమై
యీవిశ్వమందునీకరు, ణావిర్భూతికిని పాత్రు,లయ్యెడమభవా! ౮

వ. అనినవారలకు శివుండిట్లనియె. ౯

క. ఏమూర్తియందు నేనియు, మానుక పూజావిధాన, మహిమగలిగెఁ
కామితము లేనెసంగుదు, నీమహి నెవ్వారికైన, నిదిసిద్ధమగుఁ. ౧౦

క. ధరలింగార్చన పరులకుఁ, గరమతిశీఘ్రముగ నిత్తుఁ గామితములనే
నిరవుకొనుదు లింగంబున, నరయఁగమంత్రాదిసాంక్రి యలు లేకకడుఁ. ౧౧

వ. మఱియు బ్రసన్నుండనై భక్తిపరులగు వారికి ముక్తి ప్రదాత నగుదునని మహాదేవుండు వచించిన, వాసుదేవాదులగు దేవత లాదేవదేవునితో నిట్లనిరి.

క. లింగమన నెద్ది? యెందున, లింగత్వముదానికెట్లుల, లింగసమాఖ్యా
సంగతి సర్వంబిదియుని, నంగనుమాంకున్వచించు, మగజారమణా! ౧౩

వ. అనిన ననంగవైరి యిట్లనియె. అనంతము జరంబునగు సువ్యక్తంబున గధితంబగు నదియె గుణత్రియాత్మకంబై యుత్పత్తి స్థితిలయంబులఁ జేయు నదియె నాకులింగంబు. తద్రూపంబు నాదాత్మకంబును చతుర్విధంబగుచుండు. బిందు నాదమయంబై యాలింగంబునందు సన్నిహితుండనై యుందునది గావున లింగార్చకులకు సర్వాభీష్ట ఫలప్రదుండనని లింగంబునందు సకల జగంబు. తిలలందుఁ దైలంబునుంబోలె నుందునందే ప్రళయంబున లీనంబగు మత్స్యరూ

ఠంబు లింగవేద్యాత్మికాశ్రయుండును వేదికంబైన లింగంబునందు నేను లింగినై వసింతు. సవేదికంబైన యాలింగంబు మణి కనక రజత శిలా దారు మృచ్ఛాదన పారదాదుల సలక్షణంబుగ లింగంబు గావించి యప్రమత్తులగుచు, వేదోక్త ప్రకారంబునం బూజింపుడు ఎవ్వరెవ్విధంబునం బూజింతురు. వారలే ముక్తింబడయువారు. ఇంద్రియనిగ్రహంబును, యజ్ఞ దాన తపంబులును, లింగార్చన కోట్యంశంబుతోడను సమానంబు గావు. ౧౪

గీ. జంగిలి గార్చనము సేయు జనములకును, జన్మసంసృతులంటవు సత్యమిదియు
పూజ చేయుడు ననులింగ మూర్తియందు, భక్తితోడను వాంఛిత ఫలముడన
గుదు. ౧౫

క. నెలకొనునను బ్రహ్మాండంబులలోనాదంబులింగ, మూర్తినినగుచు
న్వెలయును వేదోక్తవిధి, న్బుధులు నర్చనలుగాంచి ప్రఖ్యాతముగన్. ౧౬

వ. కేదారంబునను, కాశి కాంచీ నగరంబులు సర్వసిద్ధి ప్రదంబగు శ్రీపర్వతంబు దక్షిణ కైలాసంబగు. కాళహస్తియు మహత్తరంబైన వటారణ్యంబును, నరుణాచల వృద్ధాచలంబులును చిదంబర కుంభకోణంబులు మధ్యార్జున మదభీష్టద పతియగు కమలాలయంబును, హాలాస్య క్షేత్రంబును సేతు రామేశ్వరంబు మొదలైన యీదివ్య క్షేత్రంబులందును, పురుషోత్తముండును, పురుహూతుండును, పంచకృత్య పరాయణుండునై దేవితోడ, స్కందవినాయక గణపాలురు తన్ను పరివేష్టింపం గైలాసంబున, మహాకైలాసంబున, మందాచలంబున, మహామేరువునందు, చక్రవాళాచలంబున నట్లు శివలోకంబున సన్నిహితుండగుచు సకల జగన్మయుండగు నీశుండునా యాస్థలంబుల ననుగ్రహంబు జేయుచుండె. ౧౭

మ. తమ వాంఛిత ఫలప్రసిద్ధి కొఱకుం దత్తన్నదీ పర్వతా
గ్రము లన్భక్తిని వేదికా సహిత లింగంబాదు బ్రహ్మాది స
ర్వమరుద్బృందము దేవితోడ శివుని బ్రమోత్కృష్ట చారంబులన్
బ్రముదం బొప్పంగం బూజం జేసి పదముల్ ప్రాపించి రొంతేనియున్. ౧౮

వ. అనిన శౌనకాది మహామునులు సకలపురాణార్థ కథన చాతుర్యయుతుండగు సూతుం గనుంగొని. ౧౯

మ. పరమేశుం జగదీశు శంకరు హరిబ్రహ్మాది గీర్వాణులి
ద్ధరయేస్థానము లందుభక్తి తగనత్యంతంబు బూజించి రా
దరమొప్పన్ వివరింపుచుం నువితాంత ప్రేమ ప్రార్థింపవే
మును సర్వార్థ విధుండు సూతుడయెన్ మాధుర్య వాగ్ధుర్యతన్. ౨౦

శా. ఆశాంతంబు లఖ్యాతి మీరననివి ముక్తాఖ్యా ప్రకాశించు శ్రీ
కాశిన్ వర్ష శతాయుష బుతపము న్గావింపు చున్భక్తి స
ర్వేశున్ శంభుని లింగమూర్తి నిరమాణేశుంను పూజింపుచో
నీశానుండు ప్రసన్నుడై యొసగె సర్వేష్టార్థముం బ్రీతితోన్. ౨౧

వ. ఇట్లు ప్రసన్నుండగు పరమేశ్వరు ననుగ్రహంబున నుత్తముండైన వైష్ణవ పదం
బును నభిషేక పూర్వకంబుగా జగత్పాలనాధికారంబును, శంఖచక్ర కౌ
మోదకీ శార్ఙ్గాద్యాయుధ సంపత్తియు, మహాలక్ష్మీ పతిత్వంబును దివ్యంబగు
కనకాంబరంబును, గరుడవాహనంబును, రత్నమయంబగు ఛత్ర చామరం
బులు నుంబొంది తదాదిగ శివలోకంబున కధోభాగంబునందు బ్రహ్మాది సు
రముని గణసేవ్యమానుండగుచు, దుష్టనిగ్రహంబును, శిష్టసంరక్షణంబు నుం
జేయుచు, మహదైశ్వర్య సంపన్నుండై జగత్త్రయంబున జాగరూకుండగుచుం
బ్రభావ రోచిష్ణుండగు విష్ణుండు పాలించుచు వసించు. నదియు విష్ణులోకంబ
నంబడు నైతయు. ౨౨

క. కాంచీ నగరము జేరి వి, రించి మహాభక్తి శైలలింగము నాదున్
పంచామృతాభి షేకన, ముంచితముగ చంద్రచూడు నర్చించి కడున్. ౨౩

వ. తత్ప్రసాదంబున నభిషేక పురస్సరంబుగా జగత్సృజనాధికారంబును సరస్వ
తీ పతిత్వంబును హంస వాహనంబును, చంద్ర ధవళంబగు ఛత్రంబును, చా
మరద్వయంబును గలిగి విష్ణులోకంబున కధోభాగంబున దేవర్షి గణపూజి
తుండగుచు మహా వైభవంబు తోడ శంభు లింగార్చనబలంబువలన బ్రహ్మవసిం
చు. అతండు వసించునది బ్రహ్మలోకంబ నం బ్రఖ్యాతమయ్యె. ౩౪

క. శ్రీపర్వత మందున గౌ, రీపతి నిందేవదేవు దృఢభక్తిని నెం
తే పూజించి శతైరమ, ణీపతి వాంఛితము వడసె నిరుపమలీలన్. ౩౫

వ. అమ్మహాదేవు కారుణ్యంబున స్వర్గాధిపత్యంబును, దివిజేంద్రత్వంబును గ
జేంద్రంబగు నైరావతంబును, ఉచ్చైశ్శ్రవంబునునగునశ్వంబును వజ్రాయుధం

బును కల్పవృక్షంబులును కామధేనువులును చింతామణియును పూర్వపశ్చి ప్రము
ఖాప్సరోగణంబులుం గాంచి ప్రతిష్ఠితాధిపత్యంబు బొందుచు ప్రసన్నుండ
గు శంకరునివలన స్వర్గలోకంబు నందు దివ్యసుఖం బనుభవింపుచు నమృ
తాస్వాదనంబు జేయుచు వజ్రపాణియగు వాసవుండు వసియించు నెంతయు.

మ. అరుణాద్రిం దహనుండు శంకరుని పాదాంభోజముల్ పూజచే
శిరసావందత్కగు ణామృతంబువలనం శిఖ్యాధిపత్యంబుఁ బా
స్వరశక్త్యాయుధ మేషవాహనములున్ స్వాహావధూపత్నులుం
పరిప్రాగ్దక్షిణ పాలకత్వమును ప్రేమన్ గాంచె సభ్యన్నుతిన్. ౩౭

క. కేదారక్షేత్రమునన్, దాదరమున దండధరుఁడు ననుపమభక్తిం
బ్రామభోగవమునన్ శివపాదాంబుజ పూజజేసి, పడసెను వరముల్. ౩౮

వ. అప్పరమేశుపూజావిధానంబునఁ బూజించి దక్షిణదిశాధిపత్యంబును, ఉత్తమంబ
గు మహిష వాహనంబును కాలదండాఖ్యాయుధంబులును, సకలజీవులయందు
సమవర్తిత్వంబును, పుణ్యాపుణ్యవిచారంబును, పుణ్యవంతులకు స్వర్గంబును,
పాపంబు జేయువారలకు, నరకస్థితి నొసంగుటయు, దురితానుసారంబుగా
యాతనలనిడ యమింపు మధ్యస్థుఁడై, మహాభాగులగు సభ్యుల తోడి, గోష్ఠి
యు చిత్రగుప్తుని లెక్కకుం బడసి సంయమినీపురంబున, సకల సంపద లను
భవించు దండధరుండు భాసిల్లె నెంతయు. ౩౯

క. గోకర్ణంబున నిరుపమ, శ్రీకంఠుని పూజజేసి, చెన్నుగ రక్షో
నేకాధిపత్య మహిమయు, ప్రాకటముగ యజ్ఞకర్మ, ఫలదాతృతయున్. ౪౦

వ. మఱియు దక్షిణద్వారదిక్పాలకత్వంబును, నుత్తమంబగు ఖడ్గాయుధంబును,
శివప్రసాదంబువలనం బొంది యిప్పటికిని సుఖించుచున్నాఁడు. ౪౧

క. వరుణుఁడు జంబూవనమున, పరమేశుం బూజజేసి, పాశాయుధమున్
వరమకర వాహనంబును, పరదిక్ప్రభుతార్ణవాధి పత్యముబొందెన్. ౪౨

క. దక్షిణకైలాసంబను, యాశ్రితమగు కాళహస్తీశ్వరుపూజా
దక్షుండగుచు సమీరణుఁ, డక్షీణవరంబుబొంది యాహారుకరుణన్. ౪౩

గీ. పశ్చిమోత్తరదిక్పరిపాలనంబు, హరిణవాహము గంధవాహాధిపత్య
మతిభయంకరమైనధ్వజాయుధంబు, గలిగియనుపమ వైభవోత్కర్షఁ గాంచె.

క. సిద్ధవటక్షేత్రమునన్, సిద్ధేశ్వరుపూజసల్పి శ్రీమతువాంఛా
సిద్ధింగాంచెను ద్రబ, సిద్ధిగ బహువరములింపు, సేఖుకరసన్. ౪౫

గీ. ఉత్తరాశాధిపత్యంబు, నుత్తమంబగు పుష్పకము నరవాహన, స్మరణాంచని
ధానసంపత్తి యక్షేశ, తయియుగలిగి భవ్యవిభవాప్తి ధనదుండు, పరగుచుండు.

క. కమలాలయ నిలయుండై హిమకర జూటున్భజించి, యీశానుండున్
బ్రమదమున వరమడిగె న్నుమాధవునభీష్ట ఫలదాయకునిన్. ౪౭

వ. సమాననామంబులు, సమాన చిహ్నంబులును, సమానాయుధంబులును, సమానంబైన దేహంబును, వృషభవాహనంబును, బ్రాగుదీచ్యాధిపత్యంబును, నంతంబున సాయుజ్యంబును నివ్విధంబునం గోరినం, బ్రసన్నుండై యివి యొసంగి గౌరీశుం డంతర్ధానంబు నొందె. ౪౮

క. సూర్యుండు కాంచీస్థలమున నార్యావిభుం గమలములను, నర్చించి జగ
ద్వర్యుండగు నతనికృపచే నర్యముండు గ్రహాధిపత్యమనుపమలీలన్. ౪౯

వ. ఋగ్యజుస్సామ మండలావాసంబును, దదర్హంబైన సప్తాశ్వరథంబును జ్యోతిశ్చక్రంబును నభిషేకపూర్వకంబుగా, దివసాధిపత్యంబును బొందెనంతయు.

క. అలరారు కుంభకోణ స్థలమున తారావిభుండు, తరుణేందుధరున్
విలసితముక్తాఫలముల నలఘుమతిన్ బూజసేసి, యనవరతంబున్. ౫౦

వ. ప్రసన్నుండయిన సదాశివునివలన నక్షత్రాధిపత్యంబును, ద్విజరాజత్వంబును వోషధీశత్వంబును, హిమాంశుత్వంబును, యీశ్వరవిభూషణత్వంబును బొంది యారవిచంద్రులు శివావాసంబగు మేరువునకుం బ్రదక్షిణంబు సేయుదురు. మఱియు శివప్రియులై తదన్యులయిన, అంగారకబుధ గురుశుక్ర శనైశ్చరులేవురు, క్రమంబున మధ్యార్జున హాలాస్య క్షేత్ర సేతు వటవనవేదారణ్యంబుల శివునిం బూజించి, తత్ప్రసాదంబున సోమసూర్య మండలంబులకు పరిస్థితమండలాధిపత్యంబు నుం బొంది, సకల జనంబులచేత సర్వోపద్రవశాంతి కొఱకు పూజితులై, లోకంబుల సుఖదుఃఖంబులకు గర్తలగుదురు. గురుండు శుక్రుండును దేవతల కసురలకు నాచార్యత్వంబు నొందిరంతయు. ౫౨

క. ధరణిన్ చిదంబరంబున హరుని సభాపతిని భక్తి, నర్చించి ఋషుల్
నిరతము గ్రహాల పరిస్థితి పరమోన్నతి వేదశాస్త్ర, పారీణతయున్ ౫౩

వ. దేహాంతంబున సాయుజ్యంబును, మహాదేవ ప్రసాదంబున, నివి మొదలైనవరంబులం బడసి మహాత్ములై వసిష్ఠాదులు తేజోవిరాజమానులై, వెలుఁగుచుందురని మఱియు సూతుండిట్లనియె. ౫౪

క. ఉత్తానపాదతనయుఁడు దాత్తగుణాన్వితుఁడు ధ్రువుఁడు, ధ్రువశిఖాశిన్
జత్నమున భక్తిదనరఁగ జిత్తజరిపుఁ బూజసలిపెఁ జింతితి మలరన్. ౫౫

వ. గ్రహనక్షత్రమండలోర్ధ్వస్థితియు, సర్వగ్రహభ్రమణనిమిత్తత్వంబును, సర్వోపరిస్థితావాసంబు, నీశ్వరప్రసాదంబునఁ గాంచి, విరాజిల్లుచుండు.

గీ. కుంభకోణస్థలంబున, కోర్కెలెసఁగ భువనశంకరుఁ, శంకరుఁబూజచేసి
తత్ప్రసాదంబు దేశనా, ధాన్యమహిమ భూమిభారంబుధరియించె, భోగిభర్తుఁడు.

వ. ఇవ్విధంబున సకలపుణ్యక్షేత్రంబులం బర్వతాగ్రంబుల నదీతీరంబుల, దేవముని సిద్ధదైత్యసిద్ధ గరుడ యక్ష విద్యాధర మహోరగకిన్నర కింపురుషాదులు మనుజులును మహాదేవుని సదాశివునిఁ బూజించి సకలశ్రేయంబులు బొందుదురు. తత్ప్రసాదంబునఁ దత్తదాధిపత్యంబులు గాంతురు, మేఘంబులు అష్టదిగ్గజంబులష్టమహానాగముఖ్యులు సప్తమహీధరంబులును దమతమయాధిపత్యంబులు మహాదేవప్రసాదంబుననే పొంది యానందితు రెంతయు. ౫౬

క. అదిగావున శివపూజయు సదమలమతి సలుపుచుండు, జనులకు నుర్విన్
విదితముగ మహాశ్రేయోభ్యుదయము సిద్ధించు సత్యముగ మును లారా. ౫౭

గీ. జగతి మోక్షప్రదంబగు, శంభుపూజ సకలసంపద్విధాయిని, శంభుపూజ
సౌఖ్యకీర్తిదాయిని, శంభుపూజ జనుఁడు సలుపఁగదగుసూవె, శంభుపూజ.

సీ. శివపూజ మహిమచే, సిద్ధులు కపిలాది మానులు నత్యంత, మహిమఁగనిరి
శివసపర్యఁ గొనియె, భువనాధిపత్యంబు నిత్యత్వమందిర నేకులెలమి
శివసమారాధన, శివలోకవాసులై కొందఱు ప్రఖ్యాతిఁ, జెందిరిలను
శివపదార్చనచేత, దివిజులు దైత్యులు మానవుల్ త్రిభువన, మాన్యులైరి

గీ. మేలొసఁగసాలోక్యసా, మీప్యములనొందిరిమరిసారూప్యసాయుజ్యములను
గాంచి రెంతటివారలు, కమలజునకు నలవియే శివపూజామహాత్మ్యమెన్న.

వ. మఱియు నోజస్తేజో బలవిజయైశ్వర్య చిరాయురారోగ్య సౌభాగ్య కాంతిమద్రూప సత్కార్య గాంభీర్యంబులు శివపూజాప్రభావంబుననే సిద్ధించు, నట్లుపొందిన మహాభాగుల వర్ణించెద వినుండు. ౬౨

—* విష్ణువు శివుని పూజించి తన యాపదల బోగొట్టు కొనుట. *—

క. మునువిష్ణువు పురవైరిని ఘనమతినారాధనంబుఁ, గావించికడు
న్మునిశాప సముద్భవములు విపాకంబులుబాపంగి, విశ్వంభరనోన్. ౬౩

వ. ఆశీష్టంబులగు భాగ్యపుత్ర రాజ్యలాభంబుల బడసె మహాపుణ్యంబుగు తెత్తదితిహాసంబులు కొన్ని వివరించెద ౬౪

క. హరికిన్ విరించికిం గొకనాఁ డిరువురకుఁ గలహమయ్యె, నిజ్జగములకు
స్వామికిఁ గర్త నేనటంచును బరమేష్ఠియు దానటంచు, బహుఘోరముగన్. ౬౫

వ. అప్పుడు పరమేశ్వరుఁడు వారలగర్వమణఁప. ౬౬

క. భైరవునుత్పాదించిన భైరవరూపమున నతఁడు, బ్రహ్మశిరంబు
ర్వ్యాగుక ఫలమట్లునఖ ధారవిదారించెలీలఁ దగఁ బంచముగన్. ౬౭

వ. ఇట్లుద్భవించి భైరవుండు తత్కపాలంబుఁ గొని రక్తభిక్షాశన వ్యాజంబున వినోదంబున వెన్నునికడ కరుగుదెంచిన, నతండు నిజ లలాటంబు జీరి రుధిరంబొసంగి మూర్ఛాగతుండై మగుడి భైరవు కరస్పర్శనంబున సంజాత చైతన్యుఁడై తమయహంకృతి వారింపఁ, బురశాసనంబు ఘటించెనని తత్పాపనివృత్తి కొఱకు సర్వపాప భర్జనంబగు మధ్యార్జునంబుఁ జేరియందు జగద్గురుండగు శివునిం బూజించి తన్ను గృతార్థునిగాఁ దలంచుచుఁ బ్రసన్నుఁడగు నద్దేవదేవుం గరుణాకటాక్షంబునఁ బక్షీంద్రమిత్రోడమ్మార్వ్యాకారంబున విష్ణులోకంబుఁ బొందె

క. హరినట్టియొక తఱిఁదాసి శ్వాసుఁడను మునికటంచు, సరసిజనత్రుక్రో
ధురమొనరింపఁగ నిరువుర నరయుమఁ బ్రణవంబుపలికె, నాగమయుతమై.

క. మిాకీకలహం జేటికి మిాకంటెను స్వరుఁ దనుగలఁడు, వ్యాసుఁడ విదక
శ్రీకాంతుఁ డదిమహాలింగాకృతి మూలంబు నరయ నలవియగాకన్. ౭౦

వ. అహంకారంబుమాని యుంత నప్పాపనివృత్తి కొఱకు, నరుణాంచలంబుఁ జేరి యందీశ్వరు నారాధించి తత్ప్రసాదంబున విగతాపరాధుండై నిజ భవనంబు నకుం బోయె. ౭౧

క. కావ్యునియొక కాలంబున దేవాసుర కదనమందు, దితిజులచేతన్
దేవతలుపరాజితులై పోవన్ఘను వైరిగినుక పొడమగ నుదిలోన్. ౭౨

క. దనుజులందఱిమిననారలు ననిభృగుశ్రమమునకు డరు, శరణాగతులై
తనువేడిన భృగుపత్నియుఁ దనుజులకభయంబొసంగి, దయతోడ ఉకదన్. ౭౩

గీ. అభయమొసగితీసిపుడేమ, నసురతతికి నాశ్రమమునఁ జేరవలదని, యాగ్రహమున
నంతఁబట్టి న భృగుపత్ని, నంచకాత్ముఁ డై దనుజులశౌరి నుద్ధురలీల. ౭౪

క. దుష్టులకభయంబొసగుట నిష్టమగు జగములకటంచు సిర్ఖరకోపా
విష్టతనబ్భృగుపత్నిని దష్టత మెరయంగ శిరము తెగవేసె నెసన్. ౭౫

వ. అంత భృగుండు చనుదెంచి యావృత్తాంతంబు జ్ఞానదృష్టింగనుంగొని, నిజప్రియా హననదుష్టుండగు విష్ణునకు జన్మకోటియగుంగాక. జన్మజన్మంబులం బ్రియా వియోగదుఃఖంబనుభవించుగాక, యతని భక్తులు పాపండులౌదురుగాక, యనిశపించి నిజపత్నిని మృతసంజీవినీవిద్యపునర్జీవితం జేసె నంతయు. ౭౬

క. అంతటం గమలేక్షణుండని యంతయుంగని భీతిభీతుండై తచ్ఛాపము నెంతయుం బోవంగం గౌరీ కాంతుని బూజించె భక్తింగాంచీ నగరిన్. ౭౭

వ. అట్లు మ్మహాదేవుని పూజా ప్రణామంబులం బ్రసన్నుం జేసికొని, శాప మోక్షణంబు వేడిన. ౭౮

క. నాభక్తులెద్దిం జేసిన యీభువి యది వారె నిగ్రహింపంగ వలయు న్నాభారముగా దంబుజ నాభా! యిదినా ప్రతిజ్ఞ నాహరి మఱియున్. ౭౯

వ. వేడిన సన్ముఖుండగుచు భృగుమునింగని బహుజన్మప్రదంబగునీశాపంబువలననీ మాధవునిముక్తిం జేయుముమత్ప్రాణమహిమ నిరపరాధుండు భక్తుండని తెలియు మితండు పదిజన్మంబులుం బొందుగాక, అందొకజన్మంబున స్త్రీవియోగంబున దుఃఖంబనుభవించు, మదాజ్ఞనట్లు సేయుమనియనిన, మునీంద్రుండందులకియ్యకొనియె, అంతనుమాకాంతునకు రమాకాంతుండు ప్రణమిల్లి యీపదిజన్మంబుల నాకజ్ఞానంబు పొడమకుండ నిగ్రహానుగ్రహంబులు దయసేయుమా భక్తవత్సల దేవదేవేశ! యని నుతించిన విని, యట్లవలుగుగాక యని పరమేశ్వరుండంతర్ధానంబు నొందె, నారాయణుండు నిజస్థానంబునకుం జనియె.

--* శివుండు దశావతారంబులందు విష్ణుని శాసించుట *--

గీ. మఱియునొకనాండుజలనిధిమాధవుండుమత్స్యరూపంబుదాలిచి,మహిమమీఱ నిగమతస్కరు సోమకు నిగ్రహించి వేదములుదెచ్చి కమ్మర వేధకిచ్చె. ౮౦

వ. ఇట్లిచ్చి యహంకారంబున బహుకాలంబా సముద్రంబు గలంచుచు సత్వచయంబుల నాకర్షించి భక్షింపుచు లోకంబులకు ప్రదవంబు గావింపం బ్రహ్మాదులు లోక శంకరుండగు శంకరునకుం బ్రణమిల్లి విన్నవించి రదియు.

గీ. విని పురారాతి శాస్త్రను, వేగనుప నతండుకైవర్తరూపుండై, యబ్ధిజొచ్చి మత్స్యరూపునిమాధవు, మదముణంచి యుతనిలోచనయుగళిన, ఖ్రాగమునను.

క. కురువింద మణిభంబై సురుచిరమగు దానిదెచ్చి, శూలికి నెమటన్ గరిమనిడి కృతాంజలియై పరిసరమునిలిచెశాస్త భక్తిదలిర్పన్. ౮౩

వ. అంత బ్రహ్మాది దేవతలు మహాదేవునిం గని, దేవా ! ఏమిమ్మహామత్స్యంబు చేత పీడితులమైతి మిదియు నీచేత నిగ్రహింపఁ బడియె. లోకహితంబుగాదీ ని యక్షి యుగళంబు విూకు నాభరణ మణియుగు గాకయని ప్రార్థించిన గ్రహించి దయానిధియై యుమాసఖుండు రుండమాలికయందనిధరించె జనార్దనుండు గత మోహుండగుచు నాదిదేవునిం దలంచి తదపరాధ నివృత్తికిఁ గాంచీ పురంబు నందు శంకరుం బూజించె నంతయు. ౮౪

గీ. మత్స్య రూపియైన, మాధవు బ్రోలను సుప్రసన్నుఁడగుచు, శూలికరుణ
వరము వేడుమన్న మురవైరి నీచేయు నిగ్రహంబు తన ననుగ్రహంబు. ౮౫

వ. అగుంగాక మదీయ మత్స్య రూపంబును బూజించు జనుల కభీష్టప్రదుండవయ్యె దనని వరంబడిగి నాజేసిన యపరాధంబు క్షమింపుమని ప్రార్థించిన, నట్లనఁ గటాక్షించి, ఫాలాక్షుం డంతర్ధానంబు నొందె కమలాక్షుండు వైష్ణవ రూపంబుఁ బొంది నిజపదంబునుం జెందె. ౮౬

మ. హరి వేరొక్క యుగంబున న్గమఠమై యాధారమై నిల్వను
దరమున్నవ్వ ముత్రాఁడు వాసుకియు నత్యంతంబు గావించినా
గరముద్దర్వ సుపర్వ దైత్యగణము త్క్రంతన్న ముద్భూత మ
య్యె రహిన్వాంఛఁ దలిర్పనంద మృతమై యాశ్రవ నాదంబునన్. ౮౭

వ. అంత నయ్యమృత పానంబున మదోన్మత్తుండై. ౮౮

గీ. కర్పరంబంబుజ భవాండకర్పరంబు నొరయ యున్న తోన్నతమై పెరగి నఖిల
భువనములకెల్ల కనుపద్రవము జేసె గడగడ వడంక దిశలెల్ల గచ్ఛపంబు.

వ. అంత నబ్బాధ సహింపలేక నిలింపులమ్మహాదేవునకు మొఱపెట్టిన నతండన్నుగ్రహంబున కొఱకువిమతవిదారకు వినాయకుదేవహితంబుగా నియోగించిన.

క. శుండాగ్రంబున నవ్వే దండాస్యుఁడు దానిపట్టి, దర్పం బెడలన్
జెండి మహాశౌర్యస ముద్దండత తత్కర్పరంబు తగశానుకగాన్. ౯౦

వ. తండ్రి ప్రోల నిడిన నమ్మహాదేవుండు దేవతలం గని దీననాకేమి? యనిన నన్నిలింపులు ప్రణమిల్లి యస్మత్సంరక్షణ జ్ఞాపకంబై నీయంగంబు రుండమాలికయై యకూర్మాస్థి నాయకమణి యగుంగాక యిదియుంగని వెన్నునకు మము కారంబు మగుడఁ బొడమదని సురలు విజ్ఞాపనంబు జేసిన విశ్వేశ్వరుండట్లు ధరించె నంత విశ్వేశ్వరార్చన బలంబున విష్ణుండు గత మోహుండై నిరపరాధుండగుచు నిజస్థానంబుఁ జేరె. ౯౨

మ. అమరారాతి హిరణ్యాక్షుఁడు తెమ్ముర హిరణ్యాక్షుండు బాధింప, ఖే
దముననా ధర దుండజేరి శరణొం దన్వారి బాధన్ హరిం
చమరారాతి సహోరుహాసనుని, నా సారంధ్ర మార్గంబున
న్నముదారోత్థితి ఘోణిరూపముగ చూక్ జన్మించె నంతేనియున్. ౯౩

గీ. అలహిరణ్యాక్షు శిక్షించి, యంబుమగ్న యైన ధారుణి తనదుదంష్ట్రాగ్ర సీమ
నిలిపి ముదమొప్ప దేవతా, నీకమెల్ల దానిఁ గొనియాడ నతులితో, త్కంఠ రంబూని.

వ. మఱియును. ౯౫

సీ. ఘోణీసముద్భూత, ఘుటాఘుటార్భటులకు నబ్జజాండకటాహ మవిశిపడఁగ
నతిశాతతనురోమ, తతిగ్రహతారకా చయమండలములు బె, జ్జములు పుచ్చు
నురుతదంష్ట్రాగ్రస ముద్ధతిచేత నెరయుచుఁ గులభూధరంబులు గూలి మెరయ
సముదితరూక్షకీ, క్షణశిఖాపటలిచే సప్తసముద్రముల్ తప్తములుగ

గీ. సురలగారించి మునులను స్రుక్కణంచి యధ్వులుగలంచి దిక్కులు నాశ్రయించి
భువనములనెల్ల బాధించెఁ బొగరుమించి యవ్వరాహంబుఁ జరియించె నహ
రహంబు. ౯౬

వ. అవ్వరాహంబునకు భయంపడి దేవతలు మహాదేవునకుం దెల్పిన, దయా
ళుండై యాశశాంకమౌళి తన్నిగ్రహంబు కొఱకు శూరాగ్రగణ్యుండగు సు
బ్రహ్మణ్యు నంపిన నతండు తత్క్షణంబ. ౯౭

శా. వీరాగ్రేసరుఁ డావరాహమదము న్విధ్వస్తముం జేసి కో
ఘారమ్యంబగు దానిదంష్ట్ర ప్రియమొప్పం దెచ్చి యర్పించినన్
గౌరీకాంతుఁడు కాంతికుబ్జమకుటాగ్రంబుదు భాసిల్లనెం
తేరెడో శశిరేఖ యట్లనిలిపె, న్దండంబు రంజిల్లఁగన్. ౯౮

వ. మఱియు నక్కుమారుని నంకంబునం జేర్చి లాలించె. బ్రహ్మాదులును నమ్మ
హాత్మునకుఁ బ్రణమిల్లి తమ తమ నివాసంబులకుం జనిరంత, విష్ణుండు విగ
త మోహుండై పూర్వ ప్రకారంబున దేవదేవుం బూజించి సుఖంబు నొంది
రెంతయు. ౯౯

మ. ఒకనాఁడా హరిదానవేంద్రు హిరణ్యకున్ సంహరింపంగఁ గో
రికఁ బర్గిన్ భజియించి లబ్ధవరుఁడై శ్రేయోబలస్ఫూర్తి నా
రికిఁ జన్మించి నృసింహమూర్తి యగు చక్రాక్షో విభుస్వాతమా
నికరాళోగ్ర నఖంబులందు నిమిషం జేఁగ్రోలెఁ దద్రక్తముల్. ౧౦౦

వ. అంతన నహంకరించి నృపకంఠీరవుండ కుంఠిత పరాక్రముండై లోకంబు బా
ధింపం గని. ౧౦౧

గీ. అద్రిజాజాని కరుణాస ముద్రుఁడగుచు తక్షణంబునజగదు పద్రవమణంప
విక్రమక్రమనిర్ణిద్రు వీరభద్రుఁ బనుపనతఁడును శరభరూపంబుఁ బూని.

మ. నరసింహాకృతి దాల్చిసల్లుననఖా నఖ్యాహ వోదగ్రవి
స్ఫురణన్గర్వ మణంచి స్వచ్ఛతరమై సాంపొందు తచ్చర్మము
న్బరగన్గాన్క నిడన్గ్రహించి చెలువొప్పన్నార సింహాజినాం
బరవిఖ్యాతిఁ దదాదిగాఁగఁ గనియెన్భర్గుండు లోకంబునన్. ౧౦౩

వ. విశ్వంభరుండును విశ్వేశు నారాధించి విగతాపరాధుండయ్యె వెండియు.

క. మునుబలి నిగ్రహమునకున్ వనజాక్షుండొక్కనాఁడు, వసుధాస్థలివా
మనుఁడై కాశ్యపమునికిం జనియించి శివప్రసాద జనితబలుండై. ౧౦౪

సీ. పల్లవమృదుతర, పాణితలంబున పాలాశదండంబు, ప్రస్ఫురిల్ల
పుణ్యతీర్థోదక, పూరితంబైనట్టి ఘనకమండలు కేలఁ గరిమ మీర
వక్షస్థలంబున, వలనొప్పఁగాంచన యజ్ఞోపవీతంబు నంద మొప్ప
కనకమౌంజీబంధ కటిసూత్రములుచాల, చంచలాలతికల సాటిమెరయ

గీ. ఉత్తరీయంబు కౌపీన, మొప్పుమీర దర్భసందర్భితాంగుళీ దళము లలర
నాగమంబులు చదువుచునవ్వటుండు చక్కఁజనుదెంచె బలియజ్ఞశాలకడకు.

వ. ఇట్లు చనుదెంచి యయ్యజ్ఞ సదనంబున ప్రదానకుతూహలి యగు బలిని బద
త్రయ పరిమితంబగు భూమిని నిజస్థానంబు కొఱకు ధారా పూర్వకంబుగా
గ్రహించి యొక్క పాదంబున భూమిని నొక పాదంబున దివంబును విక్రమిం
చి యబ్బలిని రసాతలంబునఁ జేర్చి స్వారాజ్యంబు సురేంద్రున కొసంగె.

గీ. ఇమ్మహాగర్వమునఁజేసి యతిశయించి మించునాత్రివిక్రముని, నీక్షించిసురలు
భగ్నమానిక బహ్మాండభాండమనుచుఁజెప్పి రావృత్తమయ్యెందు శేఖరునకును.

క. శివుఁడది విని సన్నిధి భైరవుఁగని వటుగర్వ మణచి, రమ్మనిపంపన్
జవమునఁ జనియమ్మాధవు నింద్రి విక్రముని భూరి దర్పంబణచన్. ౧౦౯

వ. అట్లుండి. ౧౧౦

క. కంకణాస్థియుఁ గేలన లంకారముగా ధరించి లలితభైరవుఁడున్
పొంకముగ నీలకోపుల కంకణముగఁ దాల్చెఁ ద్వచము కౌతుక మలరన్.

వ. అంత సురలు నిర్భయులై నివాసంబుల కరుగజనిరి. ఉపేంద్రుండును మహాదేవునిం బూజించి నిరాగసుండగుచు స్వకీయ పదంబున కరిగె, ఇవ్విధంబున సర్వేశ్వరుని చేత హరి దశావతారంబుల యందు నైదునిగ్రహింపఁబడెను. తక్కిన యవతారంబుల ననుగ్రహించుట వివరించెద వినుండు.

—* శివుండు విష్ణ్వవతారంబులలో నైదింటిని ననుగ్రహించుట. *—

మ. భృగుశాపంబునఁ జేసియొక్కతఱియు, విష్ణుండు రోచిష్ణుడ
జ్జగతీచుండల జామదగ్న్యుఁ డగుచున్ సాధ్వీమణీ రేణుకా
మృగశాబాక్షికిఁ బుట్టి రాముఁడలర న్పొంపొందె నానాటవృ
ద్ధిగతుండై యుపనీతుఁడయ్యె మదినెంతేఁ దండ్రి హర్షింపఁగన్. ౧౧౩

వ. అంత వేదవేదాంగ పారగుండై తండ్రిమోల ననన్య మానసుండై యారాముండు శుశ్రూష జేయుచున్న యెడ నొక్కనాఁడు పితృచోదితుండై మాతకు శిరశ్ఛేదనంబుఁ జేసె. ౧౧౪

క. తనవాక్య రీతినడిచిన తనయుఁ జమదగ్నిచూచి, తనయా? శుశ్రూ
షనునను బ్రీతుం జేసితి నీవనయము నీవరములేమి, యడుగు మొసగెదన్.

వ. అనినజమదగ్నిం గనుంగొని రాముండు ప్రథమంబు నందన తల్లి రేణుక పూర్వమట్లు లేచి యుండునది. జనకుండవైన నీకుఁగోపం బుడిగియుండు నదియుఁ దనకు శివాంఘ్రిపూజ నంబునందున సారతంబు శ్రద్ధగలిగి యుండు నదియును ననువరత్ర యుంబును వేడి లబ్ధవరుండై పితృసవిధంబుననుండి శివపూజా పరాయణుం డగుచుఁ దపశ్చరణంబు కొఱకు- వనంబున కరిగె. ౧౧౬

శా. వీతక్రోధ భరుండునై వరత పోవృత్తి న్వసించ న్జగత్
ఖ్యాతుండౌ జమదగ్ని యక్కడికి వేగన్ధేను వర్ధింపఁగా
నేతెంచెన్ గడు కార్తవీర్యుఁ డతని న్వీక్షించి మౌనీంద్రుఁడున్
చేతోభీష్టద ధేను వీయుననియెన్ శీఘ్రంబు భూపాలుఁకున్. ౧౧౭

క. ధేనువు నీయక పోయిన మానవ నాథుండు కుపిత మానసుఁడగుచున్
మౌని వరేణ్యుని శిరమును మానింపక ద్రుంచి యరిగె, మాహిష్మతికిన్.

వ. అంతఁ బతిమృతి నొందిన సతి విహ్వలయై సతి రేణుక చితిం బడిన దహనుం
డపుడు మహత్తరంబగు వర్షంబున శమించె నంతయు. ౧౨౦

క. ఆఋషి మానిని గాలిన చీరెతో దుఃఖించు కొనుచు, సిగ్గువడుచు న
గ్నోరుని తంబాచ్ఛాదన వారక గావించె నింబ పత్రావళిని. ౧౨౧

వ. అంత నద్దేవి చండాల వాటికం జేరి కొండొక కాలంబుండె అందు పోతాభి
ధానుం డొకండు మాతంగి యను కామిని నొకర్తు నగ్నిక్షతయై యత్యాతా
తురత్వంబున నున్న రేణుకను పిశాచులచేత రక్షించి రంతయు. ౧౨౨

క. ఈవృత్తంబంతయువిని యావనమున రాముఁడీశు నారాధనలం
గేవలము ప్రీతుజేయుచు వేవడసె పరశ్వధంబు విజయప్రదమున్. ౧౨౩

క. పుడమిఁ క్షత్త్ర కులాబ్ధికి బడబానలమగుచు బాహు, బలవిస్ఫూర్తిన్
గడుదునిమెఁ గార్తవీర్యుని బడఁగూల్చె ధరణి క్షత్త్ర వరులన్వరుసన్. ౧౨౪

వ. ఇట్లుజయించి తద్రుధిర ధారలఁ బితృతర్పణంబుఁ జేసి పక్కణ నిలయ యగు
మాతనుంగని ప్రణమిల్లి గ్రామంబు వెలుపట నజ్జనని తోడఁ గొండొక కా
లంబుగ డిపితాదృశయగు జనయిత్రిని శుశ్రూషచేత సంతోష పఱచియుంత.

క. వీరఘ్నుతదాల గక్షుయ ద్వీపంబూజించి బాహు వీర్యార్జితమా
ధారుణి కాశ్యపమునికి ధారాపూర్వకము గాగ, దానమొసంగెన్. ౧౨౬

వ. వెండియు నాధాముండు కేరళంబునఁ గొండొక కాలంబుండి వైకుంఠంబున
కుం జనియె. ౧౨౭

గీ. పూర్వమందున దశరథ, భూవరుండు పుత్రులనుగోరి పురహరు పూజ సలిపె
పుత్రకామేష్టిచేతను భూరిమహిమ కడువసిష్ఠాదిమౌని సంఘంబుతోడ.

వ. అంత నీశ్వరాజ్ఞావశంబున మధుసూదనుండు. ౧౨౯

క. కౌశల్యా దశరథులకు భాసురతన్ రాముఁడగుచుఁ బ్రభవించిసము
ల్లాసం బెసగంగశివో పాసనగావించెసీతఁ బరిణయమయ్యెన్. ౧౩౦

వ. అంత. ౧౩౧

క. సీతాలక్ష్మణ యుతుఁడై తాతాజ్ఞన్ రాముఁడరిఁగె, దండకవనికా
సీత న్గొనిపోయెను గుహానా తిధియై వేగ రావణాసురుఁడచటన్. ౧౩౨

క. భార్యావియోగ తాపమ వార్యంబై ఖేదపడుచు, వనిలక్ష్మణుతో
సూర్యాన్వయమణి తాపస వర్యుంగుం భజునిజేరి వనటయుఁదెలిపెన్. ౧౩౩

వ. అంతనయ్యగస్త్య మునిచేత నుపదిష్టుండై రక్షోనిధనంబు కొఱకు మహాదే
వుని బూజించి లబ్ధాస్త్రుండై సేతుబంధనంబుఁ జేసి వలీముఖ గణంబుల తో
డ లోక విద్రావణు రావణుని సైన్య సహితంబుగా సంగ్రామంబున జయించి
వైశ్వానర వచనంబు వలనపరిశుద్ధయైన వైదేహిని దోడ్కొని యయోధ్యా
నగరంబు జేరి పట్టాభిషిక్తుండై నిష్కంటకంబుగ రాజ్యంబుఁ జేసె నంత.
క. లోకాపవాద భయమున గాకుత్స్థుఁడు సీతవిడువఁ గానన తలమం
దా కాంతధరణి నణగెను, శోకిపుడు రాముఁ డంత సుస్థిరమతియై. ౧౩౫
వ. మహేశ్వరుని నశ్వమేధాధ్వరంబు చేత సంపూజితుం జేసి సరయూతటంబు
న భ్రాతృ సహితుండై శరీరంబు విడిచి స్వస్థానంబైన క్షీరాంబు రాశినిబూ
ర్వంబు చందంబున నప్పీతాంబరుండధి వసించె. తనమహిమఁ దానెఱుంగకుండుట
యుఁ దరుణీ వియోగ దుఃఖంబు నొందుటయుఁ దమోగుణంబు గప్పుటయు
నయ్యవతారంబు నందుఁ బురాణ ప్రసిద్ధంబులై యుండు. ౧౩౬
క. ధరద్వాపరయుగ మందా సరసీజేక్షణుఁడు రామసంజ్ఞను దేజ
స్స్ఫురణ వ్వసు దేవునకును దరుణీమణి రోహిణికినిఁ దగఁ జనియించెన్.
మ. బలగర్విష్ఠుఁ బ్రలంబు నింమునిమి దృప్తదైత్య సందోహము
త్కలము స్ఫూర్తి జయించి యక్ష్పతపు చర్యన్నాయుణిం జూపి ని
శ్చల భక్తిన్మది నంబికా సహితు నీశానున్న పర్యావిధిన్
బలు సంతుష్టుని జేసి యోగబల మొప్పం జేరె వైకుంఠమున్. ౧౩౮
క. భృగు శాపంబున మఱియును జగతి న్వసు దేవునకును జననం బొందెన్
సుగుణ వతికి దేవకి కిన్నగ వాహనుఁడు కృష్ణుండై జగద్ధిత మొప్పన్. ౧౩౯
క ఆవాసు దేవుఁ డంతను భూవిభుఁ బూజించి శత్రుపుంజము గెల్చె
న్శైవ వ్రత బద్ధుఁడు దీక్షావిధి నుపమన్యుచేత గాంచుచు భక్తిన్. ౧౪౦
వ. ఇటు లత్యంతంబు లోక శంకరుండగు శంకరునారాధించి భూభారంబు వా
రించి యవ్వారిజ లోచనుండు విష్ణు లోకంబునకుం జనియె. ౧౪౧
మ. ధరగల్యంతము నందు దుష్టజన వృత్తంబెల్ల వీక్షించి సం
హారణార్థంబు హయానన నుండగుచు నయ్యబ్జాక్షుఁ డయ్యీశ్వరుం
గిరిజా వల్లభు లింగ మూర్తి నతి భక్తిం బూజగావించి త
త్కరుణా దృష్టిని సజ్జనావళి మహశార్థత్యంబు మాన్పెదనన్. ౧౪౨

వ. అంతఁ బూర్వంబట్ల నయ్యనంతుండు నిజరూపంబున స్వకీయ పదవిం జెందె.

క. ఈరీతి దశాకృతులం దారయని గృహీతుం డగుచు నై దాకృతుల
న్నారక నై దాకృతులఁ బురారి కరుణ ననుగృహీతుఁ డగుచు న్జగతిన్.

వ. అవ్విష్ణుం డంత భృగుశాప విముక్తుం డయ్యె మునీంద్రులారా! వినుండు ఈ యవతారంబులు కల్పంబు లందు బహువిధంబులుగా వర్ణితంబులై యుండు. మొదటవైష్ణవాకృతులందు నిగ్రహంబు వర్ణితంబుగాదు. కుమారవీరభద్రాదిగణంబులచేత నిగృహీతుండగుట దేహత్యాగంబు జేయుటయును బురాణశృతిచోదితంబు. శివాంగ భూషణ మధ్యస్థంబులైన కూర్మాస్థివరాహ శృంగ సింహచర్మ శిరోబు ఉత్రి విక్రము మహాస్థులు భరించుటయు శివు ననుగ్రహంబు సూచింపఁ బడినది. అంతవట్టు హరిబ్రహ్మాది దేవతలు పరమేశ్వరుం గని యహంకారంబు దొలంగి తమతమ కృత్యంబుల యందు వర్తింతురని వేదవిదు లెఱుంగుదురీ యర్థంబు. ౧౪౫

——* కణ్వ మహాముని విష్ణుని శపించుట. *——

క. ఒక్కతఱి విష్ణు భవనము చక్కఁగను పేంద్రుండు బోవ, సంభావనలన్
మక్కువ కొన్ని దినంబులు నక్కడ వసియించె మహాత్ముఁ డట్టి వ్విధమై ౧౪౬

వ. అచటికా సమయంబునఁ గణ్వమహాముని యరుదెంచిన. ౧౪౭

మ. శివభక్తుండు దృఢవ్రతుండగు తపస్వి శ్రేష్ఠు నీక్షించి వా
రవలోకింపక యాసనం బిడక వాక్యం బేమియు న్లేకహా
న విధంబొప్ప వసించుచో మునియుఁ గిన్కన్వారలం జూచి మ
మ్మన మానించుట నీకనేక తనువుల్ ప్రాపించు నశ్లేకునా. ౧౪౮

క. మూకత్వంబగు నీకును నీకాంతయు లక్ష్మి యని జనించును మృగమై
గైకొను నృపేంద్రుఁ డీతఁడు ప్రాకృత మతియై కిరాత భావము ధరణిన్.

వ. నీభక్తులు లోకంబున శివనిందకులగుదురు. మతిమోహితులై భస్మరుద్రా
క్షనిందను జేయుదురని శపించి కణ్వ మహాముని నిజాశ్రమంబునకుఁ జనియె.

క. హరికణ్వ శాపభయమున స్థిరమతి కమలాలయంబుఁ, జేరి మహేశుం
బురహరునారాధించినఁ బరగఁ బ్రసన్నుండు నగుచు, భర్గుండు కరుణన్.

ఆ. కణ్వమౌని పలికిన కాంబఁ బడితఁవు జన్మశతము లెత్తఁ జాలఁ డవని
నేక జన్మమందు, నీనొసంగిన శాపమను భవించి సౌఖ్యమొందుఁ గాక. ౧౫౨

క. మృగియగుచు నితనికాంతయు జగతిని యొక జన్మమందె, శాపవిముక్తి
ద్దగు నయ్యు పేంద్రుం డట్లనగు నొక జన్మంబు నంద వ్యాధుండగుచు. ౧౫౩

———* విష్ణువు నిషాదుండై జన్మించుట *———

వ. అనియిట్లు శివుండాజ్ఞాపించిన నవ్విధంబున. ౧౫౪

క. హరిశివ మునియై బుట్టెను శిరిబుట్టెను హరిణి యగుచుం జెందె నుపేంద్రుం
డరయంగని పాదజన్మము నరుసన్ముని శాపవశత, వసుధాస్థలనిన్. ౧౫౫

ఆ. మూక భావమునను, బ్రోలంద పశ్చర్య నలుపు శివమునీంద్రుం జక్కంజూచి
గర్భభరముదాల్చి కన్నియయోర్తును గాంచిచనియె హరిణి కానలకును.

శా. ఆకన్యం గొని తెచ్చి వ్యాధవరుండ త్యాసక్తుడై భార్యతో
జోకన్బెంచి మనోరథాప్తి చెలగ న్జూపట్టసేనానికిన్
లోకారాధ్యన కిచ్చి సర్వజనముల్ మోదింప నుద్వాహము
స్తోకప్రౌఢిమం జేసెం బక్కణమున న్సొంపొంద పల్లీపధున్. ౧౫౭

———* దధీచి విష్ణుని శపించుట. *———

వ. అంత నెల్లరు శాపవిముక్తులై యథాగతిం జెందిరని చెప్పి సూతుండు శౌన
కాదులకిట్లనియె.

క. వొకనాడు దధీచిబిక్షువు నకుచాత ప్రసంగవశము నంగలహాము వా
రకగల్గిన హరియాబిక్షువు నకసాహాయ్యంబు మానము నదలచిగడున్. ౧౫౮

వ. ఆజ్జనార్దనుండు దధీచ్యాశ్రమంబున కరిగి సాంత్వన పూర్వకంబులైన వచ
నంబుల నాపలుకంగీకరించి యొక మారు రాజత్వంబు శ్రేష్ఠంబనుము నీకు
నమస్కరించెద ననిన, దధీచి యాకర్ణించి తాన సత్యంబు వలుకను. నీవుజనా
ర్దనుండవని యెఱుంగుదు. విశేషించి క్షత్రియుని వలన భయంబుం జెందని
వాడననిన. ౧౫౯

క. అందునం గుపితుండై యరవింద దళాక్షుండు తీవ్రవిశిఖము లేయన్
డెందమున కినుక వొడమన మందముగా పరానిదర్భ, మంత్రించి వెసన్. ౧౬౦

వ. ప్రయోగించిన నదియుం ద్రిశూలంబై యయస్త్రంబులు సర్వంబు భక్షించె
మఱియుహరియును. ౧౬౧

ఆ. కోపమునను విశ్వరూపంబు జూపిన తాపసుండు మఱియు, దానివేగ
స్తంభనంబుం జేసి తనయందుం జూపెను విశ్వరూపమంతవిస్మయముగ. ౧౬౨

వ. అంత వెన్నుండు చక్రంబుఁ బ్రయోగించిన నదియుఁ దదస్థి సంఘట్టనంబున కుంఠితారంబయ్యె. తత్సహాయులగు సుపర్వుల సకలాస్త్రంబులు వికలంబు లయ్యె నాసమయంబున. ౧౬౩

గీ. కమలగర్భుఁడు సనుదెంచి కలహమట్లు, నేలచేసెదవిందున, నేమినీకు
నింకజాలింపు మనుచును బంకజాక్షు, చలముమానించె, మానిశశాంకుతోడం.

క. కలహమునిలిచిన నమ్మునిఁ, జలజాక్షుని జూచిమీరు, సకలామరులున్
బలుమరు హరుకోపజుఁడగు, నలవీరుని చేతఁబడుదు, రలమటఁజాలన్. ౧౬౫

వ. మఱియు భూమియందు విష్ణుభక్తులు పాషండు లగుచు శివనిందా పరులగు దురని శాపంబొసంగె నంతియు. ౧౬౬

క. నలినేక్షణుఁ డంతభయా, కులుఁడై దను నిందఁజేసి కొనుచమ్మునితోఁ
గలహం బేటికి గలిగెను, ఫలమేమియు దీననాకుఁ బ్రాప్తంబయ్యెన్. ౧౬౭

క. శాపంబ నివారితమై, ప్రాపించెను దోషమదియుఁ, బాయకశ్రీగౌ
రీపతి శరణంబొందెదఁ, బాపితఁడే యనిచిదంబ, రమునకు వేగన్. ౧౬౮

క. చనియందు మహాదేవుని, గనిదేవస భాంగణమునఁ, గడునారాధిం
చినిరస్తాఘ వ్రజుఁడై, యనుపమముగ నిజపదంబునందుం జెలఁగెన్. ౧౬౯

—* విష్ణుఁడీశ్వరునకు వాహనంబును బాణంబును నగుట *—

ఆ. మఱియునొక్కనాఁడు, మధుకైటభారాతి, గంధమాదనంబు, గరిమఁ జెంది
నిందుమౌళిపూజ, నింపొందగావించి, వరములడిగె రెండు, హరునిమ్రోల.

క. నీకున్వాహన మయ్యెద, నీకున్ బాణంబు నగుదు, నేనువరంబున్
నాకిదియిమ్మన్న నట్లగు, గాకనియంగీకరించి కరుణదలిర్పన్. ౧౭౧

వ. అంత నమ్మహాదేవుండు త్రిపురంబులు జయించునెడ మాధవుని తనకు వాహనంబును బాణంబునుగాఁ జేసికొనియె, నదిమొదలు హృషీకేసుఁడు వృషభేంద్రుండై యమ్మహాదేవునకు వాహనంబయ్యె. ౧౭౨

—* శివవరంబున విష్ణువు కృష్ణుఁడై నరకాసురుని సంహరించుట *—

క. మైనాక మహీధరమున, శ్రీనారీధవుఁడు శివుని, జిరకాలంబున్
దానారాధించి వరం, బానతుఁడై యడిగెఁబ్రబుధ, మలరఁగ మవిలోకన్. ౧౭౩

మ. నరకాఖ్యుండు మహీసురుం డొకఁడ, నానాధ్యాన సంస్థాఘురం
ధరతన్ పద్మభవున్ భజించి చెలువొందన్ దత్ప్రసాదంబునన్
వరముల్ గాంచెను దుర్లభంబులు మరు, ద్వ్రాతంబు సంగ్రామమం
దరయన్వాని నెదుర్పలేక చనెనం దందున్ బరాభూతమై. ౧౭౪

వ. ఇట్లు బృందారకు లందఱ జయించి త్రైలోక్య సామ్రాజ్యం బనుభవించుచున్నవాఁడు. నేనును గయ్యంబు ననేకవింశతి వారంబులు పరాజితుండనై పుత్రమిత్ర కళత్రాదులతోడ మధురాపురంబును విడిచి సముద్ర మధ్యంబున ద్వారక యందు నివసింతు నన్ను వాఁడిప్పుడు పర్వత గుహాంతరంబుల నన్వేషింపుచుండు నవాఙ్మానస గోచరుండై బలుండై యజేయుండగు నమ్మాహేయుని సంహరింపు మని దేవదేవునకుం బ్రణమిల్లి కృతాంజలియై ముందర నిలచిన నీశ్వరుండు ప్రసన్నుండై జనార్దనున కిట్లనియె. ౧౭౫

క. నీదక్షిణ పార్శ్వంబునఁ, బాదుకొనుచు సమరమందు, బలవీర్యంబుల్
నేదయఁ జేసెద నీకును, మోదంబున నుండు చింతఁ బొందకు మదిలోన్. ౧౭౬

క. దివిజుల కేనుపకారము, నవిరతము ఘటింతు ననుచు, హరుఁడు దయావి
ర్భవ మెసఁగన్ నుడివిన నల, ధ్రువరుండై వెన్నుఁ డాత్మఁ బ్రముదం బెసఁగన్. ౧౭౭

ఆ. కృష్ణమూర్తి యగుచుఁ గినుక జనింపంగ, నరకదనుజుఁ బిలిచె, దురమునకును
నతుల బాహుశౌర్యుఁ డాతఁడు సన్నద్ధుఁ, డగుచు వచ్చె యుద్ధ, మునకు వేగ.

వ. ఇట్లిద్దరు పురకుఁ దుములం బగు యుద్ధంబగు నెడ, సర్వేశ్వరుండు పుండరీకాక్షు దక్షిణ పార్శ్వంబున నెలకొనుటయు బలిష్ఠుండగు నవ్విష్ణుండు చక్రంబున శీఘ్రంబున వానిశిరంబుం దునిమె. ౧౭౯

ఆ. కృష్ణనిష్ఠుఁడైన, విశ్వేశు చేతను, దితిజవరుఁ డతండు, తెగుటకతన
శివుని యందు దెలియఁ మఱి, జెందె ముక్తి నిబొంది, దేవమౌళిగణము, తృప్తిమొందె.

క. కదనదిదృక్షు జనంబులు, మదివిస్మయ మందిరంత, మదనాంతకుఁడున్
మదనజనకు వీడ్కొని నిజ, పదమగు కైలాసమొందెఁ, బ్రాభవ మెసఁగన్.

వ. కృష్ణుండు ద్వారకానగరంబుం జేరె, నిలింపులు నిర్భయులై దేవలోకంబుఁ జేరిరి. తదనంతరంబ. ౧౮౨

—* విష్ణుఁడు మోహినీరూపంబు ధరించుట. *—

సీ. మఱియు నొకనాఁడు మాధవు, మాధవుండు, రమ్యతరమైన యవ్వటా, రణ్యమందు
భక్తి నారాధనము జేసి పరమకరుణ, సుప్రసన్నత దనరెడు, శూలి కనియె.

వ. దేవా! యేను నీతోడ గమింపనాకు వాంఛ బొడమెను, సవ్విధంబున ప్రస
న్నుండవగుచు నాయీప్సితం బొసంగుమనిన నీశ్వరుం డవ్విధంబున వరం బిచ్చి
యంతర్హితుం డయ్యె నదికారణంబున. ౧౮౪

క. క్షీరనిధిం బుట్టిన మృతము, సారమతిం బూర్వదివిజ, సంఘము గ్రోలన్
గోరినవంచన మీరంగ, నీరజనాభుండు మోహినీ, నీరూపంబై. ౧౮౫

క. దితిజులను మోహపరవశ, మతులం గావించి, యమర మండలికి సుధన్
గుతుకమున నొసగె మోహి, న్యాతుండయి యయ్యాకృతి రేతుండీశ్వరుండప్పుడున్.

మ. తళుకుం జెక్కులు బెళ్కుచూపులు నునుం, త్తుంబైన చన్దోయియు
ద్దులు గుల్కన్న గుమోము జూపి హరుడా, త్రోవిభ్రమం బొందియో
లలనా! మోహిని! రావె రావెయని చాలా గౌగిటన్ జేర్చుచున్
దలిపుల్వెల్వుం కేళినందనుని శా, స్త్రన్ గాంచె నానందియై. ౧౮౭

వ. మునీంద్రులారా! వినుండు కల్పాంతంబున బ్రహ్మ పరాంత కాలంబగుడు ల
యంబు నొందిన. ౧౮౮

గీ. వెన్నుండత్తరి కామినీవేషమునరి, నీశువశుంగఁ జేయుచు నెలమిగూడ
నప్పుడావిర్భవించెను నజ్జుండు, మాంధవ్రనకును శివపూజ మహిమవలన.

క. శివపూజ యిట్టిదనుచును, బ్రవిమలమతి కథితమైన, బలుశ్రుతమైనన్
భవములు దొలంగు కామిత, నివహంబులు గూడు మనుజ, నికరంబునకున్.

—* దూర్వాసుండు విష్ణుని శపించుట. *—

క. దూర్వాసుండు మునిసత్తముఁ, డుర్విన్ గేదారమునను, నుచితరనిష్ఠన్
శర్వపదాంబుజ పూజా, ధూర్వహుండై యొక్కతరిని దొలఁగకయున్నన్.

క. కేదారేశ్వరుఁ జూడగ, నాదరమున గరుడవాహ, నారూఢుండై
శ్రీదయితుం డరుదెంచెను, హాదేవ్రాజజేసి యుతిదృశ్యకీర్తిన్. ౧౯౨

క. అందుల జలపానముసభి, నందిఫ్రము నిజపదంబు, నకుంజనుచో గో
విందుండు శివపూజాని, ష్ఠం దనకుఁ జెంతనున్న నమ్మునివర్యున్. ౧౯౩

క. కనియుఁ బాపన మేమియు, నొనరింపక యున్నవాని, యుగ్రుండగుచున్
వనరుహనయనునకనియొన్, నచునెంచక నీప్రమదము, నన్ జనదసునే ౧౯౪

వ. ఈదోషంబున నీవాహనంబు విగతజీవంబగు. నీసిరియు సముద్రగామిని యగుని
యంగగతంబైన రుధిరంబు బైరవుండు గ్రోలు, నీభక్తులు శివద్రోహు లగుదురని

దూర్వాసుఁడు శపించినభయంబడి కేశవుఁడు శ్రీకాళహస్తి క్షేత్రంబుఁ జేరి సదాశివు నర్చించిన భగవంతుఁడైన శంకరుం డంబిక తోడం బ్రసన్నుం డగుచు తచ్ఛాప ప్రతీకారం బిట్లు పలికె. ౧౯౫

క. నీరుధిరంబును గ్రోలుచు, భైరవుఁడే మగుడినిన్ను బ్రతికించుఁ గృపన్
క్షీరాంబుధి మదథనంబున, శ్రీరమణి జనించిమగుడిఁ జేరుననిన్నున్. ౧౯౬

క. గరుడుండు మగుడియమ్మతో, హరణంబునఁ బూర్వమట్లయగు వాహనముఁన్
కరుణఁ బ్రసన్నుడనై, యీవరములు నిచ్చితినినీకు వంతఁదొలఁగుమిగా. ౧౯౭

వ. అంత నయ్యీశ్వరు వచన ప్రకారంబున భక్తార్తి భంజనుండగు భైరవుండు భక్తుండగు వెన్నునిరక్తంబు గ్రోలి పునర్జీవితునిం జేసె, లక్ష్మి యక్షీరాబ్ధి సంభూతయయ్యె, గరుడుండును మగుడికశ్యపుని వలన నుద్భవిల్లె, విష్ణుంబూర్వంబట్లన లక్ష్మి వరించె,తార్క్ష్యుండ తని వాహనం బయ్యెఁ, గ్రమ్మఱ శివపూజా బలంబుననే మాధవునకు శాపవిముక్తి యయ్యె, వేరొక్క ప్రకారంబున లేదదిగావున భోగ మోక్ష ప్రదంబగు శివపూజా సమానంబైన దిసెందునుంగనం బడదు. ౧౯౮

—* విష్ణుఁడీశ్వరుని సహస్రకమలంబులఁ బూజించి చక్రంబుగొనుట. *—

గీ. సర్వగీర్వాణు లొకనాడు, సమరమునను, దైత్యసంఘంబు బాధలఁ, దాళలేక
గడుబరాజితులగు చునుకమలనయను, శరణు బొందుచుఁదెలిపిరి సకలమదియు

క. దితిజాక్రాంతం బయ్యెను, సతతముదివిజాధిపత్య, సామ్రాజ్యంబున్
గతినీవెమాకు నణుపుము, దితిజులమద మీశనుమ తింగొనివేగన్. ౨౦౦

క. ఇష్టార్థ ప్రదమనగున, య్యష్టాంగు వనుజ్ఞచేత, ననవరతంబున్
దుష్టజనుల శిక్షింపను, శిష్టులరక్షింపనీకుఁ జెల్లునుగాదే. ౨౦౧

మ. అనిన న్వారల వాక్యము ల్వినిదయై, కాయత్త చిత్తంబుతో
వనజాక్షుండు దధీచితాపసమహా, వజ్రాస్థి సంఘృష్టిచే
తను, నాచక్రము కుంఠితార మిపుడున్, దైత్యప్ర జాబుంజయుం
చనునాచేతను గాదటన్న దివిష, త్సంఘుంబు బల్కెన్ దగన్. ౨౦౨

వ. జలంధర వధార్థంబు నీశ్వరుచేత నిర్మితంబైన చక్రంబది బ్రథయత్నంబునఁ గానుమునినవరవిందలోచనుండు నదియుమద్రికిసన్నుతంబైకాంచీ నగరంబునం జేరి

మహాదేవుని సహస్ర కమలంబుల నర్చించు నెడనందొక్కటి తక్కువ యై
నం దన నేత్రంబు పద్మసమంబుగా సమర్పించుటకు భక్తికిఁ గరఁగుచు సంతు
ష్టుండై సహస్రాదిత్యసన్నిభంబగుచక్రంబొసంగి మఱియు వరంబు వేఁడుమనిన
మాధవుండు పద్మపత్ర సదృశంబగునేత్రంబు తనకొసంగుమనిన నట్లన సదా
శివుం డొసంగె. అది మొదలు విష్ణుండు పద్మాక్షుం డను ఖ్యాతివడసె. ఇవ్వి
ధంబున సకలాభీష్టంబులు నీశ్వరువలన బొంది పురుషోత్తముండు చక్రాయు
ధంబున సకల దనుజుల సంహరించి యసుర పీడితులగు దేవతులను జగత్త్ర
యంబునుం బాలించె నంతయు. ౨౦౩

——* పార్వతి విష్ణుని శపించుట. *——

మ. హరి కాంచీపురి నొక్కనాఁడొగి తనూజాపేక్ష దేవిన్వినా
హరునారాధనఁ జేసిపుత్రుఁ బడయన్, బ్రావిర్భవకోపాంధయై
గిరిజాకాంత శపించెమాధవుని భక్తిన్నన్ను సేవింపకీ
శ్వరుసేవించి వరంబుగొంటివి భవజ్జాతుండు దగ్ధుండగున్. ౨౦౪

వ. అని మహాదేవి శపించిన. ౨౦౫

క. అంతననంతుఁడు వికలస్వాంతుండై దేవితోడ సద్భక్తినుమా
కాంతుని నారాధించెను, జింతితఫలకరు కుమారు, సేవించె గడున్. ౨౦౬

శా. అంతన్ దేవి ప్రసన్నయై కరుణ నవ్యాజానుభావోఁ బల్కెన
త్యంతంబున్ గనుసన్నఁ జేయ, విభునం దాపంబు నీకేల శ్రీ
కాంతావల్లభ పుత్రునిన్మగుడ గల్గన్ జేతు నీశాజ్ఞనం
చంతర్ధానముఁ బొందెమాధవుఁడభీష్టావాప్తిఁ జెందెన్ భువిన్. ౨౦౭

వ. అదిగావున శివపూజ పుత్రలాభహేతువు. సర్వాభీష్ట ఫలప్రదంబు. సత్యంబి
దియు సందియంబు లేదు. ౨౦౮

——* శివుండు విష్ణువునకు మాయనొసంగి వరంబు లనేకంబులిచ్చుట. *——

క. మాయావిశారదులుదై, తేయులుగాఁ దింపఁదన్ను, దీనుండగుచున్
శ్రీయువతీపతి వేగమ, మాయానగరంబుఁ జేరి, మదిభక్తిఁ దగన్. ౨౦౯

వ. మహేశ్వరుని సకలోపచారంబుల నచట నారాధించినఁ బ్రసన్నుండైన, నీ
శ్వరునితోడ మధుసూదనుం డిట్లనియె. ౨౧౦

మ. బహుమాయోపాయులు కాలనేమిముఖులుం, దైత్యవర్గంబులి
మ్మహిం నాచేతను గామువారల జయింపన్, బోరిలో వారిమా
యహంకారంపండగు మాయచేతను గరం, బాలించి విజ్ఞాపనన్
రిహిం మీరంగ నొసంగుమా యతనకున్ రక్షస్థితిం గల్పెదన్. ౨౧౧

వ. అని యమ్మహాదేవుని వరంబడిగి లబ్ధవరుండై తేజోరోచిష్ణుండు తదాది మా
యాని యగు దనుజుల దర్పహర్మ్యాల నంబగు సత్యాతి బలంబునుం బొంది
సర్వపూర్వ గీర్వాణుల గర్వనిర్వాపనంబుం జేసె నంతయు. ౨౧౨

క. కమలాపతి యొకనాఁడుం, బ్రమదంబునం గాంచియుండఁ బ్రమథాధ్యక్షున్
విమలతర సపర్యావిధిం, బ్రియముదితుం గావించి వేడ్క, వరమున్ దనకున్. ౨౧౩

క. మాదేహ జంబుస్థుండ, మోదంబున దాల్చితివి, భూషణములుగా
నాదర్పమడంగెను బ్రహ్మ, హర్మ్యాదుల దర్పంబడంగె నట్లయ్యుంగడున్. ౨౧౪

వ. అధికార మదంబున మానసం బెవ్వఁడేని యహంకార విష్టంబగు నట్లుగా
కుండవలయు నెవ్వరికేని బ్రసన్నుండ నైతివేని తచ్ఛల్యంబులు భూషణంబు
లుగా ధరించి నిరంతరంబ ప్రసన్నుండవగుము. ఎల్లరకునది గర్వాపశమ
నంబగుచుండు. విష్ణుకంధర పాతనుండనియు, మత్స్యాక్షి ధరుండనియు కూ
ర్మాస్థి సమలంకృత విగ్రహుండనియు క్రోడశృంగ ధరుండనియు నారసింహా
జినాంబర ధరుండనియు త్రివిక్రమాస్థి దండి యనియును నామంబు లివి
నీకగుంగాక. ఈనామంబుల చేత నిన్ను సంస్తుతించు సర్వోత్తములకు నభీ
ష్టప్రదుండవగుము. నాయందలి దయచేత నని నిర్వేధంబున వేడిన శంభుండ
ట్లనే వరంబులిచ్చి యంబికతోడ నంతర్హితుండయ్యె. ౨౧౫

క. అదిమొదలు మహాదేవుని, మదినిడియా నామములను మానక సుతులిం
పొదవగఁ జేయుచుఁ గాంతురు, సదభీష్టంబులునుముక్తి సర్వజనంబుల్. ౨౧౬

వ. ఇట్లునుతించు వారలు విష్ణువున కతిప్రియులు దేవతులకు ప్రియతము లగుదు
రు. అనంతరంబున నా హరిముక్తాహారుండును భక్తియుక్తుండును లోకాధిపుండు
ను నానంద నిర్భరుండునయ్యె నంతియు. ౨౧౭

——* విష్ణుండీశ్వరుని వలన మార్దంగికత్వము సాయుజ్యంబును బొందుట *——

క. హరిమున్నొకనాఁడు, హరీశ్వరమున హరపూజజేసి, వరముడిగె కడున్
బరమేశు నాట్యవేళను, బరగన్ వాయింపఁబటహ వాద్యము దనకున్.

వ. అట్లు యీశ్వరుండు వరంబొసంగిన నాజపార్థుండు గద్గదకంఠుఁడవ వేళమ
ర్ధళంబును వాయించుచు, సౌహార్దంబుల లరనుండె నెంతయు. ౨౧౯

కం. భూతలమున నోకనాథా, శ్వేతారణ్యంబునందు శ్రీవల్లభుఁడా
శీతాంశు మౌళిభక్తిన, మేతంబుగఁ బూజజేసి, యిష్ట బలరన్. ౨౨౦

వ. దేవా! నీచేత వినోదార్థంబు జగంబుసృజియింపం బడుచుండు. నాకు జన్మంబు
లనేకంబులు చనియె. యికమీఁదట ముక్తియగుంగాక యనిప్రార్థించిన రమే
శ్వరునకుఁ బరమేశ్వరుండు ప్రసన్నుండై యిట్లనియె. ౨౨౧

గీ. ప్రాణులకు సర్వ సంహారమగు నెడను ప, రాంతకాలంబు సంప్రాప్తమప్పుడు
నిన్ను, సంహరింపుచు నీయస్థిచర్మములను, భూషణంబులుగాఁదాల్చి భూరి
కృపను. ౨౨౨

వ. పరమానంద నృత్యమ్ముననలిపి సర్వాపరాధంబులు సహించి సృష్ట్యంతంబు
సంప్రాప్తంబైనప్పుడు నీకుసారూప్యంబును సాయుజ్యంబును నొసంగెద నని
వరంబిచ్చి యీశ్వరుం డంతర్ధానంబునొందె నంత నవ్విధంబునచే శివుండు తదీ
యాస్థి భస్మాదులచేత నలంకృత దేహుండై సకలజనుల ననుగ్రహింపుచు మ
ధుసూదనునకు సాయుజ్యముక్తి నొసంగె; నదిగావున లోకంబున మహేశ్వ
రుఁబూజచేతన ప్పురుషోత్తముండును, జగద్రక్షకుండును, మహదైశ్వర్యవంతు
డును, మాయావియు, పుత్రవంతుండును బలవంతుండును సకల దేవతుల
కంటె నధికుండును, శోకవిముక్తుండును నయ్యెనెంతయు. ౨౨౨

కం. ఈరీతి హరియొనర్చిన, గౌరీపతిపూజలెల్ల గణుతింపగనె
వ్వారికి శక్యంబులునం, దారయనొకకొన్నికథిత మయ్యెనునాచేన్. ౨౨3

—* ఆశ్వాసాంతము. *—


శా. అంభోరాశినిషంగ! సంగరమహాహా, గౌరాభ! దైతేయవా
స్తంభగ్రావభిదాశనీసురధునీ సంయోగజూ! ఫాలదృ
క్సంభూతాగ్ని కణాహుతీ భవదనంగా! నిర్మలాంగా! శివా!
జంభారాతి నుతప్రభావ భవ! భాస్వద్భోగి భూషోజ్వలా. ౨౨౪

కం. కలధౌతాచల మందిర, జలజాత భవాదివంద్య చరణాబ్జయుగా
ముళువాగలు భూపాలక, నిలయాంగణ కల్పభూజ! నిస్తులతేజా. ౨౨౫

మాలిని. శశిరవి శిఖినేత్రా శైలకన్యా కళత్రా
నిశిచరగణ జైత్రా నిజనతస్తోత్ర పాత్రా
విశద రుచిరగాత్రా విద్వదారామ చైత్రా
కుశలతర చరిత్రా గుహ్యకాధీశ మిత్రా. ౧౬౩

గద్య.

ఇతిశ్రీసకలసుకవిజ నానుగ్రహపాత్ర, కాశ్యపసగోత్ర, కోడూరి యల్లనార్య
పౌత్ర, శంకరామాత్య పుత్ర, లక్ష్మాంబికా తనయ, వినయ విధేయ,
బాలసరస్వతినామాంక వెంకటాచలకవిప్రణీతంబైన శ్రీస్కాందంబ
ను మహా పురాణంబునందు శంకర సంహితను శివరహస్య
ఖండంబునం దుపదేశ కాండంబున సప్తమాశ్వాసము
సంపూర్ణము.



శ్రీమేధాదక్షిణామూర్తయే నమః.

శ్రీ స్కాందమహాపురాణము.

ఉపదేశకాండము.

అష్టమాశ్వాసము.



శార్ఙ్గి తాంఘ్రియుగ ! గౌ
రీశా ! నిజచరణభజన, దృఢనిశ్చయభో
గాశయ ! ముఖవా గళభా
త్రీశక్రమనోజ్ఞ భృంగ ! శ్రీశివలింగా ! ౧

—* సూతుఁడు శౌనకాదులకు బ్రహ్మదేవుని శివపూజా ఫలము వచించుట *—

వ. అవధరింపుఁడు. మునీంద్రులారా ! సావధానమనస్కులై వినుండని సూ
తుండు వెండియు మహర్షుల కిట్లనియె. ౨

క. పరమేష్ఠియుఁ జేసినపుర, హరపూజలు లెక్కసేయ నలవియుగాది
ధరణిన్దానెఱిఁగినయవి, యెఱిఁగించెదఁ గొన్ని మీకు, నింపెసఁగంగన్. ౩

శా. శ్రీకాశీనగరిం జతుర్ముఖుఁడు, గౌరీకాంతు శీతాంశురే
ఖాకోటీరుని భక్తకల్పతరువే, డ్కన్ బూజ గావింపుచో
శ్రీకంఠుండు ప్రసన్నుఁడై పలికెనీ, చిత్తంబులోఁ గోర్కెయే
మీకిఁ కంజాసన! యేనొసంగెద సమున్నీలత్కృపాదక్షతన్. ౪

వ. అనుడు నమ్మహాదేవు వచనంబులు విని పద్మగర్భుండు ప్రణతుండగుచు స్వా
మీ! సాహంకారచిత్తుండనగు నాశిరంబు పూర్వంబు భైరవుండు నఖాగ్రంబు
నఁ దునిమివైచె. ఆభయం బిప్పటికి నన్ను విడువదు. చపలంబైన నాచిత్తం
బుత్తలపడుచున్నయది. సకలజగంబులు సృజించుట నాచేత శక్యంబుగాదు.
సృష్టిఁ జేయు వరం బొసంగుమని విధాత ప్రార్థించిన. ౫

ఆ. అబ్జగర్భ పలుకు, లాలించి శంభుండు, గరుణ సృష్టిఁ జేయ, వరము సంగి
యంబతోడఁ గూడ నంతర్హితుం డయ్యె, ధాత యిట్లు వాంఛి, తంబు వడసి. ౬

క. మనమున దుస్తర మగు భయ, మును వీడ్కొని ధైర్యమొంది, పురహరు పదచిం
తనమునఁ బాయక విశ్వము, మునువలె సృజియించె నలువ, మోహాంబుల రన్.

——* బ్రహ్మ తిలోత్తమను వరించుట. *——

వ. అది మొదలు జాండు విశ్వసృజుండగుచు నప్సరోగణంబుల సృజియించె. అ
య్యచ్చరల లోన. ౮

ఉ. చిత్తజు తూపులన్ సరకుఁ, జేయని చూపులు గల్గుదాని బల్
గుత్తపుగుబ్బలన్ పసిడి, కుంభములన్ని రసించుదాని వి
ద్యుత్తతి మించు మైదళుకు, తోఁగను పంచుపఁ జేయుదాని స
ర్వోత్తమరూప యౌవనతి, లోత్తమఁ గాంచి విరించి యాత్మలోన్. ౯

క. చిత్తజ వికారయుతుఁడై, చిత్తజ కేళీ సుఖేచ్ఛ, చిగురొత్తంగాఁ
జిత్తమునందును బద్మజుఁ, డత్తన్విం బొందవేడ, నది యిట్లనియెన్. ౧౦

క. జగముల కెల్లను దండ్రివి, యధికము మాకీవు తండ్రి, పరయనభిజ్ఞుం
డగు నీకుఁ దెలియకున్నదె? తగునే ననుఁ బొందనీకుఁ, దనయనుగానే. ౧౧

క. అని బెట్టఁగఁ బలుకుచు వెసఁ, జనియెన్ దూరముగ నదియుఁ, జయ్యన దానిన్
వెనుకొని పోవఁగ నలువను, గనుగొని శివగణపుఁ డొకఁడు, గడు రోషమునన్.

గీ. పద్మగర్భుని దవ్వుగఁ, బారదోల, నమ్మహాదేవు దూతకు, నలికి యతఁడు
నతిమనోహరమగు సుపార్శ్వాఖ్య నగముఁ, జేరి యందున సకలోప, చారములను.

వ. రహస్యంబుగా శివపూజ చేయుచున్న యెడవి రూపాక్షుండు ప్రత్యక్షంబయ్యె.
అమ్మహేశ్వరుం గని పద్మగర్భుండు పునఃపునః ప్రణామంబులొనర్చి నికటంబు
న నిటలతట ఘటితాంజలి పుటుండై నిలిచిన, నప్పరమేశ్వరుం డిట్లనియె. ౧౪

ఆ. కమలగర్భ! నీకు, కాంక్షితార్థం బేమి, చెప్పుమనిన విని యు, శివుని వచన
మబ్జజుండు పలికె నఖిలేశ నీ మాయఁ, జేత మోహితుండ, నైతి జాల. ౧౫

వ. అది యెట్లనిన.

మ. అతిలావణ్యవతిన్ దిలోత్తమను నే, నత్యంతమీక్షించి చిత ౧౬
ప్రదతి యందుం బహువాంఛఁ జేయుచు నుడిం, బ్రహ్మయ్య బాణావలీ

హాతికిఁ జైపకదానివెంట జనన, న్నాశంభు దూతల్ సము
ద్ధతివారింపుచుఁ బారఁదోలిసనితాం, తంజేసుతక్ష్మితిఁజేర్. ౧౭

క. ఈయద్రి గుహను జేరితి, బాయమతద్వాంఛ నాకు, బలుమరు నీస్త్రీ
మాయనను విడిచిపోవఁగఁ, జేయుపరంబొసఁగి తేని, సిద్ధముఁగఁగృపన్. ౧౮

వ. విశ్వాధికుండైన భగవంతుం డూర్ధ్వరేతస్కుండని వినంబడుచుండు. శృతుల నూర్ధ్వరేతుండును విరూపాక్షుండును భగవంతుండును నైన యుమాసఖుని భజించువారల, కాముంబుఁ బాధించమఁగదా? అదిగావున, నికమీఁదట స్త్రీమాయనన్నుఁదొలంగుఁగావుత. గాయత్రీ సావిత్రీ సరస్వతులు మువ్వురు స్త్రీలై వారితోడనే నాకురతి గలుగుఁగాక. తదన్యలైన వారియందుఁ బ్రీతిలేకుండుటఁదయచేయుము. తిలోత్తమను బొందఁగోరిన దోషంబు పరిహృతంబు సేయుము. మదీయ వాంఛితంబు లివియ. ౧౯

క. అని బ్రహ్మ వచించినవిని, యనుకంపజనింపనొసగి, యట్లనె వరముల్
చనెనంతర్ధానంబై, తనదేవితోఁ గనకకుధర ధన్వియు వేగన్. ౨౦

——* బ్రహ్మ శివపూజచేఁ బ్రహ్మహత్యా దోష విముక్తుఁ డగుట. *——

క. ఈలాగు లబ్ధవరుఁడై, నాళీకజుఁ డాత్మపదము, నన్నెలకొనుచున్
త్రైలోక్య సృష్టిఁజేసెను, స్త్రీలన్ మువ్వురనుఁగూడి, చెలువు దలిర్పన్. ౨౧

గీ. అన్యకాంతాభిరతిమాని, యాత్మయందుఁ, బార్వతీపతిపూజాప్ర, భావమునను
విగతసర్వాఘుఁడగుచునవిధి చెలంగె, డె దకునననిందుకొనినయా, నందమునను.

వ. అంత నొక్కనాఁడ కమలగర్భుండు సరస్వతితోడఁ గ్రీడించి జగద్ద్రోహకరులును పాపిష్ఠులునైన దైత్యులంగని వారికృత్యంబులు సహింపక కోపంబున నాత్మజులని యోచక వారిని సంహరించి తద్దోషపరిహారంబు కొరకు సకలపాప నివృత్తింబయిన శ్రీకాళహస్తి నగరంబునందుఁ శంకరుం బూజించి విముక్తాఘుండగుచు సరస్వతీసమేతుండై యచ్చతురాననుండు సనాతనంబైన సత్యలోకంబునకుం జనియె వెండియు. ౨౩

——* కుమారస్వామి బ్రహ్మను కారాగృహమున బంధించుట. *——

మ. చతురాస్యుం డొకనాఁడు రౌప్యగిరికిన్, సర్వేశుసేవింపఁబో
యితదాజ్ఞం గొనిగ్రమ్మరం జనుచు, నందేస్వేచ్ఛఁ గ్రీడించునం

చిత్రచారిత్రుని షణ్ముఖుం గుహుని, చూచిచూచి నట్లునమస్కారో
ద్ధతిగర్వంబునఁ బోవశంభుసుతుఁడ, త్యంతంబు కోపంబునన్. ౨౪

ఆ. పద్మగర్భుఁ బిలిచి ప్రణవార్థమెట్లను, నుడువుమనుడుఁ జిక్కి, నుడువకున్నఁ
దనదుముష్టిశిరము దాడనఁ జేయుచు, నాక్షణంబునందు, నబ్జభవుని. ౨౫

క. కారాగృహమున నిలుపుచు, నారూఢిగఁ బూర్వమట్ల, నఖిలజగంబుల్
భూరిస్ఫురణ సృజించెను, గౌరీతనయుండు తనదు, కౌశలమొప్పన్. ౨౬

క. ఆవృత్తాంతంబు మహా, దేవుఁడు విని నవ్వుకొనుచుఁ, దిన్నగ తనయున్
రావించి ప్రియము చెప్పుచుఁ, గావించెను బంధముక్తుఁ, గంజాతభవున్. ౨౭

వ. అంతన విధాత సాఘొచ్చిన ప్రియుండగు స్కందునకుఁ బ్రణమిల్లి గాంచీ పురం
బునుం జేరి. ౨౮

గీ. అందునేకామ్రనాథుని నతిశయముగ, బూజఁ జేయుచు తన పేర, భూరిమహిమ
నెలగ లింగ ప్రతిష్ఠను జేసి భక్తి, నఖిలదోషవినిర్ముక్తుఁ, డయ్యె నజుఁడు. ౨౯

వ. అంతఁ బూర్వమట్లన స్వాధికారంబుఁ బూనుచునుండె. ౩౦

——* శివుండు బ్రహ్మకు తనతాండవమందు తాళములు వాయింప ననుజ్ఞ నొసగుట. *——

క. నీలాద్రిఁ జేరి యందును, నీలగళుం బూజఁ జేసి, నిశ్చలభక్తిన్
ఫాలేక్షణుఁ డాకమలజు, మోలిం బ్రత్యక్షమగుచు, భూరికరుణతోన్. ౩౧

క. నీవాంఛిత మేమనుఁడు, దేవుని వచనంబుఁ వినియు, దివిజాగ్రజుఁడున్
సేవలబద్ధాంజలియై, నే వేడెద వరమొసంగు, నెమ్మి కృపాబ్ధీ. ౩౨

క. మునుఁ బూజఁ జేసి నిన్నును, వనజాక్షుఁడు నీదు నటన, వైభవమరయన్
ఘనమహిమ భవత్సన్నిధిఁ, దనరఁగఁ బటహాదివాద్య, ధార్మికుఁ డయ్యెన్. ౩౩

క. తాళికనయి నీదు తాండవ, వేళను నీదండనుండ, వెన్నునియట్లన్
మేలుగ ననుఁ బ్రోవుము గణ, కోలాహలములకుఁ జేర, గూఢము మోలన్. ౩౪

క. వేరే తావక నృత్తం, బారయుమఁడి నాకశక్య, మతిభీకరమై
వారించి వేత్రహస్తులు, చేరఁగనీరంచు నేమి, చెప్పెడి దింకన్. ౩౫

వ. ఇట్లు పలికిన. ౩౬

క. నాళీకభవుని వచనము, నాలించి మహేశ్వరుండు, నప్పుడు కృపతోఁ
దాళంబొసంగిన లువకు, నాళాగునఁ జనియె శంభుఁ డంతర్హితుఁడై. ౩౭

క. అది మొదలు శివుని సన్నిధి, వదలక కమలజుఁడు తాళ. వాద్యధరుండై
యెదుట మహానటునటనము, ముద మొప్పఁగ గనుచు లోక, ములు బొగడఁగన్.

——* బ్రహ్మ తన లోకంబున శివునిబూజించి యాతనికి సారధి యగుట. *——

గీ. బ్రహ్మలోకంబు నందుచు, బ్రహ్మ యతఁడు, శంకరుని బూజ సల్పిన, సంతసమున
నతనికిఁ బ్రసన్నుఁడై బల్కె నళిక నయనుఁ, డాననంబున జిరునవ్వు, లంకురింప.
క. నీ కేమి వాంఛితంబది, నాకుం దెలియంగఁ బలుకు, నాళీకభవా!
చేకూర్తు ననుచు వినినవా, ణీకాంతుం డనియె వినయ, నిపుణుండగుచున్. ౮౦
క. నీవు రథారూఢుఁడవై, దేవీ సహితముగ నున్న, దేవేశు నినున్
సేవింప వాంఛ యయ్యెడు, భావంబున నాదు విన్న, పంబును వినుమా. ౮౧
క. నందిప్రముఖ గణేశ్వర, బృందము వేత్రములు పూని, బెదరింపఁగ నా
సందడిలో నినుగనియు, నందింపగ దుర్లభంబు, నాకు మహేశా! ౮౨
క. నీ సారథినై యుండెద, నీ సన్నిధిఁ బాయ కెపుడు, నిరవధిక సము
ల్లాసముతోడను నాపుఁడు, భాసుర కృప నట్లొసంగె, భర్గుం డెలమిన్. ౮౩
వ. అంతఁ బరమేశ్వరుండు తిరోహితుండయ్యె. అది మొదలు భవశివునకు రథసా
రథ్యంబుం బొంది ప్రస్థాన సమయంబున వేదాశ్వ చోదకుండై యుండెనంత.

——* బ్రహ్మ శివుని వలన విష్ణుమూర్తిని మ్రింగి గుదమునుండి వదిలిపెట్టు సామర్థ్యము నొందుట. *——

క. రజతాద్రి శిఖరమందును, నజుఁడు మహాదేవు భక్తి, నర్చించి స్పృహ
ధ్యజుఁడతఁడు ప్రసన్నముఖాం, బుజుఁడగుచో భూరి వినయ ముం జెలువొందన్.
క. జలజాక్షుని తోడ జగం, బులు నన్ని గ్రసించియుదర, మున నిడు శక్తిన్
గలుగను నపాన మార్గము, వలన న్నిర్గమము గలుగ, వరము న్వేడెన్. ౮౬
వ. ఇట్లు మహాదేవుని బ్రార్థించి వరంబుం బొంది పితామహుండు పూర్వంబున
మధువిరోధితో విరోధించి భువనంబులతోడ నతని మ్రింగి మగుడి లోకంబుల
చేత బ్రార్థితుండై యపానమార్గంబున విడచిదొంటి యట్ల జగంబుల సృజించె
నీశ్వర శాసనంబున. ౮౭

* బ్రహ్మ శంకరుని పూజించి యసత్యదోష విముక్తుఁడై పద్మాసనమును హంసవాహనము నొందుట. *

క. జగతి మహా లింగాకృతి, యగు నీశ్వరు నూర్ధ్వభాగ మరసితి నని యా
ఖగవాహను మ్రోసుచు పృథ్వి, నగు నా దోషంబుఁ దొలఁగ, నజుఁడరుణాద్రిన్. ౮౮

క. పురహరుఁబూజ యొనర్చుచుఁ, బూతాత్ముండై సమస్త పాపచయంబున్
పరిహృతముఁ జేసిపూర్వము, సరణిన్ జగములు సృజించె, జాగ్రన్మతియై. ౪౯
శా. శ్రీశైలంబున ధాతపూర్వమున గౌరీనాథుఁ బూజింపఁడే
వేసుండా తనకిం బ్రసన్నుఁడయి నీయిష్టార్థ మేమీ? యనన్
సౌశీల్యంబున హంసవాహనము స్వచ్ఛంబైన పద్మాసనం
బాశాస్యంబని వేఁడ నట్లనెమనో జారాతి యిచ్చెన్ గృపన్. ౫౦
వ. అట్లొసంగి హరుం డంతర్హితుండయ్యె. విధియు విబుధులతోడ బ్రహ్మలో
కంబుంబొంది సుఖియై వసించె. ౫౧
క. చతురాననుండు వెండియు, శ్రుతిపురి విధ్యాపకేశ్వరుని పూజతోఁ
బ్రీతుఁ జేసి యతనివలనన్, శ్రుతులన్ సాంగముగ నేర్చె, సూక్ష్మమతీనన్. ౫౨
వ. తమక్తంబైన కర్మంబెసంగి సచరాచరంబగు నీజగంబుల సృజించె నంతయు.

——* శివుండు బ్రహ్మప్రార్థితుండై యాతని యస్థికపాలంబుల ధరించుట. *——

గీ. ధరణినాకనాఁడు దొల్లి పితామహుండు, హేమకూటాచలంబున, నీశ్వరేశు
నొకరలింగంబునందు విధ్యుక్తముగను, బూజగావించి వరమును, బొసఁగ వేఁడె.
వ. దేవా యేను జన్మమృత్యుభయార్దితుండనై పరాంతకాలంబునందు నెన్నటితో
డ నీచరాచరంబును సంహరించి నీవు హృషీకేశునందుఁ గారుణ్యాతిశయంబు
గనుపడఁ దదీయ దేహంబులైన యస్థిభస్మకపాలచయంబులు భూషణంబు
లుగా ధరించి దాండవం బాడితివిగదా. ఇవ్విధంబుననే సముపస్థితంబయిన
పరాంతకాలంబున నాచరమదేహంబది సంహరించి మద్దేహజంబులైన య
స్థికపాలభస్మచయంబులు నాభరణంబులుగా ధరించి విలాసంబుగా నృత్యంబు
చేయుము. దాననేను గృతార్థుండ నగుదు. ఇటమీఁదట పునర్జన్మంబు లేదు
తృతీయ నయనానల సంభవంబైన మహాశ్మశానంబు నొంది త్వదంగాభ
రణ భసితుండైన వానికిమగుడి జననంబు కలదో? కో? యని జటాస్పర్శనంబు గ
లిగిన గంగ యందు సస్థిభస్మంబు లిడినమాత్ర నెవ్వానికేని ముక్తి గలుగు. నీదే
హాగతంబయిన యస్థి ముక్తిప్రదంబని యేమి చెప్పవలయునని వేఁడిన యప్పు
రించి వచనంబు లంగీకరించి యనంగవైరి తిరోహితుండయ్యె. ౫౫
క. అంతట పద్మభవుండును, సంతుష్టమనస్కుఁ డగుచు, సమయనిరీక్షా
చింతం జేయుచు నుండ, ప్రాంతముచను దెంచె శంభుఁ, డత్తరి విధిని౯. ౫౬

వ. సంహరించి తదస్థిమాలికావిభూషణుండై యమ్మహానటుండు నటించె. తనదు
పరమభావంబును స్వాతంత్ర్యంబును దలంచుచు నివ్విధంబున బరమేశ్వరుండు
పరమేష్ఠి ననుగ్రహించి నెంతయు. ౫౭

క. ఈరీతి బ్రహ్మ శంభుని, నారాధనఁ జేసి పొంది, నట్టివరంబుల్
ధారుణి గణింప శక్యమె, నేఁకినాచే నొకింత, నిది చెప్పఁబడెన్. ౫౮

—* ఇంద్రుఁడు శచీదేవిని స్వర్గాధిపత్యము మొదలగువానిని శివపూజవలనఁ బొందుట. *—

క. స్వాభీష్ట ఫలావాప్తికి, వైభవమెసగంగ దేవ, వల్లభుఁడు భవా
నీభర్తకు నొనరించిన, శుభభవ్య సపర్యలెన్న, నలవియె జగతిన్. ౫౯

వ. నాయెఱింగినవి కొన్ని వివరించెద వినుండు. ౬౦

మ. బలదైతేయుని ద్రొవ్వణంపమును శం, భచ్ఛౌర్యధుర్యంబు వే
ల్పులఁ జేఁ దుర్వ్వని కాళహస్తి నగరంబుం జేరి యయ్యీశ్వరుం
బలు నారాధన జేసి తత్కరుణ సాప్రత్యర్థినిం గూల్చెఁ ద
త్కలుషంబున్ జననంద శంభుఁ భజనన్ ధన్యాత్ముఁ డయ్యెంగడన్. ౬౧

శా. దూర్వాసుం డొకనాఁడు పూర్వము మహా, దుర్వార కోపంబునన్
గీర్వాణేశ్వరు నిన్ శపింపఁగ దొలంగెన్ సంపదల్ తోనేక
ల్పోర్వీజంబులు కామధేను మణులున్ బోద్యద్గ జాశ్వంబులున్
సర్వంబుం జనఁదా దరిద్రుఁడగుచున్, శక్రుండు ఖేదంబునన్. ౬౨

వ. స్వర్గంబున నుండి భీతుండై దారిద్ర్య దుఃఖ సంతప్తుండగుచు వృద్ధాచలంబు
నుం జేరి వృద్ధశ్రవుండు నమ్మహేశ్వరు నారాధించి తత్ప్రసాదంబున మగుడి
నైరావతంబు నుచ్చైశ్శ్రవంబును కల్పకంబులును గామధేను చింతామణులు
ను స్వారాజ్య లక్ష్మియును సముద్రిగతంబులైన నివియన్నియు బూర్వంబట్ల
పొందెనంత.

ఉ. మానుగ నొక్కనాడు మహిమండలి, గౌతమ మౌనియల్కతో
యోనిసహస్ర యుక్తమయి, యుండగ దేహము వజ్రపాణి నెం
తేని శపించి నంజగతి, నిందితుడై కడులజ్జ చేతఁ గా
శీనగరేశు విశ్వపతిఁ, జేరి వినిశ్చల భక్తి నొప్పగన్, ౬౩

క. ఆరాధనఁ జేయుచు నప, చారము లలరంగఁ బాకశాసనుఁడు భవా
నీరమణుని సత్కృపచెలు, వారసహస్రాక్షుఁడయ్యె నపయశ మణఁగన్. ౬౪

వ. మఱియుఁ గేదారంబున నయ్యింద్రుండ నేక కాలంబు పరమేశ్వరు నారాధించి పౌర్వదేహంబును, చ్యుతంబైన స్వర్గాధిపత్యంబును దదనుగ్రహంబునం బొందె.

క. కాంచీపురి పుత్రార్థము, చంచల భక్తిం బలారి, శంకరు నారా
ధించి జయంతుని తనయుని, గాంచుచు సంతోషమునను, గడు చెలువొందెన్

క. కమలాల యంబునందును, సమరేంద్రుం డొక్కనాడు, హరుచరణాంభో
జములారాధించుచుమే, ఘమువాహనముగను బొందె, గామిత మెసగన్.

వ. ఉచ్చైశ్శ్రవంబను నశ్వోత్తమంబును పరమేశ్వరు గృపంబడసె మఱియును.

శా. క్షోణీమండలి పుండరీక పురముం, సొంపొందగాఁ జేరి గీ
ర్వాణాధ్యక్షుఁడ ఖర్వవిక్రముఁడు పూ, ర్వంబాదు సర్వేశు శ
ర్వాణీ వల్లభుఁ జేరి భక్తి చెలువా, రంద త్ప్రసాదంబునం
గాణాపత్యము గాంచె యంతమున న, క్కైలాస మొందెంగడున్. ౭౦

క. సురపతి మఱియున్ యట్లన, యరుణాచల మందు శివుని నర్చింపుచుఁ ద
త్కరుణ శచీ కన్యఁబొందెను, గరిమన్ రంభాది దేవగణములతోడన్. ౭౧

క. ఈకరణి సురవేంద్రుడు, శ్రీకరముగఁ జేయునట్టి, శివపూజలలో
మీకేను కొన్ని నుడివితి, సాకల్యము గాను జెప్ప, శక్యమె నాకున్. ౭౨

—* సూతుఁడు తక్కిన దివిజులు శివపూజ వలన నొందిన ఫలంబుల మునులతో వచించుట. *—

క. ఈరీతి నితర దివిజులు, నారాధనఁ జేసి యీశ్వరా నుగ్రహమున్
ధారుణి గాంచిన వారిని, సారెకు వినుపింతు వినుడు, సన్మును లారా. ౭౩

సీ. పూర్వ మర్కుఁ డొకండు పుణ్యత మంబులౌ నా శివక్షేత్రంబు లందు భక్తి
హృత్పద్మగతుఁడగు నీశాను నెంతయు నర్చించి తదనుగ్రహంబు వలన
స్వశరీర కుత్సిత వక్రత జర్ఝరతలు మాని దివ్యమౌతనువుఁ బొందె
వేరొక భానుండు, వీరభద్రోత్పాటనంబులైనట్టి నేత్రములు మున్ను

గీ. దక్ష యాగమునందు విచక్షణ తను, జంద్ర శేఖరు చరణాంబుజాతయుగళి
పూజనంబులు గావించి పొందెనుగుడి, హరుసపర్యాప్రభావమే, మనగవచ్చు.

క. రవి వేరొక్కఁడు దక్షుని, సవనంబున భగ్నమగుచు చనుదంతంబుల్
శివపూజఁ జేసి తత్కృప, సువిదితమౌగముగుడిఁ బొందె శుభము చెలంగన్ ౭౪

క. మునిపత్ని సమాగమ, మున, జనితంబగు నఘము దొలఁగ శంభు సపర్యా
ఘనమహిమఁ జేసి, సవితృం,డును వేరొకఁ డెలమి నిజమనో, రథ మొప్పన్.

క. ఛాయా సంగమ దోషము, బాయఁగ శివపూజ సల్పి, పరగరవి యొకం
డీయోజను మదిబొందిరి, శ్రేయం, బాదిత్యు నిందు శేఖరు పూజన్. ౭౭

గీ. చంద్రముఁడు సాంద్రపూజాని,తాంగ్రఁడగుచు,దక్షశాపవి ముక్తిని దనరెధరణి
వీరభద్రపదా ఘాత,భూరిరుజయు, దొలఁగఁ బ్రియ మొప్ప సామ్యాని తన
యుగనియె. ౭౮

క. ధరణిం దిక్పతులందరు, హరునిం బూజించి సుతుల, నైశ్వర్యంబుల్
బరగన భీష్టార్థంబులు, గరిమం గాంచి రవిఘాత, కల్మషులగుచున్. ౭౯

గీ. వసువు లెనమండ్రుశివపూజ,వలనగాంచి,రఖిలవాంఛితములునిర,స్తాఘులగుచు
యశ్వినులుబొందిరనఘుతనఖిలకామి,తములుశ్రీమహేశ్వరుపూజనమునసువ్వె.

క. ఏకాదశ రుద్రులు మఱి, శ్రీకంఠు సపర్య సలిపి, చింతిత ఫలముల్
ప్రాకటముగఁ గాంచిరినా,నాకలుషంబులు, దొలంగి, నగదస్విక్రపన్. ౮౦

క. శస్త్రత సప్తఋషులు వి, ధ్వస్త సమస్తాఘులగుచు, వాంఛిత ఫలముల్
విస్తుల తగనిరి మూర్ధ, న్యస్త కళాధరుని పూజ, నంబున నెలమిన్. ౮౧

వ. మఱియు నుత్తాన పాద తనయుండు ధ్రువుండును సూర్యాదినవగ్రహంబులు
ను సప్తవింశతి తారకలును మేషాది రాసులును, విష్కంభాది యోగములు
ను,శకునాది సప్తకరణంబులును, విద్యాధర గంధర్వగరుడోరగ యక్షరాక్ష
సిద్ధగుహ్యక కిన్నరకింపురుషులును,పిశాచంబులును,ప్రహ్లాదపూర్వకదైత్య
లును, పక్షి గణంబులును, స్థావర జంగమంబులును, తక్కినజీవ జంతుల
న్ని గలవన్నియుఁబర్వతంబులు సముద్రంబులు గంగాది నదులును,వశిష్ఠాదిబ్ర
హ్మ ఋషులును,నారదాది దేవ ఋషులును, సకల బ్రహ్మాండంబులు నావర
ణంబులతో డలింగమూర్తియు సనాతనుఁడైన దేవదేవు నారాధించి పరమతప
పదంబులు బొంది స్వాభీష్టంబులు వడసి దురితంబులు బాసిపర నిన్వృత్తిని ౮౨
బొంది రెంతయు.

——* విద్యాన్మాలి తారకాక్ష కమలాక్షులు నిశ్శేషించబిమ్మని బ్రహ్మ నడుగుట. *——

శా. పారప్రజ్ఞుడు నొక్కడొక్కడె,ధరన్ సర్వేశుఁ బూజించి త
త్కారుణ్యంబును గాంచధన్యుల చరిత్రం జెప్పితిన్ సంఘమై
యారాధించి సుధాంశు మౌళిని విఘాతానిష్టులై యిష్టముల్
శరం గొల్చిన వారి బల్కెడనుదంజల్లన్ మునం బెంతయున్. ౮౩

క. మునుపురములు మూడును జె, ల్వొనరంగ ధరిత్రి, యందయో రాజతకాం
చన నిర్మితమై త్రిదివం, బున భూమిని గగనమధ్య. మున నివసించున్. ౮౫

వ. ఆ పురంబులందు తారక సంభూతు లైన విద్యున్మాలి తారకాక్షు కమలా
క్షు లను మువ్వురు మహాసురు లరువ దారుకోట్ల సురులతోడ లీలామాత్రం
బున సురల జయించి త్రిలోకంబులు బాధించి రెంతయు ౮౬

గీ. ఆత్మసంరక్షణము మానియధిక నిష్ఠ ఘోర తరముగ చతురాస్యు గూర్చివారు
తపమొనర్చిరి తత్తపోద హనకీల, ముజ్జగంబులు దగ్ధమై పోయెనపుడు. ౮౭

మ. అమరేంద్రాదులు వెంబడిం గొలువహం సారూఢుండై భారతీ
రమణుండా శ్రితభక్తవత్సలత మీ, రక్ బ్రోలనే తెంచుచో
ప్రమదం బొప్పంగ నప్పలాదు లపుడ, ర్ఘ్యపాద్యాసనం బూజసే
సిమహా భక్తిఁ దలిర్ప వేడిరి దయా, శీలుండవై మాయెడన్. ౮౮

వ. ప్రసన్నుండ వైతివి. మాకు నిత్యత్వంబు దయ సేయుము. మీకుఁ బ్రణామం
బుఁ జేసెద మనవు డప్పద్మ జుండు వారల కిట్లనియె. ౮౯

—* బ్రహ్మదేవుడు నాకు లేని నిత్యత్వంబు మీకీయలేనని పల్కి వరంబొసంగుట. *—

శా. నాకున్నిత్యము గల్గెనేని వరముం, దానిత్తు నిత్యత్వమున్
మీకుం గోరగరాని కోర్కె యడుగన్నే నీయశక్తుండనే?
లోకం బాదును సత్యుఁడీశుడని బల్కున్వేద ముల్గావునన్
మీకామ్యార్థము వేఱె వేడుమన నెమ్మిన్ ధాత వాక్యంబులున్. ౯౦

క. ఆలించి కడుపరస్పర, మాలోచనఁ జేసి మువ్వుర సురవరేణ్యుల్
నాళీకజుతోఁ బలికిరి, ఫాలస్థలి బద్ధపాణి, పంకజు లగుచున్. ౯౧

వ. దేవా నిత్యత్వ సదృశంబైన వరంబును గోరెదము. మా మువ్వురు సోదరులకు
స్వర్ణ రజతలోహ నిర్మితంబులై భూమ్యంతరిక్ష స్వర్గంబుల నివసించు నట్టిమూ
డు పురంబులు కటాక్షించ వలయు నదియును. ౯౨

మ. క్షణమాత్రంబున వేయునేండ్లు తుదనున్, సంయోగమై కూడనా
క్షణమందొక్కట ధన్వియొక్క శరమున్, సంధించి మామూడు ప
ట్టణముల్ ద్రెళ్లఁగఁ జేసెనేని చలమం,టన్ వాఁడె మామృత్యువై
యణ పందమ్ముల నిట్లు గోరెదము నిత్యత్వంబుతో సాటిగన్. ౯౩

వ. మఱియు ననసదృశంబైన నైశ్వర్యంబును మహత్తరంబగు శౌర్యంబును పు

రంబులకు నిచ్చాను రూపసంహారంబులుగలుగం జేయవలయుననిట్లు వ
రంబు లడిగిన యవియెల్లను సంగివిధాత సత్యలోకంబున కుంజనియె నావృ
త్తాంతంబు వినియు. ౯౪

క. త్రిదశులు భయమున డాగుచు, జెదరెడపై దేయులెల్ల, జెందిరి ప్రమథం
బొదవంగ దారకేయుల, పదపడిగాను కలుగొంచు బాంధవసరణిన్. ౯౫

క. అన్యాదృశ సుందరులగు, కన్యకల నొసంగి తాము, గ్రక్కున భుక్తిచే
జన్యప రంజితులగుటయు, దైన్యంబు నవెలి పిరంత, దనుజేశునకున్. ౯౬

వ. అంత. ౯౭

—* మయుండు శివుం బూజించినసర్వబాధలునశించునని యసురులతో వచించుట. *—

క. మాయానిపుణుండు మయుం, డాయసురుల తోడగూడి, యాలోచనమున్
జేయుచు తక్షణ మందు మ, హీయః ప్రౌఢిమ నెలంగనిం పెసగంగన్. ౯౮

వ. కలధౌత కాంచన లోహమయంబులగు పురంబులు మూడు సృజించి యం
దు నవరత్న విరాజితంబగు గృహంబులు గోపురంబులు మణిమందిర తోర
ణంబులు విశాలంబులగు రాజవీథులు కేళికోద్యాన కాసారంబులు నిర్మిం
చె నంతయు. ౯౯

క. ఆనగరంబులు కనుగొని, దానవ వసులవును నిఖిల, దనుజుల తోడన్
మానుగ సంస్తుతి జేయుచు, నానందపయోధి దేలి, రందఱుపరగన్. ౧౦౦

వ. అంత నద్దానవేంద్రునకు మయుం డిట్లనియె. ౧౦౧

క. పురములు వెయ్యేండ్లకు తుద, నరయగ సంయోగమైన, నాక్షణ మందున్
శరమొకటి చేత నొక్కండె, హరియించిన యపుడు మీకు నంత్యము గలుగున్

వ. మఱియేమి దలంపక పద్మగర్భు నడిగి వరంబు గాంచితి రిదియేమి బుద్ధి కౌ
శలంబు. ౧౦౩

క. లోకంబుల వేదంబుల, శ్రీకంఠు డుషిప్రశంసతు, స్థిరధన్యాయనా
మీకు స్వనబడదో కో యా, లోకేశ్వరుం దలపరాత్మలో మీ రేలా?. ౧౦౪

వ. అతండు జగత్పతియుం భక్తాభక్త జనంబులందు సముండును దిగ్నాయు ధుం
నుననిపేరంబు లందు పతిత్తురు నియమంబున తత్పూజ యెల్లరకుం జేయ
వలయు. ౧౦౫

క. వ్యాధులు దొలఁగు శాత్రవ, వేక్షలు మానుఁ సమస్త, విఘ్నములణగుఁ
బాధింపవుగ్రహములు, నాథాఢ్యతుఁడై ననుశివుండు, రమణీయముగాఁ. ౧౦౬

క. మీరలుమరి పూజింపుఁడు, యాగ్రని లింగమూర్తిఁ, యందును భక్తిఁ
జారుతరంబులు నగునుప, చారంబులుదనరబంధు, సంఘముతోడఁ. ౧౦౭

వ. శ్రియంబకుండును, పుష్టి వర్ధనుండును, సర్వ జంతువులకు భుక్తి ముక్తిప్ర
దుండును, జగన్నాథుండును, లోక శంకరుండగు శంకరునిల్లు భక్తి భావంబు
నఁ బూజించిన మీకునైశ్వర్యంబులు ప్రవృద్ధంబగు. విజయంబు కరస్థితం
బగుచుండు. నేను ప్రతిజ్ఞఁ జేసితినని నయువిపాక్యంబు లంగీకరించి. ౧౦౮

——* దానవులు లింగముల పూజించి యైశ్వర్యంబు లొందుట. *——

క. లింగంబులఁ బూజింపను, సంగుండనిమయునినటుగ, క్షణమాత్రమునఁ
లింగములఁజేసి యాతఁడొ, సంగెనుప్రత్యేకముగను, శక్రారులకుఁ. ౧౦౯

గీ. భస్మరుద్రాక్షములుదాల్చి, పరమపవిత్ర,శివపదములు రాజిల్ల, స్వాంతమునను
తారకేయులువివిధోప చారములను, భర్గుపూజించిరుత్సాహ, భరితులగుచు.

క. ఆవిధమున శైవవ్రతులై విద్యున్మాలితార, కాక్షుఁడు ఘనశౌ
ర్యావహులఁడగు కమలాక్షుఁ, డావిశ్వేశ్వరు భజింపఁ, నానందముగఁ. ౧౧౧

వ. అదిగని ప్రతిగృహంబున నసురులు భస్మరుద్రాక్ష భూషిత దేహులు విజితేం
ద్రియులు స్వాధ్యాయ నిరతులు తపోదగ్ధ కల్మషులు నగుచు నమ్మహేశ్వరు
ని లింగమూర్తియందు బూజింపం దొడంగిన నైశ్వర్యంబులు నభివృద్ధంబుల
య్యె వారికి. ౧౧౨

సీ. మందిరారామ సంభవము లౌతరువులు గల్పవృక్షంబుల, కరణిపొల్చె
గోష్ఠంబులందలి, గోగణం బెల్లను, కామధేనువులట్ల, గరిమఁజెలఁగె
ప్రాంగణస్థాపిత, ప్రస్తరంబులు నెల్ల, చింతామణులయట్ల, జెలువుసంగె
శంఖాది నిధులును, సన్నిధిబాయక, ప్రత్యక్షముగనిల్చె, భవ్యముగను

గీ. నృత్యగీత వినోదముల్, నిండియుండ, పరగనిత్యోత్సవంబులు, భాసురముగ
మంగళంబులఁ జేకూరె మహిమమీర, నెల్లవారికి శివపూజ, వలననప్పుడు.

సీ. రథగజాశ్వంబులు, రమణీయతరలీల, నెక్కి యూడగఁ బోము, రొక్క వేళ
హృద్యంబులైనట్టి యుద్యానవనములను, నొప్పుగా విహరింతు, రొక్క వేళ
కేళికాసరసులఁ గ్రీడింపసఖులతో, నుత్సాహమునుగాంతు, రొక్క వేళ
ఘనసదీనదములు గనుగొనఁ జేగుదు, రుత్కంఠతోడుత, నొక్క వేళ

గీ. సుందరీజనములతోడ సొంపెసంగ, రతులఁదేలుదు రొకవేళ, సతులమహిమ
నిట్లు స్వేచ్ఛావిహారంబు లెసఁగ మెసఁగ, బ్రొద్దుపుత్తురు దానవ, ముఖ్యులెలమి.

వ. మఱియు నప్పురంబులతోడ, నెందెందు నిచ్ఛ బొడమును నందందఁ జేరఁగి సూ
ర్యచంద్ర మండలంబుల నక్షత్ర మండలంబున బ్రహ్మలోక విష్ణు లోకంబుల
సురేంద్రలోక దిక్పాలక లోకంబులందును నంతటంతటఁ గ్రీడింతు రంతయు.

ఆ. అట్లువిహృతి సలుపునాదానవేంద్రు, లక్రిందనుండుజనులు, మఱిందిరవును
భయముఁబొందిమదిని ప్రతిమార్గమందు, సనజముకుందముఖ్యులనుసురలెల్ల

వ. తమలోకంబులు విడచి మహామేరు శిఖరింబోయి పరస్పరం బాలోచించి.

*విష్ణువు, రాక్షసులు శివపూజవలనను, వారిభార్యలపాతివ్రత్యమువలనమనక జేయులనిసురలతోఁ జెప్పుట

క. పురదానవు లీముప్పురు, వరగర్వితులగుచు మనకు, వధ్యులుగారే
కరణిని నన్పుడు సురల, న్వీక్షింపుచు నవుడుచక్ర, పాణియుఁబలికెన్. ౧౧౮

క. శివపూజా పరులైరదా, నవవరులిట్లున్నతటి, మనకు సాధ్యులుగా
రవిజేయులు లింగార్చన, మవనిన్గావింపుచుండు, నట్టిమహాత్ముల్. ౧౧౯

క. ఆయసురేంద్రుల కాంతలు, పాయనిపతి భక్తిచేత, పాతివ్రత్యా
బేయెడలవదలకుండు, రజేయులుమది సతులమహిమ, చేతను వారల్.

క. అనవుడు వేలుపు లందరు, దనుజారింజూచి యనిరి, దానవులమనం
బును భక్తిహీనమైనను, ననవరతము నయుని వచన, మూలించికడున్.

వ. శివార్చనంబు వారు సలుపుదురుఁ భక్తిహీనార్చనంబు శివునకు ప్రియంబుగా
దు. కావున మనము నీశ్వరు నారాధించి యాశ్వరాజ్ఞా సంభూతు లయిన భూ
తంబులచేత వారలజయింతఁ మవశ్యంబనిన నద్దేవతలకు హరియిట్లనియె ౧౨౨

క. వారలుపొందిన వరములు, మీరెరుగరు బాణమొకటి, మేదినిగూలన్
వారిజగర్భుని వరమటి, వేరేనాశంబు లేదు, వీరికిధరణిన్. ౧౨౩

వ. యాగస భూతంబులగు భూతంబులచేత హానియగుననుట వృథా జల్పంబది
యనిన హరికి సురలిట్లనిరి. ౧౨౪

గీ. ఎవ్విధంబున నైనను నీశ్వరాజ్ఞ, యాగసంభూతమైన, భూతాళిచేత
దైత్యులజయించి యేముస్వస్థానములను, బొందెదమటంచు మాకును,
బొడమె బుద్ధి. ౧౨౫

వ. ఇట్లు హరిప్రముఖులగు దేవతులాదటు వాలోచించిరంత. ౧౨౬

గీ. అమరులనుబిలిచి హరితోనచ్యుతుండు, శివుజయప్రదుఁడలచుచుఁ జిత్తమందు
మంత్రములచేత నుతియింప మహితబల, సమేతములుబుట్టెభూతసం, ఘాత
మపుడు. ౧౨౭

—* శివుండు భూతముల దానవులమీఁదికిఁబంపుట. *—

క. హరుఁడాభూతగణంబుల, నరయుచునతివేగమునను, నాజ్ఞాపించెన్
పురములపైఁజనిదానవ, వరులన్ భక్షించిరండు, వారణలీలన్. ౧౨౮

వ. మఱియు నందలి యసురగణంబుల నెల్ల గబళింపుఁడు పొండనియీశ్వరుం
డాజ్ఞాపించిన నవియు నప్పురంబుల చెంతకుంజని భూతి రుద్రాక్ష ధారులు
ను శివపూజాపరాయణులునునగునసురుల నెల్ల గ్గనుంగొని జయింప సమర్థం
బుగాకపరాఙ్ముఖంబులగుచు మఱియత్సమీపోద్యాన వనంబుఁజేరికపి బృం
దంబు చందంబు నపనసామ్ర ఫలంబులు భక్షింపుచుండె నప్పుడు. ౧౨౯

క. బహుళముగ లోష్ఠదండప్రహరణముల, నసురగణము, భజియించినచో
బహుయుద్ధమయ్యె వారికి, సహరహామని వార్యశౌర్య, మతిశయమొప్పన్. ౧౩౦

వ. మగుడిశివాజ్ఞను భూతలంబులు బురంబులు మెచ్చినయసురులుగని మనంబు
న నివియసురల చేష్టితంబులని దలంచి దేవలోకంబునకుం బోయిసర్వస్వంబు
గొల్లలాడి నిలిపతండంబులఁ జెండాడిరంత. ౧౩౧

క. దితితనయుల చేతఁబగా, జితులగు నుండివిజులెల్ల, శీఘ్రమమామేరు
క్షితిధరమునఁ జేరిరమా, పతిసన్నిధిఁ బల్కిరధిక, భయపీడితులై ౧౩౨

—* గణపుంగవులు బృందారకుల గేకలుపెట్టకుండుడని కొట్టుట. *—

వ. అంతముకుందుండు బృందారకబృందంబుల తోడమహేశ్వరునకు విజ్ఞాపనం
బు సేయ కైలాసంబున కరిగి ద్వారంబున ద్వారపాలకులకుం బ్రణమిల్లి మ
హాదేవుని దర్శనంబునకు సమయంబెట్లనియడిగిన. ౧౩౩

క. సమరముగాదిది మీకును, కుముదాప్తకిరీటుఁజూడఁ, గోరికయున్నన్
క్రమమున దర్శనమయ్యెడు, నమరాగ్రణులార! చేయ, నర్చన లిచటన్ ౧౩౪

క. అవలంబామ్మనిగణపుం, గవులనవిని వేరె మనకు, గతియున్న దొకో
యవసరమగు పర్యంతము, నివసింతము మనము నిచట, నేయెటు లొకిన్. ౧౩౫

వ. ఇట్లన్యోన్యం బాలోచించి. ౧౩౬

శా. కూకల్ వెట్టిరి శౌరి నల్వ మొదలుగ్ గుంపైపి లింపుల్ గడున్.
శ్రీకంఠా! హర!, చంద్రశేఖర! శివా!, శీతాద్రి కన్యాధవా!
లోకాధీశ్వర! సత్కృపామహిమ యా, లోకింపు మమ్మాచుబల్.
పైకిం జేతులు నెత్తి దైన్యరవ మొప్పన్ సన్నుతింపం డలిన్. ౧౩౭

వ. అట్లాక్రోశించు హరిబ్రహ్మాది సురలగణ పుంగవులు హసించుచు దండంబుల
తాడించిన. ౧౩౮

** దేవతులే విధముగానైనను రాక్షసుల శివపూజ భగ్నమొనర్చుమని హరిని ప్రార్థించుట. **

ఆ. తాడ్యమానులగుచుఁ దైవతవరులెల్ల, గూతలిడక వరిగి, భీతిచేత
మానసమును జేరి మాధవుతోడను, బలికిరపుడు దుఃఖ, భరితులగుచు. ౧౩౯

క. దేవుని సన్నిధి మనవిం, గావింపఁగ శక్తి మనకుఁ గనపడ దిందుం
డావున నుండిన నోర్వను, పోవం గొట్టుదురు వేత్ర, ములగొను ముఖ్యుల్. ౧౪౦

క. ప్రహారణము లోప్ప లేమికి, బహుతరమగ గాకలిడక, నృపద్వారములన్
విహితము గాదనమదిలో, తహతహబడి భక్తి నొడఁ, దైవతగణముల్. ౧౪౧

క. మాకొక బుద్ధిం జెప్పుఁడన, నాకమలాక్షుండు బలికె నయకోవిదులౌ
మీకుం దెలియని యున్నదె నాకున్ మదిదోచ దేమి యనన్నడిగినచోన్, ౧౪౨

వ. అనుడు నా సుపర్వులందఱు ప్రత్యేకంబు మనంబుల నిశ్చయించిన తమతమ
మతంబులు సభయందు నచ్యుతునకు విన్నవించిరిట్లు. ౧౪౩

క. సురవైరులు శివపూజా, నిరతులు రుద్రాక్ష దాము, నిర్మలభూతి
స్ఫురితాంగు లాహితాగ్నులు పరగన్ స్వాధ్యాయ పరులు భాసుర మహిమల్

క. దైతేయుల కాంతలు మఱి, పాతివ్రత్యైక నిష్ఠ, బాయరు మేనన్
భూతియు రుద్రాక్షలలర సేతురు శివపూజ లెపుడు, స్థిరతరభక్తిన్. ౧౪౫

క. వారల జయించ ద్రిదశుల, కేరికి శక్యంబు సువ్వె, యికనున్ నీవున్
యేరీతి నైన మాయం వారల లింగార్చనంబు, వదలింప నగున్. ౧౪౬

వ. అదియైన శివుండు వారల సంహరింప గలండు. నీవట్లు సేయువేని మాకు మేరు
గృహవాసంబె ధ్రువంబగు ననిన దేవతలకు హరి యిట్లనియె. ౧౪౭

క. ఏనును నాయత్నంబున, బూనెద మీరన్న, వచనములు యుక్తముతో
మానుగ నారాధింపుండు, ధ్యానతపోనిష్ఠను, నంతగ సర్వేశున్. ౧౪౭
వ. అట్లు మీచేసిన పూజవలనం బ్రసన్నుండగుచుం బరమేశ్వరుండు సర్వథా దైత్యుల సంహరించు. సందియంబు లేదని పల్కి. ౧౪౮

—* విష్ణువు నారదుని శిష్యునిగా జేసికొని బుద్ధరూప ధారియై దానవుల లింగనిష్ఠను హరింప నేగుట. *—

క. నారదుని బిలిచి శిష్యుండ, వైరమ్మని బుద్ధరూప, మగుచున్ దానున్
వారికంబుర ప్రవేశం బారయ గావించె దాన, వాంతకుం డెలమిన్. ౧౫౦
వ. అట్లు య్యరుపురు. ౧౫౧
శా. మాయా శాస్త్రములన్ వచో, మధురిమన్ మాన్యైక వేషంబులన్
న్యాయాకార చరిత్ర వర్తనల మోహా భ్రాంతులై రాగదై
తేయుల్ తత్సుతులు స్వభూషణ మణీ దివ్యాంబ రాపేక్షలం
డాయం జెంతకు వశ్యులై ప్రియముం బుట్టం జేసి రెంతేనియున్. ౧౫౨
వ. అట్లు మాయామోహాయితు లైనగురు శిష్యులకు నయ్యసుర్యా రంగనుంగొని పూర్వగీర్వాణులు మోహితులై వారలయందు నత్యంత సుప్రీతులగుచు జ్ఞానంబు దొలంగి. ౧౫౩

—— * దానవులు బుద్ధుని చూచి విస్మితులై యాతనివృత్తాంతము నారదున డుగుట. * ——

గీ. ఇమ్మహాయోగి యిచ్చటి కెచటినుండి, వచ్చెనేలాగు నీతని, వర్తనంబు
తెలియంజెప్పుమటంచు నుదితితనూజు, లడిగిరే కాంతమున శిష్యునతనింబిలచి.
క. మాభాగ్యవశత నిటకు మహా, భాగుడు వచ్చుటయుకు, భావహమయ్యెన్
మాభవనంబున కీనవ్వుడుం, నాభృత్యుడునై త్యగణము, నకునిట్లనియెన్.
క. లోకాలోకం బితనికి, ప్రాకటముగు నాసభూమి, పటుగతి భువనా
లోకన కౌతుకమునన, వ్యాకులుండై సంచరించు నతండొక వేళన్. ౧౫౬
ఆ ఎచట మదికి రమ్యమచటనే వసియించు, నాత్మవిద్యమహిమ, నలరజూపు
యుర్వ్విజనుల కితని, యుపదేశ మైనను, గాంతురిష్టములను, గౌతుకమున.
క. వీనితన్మహిమముగొందరు, ననవరతము జుట్టుగొలువ, నందిరి కోసరున్
ఘనతర వస్త్ర విభూషణ, ధనధాన్య వరాంగన లనుతత్క్షణ మందున్. ౧౫౭
గీ. అతనిమాహాత్మ్యమునంబుట్టె నఖిలవస్తు, లిట్లుగానిపోవు వారల, నెరిగియుండి
రేనివచ్చిన యిచ్చవత్తిష్టములను, బుద్ధుడనుమహిమజగ, ప్రసిద్ధిదనర.

వ. అనిపలికిన మఱియు దైత్యులా నారదుని రహస్యంబుగ బిలిచి యాదరంబున

క. ఈతనికిశిష్యులైనను, ఖ్యాతిగలభియుంచు నెక్కొ, కమునాశ్చర్యో
పేతంబగుసిద్ధులునా, దైతేయుల కనిమొనపుడు, దైవతమునియుగ్. ౧౬౧

* నారదుం దసురులకు బుద్ధమహిమ కచించుమోహితులై శిష్యులగుట. *

క. ఈమునివర శిష్యులలో, నేమూ ఘనుఁడసిద్ధులెల్ల, నాకులభించెగ్
వేమరుగను గొనుఁడీనా, సామర్థ్యముటుంచుదైత్య, సంఘముమహాదక్. ౧౬౨

వ. కమండలు జలంబులు గొనిమనంబున ధ్యానించిన నాకుణంబ. ౧౬౩

గీ. జగజ్జగద్బంధువిష్ణువు, సకలసురలు, సంఘమైవచ్చియాచార్య, చరణములకు
మ్రొక్కిచెంగటఁ జేతులుమోడ్చినిలిచి, రంతతదనుజ్ఞగొనిచని, రమరవరులు.

క. స్వమహిమచేతబుట్టిన, యమృతముగ్రోలంగనిచ్చి, యాదటికినభీ
ష్టములెల్లను సమకూర్చుచు, నమరాదులుమోహితులుగ, నతఁడొనరించెన్.

వ. ఇట్లుమోహితులగుచు బుద్ధునకు శిష్యభావంబుఁ బొందఁ బ్రార్థించిన. ౧౬౪

క. నారదుఁడువచ్చి గురునకు, వారలవృత్తాంతమంత, వాక్రచ్చిగురుగ్
ప్రేరణఁజేయుచు శిష్యుల, గారత్నస్థితికిచిక్కు, గావించిరొగిన్. ౧౬౫

* బుద్ధబోధచే నసుర లీశ్వరాచ్చంబు భూతిరుద్రాక్షలు మానుట. *

వ. అంతవారికి బుద్ధుం డుపదేశంబుఁ జేసె యోదైత్యులారా! నన్నుభజింపుఁడు. యేనుబుద్ధుఁడను వేరేజపంబు వలదు. శివస్తవంబు వలదు మత్పూజచేతనే మీకభీష్టసిద్ధియగు నీలోకంబున దృష్టంబెయ్యది యయ్యదియే పరలోకంబు నంగలదు. ఇందులేనిది పరలోకంబునందును లేదు. శివపూజనంబు కార్యంబు గాదు. భూతియుధరియింపం బనిలేదు. రుద్రాక్షబీజంబులేల ధరింప. మిథ్యాభూతంబులు వేదవచనంబులు. ఇవియు సర్వంబును నెవ్వరిచేత పరిత్యజింపంబడునో వారలే మచ్ఛిష్యులు ఇతరంబుగాదు. మచ్ఛిష్యులకే సకలసిద్ధులుసిద్ధించును. ఇతరులకుసిద్ధించదనిన బుద్ధునివచనంబులువిని దనుజులందఱుని వార్చనంబులువిడచి భస్మరుద్రాక్ష ధారణంబులు మాని శివశాసనం బతిక్రమించిరి. అప్పతివ్రతలైన యసుర కాంతలు నారదునిచేత మోహితులై నిరంతరంబు నుచ్ఛావిహారజారాసక్తులగుచు నతని మాయచేత నుత్పన్నంబులగు వస్త్రాభరణంబులు దాల్చి శివాచారంబును విడిచి రహర్నిశంబు పుశ్చలులైరంత బుద్ధరూపుండైన విష్ణుండు నారదుంగని. ౧౬౬

* బుద్ధరూపధరుండగు విష్ణువు మాయామోహితులు కానివారలెవరని నారదునకు వచించుట. *

క. నిశిచరుల స్వస్త్రీయా, వరులై నే యందఱిపుడు, నానిసతులహా
ర్నిశముగ జారాసక్తిని, ప్రకృష్ఠ లకులశీల లగుదు, బరగిరెచెపుమా. ౧౬౭

వ. అనియడిగిన నారదుండు బుద్ధరూపుఁడగు వెన్నునకుఁ బ్రణమిల్లి యసురులం దరుమాయచేత మోహితులైరి. పురత్రయంబునం దొక్కఁడొకండు తక్క నిప్పుడు.

గీ. ఒకఁడు పరమయోగి యొప్పుగఁ బరికింప, బరగ నొకఁడు శీల, పరుఁడనగుచు
మహిమ వెలయు నొకఁడు మరి విరక్తుండును, పాశుపతులలోన, బ్రబలులగుచు.

క. ఉపమన్యుభృగు దధీచులు, తపస్వి మణి కుంభజుండు, ధరణిన్ శివభ
క్తపరాయణు లెన్నగనా, త్రిపురాధ్యులు వారికంటె, శ్రేష్ఠులు దలపన్.

క. ఆముగ్గురు కట్టుబడరా, నా మాయన్ బ్రసతంతులన్ గంధమహా
సామజము చందమనపుడు నామా యాశిష్యవచన, మాలించితగన్. ౧౭౩

* బుద్ధరూపుఁడగు విష్ణువు శివపూజాపరులగు నీముగ్గురితోఁ గలహింపఁదగదని నారదునకు వచించుట. *

వ. హరిభూనంబులోన వారలకుం బ్రణమిల్లి నసురలంగని మీరలు భూతికాము
లై మత్ప్రియశిష్యులై తిరి. శివపూజాపరులగు నీముగ్గురుతోడ గలహింపం
బోవకుఁడీయని పలికి యమ్మహావిష్ణుండు మాయారోచిష్ణుండై యిట్లునంద
ర మోహింపంజేసి స్వాంశంబైన బుద్ధివిమోహకంబగు బుద్ధరూపంబుగాఁ
బ్రతిష్ఠించి నారదుని బిలిచికొని పురత్రయంబు వెడలి. ౧౭౪

* విష్ణునారదులు కైలాసంబెక్క శక్యంబుగాక దోషశాంత్యర్థ మీశ్వరునిగూర్చి తపంబు చేయుట. *

శా. కైలాసాచల మెక్కఁబోవుదు నశక్యంబయ్యె దేవర్షి! కీ
నాశాత్మున కెట్లు నెక్క బలహీనం బయ్యెబో లేకవా
రాలోచించి మనంబులో వసురకా, ర్యార్థంబుదై తేయులన్
శీలభ్రష్టులఁ జేయుదోషమిదియున్ శీఘ్రంబుఁ జేకూరెడున్. ౧౭౫

వ. మఱియు తదీయపత్నుల శైవాచారంబు దొలంగించి పాతివ్రత్య భంగంబు నొందించుటి యిందున సంజాతంబయ్యె నిమ్మహాదోషంబు సందియంబు లేదు. దోషయుక్తులచేత కైలాసం బధిరోహింప శక్యంబగునే యనితలంచి తద్దోషశాంత్యర్థంబు కేశవుం డీశునుద్దేశించి మనంబున నీశ్వరు ధ్యానింపుచు నారదునితోడ తీవ్రంబైన తపంబాచరించిన.

* యీశ్వరుండు ప్రత్యక్షుఁడై మానససరోవరంబున దేవకార్యంబు చేసినదోషంబు పోవునని వచించుట. *

క. అగజావిభుఁడు ప్రసన్నుం, డగుచున్ వారలతోననియె, నమరులకొఱకై
తగుదగదిది యనియెన్నక, దెగితిరి దుష్కృత్యమునకు, దెలివియు లేకన్.

వ. మద్భక్తుల నాచారంబు దప్పించితి రాదోషంబున మీకు కైలాసం బధిరోహింప నశక్యంబయ్యె. దివిజులతోడ మీరలిక మానససరోవరంబునకుం బోయి దేవకార్యంబు జేయుమని పలికి శివుండు తిరోహితుండయ్యె. ౧౭౬

* విష్ణ్వాదులు దేవతలకు దానవులు మాయామోహితులగుటకు కారణంబు చెప్పుట *

క. సురపతిచే సత్కృతులై, హరియు న్నారదునకు దెలిపి, దనుజుల కెల్లన్
సురవైరులు శివపూజా, విరహితులం జేయునట్టి, వృత్తాంతంబున్. ౧౭౯

క. అనుకూలుండయ్యె విధియున్, మనకున్ మయు భార్గవుండును, మరి కలహాంబై
చనిరన్యోన్యము శాపం, బును మూవహిమాద్రికిన్, దపోనిష్ఠితులై. ౧౮౦

వ. అట్లు వారు చనుటం జేసి యద్దనుజులు మనమాయాజాలంబుల బద్ధులైరి. యి
పుడు మనమందరము గూడి శ్రద్ధాయుక్తులమై పార్వతీపతిని బ్రసన్నుం జేసు
కొందమని బ్రహ్మాదులనాదరి సమ్మతింపరచి. ౧౮౧

విష్ణ్వాదులు మానససరోవరంబున చేయుతపంబునకీశ్వరుండు ప్రత్యక్షమై పాశుపతవ్రతంబు చేయుమనుట.

క. మానససరో జలంబుల, మానుగ సుస్నాతులగుచు, మాధవుండును శివ
ధ్యానైక మహాత్ముం, బూని మహారౌద్రిమంత్రి, ముం జపియించెన్. ౧౮౨

వ. బ్రహ్మాది దేవతలును మధుసూదనుం బరివేష్టించి జలమధ్యంబున నూర్ధ్వ
హస్తులై తీవ్రంబైన తపంబు సలిపి రంతయు ౧౮౩

శా. అంతన్ జంద్రకళాధరుండు గణ, వర్యాళితో గొల్వంగడా
గాంతారత్నముతోం బ్రసన్నుడగుచున్ గన్పట్టె నద్దేవునిం
సంతోషంబునఁ జూచి వేల్పులొడలన్ సంజాతరోమాంచులై
నెంతో స్తోత్రము లంఘటించిరి హనో, కీష్టంబులుం జేకురన్. ౧౮౪

వ. ఇందుశేఖరుండు వారలగని. ౧౮౫

క. ప్రాశస్త్యంబొప్ప మీరలు, చేసిన తపమునను బ్రీతి, జెందితి నింతే
పాశుపతవ్రతదీక్షా, కౌశలతం గనుడి మీరు, గామితమొసగన్. ౧౮౬

వ. అని పలుకుచున్న యెడ. ౧౮౭

* పార్వతీపరమేశ్వరులు లీలానటనంబు చేయుచు కుమారునిం దోడ్కొని అంతఃపురంబునకేగుట. *

క. ఆకస్మికముగ ముద్దుగ, శ్రీకంఠుని యొద్ద నాడు చిన్నకుమారున్
లోకజనని నవ్వుచు తా, గైకొని గమలమున జేసె, గాంతుని భుజమున్. ౧౮౮

క. చూచుచు కుమారునటనము, వేడుక మీరంగ ననుడు, విసియించు కళా
చూడుడు గరతాళుండై, యాడుము మాయప్ప యనుచు, యాడించెగడున్.

వ. అట్లు తండ్రి లాలనంబు జేసిన బాలుండు విలాసంబు సలిపెనదియు నంగని
బ్రహ్మాదులానందభరవశులై పరస్పరంబు తామునర్తనంబుం జేసిరంత. ౧౯౦

క. జననీజనకులు మోదం, బున సుతు గౌగిటచుం జేర్చి, ముద్దాఘ్రాణం
బొనరించి హస్తములగొని, యనపద్యాతి దనరం జేరె, నంతఃపురమున్. ౯౧

* విష్ణుబ్రహ్మాదిదేవతలు పాశుపత వ్రతంబు చేయుట *

వ. అంత బ్రహ్మాదులైన యన్నిలింపులు ఖిన్నులై పరస్పరంబు దమలోన. ౧౯౩

గీ. ఈశ్వరేశ్వరుగాంచియు నిట్లుమనకు, గార్యమునకు సిద్ధితంబయ్యెఁ గలితనిష్ఠ దగజరింతము పాశుపతవ్రతంబు, ననుచుఁ జేసిరి వ్రతమును, సాంగముగను.

యీశ్వరుండునందికేశ్వరునకు త్రిపురాసురసంహార సాధనంబులసమకూర్పింపుమని వచించుట.

క. వ్రతతోషితుఁ డగుచుఁ జగ, త్పతి నందిని బిలచియనియె, భాసురశౌర్యో న్నతులగు త్రిపురాసురులను, హతులంగావింపసాధ, నావళివలదే. ౧౯౪

వ. సంగ్రామ సాధనంబైన శరాసన సన్నిహితంబైన రథంబు యేదిగావలయు నదిసర్వంబును సంపాదింపుండని దేవతులతోడం జెప్పుమనినంది నినియోగించిన నతండు శీఘ్రంబ వెడలి శంభువచనంబులు దెలిపి వేల్పులసంతోషపరిచి మగుడి శుద్ధాంతంబునకుం జనియె. ౧౯౫

* విష్ణ్వాదిదేవతలు త్రిపురాసురసంహారముఁ కరణగు సాధనంబుల సమకూర్చినందికేశ్వరునికి తెలుపుట *

క. బృందారకులది యున్నవి, యందఱుభావించి మదిని, హరునకునాజి స్యందనహయసారథులే, చందమునఘటించుబాణ, చాపములెల్లన్. ౧౯౬

వ. అనిచిరకాలంబుఁబరస్పరం బాలోచించి యీశ్వరునకు మేరు నగంబును రూపంబగు చాపంబును దర్వీకరేంద్రుండు మౌర్వియు వాయువహ్ని శశి కేశవులస్త్రంబులును మహాత్మరంబులైన వేదంబులు ఫలాగ్రంబులు విశ్వాంద్రియ ధిష్ఠానంబు కేసరాచలంబు నాశ్రయంబు భూలోకంబురదంబు ఆకాశం బవకాశంబును చక్రంబులు సూర్యచంద్రులు ఋగ్యజుస్సామాథర్వణంబులు రథ్యాంబులు శ్రేష్ఠులైన వశిష్ఠాదిమునులు స్వస్తివాచక తత్పరులు, యక్షసిద్ధకిన్నరకింపురుష గంధర్వ గరుడచారణులు వందిగణంబులు శైలంబులు స్తంభంబులు ష్టమహా నాగంబులు; సముద్రంబులు, భూషణంబులు, మేఘపంక్తులు వితానంబులు, మంత్రంబులు కళలు నవనిధులు సంపదలు, యజ్ఞకర్మంబులు ధర్మంబులు, కాలకల్పంబులు కీలకంబులు దినమాసాయనయోగకరణతుణ ముహూర్త కాష్ఠంబులు రథశీలలు నిట్లుగావించి స్యందనంబు నిర్మించిదానికి విధిసారథి ప్రణవంబశ్వచోదకంబైన కళయుక్షీరాబ్ధి సిలయుండైన విష్ణుండు శరంబునకు తేజంబు. వైకుంఠనిలయుండైన నశాఙ్గి శివునకనుచరుండును సత్యలోకాధిపుండైన బ్రహ్మశివునకు బడిచారకుండును దేవతలుసైనికులును శక్రాదులు సేనాధిపతులుగా శార్ఙ్గి కైలాసంబునుం బొంది నందిసన్నిధి యావృత్తాంతంబు విన్నవించిన శైలాది సమయంబెరింగి బరమేశ్వరునకుం బ్రణమిల్లి కృతాంజలియై విజ్ఞాపనంబు జేసెనంత. ౧౯౭

* యీశ్వరుండు రథంబున శరచాపంబు లుంచి పాదంబు మోపిన మాత్రంబు గ్రుంగుట. *

క. చంద్రకళాధరుఁడు శర, చ్చంద్రామల వృషభ మెక్కి, సంతసమున నై
లేంద్రసుతా సహితుండై, యింద్రాదులు సన్నుతింపఁ, యింపు వహింపన్.

క. అరుదెంచి రథము చెంతకు, పరగన్ వృషభంబు డిగ్గి బాణాసనమున్
శరములు రథంబునందిడి, చరణాంభోజంబు మోపె శంభుఁ డపుడున్. ౧౯౯

గీ. ఘనతరంబైన యశ్భారమునను రథము, బటపటధ్వని యెసగంగ బడియె క్రింద
భయపడిరి వేల్పులెల్లను పద్మనాభు, డంత వృషభేంద్రరూపమై యతులమహిమ.

* విష్ణువు వృషభరూపధరుఁడయి రథంబు మూపునం దాల్చి వరంబు పొందుట. *

వ. అమ్మహారథంబు బూని తద్భారంబు మోయనలివిగాక. ౨౦౧

క. నెత్తురులు నోటఁ గ్రక్కుచు, నుత్తలపడి శౌరి వినుతులొనరించె కడున్
జిత్తజవైరిని వేల్పులు, నత్తరి నుతియించి రూర్ధ్వహస్తులు నగుచున్. ౨౦౨

క. అంతకృపాసిధి శంభుడ, నంతునకున్ బల మొసంగె నతడా రథమున్
వింతగ తృణమాత్రంబునఁ నెంతయు మూపునను దాల్చె వృషభాకృతియై

తే. పరమేశ్వరాజ్ఞ రథంబంత పూర్వంబట్ల యయ్యె. ౨౦౪

గీ. విశ్వహృద్యమ్యమునను విలసిల్లు రథముపై దేవిఁ గూడ నిలిచె దేవుడపుడు
చక్రధరుడు మ్రోల సన్నుతుల్ గావించె సకలదివిజబృంద సహితుడగుచు ౨౦౫

గీ. శక్తులకును మూలశక్తియు వేరొండునట్లు గలిగి యుండునట్లు మాకు
వృషభమున్న మూలవృషభంబునయ్యెదవర మొసగు నిదియె వాంఛితంబు

వ. నిరంతరంబు నీయందు నాకు భక్తి గలగవలయు నని సంతట్లన హరికి భక్తియు వృష
భత్వంబును శివుండొసంగెనపుడది గని సర్వగీర్వాణులు హర్షోత్కర్షంబు జెందిరి.

* యీశ్వరుండు త్రిపురసంహారంబునకై వెడలుట. *

క. సారథిని బిలిచి శంభుడు తేరుకు రథ్యములు దోలి తెమ్మన నపుడ
వ్వారిజగర్భుడు శ్రీ శ్రుతిమహాశ్వముల దోలి తెచ్చె హరుని యనుజ్ఞన్. ౨౦౭

గీ. అంతరాయములును నణపంగ భక్తితో దంతిముఖుని యగ్రతనయు నపుడు
భక్ష్యభోజ్యములను పరితుష్టి నొందను పూజజేసి చాల పురహరుండు. ౨౦౮

శా. భేరీకాహళ శంఖడిండిమములన్ బ్రాపొంద వాయించి రెం
తే తాంత్రిప గదిక్తటంబుల గణాదీశుల్ ముదంబొప్పన
ప్రారావారరవంబులం దెగడియా ప్రస్థాన వాద్యధ్వనుల్
ఘోషింగ ప్పెను లోకముల్ బధిరతన్ బొందంగ నెంతేనియున్. ౨౧౦

* యీశ్వరుండు గణేంద్రాది దేవతలను వాహనారూఢులయి రమ్మని వచించుట *

వ. అప్పుడమ్మహాదేవుండు పాదచారులై జనుదెంచు గణేంద్రులను ప్రమథగణంబుల
నుబ్రహ్మాది దేవతలంగనుంగొని వాహనారూఢులై రండని యనుజ్ఞయొసంగిన.

సీ. గరుడునిపైనెక్కి కమలాక్షుఁడరుదెంచె హంసపైఁ జనుదెంచె నబ్జభవుఁడు
ఐరావతమునెక్కి యమరేంద్రుఁడరుదెంచె దిక్పతులెల్లరు దేజమెసఁగ
తమతమ వాహనోత్తమముల లంఘించివచ్చిరి వరుసతో వైభవమున
అజవాహనమునెక్కి హవ్యవాహుఁడువచ్చె బర్హిణ పైశరవణ భవుఁడువచ్చె.
గీ. దక్షిణోత్తర పార్శ్వముల్ దరగకుండఁ బైడిబెత్తమ్ములూని పౌరోధిమెరయ
సారెకుబరాకుదెలుపుచు సవిధముననుఁ, నందిజనుదెంచెమదికినానందముగను
వ. అంత ౨౧౩

మ. అగజాయుక్తముగాఁ బురత్రయజిగీషాయత్తచిత్తంబునన్
జగదీశుండు రథంబుమీఁద నివసించన్ గాంచి చక్షుష్పిమం
బుగభాగ్యంబుఫలించె నేఁడు మనకుం బుణ్యంబు లీడేరెనం
చుగభీరస్తుతులన్ స్తుతించె నమరస్తోమంబులుత్కంఠతోన్. ౨౧౪

వ. మఱియు యక్షకిన్నరకింపురుషసిద్ధసాధ్య విద్యాధరగరుడగంధర్వాదులుసంస్తుతించి రా స్తవంబులు శ్రవణపర్వంబుగా వినుచుమహాదేవుండు త్రిపుర సంహారణార్థంబుజని యెనయ్యవసరంబున దేవమునీంద్ర యోగిగణంబులు గణేశ్వరులుతుంబురునారదాదులుతదీయపత్నులును నలంకారభూషితులై స్వస్తివాచకంబులు నుడివిరి మంగళగానంబులు బాడిరి తయు. ౨౧౫

*యీశ్వరుండు దానవులయందుదుర్నిమిత్తంబులంగని త్రిపురంబుల పాలాగ్ని చేయుట *

మ. హరిమాయాపరిమోహితాత్ములయి దైత్యాధ్యక్షులెల్లన్నిరా
దరులై శంభుసపర్యలన్ భసితరుద్రాక్షల్ విసర్జించి వే
మరు వేదస్మృతి మార్గమున్ విడచి ప్రేమన్ బుద్ధదేవుం భజిం
చిరి తత్కాంతలు గొల్చిరవ్విధమునన్ శీలవ్రతభ్రష్టలై. ౨౧౬

వ. మఱియు ప్రత్యక్షఫలకాంక్షితులై జారాసక్తులగుచు నారదోక్త ప్రకారంబున గృహగృహంబున స్త్రీలు పురుషులు బుద్ధాచారరతులై యుట్టున్న యెడదుర్నిమిత్తంబులుబొడమె, కామధేనుచింతామణికల్పవృక్షంబులునశించె పురంబులకు సహస్రవర్షాంతసంభవంబగుసంయోగంబుసన్నిహితంబయ్యె నదియునుంగని.

క. త్రిపురంబులసంయోగం బిపుడౌనగు నొకశరంబు నేయఁగతెలియన్
చపరిమితానందంబు నసుపర్వులుపొంగిరసుర సూదనుతోడన్. ౨౧౭

వ. వారలసంతోషంబు నాకులత్వంబునుంగని శూలపాణిగిరిజముఖంబుజనలోకించి చిరునవ్వునవ్వుచు. ౨౧౮

క. నిరపేక్షుహరిప్రముఖా మరనికరంబల్లాడ చేసిమరి మేరుమహీ
ధరచాపముకొప్పునిరా ధరణం దాకేలబట్టి ధరణినిలుచుచున్. ౨౨౦

గీ. తెరచినేత్రత్రయముపాంగదృష్టిఁ జూచె, హూంకృతమాత్రసంరంభ సజాతాగ్నికణము

నందుపురములు మిక్కుతలయట్లునుడ సెసట్టబాణుండునయనాగ్ని యందు బోలె
వ. అప్పుడు. ౧౨౨
క. శివుని కరాంభోజంబున నవిమోచితుడైన మారుతాగ్నిశశి హాసల్
భవ మాందస్మిత దగ్ధములప్పు, పురములనుజూచియడగిరాత్మ విముక్తిన్.
వ. వారడిగినయట్టులియ్యకొని యమ్మహాదేవుండు మేరు కోదండంబున నహీంద్రతి
హార్వి యెక్కుబెట్టి యంగుళ్యగ్రంబునదాని స్పృశించుచు నసురాంతకం
బైనశరంబువిడిచిన తద్బాణాగ్నియు మందస్మితాగ్నియు తక్షణంబునత్రిపురం
బులు దహించె నంతయు. ౧౨౪

యీశ్వరుడు త్రిపురాసురులకు ద్వారపాలకత్వంబు నొసంగుట.

సీ. బుద్ధమార్గంబును బొందకపూర్వంబు, భూతిరుద్రాక్షలు పొసగదాల్చి
శివపూజభక్తితోఁ జేసినత్రిదశారులందరునీశ్వరు, మందహాస
సంజనితాగ్నితో సందగ్ధదేహులై యెలమిగాణాపత్య మొనసిచాల
ప్రమథగణంబులు భజియింపఁ బరమేశుసన్నిధి జేరి చెన్నొసంగ. ౧౨౫
గీ. బౌద్ధమాయ కొంకింతలోఁ బడకశివ పదాంబుజధ్యాన నిష్ఠులైనట్టి ముగ్గు
రసురవరులాత్మగృహముల నబ్ధినున్న పోల్కి నిలచిరి కాలెడు పురములందు.
వ. శివధ్యానంబుఁ జేయుచు యిట్లునిలచి వారలుతమలోన. ౧౨౬
గీ. భాగ్యవశమున నిప్పుడు బౌద్ధమాయ, కగపడక పోతిమిదె చాలు నట్లయైన
నందరి విధం బెమనకు నునగునటంచుమృడునిదలచుచు కాలంబు గడిపిరెలమి
వ. అంతనద్దానవవర్యులుముగ్గురు మహేశ్వరుసన్నిధిం జేరి ప్రణవిల్లి కృతాంజలు
లగుచు యానంద పులకాంకిత దేహులైసంస్తవంబు లొనర్చిన హరికిం బ్రసన్న
ముఖుండై శంభుం డిట్లనియె. ౧౨౯
క. హాయక నాభక్తులు మీరాయుష్మంతులు యశస్కులై వర్ధిల్లుడీ
వోయి సురులార వేడుడిమీ యిష్టంబేమి యిత్తుమీకును గృపతోన్. ౧౩౦
వ. అనియిట్లుపరమేశ్వరుండు పలికిన.
గీ. స్వామియేమును కైలాసశైలమందు ద్వారపాలురమై భవద్వారమందు
నుండెద మటంచు వేడిన నిందుప్రేమ నట్లగుండనినర మిచ్చె హరుడు నపుడు
వ. ఇవ్విధంబున లోకంబందు సకలాత్ములకు దేవతులకైనను దుర్లభంబగునిద్దృశ
వరంబొసంగి శంభుం డంతహితుం డయ్యె నప్పుడు. ౧౩౧

విష్ణ్వాదిదేవతలు లింగార్చనంబు చేయనివారలతో పలక గూడదని శపథంబు చేసుకొనుట.

క. అమరులు మాధవయుతులై, సమయముగావించి రిట్లుజగతినిదిమొదల్
సుమనోమానవ దానవస మిఁతియు లింగార్చనంబు సలుపగవలయున్. ౧౩౨
వ. దేవఋషులు మనుజులుసిద్ధగంధర్వు లెవ్వరేనియులింగార్చనంబు సేయకభస్మ

దు(గ్రాక్షవిరహితులై పాషండ మార్గంబున బోయెదరు వారసంభాష్యలు సంభాషణసంబంధశ్రౌతస్మార్తాదికర్మంబులుబొంది వారితోడజేసిన వారికి నిష్కృతిలేదు సత్యంబిది మృషగాదని శపథంబు జేసియచట నిందుకకాలంబు నిలచి శివార్చనపరులగుచు శివసపర్యా విరహితుల శపింపుచు నంతతను లోకంబులుబొంది యీశ్వరు నర్చించిరంతయు. ౨౩౩

గీ. బుద్ధిపూర్వకముగ పూర్వమందును శివపూజసేయుచుండు పూర్వవిబుధు
లమరగణము చేతహానియు లేకుండి, తుదశివార్చనంబు వొలగిపోరు.

వ. శివునిచేతనే హతులగుచు నంతంబునగాణాపత్యంబుబొందిరి. మఱియునత్యంతశివపూజా పరాయణులైన వారుశంభు మందిరంబున ద్వారపాలకులగుచు కైలాసంబున సుఖంబుననుండిరి. ౨౩౪

గీ. అమరులెల్లగూడి యసురజయార్థంబు, గిరిశుపూజఁ జేసి గెలచిరసుల
నదియు గాన భక్తి నఖిలేశు పూజయు సకల యత్నములను సలుప వలయు.

వ. ఇట్లుని లింపులందరు పరశివ పదాంబుజపూజాపరాయణులై తేజో వీర్యంబులుసౌఖ్యంబును విజయంబునుభోగమోక్షంబులు బొందిరిగావున మర్త్యులును సురముని గణంబులు సిద్ధవిద్యాధర గంధర్వాదులుభక్తిచేత లింగంబునందు శివార్చనయువిర్యుక్తంబుగాననుదినంబుఁ జేయతగినదనిచెప్పిమఱియు. ౨౩౫

మ. కలిశైలాంక కళావిభాసురజగ, త్కళ్యాణ సంధాయికో
జ్వలకారుణ్యరస ప్రవాహ వృషరాజద్వారసం రాజితా
కలధౌతాద్రి విహార సారసవిషక్త స్వచ్ఛదేహ ప్రభా
బలభిన్ముఖ్య సురాగ్ర గణ్యాహార సుబ్రహ్మణ్య సంసేవితా. ౨౩౬

క. సింధురవరచర్మాంబరబంధుర భుజగేంద్రహారభక్తాధారా
గంధర్వ సిద్ధసేవిత గంధవహాప్తజ్వలచ్ఛి ఖాస్ఫుర దళికా. ౨౩౭

మా. శరధివరనిషంగా శైలకన్యానుషంగాకరకలిత కురంగాగాంగభంగోత్తమాంగా సరసలసదపాంగా చంద్రికాసిర్మలాంగా స్ఫురితరుచిపతంగాసూరిచేతో బ్జభృంగా.

గద్య


ఇతిశ్రీసకల సుకవిజనానుగ్రహపాత్ర, కాశ్యపసగోత్ర కోడూరి యల్లనార్య పౌత్ర,శంకరామాత్యపుత్ర, లక్ష్మాంబికతనయవినయవిధేయ బాలసరస్వతినామాంక వేంకటాచలకవి ప్రణీతంబైన శ్రీస్కాందంబను మహాపురాణంబునందు శంకరసంహితను శివరహస్యఖండంబునం దుపదేశకాండంబున శివద్రోహ కథనంబన్నది అష్టమాశ్వాసము సంపూర్ణము.

శ్రీ వేదవ్యాసమహర్షిప్రణీతము

శ్రీ స్కాందమహాపురాణము.

ఉపదేశకాండము.

నవమాశ్వాసము.





జగదీశ్వరనతచరణ,
భూజావర కైరవహారి, మునిజనపోషా!
శ్రీజాని సేవ్యపదకా,
రాజా కరుణాంతరంగ! శ్రీశైలలింగా! ౧

వ. అవధరింపుము శౌనకాదులకు సూతుండిట్లనియె. ౨

పరమేశ్వరాజ్ఞచే భైరవుఁడు నంధకాసుర సంహారము చేయుట.

గీ. అతిమదాంధుఁడగుచు నంధకాసురుఁడన, గలఁడు మున్ను లోకకంటకుండు
బహుతపంబు జేసి బలవీర్యవిక్రమ, శాలియగుచు నతఁడు, జగతి ప్రబలె. 3

క. భువనంబులు బాధింపుచు దివిజులకధినమున గెలిచి దిక్పాలురనుమన్
భువినాకి వేషంబుల నవిరతము జెరింతురగాని, నలకినుపత్స్వల్. ౪

క. బహుపాకృతి నుండినచో, జనిమాత్స్యము చరలు వేయు, ఉండి నదనాం
తరములయందుగా బెట్టును సుర్ణనైరి యతండు శేష,పురలన్ మిగులన్. ౫

క. ప్రమదాకృతిఁ గోనన్నన్ను, నమరుల బొదింప బూను నదిగనిహారియున్
గమలజుడు చేంబ్బులాదవు, రమణీయుం బైన మంప రనగంబునకున్. ౬

క. చనియుండు కళాధరునకు, బ్రణమిల్లి తదాజ్ఞచేత భవ్యాంశిసభ్
జనములుగొలువగనచ్చట నమదినమువసింప నంధకాసురుఁడంతన్. ౭

క. తరిమికొనివచ్చి మందర, గిరినత మోక్కగాంచి కేవలభీతిన్
హరిపద్మజపూర్వకని, ర్జరులున్ శ్రీ వేషములను సక్వ్వోయితరన్. ౮

వ. అజ్ఞానపుని వాక్యంబు సర్వంబును, విజ్ఞాపనంబు జేసిన ౯

క. కరుణాంబుధి శంభుఁడు విని, సురసంరక్షణము సేయుసుముఖుండై సం
గరభైరవు భైరవు వేగిరమునఁ బనతెంచు, శౌర్యఖేలదలిర్పన్. ౧౦

వ. అద్దైత్యు నిగ్రహంబుకొరకు, గణంబులతోఁగ వెడలిగర్వాంధుండగునయ్యం
ధకునిఁ జట్టుకొనిననయ్యిరువురసేనలకు మహాఘోరయుద్ధంబయ్యెనప్పుడు భైర
వసైన్యంబు చేత. దానవసైన్యంబు సర్వంబును నాశనంబునుం బొందె నంతయు.

క. రుద్రగణంబుల చేత సమిద్రంగమునందుఁ గూలిమృతులగు వారిన్
రుద్రముఁ జపించి భృగుజుఁడు, నిద్రితులన్ లేపుకరణి నిస్తులమహిమన్. ౧౨

వ. పునర్జీవితులం జేసిన ౧౩

గీ. శుక్రునాకర్షణము జేసి శూలపాణి, భక్షణము జేసె నంతట నాక్షణంబ
భైరవగణంబు చేతను భండనమున, గూలెనంధకాసుర సైన్యకోటియెల్ల ౧౪

వ. అంత భైరవుండు పరాక్రమ భైరవుండగుచు కోపాటోపంబు దీపింప నంధకు
ని శూలంబు నంగ్రుచ్చి శివసన్నిధికిం దెచ్చిన. ౧౫

క. శూలప్రోతుని దైత్యుని, శూలధరుఁడు జూచె యతఁడు సుకృత వశమునన్
ప్రేలాడుచు శూలంబున, ఫాలాక్షుని యంధకుండు బ్రస్తుతిజేసెన్. ౧౬

వ. తదీయస్తోత్రంబుల సంతుష్టుండై మహాదేవుండు వానివరంబు వేఁడుమనిన న
దైత్యుండుత్తమంబగు గాణాపత్యంబు గోరెనట్లన దేవుండు వానికిం గాణా
పత్యంబొసంగి ప్రసన్నుండైన శుక్రుం బెళ్ళగొసిన నతండు మహేశ్వరు నారాధిం
చి నిజమండలంబు బ్రవేశించె నంత హరిప్రముఖ గీర్వాణులు దేవితోడ మహా
దేవునారాధించి స్త్రీరూపంబులు విడిచి నిజపదంబులు జేరిరి. యంధకాసురుం
డు నంతంబున దేవతలకు దుర్లభంబయిన గాణాపత్యంబు నొందె నంతయు.

* పార్వతీ పరమేశ్వరులు వనవిహారంబు సలిపి నటనృత్యంబు చెంత విశ్రమించుట. *

క. వెండియు సూతుఁడు తాపస, మండలమును జూచి యనియె మధుర ఫణితులన్
నిండిన వేడుక నొకతరి కుండలిభూషణుఁడు కనుసకుంతిత మహిమన్. ౧౭

సీ. అంతరంగ గణేంద్రులరుదేర వెంబడి దేవితో ఘనకనకసుందరమైన
శృంగారవనికిని చెలువొందఁ జనుదెంచి ఫలపుష్పశోభిత పాదపములు
కోమలతరములౌ గుల్మలతాదులు గనుఁగొంచు శుకపిక కలరవములు
వీనులవిందుగా వినుచుఁ జనుకడనొ మహాశిలఁ బశోభితమగు పటము నొకటి.

గీ. యన్నుతింబుగ గనుగొని యాత్మ మెచ్చి దాని కడను విశ్రాంతి దవర చంద్రకాం
తమణిమయ వేదికాభ్యంతరమున నెలవి గూర్చుండి దిరువురు కాళికముకులఁగ

* పరమేశ్వరుఁడు పార్వతికి కల్పవృక్షంబు తెరఁగెరిఁగించుట *

క. చిరునగవు వెలుగ నంబిక, కరుస్వీకరించి యనియె కటకటమునఁదియఁగ్
గరమొప్పెడు గంటివెయీ, తెరగున నీభూరుహంబు తిలకింపనహో ౨౦
వ. అనిననద్దేవితోడ మహాదేవుండిట్లనియె. ౨౧
క. నలినాక్షి యీవటవృక్షము, మలరఁగ దేవ బడయు గాంతమాదుదు బ్రహ్మ
ప్రళయము చనుదెంచినచో, విలసిల్లు శతాదికంబు విస్తారంబై. ౨౨
గీ. పరఁగ నపుడు దీసపర్ణ మొక్కటి వార్ధిజలము లందు బకిన శాఖాన్తపాణి
యర్భకుండును గుచు నందునశయనించు, నజునిజన్మనిమిత్త మచ్యుతుండు. ౨౩
వ. నన్ను సంస్మరించిన హిరణ్యగర్భుని, నతనిచేత జనింపం జేసె ద(నజస్య నా
భావనుద్భేవం సమర్పిత మితి(శ్రు)తి గలను గావున యీ వెనకస్సృష్టి యిబూ
ర్వంబట్లన బ్రవర్తిల్లుచుండునని బలికి దేవదేవుండు శ్రీలక్ష్మీ సన్నిహితులై వి
హారించుచున్న వారిని. ౨౪

* వుద్యానపాలులు సరసియందు విహరించుచుశుకహంసలను పరమేశ్వరుసన్నిధానంబున నుంచుట *

క. ఉద్యానపాలురంగని, హృద్యంబుగ సరసియందు నిరవుకొను విభా
స్వద్యుతులగు నాపక్షులు, సద్యః ప్రియము మొప్ప తెంపు చయ్యన నిపుడున్.
వ. అనియర్ధేందు శేఖరుండగుమా సఖుండు బలికినవనచరులు త్రాసహా భక్తులై
తెణత్తుంబ. ౨౫
క. శుకమొకటి నంచయొక్కటి, సుకరంబుగ దెచ్చియుడిరి సోముక శాఖ్య
సన్నికటంబున నాఖగములు, సకలజగత్పతికి మ్రొక్కి సంతసమెసఁగన్. ౨౬
వ. మ్రోలనిలచి నంగని విశ్వాత్ముండు అప్పక్షులకిట్లనియె. ౨౭

* పరమేశ్వరుఁడు శుకహంసలను మీమీవిహారచందంబులు రచింపుమనుట *

క. యొక్కడనుండుడు రెప్పుడు, యెక్కార్యము కొరకుమీరు నింగు విహారం
బక్కజముగనుడు వుండన, ముక్కువశుక మిట్టులనియె మాజులపణిశేన్. ౨౮
క. నవపల్లవ మంజులతర, మవ్వృక్షతనులనద్య సేవనలరుచు పరగన్
ప్రవిమలమతితో నిచటను, నవిరళము వసింతు నేను నరుగన్నైరన్. ౩౦

గీ. ప్రణుతి జేసి హాసనయుం జెలి గావించి, పలికె భర్గుతోడ బ్రహ్మలోక
విష్ణులోకములను విబుధేంద్రలోకంబు, సంచరింతు నేను సంతతంబు. ౩౦

వ. మదీయ పూజా పుణ్యవశంబున భవదుద్యాన వనంబునకు రాగంటి వాపీ మధ్యంబున నమృత సమంబగు తోయంబు పానంబు జేయుచు ప్రీతిచేత భవదీయ జటా జూట నిలయమైన నిలింప తటినీ యంభోరుహ మహాత్మ్యంబి ప్పుడు ప్రశంస జేయుచు నిం మువసింతు ననిన విని జగత్పతి వర్ప్యాము శుకంబునుహాసంబును యథాస్థానంబుల కుంభోద్భవ వీడ్కొనియెనంత. ౩౧

గీ. అమరతటినిమా హిమహంస ప్రశంసింప, నెంత ప్రీతియయ్యె నితసికిపుడు
ననుమగిరితనూజ యతిరోషమున లేచి, మగని జూచి దూరము గనుజనియె.

క. చని యంద్రో కచో డాగుచు, నొనరగ మహి రేణు చయము నొక పుత్త్రళిగా
గనునిర్మించిన దానికి, ఘనముగ ప్రాణంబు వచ్చి గనుపట్టెగదున్. ౩౨

గీ. శైలచాపు నాత శైలజకడ కేగి, యచున ఖుంచి చాలయులుక దీర్చి
తోడుకొనుచు వచ్చి తోయ్యలితోడను, నంతిపురము జేరె హర్షణమొనగ ౩౩

క. గిరికన్యక పుత్త్రళిగా, విరచించిన పాంసుపట్టలి, విశ్వేశ్వరుచే
మునుదగ్ధుండగు మన్మథు, తనుభస్మ సమూహమగుట, తద్ధైత్యు పుసన్. ౩౪

క. దుర్గుణుడగు పురుషుండై, భర్గుని కైలాసనగము, ప్రాంతంబున దుర్
దోర్గర్వంబున మించియు, నర్గళగతి రాగగాంచి యతని గణేంద్రుల్. ౩౬

క. షండుండవు పేరుదాష్టా, త్ముండవు దైత్యుంపవీవు, దూరము పొమ్మిం
దుండగ వలదని గోపో, ద్దండతని రసింపవాడు, తడయక నలతమున్. ౩౭

* మంగా సురదైత్యుని వలన వరంబుగొని దేవతులవీర్యంబు భక్షించుట. *

వ. శీఘ్రంబుగా వెడలి యత్యంత వైరాగ్యంబున వర్షాయుతాయుతంబులు ఘోరంబయిన తపంబు జేసి యప్పుడా సురుండా పసుపతిని బూజ సేయుచు దన శత్రువులగు హరిబ్రహ్మ దేవేంద్రాది సురల సంహరించెదనని తలంచి వారలు దన్ను దెలియకుండ వారి హృదయంబులు జొచ్చి తద్వీర్యంబు భక్షింపం గోరి దేవదేవుండగు త్ర్యంబకుని వరంబు వేడిన తపస్సు ప్రీతుండు గావున వరం బొసంగె. ౩౮

క. మంగాసురుండు లబ్ధవ, రుండై బ్రహ్మాదినిర్జ, రులవీర్యంబుల్
తరిదీగ క్రోలగ వెళ్ళాగె, నాఖుని మౌలు ధ్యానగనుదివిజ, కొండుబెల్లన్. ౩౯

* బ్రహ్మాది దేవతలు నష్టవీర్యులై లింగంబందు సర్వేశ్వరుని పూజించుట *

గీ. నష్టవీర్యము గుడు నాకిగణంబెల్ల, భర్తలందు రతుల, బాసివిడచి
కేమిహేతువొక్కొ యిది యని నిర్విణ్ణు, లై రదివిజులెల్ల నను దినంబు. ౪౧

వ. ఇంత నాత్మలోన.

మ. అవిశంబిట్లుమ హార్తినింబడగలే మాపత్ప్రతీకారముల్
మనమీశుం భజియించిగాంత మనుచుం బ్రహ్మాది గీర్వాణులుల్
ఘనసృష్టిన్ సకలోపచారముల, లింగంబందు స ర్వేశున
ర్చనగావింపుమ రౌప్యభూధరముజే రంబోయి యందు ప్రీతిన్. ౪౩

వ. ఇట్లుండి. ౪౪

క. దేవానిర్వీర్యులమై, నీవిధమునను౦డ హేతు, వేమొకొ యనుచున్
దేవతలగాంచి కరుణా, సేవధియీశ్వరుడు బలికె, స్మితవదనుండై. ౪౫

క. మండాసుర దనదురితా, త్మోద్రేకము మీకశరీర, ములజొరబడియం
దుండి వవీర్యము గోలిలునో, కందనుమీకెరుగ రదియె, కారణమునివల్. ౪౬

వ. వేల్పులెల్లరు వినిభయంబు వడి దీనికి బ్రతీకారంబెట్లని ప్రార్థించిన శంభుం
డిట్లనియె. ౪౭

పరమేశ్వరుడు దేవతలకభయమొసంగి మండాసురసంహారంబునకై సర్వసంహారయాగంబు చేయుట.

గీ. దీనికిన్నుపాయమొక్కటి, యెరుగుడు సర్వసంహారయాగంబు, సలుపవలయు
సముఖులను జయించిన నదియుగూడ, నన్యథా జేయు, సతియు శక్యంబు దలప.

వ. శాస్త్రోక్త వనుష్ఠితంబైన యీ యాగంబున నగ్ని యందఖిలదేవత లాహుతులు
గా బ్రవేల్వంబడిన మద్ఫాజ్ఞచేత నందొక్కశక్తి జనింపంగలదది మండాసురు
సంహరించి మిత్తుమ్మ క్షణమాత్రంబున బూర్వంబట్ల బుట్టింపంగల దది.
తథ్యంబని చంద్రశేఖరుండు బలికినవిని మాకుహాస్త పాటంబులు బక్షిణాం
బులమ్మో స్త్రీలయ్యుండు విబుధులకైతేమి. మీయజ్ఞానుగుణంబుగా నడిచెద
మని యంగీకరించి సకలవిబుధులు జన్నిరి, యీశ్వరుండంత. ౪౯

క. తానె మహా వహ్నియునై, మాన్యగతను లనుండు దేవ, వరానిఖిలతరులన్
మ్రానులనగంధరోద్వేరగ, దాస్తవులన్ను సమిధాగ్నులను, దనరన్వేల్చెన్. ౫౦

వ. మఱియు పశుపక్షి పన్నగ గణంబులు స్థావర జంగమంబగు జగంబులును మహా గ్రాసుండీశ్వరుండు దేవి తోడను దీక్షితుండై స్వాగ్ని యందాహుతి వ్రేల్చె నంతయు. ౯౧

* ఆండత్రయంబుతో శక్త్యావిర్భవించి పరమేశ్వరుని కార్యంబు నియోగింపు మనుట. *

క. స్థావర జంగమ మఖిలము, నీవిధమున నాత్మవహ్ని, నీశుడు వ్రేల్చెన్
బ్రావిర్భవించె నందుమ, హావిస్మయ మొప్పశక్తి, యండత్రయితోన్ ౯౨
గీ. పుష్పబాణేక్షుకోదండములును బూని, యమ్మహాశక్తి యీశ్వరు, నంఘ్రిజలజ
ములకు బ్రణమిల్లి భక్తితో మ్రోలనిలచి, కార్యమేమి నియోగింపు, కరుణ నాకు.
వ. అనివిన్నవించిన ౯౪

* పరమేశ్వరుడు శక్తిని భండాసుర సంహారంబు చేసిరమ్మనుట. *

గీ. శక్తితోడననియె చంద్రార్ధ మకుటుండు, సురల దేహమందు, శుక్లమాంచు
భండదనుజు నిపుడు ఖండనంబుదువ, చెండివైచిరమ్ము, శీఘ్రముగను. ౯౫
వ. అపుడాపిపశక్తి యాక్షణంబ శరాసనంబుగోపగొనయం బెక్కించి యొక్క
బాణంబు బరపి దనుజ ప్రాణంబులుగొనియె నిట్లు నొక్క బాణంబున భండాసు
రుండు హతుండయ్యె ననంతరంబ. ౯౬

* పరమేశ్వరుడు శక్తిని అండంబులయందు బ్రహ్మవిష్ణ్వీశ్వరుల శక్తులతో బుట్టింపుమనుట *

సీ. శంకరుండనియెను శక్తితో నీత్రోనె, బొడము నండంబులు, మూటిలోన
బ్రహ్మవిష్ణ్వీశ్వరు ల్వరుస మహాలక్ష్మి, యంబిక భారతి, యనగ జనన
మొందెద రెలమి మూ యువిదలమువ్వుర, పురుషులతో గూడ, పొసగగూర్చి
పత్నులుగాగను పరగనుద్భవ పరిపాలనలయము, లుప్రాభవమున
గీ. వారితోడను జేయింపు వరుసతోడ, ననుచునా శక్తి యీశ్వరు, నాజ్ఞశీర్ష
మునను నిడుకొని యవ్విధంబునను వేగ, నమ్మహాదేవు కరుణ నత్యద్భుతముగ.

* దేవిముమ్మూర్తుల మువ్వురశక్తులతో నుత్పాదించి సృష్టిసంరక్షణ క్షయాధికారంబు లొసంగుట. *

వ. అద్దేవి మువ్వురను మువ్వురశక్తులతో నుత్పాదించి సృష్టిసంరక్షణ క్షయంబు
లు వారిమువ్వురచేతం జేయించె నమ్మువ్వురు స్వాహంకార బోధితులై దేవ
దేవు నారాధించి సృష్ట్యాది సర్వకర్మంబు లీశ్వరాజ్ఞను జేయుచుండిరి. కా

ద్రమూర్తులై యీశ్వరసామాంబ చిహ్నంబును చేష్టితంబునుగలిగి తపఃఫలంబు
నన్ దనరవారల నాదరంబున నాలోకించి మీకృత్యంబుల యందునుండు
డని నియోగించి మహేశ్వరుడంతర్హితుండయ్యె. ౫౮

* బ్రహ్మవిష్ణ్వీశ్వరభండాసుర శక్తులు యీశ్వరుని పూజించి సౌఖ్యంబులం బొందుట. *

క. ఆమువ్వురు శ్రీశివపూజా మహిమంబున నెగాంచి, సకలసుఖంబుల్
వేమరుతమ కృత్యంబుల, నేమరకను జేయుచుండు, రీశ్వరునాజ్ఞన్. ౫౯

వ. తదాదిశివపూజా మహాత్మ్యంబున నిజపదసంభూతంబులగు బ్రహ్మ వైష్ణవ రౌ
ద్రభోగంబు లనుభవింపుచు పరమంబైన శివానందంబు బొందుచుందురు.
శక్తిచేత హతుండై భండాసురుండు యమురులకు దుఃరాపంబగు రుద్రగణో
ద్రత్వంబు బొంది నిప్పటికిన్ గణంబుల తోడ శివసన్నిధి నసించు. నగ్నికుండ
సముద్భూతయై యంబాంశ సంభవయగు నాశక్తి త్రిపురయనం బ్రఖ్యాతి వడ
యుచుపుష్ప బాణేక్షు కార్ముకంబుల తోడ నీశునారాధించి యీశ్వరి తోడ
శివసన్నిధినుండె నంతయు. ౬౦

సీ. ఆరీతిభండాసురార్థమై, సర్వసంహారయాగముబూని, యాత్మవహ్ని
బ్రహ్మవిష్ణ్వాద్రస, ర్వసుపర్వగణములు, సకలజగంబును, సమిధలుగను
వేల్చుచున్నాంశాగ్ని త్రిపురాంబికామహా, శక్తినుత్పాదించి, చండశౌర్య
భండదైత్యుని ఖండనంబుచేసి, నిహతుని జేయించి, నిస్తులముగ. ౬౧

గీ. నమ్మహాదేవిచేతను నఖిలసురలు, బూర్వమట్లనుజనియింప, భువనమంత
జెలువెసంగగనూతన, సృష్టిజేసె, శంకరుడుసర్వలోకైక, శంకరుండు. ౬౨

వ. అనిచెప్పి మఱియు సూతుండిట్లనియె. ౬౩

- బ్రహ్మవిష్ణువులు మహిషాసుర వ్యాఘ్రాసురులచే బాధితులై కేదారంబున నీశ్వరునిపూజించుట -

సీ. మున్నుహరి బ్రహ్మముఖ్యులు, దివిజులు, సకదిక్పాలక, సమదయంబు
మదగరిష్ఠుండైన మహిషాసురునిచేత, వ్యాఘ్రాసురునిచేత నాజియందు
బహుపరాజితులై బలుమారు, తమతమ పదములుడిగ్గి-ని భగ్నోత్సాదయు
లగుమనిక్కోట నవని కేదారంబు, జేరిమహాదేవు శివునిచట

గీ. షోడశోపచారంబుల సుచిరముగ, పూజగావింపవారికి, పురహరుండు
చాలబ్రత్యక్షమయ్యె ప్రసన్నముఖుడు, వగుచునప్పుడు శ్రీధరు డధికభక్తి.

* శ్రీ శంకరుడు మహిషాసుర వ్యాఘ్రాసుర పుత్రోత్పత్తి కారణం బీశ్వరునకు నెఱింగించుట. *

వ. అప్పరమేశ్వరునకుం బ్రణమిల్లి శిరంబున నంజలి నిడుకొని వినయసమన్వితుండై యిట్లనియె. ౬౮

గీ. పూర్వమున దేవకాసురజాతమోహావళిచే, కమలభవునకు నాకును, కలహమగుచు
బహుళముగ యుద్ధమయ్యెను భావములను చలము రెట్టింపనప్పుడు, జలజభవుడు.

క. మానితోనా క్రోధంబున, మనుపనపరగన్ సృజించె, మహిషాసురునిన్
బదపడి పద్మజుడై వ్యాఘ్రదనుజుఁ గల్పించితిన్ ధరాస్థలిసేనన్. ౬౯

వ. మా యిరువుర చేత భవత్ప్రీతికరంబైన తపంబద్ది చేయంబడియె నాపుణ్యంబున బలవత్తరులైన వీరలు సృజియింపంబడి యన్యోన్య యుద్ధంబు జేయుచు నొకఁడొకని జయింప శక్యంబుగాక.

క. తరమెన్నలినజు వ్యాఘ్రా, సురుడా మహిషాసురుండు, శూరతననన్నం
బరిభవము జేసి మఱియాం, యిరువురు దేవతుల నెల్ల, నేదిరికడిమిన్. ౭౦

* యీశ్వరుడు దుర్గనుత్పాదించి సింహవాహనంబును అసుర సంహార సాధనంబు లొసంగుట. *

వ. ఇట్లాడి జగత్త్రయంబు వారిచేత మిక్కిలి బాధింపంబడియె. యెమద్దురాత్ముల ప్రమాలనిలువ శక్తులగామయ్యె సురల నిగ్రహించి మమ్ము రక్షింపు రక్షింపు దయానిధీ యని మధుసూదనుండు విజ్ఞాపనంబు సేసిన సర్వేశ్వరుండు సస్మితాననుండై పార్వతీముఖంబవలోకించి యనర్గళ శౌర్య నిర్యాలితపను జనర్గంబును దుర్గనుత్పాదించి యద్దేవికి సుస్థిరంబైన సింహవాహనంబును నిశితంబులైన యష్టాదశాయుధంబుల నొసంగి కృపాపూర్ణంబైన కటాక్షంబున ననుగ్రహించి యద్దానవుల నిగ్రహింప నాజ్ఞాపించె నంతయు. ౭౧

* పరమేశ్వరి వ్యాఘ్రాసుర మహిషాసుర సంహారంబున కైవర్గుని వేగించుట *

గీ. సింహవాహనమున జెలగుచు నాదుర్గ, యాయుధంబులలర హస్తములను
శీఘ్రముగను నాజి వ్యాఘ్రాసురుని గూల్చె, భువన రక్షకొరకు భూరి మహిమ

క. వెంటనె మఱి సకల జగ, త్కంటకుడగు మహిషు శిరము ఖండించి మహిన్
గెంటియుతన్నస్త్రకమున్, బంటుతనము విడక పోరెనలుమరు ప్రోలన్ ౭౨

క. కాలన్ గొని యాశిరమున్, శూలంబున చెండిహైచె సుస్థిత యగుచున్
లీలామాత్రము యీశ్వరి, కాలున్ సోకుటను విగత కష్టులు నగుచున్. ౭౩

వ. జ్ఞానవంతులై యమ్మహీపతులు యమ్మహీపాలుర మున్నవి యగు నన్మహామా
యనుసంస్తుతించె నంతదుర్గయు మహిషాసురుండును లింగార్చనంబు జేసి తన్మహి
మంబున శివసన్నిధి వసించిరి యఖిలసిలింపులు నిరాతంకులై నిజస్థానంబులు
జెంది నిరంతర భోగంబు లనుభవించి రంతియు మరియు సూతుండి ట్లనియె.

ఇంద్రుడు సప్తఋషులను అమరావతికష్టదిక్కుల హోమకుండంబుల గావించి యాగంబు జేయుమనుట.

శా. దేవేంద్రుండొకనాడు స్వర్గమున, నెంతే దివ్యభోగంబులన్
శీలింపోంకుచు నుండెనత్తరిని, బ్రౌఢిన్ మీర సప్తర్షులన్
చ్ఛేవేడ్కం జను దేరనిండ్రుడపుడున్ సూర్యప్రకాశాతితే
జోవిభ్రాజిత మూర్తులొప్పెసు, మునిస్తోమంబు వీక్షించుచున్. ౭౮

వ. శ్రుత్యుత్థానాది సత్కారంబులనాదరించి మహేంద్రుం డమ్మునిసత్తములకిట్లనియె.

క. ఏనుగ ధన్యుడ నైతిని, మానీంద్రులు మీరలిందు వచ్చుటచేతన్
యేనొకటిమిమ్ము వేడెద, మానుగ మన్నింప వలయు మత్ప్రార్థితమున్. ౭౯

వ. దేవమనుష్య పిత్రుగణంబులు, సాత్త్వికసఖ్యంబు బొందియుండుదురు యసుర
రాక్షస పిశాచగణంబులు, సఖ్యంబు బొందక విముఖులై యుండుదు రట్లగా
వున నాకువారలు శత్రువుల స్వర్గబాధా నిరతులు నిత్యంబు తచ్ఛాంతి కొరకు
మీరల మరావతికి యష్టదిక్కుల ప్రత్యేకంబు కుండంబులు యందు నగ్నిని
లిపిరక్షోఘ్నంబైన యాగంబు సలుపుడిది మత్ప్రార్థనంబు మునిశ్రేష్ఠులు మీ
రు నాయందు గరుణ నట్లు గావింప వలయు ననిన వాసవునకు మానులిట్లనిరి.

క. మానుమ నిజకర్తావు, స్థానంబేమియు నుండ సద్గతి యగునే
కానేరదు మాచేతన, సనాకాధ్యక్షుండనియు సంభ్రమతదనరన్, ౮౦

క. జ్ఞాననిధులు మీరు సన్మానమనగనేమి మహాసత్త్వములారా!
బూనుకు మీరీయజ్ఞము, మానసమున గొంకులేక, మత్ప్రియమొప్పన్. ౮౧

వ. యివ్విధంబున నమ్మహేంద్రుండు ప్రార్థించిన విరాకరింపజాలక నమ్మునులుకుం
డంబులనగ్ని ప్రతిష్ఠాపన జేసి యథావిధి రక్షోఘ్నంబగు యజ్ఞంబు మహేంద్రు
ప్రియంబు కొరకు మనంబుల ప్రీతిరేక బహుసంతోష లాంఛనులై చేసిరంత.

* సప్త ఋషులు చేయుయాగ కుండంబులందు సప్తాసురులుద్భవించి దేవతలను జయించుట.*

గీ. సప్తమహాసురులట్లు సప్తతంతువేదికల, సప్తకుండములన, సప్తసంఖ్య
ఘసురులుద్భవించి రతిఘోరరూపులు, జగదుపద్రవంబు, స. ధలంగ ౮౨

తత్సుజాత సనత్కుమారులు నలువురు ఋషివర్యులు బుణ్యతరంబైన యీ
శ్వరబూజం జేసి బ్రసన్నుండైన బరమేశ్వరు చేత వేదాగమ పురాణేతిహాసం
బులు సువ్రతులగుచు నధ్యాపితులై నిరంతరంబు శివార్చనా పరులును శివ
యోగపావనులును శివజ్ఞానాగ్ని దగ్ధమహాపాతక సంచయులును జీవన్ముక్త
ులును బరమానంద భరితులై రెంతయు. ౧౦౦

* వేదవ్యాసులవారీశ్వర మాయా మోహితులై నారాయణుడు పరతత్వంబని శిష్యులకుపదేశించుట *

చ. అలఘుతపోధురంధరుడను, వ్యాసమునీంద్రుడు శంకరుం గన
త్కాలమును బ్రీతుఁజేయుమ తదాజ్ఞను వేదపురాణముల్ కరా
మలక సమానమొప్పగ సమగ్రముగాగ నెఱింగి తా నశి
ష్యులకును జెప్పి దేటపడ సువ్రతశిష్యుల కిద్ధరా స్థలిన్. ౧౦౧

మ. బరతత్వంబు శంకరుం దెలియుచున్ భావంబునన్ సారెకీ
శ్వరమాయాపరిరోహితాత్ముడయి శిష్యవ్రాత ముంగాంచిని
ధ్ధర నారాయణుడే నిజంబు బరతత్వంబున్ బరబ్రహ్మమున్
బరమేశుండు జగత్ప్రభుండతని కన్యుల్ లేరు దైవంబిలన్. ౧౦౨

వ. అనియమ్మునివరుండు బలికిన తాపసులు శిష్యగణంబులు విచారమనస్కులై
యప్పుడిట్లనిరి. ౧౦౩

* శివుడు పరతత్వంబని వచించితిరిగదాయని శిష్యులు ప్రశ్నించుట. *

క. ఈపర్యాంతము శంకరుడే పరతత్వంబనుచు నుడివి, యిప్పుడీవి
ట్లాపలుకను విరుద్ధంబై, జూపట్టెను వినుట యట్లు, శ్రోత్రహితముగాన్. ౧౦౪

వ. వేదాంత పురాణవిరుద్ధార్థం బిది యెట్లు వచించితివని మునులడిగిన వారలకు వేద
వ్యాసుడిట్లనియె. ౧౦౫

వ్యాసులవారు విష్ణువు కంటెపరతత్వము లేదనుట.

క. విష్ణువె బరతత్వంబిల, విష్ణువుకంటెన్ బరంబు వేరగలదొకో
తూష్ణీముక్తము బూర్వము, విష్ణువునె భజింపుడిపుడు, విమలప్రజ్ఞన్. ౧౦౬

వ. అని విరుద్ధార్థంబగు వ్యాసుల వచనంబులు విని బ్రాహ్మణోత్తములు సంశయా
విష్టమనస్కులగుచు తపోధనునితోడ మగుడి యిట్లనిరి. ౧౦౭

క. వేదములం బురాణములను, హరదేవుడె బరతత్వమనుచు, యీవరక
త్వాదృశి జెప్పితివి, యో తాపసముఖ్య యిపుడు, బలుసగ వే ౧౦౮

వ. ఇదియాత్మేశ్వరు మాయామోహితుండనై బలికితిని యిది ప్రమాణంబు గాదు నీవ చనంబ సత్యంబని యమ్మునుల వచనంబులు వినుచు తపోధనుండయిన వ్యాసుండు వెండియు. ౧౦౯

క. వ్యాసాహారి భవత్సన్నిధి నిజముగ బలికితిని సుస్వనేశ్వర గరుడ ద్వాజదేవర తత్వంబని భజియింపుడు హరిని హ్యాదనము పద్మములందున్. ౧౧౦

శిష్యులు కాశీవిశ్వేశ్వరుసన్నిధానంబున నారాయణుండు పరతత్వంబని జెప్పుమన వ్యాసుడు చెప్పుట

వ. అనిన నామునివర్యుని శిష్యులతని వచనంబు లాలకించి యప్పుడు నీవచనంబు సత్యంబని శ్రేష్ఠంబైన కాశీక్షేత్రంబు చేరి భుజంబెత్తి సత్యంబు బలుకుము అప్పుడు నీవచనంబు ప్రమాణంబగు సందియంబు లేదనిన వారివచనంబులు విని యత్నపరుండగుంగాక యని యత్తాపసవర్యుండు మహాపాప ప్రశోధన నదియగు కాశీనిక్షేత్రంబున విశ్వేశ్వరు సన్నిధానంబున భుజంబెత్తి నిశ్చయుండగుచు నారాయణుండే పరబ్రహ్మంబు పరమాత్ముండును బరాత్పరుండును బరంజ్యోతియు నిది సత్యంబు సత్యంబని యుచ్చరించుటలు శివాంఘ్రి కింకరుండగు నీశ్వరమాయామోహితుండై బలుకునెడ భుజంబులు స్తంభితంబులై నిలచె జిహ్వాచలించదయ్యె కేవలంబు దారువు వగిది వరాశర సూనుండట్లు నిశ్చేష్టితుండై నిలచె నంతయు.

శివద్రోహిని వ్యాసుని స్తంభనంబు గాంచి శిష్యులు విశ్వేశుని స్తుతించుట

క. అతని గను గొని దద్భుతమ్మంది మునులు విస్మయంబంది బహుభయ స్తిమితులగుచు
నహహా నిర్భయుండగునికీ మోహంబు గప్పెనింకనితరుల జెప్పంగనేల జగతి.

వ. ఇమ్మహాత్ముండఖిల వేదంబులు విభజించి సకలపురాణంబులు నిర్మించిన మహాకవియయ్యు విపరీతార్థంబెప్పుడు భయంబులేకనుడివినందున నట్టి భుజంబులు స్తంభితంబులై వాక్స్తంభనంబయ్యె. శివమాయామోహితుండైనవాడు సునిశ్చితసత్యవాదియునంబడిరయ. నిప్పుడు దురత్యయంబైన శివమహాదేవుని చేతనే యితని కిట్లు జేయబడియె. నని యెంచుచు తచ్ఛిష్యగణంబులు సకల మునులును భయకంపితులై యంజలిపుటంబులు నిటులతటంబుల జేర్చి మహేశ్వరుని నుతియింప మొదలిడిరి. ౧౧౧

* నారాయణుడే లేచివచ్చి వ్యాసుని మందలించి నాకు కర్త మహేశ్వరుడని మునిగణంబులతో స్తుతించుట. *

మ. వికచాంభోరుహ లోచనుండు హరియా విఖ్యాతుడై వ్యాసుస
ద్వ్యకరంబులు వివశేషవిస్మయ సమేతప్రాంతుడై వ్యాసనికిట
యొక్కటశోకను ప్రత్యక్షిత్రులోకారాధ్యుసర్వేశు సం
ద్రకళామాళిని మద్వరేణ్యునిగ మాంతక్షేయు జింతింపక౯. ౧౧౪

వ. నన్ను నతనికంటె నధికునిగానెంచియే మాయామోహితుండవై దలంచెదు గాని
సకలము ద్రోహంబు నాకును సంభవించె నసత్యంబు సత్యంబని నారాయణుండు
భుజంబెత్తి శివుండె పరతత్వంబు విశ్వాధికుండు పరాత్పరుండు నగు సకలజగ
త్కర్తను నేను నాకు మహేశ్వరుండు కర్తయతనికి వేరొండు కర్త లేడతండె స
కలంబును శాసించు సర్వేశ్వరుండతండు ప్రత్ప్రసాదంబున సకలజనులకు
సంసారబంధమోక్షంబు ధ్రువంబని పలికి మునిగణంబుల తోడ హరి పర
మేశ్వరునిట్లని స్తుతించె. ౧౧౫

శ్లో. జయశంభో మహాదేవ పరాత్పరతరాయచ విశ్వాధికాయ దేవేశ నమో
యజ్ఞేశ్వరాయ తే నమస్తే సర్వకర్త్రా యపునర్నమో నమో నమః ౧౧౬

— * వ్యాసుడు గతమోహుడై మహేశ్వరుని అపరాధంబు క్షమింపుమని స్తుతించుట * —

క. ఈవిధమున మానులతో, శ్రీవిభుడు నుతింపజాల శివమహిమను మో
హావిష్టత దొలగిభయం, బావహిల స్నానసమున వ్యాసుండపుడు౯. ౧౧౭

సీ. జయశంకర మహేశ శంభో నమస్తే స్తు దీన మందారాయ తే నమోస్తు
జయసచ్చిదానంద శర్వ నమస్తే స్తు దిక్పతీనాథాయ తే నమోస్తు
జయహాటకాచల చాపనమస్తే స్తు తిజదర్ప హారాయ తే నమోస్తు
జయ రాజితాచల సదన నమస్తే స్తు త్రిలకితనహానాయ తే నమోస్తు

గీ. భానుకోటి ప్రకాశాయ తే నమోస్తు త్రిపురదానవ హరణాయ తే నమోస్తు
దేవదేవాయ సాంబాయ తే నమోస్తు మానిచిత్తాబ్జ నిలయాయ తే నమోస్తు

వ. ఎవ్వండు విశ్వాధికుండును బరతత్వంబును బరాత్పరుండును సంకల్పమాత్రం
బున సకలలోకంబులకు శాస్త్రయు. యెవ్వనియాజ్ఞ సకలజగంబులను నలువ
బూర్వంబట్ల సృజియించు భగవంతుండైన నారాయణుండెవని యాజ్ఞ పాలించు
నెవ్వనిపూజా ప్రభావంబున బ్రహ్మయు బ్రహ్మత్వంబు బొందె విష్ణుండును
స్వపదంబు బ్రాపించె నట్టిమాహాత్మ్యుండగు మహేశ్వరున కుంబ్రణా
మిల్లైన[illegible] పోధనుండగు వ్యాసుండు దేవదేవుండగు శంభునిస్తుతించు నంతలోన

ఈశ్వరుడు ప్రత్యక్షమై వ్యాసుని కటాక్షించి యంతర్ధానంబు నొందుట.

మ. నగజాసంయుతుడై గణేశ్వరుడు వెంటన్ రాగ శంభుండు దుర్
ఘనకీర్తి స్ఫూర్తి ప్రసన్నుడై నిలువఁగా ప్రౌఢ్యాంబునం జూచినన్
దినినాథ్యక్షుడు వ్యాసు డాదనిదెను స్వబుద్ధియుక్తోత్సహా
శక్యాగరిష్ఠంబులు శోభనంబులగు వినుతార్థంబు వాక్యవ్యాప్తిగాన్. ౧౨౧

వ. నీప్రపంచమో మోహాంబున నిలక్రీవుండును సచ్చిదానంద విగ్రహుండును నిత్య
పూతుండును విశ్వరూపుండును మహాగ్రాసుండును మహాత్ముండును పరబ్ర
హ్మంబును బ్రహ్మవిష్ణ్వాది దేవగణ పూజితుండును సగుణశంకరుండుండ విశ్వ
పరబ్రహ్మంబు సత్యంబిదియని యెత్తినసి బాహువులు ఛేదింపవలయు. అనే
క బ్రహ్మాక పాల మాలా లంకృతమూర్తియు నత్ర తిర్యగ్వ్యంతుండును నిర్దేశ్యు
డును యనంత మహిమాస్పదుండునగు శంభుండిప్పుడు నీమోలప్రసన్ను
డయ్యె కనుంగొను మనిన. ౧౨౨

క. సాహోత్సర శివునిని రూపాక్షుని నీక్షించి వ్యాసుడానందమునన్
చక్షుష్మంతత బొంది ప్రదక్షిణ నుతులొప్ప జేసె దద్దయు భక్తిన్. ౧౨౩

వ. కేదిగ్కృతాంజలి యగుచు యజ్ఞాన విజృంభితంబగు నాయపరాధంబు సైరిం
పవలయు మహాదేవ నీవె నాకు బరమ గతియని యత్తపోధనుండు నుతింప నీశ
కటాక్షించి స్వేశ్వరుండు గణవరులతోడ యంతర్హితుండయ్యె నంత.

* నారాయణుండు వ్యాసునికి బుద్ధిచెప్పి యంతర్ధానంబునొంద బుష్యాదు లాశ్రమంబుల కరుగుట *

మ. హరియున్వ్యాసులు వ్యాసశిష్యులు విరూపాక్షుని నాలోకించి బ్ర
హ్మరతానందము సంభ్రమాకులుడి వ్యాసుంజూచి నీవింక నీ
వ్యాస శంభుం బరతత్త్వమంచు హృదయాబ్జంబందు భావింపు మ
స్మర మోహాంబును వీడుమింతటికినే తద్వాక్యముల్ సూనృతా ౧౨౪

వ. అనియిట్లు వ్యాసునకు బుద్ధినుడివి హరియంతర్ధానంబు నొందె బుషులా
రు దమతమ యాశ్రమంబులకుం జనిరంత. ౧౨౫

—* వ్యాసుడు కాంచీపురంబున మహేశ్వరుని ప్రతిష్ఠించి దోషవిముక్తుడగుట *—

క. తాపసుడంతట పశ్చాత్తాపంబును బొంది వేగ దద్దోషంబున్
బాపగ నఘహారమగు కాంచీపురముం జేరియందు స్థిరతర భక్తిన్. ౧౨౬

వ. విధ్యుక్తంబుగా నీవు మహేశ్వరుని బ్రతిష్ఠించి బూజించి పరితోషంబుతోం దొలంగ దేంబు క్షమానాభులంబున నిర్మలానందభరితుడ వయ్యెదవని చెప్పి మాతుం డిట్లనియెం. ౧౨౯

కశ్యపుడు బాణేశ్వరుని బూజించి కామధేనువును బడయుట.

ఉ. క్ష్మాతలనాథ! కశ్యపుడు వశిష్ఠుడు బాణేశ్వరుంబు బూజనా
తతి నొనరించి యుక్తఫలదాయిని ధేనువు నందె నట్టి యిం
ధతిని విహాహయద్యో బ్రతిష్ఠితంబు గనోక్షనమస్త దిక్కులన్
బతురితమౌనె సత్త్వమది సంఘములోన బ్రసిద్ధిమీరగన్. ౧౩౦

—* పరాశరుఁడు శక్తీశ్వరుని బూజించి రాక్షస సంహారమునకు సత్రయాగంబు చేయుట *—

క. ధరణీశ వశిష్ఠపౌత్రుడు, పరాశరుడు శక్తిసుతుడు భవ్యతపోభా
సురుడప్పాక దినములను వర్ధిలుచుండె యాగజననిఁ బొంది విద్యలు గనుచున్
క. తన తండ్రి మొదలు మొదలు, జననీగర్భమున శోకసంతప్తుండై
జనయిత్రియుని రుధిరమ్మును, జననిఁ గాని గోవిదు నీచతండ్రిని బుత్రా
వ. దానవాక్రాంత వైకల్యంబు బ్రాప్తంబయ్యె నిప్పుడు బ్రయత్నంబున దానికి నీవలి పశ్చాత్తాపంబున వలయు. నవినశక్తి వచనంబులు విని దుఃఖాకులిత మానసుండై యుప్పరాశరుండు తాక్షణ మహానంబు గోరుచు హృదయ కమలంబున శంభుని బూజించి తదంత్రిపూజా వరతంత్రుండయ్యె నంతయు. ౧౩౧
సీ. భృశతరంబైన నిష్ఠతో దినదినంబు, మానితేయు సపర్యకుబుదిని మెచ్చి
కోరిన వరమ్ములు నొసంగి కుతుకు డెన్న, నంత నంత స్వామి ప్రత్యక్షం డయ్యె
ప్రదిధన్వ ౧౩౨
వ. అనంతరంబ యతి యభ్యసించుకొనుట తండ్రినిగని తదాజ్ఞ రాక్షస వినాశనంబు కొరకు యాగంబు చేసిన రాక్షసులు గొందఱు వహ్నికుండంబు నంబడి నిర్దగ్ధులై కూలిరి శివమంత్ర ప్రభావంబున. ౧౩౩
సీ. భయదమైన సత్రయాగంబు సలుపుచుండగ, మతియుగాంచి వశిష్ఠుడయ్యఖిలమునులు
శక్తిపుత్రుని జేరి సాంత్వనములు, బాలబోధమున కోపంబు శాంతి బొంద
వ. అంతశక్తి కోపంబు మాని సకలవేదాగమపురాణపారంగతుండుమ శాస్త్రంబులు నిర్మించి సత్త్వత్వంబు బొందె తపస్సును నడపి కనుక మహిమంబున. ౧౩౪

—* విశ్వామిత్రుఁ డీశ్వరుని కలఁ బ్రతిసృష్టి చేయు సామర్థ్యంబు నొందుట *—

శా. విశ్వామిత్రుఁడు తాపసోత్తముఁడు సర్వేశున్ దపస్సున్ శివున్
విశ్వాధ్యక్షుని బూజ జేసి మహిమావిర్భూతి వాఁడొందుచున్
విశ్వంబుం బ్రతిసృష్టి చేసెనని కన్నిర్మించె నింతింతగన్
శశ్వత్కీర్తి వహించె లబ్ధవరుఁడై సప్తర్షి సంఘంబులోన్. ౧౩౬

—* ఉపమన్యుఁడు పాలకొఱకు బాల్యంబున యీశ్వరుని పూజించి కామితార్థంబులు బడయుట *—

మ. ధరణిన్ బూర్వము వ్యాఘ్రపాదుఁ డను విప్రోత్తంసుఁ డొప్పారు న
కరుణన్ ద్రోంధ సుతామనోహరుని దత్తారుణ్య నీశున్ సుతున్
బరగన్ గాంచెను దేవదేవు నటనప్రాగల్భ్యమున్ జూచె భా
సురతన్నిత్యత బొందె భాసిల సుధాంశున్ స్వచ్ఛ కీర్తిచ్ఛటల్. ౧౩౭

చ. అనఘుఁడు వ్యాఘ్రపాద సుతుఁడయ్యుపమన్యుఁడు బాల్యమందునన్
జననిని బాలు వేఁడినను జయ్యన పిష్టజలంబు నిచ్చి పా
లని యొసఁగంగ యంబు దివి యాతఁడు త్రావి రుచింపకున్న రో
దనముచు జేసె నమ్మనుచు తల్లిని దమ్ము నిరంతరమొందియున్. ౧౩౮

వ. అంతఁ దజ్జనని దుఃఖంబున రోదనంబు జేయుచున్న నాత్మజుని గాంచి ౧౩౯

క. మనగృహా మందున నీకును మనోజ్ఞతరంబైన యట్టి మధురక్షీరం
బును గానముగద పుత్రా మనమున్ భజింపలేమ మావల్లభునిన్. ౧౪౦

క. నీమాతులుఁడు వసిష్ఠుఁడు, సోమకళాధరుని శంభు నుచిర భక్తిన్.
వేమారు బూజ జేయుచు, ధీమంతుఁ డతండు కామధేనువుఁ బడసెన్. ౧౪౧

క. అతనిగృహంబున దుగ్ధము, లతిశయముగ కామధేను వశమై యొసఁగున్
హితమని నచటికి నరిగిన, యతిమధురంబైన దుగ్ధమబ్బును నీకున్. ౧౪౨

క. నిజనకుఁ డట్లీశ్వరుఁ బూజింపక కామధేను బొందక పోయెన్
శ్రీజగదీశ్వరు కరుణా భాజనులకు గలదు వాడి పంటయు నిటన్. ౧౪౩

తే. అవ్యయుం డాశుతోషుండు ప్రసన్నుఁ డగు గాని చోటి రాన్నం బెట్టుకుంటిమి విశేషించి
దరిద్రులమండ్రైన నీకు నెద్దియంబు నగ్గలుగు. ౧౪౪

క. క్షీరాబ్ధి నైన వేనియు గౌరీరమణు న్బూజింపు గలుగును నీకున్
క్షీరంబూరక గలుగునె నారాధింపక నె యీశ్వరాంఘ్రి యుగంబున్. ౧౪౫

వ. విశ్వాధికుండును యోగిధ్యేయుండును నైన మహేశ్వరుని బూజచేతనె సకల
వాంఛితంబులు మనుజులు బడయుదురని యిట్లు జనయిత్రి వచించిన విని తాపస
బాలుండట్లనేయగుఁగాక యని యిచ్చక నమస్కరించి యతి శోధనంబగు గ
హాస్య స్థానంబున భూతిభూషిత సర్వాంగుండును రుద్రాక్షవర భూషితుం
డును యేక మానసుండునై ధ్యానింపుచు బురాణ పురుషుండైన యాదేవుని
బూజింపుచుండె నంత. ౧౮౬

గీ. మధువదా కృతిశోభితము మదనవైరి, శీఘ్రముగను బ్రసన్నుడై శంతనినిఁబరీక్ష
సేయ నింద్రాకృతి నిజరూపిశిఖికతో, భరితహ్రాదయుండనగుచును బలికెనిట్లు

గీ. నిజరాజాధీశ నాముద్రితాల నిలువ వలదు, బుద్ధినాతను నీశ్వరు బూజ యందు
దగిలియున్నది భావింప దగదునీకు, బూజకిప్పుడు విఘ్నంబు బొమ్ము పొమ్ము

వ. పూజావిఘ్నంబయ్యె నేని నిన్ను శపించెద నని యమ్ముని బాలుని చిత్తస్థైర్యంబు
ను శక్తి సింజాని యీశ్వరుండు వృషభారూఢుండై యుమాదేవితోఁ బ్రస
న్నుండయ్యె. ౧౮౯

క. మునిబాల యుడిచెను శేఖరు, గనుగొని బ్రణమిల్లి లేచి కైమోడ్చి మహా
వినయంబున రసన్న, మునుసలిపె బ్రమోద జలధి మునుగుచు నిటులన్.

గీ. ధన్యతను గంటి తావక దర్శనమున, యేను కృతకృత్యుండనైతిని యలరె నేడు
కోరుల్ల వాంఛితములు ఫలియించె దేవ, యనుచు గొని యాడసన్నరు డాలకించి

వ. కరుణాసముద్రుండుగావున క్షీరాబ్ధి యను నమ్మని బాలునకు క్షీరసముద్రం
బొసంగె మరియు సర్వవేదాంత విజ్ఞానంబును బురాణార్థంబులు సకల శా
స్త్రంబులు నీకు గరతలామలకంబులగు నీకు నిత్యతయుం గలుగుఁగాక యని మరి
యు నితరంబులైన వరంబు లొసంగి యీశ్వరుం డంతర్హితుండయ్యె ను
పమన్యుండును శంభుని వలన లబ్ధవరుండై శివప్రియుండయ్యె. నంత ౧౯౦

—*గౌతముడు యీశ్వరుని పూజించి నిత్యత్వము నొందుట.*—

మ. జగతిన్ గౌతమ మౌని సర్వమ తపశ్చర్యైక ధుర్యుండప ని
ష్ఠగడైన వ్రతముల్ జరించి గిరిజానాథాంఘ్రి పూజారతిన్
మిగులం గాంచెను సర్వవిద్యల సముత్కర్షంబు నిత్యత్వ మొ
ప్పెగ నింపంగ శివప్రియుండగుచు ఖ్యాతిం గాంచె నంతేనియున్ ౧౯౧

వ. శైలసుతయు సుబ్రహ్మణ్యుండును సచ్చిదానంద విగ్రహుండగు నిందుశేఖరునిం బర
మభక్తిన్ బూజించి సకలభువనంబులు సంచరింపుచు నందనమున్నగు తోటలం
బులు నరుగుచు శివప్రియుండై పరమానంద పారావారంబునం దేల
చుండెను. ౧౫౪

—* మార్కండేయుం డీశ్వరుని బూజించి ఆయుర్దాయంబు బడయుట *—

క. మునివర్యుండు మృకండుడు, ఘనభక్తిన్ శంభు పూజ గావించి జగ
ద్వినుతుని మార్కండేయుని, దనయునిగా బడసె వాంఛితంబు దలిర్పన్. ౧౫౫

వ. మఱియు నక్కుమారునిచే త్రిభువనంబుల ప్రసిద్ధిఁ బొంది పరమసంతోషంబున
సత్యలోకనివాసి యైయుండె. ౧౫౬

శా. తన్ముక్కా షోడశ వర్ష జీవితుని సంతానంబుగా నీశ్వరుం
డున్నిర్మించిన తల్లిదండ్రులు కడుం దుఃఖ బుద్ధినున్నచో
యెన్నం డేంతుదినంబు ఱుంగొదువగా యొండ్లెల్ల పోవారియా
పన్నత్వంబు మృకండు సూనుడు మదిన్ భావించి శీఘ్రంబు గాన్. ౧౫౭

వ. విరూపాక్షుండును త్ర్యంబకుండును మృత్యుంజయుండును నగు పినాకపాణిని
నతం డేకాగ్రమనస్కుండై పూజించె ౧౫౮

గీ. అతుల నిష్ఠాగరిష్ఠత నాత్మయందు. యిందుశేఖరు పాదారవింద యుగళి
నట్లు సద్భక్తి బూజింప నంతమునకు కృతాంతుడు నంతికమునకు నరుగుదెంచె

వ. ఇట్లరుదెంచి ప్రియవాక్యంబుల నిజలోకంబునకు రమ్మని పిలచిన యద్దండధరు
ని గణింపక శివపూజారతుండై చలింపక యుండె. ౧౬౦

గీ. కాలుడంత భయంకరాకారుడగుచు, భజనమును జేయుచున్న ముని భయముఁ జెంది
లింగరూపుని శివుని కౌంగలింప, పాశమునఁ గట్టి యీడ్చె కీనాశుడంత. ౧౬౧

వ. భగవంతుండగు మహేశ్వరుండు లింగంబువలన నావిర్భవించి భీషణుండగున
య్యముని గోపంబున పాదంబునం దన్నె. ౧౬౨

క. హరచరణతాడితుండై, తరణితనూజుండు దూరతరముగ ధరణిన్
ధరణీధర మట్టున బడి, బోరలుచు ప్రాణంబు విడచె భూసురులారా. ౧౬౩

వ. అంతమ్మృకండు తనయుండు న్మీలితనయనుండై యంతికంబున నీలపర్వతసన్ని
కాశుండును విగత ప్రాణుండునునగు యమునిం జూచి పరమానంద భరితుండై
కాలకాలుండును విరూపాక్షుండును మహాదేవుండును నీలకంఠుండును జటామకు
ట మండితుండును పినాకపాణియునగు దేవదేవు నిట్లు స్తుతించె. ౧౬౪

గీ. కాలకాలశిరోమణి శంకర నమోస్తు, హర మహేశ్వర చంద్రశేఖర నమోస్తు
భవ మహాదేవ పార్వతీధవ నమోస్తు భక్తజీవ దేవాయ తుభ్యం నమోస్తు,

వ. ఇట్లు న్యాసోంబుననంతనంబు సంస్తుతించిన మహాదేవుఁడాలించి యమ్మునీశ్వరుఁ
గను గొనుచు నిట్లని నిర్మల భక్తి నభినుతించెను. ౧౬౬

క్షేత్ర మహిమయు, నీ సన్నిధానంబు నిత్య పూజల
నా మూర్తి నిత్యసన్నిధానమై సకలజనంబునన్ను నభినుతి జేయఁగ. ౧౬౭

వ. నిర్వికారిన శాంతిసౌఖ్యంబులు ప్రసాదంబు సిద్ధించునని యాతనికి వరంబొసంగియా
లింగంబు తిరోహితుండయ్యె. అగస్త్యుండును స్వామిదర్శనంబునుంబొం
దిపితరుల కానందంబు జేయుచు ననన్యసదృశుండై లోకంబున శివాగమార్థ
విజ్ఞాన విశారదుండును శివశాస్త్ర విశారదుండునగుచు నెప్పటికి వర్తిం
చుచుండెను. ౧౬౮

—* అగస్త్యుఁడు శంకరుని పూజించి ప్రఖ్యాతి వడయుట *—

గీ. శంభుపూజ సలిపి కుంభసంభవుఁడును, వింధ్యనగము కోపువేగినణచె
నబ్ధినప్పుడంబు నాపోశనంబుగా, ద్రావివిడిచె మహిమ దనరఁజాల. ౧౬౯

వ. మఱియు దురాత్ములగు నిల్వలవాతాపులను శిక్షించె. ద్రావిడ భాషనిర్మించె
సర్వశాస్త్ర ప్రకాశంబు నుంబొందె. దేవదేవుని తాండవంబు నయనోత్సవం
బుగాగనియె పరమేశ్వరు పార్వతీ కళ్యాణంబు గాంచె. నిజేచ్ఛచే సర్వలో
కాభిగమనంబునుబొందె శివయోగంబును స్కందునిచేతనుపదిష్టుండయ్యె.
సకలలోక పూజ్యుండగుచు జగత్ప్రఖ్యాతిని వడసె నంతయు. ౧౭౦

—* దధీచి బాల్యంబున క్షుపుడను రాజుతో కలహించి బ్రాహ్మణుడు శ్రేష్ఠుండని స్థాపించుట *—

మ. అనఘాత్ముండు దధీచి బాల్యమున సఖ్యంబొప్ప జేసెన్ క్షుపుం
డను భూమీభుజుతోడ నొక్కతరి వారన్యోన్య మిట్లన్నచో
జనియించెన్ గలహంబు వారలకు. రాజన్యుండు శ్రేష్ఠుండటం
చును రాజోత్తముఁడుర్వి బ్రాహ్మణుఁడె యంచున్ విప్రుఁడున్ నేరకన్. ౧౭౧

వ. ఇవ్విధంబున బహు ప్రకారంబుల వివాదించుచు నెడ తెగని వారలో ద్విజుండు
స్వాతిశయంబు నంబలుకు రాజును కోపంబున తాడనంబొనర్చె నపుడద్దూరా
త్ముఁడగు నమ్మహీపాలుండు కోపంబున వజ్రంబుగొని విప్రునిం బ్రహరించిన
నప్పుడత్తాపసుండు వజ్రఘాతంబున ప్రాణంబులు విడిచిన. ౧౭౨

క. పౌరజనంబుల హాహాకారము లచ్చటను భీతికరమయ్యె రయం
బారగ నతని పితామహుం, డారయ శుక్రుండు వచ్చి యప్పుడు కరుణన్. ౧౭౩

వ. రెండు ఖండంబు లైన తచ్ఛరీరంబు నేకంబుగా సంధించి నిజ విద్యాబలంబున బ్రతికించెను. ౧౭౪

క. జీవితుడగు నప్పౌత్రుని, భావంబలరంగ పిలిచి భార్గవుడనియెన్
నీవిది మొదలు కొని మహాదేవుని బూజింపు దేవదేవుని పూజన్. ౧౭౫

వ. నీకు సర్వాభీష్టంబులు ఫలియించు. ౧౭౬

గీ. పూజ పుణ్యప్రదాయిని పురుషులకును పూజ భోగమోక్షప్రద భూతలమున
పూజచేతను స్వపదంబు బొందె బ్రహ్మ పూజచేతను విష్ణువు పొందె మహిమ.

వ. మఱియు నింద్రాది దిక్పాలకు లఖిల దేవతలు మృత్యుంజయుండును మానసఖుండనగు మహేశ్వరుని బూజింతు గతిగావున. ౧౭౯

క. ప్రతిబంధకంబు లణగున్, హతులగుదురు వైరులెల్ల వ్యాధులు బోవున్
క్షితి నొందవు గ్రహగతులున్, మతియు బ్రసన్న మగు నిందుమౌళి సపర్యన్

వ. అని యిట్లు పలికి భార్గవుండు తనికి బహుళంబుగా మంత్రంబు లుపదేశించి స్వగృహంబునకుం జనియెనంత. ౧౮౦

—*దధీచి క్షుపునిం దన్నిన కోపంబున వజ్రాయుధము ప్రయోగింపనది ముక్కలై పోవుట.*—

క. ఘనమతి దధీచి యీశ్వరు ననిశము బూజించి యతని యనుపమ కరుణన్
గనియెను వజ్రాస్థిత్వంబున వధ్యత వితరణంబు భూరివరంబుల్. ౧౮౧

వ. మఱియు ననంతంబులైన వరంబులు బొంది క్షుపుని యంతికంబున కరుదెంచి పాదంబునం దన్నిన క్షుపుండు కోపాకులుండగుచు భీషణంబగు వజ్రంబు గొని దధీచి వక్షోమధ్యంబున బ్రయోగించిన నవ్వజ్రంబు దధ్యంగంబు దాకిన తుత్తుమురై రాలెనప్పుడు. ౧౮౨

—* క్షుపుడు కైటభారి ప్రత్యక్షమై దధీచి వద్దకు తోడ్కొని పోవుట. *—

మ. క్షుపుడిట్లు జూచి దధీచి నవ్వుచు నృపా కోపించి నామీదనీ
విపుడున్ వజ్రము వేయ నాకు భయమే యేమౌను నా నీబలం
బు పరాభూతుడవై పోలంగు మని విప్రుండాడు వాక్యంబులం
నృపుడాలించి రమేశునూర్చి దపము న్నిష్ఠన్ ఘటించెన్ గడున్. ౧౮౩

వ. అంతనత్తపంబునకు మాండవ్యుండు ప్రసన్నుండయ్యె. భూమినాథపురందరమా
ధవునకు బ్రాణవల్లి నిజవృత్తాంతంబు నుడివిన. ౧౮౪

క. అడవిని శ్రీహరికరుణా, వ్యాదయుఁడై క్షుపుఁడు వెంట నేతేరఁగ వే
గ దధీచిమహాశ్రమమునకు, న్నదమొప్పగ బోయి ఖాండికుఁడు పుగ్నవుఁడున్. ౧౮౫

—* హరిదధీచి మీఁద చక్రము వదలిన తునాతునకలై పోవుట. *—

వ. ప్రకృతంబగు ప్రియసంభాషణంబుల రంజిల్లఁజేసి యాతనితో హరియిట్లనియె.

క. యమివర నాకల్పాలించి మదర్థము రాజబలము శ్రేష్ఠ బని బ
ల్కు మిపుడు క్షుపునకు యే దో, షము మునుప్పిన నదియె నాకు సంతుష్టిలు గదన్.

వ. అనియిట్లు వచించిన మహాపురుషుండు వచింప మునిప్రవరుండంగీకరించ విష్ణుదేవుండు
లుండై చక్రంబు ప్రయోగించె నదియునతని శరీరంబుదాకి తునకలై పోడియయ్యె
నంతటం బోవక మాయావియగుయనంతుండనేక ప్రకారంబులమాయనుంగన్ప
దధీచియు నిజమాయనదియు దూరంబుగాఁ జేసెనయ్యు మాయయుబన్నిన
మునిపుంగవుండు మగుడిను శంఖగోపుయుండి యాగ్రహమున్ ముందుతించి వైనతిక్ష
ణంబున మధువైరి సైన్యంబు హతంబయ్యెనంతహరి నొక్కింపు నిలువుచునాశ్చ
ర్యంబు బొందెనంతయు. ౧౮౬

—* దధీచి విష్ణుని శపించుట. *—

గీ. అపుడంబరమేష్టి జనుదెంచి యాదధీచి నొత్త యనుమతించె సంతోషహృదయు
డగుచు
హరిని చెంగట గనుఁగొని యాతపస్వి శాపమొసగెను గర్వాదకోపమున వను

గీ. వీరభద్రుండు నీకెపు విపరీతంబు జేయు భక్తులెల్లను క్షితితలమున
నరితివిశ్వరదూషకులగుదు చాలపశునరతి ఘోరనరకరూపముల యందు

వ ఇవ్విధంబున హరిని మునీంద్రుండు శపించుచునుండ బ్రహ్మయిట్లనియె

క. శివభక్తులతో కలహము భువితిన కేశవుని యగునుబొంద మహిజయుం
బహిరతముదీన రమ్మని, వివిధంబగు స్వాంత్వనముల విష్ణువునపుడున్.

—* క్షుపుఁడు దధీచి మహాత్మ్యము చూచిఆశ్చర్యపడిశరణు వేడుట *—

వ. ప్రణామపూర్వకంబుగా దెలియం జెప్పి పద్మగర్భుండు నారాయణుని తోడని
జలోకంబునకుం జనియె. క్షుపుండును యాశ్చర్యకరంబగు దధీచిమాహాత్మ్యం

బుగాఁ నిపుడు వ్రాయుచును సవిస్తరంబుగాఁ దె.

గీ. పూర్వ మునిగణంబు సభలఁ జెప్ప భూసురేంద్ర పాల్గొని దాక్షిణి బ్రాతల ధనదసేవ
మున వరాక్ష బుధులు వినుచుఁ దపములు వెలసి చేసినత్యాగమవల్ప

క. క్షమయుఁ బరగఁ జ్వలం, క్షమ నేనాథుండు బలముగాఁ తే రమణా
క్షమయుండు వరాబ్ధులకో, పమునకు బ్రాకారమొప్ప బ్రాహ్మణుఁ డెవ్వో.

—* దక్షిణ మూర్తితో బ్రాహ్మణ ప్రభావంబు చెప్పుట. *—

వ. అది గావున బ్రాహ్మణులు బలిష్ఠులు దుష్టి కారణంబున మహా బ్రాహ్మణు
[illegible] క్షత్రియాధిపతి బ్రహ్మ వైశ్యాధ
[illegible] బూజింతురతి క్రమించి చేసివారు
[illegible] రాధింపుము బ్రహ్మవశ్య
[illegible] కైశ్యకులంబు సకల భువనంబు
[illegible] బ్రాహ్మణులకు బ్రణమిల్లుము వారల
[illegible] గృహిణి శాసింపు మని దక్షిణా
[illegible] పూజా రతుండగుచు మహా దేవు
[illegible] ౧౯౭

మ. శరదేందు స్ఫురదత్యవాగ ఫణిభూషా భాసమానాంగ శ్రీ
తక గాంభీర్య మహిమాతిశయనాడాత్మీయ శ్వాంతప
ద్మక సద్బంభర జంభభి ద్వినుత మాయ్ర సుసేవితా
క్షక వానధ్వజ శైలవాహినటత క్రీడావిలోలాశయ. ౧౯౮

వసంతతిలకావృత్తము.

శీతాద్రిజావిమల చిత్త సరోమరాళా జాతాస్త్ర మాంధకనిశాచర దోర్వ్యాళా
శాతద్రిశూల ధృతసారసభూకపాల శీతాంశు భూషణమిశేష దయాలవాలా

గద్య.

ఇది శ్రీసకల సుకవి జనానుగ్రహ పాత్ర, కాశ్యపస గోత్ర కోమారి యల్ల
సార్య పౌత్ర, శంకరామాత్య పుత్ర, ఉమాంబిక తనయ వినయ విధే
య బాలసరస్వతీ నామాంక వేంకటాచల కవి ప్రణీతంబైన
శ్రీస్కాందంబను మహాపురాణంబునందు శంకర సంహిత
యను శివరహస్యఖండంబునందుపదేశ కాండం
బున శివద్రోహ కథనంబన్నది నవమా
శ్వాసము సంపూర్ణము.

శ్రీస్కాందమహాపురాణము.

ఉపదేశకాండము.

దశమాశ్వాసము.



లింగ నృపతి సుతపరి,
పాలన శుభవీక్ష వృషభ వాహాధ్యక్షా
శైల భవాశ్లేష నవ,
శ్రీలలిత విభూషితాంగ శ్రీశివ లింగా ౧

— * శివ పూజా మహాత్మ్యము. * —

వ. అవధరింపుము శౌనకాది మునిపుంగవులకు సూతుండిట్లనియె. ౨
క. పుడమి సుదర్శనుడను విప్రుడు పూర్వము చంద్రమౌళి పూజాఫలముం
గడునాతిథ్యముగా గను,నిడి మృత్యువునుం జయించె యోప్సితములకున్. 3
వ. మఱియు నిత్యత్వంబు నొంది కైలాసంబున సకలలోకంబులయందు గామచారుం
డై విహరించె భృగుండును దుర్వాసుండును కణ్వుండును జైమినియు వాల
లియు దపోధనుడగు తృణబిందుండును వామదేవుండును యోగివర్యుండగు
వృషభుండును శుక్రుండును యత్రియు పులస్త్యుండును ననేకులగు మహాతాప
సులును సనాతనుండును లింగమూర్తియునగు మహాదేవు నారాధించి పరమ
భక్తియుక్తులై మృత్యువును జయించి నిత్యత్వంబుం బొంది గామచారులైయం
దందు లోకంబులలో నాధిపతులచేత సత్కృతులగుచు సకలభోగంబులనుభ
వించుచు మోక్షంబునుం బొందిరి మఱియు గొందఱు నిజేచ్ఛ నవాప్తకాములై సురా
సుర నమస్కృతులగుచు విరించ్యాది పదంబులయందు యథాకామంబుగా విహరిం
చుచుందురు ౪

గీ. మనుజులందున నేకులు మహితభక్తి శ్రీమహాదేవు నర్చన జేసి చాల
శాశ్వతైశ్వర్య సిద్ధినిజగతి గాంచి గామచారత గనిరి జగ్రతయనువ. ౫

వ. అంతంబున ముక్తిం బడసిరి యివ్విధంబున నా బ్రహ్మ పిపీలికాంతంబైన జీవులయందు తిర్యగ్జంతువుల యందు సాంబశివుని నారాధించి సద్గతిం బొందిరని ప్రసిద్ధంబుగా వినబడినది యది గావున వివేకులై సపృథి వీపతులయందు విశేషించి బ్రాహ్మణాలయందుని తరవర్ణంబుల యందు భక్తిచేత మహేశ్వరు బూజించి సకలాభీష్టంబులు బొందిరని యివ్విధంబున నగ్రింపంజసి యెనింకబుద్ధి పూర్వకంబుగా త్రిదశనాయకుని శివు నర్చించి యవాప్త ఫలులైన వారిం జెప్పె దనినుండు ౬

—* ధృతరాష్ట్రుండను బ్రాహ్మణుండు బాణాసురుడై జన్మించుట *—

క. ధర మాగధ దేశంబున, నరయ ప్రశిద్ధ మగు మాధ వాఖ్యపురమున
నిరతము విషయోన్ముఖుడై, బరగుం జక్రాంకుడ నగ బ్రాహ్మణుడొకరుడు. ౭

క. అతనికి తనూజుడొక్కడు ధృతరాష్ట్రుడనంగ నామధేయము చేదు
ర్మతియై వేశ్యాసంగతి, సతతంబును మద్యపాన సక్తుండగుచున్. ౮

వ. ఆ బ్రహ్మబంధుండు మదోన్మత్తుండై మధువిప్ర యుండగుచు వేశ్యాకోటడాపాత్రంబును రమింపుచు నొక్కనాడు ౯

గీ. హృద్యమైన నృపతియుద్యానవనసీకిని, జెలువతోడ బోయె జెలువెసంగ
పరిమళములమించు ప్రసవంబులును గొని, యదియు మద్య భాండమందునుని చి

క. తెలసిడుకొని ప్రత్యహము, న్నిలయంబున జేర్చు శౌర్య సష్టుండగుచున్.
డిలకించి వి పినపాలకు, లలఘూర్తుం బట్టికొట్టిరతి భజనలన్. ౧౧

వ. ఇట్లు బాధింపంబడి యవ్విప్రాధముండు నిటమీదట చౌర్యంబు జేయనని పలికిని రాళితుండయ్యెనంత ౧౨

గీ. మఱియునొకనాడు రాత్రుల మార్గముననుమ్మృచ్ఛిలింపుచు వనములో బువ్వులెల్ల
సుపరిమళింప తద్ఘటాంతరమునందు, నునిచి క్రమ్మరగు సుమములుర్వివై చె.

వ. వైచినపవిత్రప్రదేశంబునం దొక్కలింగమూర్తి పయింబడియె నంతనద్ధూర్తుండుని ర్భయుండగుచు నంద గ్రీడించె నంతయు. ౧౪

క. రతిలాలసులై యచ్చట, యతిశయముగ నిసురబోని శాంతంబైనన్
మతిదెలియరైరి వారలు, రతిబడలికవి వసుంగుచు రవియుదయంబున్. ౧౫

వ. ఆసమయంబున రాజు వుద్యానవనంబునకు జనుదెంచి యువ్వన పాలకులను

న్నిద్రాపరవశుండగు క్షత్రియుని నిటలంబున లింగంబు పుండ్రంబులిడియున్న బు
ష్పంబుల నవలోకించె నంతలోన ౧౬

క. రాజాగమనంబునను, రాజకులంబుఁ దోడరాఁగ దాపసుఁ డిం
త్రైలోక్యజేత యనుచును, రాజపతికిఁ బలికె నర్థరాత్రి ధరణీసురునిన్ ౧౭

వ. తదనంతరంబ యక్కడ రాజుచేతులు బట్టి వనంబునందల వట సేవకరక్షకులు రాజు
సన్నిధంబు జేసిన శృంగారవనంబున సర్వంబునుగని రాజు వారలవీక్షించి

శా. నానాచ్ఛాదిత మైకనంబడెను నీయుర్విలింగ మొప్పారయు
ద్యానంబందున గోసిపుష్పములు నిత్యంబిందు నిండించునే
మానుం జూచిన పుష్పహార్యములుమా మానుకానునో రమ్యమై
గానంబోలదటంచు భర్త్సనలచే గద్దించి కోపించినన్.

వ. యుద్యానపాలురిట్లనిరి.

క. మానవపతి యిందు మదన్యులిగా నరుదార్చి శివుని మేముగా వడకనె
వ్వానికి గుండెలు గలవు, ద్యానంబును జొచ్చి బుష్పతతులుం గోయన్. ౧౯

క. దేహాంత బురుషుండొక్కఁడు, దేవర యుద్యాన వనిని దివ్యకుసుమముల్
దేవుని నారాధింపుము, బోవ సుకోయదగ మయ్య భూపాలమణీ. ౨౦

వ. అనిన నిట్లనియె. ౨౧

గీ. బ్రత్యహంబుకోయఁగ మాత్రమే కొక్కఁడిట్లు రాముమునపుష్పమెల్ల గొనుట
సత్యము సుబలుకు షన్నృత భాషణము లైన గాళ్ల చేతులు తుంపి తు గరుణ లేక

గీ. అనిన రాజుతో వన పాలు, రనిరి సామి యిపుడుగంటిమి యొన్నడు యిట్లు లేదు
బలుకి మన్నృతంబు దేవర పాదమాన, యిది మహాశ్చర్యకరమని యిట్లు నుడువ

వ. అప్పుడా రాజు సవిశంబునందు మహాత్ములగు యోగీంద్రులు కొందరు రాజుం గ
ని బలికిరంతయు. ౨౪

గీ. దివ్యతరమైన సుమము లెద్ద సమునున్న, స్వైరగతులను వచ్చి యోగీంద్రులిందు
నిందు శేఖరు బూజింతు రిష్టముయ్యె నింక మాకును శివపూజ నృపవరేణ్య.

వ. అనిపలికిన వారల వచనంబులు విని నిపృథివీపతి జనియె. యుద్యానపాలురును నే
డు పుట్టితిమని దలంచి సంతోషించిరంత. ౨౬

గీ. అప్పుడా ధూర్తులిరువురనోన్యముక్త బద్ధులగుచు దమ్ము గృహంబుబరగ జేరి
మద్యపానంబు జేయు మనుదను చేత, మరుడిచిన మునకరు దెంచి మాహాత్మ్యమునను

వ. పుష్పంబులు గోయుచుండ యుద్యాన పాలకులు గనుగొని దృఢ తరంబుగా

వారిని బంధించి రాజుసన్నిధికి దోడితెచ్చినఁ గోపంబున భూధవుండు యమభటా
ప్తులకొసఁగిని కాళ్లు చేతులు యున్నుగ బఱచ బుబునాసికయు ఛేదింప నిర్ణయంబు
గా నాజ్ఞ యొసంగె. నంత నయ్యిరువురు వికలాంగులై గాలవశంబున సిద్ధసంబు
బొందిరి. ౨౯

గీ. భాను రాధ ముఖ్యులనిపాలితముగాఁడ, స్వర్గమునఁ బైన లింగంబు మీఁద నమిచె
దివ్యకుసుమంబులవి యున్న తేకి వాస్తింబులకు సమన్వభాంగస్థితంబులయ్యె.

వ. అదిగారణంబున వాఁడు బాణాసురుండై జనించె. యవ్వేలడిమనోరమయు సుప్ర
తీకి నైయుద్భవించె నంతయు. 30

శా. బాణుండాత్మజు సర్వదాతల ముఖ్యుఁ ప్రాగ్వ్యాసనాయకుండై
ప్రాణంబూజారొయినచ్చె సంతతము బుష్పశ్రేణి లింగంబులుఁ
బాణిద్వారమ్ము చేరంచించి మునుల ప్రత్యక్షుఁడై మెచ్చరే
త్ర్యక్షవల్లభుఁ డిచ్చె వానికమనైశ్వర్యంబు సామ్రాజ్యముఁ. 3౧

